Damage Book

UNIVERSAL LIBRARY
OU_204969
UNIVERSAL LIBRARY

	ప్ర —కి	రూ.	అ.
గోపీనాథరామాయణము, 2 సంపుటములు	...	10	0
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము, క్రొత్తకూర్పు		1	8
చిత్రభారతము, చరిగొండ ధర్మనగారిది	...	1	8
చెన్నబసవపురాణము, పాపకవికృతము	...	1	4
ఛందోదర్పణము (అనంతునిఛందము)	...	1	0
జైమినీభారతము, అశ్వమేధపర్వము	...	1	4
దశకుమారచరిత్రము, పద్యము కేతనకవి	...	1	8
దశావతారచరిత్ర, చక్కనిక్రొత్తకూర్పు	...	3	0
ధ్రువోపాఖ్యానము, సటీక, భాగవతములోనిది	...	0	10
నరసభూపాలీయము, అట్టబైండు	...	1	0
నలచరిత్ర, ద్విపద, చక్రపురి రాఘవాచార్యప్రణీతము		1	4
నిర్వచనోత్తరరామాయణము, తిక్కనామాత్యప్రణీతము		1	0
పంచతంత్రము, నారాయణకవిది	...	1	0
„ క్యాలికోబైండు	...	1	6
„ వేంకటనాథరాజకవికృతము	...	1	4
„ క్యాలికోబైండు	...	1	10
పారిజాతాపహరణము, చిన్నసైజు, క్రొత్తకూర్పు	...	0	12
„ సాంధ్రటీకాతాత్పర్యము	...	3	0
బ్రహ్మోత్తరఖండము, క్రొత్తకూర్పు, శ్రీధరమల్లె వేంకటరామకవి		1	8
బసవపురాణము, పిడపర్తి సోమనాథకవి	...	2	8
భాస్కరరామాయణము, చక్కనిక్రొత్తకూర్పు	...	6	0
మనుచరిత్ర, సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రితము	...	4	0
మార్కండేయపురాణము, మారనకృతము	...	2	8
భక్తిరసశతకసంపుటము I 20 శతకములు	...	3	0
„ II „	...	3	0
„ III „	...	3	0
నీతిశతకసంపుటము I „	....	3	0
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనిక్రొత్తకూర్పు		3	8

	ప్రతి 1-కి రూ.	అ.
రాఘవపాండవీయము, సటీక, ద్వ్యర్థిప్రబంధరాజము ...	3	0
లంకావిజయము (రావణదమ్మీయము) సటీక ...	1	4
వసుచరిత్రవిమర్శనము ...	1	4
వసుచరిత్ర, సటీక, రామరాజభూషణప్రణీతము ...	5	0
వాసిష్ఠరామాయణము, ద్విపద, తరిగొండ వెంకమ్మ ...	1	4
విక్రమార్కచరిత్ర, జక్కనకవిది ...	1	4
విష్ణుపురాణము, వెన్నెలకంటి సూరనార్యప్రణీతము, లఘుటిప్పణము ...	3	8
వివేకసింధు, కొండనార్యప్రణీతము ...	1	0
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ వెంకమ్మ ...	1	8
వైశ్యపురాణము, శ్రీగురు భాస్కరాచార్యకృతము ...	1	4
వీరభద్రవిజయము, పోతనకృతము ...	1	0
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము ...	1	0
శశిరేఖాపరిణయము, అప్పప్పకవికృతము ...	1	0
శృంగారనైషధము, శ్రీనాథకవిది ...	1	8
శృంగారశాకుంతలము, పినవీరభద్రకవి ...	1	0
శేషధర్మము, తామరపల్లి తమ్మయ్య ...	1	0
శుకసప్తతి, కదిరీపతికృతము ...	1	8
సమీరకుమారవిజయము, నూతనముద్రితము ...	1	8
సానందోపాఖ్యానము, శ్రీ శివరామకవి విరచితము ...	1	0
సీతారామాంజనేయసంవాదము, సటీక, తాత్పర్యము ...	4	8
,, అట్టబైండు ...	2	8
సుదక్షిణాపరిణయము, తెనాలి అన్నయకవి (క్రొత్తకూర్పు)	1	0
హరివంశము, క్రొత్తకూర్పు, ఎఱ్ఱాప్రగడ ...	4	8
హరవిలాసము, శ్రీనాథకవి ...	1	0
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవి ...	1	0
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, రామరాజభూషణకవి	3	8

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్న

శ్రీ ర స్తు.

సమీరకుమారవిజయము

పుష్పగిరి తిమ్మనకవి ప్రణీతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1929

All Rights Reserved.

Printed at
the "VAVILLA" Press,
Madras —1929.

ఉపోద్ఘాతము.

శ్రీకృష్ణభగవానుఁడు గీతలలో నత్యుత్కృష్టపదార్థమునుండి యతినికృష్టపదార్థమువఱకును గలవిశేషాంశములు తనస్వరూపముగా వేర్వేఱ విభజించి చెప్పుచుఁ జెప్పుచుఁ గట్టకడ కొక్కమాటలో బ్రహ్మాండ మంతయు నిమిడి పోవునట్లుగా

"యద్య ద్విభూతిమత్సత్వం శ్రీమదూర్జితమేవ వా,
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్."

అని తన విశ్వరూపమును బ్రకటించి యున్నాఁడు. దీనింబట్టి చూడఁ బ్రతివ్యక్తియందును భగవదంశ మంతో యింతో యిమిడియే యున్నదని చెప్పక తప్పదు. ఇట్టిచో వివేకవంతుఁ డగుపురుషునియెడ భగవదంశ మున్న దనుటలో సందియము లేదు. అంతో యింతో భగవదంశము కలవా రయ్యును దామసగుణసంభూతు లైనవారి విషయ మటుంచి సాత్త్వికులును, వివేకవంతులు నగు ప్రతివారును దామజన్మ మెత్తినందుల కేదో యొకరూపమున సార్థక్యమును సంపాదింపవలె ననియే ప్రయత్నించుచుందురు. ఆప్రయత్నములును నొక్కరూపములే గాక యనేకరూపములుగా నుండెడుఁగానఁ దలాయొకరీతిని వారివారికిం గలప్రజ్ఞావిశేషమునుబట్టి పచరింపఁబడుచుండును. అట్టివానిలోఁ గృతినిర్మాణ మొకటి. ఐహికాముష్మికసంపాదకము లగునన్నికార్యములలోను నియ్యదియే శాశ్వతము. కనుకనే ప్రపంచస్థాయిభావమున కిది యాధార మగుచున్నది. ఇప్పటి కెన్నఁడో జరిగిన దైన నేమి నేటిదాఁక నాఁటిపరిస్థితులను గన్నులఁ గట్టినట్టు పోడకట్టఁ జేయున దిదియే యయ్యెఁగాని మఱొకటి గాదుగదా! అట్టి లోకోత్తరకార్య మొనరించి మృతజీవులై యున్న కవిమహాశయులలో సమీరకుమారవిజయ

మనునేఁడాశ్వాసముల యీప్రబంధమును రచించి శ్రీరామచంద్రున కర్పించి లబ్ధప్రతిష్ఠుఁడైన లోకోత్తరపురుషుఁడు

పుష్పగిరితిమ్మన్న

యొకఁడు. ఇతఁడు వైదిక శాఖాబ్రాహ్మణుఁడు. ఇంటిపేరు పుష్పగిరివారు. ఆశ్వలాయనసూత్రము. విశ్వామిత్రగోత్రము. తండ్రి అప్పనార్యుఁడు తల్లి ఓబుళమ్మ. అగ్రజులు వేంకటకృష్ణయ్య, వేంకటకవి. వీరిలోఁ బెద్ద వాఁడు బ్రహ్మవేత్త. రెండవవాఁడు కవీశ్వరుఁడు. మన తిమ్మకవి శ్రీ హనూమత్ప్రాదసేవాగతాధ్యాత్మతత్త్వ కవిత్వమహత్త్వవిదుఁడు. ఈ విషయము పీఠిక 12-వ పద్యమువలనఁ దెలియఁబడుచున్నది. ఇతనియను భవమునుబట్టిచూడ నీతఁడు కేవలము కవియును, గేవలము వేదాంతియే గాక యోగశాస్త్రమునందును, మంత్రశాస్త్రమునందును, సగుణనిర్గుణో పాసనయందును, గానశాస్త్రమునందును మిగులఁ బ్రవీణుఁ డని పీఠిక 21-గద్య. షష్ఠాశ్వాసములోని మంత్ర-గానవిద్యాపరీక్షలు-వీనివలన స్పష్ట మగుచున్నది "ఈకవినివాసస్థలము నెల్లూరిమండలములోని మోడె గుంట (కోవూరు తాలూకా) యయినట్లు నెల్లూరిమండలచరిత్రసంగ్రహ మునందు వ్రాయఁబడి యున్న" దనియు, "నీకవి పదునెనిమిదవశతాబ్ది మధ్యము ౧౭౫౦ మొదలుకొని ౧౭౮౦వ సంవత్సరమువఱకును కవిత్వరచన చేసి యుండవచ్చు" ననియు నాంధ్రకవులచరిత్రములో వ్రాయఁబడియున్నది ఇతని కిష్టదైవము హనుమంతుఁడు. తనయిష్టదై వమే గురువుగా దయచేసి తనకుఁ దత్త్వమస్యాది మహావాక్యముల కర్థ మెఱుకపఱచె నని

> "స్వప్నమున మున్ను నాకు సాక్షాత్కరించి, తత్త్వమస్యాదివాక్యసంతతికి నర్థ
> మెఱుక చేసినగురుఁడ నేనే యటంచు, నానతిచ్చినహనుమంతు నభినుతింతు."
>
> (పీఠి. 7.)

అని తత్కృతజ్ఞతగాఁ జెప్పికొనియున్నాఁడు. ఇటఁ బ్రసంగసంగతిచే వచ్చినది గనుక స్వప్నవిచారమునుగుఱించి యించుక ముచ్చటించుట యప్రస్తుతము గా దని తలంచుచున్నాను.

స్వప్నవిచారము.

ఇటీవల నాధునికవిమర్శకులు తఱచుగాఁ గృతికర్తలు తమ కృతులయందు నిరూపించుకొనిన స్వప్నప్రసంగములం గూర్చి హేళన సేయుచున్నారు. ఇతఃపూర్వస్థితి యెట్లుండెనో యని శంకించుట కిట్టి హేళనలు కన్పట్టకపోవుటచే నప్పుడొకవిధ మైనయాస్తికత్వ మాస్వప్నభాగమున నున్న దనియే మన మూహింపవచ్చును ఇందుల కప్పకవి స్వప్నమును సహోబలపండితుఁడు బలపఱచుటయే నిదర్శనము. ఇందులో నాత్మగౌరవార్థ మయినదే యిదియు నొక్కవిషయముగాఁ గల్పించి యెవరిమట్టునకు వారు పూర్వపూర్వులం జూచుకొని పులిని జూచి నక్క వాఁతఁ బెట్టుకొన్నట్లు తమతమకృతులయందుఁ గూర్చుచున్నారే గాని యింతయు నిజమా యని పాఠకలోకమునకు లేనిపోని మిథ్యాత్వబుద్ధిని గల్పించునంతఃని యగుచున్నది. ఈవిషయమై నితాంతము విచారించి చూచినచో నాహారనిద్రాభయాదులు గల ప్రతిప్రాణికిని స్వప్నావస్థ యున్న దనియే చెప్పక తప్పదు. ఇట్లని వివేకవిశిష్టులైనమానవుల కెవరియంతరాత్మకు వారికే తెలియకపోదు.

స్వప్న మనఁగా నది యెక్కడనుండియో యకస్మాత్తుగాఁగాని, యొకరిచ్చినదానఁ గాని వచ్చునదిగాదు. అది మనోవ్యాపారమునుబట్టి కలిగెడు నొకానొకయవస్థావిశేషము దత్తరామపండితుఁడు స్వప్నప్రకాశికలో స్వప్నమునుగుఱించి చెప్పుచు స్వప్నమువచ్చుటకుఁ గారణముల నిట్లు చెప్పియున్నాఁడు —

"మనోవహానాం పూర్ణత్వా ద్దోషైరతిబలైస్త్రిభిః,
స్రోతసాం దారుణాన్ స్వప్నాన్ కాలే పశ్యతి దారుణాన్."

(మనస్సు సంచరించుటకు యోగ్యము లగునాడులయందు వాత పిత్త శ్లేష్మములు విషమముగ సంచరించుటవలనఁ గలిగినదోషములచే శుభాశుభము లగుస్వప్నములు గలుగును.)

"సర్వేంద్రియాణాం విరతౌ మనోఽనుపరతం యది,
విషయేభ్యస్తదా స్వప్నం నానారూపం ప్రపశ్యతి."

(విషయేంద్రియము లన్నియుఁ దమతమవ్యాపారములను జాలించి

యుండ మనస్సునకుమాత్రము వ్యాపారము గలిగి యుండునపుడు నానాస్వప్నములు గలుగును.)

ఇట్లు గలిగెడిస్వప్నములును,

"దృష్టశ్శ్రుతో౽నుభూతశ్చ ప్రార్థితః కల్పిత స్తథా,
భావికో దోషజశ్చైవ స్వప్నస్స ప్తవిధో మతః."

(1. పగలు గనినవస్తువు రాత్రి నిద్రలోఁ గనఁబడినచో దృష్టస్వప్నము, 2. ఇదివఱకు వినినమాట నిద్రలో వినఁబడినచో శ్రుతస్వప్నము, 3 మేలుకొనినపుడు దా ననుభవించినవస్తువులు నిద్రలో ననుభవించినచో అనుభూతస్వప్నము, 4 మేల్కొనినపుడు కోరినవస్తువును నిద్రలోఁ జూచినచోఁ బ్రార్థితస్వప్నము, 5 పగలు కల్పించిన వస్తువు రాత్రి నిద్రలో గనఁబడినచోఁ గల్పితస్వప్నము, 6 ఇదివఱ కెప్పుడును నెఱుఁగనివస్తువును నిద్రలోఁ జూచినచో భావికస్వప్నము, 7 వాతపిత్త శ్లేష్మప్రకోపమువలన నిద్రలో నొకవస్తువును జూచినచో దోషజస్వప్నము.) అని యేడువిధము లని నిర్వచింపఁ బడి తగంతర్భేదములు కావలసినన్ని పెరిఁగిపోయినవి. కనుక నంతర్జ్ఞానేంద్రియ వ్యాపారము లున్నంతవఱకును స్వప్నములు గలుగుచుండుట నైజమే యని తలఁచుటకు సందేహము లేదు. ఇది యొక బూటకమే గాని యందఱకును నొక్కమాదిరిస్వప్నములే గల్గునా? యని శంకించుటకు మనస్సు పాఱువోవచ్చును. అందఱకును గల్గు సంకల్పాదు లన్నియు నొక్కపోలికవేగాన నట్లు కలుగవచ్చునని సమాధానము చెప్పుట య టుంచి

"ఏకవస్త్రః కుశాస్తీర్ణే సుప్తః ప్రయతమానసః,
నిశాన్తే పశ్యతి స్వప్నం శుభం వా యది వా౽శుభమ్."

(స్వప్నమును గోరువాఁ డేకవస్త్రధారి యై నిర్మలహృదయముతో దర్భాసనముపైఁ బరుండెనేని వేకువజామున శుభస్వప్నమును గాని యశుభస్వప్నమును గాని గాంచును) అని కావలెనని స్వప్నమును జూడవలె ననుకొన్న నిట్లు చేయవలసిన దని స్వప్నప్రకాశికలోనే చెప్పఁబడినది. ఇట్టిపరిస్థితులలో సాంప్రదాయసిద్ధముగ వచ్చుచున్న

యాస్తిక్యబుద్ధి గల్గి యిష్టదైవ మని యొండొకదేవుని నమ్మినవారల కాయిష్టదైవము స్వప్నావస్థలో సాక్షాత్కరించి తనభక్తుని నేదే నొక రూపమున ననుగ్రహించుననుట కల్ల యని మనము మనయాత్మ సాక్షికముగాఁ జూచుకొని బూటకముగాఁ దలఁచుటకంటె "నేపుట్టలో నేపాము న్నదో" యని తలఁచి తద్విశ్వాసిజనులకుండు విశ్వాసమును భంగపఱుపకుండుటయే భావ్యమని యింతదూరము మనవి చేయవలసి వచ్చినది. ఈవిధముగనే మనకవియును బ్రయత్నపూర్వకముగ స్వప్నము దెప్పించుకొని భగవత్సాక్షాత్కృతిం బడసినట్లు పీఠికలో ౭౦ నుండి తెలియఁబడుచున్నది. నిజమును దాఁచినఁ జెప్పఁ జాలము గాని యిందులోని సత్యాసత్యములను నిర్ణయింపవలె నన్న నింతకును దన్మయత్వ ముండవలయును. మఱియొక్క మనవి. ఇందఱకును నిష్ట కలలే వచ్చుననుట యసంగత మందు రని ముందే మనవి చేసి యున్నాను. ఒకటి యాలోచింపవలసి యున్నది వారివారి కాలమున నున్న జనసంఖ్యలు నీనాఁడు మనకు లెక్కకు వచ్చువా రుద్దిష్టకవులును,—వారిచేఁ దెలుపంబడినవారును—ఇంతియే గాని తదితరులు లెక్కకు రారుగదా! అంత మందిలో నొకరిద్దఱుగా వచ్చుచు నీనాఁటికి మొత్తమునకు వచ్చిన కొలఁదిమందియును లోకోత్తరపురుషు లగుటవలన వా రందఱికిని నొక్కటే స్థితిఁ బట్టుట యసంగతము గాని, కల్పితము గాని కా దని నమ్మవచ్చును. రామాయణములోఁ ద్రిజటకు స్వప్నము వచ్చినట్లు స్వప్నవృత్తాంత మున్నది గదా! హరిశ్చంద్రుఁడును, ఉషాకన్యయుఁ గల గాంచినారుగదా! ఇటీవలఁ గాదంబరీ దశకుమారచరిత్రాదులలోఁ దత్ప్రసంగ మున్నది గదా! కనుకఁ దిమ్మకవికిఁ దనయిష్టదైవమే గురువుగా వచ్చి వేదాంతమును బోధించె ననుట సత్యమనియే భావింతము.

ప్రబంధనిర్మిమీమాష

''ఏకశ్శబ్దస్సుప్రయుక్తస్సమ్యగ్జ్ఞాతస్స్వర్గే లోకే చ కామధుగ్భవతి''

(సుష్ఠురూపముతో నొక్కశబ్దమును బ్రయోగించినవాఁడును, ఒక్క శబ్దమును లెస్సగాఁ దెలిసికొనినవాఁడును స్వర్గమునందును, నిహలోకమునందును నభీష్టఫలభాజకుఁ డగుచున్నాఁడు) అని శ్రుతి. సాహిత్యదర్పణములో విశ్వనాథకవిరాజు కావ్యమహిమను దెల్పుచు

"చతుర్వర్గఫలప్రాప్తిస్సుఖాదల్పధియామపి,
కావ్యాదేవ యతస్తేన తత్స్వరూపం నిరూప్యతే."

అని చెప్పి తనచెప్పినది ప్రాచీనసమ్మతమే యనినమ్మకము పుట్టించుటకై

"ధర్మార్థకామమోక్షేషు వైచక్షణ్యం కలాసు చ,
కరోతి కీర్తిం ప్రీతిం చ సాధుకావ్యనిషేవణమ్."

అని పురాణవాక్యమును నుదాహరించి యున్నాఁడు. ఇట్టిసుభాషితములు వినినతరువాతఁ బ్రతివానికిని దత్ఫలాపేక్ష గలుగుచుండుట సహజమైయుండఁగాఁ దత్ఫలప్రాప్తికి సాధనభూతమైన కవితాకలావిలాసముగలవానికిఁ గల్గుననుట వింత గాదు. కనుకనే ప్రతికవీశ్వరుఁడును దానొక్కకృతిరచన చేసి తన్మూలమునఁ దనజన్మము సార్థకము చేసికొనవలయు నని యూహించుచున్నట్లు తెల్పికొనియున్నాఁడు అట్టియాస్తికతాపరాయణులగు మహనీయులవాక్యములు కాలదోషముచే మనకు వెగటనిపించి హేళనక్రిందికి దిగుచున్నవి. కాని వారియున్నతస్థయావస్థలో నేయించుకంతేని మనమును బాల్గొనినచో నందలియాథార్థ్య మెఱుకపడక పోదు. ఇట్టిప్రబంధనిర్మిమీష యీకవిమహాశయునకును గలిగినట్లును, ఇష్టగోష్ఠిలో దానిని జీవబ్రహ్మైకత్వనిరూఢమనస్కులును, అంతర్ముఖులును, దనకు హితులు నగు తనయన్న వేంకటకృష్ణయ్యకును, తాడిపర్తి కేశవపెరుమాళ్లకును, ప్రబలరఘుపతికిని దెలిపి వారి ప్రోత్సాహనుం బడసినట్లును (పీఠిక 13) విశదీకరింపఁబడినది.

ప్రబంధనిబంధనములు.

సాధుకావ్యరచనవలన దుర్లభం బగుచతుర్వర్గఫలప్రాప్తి కల్గునని నిర్వచించినపెద్దలవాక్యముపై విశ్వాసము గలవాఁడు తక్కటివానికంటెను సాధ్యమైనంతలో సులభముగనే ఫలప్రాప్తి గలుగునట్టి సత్కావ్యనిర్మాణమునకుఁ గడంగకపోఁడు కడంగినపుడు తల్లక్షణములను, దన్నిబంధనములను ననుసరింపక తప్పదు. ఆపద్ధతి యాకాలమున విశేషగౌరవపదవిలో నుండె నని మన మూహింపవలసినదే గాని యీనాఁటి దేశ-కాల-వ్యక్తిపరిస్థితులకు సరిగా లేదని వానిని నిందించినదానఁ బ్రయోజనము లేదు. కవికాలమేదో, తత్ప్రవర్తన మెట్టిదో,

తత్కాలపరిస్థితు లెట్టివో నిర్ణయించుకొని మనమును దత్కాలపు వారమే యయి చూచినచో సర్వమును గోచరింపక మానదు.

మహాకావ్యమునకు

క. "పురసింధునగర్తు వనశశి, సరసీవనమధురతిప్రసంగవిరహముల్
పరిణయ తనయోదయ నయ, విరచనయాత్రాజిదూత్యవిభువర్ణనముల్."
(నరసభూ. ద్వి. 166.)

అనుసష్టాదశవర్ణనములు సమగ్రముగాఁ గాని, యీషదల్పముగ నసమగ్రముగాఁ గాని యుండవలయు నని లక్షణకర్తలు నిబంధించి యున్నారు. అప్పకవి 22 వర్ణన లుండవలె నన్నాఁడు. (చూ. అప్ప. ప్ర. 28) ఇంతకును

"వాక్యం రసాత్మకం కావ్యం దోషాస్తస్యాపకర్షకాః,
ఉత్కర్షహేతవః ప్రోక్తా గుణాలంకారరీతయః." (సాహి. ద. ప్ర. పరి.)

అని విశ్వనాథపండితుఁడు నిర్వచించి యున్నాఁడు. కనుకఁ గావ్యనిబంధనములను లోఁబడినప్పుడు సాధ్య మైనంతవఱకు నపకర్షకహేతువు లైన దోషములకుఁ జోటీక, యుత్కర్షహేతువు లైనగుణాలంకార రీతులనే పొసఁగించుచుఁ బ్రబంధనిర్మాత తనకల్పనాచాతుర్యమున నేమి, మఱొక్కటనేమి యెట్లయినను "సమానానా ముత్తమశ్లోకో అస్తు" అన్నట్లు గడంగఁ జూచును. ప్రాచీనలక్షణముల నుల్లంఘించుటచే మహాకావ్యత్వమునకు భంగము వాటిల్లు నని పాటించినవారు పూర్వులు. అవి మనముక్కునకు సూటిగా లే వని యాయాయంశముల నెత్తి తప్పు పట్టుట యంత సమంజస మనిపింపదు. ఈప్రబంధనిర్మాతయుఁ బ్రాచీన నియమములను సమగ్రముగాఁ బాటించి కృతార్థుఁ డైనవాఁడు.

గ్రంథకర్తృత్వము.

నెల్లూరుమండలములో నేకకాలమున నొక తావునుండియే యీప్రబంధరాజముతోపాటు బయలుదేఱినమహాప్రబంధములు మఱి రెండు గలవు. కంకంటి పాపరాజుగారి యుత్తరరామాయణ మొకటి. ధరణి దేవుల రామమంత్రిగారి దశావతారచరిత్ర మొకటి. ఈ రెండు ప్రబంధములను గూడఁ బుష్పగిరి తిమ్మనయే రచించి వారి కొసఁగె నని

కొండ అనుచున్నా రనియుఁ, బుష్పగిరి తిమ్మన్న ప్రౌఢకవి యగుటచేతను, అందఱును నొక్కదేశములో నుండుటచేతను నిట్టిప్రవాదము గలిగినదే గాని కవిత్వశైలిని బట్టిచూడ నీగ్రంథకర్తృత్వారోపణము నిరాధారమనియు, నందులోను బాపరాజునకు మాత్ర మీతఁడు సహాయుఁ డైనాఁడే గాని దశావతారచరిత్రములో నేమాత్రమును నీతనికి సంబంధము లేదనియు వీరేశలింగం పంతులవారు కవులచరిత్రలో నిర్ణయించి, యుత్తరరామాయణకర్తృత్వారోపణమునకు లోకప్రవాద మిట్లున్నదని వ్రాసియున్నారు.-"కంకంటి పాపరాజు ప్రళయకావేరీపట్టణములో నమీనుగా లౌక్యాధికారమం దుండినవాఁడు ఆకాలమునందే యీయనవద్దఁ బుష్పగిరి తిమ్మన్న కొంతఋణముచేసి యాయప్పు తీర్వలేక యీపుస్తకమును దానిక్రిందఁ జేసి యియ్యఁగా ౧౭౯౦ వ సంవత్సర ప్రాంతమున నుత్తరరామాయణనుమ బాపరాజు తనపేరితోఁ బ్రచురించెనని చెప్పుచున్నారు.".అని, "లేనిది పుట్టఁబోదు అనునది కొంతవఱకు నిజమని యాలోచించినచో నిది కూడఁ బొసఁగవచ్చును. కావ్యం యశసేఽర్థకృతే..." అని యున్నది గదా! కంకంటిపాపరాజు ధనాఢ్యుఁడై యుండి తనసహశ్రోతకుఁ గొంత ధనసాహాయ్యము చేసి తానును దన సహశ్రోత యంతవాఁడే యగుటం దన్నిష్కృతియను పేరిటఁ బ్రబంధము చేసి యీవలసిన దని యన్నను ననవచ్చును. లేదా గ్రంథము వ్రాసికొని వచ్చి యిది దానికి సరిపుచ్చుకొనవలసిన దని కోరఁగా నొప్పుకొని యైన నుండవచ్చును. ఇరువురిమనస్సు లొక్కటి యైనప్పు డెట్లు చేసినను జేయవచ్చును. ఈయూహావలన మహాప్రౌఢప్రబంధకర్త యగుపాపరాజున కసమర్థత్వము నారోపించుట గాదు. ఆతఁడు "చతుర్విధానవద్యకవిత్వవిద్యావధానాధునాతనభోజరాజ... విష్ణుమాయావిలాసాభిధానయక్షగాననిర్మాణప్రవీణ..."అని తన చెప్పికొన్నంతట సమర్థుఁడే యని యనుటకు సందియము లేదు. కవితాశైలినిబట్టి చూడ నుత్తరరామాయణమునందు ఆదిశ్రీకారమునుండి యంత్యాక్షరమువఱకును బదగుంఫనమున నేమి, సమాస జాటిల్యమున నేమి, నేర్పు కూర్పువలన నేమి, యూహాపోహలనేమి పద్యముల యెత్తుగడల నేమి, యతిప్రాసప్రయోగముల నేమి, పుష్పగిరి తిమ్మన్న యే

సమీరకుమారవిజయము వ్రాసినతరువాత వ్రాసినట్లుగాఁ దోఁపకపోదు. ఉత్తరరామాయణరచనకుఁ బుష్పగిరి తిమ్మన్న తోడ్పడినట్లు,

మ. "హనుమద్దివ్యపదారవిందమకరందానందనేందిందిరా
త్మ ననేకాంధ్రకృతిప్రకల్పనసమర్థుం బుష్పగిర్యప్ప నా
ర్యునిసత్పుత్రునిఁ దిమ్మనాఖ్యకవిచంద్రుక్ మస్సహశ్రోత్రఁ బ్రో
ద్దున నేఁ బిల్వఁగఁ బంచి కన్నుకల సంతోషంబునం దెల్పినన్. (౧ ఆ. 24.)

మ. అతఁ డానందముఁ జెంది నన్నుఁ గని యత్నా జాళవాపైఁడికిం
గృతవర్ణాంచితరత్న మబ్బినటు లయ్యెక్ నీవు వాక్ప్రౌఢిమక్
గృతి సేయంగఁ దొడంగురామకథకుం గృష్ణుండు రాజౌటఁ బ్ర
స్తుతిఁ గావింపఁగ మాకు శక్యమె భవత్పుణ్యప్రభావోన్నతుల్? (౧ ఆ. 25.)

తే. అని కిరీటికి శౌరి తోడైనయట్టు, లమ్మహాకవి సాహాయ్య మాచరింపఁ
గృతి నొనర్పంగఁ బూనినయేను మొదట, నెంతు మద్వంశవిధ మది యెట్టు లనిన."
(౧ ఆ. 26.)

అని పాపరాజు చెప్పుకొని యున్నాఁడు కనుక నుత్తరరామాయణములోఁ దిమ్మన్నకవిత్వమున కవకాశ మున్నది. అది యెంతవఱకు— ననునదియే తెలనియంశము. అయినను నొక్కింత పరికింతము. ఉభయత్ర సాకేతపురవర్ణన మున్నది. ఉభయత్ర భగవత్సాక్షాత్కారమును, వరప్రదానమును నున్నవి ఆంజనేయజన్మాది వృత్తాంత మున్నది. ఉత్తరరామాయణములో రంభా వేదవతీ రావణుల సమావేశమును, సమీరకుమారవిజయములో ధాన్యమాలిశాండిల్యసమావేశమును నున్నవి. ఉభయత్ర ఋతు గాని సూర్యాస్తమయ చంద్రోదయాది వర్ణనము లున్నవి. వీని యన్నింటను ముందు రచియించిన సమీరకుమారవిజయములోని భావములను బోలికను మఱింత పెంచి వ్రాసి నట్లుగా నొక్కవాక్కున వెలువడినధోరణిగాఁ గన్పట్టక మానదు. సమానకథానకవర్ణనముపట్ల పూర్వగ్రంథములోనిపదములును, భావము ను దాఁటుమాత్రైయయిన రెండవదానిలోఁ గన్పట్టకపోవు. వాని నెల్ల నిటఁ జూపుటకు వలను పడదు అయినను దిక్మాత్రముగఁ జిత్తగింతురు గాక. ఆంజనేయజననఘట్టములో

ఉ. "ఈతఁడు సర్వలోకహితుఁ డీశ్వరవీర్యజుఁ డాంజనేయుఁ డ
త్యాతతబాహుశౌర్యనిధి యయ్యును గేవలశైశవంబుచే
... ... (సమీ. ద్వి. 137.)

క. పం డుండఁ జేరి కన్నుల, పండువుగా నేఁడు చూడఁబడసితి ననియు
ద్దండతఁ గవిసిన రవి వే,ఱొండొకమతి వేఁడి చూపకుండె నెనరునన్."
(సమీ. ద్వి. 138.)

చ. "జగదుపకారి యీప్లవగచంద్రుఁ డటంచుఁ దలంచి భానుఁడుక్
దగదగ మండుచుండు కిరణంబుల వేఁడిమిఁ జూపఁ డయ్యె." (ఉత్త. పం. 104.)

తే. "బాహుబలభూతి శ్రీగంధవాహసూతి, ప్రళయఝంఝూసమీరంబుభాతిఁ గదియ
నభ్రమాతంగము శారదాభ్రరీతి, భీతిఁ జెరలిన జంభాభియాతి కనలి."
(సమీ. ద్వి. 157.)

తే. "కేసరికిశోర ముద్భటక్రీడ మీఁది, కుఱికినంత భయభ్రాంతు లొంది చండ
పవనహతిఁ దూలుశారదాభ్రంబులీల, నభ్రముఖిభుండు దెరల జంభారి గెరలి."
(ఉత్త. పం. 110.)

బ్రహ్మ కేసరితో నంజనాజన్మవృత్తాంతము చెప్పుఘట్టములో

సీ. "పదనలోచనకైరవమున రాకాచంద్ర కమలంబులకుఁ బొందు గలుగఁజేయ
మందస్మితోష్ఠదంభంబునఁ జంద్రికోదయరాగములకు బాంధవ్య మునుప
గమనలీలావలగ్నచ్ఛలంబున మత్తకరికేసరులకు సఖ్యంబు నెఱప
సరసభాషారదచ్ఛద్మంబునను శుకీదాడిమీబీజాళి దగులుపఱప

తే. నేఁ బ్రయత్నంబు చేసి యీయిందువదన, సృజన సేయుట దెలియక చేసె దలుక
కుమ్మరికినొక్క యేఁడును గుదియ కొక్క, పెట్టనెడుమాట నిజము గాన్పించెనిపుడు."
(సమీ. ప్ర. 183.)

ఉత్తరరామాయణమున బ్రహ్మ యింద్రునకహల్యాశాపవృత్తాంతమును జెప్పుఘట్టములో

సీ. "కమలవైఖరిసుధాకరకళావిభవంబు లొకటియై చెలువొంది యుండుటకును
భ్రమరసంపదలు సంపఁగెపువ్వువిలసనం బొకటియై చెలువొంది యుండుటకును
దాడిమీబీజసంతతి శుకమణిముఖం బొకటియై చెలువొంది యుండుటకును
శంఖసౌభాగ్యంబుఁ జారువీణాస్వరం బొకటియై చెలువొంది యుండుటకును

తే. నేఁ బ్రయత్నంబు సేసి యిన్నెలఁతకన్ను
గవ మొగము చూపుగమి నాసికయు రదములు
మోవి కంఠంబు సుస్వరమును సృజించి
కాంచితి సురేంద్ర! యఘటనాఘటనపటిమ." (పం. 26.)

హనుమంతుని విద్యాభ్యాసఘట్టమున సమీరకుమారవిజయములో

మ. "జలజాప్తునకుం బ్రదక్షిణనమస్కారాలు గావించి ముక్
బలి నర్థించి త్రివిక్రమస్ఫురణఁ జూపంబూను విష్ణుండునుం
బలెఁ దారల్ మొలనూలుముత్యములరూపం బూన నానాదిశా
వలయవ్యాపకుఁడై కపీంద్రుఁ డలరెన్ స్వైరప్రచారోద్ధతిన్." (ద్వి. 217.)

ఉత్తర రామాయణములో

క. "మును హరి త్రివిక్రమాకృతి, గనిపించినయట్టుల నూర్ధ్వకస్ఫురమెల్లన్
దనుమయముగ నిండిన నీ, హనుమత్కాయముఁ జూచి వెఱచె నఖిలజగంబుల్." (పం.139.)

సమీరకుమారవిజయములో

శా. "భానుం డద్భుతచిత్తుఁడై పలికె." (ద్వి. 222.)

ఉత్తర రామాయణములో

శా. "భానుం డద్భుత మందె నంత." (పం. 140.)

సొంతము చిత్తగింపుఁడు.

సూర్యాస్తమయవర్ణన. సమీరకుమారవిజయములో

చ. "ఉదయధరాధరాగ్రమున నుండియు నస్తముఁ జెందఁ దాను ము
ప్పది గడియల్ ప్రయాసపడుపద్ధతి నొక్కక్షణంబులోపలం
బదములు నిల్పునట్టి హనుమంతుఁడు చూడఁగ నెట్టు నిల్వఁ బో
యెద ననుసిగ్గుచేఁబలె దినేంద్రుఁడు పశ్చిమవార్ధిఁ గ్రుంకినన్." (తృ. 66.)

ఉత్తర రామాయణములో

మ. "తరుణాదిత్యుల నిగ్రహించుటకుఁ గా దండెత్తె నాదిత్యభీ
కరుఁ డిప్పం క్తిముఖాసురుం డితని రంగద్దోగ్రప్రతాపంబు నే
జరతాదిత్యుఁడ నోర్వనేర్తునె వృథా దండత్వ మింకేలనన్
కరణిన్ భానుఁడు మందరశ్మి యగుచుం గన్పించె దోషాగ్రమందునన్." (చ. 149.)

సమీరకుమారవిజయముకంటె నిందుఁ దమోవర్ణన మధికము.

చంద్రోదయవర్ణనము. సమీరకుమారవిజయములో.

సీ. "నిశ చకోరద్విజనికరంబునకు నిడ్డ కెంపుటక్షతలపొన్నిన్నె యనఁగ

... ... " (తృ. 242.)

ఉత్తరరామాయణములో

సీ. "యామిని ప్రాణనాయకురాక విని వానియడుగుల కిడినట్టిమడుఁగనంగ

... ... " (చ. 160.)

తరువాతిపాదములును సమానములుగానే దీనిలోఁ జంద్రికావర్ణన మధికము.

గానవర్ణనము. సమీరకుమారవిజయములో

సీ. "గవుసెనల్ సడలించి కవవీణె లూని తంత్రులు దీటి మఱి బీరడలు బిగించి"

పద్యమంతయును గ్రంథమునఁ జిత్తగింపుఁడు. (షష్ఠ-200)

ఉత్తరరామాయణములో

చ. "గవిసెన దీసి హొన్నుజిగికాయలు చన్నులు దాఁకఁ దంత్రులో
క్కవరుస దీటి మెట్టు లొడికంబుగ నొత్తి స్వరంబు లన్నియుక్
సవురు వహింపఁ దాళలయసంగతి గీతములుం బ్రబంధముల్
ప్రవణత నొక్కలేమ నరపాలునకుక్ వినిపించె వీణెయున్." (షష్ఠ. 134.)

సమీరకుమారవిజయములో

మ. "స్వరసందర్భ మయారె!, మేల్! శ్రుతులు, మజ్జారయ్య! రాయంబు, బా
పురె! యాలాపము, స్థాయి యౌర!, గమకంబుల్ మమ్మ!, గీతంబు ల
ద్దిర!, ముక్తాయము చాఁగురే! యని మరుద్దేవాత్మజన్ముండు, తుం
బురుదేవర్షుల మెచ్చె గానరస మింపుక్ సొంపు గావింపఁగన్." (షష్ఠ. 201.)

ఉత్తరరామాయణములో

చ. "స్వరము లయారె!, మేలు! శ్రుతి, చాగురె! మూర్ఛన, కంపితంబు బా
పురె!, బళిరయ్య! డాల్, మెఱసెఁబో! నెఱమీటుకులంబు, తాయి య
ద్దిర!, స్ఫురితంబు మమ్మ! యని లేనియ లొల్కెడుజిల్గుపాటలోఁ
దరుణి విపంచి మీటె వసుధాపతి మెచ్చుకొనక్ రసజ్ఞతన్." (షష్ఠ. 135)

రతాభిలాష. సమీరకుమారవిజయములో

ఉ. "కొ ప్పొకచేతఁ బట్టి తళుకుల్ నునుఁజెక్కులి నొక్కి తేనియల్
చిప్పిలుమోవి పంటఁ దగిలించుక సత్కృతి నింపఁ గెంపులం
గప్పి కవుంగిలించుకొను గాఢత ముచ్చుగ నీవి వీడఁగా
ముప్పిరి గొన్న మోహమున ముద్దియఁ గూడి సుఖించు టెన్నఁడో." (తృ. 240.)

ఉత్తర రామాయణములో

ఉ. "కొ ప్పొకచేతఁ బట్టి మదిఁ గోరిక లీరిక లెత్తఁ దేనియల్
చిప్పిలుమోవిఁ గ్రోల నునుఁజెక్కులి నొక్కుచు గుబ్బ లంటుచున్
గప్పురవీడె మిచ్చి తమకంబున నీవి వదల్చి యంత నీ
గొప్పపిఱుందుపై నొలసి కూడినమేటికి స్వర్గ మేటికిన్" (చ. 199.)

సాకేతపురవర్ణనములో సమీరకుమారవిజయమునందలి.

మ. "పురిఖేయంబుఁ బయోధినిం గని జనంబుల్ రెంటికిన్ భేదమే
ర్పఱుపం జాలకయున్న బ్రహ్మ విపరింపం బూని వారాశిపైఁ
గర మొప్పన్ మషిముద్ర వైచె నదియే కావున్న నీలచ్ఛవిన్
ధరియింపం గత మేమి యేటికి సముద్రఖ్యాతి మున్నీటికిన్."

అను (ప్ర 49) నీపద్యమే యుత్తరరామాయణమునందును (ప్ర. 56) గూర్పంబడినది. రెండుగ్రంథములను సవిమర్శముగా సాంతము చూచినచో నొక్కముఖమునుండి వెలువడినవాక్కుగనే గన్పట్టకపోదు. అతిద్రాఘిష్ఠంబు లగుసమాసములును, వచనంబులును, అచ్చతెనుఁగుకూర్పులును, లోకోక్తులును, అర్థాంతరన్యాస ముక్తపదగ్రస్తాదులును రెండింటనుగలవు మొత్తముపైని సమీరకుమారవిజయముకంటె నుత్తర రామాయణములో మెఱుఁగుపెట్టఁబడిన దని చెప్పక తప్పదు. పైని గనఁబఱచినయేకదేశసామ్యమునుబట్టియే గాదు సాంగముగాఁ దిలకించినచోఁ దిమ్మకవియే సమీరకుమారవిజయమును రచించినతరువాతఁ గంకంటి పాపరాజునకు సాహాయ్య మొనరించుపేరిట నేమి ఋణమీఁగుట కొఱ కేమి యుత్తరరామాయణమును రచించె నని చెప్పుట కనువుగ నున్నది. ఎట్లు లేదన్నను నుత్తరరామాయణములో నతనికవిత్వము మువ్వాతిక పాలైన నున్నదిగాని లేక పోలేదు.

పుష్పగిరితిమ్మకవి భర్తృహరి నీతిశతకమునుగూడ నాంధ్రీకరించి యున్నాఁడు. ఇతఁడు మహాప్రౌఢకవి. వశ్యవచస్కుఁడు. దేవతావరప్రసాది. ఇతనికవిత్వ మతిధారాళము. సందర్భోచితశైలిని జక్కఁబఱచుటయే యితనియందుండెడిమహిమ. ఏఘట్టమును జదివినను బాఠకలోకమును దన్మయావస్థలోఁ దలమున్కలు సేయు ప్రతిభ యీతనికవితయందు నిబిడీకృతమై యున్నది. అర్థాంతరన్యాసములపొందిక చాల మనోహరము. మఱియు నీతనికవిత్వమునందుఁ గైశిక్యాదివృత్తులును, వైదర్భ్యాది రీతులును, ఓజఃప్రభృతి గుణంబులును, శృంగారాది రసంబులును, మున్నగునవి తత్తదుచితస్థలంబులం దెచ్చుటఁ జూచిన నచ్చట మూర్తీభవించి యున్నవి. ఇక్కవికుంజరుఁ డాంధ్రగీర్వాణభాషాసాగరమున ఏచ్ఛలవిడి విహరించినవాఁడు. అతివిచిత్రములైన వాగ్గుంభనములు. అనుపమానములైనపోకడలు. అసాధారణమైనధార. ఇందులో నొక్కొక్కదాని కుదాహరణములు చూపవలె నన్న గ్రంథము పెరిఁగి పోవును గనుక నాయాభాగములను గ్రంథమునందే చిత్తగింపఁ బ్రార్థించుట సముచితము.

ప్రయోగసాధూకరణము.

పరమేష్ఠిసృష్టియే రమణీయతలో నొక్కింత లోటుపాటుకల దని మహాకవికాళిదాసు 'ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః' అని చెప్పి యున్నాఁడు. కావునఁ బరమేష్ఠి సృష్టిలోఁ జేరినప్రతియొక్కదానికిని నీదోషము పట్టక తీఱదు. కనుక నీవిషయముగూడఁ బ్రస్తావనకుఁ దేక తప్పదు. ఆంధ్రభాషకు వ్యాకరణ మత్యల్ప మనియు, నసమగ్ర మనియు, ఆంధ్రవాఙ్మయము వ్యాకరణాతీతముగ నున్నదనియు నెల్లరు ననుచున్న మాటయే. పూర్వాపూర్వలక్షణగ్రంథముల నుత్తరోత్తరములు మించి పోవుచున్నం గూడ నీనాఁటికిని సమగ్రత్వమును సంపాదింపఁ జాలకున్నవి. ఆలక్షణ గ్రంథముల లోను గొన్ని పక్షపాతబుద్ధితో సంతరింపఁ బడినట్లు కానవచ్చెడిని. అభిమానమూలమున నొక రొప్పినదాని నింకొక రొప్పక నానాముఖములుగ నున్నవి. కనుక నొకలక్షణకవిమతప్రకార మసాధు వైనది మఱొకలక్షణకవిమతప్రకారము సాధు వగుచున్నది. ఇన్నిటికిని సమగ్రలక్షణ గ్రంథము లేనికాలములో రచింపఁబడినగ్రంథములలోని ప్రయోగములే కొంతవఱకు స్వయంసాధువులు గావలసి యుండును. ఇట్టిస్థితిలో నట్టిప్రయోగముల నిందు విచారింతము.

ఈకవికి రేఫ ఱకారమైత్రి సమ్మతము.

'అటువలె, ఇటువలె, ఎటువలె'ననునవి 'దానివలె, దీనివలె, దేనివలె' అనియుండవలె నందురు ఈరూపములు చాలమంది మహాకవుల కృతులలోఁ గన్పట్టుచున్నవి. కనుక నివి 'అటువంటి, ఇటువంటి' యను విశేషణరూపములకే యుపమానరూపము లగుట సాధువు లన వచ్చును.

'ఎత్తుక, పూనుక' మొదలైనరూపము లిందుఁ గలవు. ఇవి 'ఎత్తుకొని, పూనుకొని' యని యుండవలసి యుండును. ఈరూపముల విషయమై 'ఉత్తరస్య కొనో ర్ధాతోః కం బుధాః కేచి దూచిరే.' అని హరికారికావళి (ప్రకీర్ణ. ౧౧ శ్లో.) సాధించినది. ఇది మనసునఁ బెట్టుకొనియే 'కొనుధాతువిరహితము లైనక్త్వాంతరూపములు భాస్కరరామాయణము, అప్పకవీయము, అచ్చతెనుఁగు రామాయణము మున్నగు గ్రంథములలో ననేకప్రయోగములు గన్పట్టుచున్నను వానివిష

యము బాలవ్యాకరణములో నెత్తుకొనలే' దని గుప్తార్థప్రకాశికలో హెచ్చరిక చేయఁబడినది. హరికారికావలీమతమున నీరూపములు సాధువు లగుచున్నవి.

వ్యతిరేకక్త్వార్థము లై కళలైన 'లేక ఉండక' మున్నగువానికి ద్రుతాంతరూపములు (లేకన్-ఉండకన్) ఇందుఁ బ్రయుక్తములు. ఈ రూపములను ప్రౌఢవ్యాకరణము సాధించినది. (చూ. సంజ్ఞా. త్రి. శబ్ద ౧౧౬)

ఏనుఁగుకు (ద్వి ౧౯౬) ఖగరాజుకు (షష్ఠ. ౧౩౪) అనునవి 'ఏనుఁగునకు, ఖగరాజునకు' అనియే యుండవలె నందురు. ఇందులకు

సూ. కుపర్ణకంబు పరం బగునప్పుడు కవిత్రయంబువారి ప్రయోగములం దక్కఁ దక్కినమహాకవి ప్రయోగములందునుం గొన్నియెడల నగాగమంబు చూపట్టదు.
(శబ్ద. ౧౯.)

అని ప్రౌఢవ్యాకరణములో సూత్రకల్పనము చేసి కుత్సార్థదోషస్ఫురణము లేకుండ, ఉవర్ణాంతశబ్దములపై నిత్యముగా నగాగమము వచ్చి తీఱవలెనని వివరింపఁబడినది. కవిత్రయములో నొక్కఁడగు నెఱ్ఱాప్రెగ్గడ నరసింహపురాణములోను నగాగమరహితములైన ప్రయోగములు రెండున్నవి.

క. "గరుడాచలాంచలోజ్జ్వల, గరుడాసీనునకు సిద్ధగరుడామరుకున్. (పీఠిక. 38.)
చ. ...నీ, కనినపదంబుఁ ద్రిప్పఁగ జగత్పతిపద్మజు కైనఁ బాడియే." (౫. ఆ. 28.)

చేతున్ (తృ-౫౫ షష్ఠ-౭) ఇట్టి విందుఁ గలవు. 'చేతురు కోతురు ఇత్యాదు లసాధువు లని యెఱుంగునది' బాలవ్యాకరణము. (క్రియా ౧౦౪) ఇట్టిప్రయోగములు లక్షణకర్తలగు కూచిమంచి తిమ్మకవ్యాదులకృతులయందును దఱచుగఁ గానంబడియెడి.

వచ్చితసురేంద్రా! (ప్ర-౧౫౮.) వచ్చితిన్ + అసురేంద్రా = వచ్చితి నసురేంద్రా యనియే యుండవలసినట్లు బాలవ్యాకరణసిద్ధాంతము. 'నిత్యమనుత్తమపురుషక్రియా స్వితః' అని యాంధ్రశబ్దచింతామణి. దీనికి వ్యాఖ్యానము సేయుచు నహోబలపండితుఁడు 'సేవించితిన్ + అచ్యుతుని = సేవించి తచ్యుతుని-సేవించితి నచ్యుతుని' అని

యుదాహరించియున్నాఁడు. భారతము వ్రాఁతప్రతులయం దిట్టిరూపము లున్నవని పరిశోధకులు చెప్పుచున్నారు. కనుక నీసంధి యహోబలపండితుని మతమున నసాధువు గాదు.

'ఒసఁగ నన్న న్నట్ల కా నిమ్మటంచు' (తృ-౯౭) 'లుక్సంశ్లేషౌ నాచి' అను సూత్రమును బట్టి 'ఒసఁగ నన్న నట్ల' అని సాధురూపము. ఇట్టిరూపములను సాధించుటకే ప్రౌఢ-సంధి-3 వ సూత్రము కల్పితము. ఈవిషయమై సుప్తార్థప్రకాశికలో 'వలసినచోఁ గ్వాచిత్కంబుగా ద్రుతముపై ద్రుతము ప్రయోగింపవచ్చు నని వ్యాకరణకర్త లెల్లరును నిర్వివాదంబుగా సమ్మతించుచున్నారు' అని యిట్టిరూపములపట్ల 'ఒసఁగ నన్నన్ + ను + అట్ల' అని ద్రుతముపై ద్రుతముగాఁ జెప్పవలయునే గాని నకారద్వయసహితస్థలంబులు సంశ్లేషంబు లనఁ గూడ'దని ప్రౌఢ వ్యాకరణాభిప్రాయమును సంస్కరించియున్నారు. (చూ. సుప్తా. సంధి. ౧౮ వ సూత్ర వివరణము.)

కల్పించక, ఘోషించక (తృ. 265) ఇత్యాదిరూపములు పకారాదేశము వచ్చి కల్పింపక, ఘోషింపక అనియే యుండవలె నని బాల. వ్యా. క్రియా ౮౮ సూత్రము విధించుచున్నను వీనిని ప్రౌఢ. వ్యా. క్రియా 16 సూత్రము సాధించుచున్నది.

సీ. తే. .. ఇది తపోధనపరితోష మిది విశేష,మీనసరంబు సరంబులమీనసరంబు (చ.౧౫౫)

అని సాంత మైనసరశ్శబ్దము సరం బను రూపమునఁ గానంబడియెడి 'పయః' ప్రభృతులసకారంబునకు లోపంబు లేదు. 'పయస్సు, వయస్సు, సరస్సు' అని బాల. తత్స. ౮౦ వ సూత్రోదాహరణము. దీనింబట్టి 'సరము' అని కాఁగూడదనట్లు తేలుచున్నది. సుప్తార్థప్రకాశికలో, 'సరము' అనుటకు ఘటికాచలమాహాత్మ్యమునందలి యొకపద్యమునుదాహరించి 'యీపద్యముయొక్క ముఖస్థమగు సీసమందలి ప్రతి పాదాంతమందును గ్రమముగా, సపసరంబు, కలధ్వరంబు, మౌక్తికసర, వరంబు, రోలంబపరికరంబు, అను నంత్యనియమముతో మానససరంబు' చేర్పఁబడి ప్రయోగింపఁబడినది. ఈప్రయోగంబునకు సహాయమైన ప్రయోగాంతరంబు గానిపింపదు' అని వ్రాసియున్నారు ఇచటఁగూడ 'మీనసరంబు' అను దానింబట్టి యంత్యనియమముతో 'ఈసరంబు;

సరంబుల' అని ప్రయోగింపఁబడినవి. కనుక నిట సరం బనియే కవి ప్రయుక్తమైన పాఠమగును. అగుచో నీశబ్దమునకుఁ బ్రయోగాంతరము గానిపింపలేదన్న గుప్తార్థప్రకాశిక కిదియొక సాహాయ్యకారి యగుచున్నది.

విచారణీయములు.

శా. "సన్నాలించు ననుఁ గణించు ... ... సర్వాత్మనా
సన్నే కాని భజింపఁ డన్యు నితఁ డన్నా," (షష్ఠ. 24.)

ఇట 'సర్వాత్మనా' యనునది సంస్కృతవిభక్తిపైననే నిల్చి వాడుకప్రకార మతిరమణీయతను గూర్చుచున్నది. అనుకరణరహితము గను గొన్ని ప్రయోగము లున్న వని ప్రౌఢ. వ్యా. సంజ్ఞా ౧౫ వ సూత్రము సాధించినను నయ్యది వాక్యపరముగా నున్నది గాని పదపరముగా లేదు. అయినను వాడుకలోని కమనీయతంబట్టి కాఁబోలునిట్లును మఱికొందఱు ప్రయోగించి యున్నారు.

సీ. ఆ. "వచ్చునే ప్రధానవైరేణ మరణంబు, ధ్రువ మనంగ వినఁడె దివిజవిభుఁడు"
(నన్నెచోడుని కుమారసంభవము.)

ఉ. "తారకనామమంత్రజపతత్పరుఁడన్ తవ దాసదాసుఁడన్."
(అధ్యా. రా. అర. 58.)

కవి ప్రౌఢుఁడు గనుక స్థితస్య గతి శ్చింతనీయా యని యున్న ప్రయోగములకు సాధ్యమైనంతలో గతి గల్పించుటకే లక్షణకర్తల యభిప్రాయములను దెలియఁబఱచితిని. అనభిమతము లైనయంశములను బ్రాజ్ఞులు తమయనుభవమునఁ ద్రోసి పుచ్చి సాధురూపములనే భజింతురు గాక యని నాప్రార్థన.

మ. "తరమేఘోపరి ... ...
దరిసింపన్ వనరాశి యాటోదవు ముక్తాజాలమో! నాఁగ ... (ప్ర. 126.)

ఉ. ఇచ్చినమచ్చికన్ వినయ మేర్పడఁ గైకొని వీరపత్ని యా
టిచ్చ రణంబు సేయుతమి హెచ్చినసిగ్గున మోము వాంచె." (పం. 69.)

ఇట రెండుచోట్లను 'ఔటన్' అనునది హేత్వర్థబోధక మయి ద్రుతాంత మయ్యు సంధి చేయంబడినది. ఇది విచార్యము.

ఉ. "ఆపవనాత్మజన్మునిమహత్త్వము లివ్వియ కావు రాఘవ
క్ష్మాపకులేశ్వరుండు హయసత్రసహస్రము లాచరింపఁగా
నాతనికై యొనర్చెను సహాయము లవ్విధ మెట్టులన్న." (పం. 164.)

ఇట ధర్మవాచక మైనసహాయశబ్దము 'తోడ్పాటు' అనునర్థ మిచ్చు ధర్మార్థవాచకముగాఁ బ్రయుక్తము. ఈశబ్ద మమహత్తున సహాయము అని యయి తోడు అనుధర్మివాచ్యత్వమును బడయుచున్నది. 'తోడు' అనునర్థమం దమహద్రూపముతోఁ దిక్కన కేతన శ్రీనాథాదుల కృతులలోఁ బ్రయోగములు కానఁబడుచున్నవి.

ఉ. "... కౌరవనాథుఁ డిట్లనియెఁ గయ్యము సేయువగన్ సహాయముం
గోరి ... ..." (భార. ఉద్యో. ప్ర. 69.)
(మా. భార. విరా. పం. 18. ఉద్యో. ప్ర. 15-30.)
(దశకుమారచరిత్రము. తృ. 90.) (శృంగార. నై. తృ. 63.)

ఇట సాహాయ్య మని ధర్మపరముగనే యర్థము చెప్పవలసి యున్నది. అగుచో నీప్రయోగము విచారింపవలసి యుండు.

శా. "హస్తద్వంద్వము మోడ్చి...బ్రా
శస్త్యం బొందిన మీ రెఱుంగరె." (ష. 197.)

ఇటఁ బ్రాసము మాఱినది. సంయుతాసంయుతప్రాస మని చెప్పిన దానిలో నప్పకవి రేఫలకార శ్లిష్టములకే యంగీకరించినాఁడు. (చూ. తృ 214.)

సీ. "గర మూఁత గొని చివుక్కునఁ బైకి లంఘించి (ద్వి. 75.)
శా. భానుం డద్భుతచిత్తుఁడై పలికె నోప్రత్యక్షరుద్రావతా
రా! నన్నుం జను లాదరించుటకుఁ బేర్మిన్ వచ్చినా వింతె. (ద్వి. 222.)
మ. మకుటంబుల్ నిజపద్మరాగయుగ మంజీరాగ్రరత్నప్రభా. (పం. 64.)
మ. అమృతాంధోవర!... ... ...భాగ్య మా
యె మఱేమీ? యనుచున్ సుధాకలశ మియ్యం గొంచు నేతేరఁగన్."(పం.245.)

వీనిలో యతిభ్రమణములు గాన్పించుచున్నవి. వ్రాఁతప్రతులను బరిశీలించి చూచినచో వీనిలోఁ గొన్నిటికైన మార్పు లుండకపోవు.

పారావరము. తృ. 130. భుంజించు (భోజనార్థములో పం. 117 హనుమంతుఁడు, షష్ఠ. 11. ఉ...కుందనపు బొజ్జయగారు వచించె నేర్పు నన్. ద్వి. 172 (బహువచనకర్త కేకవచనక్రియ)ఇవి క్రొత్తగాఁ గనఁబడు చున్నవి. వీనింగుఱించి కోశపరిశోధన చేయవలసి యున్నది. ప్రత్యంతర సాహాయ్యము లేమింజేసి యచ్చటచ్చటఁ బోయినచోట్ల నట్లే యుంచ వలసి వచ్చినది. ముద్రణస్ఖాలిత్యములు కొన్నియుండవచ్చును.

కూర్పునేర్పు.

శా. "మాం పాహీతివచస్కులై భయమునన్ మాటాడలే కంగముల్
గంపింపన్ జపమాలికల్ విడిచి సాక్షాత్కారుద్రక్రియా
సంపన్నుం డిదె వచ్చె లోకము గ్రసింపం బూని యిమ్మేటికిన్
సంపశ్యామి వచింపవే శుభకటాక్షం బుంచవే మాయెడన్." (ద్వి. 135.)

ఇట ఫలభ్రాంతిచే సూర్యునిమీఁది కేఁగు హనుమంతునిఁ జూచి భీతులైన సూర్యపారిపార్శ్వకులు తమ్ము రక్షింపు మని సూర్యునితో మొఱపెట్టుకొను సందర్భమున మనకవి వేదపరిభాష చేసియున్నాఁడు. ఈఋక్కు యజుర్వేదమునందు మొదటికాండలో శివప్రశ్న ఉవ అను వాకములో నిట్లున్నది

"సంపశ్యామి ప్రజా అహ మిడప్రజసో మానవాః,
సర్వా భవంతు నో గృహే."

దీనికి

"సంపశ్యామి ప్రజా అహ మితి గృహాన్ ప్రేక్షతే"

అని కల్పసూత్రము.

ఇట నీపరిభాష 'మావారిని నేను జక్కఁగాఁ జూచుచున్నాను. వీరందఱు నాగృహమునందే యుందురు గాక. నేను జాగరూకుఁడనై గృహమును గాపాడుచున్నాను' అనునర్థమును బోధించెడిని. ఋక్కులోని యేదే నొక్కపదమును సంకేతించుకొని వేదపరిభాష చేయు చుండుట వైదికుల కభ్యాసము.

'హేళనచేసినాఁ' డనుటకు 'యద్దేవా చేసినాఁ' డని—నెయ్యికి 'తేజోవా' అని—ధనమునకు 'సంతాస్వ సించామి' అని—రూప్యమునకు 'వాయవ్య' మని వేదపరిభాష. ఆఋక్కులు:—

యద్దేవా దేవహేళనం. తేజోవా ఆజ్యం. సంత్వా సించామి యజుషా ప్రజామాయుర్ధనంచ. వాయవ్యగ్గ్శ్వేత మాలభేత."

ఇట్టి వేదపరిభాష వ్యవహారానుకూలముగఁ గొంతవఱకుఁ గలదు

"సుఖ స్యానంతరం దుఃఖమ్ (తృ. 87.)
పదువఁ బెట్టిన మునుపటి మాట పోయె. (షష్ఠ. 217.)
కుమ్మరికి నొక్కయేఁడును గుదియ కొక్కపెట్టు." (ప్ర. 183)

ఇత్యాది లోకోక్తులు—

"బ్రహ్మచారీ శతమర్కటః" (షష్ఠ. 158.)

ఇత్యాది సామ్యార్థములు.—

"బుద్ధిర్బలం యశో ధైర్యం" (షష్ఠ. 87.)

ఇత్యాది శ్లోకార్థములు.—

"ఘనప్రభావులకుఁ జిత్రమె యుల్లము చల్లసేయుటల్." (చ. 166.)
'తన్నుమాలి యైనం బరబంధురక్షణ మొనర్చుట పెద్దలకెలమే కదా!' (పం. 135.)

ఇత్యాది. (తృ. 94-171 షష్ఠ 9) అర్థాంతరన్యాసములు—

గర్భకవిత్వ చిత్రకవిత్వ బంధకవిత్వాదిచ్ఛందోవిశేషములును, సమాసపుష్టి - శబ్దజాలికల్యములును, యతిప్రాసప్రయోగవైచిత్రియు, అచ్చతెనుంగుకూర్పులును, సర్వాంగీణముగా నీగ్రంథరత్నమునకు మెఱుంగువెట్టుచున్నవి. ఇట్టి లోకోత్తర ప్రబంధమును రచించి యాంధ్రలోకమునకుఁ బ్రసాదించి చిరస్మరణీయుఁడైన శ్రీతిమ్మకవిసార్వభౌమునకేగాక దీనిని నూతనఫక్కిని ముద్రించి యాంధ్రలోకమునకు సమర్పించి పుణ్యము గట్టుకొన్న శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవారికిని నితోధిక శ్రేయోభ్యుదయాకాంక్షతో భాషాసేవకులపరమున ధన్యవాదము లర్పించుచున్నాను.

విమర్శనీయాంశము లింకను ననేకము లుండి పోయినవి. విస్తరభీతిచే మానవలసి వచ్చినవి. వాని నెల్లఁ బాఠకమహాశయులే చిత్తగింతురుగాక. యథాశక్తి విలోడించి విన్నవించుకొన్న దానిలోని లోపాలోపములను మన్నింపఁ బ్రార్థన. ప్రతిపద్యహృదయంగమమైనయీ ప్రబంధరాజమునుండి మచ్చునకుఁగా నేకొన్నిటినో పద్యముల నెత్తి

వ్రాయుట యమృతసాగరమునుండి గరిటెడమృతమును దీసి యిచ్చి నట్లగుంగాన నేయంశముల నైనను గ్రంథమునందే తిలకింపవలసిన దని ప్రార్థించుచు శ్రవణానందముతో విరమించుటకుఁగా రెండుపద్యము లను బఠించుచున్నాను.

ఉ. "చిత్తము పంచుటో హరి భజించుటొ బంధము లూడ్వ ధైర్యపుం
గత్తి ధరించుటో నియతి గైకొని మించుటొ యాత్మఁ గాంచుటో
చిత్తజరోగముల్ పెనుచు నీ కసుమాలపుఁదోలుబొమ్మతో
హత్తుట లేమి? పొమ్మన కహమ్ములు పూఁస్తు వితాక్రమించితిన్. (తృ. 249.)

ఉ. రిక్కలటెక్కు ద్రొక్కు తెలిటెక్కులపక్కిహుమాయి నెక్కి పెన్
మక్కువ నక్కరంబుచెలిమాటలపెక్కువ నిక్క వేల్పు లిం
పెక్కి భజింప గాడ్పుకడ కేఁగి కడాని మెఱుంగుఁబోఁడిరా
పొక్కిటిపాప కుందనపుబొజ్జయగారు వచించె నేర్పునన్." (ద్వి. 172.)

తేజస్వి నావధీత మస్తు.

ఓం శాంతి శ్శాంతిశ్శాంతిః.

ఇట్లు,
విద్వజ్జనవిధేయుఁడు,

కవితాసామ్రాజ్యము,
నంద్యాల.
4-12-29.

కావ్యతీర్థ మద్దులపల్లి. వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి..
ప్రధానాంధ్రపండితుఁడు, మునిసిపల్ హైస్కూల్

విషయసూచిక.

విషయము.	పుటసంఖ్య.
పీఠిక	1
షష్ఠ్యంతములు	5
ప్రథమాశ్వాసము.	
కథాప్రారంభము	6
శ్రీరామునివద్దకు నగస్త్యమహాముని వచ్చుట	9
శతకంధరునివృత్తాంతము	10
శ్రీరాముఁడు శతకంధరుని జంపువిధము విచారించుట	12
ఏకపాదరుద్రావతరణకథ	13
ఏకపాదరుద్రావతరణకారణమును రాముఁడు సీతకుఁ దెలుపుట ...	17
శివునివనవిహారాదివృత్తాంతము	18
కేసరి యనువానరునివృత్తాంతము	21
కేసరి శంబసాదనుని వధించినవృత్తాంతము	22
అంజనాజన్మాదివృత్తాంతము	25
అంజనావానరరూపిత్వాదివృత్తాంతము	31
ఆశ్వాసాంతము	32
ద్వితీయాశ్వాసము.	
అంజనాపూర్వజన్మవృత్తాంతము	34
కుంజరుఁ డనువానరుఁడు పుత్రార్థియై తపస్సు చేయుట	36
గౌతముఁడు కుంజరున కంజనను కూతుగా నిచ్చుట	37
అంజనకు ధర్మదేవత యెరుకతయై వచ్చి యెరుకచెప్పుట... ...	42
అంజన పెనిమిటియాజ్ఞచే వాయువునుగూర్చి తపంబుచేయుట ...	44
గ్రీష్మఋతువర్ణనము	45
వర్షఋతువర్ణనము	46
శిశిరఋతువర్ణనము	47
వాయుదేవునియనుగ్రహమున నంజన గర్భముధరించుట	,,
ఆంజనేయజననాదివృత్తాంతము	49
అంజనాదేవి ఆంజనేయుని గానక చింతిల్లుట	54
కేసరి యంజన నూఱడించుట	,,
దేవతలప్రార్థనవలన బ్రహ్మ హనుమంతుని మనుచుట	,,
బ్రహ్మాదు లాంజనేయునికి నలభ్యములైనవరము లిచ్చుట	56
వాయుదేవుననుగ్రహముచేఁ దనవద్దకు వచ్చిచేరినకొడుకు నంజన లాలించుట.	57

	పుట సంఖ్య.
హనుమంతుని శైశవక్రీడాదికము	57
హనుమంతుఁడు తల్లియాజ్ఞచే సుగ్రీవునొద్దఁ జేరుట	58
హనుమంతుఁడు సూర్యునొద్ద విద్యాభ్యాసము చేయుట	60
ఆశ్వాసాంతము	62
తృతీయాశ్వాసము.	
రామసుగ్రీవమైత్ర్యాచరణాదివృత్తాంతము	64
సూర్యాస్తమయవర్ణనము	72
ఆంజనేయుని సీతాసందర్శనాదివృత్తాంతము	73
మకరీశాపవిమోచనము	91
ధాన్యమాలి తనశాపవృత్తాంతమును హనుమంతునకుఁ జెప్పుట ...	93
చంద్రోదయవర్ణనము	96
ఆశ్వాసాంతము	103
చతుర్థాశ్వాసము.	
హనుమంతుఁడు బ్రహ్మలోకమునుండి గంధమాదనముఁ దెచ్చుట ...	109
రాముఁడు బ్రహ్మహత్యానిష్కృతికై శివప్రతిష్ఠ సేయుట	111
ఆశ్వాసాంతము	131
పంచమాశ్వాసము.	
ఆశ్వాసాంతము	166
షష్ఠాశ్వాసము.	
రాముఁ డగస్త్యునకు హనుమన్మంత్రమాహాత్మ్యముం దెల్పుట ...	169
శ్రీకృష్ణుఁడు హనుమంతునిచే గరుడగర్వభంగము చేయించుట ...	180
శ్రీకృష్ణుఁడు హనుమచేఁ దుంబురునారదుల గర్వమడఁగించుట ...	194
ఆశ్వాసాంతము	199
సప్తమాశ్వాసము.	
శ్రీకృష్ణుఁ డర్జునుని సేతుబంధనమును హనుమచే భంగపరిచుట ...	202
ఆంజనేయార్జునులు పరస్పరము పన్నిదము పరచుట	204
భీముఁడు హనుమవాలము నెత్తలేక పరిభవపడుట	206
హనుమంతుఁడు భీమునకు యుగధర్మములం దెల్పుట	209
హనుమ భీమునకు విశ్వరూపంబు చూపుట	210
భీముఁడు పురుషమృగమును దోడ్తెచ్చుట	213
ఆశ్వాసాంతము	218

శ్రీ ర స్తు.

స మీ ా ర కు మా ర వి జ య ము

పీ ఠి క.

శ్రీలీలం దిలకంబు కస్తురిని జిత్రింపంగ నీచెక్కుట
ద్దాలం జూచెద నీడ నానఁగఁ దదుద్యత్కాంతికర్పూరరే
ఖాలక్ష్మిం గన వింత యంచు మఱి దక్కం జూడు నాఁ జూచి పీ
ఠాళిన్ నల్వఁగ మెచ్చుసీత నగురామాధీశుఁ జింతించెదన్. 1

సీ. కులుకుసిగ్గొలుకుచూపులు భర్తమోముపై నలరుఁదావికి వ్రాలునళులఁ దెల్ప
మైసౌరభము నాఘనాస గంధవహాఖ్య కస్తోకసాఫల్య మావహింపఁ
గనకతాటంకకంకణకాంతి పతినీలమేఘవిగ్రహాయుక్తి మెఱుఁగుఁ బోల
నాననైందవమందహాసామృతము చెల్వుచూపుల కనిమిషస్ఫూర్తిఁ జూపఁ
తే. గేలుఁదలిరులతో సౌరసాలశాఖ
కల్పకముమీఁద విరులీనుకరణిఁ దరణి
కులుసిపై ముత్తియపుఁబ్రాలు వెలయ నించు
సీత లోకైకమాత రక్షించుఁగాత. 2

మ. మదనాగోద్ధతి మాన్చి స్వచ్ఛత రహింపన్ బర్వతాగ్రస్థిరా
స్పదలీలన్ విపులాగమైకవనసంచారస్థితిన్ మించి యు
గ్రదశన్ బంచముఖాఖ్యఁ గాంచఁ దగు దుర్గాశైలదుర్గస్థసీ
హృదయాధీశుఁ దలంతు మత్కలుషమత్తేభచ్ఛిదాకేళికిన్. 3

ఉ. దేశిసడాలు కన్నుఁగవబెళ్కులఁ జిల్క హుమాయిపల్కులన్
వేడుకచెయ్యులన్ మరునివింతవగల్ గనిపింప శంభునిం
గూడి నిజాంగసంశ్రయతఁ గూర్చి పునర్జనితాంగజోజ్జ్వల
క్రీడ నెఱుంగసీయని గిరిప్రభుకన్య నుపాశ్రయించెదన్. 4

ఉ. సారసగర్భసంజ్ఞను రజస్స్థితుఁడై చతురాస్యుఁ డొట భా
షారతిఁ జెంది బ్రహ్మతను సత్యగతిం గని యాత్మభూత్వబ్బం

దారకమూర్తి యాట సుమనఃప్రియుఁడై విధి గాన జన్మవి
స్తారకుఁడై చెలంగుపరదైవము మాకుఁ జిరాయు వీయుతన్. 5

శా. శుభ్రాంగద్యుతిశారదాభ్రతతితో జోడయ్యు శబ్దోజ్జ్వలా
దభ్రస్ఫూర్తి నలంక్రియాస్ఫుటతటిత్కాంత్యున్నతిన్ బర్హ్యాబ
ర్హాభ్రాంతిప్రదకేశవైఖరి విచిత్రాకారయై శారదా
సుభ్రూరత్నము మాకు సంతతము నిచ్చున్ నైకవాగ్వైఖరుల్. 6

సీ. సరసభాషాసక్తి సత్యవైభవయుక్తి భావిపంకజభవప్రభుత దోఁపఁ
గనకాంగదస్ఫూర్తి దనుజాపహృత్కీర్తిఁ దనహరిత్వము యథార్థముగఁ దోఁప
స్మరవిభేదప్రౌఢిఁ బురవిదాహనిరూఢి సర్వజ్ఞగతి మహేశ్వరత దోఁపఁ
బుష్కరాశ్రయరీతి బోధహేతుఖ్యాతి హంసత్వమును దనయందె దోఁప

తే. స్వప్నమున మున్ను నాకు సాక్షాత్కరించి
"తత్త్వమస్యాదివాక్యసంతతికి నర్థ
మెఱుక చేసినగురుఁడ నేనే" యటంచు
నానతిచ్చినహనుమంతు నభినుతింతు. 7

మ. వినతానందనతన్ సుధాపహరణోద్వేలోక్తి నార్యాను వ
ర్తనసంపత్తి హృతాబ్జవైభవముఖోద్యల్లీల గాంగేయప
క్షనిరూఢిన్ శతకోటిభాస్వదమలఖ్యాతిప్రభాతిప్రవ
ర్ధనతన్ మించువినాయకుండు గెడపున్ బ్రత్యూహసర్పచ్ఛటన్. 8

ఉ. కౌముదివన్నె గాంచి బుధకావ్యగురుప్రమదావహైకలీ
లామతి మించి ప్రాంచితకళల్ వహియించి సుధాసమానభా
షామహనీయవర్ణసరసస్థితి సర్వపదార్థదర్శక
త్వామలవైఖరిం దగుమహాకవిరాజుల సంస్మరించెదన్. 9

చ. పరభృతశబ్దముల్ వినినపట్ల సహింపక ప్రాస మెత్తివిన్
పరువులువాఱుచున్ మలినభావము మానక మంచిశబ్ద మెం
దెఱుఁగక యొండు గన్న మఱియెద్దియుఁ గానక దుష్పథప్రయో
గరతిఁ జరించుకాకవులు కావ్యవిలాసము గాంచ నేర్తురే? 10

వ. అని యిష్టదేవతాప్రణామఖేలనంబును శిష్టకవిస్తుతిమేళనంబును దుష్టకవిజనావహే
ళనంబునుం గావించి. 11

సీ. శ్రీహనూమత్పాదసేవాగతాధ్యాత్మతత్త్వకవిత్వమహత్త్వవిదుఁడ
నాశ్వలాయనసూత్రహరివిశ్వామిత్రగోత్రాబ్ధిచంద్రుఁడఁ గుశలమతిని

ఆలపుష్పగిరియప్పనార్యున కొబళాంబకును సుపుత్రుఁడ బ్రహ్మవేత్త
యైనవేంకటకృష్ణయాగ్రణికిని వేంకటాఖ్యకవీంద్రున కవరజుఁడను

ఆ. సరసగుణయుతుండ వరకవితిమ్మనా, హ్వయుఁడ నేను జనన మంది మనుట
కెల్ల ఫలము గల్గఁ గృతి యొక్కటి రచింప,నూహ సేయుచున్న నొక్కనాఁడు.

సీ. మాయన్న కృష్ణధీమణియును మత్సఖుల్ ధన్యులాంతర్సఖుల్ తాడిపర్తి
పాపనార్యుని జెట్టపట్ట నోచినయెల్లమాగర్భశుక్తిని మౌక్తికంబు
క్రియ నుదయించినకేశవపెరుమాళ్ల ప్రబలవంశాబ్ధితారాకళత్రుఁ
డగుచెన్నభట్టారకాగ్రకుమారుండు రాజయోగవిదుండు రఘుపతియును

ఆ. ఇష్టగోష్ఠి నుండి హితులు గావున నాదు, నెమ్మదిని ప్రబంధనిర్మిమీష
గ్రమ్మియునికి యెఱిఁగి నెమ్మియు సమ్మోద, మినుమడింపఁ బలికి రిట్టు లనుచు. 13

క. రసికుఁడవై భావిభిస, ప్రసవభవుని హృదయపీఠి భావించుట సీ
రసనాగ్రంబునఁ బాయక, వసియించిన వజునికొమ్మ వరకవితిమ్మా. 14

మత్తకోకిల.
ధార తప్పక చెప్ప నేర్తు వుదారవాక్చతురత్వ మో
హారె నాఁగఁ బ్రబంధ మొక్కటి యొక్కనాఁటనె సన్నుతా
చారముక్ బరతత్త్వమార్గవిచారముం గలమేటి వౌ
రౌర! తిమ్మనసత్కవీ సరసార్థగౌరవభారవీ. 15

మ. కృతు లేముక్ రచియించినా మనుచు నోయీ కొంద ఱుర్విక్ వితా
రతియానద్విరదాదివర్ణనలు బ్రారంభించి వర్ణింతు రే
గతిఁ గానం గృతి సేయుచో నుభయలోకశ్రీకరం బై సము
న్నతపుణ్యాశ్రయ మైనఁగాని బుధులానందింతు రెంతేనియుక్. 16

మ. నీవు కవిత్వతత్త్వముల నేర్పరి వౌటను సత్ఫలంబుగాఁ
బావని నీకు సద్గురుఁడుఁ బ్రాణవిభుండు నభీష్టదైవముం
గావునఁ దచ్చరిత్ర లాడికంబుగఁ గూరిచి సేయుమా జగ
త్పావనమై ప్రవర్తిలఁ బ్రబంధము దుష్కృతబంధముక్తికిక్. 17

క. అని జీవబ్రహ్మైక, త్వనిరూఢమనస్కు లైనవారలు చెలుపక్
విని సంతసించి మంచిది, వినిపించితి రిట్టికథలె విరచింతు నిఁకక్. 18

క. జలకాంక్ష నెమక నమృతపుఁ, జెలమఁ దెలిపినటులు తృణముఁ జెనయఁగ నంజీ
వలతఁ గలిగించినటువలెఁ, జెలఁగెక్ హనుమకథ బోధసేయుట లనుచుక్. 19

మ. వారి నుతించి మంచిమతి వాయుజుపుణ్యచరిత్ర లన్నియుక్

గూరిచి తత్ప్రబంధమునకున్ బలి సెవ్వరిఁ జేతు నంచు లోఁ
గూరినజాలి నొండొకరిఁ గూడి వచింపక యొక్కనాఁడు గౌ
రీరమణాలయంబుకడ రేపటివేళ వసించి నిష్ఠతోన్. 20

సీ. స్వస్తికాసనమున వసియించి యమనియమంబులు సవరించి మారుతంబు
పూరకకుంభకంబులఁ గట్టిగాఁ బట్టి చూపు నల్త్రోవలచోట నిలిపి
తనువుతో విశ్వ మంతయును శూన్యము చేసి వ్యాపార మందనియాత్మఁ దెచ్చి
ఖేచరీముద్రలోఁ గీలించి పరిపూర్ణ చిత్తవిశ్రాంతిమైఁ జిన్మయైక
ఆ. గగనరీతి రెండు గానియఖండతా, వ్యాప్తిఁ ద్రిపుటికొంత యడఁగి వింత
సుప్తిఁ బోనితుర్యసుఖముఁ బ్రాసించఁగా,నంతలోన నాత్మ కద్భుతముగ. 21
తే. నిష్కళనిరంజనసమాధినిష్ఠ నడఁచి, మిక్కుటపుమించు నిర్మించుమించుతోడ
నీలజీమూతకాంతుల నిగుడువిష్ణు, మని మతిస్థైర్యమునఁ ద్రోయునంతలోన. 22

సీ. సీమంతపదవిఁ గూర్చినముత్యములడాలు తనదరస్మితకాంతి ననుసరింపఁ
గడకంటినునుచూపుబెడఁగు తా నిడికొన్న నీలహారస్ఫూర్తి నివ్వటిల్లఁ
దళుకుఁగమ్మమెఱుంగు దనభుజాంగదధగద్ధగితరత్నశ్రీకి దండ గాఁగఁ
గరసరోజాగ్రకంకణమణిప్రభ దనకటిహైమపటదీప్తిఁ గౌఁగిలింపఁ
తే. దొలుతటితటిద్ఘనము లాకృతులు ధరించె
నొక్కనాఁ గొమ్మకేల్ దమ్మి యొక్కకేలఁ
గ్రమ్మి శతకోటిమదనశృంగారమూర్తి
ఘనుఁ డొకానొకపురుషుండు గానిపించె. 23

చ. రవిశశిమండలంబులస్థిరత్వము మానక కొంకలోపలం
దవిలినగాడ్పు పీడకమనఃకకైన్ గుఱియందు డిందుబిం
దువు వెలిఁ గ్రమ్మఁ గ యటఁ దోఁచినరూపులు ద్రోయఁ గ్రమ్మఱం
దివిరిననన్ను లేనగవు దేరఁ గనుంగొని యాఘనుం డనున్. 24

ఉ. ఓయి సుధీంద్ర నీవిమలయోగవిరోధము సేయరాము మే
మీయెలనాఁగ సీత విను మే రఘురాముఁడ మామరుత్సుతుం
బాయక కొల్చి తత్కథఁ బ్రబంధము చేసెద వంకితంబుగాఁ
జేయుము మాకు నీ కెఱుక చెల్లగు నంచు నదృశ్య మాటయున్. 25

ఉ. అంత సమాధి మాని హృదయంబున విశ్వము దోఁప నంతవృత్తాం
తముఁ జింతచేసి యవురా! నిజదాసకథల్ గణింపఁగా

నెంతయు సంతసించి తమరే చనుదెంచి పురాణదంపతుల్
స్వాంతము రంజిలం దమకె యంకితమిమ్మని రంత భాగ్యమో! 26

ఉ. మోమటు ద్రిప్పఁబోఁడు కయి మోడ్చిన మెచ్చును మెచ్చి మ్రింగఁడే
కామితమైన నీఁగలఁడు కాఁ డనఁ డొప్పును దప్పు గల్గినన్
రామనరేంద్రుఁ డట్టిప్రభురత్నము శాశ్వతకీర్తిగల్గఁగా
నేమిటి కీనరాధముల కిత్తురొ యుత్తమకావ్యముల్ కవుల్? 27

మ. జనకావాసవిభూతి వర్ధిలి రసాంచజ్జిహ్వయుక్తిన్ నుతుల్
గని నిర్దోషతఁ దేజరిల్లి విహితాలంకారవిస్ఫూర్తి నుం
నినమత్కావ్యవసుధరాతనయ నెంతే యొకపత్నీవిలో
లనరూఢిం దగు రామచంద్రుఁడు దమిన్ లాలింప కెట్లుండెడున్? 28

క. శుభకరుఁ డగుసంజీవప్రభునిచరిత్రమఁట తత్ప్రబంధము సీతా
విభు పేరిటిదఁట గలవే, యుభయగతుల్ గీనఁగాక యొండొకకృతులన్. 29

క. అని మదిఁ దలఁచి మదాప్తుల, యనుమతి నతిసుకృతపతికి నస్మత్కృతికిన్
మనుకులపతి నధిపతి గా, నొనరించి తదీయమహిమములు వర్ణింతున్. 30

సీ. అభినవాంభోదమోహనలీలఁ జెలఁగియు హంసవంశోద్దీపకాత్ముఁ డయ్యెఁ
జండమార్తాండతేజఃప్రాప్తి వెలిఁగియు గౌరికానందసంఘటకుఁ డయ్యె
వరవసంతవిలాసవైచిత్రి మించియు నమితపలాశసంహారుఁ డయ్యె
సుగుణరత్నాకరస్ఫూర్తి వర్తించియుఁ బరవాహినీభయాపాది యయ్యె
తే. దుస్తరము గాదె త్రిభువనస్తోత్రపాత్ర, చిత్రచారిత్రధాముఁ బవిత్రనాము
నార్తరక్షావిచక్షణాయతకటాక్షు, వీక్షణస్తోము రఘురాము వినుతి సేయ. 31

షష్ఠ్యంతములు.

క. ఏవంవిధగుణమణిసం, భావితహృదయాంబుజునకు బాహుకలాహారం
భావనపరకర్బురరం, భానన కుంభీంద్రకరవిభాసిభుజునకున్. 32

క. గహనాయతబహువిహరణ, కుహనాహారిణాపహరణగురుశరభృతికిన్
మహితాత్మైక్యసమాహిత, విహితానుష్ఠానహితవివేకాదృతికిన్. 33

క. సాధ్వాచరితమహాధ్వర, విధ్వంసోద్ధత్యదైత్యవీరోద్యతమా
యాధ్వాంతపద్మహితునకు, విద్వవతంసాజముఖదివిజవినుతునకున్. 34

క. భువనాధికవిబుధాంతర, సవనాలంకారునకును సత్తామాత్ర
ప్రవిమలతావితశివమతు, దవనీసలిలాభ్రమహదహంకారునకున్. 35

క. తారకమంత్రాభ్యాసవి, హారపరాధీనునకు సుధాశనరక్షా
చారుగుణాధారఘృణా, సారపణాయితవిలోకసంతానునకున్. 36

క. నందనహరిచందనహర, కుందనటత్కీర్తిధనునకును వినతజనా
నందనునకు దశరథవర,నందనునకుఁ బవననందనప్రముదునకున్. 37

క. నూతనరఘుపకేతనసమ,చేతనమోహనమహావిశేషాకృతికిన్
శ్రీతారుణ్యావతీసమ, సీతాలావణ్యరతికి శ్రీరఘుపతికిన్. 38

వ. అంకితంబుగా నాయొనర్పం బూనినసమీరకుమారవిజయం బనుమహాప్రబంధంబునకు శ్రవణక్రియాప్రవణజనామితజనుష్కృతాయతదుష్కృతలతాలవిత్రం బగుకథాసూత్రం బెట్టి దనిన. 39

ప్రథమాశ్వాసము

కథాప్రారంభము.

తే. అఖిలభూతదయానిష్ఠుఁ డగువసిష్ఠుఁ
డానతిచ్చినరామాయణార్థఫణితి
నమరుమరుదాత్మజునిమహిమములు కొన్ని
విని శతానందుఁ డానంద మెనయ ననియె. 40

మ. యతిమూర్ధన్య దశాస్యనిర్జితసహేలావార్యుఁ డారామభూ
పతిచారిత్రము మీరు తేటపడఁ దెల్పన్ వింటి నందున్ మరు
త్సుతుమాహాత్మ్యము కొంత దెల్పితిరి తద్భూరిప్రభావంబు వి
స్తృతవాగ్వైఖరి నాకుఁ బూర్తిగ నిఁకన్ దెల్పంగదగున్ బ్రేముడిన్. 41

క. విన వేడుకయ్యె శతముఖ, దనుజహృతియునొడవుఁ దనినఁ దత్కథ లెల్లన్
వినిపింపు నీవు విను మని, దిననాథాన్వయపురోధ దెలుపఁదొడంగెన్. 42

సీ. చారుముక్తామయసౌధశోభావళి,క్షితనభశ్చరదబ్జహితహయంబు
పౌరందరగ్రావబద్ధతోరణవిభాశ్యామితామరధునీసారసంబు
పృథుశోణమణిరమ్యకృతకాద్రిభానిరంతరసాంధ్యరాగితాంబరతలంబు
మరకతస్థాపితవరసాలలోలప్రభాపలాశీకృతభవ్రజంబు
తే. రంగదుత్తుంగగోపురరజతసింహ, దర్శనాగతభీపునర్ధావదంబ
రాపగాసీరపానస్పృహాగతేంద్ర, భద్రగజ మొప్పు సాకేతపట్టణంబు. 43

సీ. ఘనపద్మపద్మరాగప్రతీకమునకు సాలవజ్రచ్ఛాయ చర్చ గాఁగఁ
గేళివనాళిమధూళిసమ్మేళితపవనంబు తనుసౌరభంబు గాఁగ

సౌధశృంగోజ్జ్వలస్తనకుంభములకుఁ దారకలు ముత్యాలహారములు గాఁగ
వరసరస్స్ఫురదళివ్రాతనీలిమ నాభిపరిసరోదితరోమపఙ్క్తి గాఁగ
తే. విపణిమార్గసమగ్రనవీనవృత్ర, నిగ్రహగ్రామతోరణానేక మఖిల
లోకలోకైకమోహనాలోకములుగ, మించు సాకేతనగరలక్ష్మీ మృగాక్షి. 44
ఆ. గోపురాగ్రహైమకుంభస్తనంబుల, కేతనాంశుకంబు వాతజాత
సంచలచ్ఛలమునఁ జారెఁ దత్పురలక్ష్మి, విష్ణుపదముఁ జేర్చు విస్మయముగ. 45
క. ధర వర్షయైన మానస,సరసిం దగఁజేరి హంససంతతి మఱి త
త్పురసౌధచరస్త్రీకచ,భరము నిరీక్షించి దిగులుపడు మొగులనుచున్. 46
చ. అహహ! వినీలనీలయుత మై తనరారిన సౌధశృంగభా
మహిమ దినేశమండలముమధ్యమమంతయు నిండఁ గంకణ
గ్రహణము పట్టె నంచు ధరఁ గల్గుజనావళి విస్మయంబు నే
నహరహముం గనుంగొను నయారె పురంబు విచిత్రవైఖరుల్. 47
మ. సొగటాలాడినఁ బండె మియ్యవలె నంచున్ రంభ కొట్లాడఁగా
నగి కౌబేరి యదే సరాట యనఁగా నాకేల యీకోష్మలే
తగ వీడేర్తు రటంచుఁ దత్సవిధసౌధస్థాయిపాంచాలులన్
వగ వేఁడన్ హసియింతు రగ్రనివసన్నారీశిరోరత్నముల్. 48
మ. పురిఖేయంబుఁ బయోధియుం గని జనంబుల్ రెంటికిన్ భేద మే
ర్పఱుపన్ జాలకయున్న బ్రహ్మ వివరింపం బూని వారాశిపైఁ
గర మొప్పన్ మషిముద్ర వైచె నదియే కాకున్న నీలచ్ఛవిన్
ధరియింపం గత మేమి? యేటికి సముద్రఖ్యాతి మున్నేటికిన్? 49
సీ. శ్రుతివిశంకటనవస్ఫుటసరస్వత్ప్రాప్తి భువనాంచితక్రియాస్ఫురణఁ దనరి
శ్రితపరక్షోణిభృత్సుతరక్తిఘనవిసర్జనయుక్తి గాంభీర్యసరణి మెఱసి
శ్రీవిలాసాస్పదస్థితి సముజ్జ్వలమౌక్తికాదిరత్నవిభూతి నధిగమించి
చటులసత్వప్రశస్తత మహాభంగలీలారూఢికలన నంతంతఁ బొంగి.
తే. హరిని లోపలఁ బూని మర్యాద నూని, యఖిలవస్తువిధానవిఖ్యాతి నధిక
విక్రమసమృద్ధి జలరాశివిధము దోఁపఁ, దగుద్విజ క్షత్ర వైశ్య శూద్ర జనమచట.
క. కటవిగళన్మదలహరీ, పటలఝురులగిరులసిరులఁ బ్రబలుఁ బురి మదో
త్కటముల కెటువలె దెటగు, నట నప్పుత నావహించు నాశాగజముల్. 51
క. మొదలఁ దన తేజి మద మఱి, కదియ నదరి పొదల నౌర నగరహయజవసం,
పద కొదిఁగి తాను వడి చెడి, పదరింభారేణుపటలిఁ బవనుఁడు గలసెన్. 52

తే. చక్రసంయుక్తిఁ జక్రివేషంబుఁ బోలి, కేతువిస్ఫూర్తి గ్రహశాస్త్రరీతిఁ బోలి
లలితగంధర్వగతి సురాచలముఁ బోలి, యందుఁ జెల్వొందు స్యందనబృంద మెపుడు.

మ. కళుకుం గెంపులవాతెఱల్ బలరిపుగ్రావమ్ములం గప్పుఁ గొ
ప్పులు వజ్రమ్ములదంతముల్ మెఱుఁగుఁ గ్రొమ్ముత్యంపురాలన్ నఖం
బులు గల్పించి యజుం డొనర్చె రతనంపుంబొమ్మలన్ ఖ్యాతి వీ
రలకుం గల్గ నటంచు నెంచ గణికల్ రాణింతు రాప్రోలునన్. 54

తే. తావి గులికెడు పారిజాతంపువిరుల, సరులు సిగఁ జుట్టి సురతానుసరణలీల
మీకుఁ జేకూర్తు మే యని మృదులఫణితి, విటులఁ దేల్తురు పుష్పలావికలు వీట. 55

క. సారవకైరవసారస, సౌరభగౌరవవిహారసారసమీరా
గారములు పురవసీశృం,గారములు శుకాదికోపకారము లలరున్. 56

మ. ఇన్ని తెఱంగులం గణుతి కెక్కినతత్పురిఁ బ్రోచు రత్నసం
ఛన్నకిరీటనూత్నజలజప్రియదీప్తిముఖాబ్జసంస్మితా
భ్యున్నతచంద్రికైకసముదోదితపాదనతాననాంబుజో
వ్యన్నయనోత్పలోల్లసనతాద్భుతధాముఁడు రాముఁ డెప్పుడున్. 57

శా. ఆరామక్షితిపాలమౌళి సమరాహంకారనిశ్శంక లం
కారక్షఃప్రభుకంఠలుంఠనకళాఖండప్రచండాంబకా
సారప్రాప్తయశఃప్రతాపకలనాంచద్గంధకాశ్మీరచ
ర్చారంజద్దశదిగ్వధూనిచయుఁడై సామ్రాజ్యముం జేయఁగన్. 58

శా. శోక క్రోధ జరా విరోధ మద సంక్షోభ ప్రలోభార్తి హృ
ద్వైకల్య జ్వర పీడ నేతరవధూవ్యామోహకృత్కామలీ
లాకార్శ్యంబులు క్షుత్పిపాసలు దురాలాపాలు మర్త్యాళియం
దేకాలంబున నైనఁ గానఁబడవయ్యెన్ రామరాజ్యంబునన్. 59

సీ. కడకంటఁ గనుఁగొన్నఁ గడకంటఁగ నశించు దమితదౌర్గత్యాంధతమసపటలి
బలుకేల విలు గొన్నఁ బలు కేల యనకపో రతిభీతి నఖిలలోకాధిపతులు
వెఱ వీడుకొను మన్న వెఱవీడులే కొందుఁ గృపణుండు నిరుపాధికపుఁబదవికిఁ
జను వింత మొనయింపఁ జనువింతబలిముఖప్రముఖతిర్యగ్యోనిభవుల కైన

తే. నధికకారుణ్యకౌద్రాభయప్రదాన, సత్యసన్మానముల నేరు సాటి యనుచు
జగములు నుతింప రఘుకులస్వామి దాల్చె, నిజభుజభుజంగవిభులీల నేల యెల్ల. 60

వ. ఇత్తెఱంగున నత్తరణికులసుధార్ణవపూర్ణిమాచంద్రుండు నిస్తంద్రకీర్తిప్రభాసాం
ద్రుండై ప్రజారక్షణం బొనర్చుచు నొక్కనాఁడు వేఁడివెలుంగుఱేఁడు పొడుపుఁగొం

డదండ దండీఁజెందకయ ముందర బృందారకతరుప్రసవమరందబిందునిష్యందకంద
ళితవచోరచనాభినందివందిస్తవంబులవలన మేలుకొని కాలోచితకృత్యంబులు నిర్వ
ర్తించి రత్నభూషణాలంకృతశరీరుం డయి జానకీకంజనయనాంజనేయులు వామ
దక్షిణభాగంబుల రాఁ గైదండ గొని చండప్రభామండలదండితరవిమండలంబులగు
కుండలంబుల మెండుకొను మెఱుంగులు మొగంబునందుఱంగలించు తెలినగవులు పాల
కడలికడ నల్లికొని యుల్లసిల్లుప్రవాళవల్లికలచెల్లుబడి కొల్లలాడ నాడాడనిద్దంపు
నీలంపుగుంపులసొంపు నింపం జాలు నెమ్మేని క్రొమ్మొగులు డాలునకు జాళువాచేలచెఱం
గులయొఱపు మెఱుంగులతెఱంగు నెఱప సరసపదవిన్యాసంబునఁ గొన్నికొన్ని
కక్ష్యాంతరంబు లతిక్రమించి ముందర మందాకినీసముల్లోల కల్లోలకేళీవిలోలామరలో
లాక్షీవిలాససూచకోదంచిత కాంచనస్తంభసంభృతచిరత్నస్థగితపాంచాలికా ప్రతి
బింబవిడంబనాడంబర నిధానసుధాకర శిలామిళదిలాతలంబును, అగణితగుణగణప్ర
ఘణోపగతోపకారికా కదంబ సంబంధ సుగంధ గంధిలసౌగంధిక బంధురిత
వితానప్రతాన మధుప్రతాయమాన సునాశీరోపల గోపానసీప్రభాపరివృతంబును,
ప్రస్ఫురత్స్ఫటిక దృషత్పటల ఘటితాభోగ కుడ్యభాగ విచిత్ర చిత్రాయమాన
నానావిధ శారికా కీరికామయూరికాది గృహోచిత విహగకులకలరవాకలితం
బును, ప్రత్యహర్ముఖ ప్రత్యయ ప్రదేశ ప్రవేశ నార్పణ ప్రవణ సవిష ధరణీత
లాధ్యక్ష వక్షస్స్థలన్యస్త కస్తూరికాది ప్రవిమల పరిమళ చర్చితప్రాంగణంబును,
మౌక్తిక రంగవల్లీ ససమ్మర్ద వితర్దికా ప్రకాశితంబును నై సీటుగులికెడు కొలువుకూ
టంబున కేతెంచి పద్మరాగమయభద్రాసనంబున నాసీనుం డై వామపార్శ్వప్ర
దృశ్యమానజానకీనయనచకోరంబులకు నిజముఖేందుమందస్మితచంద్రికలు విందు
పొందుపఱుపఁ దనపురోభాగంబునఁ బురందరధనుర్విభాలవాలం బగువాలంబు
పరివేష్టించుకొని నిశ్చలదృష్టింగనుంగొనుభవిష్యత్సృష్టిపతి దయాదృష్టి నీక్షించుచు
భరతలక్ష్మణ శత్రుఘ్న సుగ్రీవాంగద నల నీల జాంబవ ద్విభీషణాది సోదరసేవక
సేవ్యమానుండును, వసిష్ఠ వామదేవాది సాధుజనకీగీయమానుండును, నానాదేశా
ధీశకోటి కోటీరరత్నప్రభారాజినీరాజితాంఘ్రిరాజీవవిరాజమానుండును, పాఠక
స్తూయమానుండును నై యాఖండలు మెండుగ నిండుకొలువుండుసమయంబున. 61

శ్రీరామునియొద్దకు నగస్త్యమహాముని వచ్చుట.

సీ. తెరగంటిపగవారి కిరవు చూపినవారిరాశి యెవ్వానికాపోశనంబు
వెడమాయ లడరించుగడుసు రేద్రిమ్మరిబొంది యెవ్వానికి భోజనంబు

బ్రహ్మర్షిదేవర్షిపటలి తక్కొడకంటె నెవ్వానితనువల్లి యింతబరువు
సర్వగ్రహనిరోధగర్వధూర్వహమహాపర్వతం బెవ్వానిపాదపీఠి
తే. క్రొత్తవేలుపురాయల క్రొవ్వుసోఁకఁ, దడఁగె నెవ్వాని ఘోరశాపాక్షరముల
నట్టిలోకైకతనుతుఁ డగస్త్యమునిమౌళి, హేళివంశజు దర్శింప నేఁగుదెంచె. 62
క. ఇటువలె నట కరుదెంచిన, ఘటసూతికిన్ హృదభియాతిఖండనహేతిన్
దటుకునఁ గని విభుఁ డంజలిపుటము నిటలతటముఁ జేర్చి పూజ ఘటించెన్. 63
క. ఈగతి రఘుపతి యతిఁ బూ,జాగతి నలరించి వినయజాగ్రత్ఫణితిన్
యోగక్షేమము వేఁడిన, నాగుణనిధిఁ జూచి మునికులాగ్రణి పలికెన్. 64
క. నీమహనీయాంబకకల,నామహిమము కుపథశిక్ష నయపథపథిక
స్తోమపరిరక్షఁ బూనఁగ, క్షేమము మా కేమికొఱఁత సీతాధిపతీ! 65
మ. తనలోఁబుట్టువు బైలు పట్టె ననుసంతాపంబు శైలేంద్రనం
దనకున్ భర్త యడంగె నన్ వగపు నానానిమ్నగాశ్రేణికిన్
జనియింపన్ శరవహ్ని మ్రందినసరస్వంతున్ దయాంచద్విలో
చనవీక్షామృతనిర్ఝరావళిఁ బునస్సంపూరితుం జేయవే. 66
సీ. లేనవ్వువెన్నెలల్ నెలవొందెఁ దెఱగంటితెలిగంటిగమిమోవితలిరులందు
దివిజేంద్రవజ్రముద్రికడాలొరసె వెల్ల గజముసిందూరంపుఁగటములందుఁ
దావిగందపుఁబూత దగెఁ జిల్వజవరాంద్రకులుకుగుబ్బపసిఁడికుండలందు
బారిజాతపుఁబూలు బాగు నైకొనెసిద్ధగణక్షత్తరత్నలింగములయందుఁ
తే. దావకోదాత్తకీర్తిప్రతాపమహిమ, లైక్యమొందినచందాన నందమయ్యెఁ
ద్రిదశరిపుబాధలుడిగింపద్రిభువనైక, జనులనైసర్గికంబు లిక్ష్వాకుతిలక. 67
ఉ. దుర్జయుఁ డైనపఙ్క్తిముఖు దోషనిధిం బరిమార్చి దోర్జవో
పార్జితకీర్తిఁ జేర్చి తని యాదశకంధరముఖ్యదైత్యజ
న్మోర్జితకర్మముల్ దెలుప నుత్సవ మందుచు నున్నచో నభో
గీర్జలజాయతాక్షి పలికెన్ రఘునాథున కద్భుతంబుగన్. 68

శతకంధరునివృత్తాంతము.

మ. అనిలోఁ బఙ్క్తిముఖుం జయించుటకె యత్యానందముం జెందెదో
జననాథా దధిసాగరావృతమహాశాకాంతరీపాంతరం
బున మాయాపురి రాజధానిగ జగంబుల్ గెల్చి పేర్మిన్ శతా
ననుఁడన్ దైత్యుఁడు నిన్ను గెల్తు నని యున్నాఁడయ్య వెయ్యేటికిన్?. 69

క. నావుడు రాముఁడు విస్మయ, మావహిలన్ శతముఖాసురాగ్రణికథనం
బేవిధ మచుంబితంబగు, నీవిధ మెఱిఁగింపుఁ డన మునీంద్రుఁడు పలికెన్. 70

క. విను మిపుడు వినినదనుజుని, జననము వివరింతు నీకు సంకుచితోక్తిన్
మును కశ్యపునకు సతియై, వనజానన యొకతె కలదు వసువను పేరన్. 71

ఉ. ఆసరసీరుహాక్షి మదనాతురయై ఋతు వందియుండి సం
ధ్యాసమయంబునందుఁ బతి నంటిన నాసురతప్రసక్తిచే
నాసురతం జనించి వికృతాకృతియై శతకంఠుఁ డంబుజా
తాసనుఁగూర్చి ఘోరతప మంచితనిష్ఠ ఘటింప సాగినన్. 72

చ. అతనితపోవిభూతి కపు డంబుజసూతి ప్రసన్నచిత్తుఁడై
శతమఖముఖ్యదివ్యుల కసాధ్యములైనవరంబు లిచ్చినన్
శతముఖదైత్యుఁ డిష్టవరసంపదఁ బొంపిరివోవుచున్ జగ
త్త్రితయధురంధరస్ఫురణఁ దేజము తేజరిలంగ నుగ్రుఁడై. 73

సీ. తనమస్తకములకుఁ దారకస్తోమముల్ మల్లికాకుసుమదామములు గాఁగఁ
దనకర్ణములకుఁ జంద్రదినేంద్రనవమండలములు కాంచనకుండలములు గాఁగఁ
దనసముద్దండదోర్దండకుండలులకు నవధిభూధరగుహ లవధి గాఁగఁ
దనయుదగ్రసమగ్రతరవిగ్రహమునకు నింగి దట్టపునీలియంగి గాఁగఁ

తే. దనపురికిఁ గాలకేయాది దానవేంద్ర, సైన్యరింఛోళివజ్రపంజరము గాఁగ
లక్షయోజనపరిమాణలక్ష్యమాణ, తనుఁడు శతకంఠుఁ డాహవోత్కంఠుఁ డమరు.

ఉ. ఈపగిదిం ద్రిలోకముల కెగ్గుఘటింపఁగఁ జాలి శూలి గా
శిపతి నిష్టదైవము భజించి తదీయదయాసుధాసము
ద్దీపితదృష్టివైభవవిధేయత నిర్జరభావ మొంది మా
యాపురి నున్నవాఁడు కలహోవని వాని వధింపు రాఘవా. 75

క. అని కుంభజుఁ డాడిన విని, మనుజేంద్రుఁడు చింత చేసి మఱియు నగస్త్యుం
గని వాఁ డెటువలెనగపడు, ననఘ తెలుపు మీవు తెలిపినటు లొనరింతున్. 76

ఉ. నా విని కుంభజుండు రఘునాయక తావకదివ్యబాణవి
ద్యావిధి కేడ నేనిఁ గలదయ్య యసాధ్యము సర్వజీవభా
వావహమూర్తివై యిల రహస్యములెల్ల నెఱుంగునీకు నే
నా వినిపించువాఁడనె ననినన్ రఘువంశవరేణ్యుఁ డిట్లమన్. 77

చ. మునివర మీయనుగ్రహ మమోఘము గావునఁ దావకీనశా
సనమున భూసురుల్ సురలు సంతస మంద శతాస్యనిగ్రహం

బును ఘటియించువాఁడ నని మ్రొక్కి యగస్త్యునిఁ బంచి శత్రువ
ర్తనము దలంచి కార్యదశఁ దమ్ముల మువ్వురఁ గాంచి యిట్లనున్. 78

శ్రీరాముఁడు శతకంధరునిఁ జంపువిధము విచారించుట.

సీ. కలన రావణకుంభకర్ణాదిదైత్యులఁ జెండాడి శ్రాంతతఁ జెందినాఁడ
నతికాయశక్రాహితాదివీరులఁ ద్రుంచి సౌమిత్రి నాతోడిజాడ నొందె
గంధర్వబృందనిర్గంధనోదగ్రత భరతుఁ డెంతేనియు బడలినాఁడు
లవణాసురునితో బలప్రౌఢిఁ బోరాడి శత్రుఘ్నుఁడును జాలశ్రమముఁ గదిసెఁ
తే. జౌటిమున్నూటినూఱుయోజనము లెడయు
నంతమాత్రకె యధిక ప్రయత్నమయ్యె
దుస్తరములైనబహుతోయధులఁ దరించి
వైరి నేరీతి ననిఁ జీఱువార మింక. 79
మ. అని యొక్కింత నిజాంతరంగమునఁ జింతాక్రాంతుఁ డై రామభూ
జనచింతామణి చెంత నంతటఁ గరాబ్జంబుల్ నిటాలంబునం
గనిపింపం దనుఁగాంచుకాంచనధరాగణ్యాకృతిన్ మారుతిన్
ఘనపుణ్యాద్భృతిఁ గాంచి ప్రాంచితవచోగాంభీర్యమేపారఁగన్. 80
శా. ఓయీ వాయుకుమార! సారజవశౌర్యోత్సాహబాహాబలో
పాయశ్రీల భవత్సమానుఁడు దలంపన్ లేఁడు లోకంబునం
జేయుద్యోగములన్ సమర్థుఁడవు నీకే యేకపాదాఖ్య చె
న్నాయెన్ నాయమె నీవు సేయఁగలకార్యం బి ట్లుపేక్షింపఁగన్? 81
ఉ. నా విని యాంజనేయుఁడు ప్రణామము చేసి భయంబు భక్తి స
ద్భావము మీఱ ని ట్లను నపారకృపావనరాసు లైనమీ
కీవనరాసు లెంత నను నెక్కి సహోదరసైన్యయుక్తి న
ద్దీవికి దాఁటిపోయి పగ దీర్పుఁడు సాధుఁడు హృష్టచిత్తుఁ డై. 82
క. కాకుత్స్థుం డటువలె విన, యాకలితమనస్కుఁ డైనయనిలజు ననఘా!
యేకడ మగఁటిమి నీకే, కాక మఱిం గలదె? యనుచుఁ గౌఁగిటఁ జేర్చెన్. 83
ఆ. పవనతనయునిటులు పరిరంభణము చేసి, ప్రేమఁ బొగడుచున్నరాముఁ జూచి
జానకీమృగాక్షి సంభ్రమాద్భుతరసా, యత్తమానసాబ్జ యగుచు ననియె. 84
ఉ. శ్రీకరమూర్తి సర్వబుధసేవితుఁ డీకపి యేకపాదరు
ద్రాకృతి యంచుఁ బల్కితి మహాత్మక తాదృశుఁ డీధరిత్రిలో-

నీకపివేష మందుటకు నేమిగతం? బతఁ డెట్లు పుట్టినాఁ
డీకథ దెల్పవయ్య! హృదయేశ, వినం గడు వేడు కయ్యెడుక్. 85

క. తావకపాదసరోరుహ, సేవకజనపటలి నితఁడె శ్రేష్ఠుం డనుచుక్
బావనిచరితముఁ ద్రిభువన, పావని వేఁడుటయు రామభద్రుఁడు పలికెక్. 86

ఏకపాదరుద్రావతరణకథ.

ఆ. ఏకపాదుఁ డనఁగ నింపొందు ముక్కంటి, యీమరుత్కుమారుఁ డిపుడు తొంటి
రూపు విడిచె నని నిరూఢిఁ బెద్దల నంటి, వారి చేత వింటి వాలుఁగంటి. 87

తే. సడలు నేవిద్య జన్మసంసారకర్మ, బంధ మావిద్య మామక ప్రథమపాద,
మట్టిదివ్యానుభూతి నీయన చెలఁగుట, నమరు నీతని కేకపాదాహ్వయంబు. 88

ఉ. మానితశౌర్యధైర్యముల మత్సముఁ డైనమరుత్కుమారుది
వ్యానుపమేయపుణ్యచరితామృతపానము సేయువారికిక్
గానియభీప్సితార్థములు గల్గునె యీవిమలాత్మపూర్వజ
న్మానుగతప్రభావము సమస్తము దెల్పెద విన్ము జానకీ. 89

సీ. పంచభూతములచేఁ బ్రత్యక్ష మైనయీబ్రహ్మాండమున కావరణము లగుచు
వనతత్త్వ మగ్నితత్త్వము వాయుతత్త్వంబు గగనతత్త్వము నహంకారతత్త్వ
మునుమహాతత్త్వంబు మొనసి యొండొంటికి దశగుణాధికములై తనరువాని
కావల శుద్ధసత్త్వాఖండతేజోవిరాజమాననిరూఢి రమ్య మగుచుఁ

తే. దామసము లేక మదము మత్సరము లేక, క్రోధశోకాదిగుణములత్రోవఁ బోక
నెగడుప్రాణుల జోకవర్ణింపరాక, నలవడువధూటి యొకపద్మజాండపేటి. 90

సీ. మన్నునీరును దక్క మిన్ను గాలియు మంట గలసి యేగోళంబు వెలుఁగుచుండు
నెచ్చోటిప్రాణుల కెల్లఁ జల్లనిమంట నెప్పు డాఁకలిదప్పు లెడలియుండుఁ
దలఁప నెచ్చటివారి కలగాలిత్రోవలు గాలితోవలలీల గతుల కొదవుః
దననేర్పు వెలయ బ్రధ్నసమాఖ్య గలబ్రహ్మ సృష్టి యేతావునఁ జేయుచుండు

తే. వలయురూపంబు లెక్కడివారు గాంతు, రేస్థలమువారి కణిమాదు లిష్టసఖులు
దలఁపు లెం దున్న ప్రజలకుఁ జలన మొంద,వట్టిబ్రహ్మాండమలవియె యభినుతింపి? 91

ఉ. మారుతనాళకేళిగృహమధ్యములం దమప్రాణవల్లభుల్
దారు రమింప దేహముల దట్టము లై పులకాంకురావళుల్
చేరవు కూర్మి వాయ నునుఁజెక్కులఁ జిక్కఁగ బాష్పధారలుక్
జారవు వారిజాక్షులకుఁ జల్లనియూర్పు స్మరాగ్ని దక్కఁగక్. 92

చ. జననము నొందినప్పుడయ జవ్వనముఌ జెలువంబు సేరుపుల్
గనినవధూవరుల్ మరునికాఁక లోకానొకవేళ నైన లో
నెనయరు వహ్నిచే నతిశయిల్లినరుద్రునితావు గావునన్
దనచల మెక్కుఁడంచు సుమధన్వి భయంబు వహించెనో యనన్. 93

క. ప్రాఁగెంపురాలసంపద, లాగించు మిటారిగములలలితాధరముల్
రాగమునఁ గ్రోలునాయకు, లేగతి నమృతంబు గనిరొ యెఱుఁగ లతాంగీ. 94

క. కరుణానిధి యగుసీతని, చరణారాధనము చేసి జంతువు లంతః
కరణావరణార్తి జరా, మరణాదు లెఱుంగ రందు మానిని వింటే. 95

ఆ. అయ్యజాండ మేలు ననిశంబు ద్వాత్రింశ, దర్బుదముల రుద్రు లనుసరింప
జ్ఞానశక్తిఁ గూడి సానందచిత్తుఁడై, యేకపాదరుద్రుఁ డెందు నబల. 96

తే. కాలపరిణామములఁ బాయుకర్మగరిమ, కర్మపరిణామములఁ బాయుఁ గాలగరిమ
ప్రజల కెచ్చోట నచ్చోటిప్రాణితతులఁ, గాలకర్మము లెఱుఁగ వీకునునికరుణ. 97

సీ. పవమానసంచలత్పావకాద్భుతకీలికామాలికలు డోలికాచయములు
మహదహంకారాదిమహనీయభూమికాభ్యంతరంబులు విహారాస్పదములు
తత్త్వమస్యాదికత్రయ్యంతవాగర్థకలితసుజ్ఞాన మాకారగరిమ
పదనతాధ్యాత్మికప్రముఖతాపత్రయప్రోద్భేదమహిమసముద్యమంబు

తే. ప్రాకృతవిచారదూరనిర్వాణకన్య,కాభియోగంబు నిత్యకల్యాణపదము
గాఁ జెలంగు ననేకలోకప్రకాశు, నేకపాదమహేశు నూహింప వశమె? 98

క. ఈలీల వినతమానస, కేళీనాళీక నాళకీలితగతిఁ ద
ద్గోళాధిపతి యొకానొక, వేళ మహారుద్రగణము వినుతి ఘటింపన్ 99

సీ. అభయదాననిదాన శుభగుణాధీన మాం రక్ష రక్షయటంచు బ్రధ్నుఁ డెంచ
సద్భక్తితోడ నిచ్ఛాశక్తి మొదలైనరమణీమణులు చామరములు వీవ
శాంతిదాంతివిరక్తిసత్వాదిగుణము లాకారముల్ ధరియించి చేరి కొలువ
నణిమాదివిభవంబు లావ లీవల నిల్చి సాహోనినాదంబు సంఘటింప.

తే. హస్తమస్తకసంయోగ మభిలషించి, పరమభక్తులు దనచాయఁ బ్రణతి సేయ
ననవధికదివ్యతేజోమయాసనమునఁ, గలికి యీమేటి పేరోలగమున నుండి. 100

క. నను నిష్కళరూపంబునఁ, దనమనమునఁ జింత సేయుధన్యుఁడు గానన్
గనకాంగి సర్వపరిపూర్ణుని సత్తామాత్రు ననుఁ గనుంగొను వేళన్. 101

సీ. తలఁపు మానినచోటి తెలివి వేడుకయేటిబలు తేట నొకరూపు గలిగినట్లు
డెందంబు విటవు గట్టం దొప్పఘననీలములనిగన్నిగలమై మొనసినట్లు

లోచూపుఁదమ్మిఁ గీలొల్కొనుతావి మేకొన్నయెలదేఁటిచెక్కడా తెనసినట్లు
కడలేనిపెరిమ నిల్కడ గుల్కుచద తేట మిగులఁ గ్రొమ్మొగు లాక్రమించినట్లు
తే. గట్టురాచూలి మది పట్టుగట్టి జపము, చేఁతిఱుత్తిక వేల్పుసంజీవనంబు
వెలఁది మద్దివ్యమంగళవిగ్రహంబు, తోఁచె నపు డేకపాదరుద్రునిమనమున. 102
క. అగుణముఁ దలఁచుమనంబున, సగుణముఁ గని కొంతవింత సంతస మెసఁగన్
జగదద్భుత మీవిగ్రహ, మగణితరుచిదురవగాహ మైనది మదికిన్. 103
ఉ. ఎన్నఁడు నిట్టిరూపు గని యే నెఱుఁగన్ మదిలో సమాధివే
ళ న్నిరవద్య మైనసకలంబు వహించుట కేమి కారణం
బెన్నఁగ నన్నుఁ బ్రోచుజగదీశ్వరుఁడే కనిపించెఁ గాని లే
కున్నఁ దదన్యవస్తువుల కూర్జిత మిట్టిప్రభావ మున్నదే? 104
క. అని తలఁచు సంతసిలు మన, మున మఱియుం జూచు లేచు మ్రొక్కుఁ గరుణతో
నను నేలుట కిది కారణ, మను 'నద్యాహం ప్రభో కృతార్థోస్మి' యనున్. 105
వ. ఇప్పగిది నప్పరమపావనుం డప్పు డుప్పరంబునఁ గప్పుజిగిఁగప్పిన నాయొప్పిదంబు విప్పగు మెప్పునం దప్పక చూచి ముప్పిరిగొనుభక్త్యనురాగసంభ్రమంబుల మత్పరాయణుండగుటం జేసి యచ్చోటు వాసి మదీయసన్నిధిఁ బెన్నిధిఁ గన్న పేదచందంబున డెందంబు గందళింపఁ దనమనోవృత్తి ననుసరించు శరీరంబు సభృత్యపరివారంబుగా మఱచి దూరంబున నున్ననన్నుఁ జేరం బూని కూర్చున్నయటుల తద్గగనంబున కుద్గమించునయ్యంచితాత్మసంచరణంబున సంచలించి యొండొరుల కత్తెఱం గెఱింగించుచు, సభాసదులు సదా తదాసక్తు లగుట నిమ్మహాత్ముం డేమికారణంబున నెచ్చటి కరిగెడినో యనువారును, ధ్యానకాలంబున నేవిశేషంబు గనిపించెనో యనువారును, మన మెఱుంగ నెంతటివార మనువారును, తనభక్తుల హృదయంబు శోధింప నివ్విధంబు వహియించెఁ గాఁబోలు ననువారును, సర్వజ్ఞుండితనికి శోధింపం బనియేమి యేమో! యిది విస్మయం బనువారును, నమ్మినవారి విడిచి యన్యపథంబునకు గమింప నవధరింపఁడు గదా! యనువారును, లోకానుగ్రహార్థం బెత్తెఱంగు నిత్తఱిఁ జిత్తగించెనో! యనువారును, రాజానుమతంబు ధర్మం బగుట నందఱము తోడఁగూడ నరుగుద మనువారును నై సభ్యు లభ్రమార్గంబున 'రక్ష రక్షేతి' భాషలఁ గొంతద వ్వరుదెంచి తద్విగ్రహంబు దృగ్గోచరంబు గాకున్న విన్ననై యున్నెడ, జ్ఞానక్రియాప్రముఖ శక్తులు, షడ్గుణైశ్వర్యాదులు నతని డెందంబు ననుసరించి యరుదెంచెఁ దక్కినరుద్రులు నితనిఁ జింతించుచుఁ గొంత కాలంబునకుఁ బునరావృత్తిరహితం బగుమత్పదంబుఁ బ్రాపించిరి యంత నిక్కడ

నక్ర్కమలగర్భాండపతి నిజపదార్పితప్రాణధనం బైన భక్తజనంబు విడిచి వాయు
పథంబు గడచి నిర్మలాంతరాకాశంబున శతకోటిభాస్వప్రభా సముద్దీపం బగునారూ
పంబున కున్ముఖుండై మరుద్గతినతిశయించు మనోగతియు మనోగతిననుకరించు దర్శ
నాభిలాషయుం దదనుకూలం బగుదృగ్జాలంబు మేలంబు సూప నిరాలంబగతి నంత
నంత నాచెంతం జేరుచుం దనుప్రాణ పంచేంద్రియ మనో దృష్టి భేదంబులునాయంద
పొందించువాఁడగుట దూరంబరు దెంచుటయు నెఱుంగక వెంబడిం బడి వచ్చివచ్చి
యచ్చో నవిచ్ఛిన్న వజ్రస్వచ్ఛప్రభాచ్ఛాదితం బైనమహత్తత్త్వావరణంబు మీఱి
పారంపరనీలజాలవినీలవిభాలవాలం బగునహంకారసాలంబు దూఱి యంత ననంత
పథావకాశం బైనభూతాకాశంబు డాసిమీఁదట నిర్నిరోధ నినాదఘోరం
బైనసమీరంబుదారిం జేరి విస్ఫుట ముహుర్ముహుర్మరుత్ప్రచరణ ప్రజ్వలితజ్వాలి
మాలికామహత్త్వం బగువహ్నితత్త్వంబు దాఁటి దాఁటినపిదప మాటిమాటికినభంగ
రంగత్తరంగసంఘసంఘాతసంఘటితఘుమంఘుమారవజంఘాకాలావసానార్ణవోదీర్ణలీ
లాచరణంబగునీరావరణంబు తరణంబు కావించి యావెనుకఁ గనకద్యుతిసంసర్గం
బైనయీయజాండకుహరాంతర్గతమార్గంబునం బఱతెంచు నన్ననుసరించునతనియ
ఖండతేజోమండలంబు నిండినయుపరిలోకంబుల లోకులయాలోకంబులకు దుర
వలోకం బగుతదాలోకంబు గనుంగొనం జాలక నాలోకేశుకడ కేఁగి చాఁగిలంబడి
స్వామి! మే మెన్నఁడు కని విని యెఱుంగని దుర్నిరీక్ష్యతేజోవిశేషంబు దొట్టినఁ
బట్టు చాలక భువన జాలకంబున నెట్టుకొనుచున్నయది యిది పరిశుద్ధజ్యోతి
యయ్యును జేతనలకు భీతివిస్మయహేతు వయ్యెడు నీయండంబున కావరణం బగుతే
జంబు జలంబులం గ్రోలినాళీకభవాండకోటరంబు పరిస్ఫోటితంబు గావించి యిటు
లు చటులద్యుతిపటలంబుతో నిట లంఘించినదో కాక నిటలాక్షవీక్షణాశుశుక్షణి
జ్వాలల కీలాగు కాలాంతరంబునం గాని కానేరదు భారతీవల్లభ! యెల్లభంగుల
నీయభంగతేజంబు ప్రాణిభంగంబునకు వ్యాసంగంబు గాకుండంగావు మని వేఁడు
కొనియెడువేలుపుచాలుపు విన్నపంబు విని యన్నలువ మున్నుగా నున్నపిన్న పెద్దలు
సంభ్రమాశ్చర్యధుర్యు లై యట్టె యజ్జగజెట్టిమేనిదట్టంపువెలుంగు గనుంగొని యట్టి
ట్టన నేరక యూరక విన్వణ్ణు లై యాపన్నులచెన్నునఁ గరకమలతిరోహితలోచను
లును ధైర్యరమావిమోచనులును భయజాతస్వేదధారావిరచితసర్వాంగసేచనులును
నై పాహిపాహి యనుచున్నయన్నెలవు గడచి నిత్యసత్యకృత్యం బగుసత్యంబున
నడచి నిరంతరాక్రాంత తపోలోకం బగుతపోలోకంబు త్రోవం బడి యావెంబడి
సనకాదిమునిజనరంజనం బగుజనంబువెడలి సన్నుతాఖండలం బగు ధ్రువమండలంబు

చక్కం జిక్కక సర్వగ్రహమండలోద్దండభారావక్రం బగుశింశుమారచక్రంబు
తరలి తరళీకృతదుష్కృతాలోకం బగు మహాలోకంబునం బయలుదేఱి స్వర్లోకవా
సుల కాశ్చర్యసంపాది యయి యాదట భువర్లోకంబు తరించి భూలోకంబున
కవతరించి పార్వతీశ్వరనివాసం బైనకైలాసంబునఁ ద్రిలోకశంకరుం డైనశంక
రుండు మదీయతారకబ్రహ్మమంత్రజపానుష్ఠాననిష్ఠాగరిష్ఠుం డైయుండుం గావున
నతనినాసికారంధ్రాంతరాకాశపథంబు ప్రవేశించి చనునావెనువెంట నంటి నాతో
న భూతనాథుని చేతనం బ్రవేశించె నంత. 106

క. ఈశానుమూర్ధసీమఁ బ్ర, వేశించి సుషుమ్నఁ జొచ్చి వెన్నాడి హృదా
కాశమున నన్నుఁ గానక, యాశివభావమున నాతఁ డైక్యముఁ జెందెన్. 107

ఉ. భావము భావమం దొడలి ప్రాణముఁ బ్రాణమునందు దివ్యతే
జోవిభవంబుఁ దేజమునఁ జొన్పి న నిర్వురు నొక్కరూపమే
కావున నీట నీరువలెఁ గాయము భేదము లేక యేక మై
యావెనుకం గనుంగొనియె నప్పటిరూపము నెవ్వఁడుం బలెన్. 108

ఆ. పవనవహ్నిగగనభౌతికంబై యున్న, యాశరీరమభవునందు కలసె
ననఁగ నన్నె తలఁచు నతినిర్మలాత్మకు, లైక్య మొందు టరుదె యబ్జనయన. 109

చ. అన విని విస్మయంబు వినయంబు భయంబుఁ బెనంగొనంగ రా
మునిఁగని సీత పల్కె భవమోచన నిన్నె భజించుచున్నయీ
యనఘుని నీయజాండమున కాగతిఁ దెచ్చినకార్య మేమి శం
భుని మదిఁ జెందియున్ మరలఁ బుట్టిన దెట్టితఁ డానతియ్యవే. 110

క. ప్రారంభించి హనూమ, చ్చారిత్రము మీరు దెలుపసాగిన మొదలున్
సారసుధారసధారా, పూరమువలెఁ జెవుల కింపు పుట్టెడు ననినన్. 111

క. ప్రాణేశ్వరితో రామ, క్షోణీశ్వరుఁ డనియె నిటులు శూలధరజటా
శ్రేణిరటద్గాంగఝరా, క్షీణతరారావచుంబిజృంభితఫణితిన్. 112

ఏకపాదరుద్రావతరణకారణము రాముఁడు సీతకుఁ దెలుపుట.

క. పరమరహస్యం బిదివిను, తరుణీ యీయనఘమూర్తితనవిమలాంతః
కరణమున నామరూపే, తరముగ ననుఁదలఁచి ముక్తితత్పరుఁ డైనన్. 113

ఉ. కోరిక జార్చి నిష్కళత గూర్చి మహత్తరచిత్తవృత్తులం
దూర మొనర్చి యున్నమదిఁ దోఁచి తదీయసమాధిఁ ద్రోచి యీ
తీరున నిందుఁ దెచ్చి శివదేహముఁ జొన్పితి నిచ్చటన్ జగ
త్కారణమూర్తి గాఁదగిన కారణ మీతనియందుఁ గల్గుటన్. 114

క. వృత్తి వినాశం బైనను, జిత్తము నశియించు నది నశించిన మోహా
యత్తుఁ డగుఁ గాన నితనికిఁ, జిత్తజయం బెపుడుఁ గలుగఁజేసితి మబలా. 115
మ. తనసద్భక్తుల కెంతచింతయగునో తాఁ బ్రోచుబ్రహ్మాండ మె
వ్వనిచేఁ బాలన మందునో దనహితవ్యాపార మెట్లుండునో
యనఁ దూహింపఁడు సంచలింపఁడు మదీయాకారరేఖావిలో
కనపారింపరి నేకపాదుఁ డిట కేకస్ఫూర్తి నేతెంచుచోన్. 116
క. అచ్చటనుండియు నిచటికి, దెచ్చినగతి దెలుపు మన్నఁ దెలిపితి శివునిన్
జొచ్చియుఁ గ్రమ్మఱఁ బుట్టిన, సచ్చరితం బడిగి తదియు సకి విను మింకన్. 117

శివునివనవిహారాదివృత్తాంతము.

శా. నాళీకోద్భవజంభభిత్ప్రముఖనానాదేవకోటీరహీ
రాళీకాయితభూతిలిప్తభవభక్తాంగప్రభారుద్రక
న్యాళిస్మేరముఖాంశుగంధరసచర్యావేళితాశాంగ మా
కైలాసాచలరాజశృంగమున శ్రీకంఠుండు సోత్కంఠుఁ డై. 118
సీ. అంగీకృతోల్లాస భంగీపదన్యాస భంగీశనర్తనాభీక్షణములఁ
బ్రజ్ఞాన్వితాజాది విజ్ఞాపనాపాది తాజ్ఞాపన క్రియాహ్లాదనముల
విద్యాధరాభేద్య హృద్యార్థయుతగద్య పద్యాది కాకర్ణనోద్యమముల
ముఖ్యాశయాసన్న విఖ్యాతసంపన్న సఖ్యార్హహేలాప్రశంసనముల
తే. బ్రమథపరికల్పితార్చనాప్రార్థనముల, నొలసి వెలసియు నొకవేళ యుబుసుపోక
వనవిహారంబు గావించువాంఛఁ బిలుచు, సతిమతియెఱింగి దగుహాళి చంద్రమౌళి.

సీ. సమదకీరమయూరశారికారోలంబ కలకంఠకంఠముల్ ఘంటికలుగ
దట్టంపుక్రొమ్మావి తలిరులేఁగురాకు గమిచంద్రకావిటెక్కెములు గాఁగ
నానావిధానూనసూనప్రతానముల్ నవచిత్రపటవితానములు గాఁగఁ
దీఁగెయుయ్యెల లూఁగుదేవకాంతలకపోలములు ప్రాఁగెంపుటద్దములు గాఁగఁ
తే. మొల్ల మొగ్గలు ముత్యాలజల్లులుగను, డంబు గులుకుచుఁ జైత్రరథంబుఁబోని
చైత్రరథమున కంగనాసహితుఁడగుచు,శంభుఁ డరుదెంచివిహరించుసమయమునను.

క. చల్లనివలపులు మై వెద, చల్లుచు నల్లసితబాలసాలమహేలా
పల్లవరతిపల్లవనవ, భల్లవల్ల్యాహరణైకపవనము లొలసెన్. 121
సీ. జవరాలిగబ్బిజక్కవగుబ్బకౌఁగిలింతలు వినోదాద్రికందరములందు
పగలాఁడిబంగారుజిగిచెక్కునునుముద్దు చిన్నెలు నెలరాలతిన్నెలందుఁ

చెలిగంటికెక్కావితేనెద్రావుడుచొక్కపడకలు చిగురాకుఁబాన్పులందుఁ
గులుకుగుబ్బతమబ్బుగులుకుపెంజెడమించుటల్లికల్ పాళికుంజాళియందుఁ
ఆ. జెంది యందంద డెందంబు గందళింప, నందనందననందనానందకేళి
కందమై నందనవనం బనం దనర్చు, నందు నిందు ధరుం డిట్టు లనియె సతికి. 122
క. కాంత వసంతము కాంతా, కాంతమనశ్చంద్రకాంత కాంతదినాంత
క్రాంతనిశాకాంతం బయి, యెంతయు వింతయ్యెఁ గంటె? యివ్వనవీథిన్. 123
క. నవపల్లవానురక్తిం, దవిలెడుకొమ్మల రమింపఁ దమ కిఁక నుచితం
బవునె? యని కడఁక నరిగెడు, నపురునఁ గారాకు లురిలె సకి! కనుఁగొంటే?. 124
ఉ. పంచశరుండు పాంథజనబంధనబంధురబుద్ధి దండువో
నెంచ ధణాపసంతుఁ దతఁ డెత్తెడుకత్తులబేజుమాలుఁ సే
యించెనొ నాఁగ పల్లవము లెల్ల నగంబుల మించెఁ గోయిలల్
గాంచె ననూనతానకలగాననిదానకుహూనినాదముల్. 125
మ. తరమేఘోపరితారలో మధులతాతన్వీపరీరంభభా
స్వరఘర్మాంబుకణంబులో వనఖనిన్ జన్మించువజ్రంబులో
దరిసింపన్ వనరాశి యా టొదవు? ముక్తాజాలమో! నాఁగ బం
భరడింభంబుల కింపుగా? ముకుళముల్ బాగొందెడిం దొయ్యలీ! 126
చ. భ్రమరహితప్రసిద్ధి యతిరమ్యవిశుద్ధి విశేషవాసనా
సముదయభాసురస్థితి రజఃపరివర్ధనరీతి కోశతా
క్రమణనిరూఢి భవ్యఫలకారణసంగతి రాజయోగిచి
త్తము తెఱఁ గౌనె సూనసముదాయము నల్గడ నిండి యివ్వనిన్. 127
సీ. వెసఁ దన్నితివొ ప్రసవించె నశోకంబు నవ్వితో సురపొన్న ననలు నిండె
మొగమెత్తితివొ విరుల్ మొనయించె సంపెంగ కౌఁగిలించితొ క్రోవిఁ గలిగె నలరు
లూర్పు వుచ్చితివొ పూ లూనె వావిలి మాట లాడితో గోఁగున నయ్యె సుమము
తిలకించితివొ సూనములు పూనెఁ దిలకంబు చే నంటితివొ మావిఁ జెలఁగెఁ గుసుమ
తే. ముమిసితివొ పూచెఁ బొగడ గీతముపహించి, తేమొ పుష్పించెఁ ప్రేంకణమింతి! మాకుఁ
గానివానికిఁ జెఱకువిల్కాని కిటులఁ, జటులశరకోటి ఘటియింపఁ జనునె నీకు. 128
క. ఫాణితవాణీకరగత, వీణారీణారవంబువినికిని మృగకం
ఖాణము నిలుచుటయు జగ, త్ప్రాణుం డిచ్చోట మందభావముఁ జెందెన్. 129
ఉ. వింతప్రియంబు గాంచుటలు వేమఱుఁ గూడుట లింత వాసినన్
జింతిలు టంతఁ గన్గొనిన సిగ్గులుటల్ బిగికౌఁగిలింతలం

చెంతయు మేనులొక్కటని యెన్నుట లింపుగఁ దోఁచెఁ గామినీ
సంతతి కెంతసంతస మొసంగె! వసంతునివంక నంతటన్. 130

సీ. కొనముక్కునసగంబుగొఱికి కాంతుఁ డొసంగుఫలము పొత్తున మెక్కి గెలయుచిలుక
కలికిమచ్చిక మెచ్చి కమ్మఁగెంజిగు రిచ్చి చెలులఁ బైకొనెడుకోయిలలవలపు
దలపురా విరితేనియలు గ్రోలి సకులతో మధుపముల్ మదనసామ్రాజ్య మేలు
మేలెంచినలినీమృణాళముల్ మగువనోటి కొసంగి రతికిఁ గోరిక ఘటించుఁ
తే. గొలనిరాయంచ వెలయించుకలయికలను, వలను గని మీఱి బకదారిచెలువ చేరి
జిలుగుపలుకులఁ గులికెడుచిన్నెలెల్లఁ, దెల్లమయ్యెను గనుఁగొంటె? పల్లవోష్ఠి! 131

సీ. చిగురాకుపయ్యెంటచెఱఁ గొకింత దెమల్చి సముదగ్రమంజరీస్తనము లంటి
కడఁగి పుష్పాడిగంపువాఁడి మీఁద నించి కాసారనాభిప్రదేశములు పుణికి
తమ్మిపూనెమ్మోముతావులసొం పాని బలురీతిబింబోష్ఠతలము నొలసి
లవలీదళకపోలలాలితస్థితి గాంచి కడవన్నెయనఁటిపెందొడల నదరి
తే. రావిచిగురాకుమరుహజారము రమించి, వనవనజగంధి నలరించె వాయువిటుఁడు
కంటొనీ తెలిగంటి! యనుచు ముక్కంటి నొడువ, నాననా నవబోఁడి యాననము వంచె.

ఉ. ఇటువలెఁ బార్వతీసతి మహేశ్వరసంగతిఁ గ్రీడ సల్పఁగా
నట నొకచోట మేను లెసయంగ మొగంబు మొగంబు నిక్క నొ
క్కటి యయి తోఁక తోఁక పెనఁగంగ నెదుర్కొని క్రీడ సేయుమ
ర్కటమిథునంబు మన్మథసుఖస్థితి దృష్టికి గోచరించినన్. 133

ఉ. తగ్గనిసిగ్గునం బురవిదారిముఖాబ్జము దేఱి చూడ లే
కగ్గిరికన్నె యున్నతెఱఁ గాతఁ డెఱింగి లతాంగి మంచిదే
యిగ్గతిఁ గూడి క్రీడ ఘటియింతము రమ్మని మర్కటాకృతిన్
దగ్గఱి చిగురుబంగరుకటారివడీరుని కేళిఁ దేలఁగన్. 134

క. సురతాంతతాంత మంతట, పరిభరితం బగుడు సతియుఁ బతియు స్వలీలా
భరతకపిదంపతీత్వ, స్ఫురణ లుడిగి యాత్మరూపముల వెలయునెడన్. 135

మాలిని. తెల్లనివేలుపు తేజపుభారము దేవి భరింపఁగ దేఁకువ లే
కుల్లము జల్లన నోపరమేశ్వర! యోపిక లే దిది యోరువ నేఁ
జెల్లమటంచు నెడఁ జేర్పఁగదే యని చెప్పెడుమాటకుఁ జిత్తములో
నల్లన నవ్వుచు నాబలు తేజము నప్పుడు దారుణియం దిడినన్. 136

క. దశశతవత్సరములు భూ, మి శివోదితతేజ మాక్రమించి భరింపన్
వశగాక దీనదశతోఁ, గృశితోన్నతి నేఁగుదెంచి యీశ్వరుఁ బలికెన్. 137

మత్తకోకిల. ఏడుశైలము లేడువారిధు లేడుదీవులు మోచినన్
వాఁడు చెందని నాఁడు దేవరవారి తేజము దాల్పఁగాఁ
గుఁడకున్నది వానికంటెను ఘోరమైనది దీనినీ
వేడనైనను నిల్పవే పరమేశ! మ్రొక్కెద నావుడున్. 138

భుజంగప్రయాతము. రసాకాంతకుందుర్భరం బైన తేజం
బసాధారణప్రక్రియం దాల్ప మన్నన్
హసా దంచుఁ గొన్నేఁడు లయ్యగ్నియుం దా
ల్చి సత్యేతరత్వాప్తి శ్రీకంఠుఁ బల్కెన్. 139

ఉ. ఈశ్వర నీదు తేజము సహింపఁగఁ జాల వహింపవే యనన్
విశ్వహితేచ్ఛ దానిఁ గొని వేయుసమల్ భరియించి పిమ్మటన్
శాశ్వతసత్త్వసంపదఁ బ్రశస్తత కెక్కినగాడ్పుఁ బిల్చి గౌ
రీశ్వరుఁ డమ్మహాబలున కిచ్చె భరింపు మటంచుఁ దేజమున్. 140

క. ఆవాయువు వేయేఁడులు, శైవం బగుతేజ మూని చరియించి జగ
త్పావని కంజన కిచ్చిన, ననావరమున నితనిఁ గనియె నవ సీత యనున్. 141

ఉ. ఓవిమలాత్మ! వేయిసమ లోపికం దాలిచి వాయుదేవుఁ డ
ద్దేవుని తేజ మంజనకుఁ దెచ్చి యొసంగిన దేమి? యంజనా
దేవి యనంగ నెవ్వనిసతీమణి? యెవ్వరికూఁతు? రామె కీ
పావనుఁ డుద్భవింపఁ గలభాగ్యము గల్గుట లేమి? తెల్పరే. 142

క. ఈతనికిఁ దండ్రి యై ప్ర, ఖ్యాతి వహించినజగద్ధితాత్ముని చరితం
బె తెఱఁగొ తెలుపఁదగు నన, సీతకుఁ గౌతూహలమున శ్రీరాముఁడనున్. 143

కేసరి యనువానరునివృత్తాంతము.

ఉ. పూర్వమునన్ సుపర్వగిరిభూమి నశేషవిశేషశేముషీ
గీర్విభుఁ డుగ్రవైరికరికేసరి కేసరి నా జటీశ్వరా
శీర్వచనప్రవృద్ధశుభశీలుఁడు వానరపాలుఁ డొప్పుఁ బ
న్నర్వదివేలుపర్వతమునందలివానరు లాశ్రయింపఁగన్. 144

సీ. బహుగోత్రరక్షణోపాయధుర్యుఁ డయ్యు బహుగోత్రరక్షణప్రౌఢి విడఁడు
హరివిక్రమకళాపారంగతుం డయ్యు హరివిక్రమకళావాప్తి మానఁ
డార్యాశయగ్రాహకార్చనాపరుఁ డయ్యు నార్యాశయగ్రాహకార్చ వదలఁ
డాశాజయాపతీపాత్రైకధృతి యయ్యు నాశాజయాప్రతీపాత్మ వదలఁ
తే. డతఁడు సామాన్యుఁడే సమస్తాగమాబ్ధి
మథనమంథాయమానధీమండనుండు

చండకరమండలాంశుచంచత్ప్రభుండు
ఘనుఁడు కేసరి శాఖామృగప్రభుండు. 145

మ. బలముం దేజము భాగ్యముం గలిమియున్ బ్రాయంబుఁ బ్రౌఢత్వమున్
గలవాఁ డయ్యును బ్రహ్మచర్యనియతిన్ గాఢప్రభావోన్నతిన్
జలనేచ్ఛావిషయాభిమానమదహింసాదైన్యశూన్యాత్ముఁడై
సలిపెన్ ఘోరతపం బతండు దివిషచ్ఛైలేశ్వరాధిత్యకన్. 146

మ. తపదుర్వారతపోమహత్త్వమున నాతం డొందె స్వేచ్ఛాప్రవ
ర్తనమున్ ధర్మదయాపరత్వము సమస్తప్రాణిభావజ్ఞతా
ఘనవిజ్ఞానము రుగ్జరామరణశోకక్లాంతిశూన్యప్రభా
వనిరూఢాంగదృఢత్వ ముత్థితమనోవ్యాపారలోపత్వమున్. 147

క. మాసరభాసురధైర్యర, మాసరసిరుహాయమానమానసుఁ డై యా
కేసరి శమదమములఁ దన, కేసరియును లేక లోకహితగతి మన్నన్. 148

కేసరిశంబసాధనునివధించినవృత్తాంతము.

శా. తత్కాలంబున శంబసాధనుఁడునా దైత్యుం డొకం డుగ్రశౌ
ర్యోత్కృష్టేచ్ఛఁ దపం బొనర్చి విధిమె ప్పొందించి లోకత్రయా
పత్కారిత్వవరంబు లూని యహిరాట్ప్రత్యగ్రబాహాగ్రజా
గ్రత్కాక్షేయకుం డై సుపర్వు లడలం గ్రౌర్యం బవార్యంబుగన్. 149

సీ. తలల నాసరికి రత్నము లూనెదరె? యంచుఁ జిలువరాపడగలు చిదిమివైచు
నను మీఱవలసి మీరును బూనెదరె దపం? బని మహర్షులను హింసన మొనర్చుఁ
దొలివేల్పుదొరను న న్గొలువ రా రే? లంచుఁ దెఱగంటితెఱవలఁ జెఱలుపట్టు
మఖభాగ మింకైన మా కొసంగరెకదా యని యాదితేయుల నాఁకఁబెట్టు
తే. గాయసంసిద్ధి మీవలెఁ జేయరాదె? యనుచు సిద్ధులఁ బట్టి యిట్టట్టు సేయు
నసహాకహాకహాకలితాట్టహాసనచలిత, జంభమదభేదనుఁడు శంబసాధనుండు. 150

క. ఆదానవమూర్ధన్యుని, చే దైన్యము నొంది దివిజశేఖరులు ముదం
బేది భయాతురు లై ది, క్కేదీ? యిటమీఁద నాశ్రయింపఁగ మనకున్. 151

క. ఆవేధ కెఱుకసేయుద, మీవేధ యటంచు నంద ఱేఁగి వినతు లై
దేవా యిఁక మముఁ గృపఁ గన, లేవా దేవారి నోర్వలే మని వేఁడన్. 152

ఆ. నలువ వాని గెలువఁ గలబలాఢ్యునిఁ జెప్పి
యలబలంబుమాలి యరుగుఁ డనిన

మనుచుఘనునిఁ గంటి మనుచు బంగరుగుంటి
కరిగి యలకపీంద్రు నందుఁ గాంచి. 153

క. ఆశీర్వాదముచేసి శు, భాశయ సీమహిమఁ దెలిపె నంబుజగర్భుం
డాశంబసాధనుని నిఁక, నాశం బొనరించి ప్రోవు నాకుల నెల్లన్. 154

సీ. విద్యాధరులు హీనవిద్యాధరులు గాఁగ సిద్ధులు వెఱ నప్రసిద్ధు లైరి
గంధర్వులనుబంధిగంధర్వు లై యున్కి ఖచరు లనేకదుఃఖచరు లైరి
సాధ్యు లాసురదండసాధ్యులై దుఱపిల్లఁ ద్రిదశు లారబ్ధపత్రిదశు లైరి
భాస్వరుల్ గిరిగుహాభాస్వరు లాటచే భోగు లానమదాత్మభోగు లైరి
తే. శంబసాధనతీక్ష్ణతేజమున నాక, లోక మంతయు నిర్గతాలోక మయ్యె
నేమి చెప్పుచు మింక మాకెల్ల నీవె, యాపద హరింప నొడయుఁడ వనెడువేళ.

ఉ. నారదుఁ డంతయున్ గని రణప్రియుఁ డౌటను శంబసాధనేం
ద్రారికులేంద్రుఁ జేరి శుభమస్తు నిశాచరచంద్ర యన్న జో
హా రిడి యేడనుం డెటు ప్రయాణము లోకములో విశేషముల్
నారద యేమి తెల్పు మనినన్ దనకోర్కి ఫలించె నం చనున్. 156

తే. ఏటివింతలు దైత్యేంద్ర హేమశిఖరి, నుండి వచ్చితి నచట నాఖండలాది
దివిజు లాదట నిన్నువధించుకొఱకు, నొకవనాటునిఁ బ్రార్థించుచున్నవారు. 157

శా. ఆకార్యం బెఱిఁగింప వచ్చి తసురేంద్రా! (?) యన్న నాజ్యాహుతి
వ్యాకీర్ణాగ్నియుఁబోలె మండి యహహా! యాలాగుకార్యంబు నేఁ
డాకాంక్షించిరె? యెంత లే దని తమున్ బ్రాణాలతో నిల్పినన్
నాకుల్ మంచిది క్రొఁతిబల్మి నెటులన్ నగ్గెల్తురో చూచెదన్. 158

క. కావరమునఁ గన్గానక, నీవఱకున్ లేనిహాని యిపు డూనిరిగా
నావరబాహుబలోన్నతి, దేవర కను మనుచు నుగ్రతేజోధికుఁ డై. 159

క. క్షోణి చలింపఁ ద్రిలోక, ప్రాణిహతిప్రవణశూలపాణియుఁబోలెన్
బాణిఁ గృపాణమరీచి, శ్రేణి దెసల మసల నసుర చెచ్చెర రాఁగన్. 160

మ. దనుజగ్రామణి యట్టహాసరవ ముద్దండత్వ మొందన్ బ్రతి
ధ్వనిదంభంబున శత్రురాక నిజగోత్రస్వామిసూచింప నా
ననముల్ వెల్వెల వోవ గుండె లగలం దైన్యంబుతో నద్దెసల్
కనుగీర్వాణులఁ గాంచి కేసరి హితాలాపంబులం దేర్పఁగన్. 061

ఉ. ఆరజనీచరాగ్రణి లయావసరాసితనీరదాకృతిన్
దారుణ రాఁ గనుంగొని యథాయథలై సుర లద్రిరాడ్గుహల్

దూఱెడువారు నిచ్చ విధి దూఱెడువారు కపీంద్రువెన్కకున్
జేరెడువారు కావు మని చీరెడువారును నై తలంకఁగన్. 162

ఉ. పోకుఁడు పోకుఁ డింక నెటుపోయెద రిందఱ నొక్కపెట్ట మ
ద్భీకరశక్తి కిప్డు బలి వెట్టక పోదునె? యంచు రోషభా
షాకనదట్టహాసపరుషధ్వని వేల్పులవెంట నంటఁగా
నాకపిసార్వభౌముఁ డపు డడ్డము వచ్చి మహోగ్రుఁడై యనున్. 163

క. ఏరా? యోరిదురాత్మక!, మేరా యీరాపు? నీకు మృత్యువు నే రా
నీరాజస ముడిగించెద, రారా మారాడ నేల? రణమున కింకన్. 164

క. యెదిరించు నను జయించిన, విదపఁగదా త్రిదశపటలి బెదరింపఁదగున్
వద రటు పోయెదు నిలునిలు, మిదె వచ్చితి నని నిశాచరేంద్రునిఁ బొదువన్. 165

క. గిటగిట పండ్లు గీటుకొని కేసరి డాసి యిసీ వనాటు! ని
న్నెటువలె నీడు చేసికొని యే నని చేసెద? నన్ను మార్కొనన్
నిటలతటాక్షుఁడున్ వెఱచు నీ వన నెంత యొకింతసేపు చెం
గట నిలు మంతమీఁద నెటు గాఁగలవో కనుఁగొందుగా కనిన్. 166

క. పాఱెడుబండికిఁ బదమిడఁ, జేరెడివీఁటేఁడి విధాన జేజేలకుఁగా
బోరెడుపనికై పూనుక, యాఱడి మడియంగఁ దొరఁగి తని యసి యెత్తన్. 167

క. సట లుబ్బఁ బడినకేసరి. యటువలెఁ గేసరి భయంకరార్భటి దిక్కుల్
వెటిలివడఁ గన్నుఁగొనలఁ, జిటశిఖ లెగయ శిఖరిఁ జేకొని వైవన్. 168

క. ఇదిగద నీసాధన మని, యది గప్పఁ జిదురుప లొనర్ప నార్చుచునవురా!
పవరకు మని యసురయురం, బదురఁగుధరశిఖర మొకటి యడరించుటయున్. 169

ఉ. అమ్మనుజాశి సొమ్మసిలి యమ్మెయి గ్రమ్మఱఁ జేరి హామికన్
హుమ్మని హుంకరించి దగునోరి వనాటుఁడ నీభుజాబలం
బిమ్మెయి మద్గదాభిహతి యెట్టిదొ కన్గొనుమంచు నుగ్రవే
గమ్మున వైవ అొమ్ముకడఁ గ్రమ్మి వడిం బొడి యై ధరం బడన్. 170

క. ఒకయింతయు దానఁ జలిం, చక యున్నం గినిసి శంబసాధనుఁ దరుణాం
బకుఁ డై శూలము గైకొని, పకపక నగి వైచె దీన బ్రతుకు మటంచున్. 177

తే. ఆకఱకుశూల మురవడిఁ బైకి రాఁగ, తాఁగతనమునఁ గాలసర్పంబునొడియు
గరుడునివిధాన నెదిరించి కై గ్రహించి, బలిమి కేసరి మోఁకాలఁ బట్టివిఱిచె. 172

క. శూలము వేలముసన కర,వాలము ఝళిపించి నఱక వచ్చి యతండున్
వాలముఖంబున నడిచినఁ, గేల జడిసి యడిద మపుడు క్రిందం బడినన్. 173

ఆ. పడినకత్తి మరలఁ బట్టుదునే యని
యప్పు డసురభుజము లప్పళించి
యడుగుచప్పుడులను బుడమి యిట్టట్టు గ్ర
క్కదల రొదలు చదలఁ బొదల నడరి. 174

క. తడవాయెఁ గడఁగి వేల్పుల, తడ వాయం జేతు నని యతండు పిడికిటం
బొడిచిన రుధిరము వాతం, బుడబుడ గ్రక్కుకొని యసుర పుడమిం బడియెన్.

క. మేరలు మీఱెను భేరులఁ, దారలయారవము దివిని దైవతదారో
దార ప్రమదాశ్రూదక,ధారలు గంధర్వతురగధారలు వెలసెన్. 176

చ. కినుక హిరణ్యుఁ దున్మినన్నృకేసరి నాఁ దగు కేసరిన్ సుధా
శను లటఁ గాంచి మిక్కిలి ప్రశంస యొనర్చిరి గాడ్పుకాలిము
ల్లనిమిషకోట గుండెదిగు లర్కశశాంకులకన్నులం దెసం
గు నెరసు వాపి యాతఁడు నకుంఠితకీర్తి వహించె నెంతయున్. 177

చ. శమదమసత్యశౌచము లెసంగ వహించితి బ్రహ్మచర్య మిం
క ముదముతో గృహస్థవిధిఁ గైకొనుమంచు సురల్ హితోపదే
శ మొసఁగి పోవ నంత నిజచారుగుణాన్వయలీల కానుకూ
ల్యముగల కన్యఁ గైకొనఁ దలంచి పరామరిసించుచున్నెడన్. 178

అంజనాజన్మాదివృత్తాంతము.

సీ. ముందుహెచ్చునుగుందుకందుఁజెందనిచందుఁ బగలింట నొగలనితొగలతెగల
మలినత్వ మొలయనిమణిదర్పణంబులఁ దొగరారిముదురనిచిగురుటాకు
మొన విచ్చి విరిసిపోవని మొల్లమొగ్గలఁ బంకంబువంకఁ జూపడనిసంకుఁ
దనతావి వీడి వాడనిపూవుబంతులఁ గాకలే కెసఁగుబంగరుసలాకఁ

తే. దా సృజించుట లేకున్కి ధాత నఖన
యన కపోలోష్ఠ రద గళ స్తన శరీర
కాంతుల ఘటించి కన్య నొక్కతె నహల్య
యన సృజన చేసి గౌతమముని కొసంగె. 179

క. ఆమదవతి పతిసేవా, సామగ్రి రహింపవలచి శతమఖుఁ డెదలోఁ
గామించి కలసి మాని,గ్రామణి కినుకఁ గన వేయుకన్నులఁ గనియెన్. 180

ఆ. అంతఁ గాంతచెంత నంతకాంతకు నంత
వింత కినుకఁ బూనుటంత యెఱిఁగి
తనయమీఁది నెనరు తనమది నెనయంగ
వనరుహాసనుండు వచ్చి పలికె. 181

మ. పవడంపుంజిగివాతెఱన్ సుధయు రంభామోహనస్ఫూర్తి యూ
రువులన్ మందగతిన్ సితేభవిభుతీరున్ దంతసంపత్తి వ
జ్రవిలాసంబు దగన్ స్వవస్తుచయవిభ్రాంతిన్ సురాధ్యక్షుఁ డీ
నవలా మేకొనె నేరి నేల కినియన్? నాతప్పె కా కింతయున్. 182

సీ. వదనలోచనకైతవమున రాకాచంద్రకమలంబులకుఁ బొందుకలుగఁ జేయ
మందస్మితోష్ఠదంభంబునఁ జంద్రికోదయరాగములకు బాంధవ్య మునుప
గమనలీలావలగ్నచ్ఛలంబున మత్తకరికేసరులకు సఖ్యంబు నెఱప
సరసభాషారదచ్ఛద్మంబునను శుకీదాడిమీబీజాళి దగులుపఱప
తే. నేఁ బ్రయత్నంబు చేసి యీయిందువదన
సృజన సేయుట దెలియక చేసెదలుక
కుమ్మరికి నొక్కయేఁడును గుదియ కొక్క
పెట్టనెడుమాట నిజము గాన్పించె నిపుడు. 183

తే. మందయానలడెందంబుమందమలుకఁ
జెంద నేటికి నాపల్కుఁ జిత్తగించి
యువిద కిది గాక నేరంబు లొకటి రెండు
గావు మని వేఁడుకొని పద్మగర్భుఁ డరిగె. 184

క. అంచహుమాయివజీరుఁడు, పంచినపని గాదు నాక బలురోషముఁ జా
లించెన్ యతిపతి యలసటఁ, గాంచెన్ హరితేజమున నొకని సుకుమారున్. 185

మ. అకలంకేందునిభాస్య గౌతమతపస్యాశాలిచంద్రావతం
సకుసంగంబున నంతగర్భ మొదవన్ సంపూర్ణరాకాశశాం
కకళాగర్భితపూర్వదిక్ప్రమదరేఖం బాండురశ్రీవిశా
లకపోలద్యుతి మించి యొక్కశుభవేళన్ గూఁతునుం గాంచినన్. 186

క. మంజులమతి గౌతమయతి, కుంజరుఁ డలరారఁ గొమిరె కొమరొందె పర
త్కంజనయనగుణరంజన, యంజన యనుపేర మతిజితాంజన యగుచున్. 187

సీ. కమ్మనెత్తావులు గ్రమ్మ సంపెఁగనూనెఁ దలయంటి పన్నీట జలకమార్చి
తెలిక్రొత్తచలువపొత్తుల మేనిదడి యొత్తి రక్ష నెన్నొసటను రక్షవెట్టి

కలుకుకాటుకరేఖ కన్నుల నొలయించి జిలుఁగుపయ్యెదఁ జేర్చి చెక్కు నొక్కి
మోముమోమునఁ గూర్చి ముద్దాడి యూఁకటిపోరార్చి చన్నిచ్చి బుజ్జగించి
తే. జాలువామేలిడోలలో బాల నునిచి, హాళితో లాలిలాలమ్మలాలి యనెడు
జోలపాటల లాలించు చనుదినంబు, జనని పోషింప శశిరేఖ సరణిఁ బెరిఁగె. 188

చ. కలకలనవ్వు మోముఁ దెలిగన్నులకాటుకరేఖ నీలపుం
గులుకు మెఱుంగుముంగురులుఁ గుంపనపుంజిగిచెన్నుఁ బన్నుప
న్నెలు నునుఁజిన్నెలుం గని? నేర్పులొనర్పనిచిన్నికన్నె యై
యలరె వయస్యలం గలసి యాటలఁ బాటల ముద్దుమాటలన్. 189

సీ. బెళుకులాననిడాలు గులకరింపనె కాని తొలఁకరింపదు కన్నెతళుకుఁజూపు
గొప్పచక్కెరకప్పు గుప్పింపవె కాని చదురుపల్కదు చిల్క చెదురుపల్కు
మొన చూపి పైఁటమాటునను డాఁగెనె కాని చక్కనిక్కదు ప్రాఁపచన్నుదోయి
చంద్రిక మోవిపైఁ జెంగింపనె కాని ముఱిపంబు నెఱపదు మొలకనవ్వు
తే. మిక్కుటపుఁ డక్కుపెక్కువ నెక్కఁ గాని
చొక్కపుటొయార మెనయదు చక్కఁదనము
మాటలమిటారి గారాబు మనుమరాలు
చిన్నిపాయానఁ జెన్నొందుచున్నవేళ. 190

క. మునిదార మన్నువేలుపు, దునెదారికిఁ గన్నకొడుకుతో నంజన కిం
పొనరించుచుఁ బతిసేవం, బసరించుచు నొక్కదినమునను ఋతుమతి యై. 191

సీ. తనమోముజిగి సోముపనినోము టీక్షించువేడుక నాతమ్మివిరులు విరియఁ
దనకప్పుజడయొప్పుఁ గని యప్పుడుడివోవురహిని గాఢాంధకారములు దెరలఁ
దననిబ్బరపుగబ్బిచనుగుబ్బగపఁ బ్రబ్బుసొబగునాజక్కవల్ జోడుగూడఁ
దనకన్నుఁగవచిన్నెలనువిన్నసై యున్నలాగున నీలోత్పలములు మొగుడఁ
తే. దననఖరసారరుచి మీఱఁ దాఱెననఁగ, దారకలు జాఱ మానిబృందారకేంద్రు
తరుణి యరుణోదయమువేళ సరసిఁ జేరి, క్రుంకి చేరువవని విరుల్ గోయువేళ. 192

సీ. ననలకై నిక్కఁ గ్రన్నన నీవి సడలినఁ గనిపించువాభిపాంకంబు మెచ్చి
విరులు పయ్యెద నించువేళను గాన్పించు సిబ్బెంపుగుబ్బలచెలువుఁ బొగడి
ముకురితేఁటులరాయడికిఁ ద్రిప్పికొను మోము నెత్తమ్మితేటకు నివ్వెఱపడి
చిలుకల నదలింప జీనిచక్కెర లుప్పతిల్లుపల్కులకు గ్రుక్కిళ్లు మ్రింగి
తే. కొమ్మ కెంగేలి కందనికొమ్మ వంచు, కొఱకుఁ జేసాఁప నుదిరిబంగరుమెఱుంగు
లొలుకుకరమూలరుచులమే లుగ్గడించి, యప్పు డుదయించుభానుఁ డిట్లనిగణించు.

తే. అందముగుదీనిచనుఁగొండ లాశ్రయించి, వాలికమెఱుంగుచూపుఁ గ్రొవ్వాఁడితూపు
గములు కనుబొమ జీనిసింగాణివింటఁ, దొడిగి మరుఁడనుచెంచు పాంథులఁగలంచు.

సీ. చక్రపాలనలీల సమకొన్నపుణ్యము మీసతిచన్నుఁగవఁ జేర్పఁ జాలదొకొ?
మేరుప్రదక్షిణామేయధర్మనిరూఢి దీనిపైఁ గదియింపఁ బూనదొకొ?
విష్ణుపదవ్యాప్తివిఖ్యాతసుకృత మీచెలికౌనుఁ జే నంటఁజేయదొకొ?
సారసవనవృద్ధి జరగుసత్కర్మ మీ సఖిమోము ముద్దాడ సలుపదొకొ?

తే. యేల మదిఁ జాల నీలీలఁజాలిఁ జెంద?
బాలికామణి కీవేళ మేలు దెల్పి
కేలుదెమలించి రతికేళిఁ దేలకున్నఁ
దాళఁగాఁ జాల నని యెంచి తమి వహించి. 195

సీ. మందేహదైతేయబృందాహవోత్సాహవిజయదోహళలీల వీటఁబుచ్చి
ఫాలకీలితహస్తవాలఖిల్యస్తవాకర్ణనోల్లాసంబు గాడు పఱచి
మాతరోద్దండాదిమాగధప్రత్యగ్రసాహోనినాదంబు చౌకచేసి
యర్ఘ్యాదికానంతరావనీదేవతాకృతవందనాసక్తి క్రిందుపఱచి

తే. పచ్చతేజీల నడపించుపిచ్చుగుంటు
చతురతాగతి నుతియించుజాడ మఱచి
కలువరాయలచలువపైఁ జెలువ మమరఁ
గదియ నేతెంచె మదిరాక్షిఁ గర్మసాక్షి. 196

క. వచ్చిన వెచ్చనిజిగిదొర, కెచ్చినభయభక్తిఁ బూజలిచ్చిన దై మీ
వచ్చినపని యే మని వా, క్రుచ్చిన నచ్చెలికి భాస్కరుఁడు తమి ననియెన్. 197

ఉ. ఇచ్చటికేల వచ్చితని యీవన నేమని మాఱుమాట వా
క్రుచ్చెదఁ దుంటవింటిదొర కోయని యార్చుచుఁ బువ్వుటంపఱం
గ్రుచ్చఁగ భీతి నీదుచనుఁగొండలు రెండిపు డాశ్రయింపఁగా
వచ్చితి శత్రుభీతుఁ డగువాని ననుంగరుణించు కోమలీ. 198

సీ. వెఱపు మాలిచి నీవు వెనుకవై చికొనంగ వేణియై తిమిరంబు వెలయలేదొ
పగపుమానిచి నీవు మొగమోటసేయంగ ముఖలీలఁ జంద్రుండు మురియలేదొ
కలఁక జాఱిచి నీవు కనుసన్న గావింప నీక్షణోన్నతిఁ గల్వ లెసఁగలేదొ
రహిఁ జూపి నీవాచరణయుక్తి మొనయింపఁ బదనఖస్థితినుడుల్ ప్రబలలేదొ

తే. తమము నెలకల్వ లుడులు నాదాయలయ్యెఁ, దెఱవ నినుఁజెంది నేనన్న వెఱవకున్న
తెరువు సరిపూని నేను నీమఱుఁగు సొచ్చి, చెఱకువిల్కాని నొకయింతసరకుసేయ.

మ. దరహాసద్యుతి దొండుమల్లెగమి దంతచ్ఛాయఁ గుందచ్ఛటల్
సరసాలోకనదీప్తిఁ గల్వ లధరోష్ఠశ్రీల బంధూకముల్
పరిమాణేతరలీలఁ గీలుకొన నేలా పూల కంచుక్ నిరం
తరగండోపలచండపద్ధతిఁ బదన్యాసంబు గావింపఁగన్ ? 200

ఉ. ఇంతచలంబు చేసి యలయించినఁ గాంత యొకింత తాళ నే
కాంతపువేళ యేలు మని గ్రక్కునఁ బైఁటఁ దెమల్చినంతఁ గొం
డంతగృహస్థు కొంగొడియ నక్కట యేమనవచ్చు నంచు వి
భ్రాంతిఁ బడంతి యున్నఁ బ్రియభావ మెఱింగి పతంగుఁ డింపునన్. 201

ఉ. గ్రక్కున నోమిటారి బిగికౌఁగిలి వీడకు మేమి వచ్చునో
చక్కెరవిల్తుచే నుదిరి సంపెఁగమొగ్గలకోరి ఫూని వి
ల్లెక్కిడి పొంచినాఁ డఱుప నే యిట రమ్మని కౌఁగిలింతతో
నొక్కనికుంజమంజుగృహ మొయ్యనఁ జేరిచి తత్తరంబుతోన్. 202

చ. జిలుఁగుఁబయంటలో బెళకుసిబ్బెపుగుబ్బలయుబ్బు చూచినన్
గొలుపదు చెక్కు నొక్కఁదలకున్ నునుఁజెక్కిలి పెక్కుపల్ గనన్
వలవదు మోవి యాన నునువాతెఱ గాంచిన నీవి వీడ్వఁగాఁ
దలఁపదు భాను నెమ్మది సుధామధురాధరచెల్వ మెట్టిదో. 203

సీ. శుకవాణియధరోష్ఠచుంబనచ్ఛలమున నాస్యచంద్రునిఁ జూచి యాడు కఱచి
జవరాలిచేర్చుక్క సవరించునెపమున వేణికాతిమిరంబు వీఁగ నొత్తి
శృంగారవతికుచాశ్లేషకైతవమున హారతారలఁ దాఱుమాఱుఁ జేసి
వనజాస్యరతిపారవశ్యదంభంబునఁగన్ దోగల్ ముకుళింపఁగా నొనర్చి

తే. తనస్వభావంబు రతియందు మునుకొనంగఁ, దరణి బహుబంధచాతుర్యసరణి మొనసి
తరుణి నలయించి సొలయించి తమి వహించి, లలితరతికేళికానందలహరిఁ దేలి. 204

సీ. అరగంటిసొక్కులు చిఱునవ్వుటెక్కులు మరు లూనుచెయ్వులు ముఱిపములును
గిలిగింతకైపులు మెలిగొన్నరూపులు జిలిబిలిముచ్చటల్ కులుకుసటలు
సరసంపుమురువులు సరిగాంచుహరువులు కళలంటువెరవులు కలికివగలు
రతినూనుసన్నలు రాకొట్టుచిన్నెలు కొదలేనిమమతలు గూర్చుజతలు

తే. మీఱియొకయింత యరలేనివారిరువురి సురతసౌఖ్యాంబునిధి కీడుజోడుగలదె?
యివ్విధం బెవ్వరైనచో నెఱిఁగిరేని, సిగ్గుచే టనువెఱ పొందుచెఱిచెఁగాక. 205

ఉ. అంత రతాంతతాంతతనుఁడై యినుఁ డింతికిఁ దెల్పి యేఁగులా
గంతయు స్వాంతవీథిఁ గని యాడకు గౌతముఁ డేఁగుదెంచి

కల్పాంతకృతాంతలీలఁ జటులాక్షులఁ గీలలు గ్రమ్మఁ బద్మినీ
రంత దురంతచింత బెదరం బరుషస్థితిఁ గాంచి యి ట్లనున్. 206

సీ. మూర్తిత్రయాత్మకస్ఫూర్తివర్తిలుమూర్తి పరవధూమూర్తికై పాలుపడెనె?
వేదవేదాంగముల్ వినువీను లన్యకాంతామణిమణితంబుఁ దారసిలెనె?
ప్రణవరక్షాదీక్షఁ బ్రబ్బికొన్ననిరీక్ష యితరాంగనఁ గనంగ నియ్యకొనెనె?
జేజేలతలలెక్క శ్రీపాదపద్మముల్ పెఱదానికొఱకురాఁ బెల్లసగెనె?
తే. నిరతిశయహంససుఖపయోనిధి రహించు, హృదయ మొకబోటిరతికేళి నింపుగనెనె?
కటకటా! యెంతవాఁడ వీకిటుకుపనికి, నెటుల నొగ్గితి? యపకీర్తి యెంచవలదె? 207

శా. ఓహో! లోకహితుండ వీవె యిటుగా, నున్నయ్య లన్యాంగనా
మోహం బిట్లన నఘుండుగాఁ బలఁకురే మోసంబు మేల్మోట మీ
దేహం బూరక జాఱ నేరదు సుధారోచైకబోధోక్తిచే
రాహుగ్రస్తుఁడవై తలంపు మని కార్యవ్యాప్తి సాధించినన్. 208

క. ఆపంకజాప్తుఁ డానుడి, నేపఱి గడగడ వడంకె నెంతటివాఁడున్
బాపము గలిగిన భయసంతాపముఁ బ్రాపించు ననుట తథ్యంబె కదా! 209

క. ఈవిధ నతశేవధి చింతావధి గన లేక యెట్లుఁగ కొంటితిఁ దప్పౌ
నావలన శాపమోక్షము, గావింపఁగదే యటన్న గౌతముఁ డనియెన్. 210

ఆ. ఎప్పుడంటకుండ నేఁటేఁట గ్రహియించి, విడుచు రాహు నిన్ను విశ్వజనుల
కదియె పుణ్యకాల మయ్యెడుఁ జను మన్న, బ్రతుకు గంటి ననుచు భానుఁడేఁగె.

క. మును తనకు బ్రహ్మ దెల్పిన, మనవి మనంబునఁ దలంచి మానినిమీఁదన్
గినుకఁ గొనఁడయ్యె ముని యల, వనితయు రవివలన నొక్కవరసుతుఁ గనియెన్.

క. ఆగ్రావభేదికొదవిన, యగ్రసుతుని వాలి యనియు నర్కోద్భవునిన్
సుగ్రీవుఁ డనియు మానికులాగ్రణి నామము లొనర్చి యలరుచునున్నన్. 213

మత్తకోకిల. కాదె పాయపుగబ్బిగుబ్బెతఁగూర్చి వేలుపుఱేఁడ దాఁ
గోడి యై యొకరేయి కూయిడఁ గోడిగబ్బని నెమ్మదిన్
జూడ కమ్ముని యేటి కేఁగినచోఁ దదాకృతిఁదత్సతిం
గూడుటల్ సుతుఁ డుద్భవించుట కూఁతు రంతయుఁ గాంచుటన్. 214

ఉ. గౌతముఁ డేఁగుదేరఁ దనకన్నది కన్నియ విన్నవింప నా
ఖ్యాతతకేలికావృతమహానలముంబలె మండి దేవతా
నేత నధఃకరించి యతినిష్ఠురభాషల శప్తుఁ జేసి భా
గ్యేతరతన్ శిలాకృతి వహింపఁ గళావతి బెట్టు దిట్టినన్. 215

క. గడగడ వడఁకుచుఁ గనుఁగవ, జడిగొని బాష్పాంబు లురుల శాపావధిఁ దా
నడుగుటకు నడుగుఁ జూపక, యడుగులఁబడి పడఁతి కడిఁది యడలున నొడివెన్. 216

తే. ప్రాణనాయక మీదారి బలవిదారి, చేరి నడి మీఱి గడిదేఱి వెఱచు టెఱుఁగ
నేర మెంతైనఁ గలదు మన్నించి శాప, మోక్షము వచింపవే యన్న మునివరుండు.

క. రామాభిరామ శ్రీరఘు, రామాంఘ్రిసరోజయుగపరాగము మీఱన్
సీమీఁదఁ బొరయ నఘము మఱి, యీమేను సహింపెదవన నింతి ముదమునన్. 218

క. మును గనినతనయులనువలెఁ, గనఁదగు నీనిసువు ననుచుఁ గరికి యపుడు దాఁ
గనినకుమారుని లజ్జా, వనతానన యై యొసంగ వాచంయమియున్. 219

అంజనాపూర్వరూపనివృత్తాంతము.

ఉ. ఇందునిభాస్యఁ గాంచి విను మింతి! శతక్రతు నిచ్చ నిన్ బతా
నంపము లొందించి పొందఁ జననం బితఁ డొందు నే నేఁడిఁకన్ శతా
నందుఁ డనం దనర్చు నిజనందను లంపఁటు నన్యజాతుల
న్నం దలపుపులై మది కనారితెఁ గాన నొకంపు పల్కెడిన్. 220

సీ. మున్ను నీకు జనించి యున్న యింద్రరవీంద్ర తనుజాతు లీయున్న తనువు లుడిగి
కన్నతండ్రులయందఁ గలసి తదంశంబు లొందఁగ వేఱొకకపియమంది
వనచరాకృతు లయ్యు వాలిసుగ్రీవాఖ్య లెప్పటివలెఁ దాల్చి యిద్ద ఱొక్క
యింతికి భర్తలై యీసుచే బొండొరుల్ కయ్యంబు గావింపఁ గలరటంచు

తే. శాప మిచ్చిన వారు సంతాప మంది, యింతకోపంబు సుతులపై నేల? ప్రోవు
తండ్రి! యని వేఁడ నామాట తప్పనట్టులఁ, బుట్టుఁడని మౌనియటఁ బాసిపోవుటయును.

ఉ. అంత నహల్య శక్రసుతుఁ డంజనఁ జూచి యహో! భయోన్నతిన్
జింతిలఁగానె యే మనుచుఁ జెప్పితి విప్పని బాలపయ్యు సి
ఐంతటిజంతవం చెఱుఁగ మింతకు మూలము గావె కావునం
గాంత! బిటార మాఱి కపికాంతవు గమ్మని శాపమిచ్చినన్. 222

క. సుగ్రీవుఁ డపుడు వెతవడి, యగ్రజునిం జననిఁ జూచి యఘటనఘటనో
దగ్రత విధి చేసినపని, కాగ్రహ మొదవింప నేల యంచనమీఁదన్? 223

మ. తనకర్మంబె శుభాశుభస్థితులు సత్తద్వేళలం బ్రాణికిం
గనిపింపం బరు లెవ్వ రిందులకనంగా లేక మిథ్యావిమో
హనిరూఢాత్ములు కై హితాహితమనీషాయత్తభేదప్రక
ల్పనలం జిక్కుదు రల్పు లంచు భగినిం బాటించి యాతం డనున్. 224

శా. తల్లీ! తల్లియు నన్ను నిన్నుఁ గినుకన్ దట్టించి రంచాత్మఁ జిం
తిల్లంబోకు వివేకశాలి యగువానిన్ వానరుం బెండ్లియై
ముల్లోకంబులు నెంచ సర్వగుణధాముం బుత్రునిం గాంచి
రంజిల్లం గాఁగల వాసుతుం బహుపునా స్నేహంబు వాటింపఁగన్. 225

క. అని యియ్యకొలిపి వీడ్కొని, యినసుతుఁ డినుఁ గలసె వాలి యింద్రునిఁ బ్రాపిం
చెను మరల ఋక్షరజుఁ డను, వనచరునకుఁ బుత్రులైరి వారలు నవలన్. 226

తే. ఆయహల్యయు శిల యై మదంఘ్రికమల, రేణువున మేను గనె నన్న క్షోణికన్య
యవలనంజనకథ యేమియానతియ్య, వలయుననిభర్తనడుగుట దెలుపుటయును. 227

ఆశ్వాసాంతము.

మ. హరకోదండవిఖండనప్రవణబాహాదండవేదండ
దుర్భరశుండాహతచండవిక్రమరణోద్దండారిరంభావనా!
చరణానమ్రశుభావనా! తరణిభూసంభావనా సజ్జనో
త్కరనిష్కల్మషభావనా! నటసముద్యద్దివ్యచిద్భావనా! 228

క. ప్రదరాహతశాత్రపదీ, ప్రదరాప్తయశఃప్రచార! భక్తాభీష్ట
ప్రదరాజద్గుణ గోవి, ప్రదరాపహ జననివహాపర్వతభిదురా! 229

పంచచామరము. అహంక్రియావిదూరసేవకాగ్రియాగ్రసేవధీ!
మహానలస్ఫులింగదర్కమానిభావనావధీ!
మహీధ్రరాజకన్యకాసమర్చితార్చనావిధీ!
బృహచ్ఛిలీముఖాగ్రశీకరీకృతాయతాంబుధీ. 230

గద్య. ఇది శ్రీమదంజనాతనయదయారసలసత్కటాక్షవీక్షామహత్త్వసంప్రాప్తకవిత్వ విద్యావధానగుణనిర్గుణధ్యానవాసనాభిధానమానసబిసపుష్పగిర్యప్పనార్య కుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయ తిమ్మన నామధేయప్రణీతం బైన సమీర కుమారవిజయం బను మహాప్రబంధంబునం దిష్టదేవతావందనంబును, సమాధిలక్షణంబును, సాకేతనగరవర్ణనంబును, కలశజాగమనంబును, జానకీప్రశ్నంబును, నన్యబ్రహ్మాండవర్ణనంబును, నేకపాదరుద్రావతరణంబును, పార్వతీశ్వరవనవిహారంబును, గేసరిప్రభావంబును, శంబసాధనవధయు, నంజనాజన్మప్రకారంబు నన్నది ప్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

ద్వితీయాశ్వాసము.

శ్రీమానితగుణముక్తా
దామ! శతసహస్రతపనధామ! దరసుధా
ధామసుధాసోమవిధా
క్షేమంకరకీర్తిభామ! సీతారామా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠు
డగువసిష్ఠునిఁ గని గౌతమాత్మజుండు
సీత కవ్వలికథ యేమి చెప్పె? రాముఁ
డానతియ్యఁగదే యన్న నాతఁ డనియె. 2

చ. అనఘ! ధరాజ యాకరణి నాకథ వేఁడిన నాతఁ డిట్లనున్
విను కలకంఠి! గౌతమమునిప్రభుఁ డాశ్రమసీమ వాసి పు
త్రుని జనకక్షితీంద్రునిపురోహితుఁ గా నొనరించి యంజనం
గని నెనరున్ విషాదమును గ్రమ్మెడుభావము దోఁప నిట్లనున్. 3

ఉ. బాలిక వింటె మంచియెలప్రాయము నీ కిఁకఁ బెండ్లి సేయఁగా
వేళ కుమారికం దగినవేళ నొసంగకయున్నఁ దండ్రికిం
జాలదురంతచింత యగు సర్వగుణంబుల నంబుజాలయం
బోలిననిన్నువంటి విరిబోఁడి వనాటున కెట్లొసంగుదున్. 4

సీ. పరునిపాలింతె యేపాటివేడుక యంచుఁ బుట్టినప్పుడె పుట్టు బెట్టగు నెగు
లింత యై యంత యై యెదుగఁగానే యెవ్వఁ డొడయుఁడో దీనికం చడరుజాలి
యనువైనచో నిచ్చి యత్తవా రేలాగు నడిపింతురో యంచుఁ బొడము నడలు
మగఁడు లాలనసేయ మట్టు మీఱికుమారి యెటు లగునో యంచు నెనయు వనట
తే. యప్పటప్పటి కరిగి మే లరయకున్న
వెచ్చనూర్చునో సుతయంచు హెచ్చుఁ జింత

కన్యకను గాంచు టెల్ల దుఃఖంబుకొఱకె
మానవాలికి నోతల్లి మాట లేల? 5

సీ. నిండుకెందొరఁ గేరునెమ్మోము సృజియించి సోగమో మొరయ నేఁజోకఁ జేసె?
లలితలక్షణలీల లాలయుచెల్వముఁ గూర్చి నగుఁబాటుసొబ గెట్లు తగులఁజేసె?
సరసమంజులసుధాసదృశోక్తుల నొనర్చి మొఱకుఁబ ల్కేరీతి మొనయఁ జేసెఁ?
చారుగౌరవకల్యసౌశీల్యము రచించి చలశీల మేలాగు గలయఁ జేసెఁ?
తే. గలికి! నినువంటి తెలిగంటిఁ గరుణ లేక
మరకటపుఁగూట మేలీల దొరయఁజేసెఁ?
దగినమగువకుఁ దగవైనమగనిఁ గూర్ప
కజుఁడు దన నేర్పునడి నేల నడరఁజేసె. 6

వ. అని వెడవెడ నడరుకడిందియడలునం బడలువడి యడుగడుగు వెడందకంటిచూపరి జడదారి యిట్టియిడుమలం బడుట కిప్పుడుచు తొంటియొడల నేనిగఁ దాఁ బని గడించినదో యని యంతరంగంబునం జింతించి యంతయు నెఱింగి చింత దొఱంగి కురంగటికురంగనయనం గనుంగొని. 7

అంజనాపూర్వజన్మవృత్తాంతము.

తే. తొంటిబామున నంటినదుడుకు వాలు
గంటి! యెటువంటివారికి గెంట దుఱక
వెంటవెంటనె వచ్చు నేవెంట నగుటఁ
గంటి నీతొంటితెఱఁ గేమియంటివేని. 8

సీ. పాట పాడినచోట మోటులే కలకంఠవితతికి బువ్వంపువిందు వెట్ట
మాటలాడినజాడ మరల జేజేరాజు లవధరించినకూటిచవి గణించ
బెళికిచూచినవంక వలజేనివెలిడాలు బలుతూపు లోకమాత్ర బయలుసేయ
వెలసినవ్వినచాయఁ దెలిగప్పురపుదండి నిండించుపండువెన్నెలలు గాయ
తే. సోయగము జాణతనము లేఁబ్రాయ మలర
గానమున మింతుగాన సుకంఠి యనెడు
పేర విజ్ఞప్తికౌతుకాభిఖ్య దాల్చి
యమరువిద్యాధరుని పుత్త్రివై చెలంగి. 9

క. ఒకనాఁడు తోడికూరిమి, సకియలువెయ్యాఱుమంది సనుదేర హిమా
ద్రికిఁ జని తద్విపులాధిత్యకవని విహరించి శ్రమకణాపనయేచ్ఛన్. 10

చ. కువలయకోశవిస్ఫురణ క్షోణిపసంపదఁ బోలి పుష్కర
ప్రవిమలబిందుయుక్తి యతిభావముఁ బోలి మహోర్మిసంగతిన్
భవమునుబోలి సారసవనస్థితి భూసురవృత్తిఁ బోలి యిం
పవుకొల నొందు గన్గొని వయస్యలు నీవును గౌతుకంబునన్. 11

చ. అచ్చపుటంచఱెక్కతుద లంటిన తెమ్మెరఁ దమ్మిపూవులన్
హెచ్చినపుప్పొడుల్ వెరసి యచ్చట నచ్చటఁ బచ్చపచ్చనై
మెచ్చుల నిచ్చునీటడిగి మీఱుమనోజునివారువంపుబా
రచ్చెరు వొప్పఁగాఁబసపులాడెడుజాడలఁ గ్రీడ లాడుచున్. 12

లయగ్రాహి.

విప్పుగలతామరలపుప్పొడిదుమారముల గుప్పుచుఁ గరాబ్జములు ద్రిప్పుచు మరందం
బుప్పతిలఁ జప్పుడులఁ గప్పికొనుతుమ్మెదల రొప్పుచు జలాహతుల కొప్పుచుదళంబుల్
విప్పుచు విశేషములఁ జెప్పుచుఁ దరంగముల చొప్పున నిజాంగరుచులుప్పరమునిండన్
గప్పుచుఁగటాక్షులను దెప్పుచుబహుక్రియల నొప్పుచుసరోజముఖు లప్పుడలరారన్.

తే. తావకవధూమణీకరాగ్రావధూత, తోయజాతమరందబిందువుల నైన
చంద్రకము లెంచ మించెఁ గాసారరమకుఁ, గొమ్మలొసఁగినమగరాలకమ్మ లనఁగ. 14

క. ఉప్పతిలె గొప్పభంగము, లప్పులఁ బ్రమదాళి మునుఁగ నది నిజమెకదా
యప్పుల మునిఁగిన భంగము, లెప్పట్టున నుప్పతిల్ల కేల యడంగున్? 15

సీ. లేయీఁద లేయీఁద లివగణింతము గోల నీకేల నీకేల నీరజంబు
నాచాయ నాచాయఁ జూచితే యోచెల్వ! రాయంచరాయంచ సోయగంబు
ప్రమదాళి ప్రమదాళి పద్మాస్యములఁ గ్రమ్మె నీవారి నీవారి నెంచనేల?
కనుమించెఁ గనుసించెఁ గలువక్రొవ్విరి మీఁదఁ జెలిమీను చెలిమీను చెలువ మొందెఁ

తే. దావితా విదియల్లి కాంతామతల్లి, దరులఁ దరులత లొరసె బల్తురఁగ లతివ!
సంకుసంకులగతి డొంకెఁ బంకజాక్షి!, యని యనితరోక్తి విహరించి రబ్జముఖులు.

మ. పతదంభోజరజోమరందకణముద్భ్రామ్యద్విరేఫాంగనా
శత మాలోలదభంగభంగ మభిగచ్ఛత్తీరవల్లీసమ
న్వితమానోచ్ఛ్రయ మాకులచ్ఛకుల ముద్విగ్నద్రథాంగంబు నై
శతపత్త్రాకర మించెఁ దావకవయస్యాకేళికావైఖరిన్. 17

ఉ. తమ్ముల నంచకొమ్మలవిధంబునఁ గ్రమ్ముచు నాఁచుమబ్బుమొ
త్తములఁ గ్రొమ్మెఱుంగుజిగిఁదాల్చుచు నూర్మిపటాంతరాగ్రభా

గమ్ములఁ బైఁడిబొమ్మలను గాఁ గనిపించుచుఁ దత్సరంబునం
గొమ్మరో! నీవు నీచెలులఁ గూడి విహారము చేసి పిమ్మటన్. 18

మ. జలజశ్రీహృతి గాసిఁ జెంది యళిపుంజంబానసాంభోరుహ
మ్ముల కెంతే మొఱవెట్టుచున్నవో యనన్ మ్రోయం గుచంబుల్ కుల
స్థలటంచున్ గవజక్కవల్ దొరయరాఁ దోరంపుయానేచ్ఛ నం
చలుఁగొల్వం జెలు లీవు తోయవిహృతిం జాలించి గట్టొందినన్. 19

సీ. సేవంతితెలిచాయపావడఁ దడి యొత్తి తగటిచెఱంగు నెత్తమ్మివింత
వగవ్రాఁతపనిజిల్గుసొగసుకుచ్చెల లెచ్చుగులుకఁ గట్టి మెఱుంగుకొప్పు వెట్టి
యలరుసరుల్ చుట్టి తిలకంబు సవరించి జంటముత్యపుకుట్టుసరిగ మెఱుఁగు
జంటెఱవికఁ బూన్చి జాళువాసొమ్ముల నెమ్మేనిజిగి వింతయొప్పె యొసఁగఁ
తే. చెలులు గొందఱు కైసేయ నెలమిఁ గొంద
ఱూడిగంబులు గావింప వేడుకలను
గొలనుకడ నొక్కలేమావికెలన నమరు
చివురుఁబాన్పున నీవున్నయవసరమున. 20

ఉ. వెగ్గలమైనశంకరునివీర్యము దాలిచి యాపథంబునన్
మ్రొగ్గుచు సగ్గుచుం బడుచు మూల్గుచు నీల్గుచుఁ దూలఁబోవుచున్
వగ్గుఁదనంబునం జనెడువాయుసఖుం గని నీవు నవ్వినన్
భగ్గున మండి నిన్ను గని పల్కె నతం డతిరూక్షవీక్షణన్. 21

చ. కొదమమిటారిగబ్బిచనుగుబ్బల నుబ్బెడునిండుపాయపున్
మదమునఁ గన్నుఁ గాన కవమానము చేసితి గానఁ జాన! యీ
యుదుటున నీశరీర మఱి యొండొకరూపున కీశపల్లివై
యిది భరియించి పుత్త్రుఁ గనుమీ యని శాప మొసంగి పోవుటన్. 22

క. ఆనాఁటిశాపమే సుమ్మీనాటికిఁ బ్రాప్తమయ్యె నిది దైవకృతం
బోనాతి! కామరూపిణి, వై నీవు వనాటుఁ బెండ్లియాడి మను మిఁకన్. 23

క. పతిభక్తి నిత్యయౌవన, మతిశయశీలంబు నిగ్రహానుగ్రహసం
గతిసామర్థ్యము నీ కగు, నతివ యని హిమాద్రి కాతఁ డరుదేరంగన్. 24

కుంజరుఁడనువానరుఁడు పుత్త్రార్థియై తపస్సు చేయుట.

క. ఆకాలంబున వానరశాఖాగ్రణి కుంజరుండు సా నొకఁడు కుమారా
కాంక్ష నచట వృషభవ, తాకాంతుని గూర్చి ఘోరతప మొనరింపన్. 25

సీ. చలిగట్టుదొరపట్టిచనుమిట్టలను దట్టుపునుఁ గిట్టలంబుగాఁ బూయుజాణ
జగకందుజిగిఁ జిందుతొగవిందు సిగబొందు సొగసొందు సెగయందు చూపుమేటి
ననవింటనునుదంట తను వంట గనుమంటఁ గనువెంట వెడలించుగాయకుండు
నునుఁదెమ్మెరల తెమ్మ దిని సొమ్మసిలుసొమ్ముకలఁ గ్రమ్ముచెలువమ్ము గలుగుసామి
తే. తనకు సాక్షాత్కరించ సంతసము మించ, హర! మహాదేవ! శంకర! యనుచు భక్తి
వినతుఁడై కుంజరుఁడు కోర్కి విన్నవింప, హైమగిరిధన్వి పలికె నత్యాదరమున. 26

శా. ఆశాస్యంబు వచించితైనవిను కీశాధీశ పుత్రస్పృహా
సౌశీల్యాత్మక మైనపుణ్యము పురాజన్మంబునన్ జేయ నీ
క్లేశం బేల కుమారుమా రొందవు నాలేఖ్యాంగి దృక్పాదమా
నీశానాత్మజ నీకుమారి యయి దా నింటం బ్రవర్తిల్లెడున్. 27

మ. సంశయమొందకుండు మలచక్రికన్యకుఁ బుట్టు నస్మదీ
యాంశమునన్ గుమారవరుఁ డాంతరబాహ్యవిరోధియూథవి
భ్రంశరవిప్రభావుఁ డనపాయగుణాకరుఁ డాతఁడే భవ
ద్వంశము నుద్ధరించు దుహితం గను మంచు గిరీశుఁ డేగినన్. 28

గౌతముఁడు కుంజరునకు నంజనను కూఁతుగా నిచ్చుట.

ఉ. ఎన్నఁడు వచ్చు గౌతమమునీశ్వరుఁ డెన్నఁడు తత్కుమారి నా
కన్నకుమారిగాఁ బెనుపఁ గల్గెడునం చతఁ డిచ్ఛగింపఁగాఁ
గ్రన్నన నంజనం గొనుచు గౌతముఁ డచ్చటి కేఁగుదెంచినన్
గన్నుల హర్షబాష్పములు గ్రమ్మ నెదుర్కొని వానరేంద్రుఁడున్. 29

చ. అతిథిసపర్య చేసి వినయంబున నేఁడుగదా! మదీయకాం
క్షిత మొనఁగూడె మీరె యిటఁ జేరుట నంచు నుతించి పార్వతీ
పతినిగుతించి చేసినతపంబును దద్వర ముగ్గడింప న
య్యతి మతి గందళింపఁ బ్రమదాశ్రుపరీతదృగబ్జుఁ డై యనున్. 30

ఉ. నాకెగు లెల్లఁ దీఱెఁ గపినాయక! కన్నెను నిన్నుఁ బెంచు మం
చానిటలాక్షుఁడే కరుణ నానతి యిచ్చుట నీవు దెల్పఁగా
నే నిఁక నెవ్వఁడన్? సుత గ్రహింపుము పెంపుము కన్నతండ్రి వీ
వీనలినాక్షి నీతనయ యేటికి నా కిఁక నున్న కార్యముల్? 31

ఆ. ఇంతిఁ జూచి చూచి యేసై వనాటుఁడు, కెట్టు లిత్తు ననఁగ నీశ్వరుండె
నీవిధాన వచ్చి నావిచారము మాన్పె, నని కుమారి నిచ్చి యతఁడు సనిన. 32

ఉ. వెన్నిధిఁ గన్న పేదలవలెఁ బెంపును సొంపు రహింపఁ గుంజరుం
డన్నగు మోముకన్నెఁ గని యమ్మగొ! గౌతమమానికన్న నే
నిన్నఱ లేక ప్రోవఁగల నెమ్మది వింతగఁ జూడఁబోకుమీ
యెన్నఁ డటంచు ముద్దుగొని యింటికిఁ దోకొని వచ్చి మచ్చికన్. 33

ఉ. కామిని! యేమి నోచితిమొ కాని పురాతనజన్మకోటులన్
శ్రీమహిళాలలామవలెఁ జెన్నగు నిన్నగు మోముకన్నె నేఁ
డామకరాంకవైరికరుణామృతదృష్టి ఘటిల్లఁ జేకుఱెన్
బ్రేమము పెంపునం దనయఁ బెంపుము త్రెంపుము చింతలన్నియున్. 34

ఉ. నా విని యౌ నటంచు చెలనవ్వు ముఖాబ్జ మలంకరింప విం
ధ్యావళి ముద్దుపట్టిఁ దనయక్కున గ్రక్కున నుంచి చొక్కపుం
దావి మెఱుంగుఁజెక్కిలి ముఖంబున ముద్దిడుకొన్నఁ జన్నుఁబా
లావహిలెన్ బయంటచెరఁగానఁగ నివ్వెఱ భర్త పూనఁగన్. 35

గీ. తనకు మాఱేకలేరని జనులు పొగడఁ, దనకుమారికగాఁ గొని తళుకువాలు
గన్నుల నలంచు నిడువాలుఁ గన్నులందు, నన్నలినగంధి పోషించు ననుదినంబు. 36

క. మును దన్నుఁ గన్న జననీ, జనకులఁ గలవోలె మఱచి జననీజనక
త్వనిరూఢి నెలవు కొలిపెన్, వనచరమిథునమున దైవవశమునఁ జెలియున్. 37

సీ. అతివకు శైశవం బనునవిద్య దొలంగె నిండుప్రాయపుఁ దెల్వి నివ్వటిల్లె
నడల జపామంత్రనాము వైఖరి గాంచెఁ గనుఁదమ్ము లనిమిషఖ్యాతి మించె
లేనవ్వు శృంగాటకానుభూతి వహించె శారీర మాంతరస్వరము నించెఁ
గొను సమ్యక్చిదాకాశలీల భరించె రదము లష్టాంగయోగదశ నించెఁ

తే. బదనఖంబులు తారకాభ్యుదయ మొంచె, నాస్యమమృతకరోద్యత్కళాప్తిఁ జెందెఁ
జిగురుమోవి జపానురాగగతి మించె, లలితశృంగార మానందలక్ష్య మొఱసె. 38

సీ. మాయుచీఁకటిపెంపుఁ బాయుతుమ్మెదగుంపుఁ గలికివేనలిపోల్కిఁ బలుకరాదు
దగుతమ్మివిరిరేపు తొగమాపు నునుఁజూపు చెలికన్నుఁగవయీడు సేయరాదు
నునుఁగెంపువిడివాలు నన కెంజిగురుడాలుఁ బొలఁతిమోవికి సాటిపోల్పరాదు
తెరలుజక్కవజోడు విరులబంతులువాడు వనితచన్నులవంటి వనఁగరాదు

తే. నీలముల మేలు వలరాజుమేలిడాలు
దొండపండ్లు కడానిపసిండిగిండ్లు
పూరి గఱవక వెలవెలఁబోక పొదలఁ
జొరక బలుకాఁకఁబడ కున్న జోడు వచ్చు. 39

చ. మనసిజు నిచ్చపండువు సమగ్రమహోజ్జ్వలజన్మభూమి మో
హనదరహాసలక్ష్మినిలయంబు మనోహితకృద్విలాసఖే
లనములప్రాపు లజ్జసఫలత్వము తావివిడారు నిండుజ
వ్వనము రహింపఁ దండ్రియు వివాహము సేయఁగడంగుచున్నెడన్. 40

ఉ. కూరిమిఁ దోడిచేడియలఁ గూడుక వేడుకనొక్కనాఁడు బం
గారపువన్నెకన్నె తొలుకారుమెఱుంగు తెఱంగు రంగుసిం
గార మెసంగ సంగతిగఁ గమ్మని క్రొవ్విరితేనెసోనలం
జీరుకువాఱుకేళి వనసీమ విహారము సేయుచున్నచోన్. 41

ఉ. అంతకుమున్న కేసరియు నంజనచక్కఁదనంబు దేవతా
కాంతలపాటలన్ వినుటఁ గన్గొనుముచ్చట బోటి తోఁటలోఁ
గంతునియింతిసోయగము గైకొని గానము సేయఁ జూచి య
య్యింతి లతాంతకుంతమున నెంతయు గ్రుచ్చి మనోజుఁ డెచ్చఁగన్. 42

క. బలువింత నూఁది చెలువుని, చెలు వంతయుఁ జూచి చెలువ చిత్తము గరఁగన్
వలవంత యూన నతఁడును, జెలి సంతయుఁ జూచి మరులుఁ దేఁ దనలోనన్. 43

చ. అరుదగుకావిమోవి చిగురా కగురా మగరాల నేలుఁబ
ల్వరుస బళీ! విరాళికురులా యిరులా తఱులా తరంగముల్
హారు వగుచూపులోని బెళుకా తళుకా తొలుకారుమించు లే
యరయఁగ దీనిఁబోలఁ గలరా యలరాయలరాణివాసముల్. 44

ఉ. ఈమధురాధరంబుజిగి యీబిగితోరపుఁగన్నుదోయి నీ
రీముఱిపంపులేనగవు లీమిహిబంగరురంగెసంగు మే
లీమదహాస్తియానవిధ మీతెలివాలుమెఱుంగుఁజూపు సీ
టీమదిరాయతాక్షికె రహించె వహించె మహోజ్జ్వలోన్నతుల్. 45

క. మును విన్నది యిపు డిచ్చటఁ, గనుఁగొన్నది యొక్క తెఱఁగుగా నున్నది సొం
పున నన్నిది వరియించిన, ఘన మన్నది యేటి కనుచుఁ దమి దలఁచు నెడన్.

సీ. కపురంపుటనఁటులఁ గనునెపంబున మోముఁద్రిప్పి గ్రమ్మినచూపుఁ గ్రమ్మఱించి
వెలఁదికోయిలపాట వినువ్యాజమున వల్లకీగానరతిసౌఖ్యు క్రిందుపఱిచి
విరులనెత్తావిఁ బర్విన కైతవంబునఁ బైకొన్నని వ్వెఱపాటు మాఁటి
వనవిహారశ్రాంతి నెనయుదంభంబునఁ బొంకముక్రొంబులకల కెడ యొనర్చి

తే. చెలుల కెపలోనితమకంబు దెలియనీక
తొలుతటివితాన వారితోఁ గలసిమెలసి

యెట్టకేలకు వని. బాసి యింటి కేఁగి
యువిద విరహాగ్ని వేఁగుచుయుండె నచట. 47

ఉ. అద్దమరేయిదాఁక నలయాంజనచక్కఁదనంబుసొక్కునన్
నిద్దుర రాక యక్కపిమహీషి మనోజునిపొన్నబేజుమాల్
పెద్దపిరంగితాఁకుడుల బెగ్గిలి యగ్గల మెట్టకేలకున్
బ్రొద్దుపయింపఁ గాల్యవిధి బోరన దీర్చి వివాహకాంక్షి యై. 48

ఉ. ఆప్తులతోడ నంజన హృదంబుజరంజన యాట దెల్పి త
త్ప్రాప్తి కుపాయ మేమి యని పల్కినఁ గుంజరుఁ డెంచ బంధుతా
వాప్తికి యోగ్యుఁ డాతని ప్రియంబున వేఁడుడ మియ్యఁ డేని సం
దీప్తభుజాప్రతాపమున దేవర వేకలవియ్యకొల్పఁగన్. 49

క. చెలువంబు గలకొమారిత, గలిగినయందులకు ఫలముగాదే విభవో
జ్జ్వలమతి బలధృతిలీలా, కలితుఁడ వగునీకు నొసఁగఁ గాంచుట లనఁగన్. 50

ఉ. చారులచేత నవ్విధము సర్వ మెఱింగి మదీయభాగ్యమా
కార! బలాఢ్యుఁ గేసరి నె యల్లునిఁ జేసె నటంచుఁ గుంజరుం
డూఱటఁ బొందియున్న కపియూథపుఁ డంపిన పెండ్లి పెద్దలుం
జేరి సపర్య లొంది ప్రభుచిత్తము దెల్పిన వారితో ననున్. 52

చ. పరమతపఃపయోధి మతిబంధురమంథరభూమిభృద్ధురం
ధరత మథింపఁ గల్గిన ఘనస్తుతి నీరజలజాతపాణి నా
హా! వరియించు టర్హ మెకదా యని బాంధవమంత్రియుక్తిఁ గే
సరిఁ దోడి తెచ్చి ఘనా జనలు సల్పె వనాటకులేంద్రుఁ డింపునన్. 52

సీ. మహనీయనవరత్నమయరంగవల్లికల్ ధాత్రికిఁ జిత్రవస్త్రములు గాఁగ
గోపురాగ్రసువర్ణకుంభంబు లభ్రనిర్ఝరిణికిఁ బద్మకోశములు గాఁగ
జాలువావిరి మేలి మేలుకట్లు దిగంతదంతిరాజకి సుగంధములు గాఁగ
భవనకేతువులు దివ్యవిమానగతవధూవరులకుఁ జలువపావడలు గాఁగ
తే. నురిఁ గపు లలంకరింప నిర్జరగురుండు, నికటమున నొక్కలగ్నంబు నిర్ణయింపఁ
గుంజరుఁడు కేసరికి నంతఁ గూర్మికూఁతు, దారవోసెఁ గులోచితోదారసరణి. 53

సీ. హైమభూపాదుకూలాదు లిచ్చివియచ్చరాధినాయకులసౌహార్దములను
రహి ముత్తియంపుటారతు లెత్తుతెఱఁగంటిజోటులపాటలసోయగముల
నాశీర్వదించు బ్రహ్మర్షివర్యులవేదసమ్మోళితాక్షరోచ్చైస్స్వరములఁ
గనకవేత్రములు చేకొని బరాబరులు గావించుచారణులయుద్వేగములను

తే. దివి మొరయుమర్దళాదిథింథిమిరవముల
నెడతెగనిధార వర్షించుపీవి మాని
తావిపూవులసోనలకీవిఁ బూని
యంజనాకేసరులవివాహము చెలంగె. 54

క. మిహిబంగరుభూషణములు, మహితాంబరనివహములుఁ గుమారిక కిచ్చెన్
బహుదుర్గంబులదశల,క్షహరీంద్రులఁ గుంజరుం డొసఁగె నల్లునకున్. 55

క. పరిణయవిభవముఁ గనుఁగొనఁ, బఱతెంచినదివిజులకు సపర్య లొసఁగి కే
సరి పరమాద్భుతగతిఁ గుం,జరహితుఁడై యంజనానుషంగనిరూఢిన్. 56

సీ. కలికిచిల్కల కల్కుగులుకుపల్కులఁ జొక్కి పాఱు తేనియలు గ్రోలుబాళి మఱచె
నెలనాఁగగబ్బిగుబ్బలఁ బ్రబ్బికొని యుబ్బి బహుదుర్గరక్షణప్రౌఢి మఱచె
బాలికాధరబింబఫలచుంబనాడంబరంబున ఫలరసభ్రాంతి మఱచె
నారితీరైనబంగారుమైసవు రెంచి తా మున్నునివసించుతావు మఱచెఁ
తే. జానలేఁగౌను కైవసం బైనదానఁ
దాను బూనినపేరుసైతంబు మఱచె
నేమి చెప్పుదు శాఖామృగేశ్వరుండు
తరుణిఁ బెనఁగొని తనువిభేదంబు మఱచె. 57

చ. హృదయ మొకింతయుం బెదర కీవును నేనను భేద మేమియుం
బొదలక లోఁ గరంగి సుఖపూర్తిఁ దదన్య మెఱుంగ కొక్కటన్
సదమలయోగివైఖరిఁ బొసంగురహస్యపుబంధభేదముల్
గదిరి రతిం జెలంగి పరగంటనె సొక్కుచు నవ్వధూవరుల్. 58

శా. ఈరీతిన్ గృహమేధియై కపివిభుం డిచ్ఛావిహారక్రియా
పారీణస్థితిఁ బార్వతీశ్వరులదాంపత్యంబు స్వాశ్లేషలీ
లారూఢిం గనిపింపఁ బెక్కుదినముల్ కందర్పరాజ్యప్రభా
ధౌరంధర్యము దాల్చి యంతటను సంతానంబు లేకుండినన్. 59

సీ. ఫలదానము లొనర్తు రెలమిఁగోర్కి ఫలించునని యెంచి తపసిముత్తైదువులకు
వృద్ధోపసేవ గావింతు "రిష్టావాప్తిర"స్తని దీవింప నభిలషించి
ద్విజదంపతులఁ బార్వతీమహేశ్వరులంచు సత్కృతంబుఁ గొల్తు రీప్సితము గలుగఁ
బరితాప మడఁగింపఁ బాంథులజఠరాగ్ని హరియింతు రన్నపానాదికముల
తే. ధనకనకవస్తువాహనధాన్యకన్య,కాదిబహుదానములుసేయు చభిమతార్థ
సిద్ధికై సేయఁగావలసినవి యెల్లఁ, జేసి గపిదంపతుల్ సీత! వినుము. 60

సీ. జలధి కట్ట వినాయకుల సూర్యచంద్రుల వరలక్ష్మి నలమార్గశిరములక్ష్మి
గజగౌరి నుత్తరాగౌరి సాంవత్సరగౌరిని బదియారుగౌరిఁ బసుపు
పట్టెమహాగౌరి నిట్టుప్పగౌరిఁ దంగేటిగౌరిని జల్లకూటిగౌరి
సావిత్రిగౌరిని జిల్డిగౌరిఁ గరళ్లగౌరి నయ్యాదిత్యగౌరిఁ గూర్చి
తే. నోఁచె నివి మున్నుగాఁగ మున్నూటిమీదఁ
నఱువదివ్రతంబు లాత్మజాతాభిలాష
నంజనాదేవి యెవ్వ రేమాచరింపు
మనిరో యది యెల్లఁ దోడ్తోడ నాచరించె. 61

క. ఆకైనదెల్లఁ బత్తిరి, యేకడ రా యైనదెల్ల నీశ్వరుఁ డనుచున్
జేకొని భక్తి భజింపుమ, రాకపిడంపతులనియమ మరుదు నుతింపన్. 62

సీ. తార్కాణ యనుచుఁ బెద్దలచేత శకునముల్ గొనకొని చూపించి కొన్నినాళ్లు
ప్రతివారముల నుపశ్రుతి ప్రాజ యిడి దానిఁ గోరి యాకర్ణించి కొన్నినాళ్లు
తెలియుఁ బ్రాణాచారములఁ బ్రాప్తమని దైవసన్నిధి శయనించి కొన్నినాళ్లు
ఋషులదీవన లెంచి యెదురు చూచి దినంబు లెన్ని యూఱటఁ జెంది కొన్నినాళ్లు
తే. కడఁగి యూరక చనుచున్న కాలగతికి, ఖిన్నమతితోడ దిన్నయై యున్న వేళ
ధర్మదేవత యామెపైఁ గూర్మి గలిగి, యాత్మజోదయ మెఱుకసేయంగఁ దలఁచి.

అంజనకు ధర్మదేవత యెఱుకతయై వచ్చి యెఱుకచెప్పుట.

సీ. విరజాజిసరులఁ బన్నినగొప్పనుఁగొప్ప వలపుగుల్కెడుచందువంకబొట్టు
దంతంపుఁగమ్మలఁ దళుకూనుచెక్కిలి చనుదమ్మిమొగ్గల జాఱుపైటఁ
కళుకుఁగడానిబంగరుసందిదండలు చెలిచాయసంకుఁబూసలసరములు
మేనఁ జందా కెంపుమించుటొడ్డాణంబు మొలనూలి చిఱుగంటఁ గులుకురవళి
తే. జిలుఁగుఁజందురకావిదువ్వలువ నెఱిక, మించుమించినయొడలు రాయంచనడలు
పచ్చరాబుట్టి మూఁపున హెచ్చుపట్టి, మీఱ ధర్మువుకొఱవంజితీరు దాల్చి. 64

చ. ఎఱుకలసానిలీలఁ దనయింటికి నీగతి వచ్చి మానవే.
తెఱవ! విచార మేలని మదిఁ దెల్పుదు మవ్వ! నిజంబు నమ్మవే
తఱకట గాదు నాయెఱుక తక్కక నిక్కము కోరి వేఁడవే
యెఱుక కటన్నమాట విని యెంతయు నింతియు సంతసంబునన్. 65

ఉ. చెక్కిటఁ జెయ్యి చేర్చి మనుచింతిలుచున్నది పువ్వుఁబాన్పుపై
గ్రక్కున లేచి పాదకటకధ్వనితో మొలనూలినాదుతోఁ

చిక్కనకౌనుతో బటువుసిబ్బెపుగుబ్బలజాఱుపైఁటతోఁ
జిక్కురబొమ్మ తత్తఱ మెసంగ వెసం దనుఁ జేర వచ్చినన్. 66

క. అమ్మరో! రావే బంగరు, క్రొమ్మెఱుఁగెను ముత్తియములు గొనితేవే నీ
నెమ్మదికోరిక దెలిపెదఁ, గ్రమ్మినకొల్లాపురమ్మకరుణను దుండీ. 67

ఉ. బంగరుగుంటివింటిదొరపాటె యనం దగుమేటిసాటిమీ
రం గలగొంటురక్కసులరాయిడిగెంటెడుపోటుబంటు నీ
యంగదవాపఁ బాపఁ డుదయంబగునా? తెలిగన్నులాన మా
సింగనిపాదమాన నుడి చెప్పినఁ దప్పుటలే దొకప్పుడున్. 68

క. అవ్వా! పతియనుమతి మతి, నివ్వటిలం దపముసేయు నీవెతలెల్లం
దవ్వగు నవ్వ్రతమున నని, యవ్వనజాస్యయు నదృశ్యయై పోవుటయున్. 69

క. ఆశ్చర్యహర్షరసములు, నిశ్చలభావంబు దెలుపు నెలఁతుకపలుకుల్
నిశ్చయముగఁ దనపతికి వి,పశ్చిచ్చూడామణికిం ద్రపాపతి దెల్పెన్. 70

క. బహుకాలమునకు వంశో,ద్వహుఁ డైనసుతుండు లేమిఁ బద్దయుఁ జింతా
వహమానసుఁ డగుకేసరి, గృహిణిపలుకు లాదరించి యిటు లని పలికెన్. 71

క. ఎఱుకలసాని వచించిన, తెఱవునఁ గనఁ గలుగుసుతుఁడు దేవస్తుతుఁ డై
వెరవున కనుకూలం బగు, తెఱఁ గొక్కటికలదు వినుము తెలిపెద నబలా! 72

తే. పడమటిపయోధిచెంతఁ బ్రభాస మనెడు, తీర్థ మొక్కటి వెలయు నత్తీరభూమి
మును భరద్వాజుఁడాదిగామునులుగొంద, ఱుందపోనిష్ఠలువహించియుందురెపుడు. 73

క. వలసినకుసుమసమిత్కుశ, ఫలములుగొనితెచ్చి యిచ్చి బహుమతి వారిం
గొలిచి నిరంతరనిష్ఠా, కలితుఁడనై నేను దపము గావించునెడన్. 74

సీ. తమతండ్రి శంబసాదనునిఁ జంపినయీర్ష్య సవరించి తత్పూతి శంఖశబళుఁ
డనువాఁడు మత్తేభమై కాలుమీఱి మా యాశ్రమస్థులకుపహతి ఘటింపఁ
గర మూతఁగొని చివుక్కునఁ బైకి లంఘించి కుంభముల్ పిడికిటికొద్ది పొడిచి
గెడపినవునోయి! కేసరి వగుదు వీ వని భరద్వాజుండు నను నుతించి

తే. సర్వలోకోపకారి శాశ్వతబలుండు, నిర్మలుఁడు పుత్త్రుఁ డొకఁడు జన్మించు నీకుఁ
దప్ప దీమాట వేవేగఁ దగినకన్యఁ, బరిణయమువొందు మనుపల్కుఁ బల్కె నబల!

తే. ఆదయాళునిమాట వేదార్థమాట, నాఁటనుండియు మది వేడ్క నాటి యుండు
నైన సకలార్థములు దపం బాచరింపఁ, గలుగఁ దెలుపు బుధశ్రేణి కమలపాణి. 76

అంజన పెనిమిటియాజ్ఞచే వాయువునుగూర్చి తపంబుచేయుట.

ఉ. మానవతీలలామ! నియమంబు తపంబునకుం బ్రధానమా
నానియమంబు నిశ్చలహృదంబురుహంబునఁ గాని నిల్వదా
మానస మున్నచో నెసఁగు మారుతదేవత తత్ప్రసక్తిచే
మానికిఁ గల్గుఁ గోరినసమస్తఫలంబులు నట్లుగావునన్. 77

క. నీ కొకసారము దెల్పెద, లోకములకుఁ బ్రాణమైన లోకేశ్వరుఁడా
లోకింప వాయుదేవుఁడె, గాక తదన్యుండులేఁ డొకఁడు సేవింపన్. 78

సీ. చైతన్యసాక్షి నిచ్చలున చిద్దేహేంద్రియముల చేష్టకు మూల మైనవాఁడు
కనిపింపరాకుండియును జల్వ వెదఁజల్లి ప్రజలతాపము లెల్లఁ బాపువాఁడు
వెలి గాక లోఁ గాక వివిధజంతువుల కాయుష్యంబు సాగింప నోపువాఁడు

... ...

తే. సృష్టిసంతుష్టియును సృష్టి సేయువాఁడు, నఖిలజీవుల కాధార మైనవాఁడు
నన్నిచోటులఁ బరిపూర్ణుఁ డైనవాఁడు, వాయువే గాక మఱియు దైవంబు కలదె?

క. విశ్వవ్యాపకుఁ డగుటను, శాశ్వతబలుఁ డౌట నఖిలజంతుక్రీడా
ధీశ్వరుఁ డగుటను నీ కిఁక, విశ్వాసము పవనునందె వెలయింపఁదగున్. 80

చ. తరుణిరో! యనుసదాగతి సదాగతిగా మది నుంచి ధ్యానత
త్పరత భజింపఁ బత్త్రరుణ ధర్మ దయా బల కీర్తి సత్య స
ద్వర మతి శాంతి గుణ ధైర్య పరాక్రమ వేద శాస్త్ర వి
స్ఫురితసమాధివైభవ విభుత్వహితుండగు సుతుండు గల్గెడున్. 81

సీ. జలవాన్య వేళాగు సైరించెదో కదే! బలువాన కాలంబు బట్టబయట
లతకూన వేసవి వెత కోర్చెదో కదే! మండు వేసవి నగ్నిమధ్యమమున
లోలాక్షి చెటుల నాలోకించెదో కదే! యుపవాసములదాఁక నుగ్రకరుని
భ్రమదు నెగిలిభక్తి ప్రకటించెదో కదే! ఫలదాత యగువేల్పుపాదయుగళి
తే. సబల వేరీతి నిర్భీతి నధివసింపఁ
గలవొ కదె! గండభేరుండ ఖడ్గ గండ
కప్రకాండ ప్రచండమౌ కానలోనఁ
దెలుప! దైవాజ్ఞ యెట్టిదో! తెలియరాదు. 82

చ. చెలీ! విను పుంజకస్థల మశేషతపఃఫలదాయి యచ్చటన్
నెలకొని గంధవాహు నతినిష్ఠ భజింపుము నేను నీకుఁ గా

పలసినకృత్యముల్ నడపువాఁడ మదాజ్ఞ సమీరదైవముల్
గొలిచిన నీగుణంబునకుఁ గొంచెముగా దని భర్త తెల్పినన్. 83

ఉత్సాహ. అంజనామృగాయతాక్షి ప్రాణనాథు వెంబడిన్
ముంజకస్థలంబు చేరి బోధరంజనుల్ ద్విష
ద్భంజనుల్ నిరంజనుల్ ప్రభంజనుంగుఱించి ని
ష్ఠం జెలంగుచుం దపంబు సల్పఁగాఁ దొడంగిరన్. 84

గ్రీష్మఋతువర్ణనము.

తే. మెఱపు లొకవంక నివసించె మేఘపటల
మట్టె జడగట్టికొనె గాడ్పు కట్టువడియెఁ
జందురవి కున్ముఖతఁ జెందె జాళువాప
సిండి తపియించె నెలరాలు చెమ్మరించె. 85

స్రగ్ధర. కర మొప్పెన్ గ్రీష్మ మంతన్ ఘనమృగమృగయాకల్పనానల్పతేజో
భరభల్లీ భిల్లభల్లప్రతిహతవిహరద్భద్రకుంభీంద్రకుంభో
త్కరదాపచ్ఛిన్నవేణూద్గతమణిసుషమాతారతమ్యప్రతీతా
దరశైకాయత్తవిద్యాధరమిథునవివాదక్షమాభృత్తటం బై. 86

శా. మాయాసంసృతి సత్యసంస్మృతిజనింపం జేసి పేరాసలం
గాయక్లేశము నొంది లోకులు కలంకన్ ముంచు కాంతేక్షణా
[illegible]ాయం బో[illegible] నాఁగ మృగతృష్ణం జూచి సారంగముల్
తోయభ్రాంతి [illegible]పించె సంగఫల మొందుం గప్పు దెవ్వారికిన్. 87

మ. తనమేల్ సైఁపనియంధకారపటలం బందస్నెంచకార్త్స్యయగ
ఖనివాసంబున మాటు చేసిన ద్విషద్భావంబు భావించి పై
రినిరాసార్థము చండభానుఁడు ధరిత్రీదేవి ఛేదించెనో
యనఁ బాతాళము గానుపింప నెఱియల్ ప్రా[illegible]ంచెఁ బీటండలన్. 88

ఉ. కేదార సొంపొసంగి సవరించినకల్వలజీవనోన్నతిం
బ్రోది యొనర్చె నంచలుక పుట్టి కొలంకుల సింకఁ జేసెఁగా
కాదెసఁ బద్మినుల్ గనులయంబు గనం జినుఁ డెట్టిబంధువుల్
భేదిలినన్ విరోధుల దళింపక మానరుగా మహాప్రభుల్. 89

క. వాడెం బయిరులు కాఁకలఁ, గూడెం గొలఁకులు దవాగ్నిఁ గుజనిచయంబుల్
మాడెం బ్రాణులపై నడ, యాడెం బలుసెకల గాడు పక్కాలమునన్. 90

ఆ. దుమ్ము కుమ్ము చటుల ధూర్జటినిటలదృ
క్కీలి గాలి విలయకాలమృత్యు
దంష్ట్రికోగ్రరుచులదండ యెండ యజాండ
దహనకేళి హేళి తలఁపఁదరమె? 91

క. అట్టిదినంబులఁ గుంజరు, పట్టి మదిం గాడ్పు వెట్టి పట్టినవ్రతమున్
గట్టిగఁ గొని పంచాగ్నుల, నట్టనడుమ నిలిచి తప మొనర్చుచు నుండెన్. 92

వర్షఋతువర్ణనము.

సీ. కేతకీతరువాటి కేళికాగృహకోటి భోగిసంఘాతంబు పొందు చేసె
శరశీకరాసక్తి సరసీరుహవియుక్తి సారంగసంఘంబు సంభ్రమించె
గగనాంతరాళంబు గహనాగజాలంబు శిఖిశిఖామేళనస్థితి వహించె
మానసాంబుక్రీడ మాలతీతతి తోడ కాదంబవిభవంబు గ్రమ్ముకొనియె
తే. వితతపరివేషసందీప్తవిగతచైత్ర, గమనలీలాప్తి నినమండలము పొసంగెఁ
జక్క దక్షిణముగను బర్జన్యుఁ డసిత, తోయదహయాళి వయ్యాళిఁ దోలువేళ. 93

తే. స్తనితఘోషలు భువనప్రశస్తఘోర
లచిరరుచికైతవకశాభిహతులు గలిగి
మలయుమబ్బుకరాళి సామ్రాణి యుప్ప
రా లుఱుకఁ సాగెఁ గడఁగి పర్జన్యశిష. 94

మ. తనయభ్యున్నతియంచె కాని యితరోద్యద్వైళలం బెంపుసొం
పును బ్రాపింపని చాతకద్విజచయంబుం గర్జితస్ఫూర్తిఁ బి
ల్చి నిజస్వర్ణము లిచ్చి తృప్తి మొనయించెన్ భూరిధారాగతిన్;
ఘను లార్తాళికి జీవనంబొసఁగరే కాంక్షించియున్నన్ ఘనుల్! 95

మ. తొలుతం దాను బ్రదాన మియ్య జలదస్తోమంబు ప్రాపించి భూ
స్థలి వర్షించిన జీవనీయము సరిత్ప్రాప్తిన్ ప్రవాహంబులై
కలయం బొంగు వహింపఁ దయ్యెఁ దటినీకాంతుండు గాంభీర్యవం
తులు దా రిచ్చినయీవి తమ్ము దొరయన్ లోనుబ్బఁగా నేర్తురే? 96

క. శంపాతత కరికాయము, క్షంపాతనవాంబుధార ఖద్యోతవిభా
సంపద గనిపింపదు నిశఁ, బెంపగుఖద్యోతకాంతి బెరయుట దక్కన్. 97

తే. నవ్యపుష్కరపూర్ణనానాసరముల, రాజహంసలయాత్రల రహి వహించు
వాహినులకల్మి వనచరోత్సాహగతుల, శారదస్ఫూర్తి జలదావసరముఁబోలె. 98

ఉ. తాదృశదుర్దినంబుల నుదగ్రశిలాస్థలి బట్టబైట నే
పాదుగ నిల్చి పై నశనిపాతము లొందునొ! వర్షధారలన్
ఖేదము వొందునో! యన కకృత్రిమభక్తి మదిన్ సమీరుశ్రీ
పాదము లుంచి యాఘనతపస్విని నిశ్చలనిష్ఠ నున్నెడన్. 99

శిశిరఋతువర్ణనము.

చ. వెలఁదులమందహాసములవేడుక లొందుట జంద్రికాస్థితుల్
దలఁపరు ముద్దుగుమ్మలసుధామధురాధరతృప్తిఁ బానకం
బులు సవి గొందు రంగనలచొక్కపుఁజన్నులనుక్కుఁ గేళికా
చలవిపులోపరిస్థలిఁ బొసంగరు కాంతులు శీతవేళలన్. 100
ఉ. చొక్కపుగింటెపుంగవముసుంగులు సొంపు లొసంగ మేను మే
నొక్కటియైనలీల బిగివొంచఁ గవుంగిట నుంచి ముద్దిడన్
బుక్కిటివీడియం బొసఁగి మోహపుటింతులగబ్బసందులం
దెక్కడ సీతు లేమి సుఖియించిరి పుణ్యులు గొప్పరాత్రులన్. 101
ఉ. ఎప్పుడు గాలికింజలికి నింతయు నోర్వనిప్రాణికోటులన్
జెప్పకు పూలపూలల నసించుట నైజము వేఁడివేల్పు నా
నొప్పెడుకప్పుద్రోవదొరయున్ వలిప్రుక్కిహసంతికాచలం
బుప్పతిలం గురాళముల నొందెడుపాన్పులక్రింద పత్తిలున్. 102
తే. ఆదినంబులఁ గంతదఘ్నాంబువులను, నిలిచి పడఁ కింతయును లేనినిష్ఠ పూని
తపముగావించుఁబడఁతిత్సుదగ్ధ కెదుట, దిన మొకఫలంబుపడ నుండు దెచ్చివైవ. 103
క. ఊరకయుండిన దైవం, బేరీతి నొసంగు నందు రెఱుఁగనిమూఢ ల్
భారముపై వైచినసం,సారికి దైవంబు ఫల మొసంగక యున్నే? 104
క. ఈలీల బాల తప మతి,వేలధృతిన్ సలుప నేడువే లేం డ్లరుగన్
మేలని పుత్రార్థిని యగు,సీలాలక మెచ్చి యయ్యనిలదేవతయున్. 105

వాయుదేవునియనుగ్రహమున నంజన గర్భముధరించుట.

ఉ. ఇందుకళాధరుండు ధరియింపఁగ మున్నిడినట్టితేజ మ
య్యిందునిభాస్యకోర్కి ఫలియింప ఫలాకృతిఁ జెంత నుంచి పో
వం దరుణీలలామ ప్రతివాసరలబ్ధఫలంబె యంచు నా
త్మం దలపోసి లోఁ గొనినఁ దచ్చివతేజ మమోఘ మాటచేన్, 106

సీ. స్తనచూచుకములు కృష్ణవిలాసరతిఁ జెందెఁ జేటచెక్కులు కౌముదిని ధరించె
వెలసె దృగ్ద్వైశ్యవివేకస్ఫురణఁ గౌను కామగమోదవ్యాప్తిఁ గనియె మనము
తను వలంకారసంపర్కవర్ధన మొందె గమనంబు మాందసక్రమముఁ జెందె
భరతవిస్ఫూర్తిఁ దొప్పడియె గర్భవిభూతి చండమారుతలీల నిండెనూర్పు
తే. లక్షలవిద్యానవద్యహృద్యావతారుఁ, డగుకుమారుకళాలీల లధివసింపఁ
బట్టు చాలక నీదారి బయలుదేఱె, ననఁగ నంజన గర్భచిహ్నములు దాల్చె. 107
క. ఈరీతి గర్భ మొదవిన, నారీతిలకంబు గని మనంబున నిదియే
కారణముననో యని నియమారంభము మాని విస్మయాన్వితమతి యై. 108
తే. పుట్టినింటికిఁ జొచ్చినయట్టియింతి, కకటా! వికటయశస్ఫూర్తి నికట మొంద
నెటుల ఘటియిల్లె నిటువంటికెటుకు నటులు, కటికివేఁకటి సైకపకటికిఁ గలదె? 109
ఉ. పట్టి జనించు నంచును బ్రభంజనుఁ డెంచుట లేదు రెండముఁ
బట్టినయట్టి గట్టినియమస్థితి యిట్టటు నెట్టుకొట్టఁగా
నిట్టియెడన్ నిజేశు రమియింపఁగఁ దొట్టడియిట్టిపోఁడుముల్
నట్టడవిన్ ఘటిల్ల నగునా? తగునా? ననుబోఁటిబోటికిన్. 110
ఉ. ఎమ్మెయు జవ్వనంబు గలయింతి పతిం బెడబాసి యొంటిగాఁ
ద్రిమ్మరుచోటు గర్భము ధరించినదన్నను గన్న విన్నవా రె
మ్మెయిఁ గల్ల లేమి గణియింతురొ యెంతురొ బంధుకోటిలో
నమ్మకచెల్ల! నానియమ మాగడ మాయె నిఁకేమి సేయుదున్? 111
తే. కటకటా! మన సెఱుఁగనికల్ల యొడలు, మఱచినసివంబు లేవండ్రు మహీతలమునఁ
గలిగె నావల్ల నేవల్లఁ బలుకుదాన, భర్తతోనని పరితాపభరిత యైన. 112
క. సారపుఁ బలుకులు నవక, ర్పూరపుఁ బలుకులతలంపుఁ బుట్టింప సుధా
పూరపుఁ బెక్కువ నక్కుచ, భారతిమిరవతికి గగనభారతి పలికెన్. 113
సీ. "ఓబాల! నీ కేల యూరక చింతిల్ల మున్ను వానరరూపమున శివుండు
దనలీల మొనయుకామినిఁ గూడి నిజతేజ మామెకు మోయ శక్యంబుగామి
భరియింపుమని మహాబలునియం దుంచిన ననిలుండు బహుకాల మది ధరించి
యట దొల్లి నీహృదయాబ్జసంగతుఁ జేసెఁ బ్రతిదినంబు నొసంగు ఫలము లీల
తే. ముందరను వైవ లోఁగొంటి వందుసలన, నమ్మ! నీగర్భయుక్తిఁ బ్రత్యక్షశివుఁడు
పెరుఁగుచున్నాఁడు గాడుప్ప గర్భీకరించెఁ, గాన వాయుజుఁడను పేరుగాంచు నితఁడు.
ఉ. ఈవరగర్భశుక్తి జనియించు కుమారకరత్న మార్యసం
భావితదివ్యకీర్తి సురపాలకజాలకిరీటఘట్టనో

భావహమూర్తి సర్వజగదంచితభవ్యగుణానువర్తి నా
నావిధరామకార్యఘటనాహృతనమ్రజనార్తి" యం చనన్. 115

ఉ. అంత సమీరదేవత నిజాకృతిఁ జూపి నభస్సరస్వతీ
కాంత నిజంబె పల్కెఁ గలఁకం బడ నేటికి? బోటి! యీవిధం
బంతయుఁ దెల్పు నీవిభున కం చతఁ డేఁగిన నయ్యెదంత మా
ద్యంతము కాంతుచెంతఁ దెలియన్ వినిపించి సుఖించుచున్నెడన్. 116

ఆంజనేయజననాదివృత్తాంతము.

క. ద్వాదశమాసము లేఁగిన, నాదట సూర్యాదిగ్రహశ్రేణి శుభ
ప్రాదుర్భావస్థలములఁ, బాదుకొనిన యొకత్రిలోకపావనవేళన్. 117

సీ. నిడుదవాలమువాని నెలఁబొల్పుతలనిల్పుబలువేల్పుతులవేల్పుబలిమివానిఁ
బచ్చచూపులవానిఁ బగడంపుజిగిసొంపు బెగడింపుమైచాయ బెడఁగువాని
నొంటిఁజందెమువాని నొఱపుంచునెఱమించు మఱపించుబంగారుమాంజివానిఁ
గుండలద్యుతివాని గురుహారహరహీరశరశారదాకీర్తి గరిమవాని

తే. మంచిమదివానిఁ గ్రొంబట్టుపంచెవాని, మంచుమల సొంపుచుదిఁ వావరించువాని
వడుగుఁబాపనిచిన్నారిబుడుత నొకనిఁ, గాంచె నావేళ నంజనాకాంచనాంగి. 118

తోటకము:—

మొరసెన్ సురగోముఖవాద్యతతుల్
నెఱసెన్ మలయానిలలోలగతుల్
విరిసెన్ బలుకావిరి నద్దెసలన్
గురిసెన్ విరు లగ్గురులగ్నమునన్. 119

శా. తత్కాలంబునఁ దండ్రి గన్గొనియె నార్తత్రాణసంచారి సంప
త్కౌతూహలకారి సూరిజనసంభావ్యశ్రుతాచారి ఫ
ల్లత్కారుణ్య హృదబ్జహారి నలబాలబ్రహ్మచారిన్ మరు
త్కాతీక్ష్ణలస్థిరతానుసారిసుమతిత్శుణ్ణాంతరారిన్ హరిన్. 120

భుజంగప్రయాతము:—

విలోకించి లోనన్ వివేకంబుతోడన్
బలా! నేఁడుగా! మాతపఃపుణ్యలీలల్
ఫలించెం జలించెన్ విపత్కోటు లంచున్
దలంచెన్ బుధారాధనం బాచరించెన్. 121

మత్తకోకిల:—

కన్నతల్లి కుమారశేఖరుఁ గౌఁగిలించుచు రార నన్
గన్నతండ్రి తపఃఫలాకృతి గౌరినోములపంట నా
చిన్నిముద్దులకూన! యించుక సేపు పోరిడకుండు మా
యన్న యాఁకలి దీఱఁ బండ్లు వనాంతరంబునఁ దెచ్చెదన్. 122

పంచచామరము.

కృశాంగి పట్టి నిట్టులాదరించి కోమలప్రవా
ళశయ్యఁ బర్ణశాలలోపలన్ ఘటించి యందుపై
శిశూత్తమున్ వసింపఁజేసి శీఘ్ర మేఁగుదెంచెదన్
సశాంతలీల నొందు మంచుఁ జాన కాన కేఁగినన్. 123

క. ఆపిన్నపాపఁ డాఁకట, వాపోవుచు జననివెనుక వాయుసమగ్ర
వ్యాపారసత్వరోద్ధతి, దీపింపఁగ జనుచుఁ దూర్పుదెసఁ గనుఁగొన్నన్. 124

సీ. హైరణ్యకూటప్రభాఖర్వపూర్వక్షమాభృచ్ఛిరోరత్నమకుటమనఁగఁ
దిమిరప్రపంచాపహామహోగ్రసమయేశసంఫుల్లఫాలలోచన మనంగ
నమితలోకాయుష్యసుమనార్థవిధిక్లృప్తరత్నసంఘట్టఘరట్ట మనఁగ
క్ష్మాసురోపాస్తిప్రసన్నతాసన్నగాయత్రిసువర్ణసింహాసన మనఁ :

తే. బొడుపుమలచక్కిఁ గరకర పొడిచి యట్టె యుట్టిపడ్డట్టు లరుదెంచుచున్న భాను
బింబ మరుణారుణప్రభబింబలీల, నాశపుట్టింప గేవలశైశవమున. 125

క. తొట్టినయాఁకటిబెట్టను, నట్టిట్టు గణింప నెఱుఁగ కది ఫలమనుచున్
బుట్టినదిట్టతనంబున నట్టె యెగసె గాడ్పుపట్టి యాకసమునకున్. 126

మ. శరధుల్ ఘూర్ణిల దిక్కరీంద్రములు మూర్ఛం జెందఁ గ్రందొంద నం
బర మంభోరుహగర్భచిత్తము భయోత్పాతాప్తి క్షోభింపఁగా
శరభంబుంబలె గర్జ సేయుచు జగత్సంహారవేళాభయం
కరశూలాయుధుఁ డొక్కఁ! నాఁగ నతఁ డాకాశంబునం బోవుచున్. 127

స్రగ్ధర. వాలం బల్లార్చినంతన్ వడి నెడి జడదవ్రాతముల్ తూల లీలం
దూలెన్ నిర్ఘాతకోటుల్ తొరఁగె సురిఁగె నల్ త్రోవలన్ దేవపఙ్క్తుల్
రాలెన్ దారల్ విమానప్రజరుచిరరుచిప్రస్ఫురద్రత్నఘంటా
జాలాన్యోన్యైకసంఘర్షణ ఘణ ఘణ నిస్వానముల్ సాలఁ గ్రాలెన్. 128

క. ఆవేళ నతఁడు శౌర్యర, యావేలమహోద్ధతులు భయాద్భుతలీలల్
గావింప యక్ష రాక్షస, దైవత ఫణి సిద్ధ సాధ్యతతి దమలోనన్. 129

సీ. అఖిలలోకశ్రేణి నాహుతి గొనఁబూని ప్రళయాగ్ని యీలీలఁ బ్రబలెనొక్కొ?
నిఖిలాంత్యకాలాభ్రనిర్భేదఝంఝాసమీర మీరూపున మీఱెనొక్కొ?
యప్రతీపప్రతాపాటోపగతిఁ జూప విలయార్కుఁ డీలాగు వెలసెనొక్కొ?
కాండంబు నిండకే యండంబుఁ జెండాడ నాభైరవుం డిట్టు లయ్యె నొక్కొ?
తే. కానిచో నిట్టిదుర్నిరీక్ష్యప్రభాజ,వప్రతాపోగ్రగతు లెట్టివారియందుఁ
గంటిమే వింటిమే తొంటికలలనైన, నిదిమహాద్భుత మీవీరుఁ డెవ్వఁడొక్కొ? 130

ఉ. ఇక్కడ నక్కడం గన కొకించుకఁ గొంచ కనర్గళత్వరన్
దిక్కులు వ్రయ్యఁ దోఁక వడిఁ ద్రిప్పుచుఁ బోవఁగ మేనిగాడ్పుచే
నక్కట! నుగ్గులయ్యె జలదాళి విమానము లింక వీనిచే
నెక్కడి పద్మజాండ మని యేఁగిరి దిక్కుమొగంబులై సురల్. 131

మ. విచలద్వాలముతోఁ దరంగితవళీవిస్పష్టఫాలంబుతో
రుచిమద్ఘర్మకణాన్వితాననముతో రోదోంతరోద్భేదకా
ర్యచణావార్యరవంబుతోఁ బవనతార్క్ష్యాశ్చర్యకృత్సత్వప
ప్రచురాహంకృతితో నతండు రవిబింబప్రాంతముం జేరఁగన్. 132

క. తెఱగంటియేటితరఁగలఁ, దరలనిరాయంచఱెక్క దరియ దొరఁగఁ దా
మరతేనెచలువతావుల, నెరసి విసరె గాడు పెంతనెనరొ నిసువుపై. 133

చ. తనవెనువెంటఁ గ్రొంజలువతావులఁ జల్లుచుఁ దండ్రి తోడు రా
వెనుకను ముందుఁ గన్గొనక వేఁడిమిగా యనఁబోక లక్షయో
జనము లతిక్రమించి చని చయ్యన నయ్యినమండలంబుఁ దూ
ఱినఁ గని యెప్పు డయ్యెడఁ జరించుదివాకరపారిపార్శ్వకుల్. 134

శా. మాంపాహీతివచస్కులై భయమునన్ మాటాడలే కంగముల్.
గంపింపన్ జపమాలికల్ విడిచి సాక్షాత్కాలరుద్రక్రియా
సంపన్నుం డిదె వచ్చె లోకము గ్రసింపం బూని యిష్మేటికిన్
సంపశ్యామి వచింపవే శుభకటాక్షం బుంచవే మాయెడన్. 135

ఉ. నిస్తులదేహదీప్తులను నేత్రము లంధము లయ్యెఁ గాల మే
ఘస్తనితాధికార్భటులఁ గర్ణములుం జెవు డొందె శత్రుసం
త్రస్తమనస్కులన్ మము ననన్యశరణ్యులఁ జూచి ఈయెడన్
స్వస్తి యొనర్పవే యనెడువారికి వారిజమిత్రుఁ డిట్లనున్. 136

ఉ. ఈతఁడు సర్వలోకహితుఁ డీశ్వరవీర్యజుఁ డాంజనేయుఁ ద
త్త్యాతతబాహుశౌర్యనిధి యయ్యును గేవలశైశవంబుచే

నీతఱి నన్నుఁగన్గొని ఫలేచ్ఛ గ్రహింపఁగ వచ్చె నిందునన్
భీతిలనేల? యంచు వినిపింపఁగ నజ్జగజెట్టి యట్టిచోన్. 137

క. సందుండఁ జేరి కన్నుల, పండుగుగా నేఁడుచూడ బడసితి ననియు
ద్దండతఁ గవిసిన రవి వే, ఱొండొకమతి వేఁడి చూపకుండె నెనరునన్. 138

క. అంత నతఁ డరుణకమలము, దంతిశిశువు తివియునట్లు దారునఁ గేలం
గొంత దెమలించి నలిసి, రంతం గబళించి పట్టి రట్టడి యగుచున్. 139

క. ఇట్టు నటుచూచి ముఖమున, నట్టె యొకటనుంచి వేఁడి యైనను వెడలం
బట్టికొని కేలఁగొట్టియుఁ, దిట్టియు వెసఁబోయి మఱియుఁ దెమలించునెడన్. 140

శా. ఆస్వర్భానుఁడు నాఁడు పర్వదినమా టాభీలనిర్ఘాతదీ
ర్ఘస్వానోచ్చలితాఖిలాంశుఁడయి హుంకారంబు ఘోరంబుగా
భాస్వంతున్ వివృతాస్యయుక్తిఁ గబళింపం బూని దుర్వారగ
ర్వస్వాతంత్ర్యనిరూఢి మీఱి పఱతేరంజూచి సామీరియున్ 141

శా. కల్పాంతాగ్రహసర్గభర్గకరజాగ్రద్వ్యగ్రఢక్కార్భటీ
కల్పానల్పభయంకరారవమునం గర్జించి ధైర్యచ్యుతిం
గల్పింపం దిగు లొంది కుంది యట చక్రం జూడ శంకించి సం
కల్పక్షోభముఁ జెంది రాహు వుఱుకంగాసాగె వేగంబునన్. 142

క. వెఱపింపఁ బోయి వెఱచిన, తెఱగున నెఱి దఱిఁగి తిరిగి తిరిగి కనుచు ని
ర్వ్వర నివ్విధ మింద్రున కిక, సరఁగున నెఱిఁగింతు ననుచుఁ జని స్వర్గపురిన్. 143

సీ. జంభాదిదైతేయజయకథల్ వొగడువిద్యాధరస్తుతివిన్కి నదరుసొంపు
తుంబురునారదాదులవీణలఁదొరంగుగానామృతంబునఁ గాంచుసొక్కు
బిరుదు లొందినవేల్పువిరిబోఁడిరతనాలవింతకోపులచూడ్కి వెలయుమెప్పు
నలికకీలితహస్తులై కొల్చుతెఱగంటిదునెదార్లఁ గడకంటఁ గనెడుపెంపుఁ

తే. దగసుధర్మాసభాస్థలాంతరనితాంత, పృథులచింతామణీభద్రపీఠియందు
నిండుకొలువుండు దేవతామండలేశ్వ,రునిఁ గనుంగొని రాహు విట్లని వచించె. 144

ఉ. మేటిగుణంబు నీయెడనె మించె మఱే మనవచ్చు నిచ్చలుం
బాటలగంధు లింపెసఁగుపాటల నాటలఁ జేటమాటలం
బోటిలునీటులం దెలివి మాటిన జాణవు నీవు నున్న జం
జాటము లేల యన్న విని శక్రుఁ డదే మన రాహు విట్లనున్. 145

ఉ. ఈలువుమాలి తెల్పెద సురేశ్వర! పర్వము గాన నేఁడుషః
కాలమునన్ రవిం బొదువఁగాఁ జన నంతకు మున్న వచ్చినా

పాలికి దాయ యై రవిని బట్టినవాఁ డొకవింతరాహు వే
నేల యిఁకన్? రవీందుల గ్రహింపఁగ వేఱొకరాహు వున్నెడన్. 146

క. ఈక్షింప నుఱిమి తఱిమిన, భక్షణకుం గాక మరలి బ్రతికితిని సహా
ప్రాణ! జనుల్ రాక్షసికిని, బ్రోక్షసి యనుమాట సత్యముగ నేఁ డొదవెన్. 147

క. సత్యపతి నీవు నను మును, ప్రత్యబ్దము భాను శీతభాను గ్రసన
స్థిత్యాధ్యుఁ జేసి యొండొక, యత్యున్నతుఁ బన్ననాయ మానే యనినన్. 148

క. మిట్టపడి మఘవుఁ డేమీ?, యిట్టితెరంగెఱుఁగ మెన్నఁ డిపు డొకఁ డినునిం
బట్టెనె? నను నెట్టెనె విధి, కట్టడ దప్పించు టెంత కైవస మయ్యెన్? 149

శా. ఓహో! యేల విచార మీ వెఱుఁగవే యున్మత్తవృత్రాదిదై
త్యాహంకృత్యపహృత్యుదగ్ర మగునాహస్తాసి? రక్షించు నా
రాహుం బల్కి సితేభ మెక్కి కయి వజ్రం బించ సాధ్యాగ్రణీ
సాహోనాదము మించ వేగము రహించన్ జిష్ణుఁ డేతేరఁగన్. 150

ఉ. నిర్జరరాట్సహాయమున నెక్కొను పెక్కువ నిర్జితాంబుభృ
ద్గర్జితతర్జనార్భటి సదాగతిసూతి నెదిర్చినంత న
య్యూర్జితశౌర్యుఁ డాగ్రహమహోగ్రత నాగ్రహవక్త్రమెత్తి నై
గర్జిల మంచిపం డని యొగాదిగఁ జూచి గ్రహించువేడుకన్. 151

క. వివృతాననుఁడై కహకహ, రవమఖిలదిగంతముల నొరయ నుగ్రనృసిం
హువిధమున మరుద్దారుడ, జవగతి పై నుఱుక నిలువఁజాలక భీతిన్. 152

క. స్వర్భానుఁడుదిగ్భ్రమఁ గొని, స్వర్భువనాధీశుఁ జేరి చంపఁగడఁగ సి
యర్భకుఁడిదె ననుఁ గైకొని, నిర్భీకునిఁ జేయవే యనిన సురపతియున్. 153

క. ఇంతభయంపడ నేల? వి,ధుంతుద నాచేతికత్తిఁ దుత్తుమురుగఁ గా
వింతున్ నీకు ముదంబు గ,డింతుం గను మనుచు దంతి డీకొల్పుటయున్. 154

క. అభ్రంకషఘీంకరణా, దభ్రరవభ్రమితవలయధరణీధర మై
యభ్రముపతి సంభృతమద, విభ్రమగతిఁ గాలు మీఱి వెసఁ బై నడిచెన్. 155

క. ఈపండు ధవళదీప్తుల, దీపించుట దీనిఁ దినఁగ దీపించుశ్శుభం
దీపించు నంచుఁ దా నిలఁ, బ్రాపించి క్రసించ నెంచి పాయనివాంఛన్. 156

తే. బాహుబలభూతి శ్రీగంధవాహసూతి, ప్రళయఝంఝాసమీరంబుఁ బోలిఁ గదియ
నభ్ర మాతంగమును శారదాభ్రరీతి, భీతిఁ దెరలిన జంభాభియాతి కనలి. 157

క. శతకోటికల్పితాశని, శతకోటికఠోరధాటి జళిపించి మరు
త్సుతు పైవ హనువు పగిలిన,నతఁ డుదయాద్రిపయి వివశుఁ డైనటు లున్నన్.

క. అంత సమీరుఁడు చింతా, క్రాంతస్వాంతాబ్జుఁ డై జగజ్జనబాహ్యా
భ్యంతరసంచారము లే. కెంతయుఁ గ్రోధించియున్నయెడ నిచ్చోటన్. 159

అంజనాదేవి యాంజనేయుని గానక చింతిల్లుట.

క. మే లెంతయుఁ దానై తగు, బాలెంతయు మరలివచ్చి పానుపుమీఁదన్
బాలునిఁ గానక ధృతి చెడి, నేలం బడి కొంతవడికి నిట్టూర్పడరన్. 160

మానిని.

హాకులభూషణ! హా గళితేషణ! హా కలభాషణ! హాకొమరా!
యీకడ నిన్నిడి యీవనికిం జన నెక్కడఁ బోయితి వింతటిలో
నాఁకటిపెల్లున నారటమందఁగ నక్కట! వన్యమృగావళి ని
న్నే కడకుం గొనిపోయెనొ యే మని యేమని దూఱుదు నింక విధిన్. 161

క. తల్లి యిఁక ఫలము లిడునని, యుల్లంబున నెంత నమ్మియుండితివో నేఁ
జెల్ల కుమారక! రారా, యెల్లరుచుల్ గలుగుఫలము లిచ్చెద నీకున్. 162

క. ఆటలకు డాఁగినావొ మ,హాటవి నొంటి విడిచనుట కలిగి తొలఁగితో
పాటించి యిపుడు నాతో, మాటాడవ దేమిరా కుమారక! చెపుమా. 163

తే. నేను నోచిననోములు నేనొనర్చి, నట్టితపమును నేఁడు నీపుట్టినందు
వలన ఫలియించెననియుత్సవంబు చెంది, యుంటి నింతటిలో దైవమోర్వదయ్యె. 164

వ. అని బహుప్రకారంబులఁ బలవించుపికాలాపినిం గని త్రికాలజ్ఞానఖని యగుకేసరి
యిట్లనియె. 155

కేసరి యంజన నూఱడించుట.

తే. జాలిఁబడనేల బాల! నీ బాలకుండు, బాలభానుని ఫలమని పట్టుకొనిన
రాహు వెఱఁగింపనింద్రుఁడాగ్రహముమించ, హనువు భేదింపనుడియూర్ద్రినవశుఁడయ్యె.

క. ఆపనికి దేవవిభుపైఁ, గోపముఁ బ్రాపించి గాడ్పు కొడుకునకు శుభం
బాపాదింపఁగ సుభగ, వ్యాపారము మానియున్నవాఁడు లతాంగీ! 167

తే. సకలమహిమలు నీదుపట్టికిని జేకు, ఱంగలావంగలార్వఁ గురంగనయన!
వలదనిన ఖేదమోదభావంబు లైక్య, మొందఁ నవ్వేళ కొకయింత యూఱడిల్లె. 168

వ. అంత. 169

దేవతలప్రార్థనవలన బ్రహ్మ హనుమంతుని మనుచుట.

శా. సర్వప్రాణులప్రాణముల్ పవనుఁ డాచ్ఛాదింప నిస్త్రాణులై
గీర్వాణుల్ వెఱ స్రుక్కి బ్రహ్మఁ గని భక్తిన్ మ్రొక్కి బాహ్యాంతరా

ఖర్వక్రౌర్యము గాంచెనేమొ తగవింకన్ గాడ్పు నీవింకఁ ద
ద్దుర్వారార్తి హరింపవేయన సురస్తోమంబుతో ధాతయున్. 170

తే. గట్టుపగదాయ తనపట్టిబిట్టుగొట్ట, నిట్టిచలమూనెఁ బవమానుఁడింక నతని
గట్టిగా నేను వేఁడినఁగాక కాఁక మానఁడని బ్రహ్మ తద్వంద్యమానుఁడగుచు. 171

ఉ. రిక్కలటెక్కు ద్రొక్కుతెఁ జెక్కలపక్కిహుమాయి నెక్కి పెన్
మక్కువ నక్కరంబుచెలిమాటలపెక్కువ నిక్కవేల్పు లిం
పెక్క భజింప గాడ్పుకడకేఁగి కడాని మెఱుంగుబోఁడిరాపా
క్కిటిపాప కుందనపుబొజ్జయగారు వచించె నేర్పునన్. 172

క. సకలజగత్ప్రాణుఁడవై, సకలజగజ్జనవిహారసంధాతవు నై
సకలాత్మలఁ గలనీకును, సకలాత్మక! యింతకినుక సనునే యనినన్. 173

మ. పరితాపంబుదొఱంగి తెమ్మెరయు జంభద్వేషిదంభోళిదు
ర్భరధారాహతిమూర్ఛపాల్పడినలేఁబట్టిన్ మరుల్ పుట్టఁ దాఁ
గరయుగ్మంబునఁబట్టిచెచ్చెర వచఃకాంతామనఃకాంత శ్రీ
చరణాంభోజయుగంబుపైబడి నమస్కారంబు గావించినన్. 174

ఉ. స్వస్తియొనర్చి వాయుజునిచక్కఁ గనుంగొని యాతఁ డార్యవ
ర్యస్తవనీయశౌర్యుఁడని యాపని మేను సరస్వతీలతాం
గీస్తనపద్మకోరకమృగీమదపత్రవిచిత్రలేఖన
ప్రస్తుతహస్తపద్మమున స్పర్శ మొనర్చినయంతలోపలన్. 175

తే. పూర్ణిమాచంద్రకరసుధాస్ఫూర్తి వాడి, పడినసస్యంబు క్రమ్మర నడరుకరణి
నాంజనేయుండు దేహదాహంబుమాని, చెంతఁజేరలాడఁజూచి రాజీవభవుఁడు. 176

మ. ఫలకాంక్షాహృతబాలసూర్య! గిరిశుంభద్ధైర్య రావోయి యం
చెలమిన్ దగ్గఱఁజేరి యెత్తికొని మో మీక్షించి ముద్దాడఁగా
బలుసంతోషము గాంచి గాడ్పుమరలన్ భాషావధూభర్తయం
ఘ్రులకున్ మ్రొక్కి తదాజ్ఞ నెప్పటితెఱంగుం గాంచె లోకంబులన్. 177

ఉ. ఈగతి గాడ్పులోకముల నెప్పటిలాగున నిర్నిరోధలీ
లాగతి సంచరింపఁ గమలప్రభవుండు మరుద్ధితార్థియై
శ్రీగిరిజాధినాథ సురశేఖర వాయుసుహృత్పరేతరా
ట్సాగరరాజముఖ్యదివిజప్రభులం దిలకించి యిట్లనున్. 178

బ్రహ్మాదు లాంజనేయునికి నలభ్యము లైనవరములెల్ల నిచ్చుట.

శా. ఓదిక్పాలకులార! ఈపవనజుం డూహింప లోకత్రయా
మోదప్రోద్యముఁడౌట నిత్తము వరంబుల్ మీఁదటన్ సౌఖ్యమా
పాదింపంగలఁ డాఘ్యులాత్మలను సంభావింపఁగా శంభుఁడే
ప్రాదుర్భావముఁజెందె నిట్లనిన గీర్వాణుల్ ప్రమోదించుచున్. 179

సీ. తమకింప వేదశాస్త్రములు వచ్చునటంచుఁ దనతోడితేజంబుఁ ధరణి యిచ్చె
నిజపాశములచేత నీట నిర్భయుఁడుగా వరుణుండు కరుణతో వరములిచ్చెఁ
గాలదండము మృత్యుగణి రుజల్ సతతంబుఁ బొరయనివర మర్కపుత్రుఁ డిచ్చెఁ
దనచేతఁ దనయాయుధములచే విశ్రాంతిఁ బూననిమహిమ మీశానుఁ డిచ్చె
తే. నని జయం బిచ్చి తనగదాహతికి వెఱని, మనికి ధనపతి దయచేసె మును స్వనిర్మి
తంబులౌశస్త్రములభీతి దక్క నొసఁగి, కనకకుండలములు విశ్వకర్మ యిచ్చె. 180

మ. తనదంభోళి హనుస్థలిం బెరసియున్ దారింప లేకుండుటన్
హనుమంతుం డనుపేర మీరు నని జంభారాతి వజ్రాయుధం
బున నిర్భీతుఁడుగా వరం బొసఁగె నంభోజాసనుండుం జిరం
తనదీర్ఘాయువు మానిశాపతరణౌద్ధత్యంబు నిచ్చెం దయన్. 181

క. అనలాదినిర్జరేంద్రులు హనుమంతున కిచ్చి రంత నంచితవరముల్
వనజాసనుండు గ్రమ్మఱ ననిలు నిరీక్షించి యప్పు డరుదుగఁ బల్కెన్. 182

ఆ. అనఘ! నీకుమారుఁ డమలకీర్తివిహారుఁ, డజితుఁ డేకవీరుఁ డద్రిధీరుఁ
డఖిలజగదుదారుఁ డాత్మతత్త్వవిచారుఁ, డాంతరారిదూరుఁ డనఁగమీఱు 183

సీ. అణిమాదు లప్రతిహతము లై తనుఁ గొల్వ నొకరికుత్పాదింప నోపు నితఁడు
కమలజాండము నిరర్గళమనోవేగంబుకలిమి నెంచినమాత్రఁ గాంచు నితఁడు
సతతవైరాగ్యోపరతుల నిష్కాముఁడై కామరూపముఁ బూనఁగలుగు నీతఁ
డనివార్యశౌర్యధైర్యదయాదిసద్గుణస్తోమంబులకు జన్మభూమి యితఁడు
తే. కడువిచిత్రక్రియల్ సేయఁగలఁ డితండు
మహిమ నఘటనఘటనాసమర్థుఁ డితఁడు
రామకార్యార్థమై పూని రాక్షసాళి
నెల్ల హరియించి పతికిమే లిచ్చు నితఁడు. 184

క. ఎన్ని యని సన్నుతించెద, నన్నా! నీచిన్నవానియద్భుతలీలల్
కన్నులఁ జూచెద వీవే, యన్నియు నని సనియె విధి నిజాలయమునకున్. 185

సీ. ప్రతిలేని తనప్రతాపము దెల్పుటకు నింతపని చేసెఁగాబోలు ననెడువారు
కాదులే తనకాంతిగతిఁదోఁచిన నసూయ నరుదెంచి కబళించె ననెడువారు
దనత్రిమూర్త్యాత్మకత్వమహత్త్వ మతిశయం బగుట నిక్కముచేసె ననెడువారు
నన్యగోళాధీశుఁ డగు టెఱుంగనిరీతిఁ దనుమౌఢ్య మొదవించె ననెడువారు
తే. కాక బాలుర కీజోక లోకములను
గలదె? యనువారునై నిర్జరులు గణించి
కొనుచుఁ దమలోకముల కేఁగఁ గొడుకుఁ గొనుచు
నంజనను జేరఁ జనుదెంచె ననిలుఁ డపుడు. 186

వాయుదేవుననుగ్రహముచేఁ దనవద్దకు వచ్చి చేరినకొడుకు నంజన లాలించుట.

తే. వచ్చి యచ్చిన్నిపాపని నిచ్చి నిచ్చ, లిచ్చ మచ్చిక హెచ్చి వియచ్చరేంద్రు
లిచ్చినవరంబు లెఱిఁగించి మచ్చెకంటి, నెచ్చరిక చేసి పవమానుఁ డేఁగుటయును.
శా. నన్నుం బాసి ఫలాశ డాసి యరుణున్ భక్షింపఁగా నిచ్చఁ జే
కొన్నన్ నిన్ను బలారి వజ్రహతిచేఁ గుందించినన్ వ్రాలి నీ
వన్నా! యేమని నన్ దలంచితివొ యం చబ్జాక్షి ప్రేమంబునన్
గన్నీటం గడిగెన్ ధరాగతపరాగక్రాంతపుత్రాస్యమున్. 188
ఉ. ఎక్కడి కెక్కడయ్య దివసేంద్రమయూఖము లాడనుండి యీ
దిక్కునఁ బాఱినంతటనె దేహము దాహము నొందుచుండఁగా
స్రుక్కక చక్కఁగా నెదిరి సూర్యుని చేకొని మ్రింగ నీతఁ డ
మ్మక్క! మహాత్ముఁ డంచుఁ గొనియాడి రతిధ్వనులం దపోధనుల్. 189
క. మిహిరపరిగ్రహము తమో,గ్రహఘోరాగ్రహము దివిజగణశేఖరుని
గ్రహము శివాదిసురాను,గ్రహముఁ దలఁచి కేసరియు సుఖస్థితి నొందెన్. 190

హనుమంతుని శైశవక్రీడాదికము.

సీ. అమితాగమారూఢినాయాయిశాఖల ననుకూలసంచార మాచరించుఁ
బటుశాస్త్రగరిమచొప్పడి నఖరప్రౌఢి యమరకృత్యాచ్ఛాదనము లడంచు
సవనవర్తనలీల సరి మీఱికుశలతావర్ధనోదారభావము వహించుఁ
గనినయజ్ఞానసంగతి ధర్మవేదిఁ బాయనిచేతియుక్తి మాయపు హరించుఁ
తే. గానఁబడుఁగానఁబడ కొక్కకడఁ జరించు, నతులగతులను గురులీల లతిశయించుఁ
... ... ప్రబలమతి మీఱి వానరబ్రహ్మచారి. 191

క. శిష్టగతి దక్కి మర్కటు, చేష్టలు గావింప నేల? శిశులీలల చే
ముష్టింపఁ జుడఁ గలుపని, కృష్టం బని తల్లిదండ్రు లెఱిఁగించుటయున్. 192

క. అలపలుకులు మదజలములఁ, బొలుపగు నేయఁగుకు నూలిప్రోఁగులయట్లుం
బలె నయి క్రమ్మఱ మునుపటి, పలెఁ ద్రిమ్మర మునులు భరితపరితాపమునన్. 193

చ. భువనము లెల్లఁ బ్రోచుటకుఁ బుట్టినయీహనుమఁ డిట్టిరట్టు లై
శవమునఁ జెంద నేల? యని స్రష్టవరంబున విప్రశాపముల్
ప్రవులమి లోపలం దెలిసి దండుఁ జెందఁగఁ దాళలేక భా
ర్గవసులు లైనకొంప అనఘవ్రతు లిట్లని రార్యసమ్మతిన్. 194

ఉ. ఇంతటిశౌర్యశాలి కొకయించుక యడ్డము లేకయున్న నే
చింతలు సేయఁజూచునో భువిం జలరాశికి వేల గల్గఁగా
నింతియ కాక ముంచుటరుదే జగ మట్లగుచో నిజంబు నే
నింతటివాఁడ నం చెఱుఁగ కెప్పుడు నుండెడు నీకొఁడం చనన్. 195

క. అందులకు డెందమున భయ, మందినగతిఁ బవనజుఁడు బలాహంకృతి బు
ద్ధిం దలఁపక సాత్వికగతిఁ, బొందినచో నదియు నొక్కభూషణ మయ్యెన్. 196

తే. అఖిలలోకోపకారార్థమై మహాత్ము, లెంత తగ్గినఁ దగ్గుగా దెంచి చూడ
దేవకార్యార్థమై పొట్టివిట్టయైన, హరికి నగుఁబాటు వచ్చెనే? యందువలన. 197

క. సాధుతనంబునఁ దనరెడు, గాదిలిసుతుఁ జూచి మున్నుఁ గైకొనినమనగ
ఖేదంబు వాసి ప్రియకా, ర్యోద్యోగచరణఫణితి నంజన పల్కెన్. 198

హనుమంతుఁడు తల్లియాజ్ఞచే సుగ్రీవునొద్దఁ జేరుట.

సీ. వినవయ్య సుత! పూర్వమున బ్రహ్మ నిజసృష్టిచాతుర్య మంతయును సంగ్రహించి
కల్పించినయహల్య గౌతమునకు ధర్మపత్నిగా నిచ్చె నప్పుడంతియందు
బలభేదిసూర్యులు గలుగఁజేసిరి వాలిసుగ్రీవు లనువారి శూరవరుల
వారిసిమ్మట మానివలన నేఁ గల్గితిఁ గాన వారలు నీకు మేనమామ
ఆ. లమ్మహాత్ముపుత్రినై కుంజరుఁడు వేఁడుకొనిన జనకుఁ డొసఁగఁ దనుజ నయితి
నాతఁ డాదరించి మీతండ్రి వేఁడినఁ, బెక్కు పలుకు నన్నుఁ బెండ్లిచేసె. 199

శా. ఆర్తత్రాణపరాయణుండ వగునీ వస్మత్తపోవైభవ
స్ఫూర్తుల్ మించ జనించుటల్ విన ముదంబుం జెందినా రుజ్జ్వల
త్కీర్తిశ్రీనిధి వాసవాత్మజుఁడు సుగ్రీవుండుఁ గిష్కింధపుర్
గర్తల్ నీకును మాతులుల్ గనుక సఖ్యం బొందు టర్హం బగున్. 200

క. వారలలో సుగ్రీవుని, నేరువ హితమంత్రి వై వసింపుము సమలోఁ
దారేడసిన సుగ్రీవునిఁ, గూరిచి యింద్రజునిఁ గుల్పకుము మామ సుమీ. 201

క. అనయము వినయము పెనఁగొన, సనయస్థితి నెనయు మనిన 'జనని హసా'దం
చని మ్రొక్కి భక్తితో నిట్లను హనుమద్బ్రహ్మచారి యంజనతోడన్. 202

శా. తల్లీ! సత్యదయాదిధర్మములు నిత్యబ్రహ్మచర్యత్వమున్
ముల్లోకంబు లెఱుంగ నా కొసఁగినన్ మున్ ధాతకే భక్తి సం
ధిల్లన్ మ్రొక్కి భజింపఁగాఁ దగినమూర్తిం గాన నెవ్వాఁడో నా
యుల్లంబుం దను వేలుకోఁగలవిభుం డూహించి తెల్పంగదే. 203

ఉ. నావుడు ధాత నీయొడలినవ్యవిభూషణరాజిఁ గాంచువాఁ
డే వివరింప నీకు గతి యిష్టఫలప్రదుఁ డెవ్వఁడున్ జగ
జ్జీవనుఁ డైనవిష్ణుఁ డని చెప్పిన వింటి యథార్థ మైనచో
మీవచనంబునుం గలుగ మేలగు నన్న లతాంగి యిట్లనున్. 204

ఉ. ఓయి సమీరపుత్ర! కమలోద్భవుఁ డాడినమాట తప్పునే?
నీయొడలం బెడంగగుమణీమయభూషణరాశి దేవ దై
తేయవియచ్చరప్రతతిదృష్టికి గోచర మాటఁ గన్నవాఁ
డే యధికారి నీకు నిజమేఁగుము నా ముద మంద మ్రొక్కుచున్. 205

ఉ. ఆవనజాక్షియాజ్ఞ తనయాపలఁ దాల్చి యతండు వాలిసు
గ్రీవులచెంత కేఁగి నతికిం దగువారలు గాన మ్రొక్కి సం
భావన సేయ నిర్వురును భానుతనూజునిమంత్రి యై సుఖం
బావహిలంగ నుండె; ఘను లంబయనుజ్ఞ క్రమింపరే కదా! 206

క. ఈరీతి మాతులప్రియ, కారణుఁ డై వేదశాస్త్రకలితాభ్యసన
ప్రారంభసంభృతేచ్ఛా, పారంగుఁ డున్న నొకప్రభాతమువేళన్. 207

మ. సరసీజాప్తి క్రమించె మిం చెనసె దిక్చక్రంబు చక్రంబు హృ
త్పరితాపంబు దొఱంగ రం గడలె నక్షత్రాళి తారాళిజా
లరవం బింపు గడించె డించె జిగి కహ్లారంబు హారంబుత
ళ్కు రహిం జల్వ రమించె మించె నరుణాలోకంబు లోకంబులన్. 208

మ. వరపద్మాభ్యుదయప్రసన్నుఁ డగుభాస్వన్మూర్తి మందేహదు
స్తరగర్వంబు లడంచుశూరుఁడు తమస్సంఘాశనుం డా ప్రభా
కరుఁ డార్యస్తుతుఁ డై జగద్ధితమతిన్ గన్పించు చక్రేశ్వరుం
డరుదేరం గని గంధవాహసుతుఁ డుద్యద్బంధురానందుఁ డై. 209

హనుమంతుఁడు సూర్యునొద్ద విద్యాభ్యాసము చేయుట.

శా. ప్రత్యూషోచితకృత్య మంతయు సమాప్తం బైనఁ దద్ధీరుఁ డా
దిత్యుంగూర్చి మరుద్గరుత్మదుదితోద్వేలత్వరాహంక్రియా
ద్ధత్యం బొప్ప వియద్గతిన్ జని రవిన్ దర్శించి "తుభ్యం నమ
స్సత్యజ్ఞానకళాత్మనే" యని నమస్కారంబు గావించినన్. 210

క. శంక యొకింతయు నిజరుచి,వంకం గనకున్న మెచ్చి "వాయుజ! భవత
త్సంకల్పసిద్ధి ర"స్తని,పంకజహితుఁ డతని కపుడు బహుమతి ననియెన్. 211

క. ఓయంజనామనోవా,కాయయుతానేకజన్మఘటితతపఃపు
ణ్యాయుతపరిణామోదయ!, యీయెడ కీ వరుసఁ దెంచు టేమని యడుగన్. 212

శా. ఆసప్తాశ్వన కాతఁ డి ట్లనియె నయ్యా! వేదశాస్త్రాగమా
భ్యాసం బెప్పుడు వేఁడ నప్పుడె యొనర్పం బూనినా రాట నే
మీసాన్నిధ్యముఁ జెందినాఁడ దయకల్మిం బ్రోవరే యన్న నెం
తే సంతుష్టమనస్కుఁ డై రవి తదంతేవాసితో ని ట్లనున్. 213

మ. వటుమూర్ధన్య జగద్ధితార్థమతి నై స్వర్ణాద్రి చుట్టున్ సము
త్కటవేగంబునఁ ద్రిమ్మరన్ వలసె శాస్త్రగ్రంథముల్ మార్గలం
పటసంపర్కమునం బఠింపఁ గఠనప్రాయంబు లై తోఁచు నె
క్కటిలీలన్ భ్రమ మొంద కిట్లు చరియింపన్ జాలుదే నావుడున్. 214

ఉ. పావని పల్కె నోభువనపావన! నావడి నేనె పేర్కొనం
బోవుట సెంతగర్వ్వ యని బుద్ధిఁ దలంపకు పూర్వపశ్చిమ
గ్రావయుగంబునం బదయుగం బిడి వెంబడిఁ జెంది యుందునో
దేవరకంటె ముందు నడ తెంతునొ యానతి యియ్యవే యనన్. 215

ఉ. ఏడుగుఱ్ఱాలజోదు పదియించె నోహో మహిమాఢ్య! నీకు నీ
రేడుజగంబులందుఁ గలదే? యవిలంఘ్యము రెండుకొండలం
గూడఁ బదంబు లుంచి కనుఁగొన్న వియచ్చరు లిచ్చ మెచ్చఁగా
వేడుకయుం బ్రతిష్ఠ యొదవింపుము నా కని పల్కరించినన్. 216

మ. జలజాతాప్తునకుం బ్రదక్షిణనమస్కారాలు గావించి మున్
బలి నర్థించి త్రివిక్రమస్ఫురణఁ జూపంబూనువిష్ణుండునుం
బలెఁ దారల్ మొలనూలుముత్యములరూపం బూన నానాదిశా
వలయవ్యాపకుఁ డై కపీంద్రుఁ డలరెన్ స్వైరప్రచారోద్ధతిన్. 217

మ. హనుమద్దేవునిదివ్యవిగ్రహము బ్రహ్మాండంబునన్నిండినం
తనె తద్వ్యాప్తిఁ బటీలునం బగిలి కానన్ వచ్చుఛిద్రంబొకో
యని తత్కర్పరమధ్యరేఖ గని భాషాధీశుఁ డుద్భ్రాంతుఁ డై
మొనయం జేయఁగ నేఁగుదెంచి తిరిగెన్ మున్నున్న తీరెన్నుచున్. 218

సీ. సంధ్యాభ్రతారకాసముదయాభ్యుదయంబువలె నురంబున హారములు వెలుంగఁ
బూర్వాస్తశిఖరాగ్రముల మించుసూర్యచంద్రులవడిఁ గుండలద్యుతి చెలంగఁ
గమలగర్భాండోర్ధ్వకర్పరచ్ఛత్రకాండములీల వాల మున్నతి వహింప
ముప్పేటముంజితో మొనయుమేఖలరేఖ ధరియించి వలయభూధరము వెలయ

తే. జవనిరూఢి విరాట్ప్రౌఢి నవఘళించు
కపి విరాడ్వృత్తి సర్వదిక్కలితుఁ డైన
మునులు దివిజులు "హరయే! నమో నమోస్తు
తే"యని నుతింపనతఁ డుగ్రతేజుఁ డగుచు. 219

స్రగ్ధర. తనకాలోద్వేగలీలాతరణవిభవమున్ దర్శనీయంబు గావిం
చెనో నా వాణీశసంయోజితసకలజనశ్రేణికర్మాశ్రయాయు
ర్హానసార్థార్కప్రయాణోద్యమపరిచితపూర్వాస్తశైలంబులందున్
హనుమంతుం డుంచె భక్తాయతహృదయసరోజాస్పదంబుల్ పదంబుల్. 220

వ. తత్సమయంబున. 221

శా. భానుం డద్భుతచిత్తుఁ డై పలికె నోప్రత్యక్షరుద్రావతా
రా! నన్నుం జను లాదరించుటకుఁ జేర్మి న్వచ్చినా వింతెకా
కేనా నీ కుపదేష్ట నిన్ను మును నే నే మంటినో బుద్ధిలో
నా నేరంబు క్షమింపు మన్న వినతుం డై వాయుజుం డిట్లనున్. 222

ఉ. ఇట్టుల నానతియ్యఁ దగవే జగదీశ్వర! వేదరాశికిం
బట్టగు పెన్నిధానమవు పట్టి నుతింపఁగ నేల? నన్నుఁ జే
పట్టి త్రయీప్రపంచముఁ గృపన్ విపరింపు మటంచు దిట్ట యై
యట్టె నిజాకృతిం బొలిచె నాతని తేరికి సమ్ముఖంబుగన్. 2 3

క. పదరక యొకగడియకుఁ దొ, మ్మిదిలక్షలయోజనములమీఁదన్ మఱిదె
బ్బదివేలు దిరుగురవిక, ట్టెదుర నతనికంటె వడిఁ గపీంద్రుఁ డరుగుచున్. 224

సీ. పాడిపదక్రమప్రౌఢినేర్చియుఁ దొల్తఁ బాడిపదక్రమప్రౌఢి నేర్చఁ
బ్రాభాకరోన్ముఖభావస్థుఁ డయ్యును బ్రాభాకరోన్ముఖభావ మొంద
నియతిఁ బ్రత్యాహారనిపుణుఁ డయ్యును శబ్దనియతిఁ బ్రత్యాహారనిపుణుఁ డయ్యె

స్మృతిపురాణార్థసంగతు లెఱింగియు బహుస్మృతిపురాణార్థసంగతు లెఱింగె

తే. నిరతసంగీతరతగళోద్ధురతఁ గనియు, నిరతసంగీతరతగళోద్ధురతఁ గనియె
విమలవిద్యాధికుం డయ్యె విద్య లెల్లఁ, జదివె సామీరి లోకైకసంగ్రహేచ్ఛ. 225

ఉ. చండకరోక్తశాస్త్రవిలసచ్ఛ్రవణక్షమ భావిపద్మగ
ర్భాండవిభూత్తమాంగచలనాన్వితకర్ణసువర్ణవర్ణమ
త్కుండలకాంతివల్లికలు కొల్లలుగా దిశ లెల్ల నిండ బ్ర
హ్మాండకరండ మంతయును హాటకదీప్తి వహించె నెంతయున్. 226

తే. ఇవ్విధంబున రవిచెంత నింత నంత, ముందుగా నేగుచుఁ దధాభిముఖ్యమునను
సర్వశాస్త్రము లెఱిఁగి ప్రాంజలి లలాట,సీమఁ గదియించి వానరశ్రేష్ఠుఁ డనియె.

శా. "విద్యోత్తత్కరుణారసేన భవతో విజ్ఞాతమర్త్యాః కళా
స్సద్యోఽవేహి న దాతు మీశ మితి మాం స్వామిన్! గురోర్దక్షిణాం
హృద్యాం స్వీకురు పాదపద్మవినతిం ప్రేమ్ణా కృతాం తే", యటం
చాద్యోరత్నము నంత పీడ్కొని జగత్ప్రాణాత్మజుఁ డింపునన్. 228

ఉ. గ్రంథము లెల్లెఱింగి బుధగణ్యుఁడు మాతులదర్శనేచ్ఛఁ గి
ష్కింధకు వచ్చి యచ్చటివిశేషము లన్నియు నింద్రపద్మసీ
బంధుజసన్నిధిం దెలిపి భాస్కరసూతి జగత్త్రయైకపా
ణింధమమూర్తియైనతను నెయ్యమొసర్పఁగఁ నుండె నయ్యెడన్. 229

క. శ్వాసనప్రియసూతి రవి,గ్రసనవ్యసనాఢ్యుఁ డౌట ఘనతరవిద్యా
భ్యసనార్థి యగుట నొకపరి, రసనాగ్రముఁ జేర్చె నిహపరంబులు గలుగన్. 230

క. అని రాముఁడు వినిపించిన, విని జనకజ యవల నెట్టివిధమున మెలఁగెన్
హనుమ వివరింపఁ గదవే, యని యడిగిన నుడువఁ దొడఁగ నని తెలుపుటయున్.

ఆ శ్వా సాం త ము.

ఉ. బద్ధవదీన! దీనజనపక్షవిలోకన! లోకనార్థితా
త్మోద్భవసంగ! సంగరధరోర్జితదేవన! దేవనవ్యకా
రోద్ధృతిభూమ! భూమహితయోనిజపావన! పావనత్వసం
సిద్ధవిచార! చారణరుచిశ్రితసేరణ! సీరజస్పృహ! 232

క. దశవాదాభ్యసనాదృతి!, దశనాసామ్నాయకేళి! ధరహీరలస
ద్దశనాతిశుభద్యుతి! మరు, దశనాధిపశేముషీ! రమాతతవిస్ఫూర్తీ! 233

భుజంగప్రయాతము.—

బుధాంతస్సమాధిప్రపూర్ణైకకేళీ!, విధాసంవిదాకాశవిఖ్యాతహేళీ!
విధూతాంసహృత్పద్మవిభ్రాజితాళీ!, యధిష్ఠానచైతన్యహారిత్వశాలీ! 234

గద్య. ఇది శ్రీమదంజనాతనయదయారసలసత్కటాక్షవీక్షామహాశ్వాసంప్రాప్తకవిత్వ విద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనాభిధానమానసబిసపుష్ప పుష్పగిర్యప్పనార్యకుమార సమాశ్రితబుధాచార గురుజనవిధేయ తిమ్మననామధేయప్రణీతంబైన సమీరకుమారవిజయంబను మహాప్రబంధంబునందు అంజనాపూర్వజన్మవృత్తాంతంబును, కుంజరతపశ్చరణంబును, అంజనాప్రాప్తియు, తద్వివాహంబును, అంజనావ్రతచర్యయు, వాయుమాహాత్మ్యంబును, ఋతువర్ణనంబును, ఆంజనేయావతారంబును, సూర్యగ్రహణంబును, దేవతావరప్రాప్తియు, కిష్కింధాగమనంబును, సూర్యునివలన వేదశాస్త్రంబు లభ్యసించుటయునన్నది ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

శ్రీకాంతోజ్జ్వలకస్తూ
రీకాశ్మీరాదిసరసరేఖాగ్రుతభృం
గాకారస్ఫురదలకధ
రాకన్యాఫాలఫలక! రఘుకులతిలకా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ
డగువసిష్ఠునిఁ గని గౌతమాత్మజాతుఁ
డవలికథ యేమి వివరింపుఁ డనిన స్వామి
తెలిపినక్రమంబు విను మని తెలుపఁదొడఁగె. 2

రామసుగ్రీవమైత్ర్యాచరణాదివృత్తాంతము.

ఉ. వాలి ప్రతాపకేళిఁ గడు వాలి కరాళితనాన నానలో
మాలి విరాళి హేళిసుకుమారుని మోహపుటాలి నైంద్రనీ
లాలి మదాలివేణి జవరాలి గ్రహింప నశక్తుపోలికం
దాళె మరుత్సుతుం డతని దండన సేయక తల్లియాజ్ఞచేన్. 3

సీ. అగ్రజాగ్రహసమగ్రావమానపయోధి మరుదాత్మభవధైర్యతరిఁ దరించి
కాంతావియోగసంక్రాంతచింతావహ్ని హరివటూక్తిసుధాలహరి హరించి
ఘనరాజ్యరాహిత్యగతదుఃఖతిమిరంబు తరణిశిష్యునిమిత్రతను గలంచి
నిజపరాజయమనోంబుజరుజాగజరాజిఁ గేసరిశిశుసంగకేళి నొడిచి
తే. తనరెఁ గాక హనూమత్ప్రధానుఁ డఖిల,కార్యధౌరేయుఁడై మీఱఁగా రవిజుఁడు
లేనిచోఁ జానమాని బల్కౌన నాని, ప్రాణమూని మనోగ్లాని బ్రతుకఁగలఁడె? 4

శా. కార్యాకార్యవిధిం బ్రధానుఁ డయి శోకధ్వంసనాయుక్తి నా
చార్యుండై బహుచింతితార్థఘటనాసంపత్తిచే దేవుఁడై
ధైర్యోత్పాదనశక్తిదాత యయి నిత్యంబున్ మరుత్సూతి త
త్సూర్యప్రోద్భవుఁ బ్రోచె; దీనజనసంతోషప్రదుల్ గా బుధుల్. 5

తే. తనకు గురుఁడైనద్వాదశాత్మకుకుమారుఁ, డనుచు మైత్రిని బహుమైత్రినలరఁజేసె
నాంజనేయుండు ధర్మాత్ము లైనవారి, కాత్మగురుబంధురక్ష నాయంబ కాదె! 6

ఉ. ఉగ్రమతంగశాపకలితోక్తుల వాలికి ఋశ్యమూకశై
లాగ్రముఁ జేరరామిఁ గుహనాకృతిధారుల నుగ్రభానుభూ
నిగ్రహబుద్ధిఁ బంపఁ దన నెమ్మది సర్వమెఱింగి వీరలో
కాగ్రణి వాయుసూతి తెగటార్చె ననేకుల దుర్వివేకులన్. 7

ఉ. ప్రాజ్ఞుఁడు తజ్ఞుఁ డుత్తముఁడు పావనమూర్తి మరుత్సుతుండు స
ర్వజ్ఞుఁడు గానిచోఁ దపసివాలకముల్ విలునమ్ములున్నవం
చజ్ఞత నమ్ముకున్నపవనాత్మజు నమ్మఁగఁ బల్కు మమ్ము మా
ప్రజ్ఞ లెఱింగి సత్యమృదుభాషల సంధి ఘటింప నేర్చునే. 8

సీ. విద్వజ్జనంబులో విద్వచ్ఛిరోమణి కవులలో నుత్తమకవివరుండు
గాయక శ్రేణిలో గాయకశ్రేష్ఠుండు బలియురలో మహాబలసమగ్రుఁ
డలతపోనిధులలో నతులతపశ్శాలి బహుయోగిపటలిలోఁ బరమయోగి
ధీమద్గణంబులో ధీమత్కులస్వామి గుణులలో లోకైకగుణధురీణుఁ

తే. డఖిలవైరాగ్యపరులలో నతివిరక్తుఁ, డధికవీరులలోన వీరాధివీరుఁ
డప్రమేయుఁడ జేయుఁడీయాంజనేయుఁ, డితనినుతియింపఁగలఁడె? భోగీంద్రుఁడైన. 9

సీ. ఘనవిరక్తుం డైన గానవిద్యారాశి విజితేంద్రియుండైన వీరవరుఁడు
పటుశాంతుఁడగురిపుప్రళయకాలహరుండు విద్యాధికుండైన వినయపరుఁడు
నతమనస్స్థాయి యైన మరున్మనోవేగి బహుకార్యవిదుఁడైన బ్రహ్మచారి
సౌశీల్యనిధియైన శాఖామృగస్వామి యతిబలైశ్వర్యాఢ్యుఁడగు నిగర్వి

తే. యఖిలలోకజ్ఞుఁ డాత్మశక్త్యభిజ్ఞుఁ డమిత, కామరూపధరుం డైనఁ గామదూరుఁ
డనఁగ మీఱుననంతకల్యాణగుణవి,హారగుణసంగతులు త్రిలోకాద్భుతములు. 10

క. లోకంబుల గలవేలుపు, లేకైకగుణప్రసక్తి నెంతయు ఘనతల్
చేకొనిరంట తత్సకలగు,ణాకరుఁ డనిలజుఁడు కీర్తులందుట యరుదే? 11

తే. సకలదైవప్రభావముల్ సద్గుణములు, పరమసుజ్ఞానవైరాగ్యభక్తికరుణ
లతులకాంతిప్రతాపంబు లైక్య మొంది, పవననందనరూపమై పరిణమించె. 12

సీ. సత్కర్మగతిఁజూపె సద్బ్రహ్మచారియై పూర్వాశ్రమాచారభూతిఁ జెంది
భక్తి గన్పించె మద్భక్తాగ్రగణ్యుఁడై స్వాతంత్ర్యలీలావశత్వ మొంది
జ్ఞానంబుఁ బ్రకటించె జ్ఞానప్రభాసియై ప్రారబ్ధమాత్రానుభవత నొడవి
విరతిభావముఁ దెల్పె విరతిసంపన్నుఁడై జన్మప్రభృతి నన్యసంగ ముడిగి

తే. స్వామిభృత్యనయోద్యోగసౌమ్యవినయ, ధర్మదాక్షిణ్యకార్యసంధానధైర్య
శౌర్యచాతుర్యముల నాత్మసరణిఁ దెలిపె, నఖిలలోకోపకారి యతఁ డసురారి. 13

క. కాంతారహితుని నిజకుల, కాంతారహితుని నితాంతకాంతస్నేహా
భ్యంతరులఁ జేసె శ్రీహను,మంతునిఁ గంతింప శక్యమా యని పలుకన్. 14

క. భామిని శ్రీరఘునాథ,స్వామినిఁ దిలకించి మైత్రిసమ్మతి మిమ్మున్
సామీరి మైత్రిసలుపుట, యామీఁదటికథలుఁ దెలుపుఁడని వేఁడుటయున్. 15

శా. జంభారాతి శుభప్రదానకలనా సంభూతసంభావనా
హంభావక్రమణాత్రివిక్రమపదాబ్జాంగుష్ఠవేగావధూ
తాంభోజాతభవాండభాండ బహిరుత్స్యత్త్రీపరాశిస్రవ
ద్గంభీరాంబు ఘుళం ఘుళార్భటులు లెసంగన్ రాఘవుం డిట్లనున్. 16

క. చెవులకుఁ జవులగు హనుమ,త్కవిచంద్రునిపుణ్యకథలు కడువేడుకతో
సవిశేషముగ నీ కిఁక, వివరించెద నెఱిఁగినంత వినుమవి యెల్లన్. 17

చ. రమణిరో! పూర్వచంద్రకళ రాహువు మ్రింగినచో జగంబునం
దమము సమగ్రమానటులు దైత్యుఁడు నిన్ గొనిపోవ నామనం
బమితవియోగబంధురమహాంధతమిస్రనిమగ్నమైనచో
నిమిషము నొక్కచో నిలువనిల్కడ గానక కానలోపలన్. 18

సీ. నిండుపున్నమ రేలఁ బండువెన్నెలపేఁడికార్చిచ్చువెచ్చలఁ గ్రాఁగి క్రాఁగి
చిలుకతేజీరౌతుచెఱకుసింగిణివింటినారిమ్రోఁతలఁ దాల్మి తాఱితాఱి
యలరుపుప్పొడికుమ్ము కెలనఁ జల్లుచుఁ గ్రమ్ముచలువతెమ్మెరదొమ్మి సొలసి సొలసి
చెవులకు ములుకులౌ చిగురుమేపరిపుల్గు జిల్గుపాటలసూటి చెదరి చెదరి
తే. నెగడునిట్టూర్పుసెగలచే నొగిలి నొగిలి, యిరవు దొరయనివిరహాబ్ధి నీఁది యీఁది
పిదప దరి గన్నగతిఁ గనిపింపఁ బాప,దరిగని వసించి యున్నఁ దత్సమయమునను.

సీ. రాకేందుకరనిభబ్రహ్మసూత్రంబుతో మెలిగొన్నమౌక్తికావళులవాఁడు
పసిఁడికెంజిగిపట్టుపంచెపై సరిగంచు మొనయుముప్పేటక్రొమ్ముంజివాఁడు
నవరత్నఖచితకుండలశుభప్రభలతోఁ దళుకెక్కుచెక్కుటద్దములవాఁడు
బాలార్కశోణాస్యలీలతో సరిపోల్పఁదగు కేలిమేలికెందమ్మివాఁడు
తే. పసిమిగ్రోఁచియు ముంగేల మిసిమికంక,ణంబు ధరియించి నిజదేహనవ్యకాంతి
బయలు బంగారు గావించు బ్రహ్మచారి, యొకఁడు మాచెంత! కరుదెంచుచున్నఁ జూచి.

ఉ. సోదరు నంటి యంటి సుగుణోత్తమ! కంటివె యల్లకొండపైఁ
పాదము లూఁది డిగ్గి మదబంధురసింధురలీల నొయ్యనే

యా దెస సుప్రసన్న శుభదృష్టిని జూచుచు వచ్చుచున్న వాఁ
డాదరణీయుఁ డీవటుకులాగ్రణిఁ జూడఁగ వేడు కయ్యెడున్. 21

ఉ. బంగరుపట్టుగోఁచి మనుపచ్చనిముంగయు నొంటిజందెమున్
ముంగయికంకణంబు జిగిమోహనహారము కుండలప్రభా
భంగకపోలముల్ తరుణభానుసమానముఖాంబుజంబు మీ
అంగ వటుక్రియన్ శివుఁడు రాఁడుగదా మనచింత దీర్పఁగన్. 22

తే. శివుఁడె కావలెఁ గాకున్నఁ జిన్నివటుక, పాపనివితాన మనలోనితాప మార్ప
మను మని యకృత్యము సహింప మనవి దెల్ప, వచ్చువాఁ డీశ్వరుండు గావలయునితఁడు.

ఉ. ఉక్తివధూసతీశ్వరుల నొక్కఁడు గాఁ దలఁచున్న నీ శుభ
వ్యక్తియు నీవిరక్తి విభవాద్యనురక్తియు నీమహత్కళా
వ్యక్తముఖాబ్జయుక్తి కలదా? యితనిం గను మాకలాపెఁగాఁ
బ్రాక్తనజన్మపుణ్యపరిపాకవశంబునఁ గాక కల్గునే? 24

ఉ. మచ్చిక కెక్కునిక్కపుకుమారునిచారుశరీరకాంతిచే
నిచ్చటిచెట్టు లన్నియును హేమపువన్నియఁ జెన్ను మీఱెఁ గ
న్నెచ్చటఁ గాన నిట్టిఘను నీతనిఁ జూచినయంత నిచ్చలో
హెచ్చె ముదంబు విచ్చె వెత లేమి విశేషము గల్గనున్నదో! 25

వ. అని పల్కుసమయంబున. 26

ఉ. ఇంగిత మాత్మలో నెఱిఁగి యే ననువాక్యము లాలకించి మ
మ్మం గదియంగ వచ్చి కయి మోడ్చు లలాటమునం బుమర్చి సా
ష్టాంగ మొనర్చి మచ్చరిత మంతయు లక్ష్మణుచే నెఱింగి మా
యంగద వాయు రంగదమృతాక్షరసంగ మొసంగ నిట్లనున్. 27

క. రావించెద సుగ్రీవునిఁ, గావించెద మీకు బంటుగా ననిశంబున్
సేవించెద మీపదములె, భావించెద మిమ్ము స్వామిభావమున నృపా. 28

ఉ. కేసరి కంజనారమణికిం బవమానవరప్రసన్నతం
జేసి జనించినాఁడ నృపశేఖర! నన్ హనుమంతుఁ డండ్రు, ప
ద్మాసనుఁజేరి నాకు గతి యాపతిఁ దెల్పు మటన్న నిమ్మెయిన్
భాసిలుభూషలం గనినభవ్యుఁడె పొమ్మనియెన్ ధ్రువంబుగన్. 29

ఉ. ఆచతురాస్యుఁ డాడినటు లాత్మవిభూషణపాళి నాకు దృ
గ్గోచరమయ్యె హా! మతిలఘుస్థితిఁ బల్కితి సర్వలోకలో

కాచరితక్రియల్ తెలియునంతటిమీ కొకకోతి ముంజియుం
గోఁచియుఁ గంకణంబు గనుఁగొంట విచిత్రమె లోకనాయకా! 30

ఉ. వ్యష్టిసమష్టిభావములయందు నిరంతరసాక్షివై సదా
సృష్టివివర్ధనప్రళయశీతలమాయ విజృంభణక్రియం
జేష్ట లొనర్పఁ గన్గొనెడుచిన్మయమూర్తివి నీవు నేఁడు నా
దృష్టికి గోచరించుట లదృష్టము గాదె? విశిష్టవైభవా! 31

సీ. హృదయాంధకారంబు లెడలె మీముఖచంద్రు దర్శించుమాత్ర సీతాకళత్ర!
బహుపాతకశ్రేణి వాసె నీనామంబు వాకునఁ బలుక నిక్ష్వాకుతిలక!
పరమపావన మయ్యె భవదంఘ్రియుగళంబు కెలన మే నొలయ సాకేతనిలయ!
కామితార్థము లెల్ల ఘటియిల్లె మిముఁ గూర్చి కమనీయగతి డాయఁ గౌసలేయ!
తే. మొగిడె భవపంకజాతము మోడ్పుఁగేలు,మీ కొసంగినయంత లోకైకకాంత!
నెగడ నిత్యోత్సవశ్రీలు నిన్నుఁ గొల్చి, పండ వాయని ప్రేమఁ గోదండరామ! 32

ఆ. అనుచు మ్రొక్కుఁగనుచు నసుచు మనంబున,మనుచు మనుచు వేఁడుకొనుచు నున్న
యతనిభక్తియుక్తి కత్యనురక్తికి, నాత్మ కందళింప ననుజుఁ జూచి. 33

ఉ. ఈకపికుంజరుండు వచియించినమాటలు వింటివే? నవ
వ్యాకరణార్థదీపకము లంచితశబ్దనిగుంభనక్రియా
స్తోకము లన్యథా శ్రుతవిశుద్ధపదాస్పదము ల్మనశ్శ్రీవ
శ్లోకహారంబు లిట్టిగుణసుందరు నెందులనైనఁ గంటిమే? 34

సీ. అమృతంబురుచి మోవి యర్థగంభీరసంపద నాభిసరసి కోమలత మేను
తిన్నఁదనంబుపొందిక మందగమనంబు చాతుర్యములు విలాసక్రమంబు
నుతిసంగతిత్రపాగతి నవోఢారూఢి యరుదైనయపశబ్ద మసదుఁగొను
కనిపించుతేట చక్కనిముద్దులేనవ్వు కనదనర్ఘళితశృంగారఘురము
తే. రక్తపదపల్లవచ్ఛాయ రమ్యరీతి, సరసభావంబు నవలీలజవ్వనంబు
గాఁ జెలంగుహనూమన్ముఖప్రసక్త,వాణి వలపింపదే యెంతవారి నైన? 35

చ. అని కొనియాడుచున్నసమయంబున వాయుజుఁ డేఁగి భానుజుం
గని ఘనశోకవార్ధి కడగానరిసేకుఁ గపీంద్ర! రాఘవుం
డనుదరిదాపు గల్గె నిఁక నాపదలన్నియుఁ దీఱె వేగ ర
మ్మని యిట వచ్చి మీభటున కర్కజుకి దర్శన మియ్యరే యనన్. 36

క. ప్రేమలు నరవానరులకు, నేమించి సఖిత్వ మొసఁగునేర్పున నారా!
యీమహి నఘటనఘటనా,సామర్థ్యము నీకె కలదు సామీరి హరీ! 37

శా. ఈనిర్వ్యాజపరోపకారవిభవం బీనిత్యసత్యవ్రతం
బీనైపుణ్య మనన్యదృష్ట మని నే నెంచంగ లజ్జించుచున్
దా నెంతేఁ దగుభక్తిఁ దోడుకొని చెంతన్ ఋశ్యమూకాద్రిపై
భానుప్రోద్భవుఁ గానిపించె నితఁ డాపద్భేది సామాన్యుఁడే? 38

శా. బంధుస్నేహధురీణుఁ డైనరవిజుం బాటించి వాలిన్ సురా
బంధుశ్రేష్ఠమదాపహారబలసంపచ్ఛాలిఁ దూలించి కి
ష్కింధాపట్టణపట్టబద్ధురునిఁగాఁ జేయింప నేఁ గంటిఁ ఉ
త్సంధానోచితవాగ్విధాననిధియా సామీరి చేకూరుటన్. 39

చ. వినుసుషేణముఖ్యకపివీరుల నిన్ వెదకన్ దినేంద్రనం
దనుఁ డొకకొందఱం బనిచి దక్షిణభూమికి నంగదాదులన్
బనుపఁగ వారిలోఁ గలసి పావనియున్ జతగూడి పోవఁగా
ననిలజ! యిందు రమ్మని ప్రియంబున దగ్గఱఁ బిల్చి పల్కెఠిన్. 40

ఉ. నావిధ మంతయున్ జనకనందనతోఁ వివరించి తొల్తఁ ఉ
జ్జీవన ముద్ధరించి మఱి సీతశుభస్థితి నాకుఁ దెల్పి మ
జ్జీవవిధాయి వై మరలఁ జేయుము తండ్రి! వివాహకార్యలీ
లావిధ సీదయన్ రఘుకులంబు పునర్జననంబుఁ జెందఁగన్. 41

ఉ. అని మణిముద్రికామణి ప్రియత్వ మెసంగ నొసంగ భక్తిఁ గై
కొని శిరసావహించి కనుఁగోనల నుంచి ప్రసాదమయ్య! నేఁ
జని త్రిజగంబులన్ వెదకి జానకిఁ గన్గొని కాని యూరకే
నినుఁ బొడఁగానరా నిదియె నిక్కము స్వామి! యటంచు మ్రొక్కుచున్. 42

చ. బహుమతి మమ్ము వీడుకొని భానుజలక్ష్మణనంద్యమానుఁడై
సహచరవానరప్రవరసంఘముతోఁ జని పర్వతంబులన్
గహనములన్ మహానదుల గ్రామములన్ ఘనపట్టణంబులన్
బహునగరంబులన్ వెమకి భామిని నిన్ గనలేకపోవఁగన్. 43

స్రగ్ధర. రాణించెన్ వ్యాళరాజవ్రజరుచిరఫణారంగరంగన్మణిశ్రీ
శోణాభాయుక్తరంగత్రుతకరకలనాసూచితానేకనాక
స్త్రైణస్తోకస్తనాగ్రస్థలఘుసృణఘృణీసంగగాంగప్రవాహ
శ్రేణీసంశ్లేషలీలాంచితతతగరిమన్ సింధురా జంతఁ జెంతన్. 44

క. ఆకడలినీటి దాఁటఁగ, లే కడలి కపీంద్రు లలవు లెక్కించుకొనన్
జో కడలి జాంబవంతుం, డాకడ లివఁ జూపకున్న యనిలజుఁ బల్కెన్. 45

సీ. ఘనసత్త్వసత్త్వరక్రమనిరూఢిఁ జెలంగి కవిసక్తజీవనఖ్యాతిఁ బొంగి
యవనిభృద్వరకుమారాశ్రయత్వముఁ గాంచి లలితప్రవాళలీలలు ధరించి
బహువాహినీగతిప్రాభవస్థితి మించి పరమగంభీరసంపద వహించి
బాడబస్ఫురణ రూపమునందు వెలయించి పుణ్యజనప్రాప్తిపొలుపు తెంచి
తే. యనిలతనయ! సముద్రుండ వైనఁజుము
దుస్తరుఁడ నంచునో ప్రేమయో ద్రోణగిరినాఁడు
ప్రతిఘటించుసముద్రుండు భంగమొంద
నిస్తరించి భవత్కీర్తి విస్తరింపు. 46

మ. అన నుప్పొంగి మరుత్సుతుండు కపులారా? దుస్తరంబైన తో
యనిధిం దాఁటెద లంక మీఱెదఁ బ్రాణప్రాయంబుగా జానకిం
గని వే వచ్చెదఁ గానకున్న జలధుల్ గాలింతు భూలోక మె
ల్లను దూలింతు నుదప్రకాండ మిల వ్రాలన్ వంతు నాకాశమున్. 47

వ. అని పలికి. 48

శా. బాహాస్ఫాలన మాచరించి నిజరూపం బుద్ధతిం బెంచి కా
లాహీశానవిశాలవాలలత మస్తాగ్రంబు హత్తించి తే
జోహంకారత మించి వార్ధిపయిఁ జూపానించి తార్క్ష్యానిలో
త్సాహశ్రీల రమించి రాము మదిలో ధ్యానించి హృష్టాత్ముఁడై. 49

లయగ్రాహి.—
అక్కడిసమీపగిరి యెక్కి శిఖరాగ్రధరిఁ
ద్రొక్కి తదుపగ్రశిలచక్కి కరముల్ రెం
డక్కరణి నూఁదికొని చక్కఁగ సురారిపురి
దిక్కు స్థిరదృష్టిఁ గని మిక్కుటపువేడ్కన్
డెక్కు మనభీతి యిఁకఁ జిక్కు దశకంధరుఁడు
స్రుక్కు దనుజాన్వయము నిక్కమని వేల్పుల్
దిక్కులఁ బ్రసూనముల ప్రక్కలొలయింప వడి
నెక్కొనఁగఁ బావని చివుక్కునను దాఁటెన్

మ. లవణద్వీపవతీశ్వరోత్తరణవేళాలోలవాలోల్లల
త్పవనప్రోద్ధతి భూపరాగము జగత్ప్రాణాత్మజుం గూడి పో
వ విలోకింపఁగ నొప్పెఁ గూఁతుఁ గనఁగా వాంఛించి భూదేవి వా
యుపుత్రుం డటు పోవ వెంటఁ జన నుద్యోగించెనో! నా దివిన్. 51

మ. హృతబాలార్కుఁడు మెట్టగ్రుంగి యెగయన్ హీనస్థితిం జేలి ప
ర్వతముల్ దూలముకన్నఁ జుల్కఁదనమున్ బ్రాపించి భగ్నంబులై
క్షితిపై వ్రాలె ధృతిం ధరించి నెలవుం గేడించి బైనొందుని
ర్గతు లెందుం బడిపోవ కాత్మగతధైర్యం బూనఁగా నేర్తురే? 52

ఉ. మాయవనిం జూడఁ జనుమారుతికిన్ ఫలకోటిఁ దృప్తిగాఁ
జేయుద మీ ప్రయాణమున జేరువనే చని యంచు వెంబడిన్
బోయి దశాస్యునిం దలఁచి పోవ భయంపడి జాఱెనో యనన్
వాయుజుమై వెసన్ బెరఁగ వాయుగతిన్ జని కూలె సాలముల్. 53

మ. హనుమద్వరుపసింహగర్జనలచే నచ్చోటికొండల్ ప్రతి
ధ్వను లిచ్చెన్ సురవారా! మీకు భయముల్ వల్దింక నిశ్శంక భూ
తనయం జూడ దశాస్యగర్వ మడఁపన్ దానేఁగుచున్నాఁడు పా
వని యం చున్నతిఁ జాటుచున్నవో! యనన్ వాగప్రమేయోద్ధతిన్. 54

ఉ. ఆలవణాబ్ధినీరు పవనాత్మజుమైవడిఁ బాయ సప్తపా
తాళములుం గనంబడియెఁ దద్దశకంఠుఁడు నాగబాలికా
జాలముతో స్వరత్నములు సర్వము గొంపు రవచ్ఛలంబునన్
బోలఁగఁ దెల్పి లోఁ గలుగుపోడిమి వారిధి చూపెనో యనన్. 55

మ. అఖిలాశ్చర్యకరప్రభావు నతఁ డత్యాసక్తి లంకాపురో
న్ముఖుఁడై పోవ జగద్ధితార్థ మితఁ డెంతో దూర మిట్లేఁగెడున్
సుఖయానంబు వహింపఁ జేయఁదగునంచున్ వార్ధి మైనాకుఁ డన్
శిఖరిం బంచిన నాతఁ డడ్డముగ రాఁ జింతించి చిత్తంబునన్. 56

శా. అక్షీణోద్ధతి రామకార్యఘటనాహంకారియై పోవఁగా
రక్షోమాయఁ బ్రయాణవిఘ్నమునకై రాఁబోలు నినిన్ ధృణిన్
శిక్షింపం దగు నంచుఁ గాంచనగిరిశ్రీ మించుమైమించుతో
నాక్షేపించి మరుత్కుమారుఁడు శిఖర్యభ్యర్థు దాఁకెన్ వెసన్. 57

ఉ. మించులమించుపైటువడు మేటిగుణాలవజీరు చేతి నూ
అంచులకత్తిపెట్టెయుఁగనట్టి మహాగిరిపట్టి యంతకున్
మించిన గాడ్పుచూలి బలుమే నొరయన్ ధృతి దూలి యంతలో
నించుక దేఱి క్రమ్మఱఁ గపీంద్రునిఁ జూచి మనుష్యుఁడై యనున్. 58

మ. కపిలోకేశ్వర! సర్వలోకహితసత్కార్యార్థివై పోవునీ
కపకారం బొనరింప రా నుదధి నీయాత్రాశ్రమం బార్ప న

న్నిపు డంపెన్ బహుకందమూలములచేఁ దృప్తుండవై మార్గసం
గపరిశ్రాంతి దొలంగి పొమ్మనుచుఁ బల్కెన్ వాయుజుం డిట్లనున్. 59

క. ఆకడ గని వచ్చెదనే, నాకుం దగ నేల? విడియ నడిసంద్రములో
నాకుం దగవే యని మై,నాకుం దగ నిల్పి పవననందనుఁ డవలన్. 60

మ. స్వరధీశుల్ స్వపరాక్రమక్రమపరీక్షాబుద్ధిమైఁ బంప నం
బరవీథిం దనకంటె దీర్ఘ మగురూపం బూనఁగాఁ బూనఁగా
సురసాగర్భము సూక్ష్మరూపమున నచ్చోఁ జొచ్చి వేవచ్చి కే
సరిపుత్రుండుదరంబు వెల్వడియె నంచద్బాలభానుప్రభన్. 61

క. ఆగ్రహమున గ్రాహగ్రహ,నిగ్రహ మొనరించి తోయనిధి దాఁటి సువే
లగ్రావాగ్ర్యాగ్రము,సగ్రజవారూఢి నెక్కె యనిలజుఁ డలరెన్. 62

శా. ప్రత్యూహప్రచయం బడంచి ప్రకృతిప్రాథక్ష్వ మోడించి సం
సృత్యంభోధిఁ దరించి గట్టు గని వాసిం జెందుయోగీంద్రునా
న్నత్యం బొంది తదంతికంబున ధరానాకంబొ! నా మీఱునా
దిత్యద్వేషిపురంబుఁ దంబు హనుమద్దేవుండు వీక్షింపఁగన్. 63

సూర్యాస్తమయవర్ణనము.

చ. రిపుపరిభేదనంబు సపరించి ప్రతాపము మించఁగా ననం
తపథమునందుఁ ద్రిమ్మరి పదంపడి రక్తి బయల్పడంగ మో
హపుసతిఁ జేరుకాంతునిక్రియన్ నునుఁగెంపు నడంపుఁగెంపుతో
నపరదిశాంగనం గదిసె నర్కుఁడు తీవ్రత మాని యయ్యెడన్. 64

మ. చరమక్ష్మాధరగైరికప్రభల నాచ్ఛాదించి వైయచ్చరాం
బురుహాక్షీమణిహైమకంకణఘృణిస్ఫూర్తిన్ విడంబించి సా
గరరాట్తుంగతరంగవిద్రుమలతాకాంతిం బ్రదీపించె న
జ్జరఠార్కద్యుతి శోణమృత్కలన నాశాకుడ్యభాగంబులన్. 65

చ. ఉదయధరాధరాగ్రమున నుండియు నస్తముఁ జెందఁ దాను'ము
ప్పదిగడియల్ ప్రయాసపడుపద్ధతి నొక్కక్షణంబులోపలం
బదములు నిల్పినట్టిహనుమంతుఁడు చూడఁగ నెట్టు నిల్వఁబో
యెద ననుసిగ్గుచేబలె దినేంద్రుఁడు పశ్చిమవార్ధిఁ గ్రుంకినన్. 66

చ. తడవుగ నెంతయేని వడి దవ్వుఁ జరించుటఁజేసి మిత్రుఁ డ
బ్బడలిక దీర్పఁ జేరుటను బశ్చిమదిక్పతినిల్పు వేడుకన్

విడిచి ఘటించి చుట్టు నొదవించిన కొక్కుపుటింద్రగోపపుం
బెడఁగుసరాతిరీతిఁ గనిపించెను దద్దిశ సాంధ్యరాగముల్. 67

సీ. సంచరద్యామినీచరవీరఘోరాంగముల మషిచ్ఛాయతో ముచ్చటాడి
సంకేతపదసమాశ్రయపాంసులాసిలచేల కాంతులతోడఁ జెలిమి చేసి
వికసితేందీవరప్రకరచంచద్దళప్రత్యగ్రరుచులపై బారు దీఱి
గిరిగుహానిర్గచ్ఛదురుమత్తకరిఘటాచటులదేహశ్రీల సంస్పృశించి

తే. నయనయుగళసమున్మీలనంబువలనఁ, బ్రాణిగతి కప్రయోజనభావమగను
సూదిమొనకైన భేదింపఁ జోటొసఁగని, గాఢతిమిరంబు దిక్కుటంగముల నిండె.

తే. అభ్రఫలకంబు సకలశబ్దాదిదేవ, తానహాం బవుటన్ సమయాఖ్యవిప్రుఁ
దర్చనావేళఁ జిలికింప నమరుచంద, నంపుఁజిమురుపలన నుడుల్ సొంపు మీఱె. 69

చ. అలవిధి పేరియొజ్జలు వియత్ఫలకంబునఁ గాలబాలుకే
లలవడఁ జేయఁబూని వలయంబుగఁ జుట్టిన వానిలోపలం
బలుమఱు దిద్దఁగా మొదటిబా గఱి యంతయు నిండికొన్నసు
న్నలో యివి నాఁగఁ దారలు గనంబడియెన్ బలుబాతు లేర్పడన్. 70

చ. తనరుచి దిక్కుటుంగములఁ దార్కొను చీఁకటిఁ ద్రోయఁబోక చం
కనదురురత్నకుండలయుగప్రభ లంబర మొందనీక య
ప్పెనుతిమిరంబుపెం పడర భీషణవేషము దాఁచి కొంచెమై
హనుమ యవిద్యవంక నసద్దైనములుండెడునాత్మ నాఁ దగెన్. 71

క. నెలవునఁ బెన్నిధి దొరయం, దలఁచినజనుఁ డితరజనులదండడి జడియన్
వలసినగతి నినుఁ గనుఁగొన, నలపురిసందడి యడంగ ననిలజుఁ డెంచెన్. 72

క. తఱి యెంచి పొంచి లంకా, పురియంతయుఁ గాంచి నిన్నుఁ బొడఁ గని పిదపన్
మెఱసినయనిలజుబల మీ, వెఱిఁగిన దే యనుచు రాముఁ డింతికిఁ దెలిపెన్. 73

ఆంజనేయుని సీతాసందర్శనాదివృత్తాంతము.

క. అనిన నరుంధతి పెనిమిటిఁ, గని గౌతమసూతి పరమకరుణాకరపా
వని లంక వెదకి జానకిఁ, గనిచేసినబలిమిఁ దెలుపఁగాఁ దగు నన్నన్. 74

తే. ఆవసిష్ఠుండు పలికె న ట్లాంజనేయుఁ, డసురపురి డాసి యసమసాహసవిలాస
భాసమానస్వభావుఁడై ప్రతిభటాళి, కలకలము వాయునందాఁకఁ గాచి యున్న.

సీ. కోలాహలధ్వనుల్ కొంచెమై యటమీఁదఁ గోటవాకిటివారిగుఱుక లెచ్చెఁ
గటువార్త లెడలి యంతట దైత్యకాంతల కలువరింతలు వింత వెలువరించె

సరసోక్తు లుడిగి విశ్రాంతిమై నట కూరు కొలయు దంపతులయూర్పులు సెలఁగ
సకలేంద్రియోవ్యృత్తి సడలి విస్మృటఁ బౌరజనులరూపుల వివశత్వ మొంద

తే. నట్టిసమయాన గజసమయాన నరయఁ, దత్తణంబున నుత్తరద్వారమునను
జొచ్చి చనుచోట నెడ సొచ్చి వచ్చులంక, బింకమడఁగించి సమీరి పెంపుమీఱి.

క. సాలముల సాలసాలర, సాలముల నిరుద్ధసురఖచరబాలనికా
పాలికలకేళికాగృహ, పాళికల లతాంగి వెదకి పావని యవలన్. 77

వ. పరుల కదృశ్యుఁడై యసురభర్తవిలాసగృహంబు చూచి త
త్పరిసరభూమి రమ్యమణిభర్మవినిర్మితనర్మహర్మ్యముం
దొరసి తదూర్ధ్వముం బరసి తోయరుహాననఁ గాన లేక వా
నరపతి కొంత చింతిలి మనంబున నిట్లని యెంచె వెండియున్. 78

ఉ. ఏలిక దొడ్డవాఁడ వని యెల్లకపుల్ విన సన్నుతించినన్
వాలికతోఁక పెంచుకొని వచ్చితి నిక్కము చూచి వచ్చెదన్
బాలిక నంచు నాప్రతిన భంగము గా సతిఁ గాన నన్విష
జ్వాలికవంటివార్త యిఁక స్వామికి నే మని విన్నవింపుదున్. 79

సీ. క్రిందుమీఁదై యొడ్డగిలఁ జుల్కఁగాఁ గేలఁ గబళింతునో! యజాండకర్పరముల
ఫణి ఘోణి ముదికచ్ఛపమువీఁపుఁ బ్రాపింప నడఁగఁద్రొక్కుదునో! హేమాచలంబుఁ
బూలపోఁడిక వాలలీల జల్లున నేల రాలఁజేయుదునో! తారావ్రజంబుఁ
దొండముల్ దునిఁగి వేదండముల్ గీఁపెట్ట నొక్కచో వైతునో! దిక్కు లెల్ల.

తే. నింత చేసిన బ్రహ్మరుద్రేంద్రవహ్ని
ముఖ్యదివిజాధినాయకుల్ ముదిత యున్న
నెలవు చూపెద రని యెంచి యలుకఁ బెంచి
హర్మ్యశిఖరాగ్ర మెక్కి యయ్యగ్రభూమి. 80

ఉ. అక్షయపుణ్యశాలి మరుదాత్మజుఁ డయ్యెడఁ గాంచె శింశుపా
వృక్షము స్వప్రసూనపరివేష్టితకాంత్యరుణీకృతక్షపా
ధ్యక్షము ప్రత్యహస్స్ఫురదుదగ్రలతాగ్రనిరుద్ధభానుచ
క్రాక్షము నంధకారసృజనార్హదళాకలితాంతరిక్షమున్. 81

ఉ. ఆయవనీజ మిట్లు గని యచ్చట సీతఁ గనం దలంచి హ
ర్మ్యాయతనంబు డిగ్గి మరుదాహతతద్గతకేతుఘంటికల్
మ్రోయుటలొప్పె సీత యిదె ముందరిసాలముక్రిందఁ జూడు పో
వోయి కుమార! యంచు సెన రూని సమీరుఁడు తెల్పెనో యనన్. 82

పంచచామరము. అపారదోఃప్రతాపశాలి యక్కపీశ్వరుండు శిం
శుపారసారుహాగ్ర మెక్కి సూక్ష్మకాయుఁడై తదీ
యపాదభూమి హైమవేదికాంతరస్థలంబునన్
క్షపాచరాంగనాగణంబుఁ గాంచి వారిలోపలన్. 83

ఉ. ధారుణి మైపరాగమువిధంబున లోచనబాష్పవైఖరిన్
నీరము విప్రయోగశిఖినీటునఁ దేజము వేఁడియూరుపై
మారుతమున్ మనోరథసమగ్రత వ్యోమము గొల్వఁగా గ
త్కారణలీలఁ దెల్పెడునొ కానొ కమానిని గానిపించినన్. 84

ఉ. ఆమహనీయధామ "దురితాపహనామ! సమగ్రభోగసు
త్రామ! ద్విషద్విరామ! రఘురామ! పరామరిసింప వేమియున్
నామొఱ యేలొకో విన వనాథశరణ్య! నృపాగ్రగణ్య; నా
స్వామి;" యటంచుఁ దేరొక్కనఁగ జానకి యానని నిశ్చితాత్ముఁడై. 85

ఉ. పట్టణ మంతయున్ వెదకి భాగ్యవశంబునఁ జూడఁగంటి నే
నిట్టియెడన్ లతాంగి నని యిచ్చఁ గపీశ్వరుఁ డుబ్బి యంతలో
బిట్టడ లూని కాంత దురపిల్లఁగ "హా! రఘురాము మోహపుం
బట్టపుదేవి కిట్టివెత పాటిలెనే!" యని సాశ్రునేత్రుఁడై. 86

శా. భర్త న్నమ్మఁగఁ బల్కినట్లు సతి చూపట్టన్ ముదం బెచ్చఁ గాం
తార్తత్వంబున వెచ్చె నెమ్మది "సుఖస్యానంతరం దుఃఖ" మన్
వార్తార్థంబు మదర్థ మయ్యె మిథిలానాథాత్మజాతార్థమై
స్ఫూర్తిం జెందదొకో తదన్యపదసంబోధంబు శోధింపఁగన్. 87

శా. శార్దూలీగణవేష్ట్యమానహరిణిం జంచత్కరిణ్యాళిస
మ్మర్దాంభోజినిఁబోలె రాక్షసవధూమధ్యంబునం గుందుచున్
దుర్దాంతవ్యథఁ జెందుచున్నసతి నేత్రోవన్ విచారింతు మ
న్నిర్దోషప్రియభాష లెప్పుడిఁక విన్కిం జేతు నంచున్నెడన్. 88

శా. దోషాటాన్వయచక్రవర్తి మదనార్తుండై ధరాపుత్రి దు
ర్భాషామార్గణపఙ్క్తి నొంప నతనిన్ భంజింప నుంకించి త
ద్రోషజ్వాలిక శేముషీజలముచేఁ దూలించి లేఖర్షభ
ద్వేషస్త్రీ త్రిజటాఖ్య చెప్పినకలన్ విభ్రాంతి నిద్రింపఁగన్. 89

క. సమయము గని కారుణ్యర,సమయుహృదయుఁ డగుట శాఖాశాఖలు డిగి భూ
రమణీజాతకు సీతకుఁ, బ్రమదమునఁ నమస్కరించి పావని పల్కెన్. 90

ఉ. రామునిబంట మారుతవరంబున నంజనగర్భశుక్తికన్
మామకజన్మ మంబ హనుమంతుఁ డనం దగువాఁడ స్వామి మీ
సేమ మెఱింగి రమ్మనియెఁ జిత్తములోఁ నను నమ్మరేని యా
రామునిముద్రికామణిఁ దిరంబుగఁ గన్గొనుఁ డంచు నిచ్చినన్. 91

సీ. అంగుళీయక మంది కెంగేలఁ గొనినంత రమణిమైఁ బులకాంకురంబు లెనసె
రత్నముద్రిక సాదరమునఁ గన్గొనినంతఁ గలికి కానందాశ్రుకణము లురిలె
నూర్మికామణి చెక్కు లొరయించుకొనినంతఁ గాంతదేహం బంత కంపమొందె
నుంగరం బొకయింత యురముఁ జేర్చినయంత నింతి బాహ్యాభ్యంతరేచ్ఛ మఱచెఁ

తే. జెలువుఁ డంటినఁ గనుగొన్నఁ జెక్కులమిన, నక్కుఁ జేర్చిన నేసుఖం బావహిల్లు
నాసుఖము ముద్రికాయుక్తినైన వాయు,జునకుఁ బ్రత్యుపకృతి చేయసుదతి మఱచె.

చ. జనకజ యీగతిన్ విభునిసన్నిధిఁ జెందినభంగి నుంగరం
బున ముదమంది తన్ దెలిసి ముందర బ్రాంజలి యైనయంజనా
తనయునిఁ గాంచి నీదయఁ గదా! జగదాదరణీయరామభూ
జనవరభద్రముద్రిక ప్రసన్నతఁ జేకుఱె నాకుఁ బావనీ! 9.

చ. రమణుఁ డొసంగె నుంగరము రామ! కనుంగొను మన్నమాత్రమే
ను మఱి సొక్కి యొక్కటఁ గనుంగొనుచుండితిఁ గాని తత్ప్రమో
దమునకు నాదికారణ మితం డని నిన్గనసైతి నెచ్చటన్
బ్రమద లెఱుంగ నేర్తురె? కృపాళు రొనర్చిన మేలు మారుతీ! 94

శా. లోకుల్ ప్రాణమె ముఖ్యవస్తు వని యాలోకింతు రా ప్రాణమే
నాకు న్నిల్పితి నీకు దీవన వినా నాచేతఁ గా దొండు స
త్యాకల్పంబుగ వృద్ధిఁ బొందు మిఁక నీవాకల్పపర్యంతమున్
గాకుత్స్థాన్వయరక్షణ(?)ఘృణాగణ్యప్రభావోదయా! 95

క. నా విని పావని త్రిభువన,పావనిఁ గని బంటు నేల ప్రణుతింపంగాఁ?
బోవలయు మీశిరోమణి, దేవీ! దయసేయుఁ డన క్షితిజ యిట్లనియెన్. 96

శా. ఆకారం బెఱిఁగించుప్రజ్ఞ జనులం దట్లొట సీప్రజ్ఞ కే
కాకారం బయి యుండ దీయొడలు సత్యంబైన నీరూపమున్
నాకుం జూపక రత్న మే నొసఁగనన్న న్నట్ల కానిమ్మటం
చాకారుణ్యపయోధి దివ్యతనులీలాశాపథారోధి యై. 97

సీ. తెలిచాయబలుసామితలపూవుచెలిగంపుచిఱుగజ్జె లడుగుఁదామరల వఱలఁ
బుడమిమోఫరి పాఁపపడగగుంపులసొంపు విడిపింపుమై పెంపు వెఱపు నెఱప

వినుమానికముచాలు గొనఁజాలుతనడాలు నలుదెస మిసమిసల్ గలయ వెలయఁ
దెఱగంటిదొరవింటినెఱివంటి తెఱఁగంటి సరి గెంటినిడుతోఁక చదలఁ బొదల.
తే. మేలిజందెమ్ము కెమ్మోము కేలిమోడ్పుఁ, బసిఁడిముంజియుఁ గ్రొంబట్టుమిసిమి దేర
హనుమ మున్నీటిమొలనూలియన్నచూలి, కన్నుఁగవ కచ్చెరువు గాఁగఁ గానిపించె.
క. ఇప్పగిది గాడ్పుఁగొమరుని, గొప్పశరీరంబు చూచి కోమలి మదిలో
నప్పు డరు దింపు వెఱపును, ముప్పిరిగొనఁ గన్నుదోయి మోడ్చునఁ బలికెన్. 99
మ. విపులాకారుఁడ వై జగత్త్రితయ మావేశించు సర్వాత్ము నిన్
గపిసామాన్యునిఁ గాఁ దలంచితిని జక్కం జూడఁగా శక్యమే?
చపలాలోకల మైనమాదృశలకున్ జాలున్ భయం బయ్యెడున్
గృప నీయెప్పటిసూక్ష్మరూపమునఁ బుత్త్ర! నిల్వవే వేఁడెదన్. 100
క. ఆపాథోనిధిఁ గడచిన, కైపున నాదుఃఖవార్ధి కడగాంచుటకై
నాపాలిభాగ్యమే నీ,రూపంబు వహించె నో మరుత్ప్రియతనయా! 101
క. అని యనితరహితఫణితిన్, వినుతింపఁగ నేధమానవిఘ మడఁచి మునుం
గనిపించినటుల నిలిచిన, యనిలజునకు మఱి యొసంగి యవనిజ పలికెన్. 102
క. వసుధేశుఁ బాసి పదినెల, లసువులఁ బట్టితి భరింప నతిభర మింకన్
మసలిన నసురేంద్రుఁడు నా,కసుర(?)నని హనుమ! యనుమా విభుతోన్. 103
సీ. ననుఁ బ్రధానంబుగాఁగొనుటచేఁ దన కీశ్వరత హెచ్చె ననెడు గారవపుమాట
నేను గల్గకయున్నఁ దా నేవిలాసంబుఁ బొరయఁబో ననెడి యబ్బురపుమాట
క్షణము నన్ బాసిన జగ మంత శూన్యమే యొకఁడు గన్పడ దన్ననింపుమాట
సిగుణావళిఁ గుండునే యిట్టి దని నాఁడు సన్నుతింపఁగ నన్నచనువుమాట
తే. ప్రేమ మున్నాడి మున్నాడి పెంపు సేయు, టెఱుఁగఁడే సర్వసాక్షి దానిపుడు పేక్ష
యేల గావించెనని మాఱి యేను దూఱి, పలికినా నని వివరింపు భర్తకనిన. 104
ఉ. తెమ్మెరమాలి మ్రొక్కి జగతీపతికిన్ భవదుక్తు లెల్ల ని
క్కమ్ముగ విన్నవించెద నికన్ వెత చెందకు నీముపశ్రుప
క్షమ్ము నకాదిగర్జయగు రామధనుర్గుణఘోషణంబు మా
యమ్మ! నిజమ్ము నమ్ము మని యాయమ వీడ్కొని వేడ్క మీఱఁగన్. 105
మ. సుమనోగంధవివర్ధనస్థితి ద్విజస్తోమధ్వనిప్రాప్తి ది
క్ప్రమదప్రస్ఫుటతం బ్రశాంతకలనాభంగిం బలాశిత్వముం
దమయందుం గనిపించె వీనిఁ దొలుతన్ దండింతు నన్నట్టు ల
త్యమితోద్వృత్తిఁ బెకల్చె వాయుజుఁ డశోకానోకహానీకమున్. 106

వ. మఱియును. 107

స్రగ్ధర.—

కూల్చెన్ శాఖోపశాఖల్ కుసుమవిసరముల్ కుట్మలంబుల్ దళంబుల్
వ్రాల్చెన్ రాల్చెన్ ఫలంబుల్ వనచరఖచరస్వామి తద్రక్షకాళిన్
గెల్చెన్ గుండెల్ పగిల్చెన్ గిలకిలనగుచున్ గింకరశ్రేణిమేనుల్
దోల్చెన్ రక్తాంబుధారోద్ధురత మకరికాతోరణారూఢిఁ బోల్చెన్. 108

తే. సకలబలహేతుభూతపంచకముకడిమి, జార్చి సప్తప్రధానాత్మజవ్యసనము
లడఁచి విఖ్యాతాత్ముఁడై సుస్థిరాత్మయోగ,మతిశయిల సంతసిల్లె నయ్యతివిభుండు.

మ. పితృశోకాపనయార్థి రావణి జగద్భీమస్వయంభూశరం
బతిగర్వంబున వైవఁ దచ్ఛరముఁ బ్రోయం జాలియున్ ధాతృదే
వత నీక్షించియుఁ రావణస్థితి గనన్ వాంఛించియున్ ధీరుఁడై
హుతభుజ్మిత్రసుతుండు కట్టువడిన ట్లుండెన్ విలాసంబునన్. 110

మ. అసమబ్రహ్మశరోగ్రతాగ్రసనలీలాగాత్రుఁ డగ్గంధవా
హసుతుం డిగ్గతి నున్న ఘోరభవపాశాయాసవిధ్వంసన
వ్యసనుం డిప్పిరిత్రాళ్ల నిల్వఁ డనిపో కమ్మేఘనాదుండు పా
శసమావేశితుఁ జేసెఁ దామసమతుల్ సర్వంబుఁ జింతింతురే. 111

మ. దివిషద్ద్రోహి మహోగ్రపాశములు సంధింపంగ బంధింపఁగా
వివశుండుంబలె నూరకుండె గుహనావిశ్రాంతలీలన్ గపి
ప్రవరుం డయ్యెడఁ గొంచుఁబోయి జనకాభ్యాశంబునం దుంచ దా
నవమూర్ధన్యుఁ డమర్షడంతురితదంతధ్వానుఁడై యిట్లనున్. 112

శా. ఆశక్రాదులకున్ బ్రయాసమగులంకావాసమున్ జొచ్చి నన్
లేశంబుం గయికోక కేళివనపాళిం గూల్చి రక్షచ్ఛటా
నాశం బక్షహృతిన్ ఘటించినమదోన్మత్తుండ వెవ్వాఁడ వో
రీ శాఖామృగ! యెవ్వ రంపి రిట వారిం జెప్పరా నావుడున్. 113

చ. ఉరవుగఁ జుట్ట చుట్టుకొనియున్న మహాఫణి నాఁగఁ జుట్టునుం
బరివృతవాలవల్లి దగఁ బాలసముద్రములీల దత్సభాం
తరశశికాంతవేది జిగి దాల్ప నెదన్ ధృతిలక్ష్మి హెచ్చఁగా
హరి పలికెన్ బ్రకర్షసమయాబ్దబృహద్రవగర్భితార్భటిన్. 114

శా. స్వామిద్రోహి! దశాస్య! యోరి! వినురా సాక్షాద్రమాధ్యక్షుఁ డా
రామక్ష్మాపతిబంట వాయుజుఁడఁ దద్రాకేందుబింబాననా

క్షేమం బొరయ వచ్చి యిచ్చట లతాంగిం జూచి యస్మద్భుజా
సామర్థ్యంబొకయింత నీకుఁ గనిపించం జేసితిన్ బోవుచున్. 115

ఉ. నావినుతప్రతాపకలనం గలనం జలనంబు నొంద కిం
దేవడిబంటు నిల్చుఁ? దగదీపగ గిఱుఁగ దీనతోఁషు నీ
తావిభుఁ జేరి మీఱవలదా? కలదా? యిలఁ దాదృగర్థ మో
రావణ! నాదుబుద్ధి వినరా కనరాకనురా శుభస్థితుల్. 116

క. కైలాసశైలచలనా,ఖీలభవద్భుజవిలాసభేదనలీలా
లోలగిరీశశరాసవి,భాళన కవనీజ నొసఁగి బ్రతుకుము టన్నన్. 117

ఉ. ఆహనుమంతుమాటల దురాగ్రహుఁడై దశకంఠుఁ డుద్ధతా
జ్యాహుతివర్ధమానదహనాకృతి దగ్గఱివారిఁ జూచి తా
ద్రోహ మొనర్చియున్ వెఱక త్రుళ్లెడునివ్వడక్రోఁతి వీనిమీ
రాహుతి సల్పుఁ డన్న విని యన్నకు మ్రొక్కి విభీషణుం డనున్. 118

చ. అలయక స్వామికార్యపరులై పఱతెంచినవార లెన్నిభం
గుల నయినన్ వెసంగుపలుకుల్ పచరింపుదు రవ్విధంబు దూ
తలకు స్వభావ మిం దలుగ ధర్మముగా దటులైనఁ జిత్తముం
దలఁక శమింపదేని తగిన ట్లొకదండన కానతిం డనన్. 119

క. ఈయదవిద్రిష్టరిం గొని,పోయివెసం దోఁక గాల్చి పోనిం డని దై
తేయాగ్రణి సెలవిచ్చిన, నాయనఁ గని దైత్యు లత్యుదాత్తస్ఫూర్తిన్. 120

క. పట్టిరి పవనజు మోఁకులఁ, గట్టిరి తైలార్ద్రపటనికాయము తోఁకన్
జుట్టిరి బెట్టుగ మంటలు,వెట్టిరి రాక్షసులు లోకభీకరభంగిన్. 121

శా. రక్షోవంశవినాశహేతుభృతిజాగ్రద్ధూమకేతుస్థితిన్
వీక్షింపన్ శిఖిభీమలూమలతతో వీరచ్ఛటాఢ్యత్వుఁడ
య్యక్షారాతి చరించుటల్ విని తనున్ బ్రార్థించుసీతావయో
జాక్షిప్రార్థనఁ జల్లనై యపుడు స్వాహాభర్త తోడ్పాటయున్. 122

సీ. సుర లుపద్రష్ట లుద్ధురసింహనాదంబు శ్రుతిసూత్రనికరంబు దితిజకులము
పశుకోటి గృహదారుపటల మింధనరాజి కోపవహ్ని మహాప్రతాపవహ్ని
లాంగూలవహ్ని గూడంగ వహ్నిత్రయప్రజ్జ్వలజ్వాలికాపాళి లంకఁ
బూర్ణాహుతిగ రామభూమీశ్వరార్పణబుద్ధిమైఁ గావించి పోలఁతి గాంచి

తే. సౌఖ్యవారిధి నవభృథస్నాత యగుచు,నాహవకళావిశారదుఁ డపుడ మరలి
కడలి లంఘించి యవ్వలికడ వసించు, వానరుల కున్ముఖతఁ జెందివచ్చునపుడు. 123

ఉ. అంబుధరధ్వనిన్ శిఖిచయంబన మారుతిసింహగర్జన
జ్జాంబవదాదు లుబ్బి సతిజాడ గనుంగొను టెంచి హర్ష బా
ష్పాంబునదీవధూటికల నంబుధిడం బడఁగించి విక్రమా
డంబరు లక్కసూతివని డగ్గఱి దుండగముల్ ఘటింపఁగన్. 124

క. దధిముఖుచే రవిసుతుఁ డవ్విధ మెఱిఁగి హసుఁ గినుక గనక వెసఁ బిలిపింపన్
గుహరచరుల్ చని సుగుణాంబుధి రఘుపతిఁ గాంచి రనిలపుత్రుం డంతన్. 125

సీ. అవికారలీలఁ గేల్గవ నిటలతటంబు గదియించి నృప! కంటిఁ గలువకంటిఁ
దగుపు క్రిందవసించి స్థిరదృష్టి వహియించి యుపవాసములఁ జిక్కియొఱపు దక్కి
నెఱికురుల్ జడగట్టి తెరలుచూరుపు వట్టి భావంబు నినుఁ జేర్చి బాధ కోర్చి
నీనామమె జపంబుగా నుగ్రపుఁదపంబు గావించునటు లున్నగతిఁ గన్నఁ
తే. గందకున్నె? మనం బశోకవనరాశి, డాసియును శోకవనరాశి గాసిఁ జెందు
చున్నయన్నాతి కీవు ప్రసన్నుఁడవెకఁ, గాక మదిగాఁక యేజోకఁ గడపఁగలదు?

క. అని తెలిపి తానుదధిదాఁటినగతి మొదలుకొని యట ఘటించినపని సూ
చన చేసి జీవమణి యిచ్చినగతి సతిగత్న మొసఁగ శ్రీరఘుపతియున్. 127

మ. అది గన్నన్ మదినున్నతాప మెడఁబాయన్ జేయఁ గన్నట్టు లిం
పొదవం బావనిఁజూచి యీయనితరోద్యోగప్రతాపక్రియా
సముపాయస్థితు లెందునుంగలవె? యస్మద్వంశసంరక్షణం
బు దయంజేయనె నీశుభోదయము గాఁబోలుం గపిగ్రామణీ! 128

మ. శ్వసనోదగ్రజవోగ్రధాటిఁ బటిసీచక్రేశ్వరుం దాఁటిపో
వసమే? దాఁటినచో సుపర్వభయదస్వైరప్రచారాఢ్యుఁ డా
యసురగ్రామణివీడు చూడఁ దరమే? యట్లైన నీరీతిశౌ
ర్యసముద్రేకతఁ జొచ్చి శత్రుహృతి సేయంగూడునే? పావనీ! 129

మ. పవనుండున్ గరుడుండు దుర్భరగతిన్ బారావరోల్లంఘన
ప్రవణప్రక్రము లింతె గానిపని దీర్పన్ లేరు వారుండనీ
యవలంబోయినరుద్రుఁ డైన మరలన్ ప్రాణాన రానోపునే?
జవముం దేజము మించ నీకిటు ఘటించం జెల్లెఁగా కెల్లెడన్. 130

మ. కృతకృత్యుండవు నీప్రతాపజవకీర్తిస్ఫూర్తిఁ గీర్తింపఁగాఁ
జతురాస్యుండును నోపఁ డన్యజనతాసాధ్యక్రియల్ నీవు
చేసితిగానన్ బ్రతి గానసైన నిదె సంశ్లేషింతుఁ బాటింపుమా
ప్రతికారంబుగ నంచుఁ గౌఁగిటను సంభావించె వాయ్వర్భకున్. 131

ఉ. అంపఱిలోన నిట్లు పవనాత్మజుఁ గూరిమిచేసి డాసి వా
ర్ధిం దరియించి రావణు వధించి మరుత్సుతుసూక్తి నుత్సవం
బొందినసీతఁ గైకొని యయోధ్యకు రాఘవుఁ డేఁగె నాశతా
నందుఁ డరుంధతీప్రభు ననంతమణిప్రభుఁ గాంచి యిట్లనున్. 132

శా. ప్రాణేశుం బెడఁబాసి ప్రాణ మెడలింపం బూనుసీతాసతిన్
బ్రాణాపేక్ష భరింపఁజేసినజగత్ప్రాణాత్మజున్ సర్వగీ
ర్వాణప్రస్తుతశౌర్యు వెండియు వినన్ వాంఛించుచున్నాఁడఁ ద
ద్వాణీదేవతఁ దత్కథానుగతిఁ బెంపం జేయవే నావుడున్. 133

పంచచామరము. భగీరథోర్వరాధిరాట్తపఃప్రసన్నపన్నగ
ప్రగూర్ధ్వమార్గనిర్గళత్తరంగిణీతరంగసం
ఘగర్భితార్భటిన్ వచఃప్రగల్భతావిభూతివా
సిగా దయాగరిష్ఠుఁ డవ్వసిష్ఠుఁ డప్పుడిట్లనున్. 134

మ. అనఘాగ్రేసర! బ్రహ్మకైన నుతిసేయన్ రానిసంజీవరా
యనిచారిత్రము లే నుతింపఁగలనా? యైనన్ విదేహాత్మజా
వనమేకాకతఁ డాత్మ రామహితభావం బూని పెక్కండ్రఁ బ్రో
చినయాశ్చర్యకరప్రభావములు సంక్షేపంబుగాఁ దెల్పెదన్. 135

సీ. సౌహార్దస్థితి విభీషణునియం దెఱిఁగించి పతిఁ జేర్చి స్థిరరాజ్యపదవిఁ గూర్చెఁ
బెద్దనిద్దురవోవు పెనుమూఁకల విశల్యకరణిఁ జెచ్చెర మేలుకన నొనర్చెఁ
గలనఁ గూలినరాముగారాబుతమ్ముని ప్రాణముల్ క్రమ్మఱఁ బడయ నేర్చెఁ
దనవాగమృతధార మొనయించి భరతేంద్రుగాఢశోకజ్వాల కడకుఁ జార్చెఁ

తే. గదనమునఁ బెక్కుదనుజులమదములార్చె, మఱియుఁ దఱచైనమహిమముల్ దొరసి పేర్చె
బవనతనయుండు శ్రీరామభద్రభద్ర, పయకునిజరూపమునకు భేదంబు లేమి. 136

క. హాయనకోటులు సను రా, మాయణకథ యనెడుహేమమాలికకు మహా
నాయకరత్నం బగురఘు, నాయకభటుమహిమవర్ణనల్ గావింపన్. 137

సీ. వినుము శతానంద! మును రాముఁ డంజనాసుతునిచే జానకీస్థితి యెఱింగి
దశకంధరజిగీష దక్షిణాంబుధియోర వీరవానరులతో విడిసియున్న
నది విని దుర్జయుం డగునిర్జరారాతి దుర్జాతిమంత్రులఁ గర్జ నుడుగ
దుర్మంత్ర మెఱిఁగింపఁ దొడఁగిన ధర్మార్థకామమోక్షములకుఁ గానితెరువు

తే. పరవధూసంగమాపేక్ష పరవధూటి, మాత్ర మాసీత లోకైకమాత యామె
కెగ్గు గావించి చెడ నేల? యిమ్ము రామ, చంద్రునకు సీత నని విభీషణుఁడు దెలుప,

చ. అవిరళకావ్యగౌరవసమర్థతఁ జెందుకవీంద్రుమాట లోఁ
దువిధిఁ దలంచుచుం దనకఠోరపదావళిఁ జూపఁ బూనుదు
ష్కవివలెఁ దామసీచరశిఖామణి తమ్మునిబుద్ధిమాట లోఁ
దువిధిఁ దలంచుచుం దనకఠోరపదావళిఁ జూపె నేర్పునన్. 139

మ. ఘనకర్మానుగమైన కాయమునకున్ గాలంబు పర్యాప్తిఁ జెం
దిన నంతఃకరణంబుతోఁ దగుగతిన్ దీపింపఁగాఁబోవుజీ
వుని తేవన్ సహితుం డతండు జముతావున్ జెందఁ గాలంబు డా
సినపౌలస్త్యునివీడు వీడి పఱతెంచెన్ రామసేవార్థియై. 140

ఉ. కాకులమూఁకలోఁ బెరిఁగి కమ్మనిక్రొవ్విరివేళ యైనచోఁ
గాకికుహూకృతుల్ విని వగన్ బెగడించిన గుంపువాయుపుం
స్కోకిలముం బలెం దశముఖుం బెడఁబాసి విభీషణాసురుం
డీకడ రాఁ గనుంగొని దివేంద్రకుమారుఁడు సేనతోఁ ననున్. 141

క. కంటిరె! కపు లదె మింటన్, వెంటన్ హితు లంట వచ్చువీనిన్ దివిష
త్కంటకుని గెంటుఁ డంటకుఁ, గంటకతరు లౌనువారిఁ గని యతఁ డనియెన్.

పంచచామరము.—

వలీముఖేంద్రులార! మీకు బంధుఁడన్ మరుద్విష
త్కులీనుఁడన్ మలీమసాత్మకున్ దశాస్యుఁ బాసి ని
శ్చలప్రపత్తియుక్తి రామచంద్రుఁ జేరితిన్ మదా
విలత్వ మీరు సామిఁ జేరి విన్నవింపరే యనన్. 143

క. అక్కపు లక్కజ మెక్కుడు, రక్కసునుడివడువు నొడువ రవిసుతుఁ డదిరా!
యెక్కడిపని? యని రాముని, చక్కికిఁ జని మ్రొక్కి పటువచనరచన ననున్. 144

క. రావణునితమ్ముఁడఁట! బలు, కావరమున నున్నయన్నఁ గాదని మిమ్మున్
సేవింప వచ్చినాఁడఁట!, యీవింతలు వింటిరే నరేశ్వరతిలకా! 145

శా. భాషం గూర్పరు బుద్ధి బుద్ధిపటిమం బాటింప రుగ్రక్రియల్
దోషం బన్న నొకింతయుం దలఁప రెందుం దూషితస్వాంతు లీ
దోషాటుల్ బహువేషధారులు మదాంధుల్ వీరిఁ జిత్తంబులో
సీషన్మాత్రము నమ్మి చేకొనఁగరా దిక్ష్వాకువంశోత్తమా! 146

క. మాత్తుఁ దని విన్నవించితి, వార్తల కెడ యేమి స్వామివారికి బుద్ధిన్
వర్తించినటు లొనర్చుటె, కర్తవ్యం బనిన జనకకన్యాధిపుఁడున్. 147

ఉ. చెంగటిమంత్రులం గని వచించెఁ గపీశ్వరులార! యన్నతో
డం గలహించి వచ్చెనొ దిటంబుగ సంధి ఘటింప వచ్చెనో
యింగిత మేమియో తెలియకే మన కీతని వీడనాడుటల్
సంగతిగా దెఱుంగ నగుజాడ లెఱిం గెఱిఁగింపుఁ డీ రనన్. 148

క. సుగ్రీవుఁ డనియె సీతిస్వమగ్రత మన్నింప మమ్ము నడుగుటగా కా
ర్యాగ్రణి! మీ రెఱుఁగనికార్యగ్రహణము లేమి యున్నవని పలికినచోన్.

సీ. శత్రుం డతనిఁగూర్చి మైత్రి చింతఘటింపరా దని పల్కెఁ దారాసుతుండు
తఱిగానితఱి వచ్చు టరయంగ సంశయావస్థార్థుఁ డని జాంబవంతుఁ డనియెఁ
దగువానిఁ బంపి చిత్త మెఱుంగకయె తోడిఁ బడఁగూడ గడుపని నొడివె శరభుఁ
డదియేనిక్కము వీనిహృదయమర్మ మెఱుంగ దొరయుమేలనుచు మైందుఁడువచించె

తే. నిర్విధంబునఁ దమతమయిచ్చ సెనసి, వచ్చెహెచ్చున వాక్రుచ్చువార్తలు విని
యార్తరక్షాపరాయణుం డాంజనేయుఁ, డన్నరేంద్రున కిటు లని విన్నవించె. 150

తే. అవధరింపుము శరణాగతార్తిహరణ!, మీప్రధానులపలుకు లేమియు శుభంబు
లనుసరింపమిఁ గార్యబాహ్యములు దోష,హేతువులు గాఁ దలంచెద నెట్టు లనిన.

మ. పరమర్మంబు లెఱుంగఁ గోరుకుమతుల్ ప్రాగ్రూపమే పూని వ
త్తురె? వేషాంతర మొందినం బలుకులం దుర్భావసద్భావముల్
పరిశీలింపఁగరాదె? లోఁ బ్రబలమౌ భావంబు నాకారమై
ఖరి మాటంగలఁదే? విధాతయు బలాత్కారంబునన్ రాఘవా! 152

ఉ. రావణుతోడ నన్నపుడె రాక్షసుఁ జంపుట సొంపటంచు సు
గ్రీవుఁడు తెల్పె రావణునికిల్బిష మీతనిఁ జెంది యున్నదే?
రావణుతమ్ముఁ గైకొనియె రాముఁడు దీనశరణ్యుఁ డన్నచో
దేవర కింతకంటెను బ్రతిష్ఠ మఱిం గలదే? జగంబునన్. 153

ఉ. ఆదశకంఠుసోదరుఁడ నౌదు భయార్తుఁడఁగల్ల నాయెడన్
లేదు దురుక్తి కాదు మరలింపక సామికి విన్నవింపరే
యాదృతి నింపరే యనఁగ నంగదుఁ డీతనిశత్రుఁ డంచు నా
హా! దయ లేక పల్కె శరణాగతభావము శత్రుభావమే? 154

సీ. వార్ధి దాఁటినమీఁద వచ్చెనేనియుం శత్రుదేశంబు గాన సందియముఁ జెంది
యభయ మియ్యరటంచు నటు గాక ముందర నడుగుదెంచుట నదేశాగతుండు
దమయన్నక్రోధంబు దైత్యవంశవినాశ మెదుటిజయంబు నూహించి నమర
మొదవకమును వచ్చు టుచితకాలజ్ఞుండుగావున దేశంబు గాల మరయ

తే. కీశఁ డే తెంచె ననునీతి నీతి గాదు, కూహకము చేయ వచ్చినకుచ్చితుండు
దూత నంపిన హృదయరీతుల నొడువునె?, శరభమైందులనుడి కార్యసరణి గాదు.

ఉ. సా దుపకారి గోల గుణశాలి యితం డితఁ డాడుమాటలన్
భేద మొకింతయేని కనిపింపద యన్న కుబుద్ధి చెప్పినన్
గా దని తన్ను టందఱెఱుఁగన్ వివరించఁగ సంశయించఁగా
రా దది గాక యీదనుజరత్నము చిత్తము నే నెఱుఁగుదున్. 156

చ. చలమున రాక్షసక్షయము సల్పినయీాసున న న్వధింపఁగాఁ
దలఁచినపఙ్క్తికంఠునకు ధర్మము నామదికిన్ హితంబుగాఁ
బలికినపుణ్యుఁ డీతనిస్వభావము ధర్మమయం బటంచు నేఁ
దెలిసితి నాఁటనుండి జగతీవర! సందియ మొంద నేటికిన్? 157

మ. కినుకన్ వాలి వధించి భానుజునిఁ గిష్కింధాపురిం బట్టభ
ద్రునిఁ గావించినరీతిఁ బఙ్క్తిముఖునిం దూలించి లంకాపురం
బనపాయస్థితి నిత్తు రంచు నభయం బర్థించి రాఁ బోలులే
మనలో నీఘనుఁ డున్న దానవులమర్మంబుల్ ప్రకాశం బగున్. 158

క. ఇరవుకొను తెరువు దోఁచిన, వెరవునఁ దేవరకు విన్నవించితి ననినన్
దిరువడినుడిహరువిడి మదిఁ, బరువడి రఘువీరుఁ డనియె భానుజుతోడన్. 159

క. మ్రొక్కిన చేతులు గోయుట, రక్కను నే మమ్ము వంటిరాజుల యిందున్
దక్కక యభయం బిచ్చితి, గ్రక్కునఁ దోడితెమ్ము పొమ్ము రాక్షసరాజున్. 160

తే. అనిన సౌమిత్రి మైత్రి వాగాత్మమైత్రి
నెంత దెలిపిన వినఁ దయ్యె నీశ్వరుండు
కార్యభాగంబు హృదయ సంగతి యెఱింగి
విన్నవించిన వటుసూక్తి వినుటఁ జేసి. 161

క. ఇనతనుజాంగదజాంబవ, దనుజోక్తులు వినక ప్రియములాడె నితఁడు మున్
దన కనినమాట వినియెన్, హనుమపయిని స్వామిప్రేమ మతిశయముగదా! 162

క. రాముని నేమ మెఱుంగును, సామీరి సమీరసుతునిస్వాంత మెఱుంగున్
రాముం డితరేతరప్రియుఁ, డామహితాత్మకులఁ బరుల కలవియె తెలియన్? 163

మ. కుటిలవిఘాతి యైనతనుఁ గూర్చి హితం బతఁ డాడకుండెఁబో
కటువగునోటు తద్గుణము గ్రాహ్యము సేయుటగాక చేసె నా
కట నుపకార మంచు సమయంబునఁ దెల్పి తదీయకార్యసం
ఘటన మొనర్చె వాయుజుఁ డకారణబాంధవుఁ డెంచి చూడఁగన్. 164

ఉ. ఇంచుక మాటమే లెఱిఁగి యెవ్వరు పల్కినపల్కులన్ నివా
రించి మహోపకార మొనరించె విభీషణుఁ గూర్చి పెద్దకై
యుంచినమంచిమాట పరమోద్ధవసంపద నింపకుండునే?
మంచిధరిత్రి విత్తినసమంచితబీజము రిత్తవోవునే? 165

తే. ఈవిధంబునఁ బలిపల్కి నినకుమారుఁ
డచ్చెరువు గాంచి నుతియించి యపుడె పోయి
యావిభీషణుఁ దోడ్తేర నధికభక్తి
నతఁడు సాష్టాంగ మెరఁగి యిట్లని నుతించె. 166

క. కాకుత్స్థతిలక! హతనత, శోకా! వీరాధివీర! శుభదాకారా!
రాకేందువదన! కరుణా, లోక శ్రీరామ! సుకృతలోకవిహారా! 167

క. నీవే దిక్కని వచ్చితి, దేవా! నీకంటె నన్యదేవత నెఱుఁగన్
సేవకుఁడఁ బ్రోవు మని నుతి, గావించిన రాముఁ డతనిఁ గౌఁగిట నుంచెన్. 168

మ. ఇనపుత్రాదు లవగ్రహప్రకృతిఁ గీడెంచంగ నాత్మీయమం
త్రనిరూఢిం దెరలించి రామఘనరారాజత్కృపాంచద్విలో
కనవృష్టిం బరితుష్టుఁ జేసి మఱి లంకారాజ్యపట్టాభిషే
చనసౌఖ్యం బొసఁగెన్ విభీషణునకున్ సామీరి సామాన్యుఁడే. 169

సీ. శక్తిత్రయాంగపంచకషడ్గుణారూషఫణితిమంత్రము దెల్పుపట్ల మంత్రి
పనిచిన నెటువంటిపనినైన వంచింప కెలమిఁ గావించుతావులను భృత్యుఁ
డేల చింతిల నంచు జాలి గ్రమ్మినకూర్మిఁ బ్రకటించువేళల బాంధవుండు
మాటపొంది కెఱింగి మనసులోనె మెలంగి యింపొందుకఱుదుల నిష్టసఖుఁడు

తే. ప్రస్తుతు లొనర్చుచోటుల బట్టుసుకవి
తోడువినయంబు గనునెడఁ దోడుసుతుఁడు
తాన యై రామవిభునిచిత్తంబు వడసె
గాడ్పుకొమరుండు పతి కేడుగడయుఁ గాఁడె? 170

చ. బలమున నీతి బుద్ధి మృదుభావమునన్ సరసోక్తి నెల్లవి
ద్యల బహుకార్యనిర్వహణతాగతి సత్య వివేక కీర్తులన్
బలియుఁడు గాన మెప్పొసఁగె భర్తకు మారుతి యిట్టు లన్నిఁటన్
మెలకువ లేకయున్నఁ దరమే? నరనాథులకొల్వు సేయఁగన్. 171

తే. విను శతానంద! రామభూవిభునికరుణ, యాంజనేయునితోడు లే కనువుపడని
జాడ నోడివిరి వల్మీకసంభవాదు, లగుటఁ బరిపాటిఁ దత్కథలాలకింపు. 172

తే. అని వసిష్ఠుండు మఱియు నిట్లనియె నట్లు
దానవునిఁ గూర్చికొని రఘూద్వహుఁ డతండు
దెలుప మూనాళ్లు వార్ధిఁ బ్రార్థించి పిదప
నలవు గుందించి మ్రొక్కిన నభయ మొసఁగె. 173

క. వారిధి సేతువు గట్టఁగ, నేరుచు నలుఁ డనిన ధారుణీపతి నలునిన్
గూరిచి పంపినవానర, వీరులు తరుగిరు లొసంగ వెసఁగట్టునెడన్. 174

మ. మలయ ద్రోణ హిమాద్రి దుర్ధరశుభ్ర స్కంధాన వింధ్యాభిధా
చల నీలాచల హేమకూట నిషధ స్వర్ణాద్రి తారాదికా
చల శృంగంబు లసంఖ్యముల్ గొని వెసన్ సామీరి యేతెంచుఁ జే
తులఁ బార్శ్వంబుల వాలమం దురమునందున్ సందు లేకుండఁగన్. 175

మ. బహుభూజవ్రజరాజితక్షితిధరభ్రాజిష్ణుసర్వాంగుఁడై
బహురాజీవభవాండభాండకలనాభాస్వద్విరాడ్వైఖరిన్
బహుశాఖామృగకోటిలో హనుమ చూపట్టెం గవుల్ భారముల్
బహువారంబులు తెచ్చు టొక్కపరి లీలన్ దెచ్చుటల్ సాటిగన్. 176

మ. ప్రతిరోమంబున భూధరప్రతతులన్ బంధించి ఝంఝాసమీ
రతిరస్కారమహాత్వరన్ నలునిఁ జేరన్ వచ్చునే హెచ్చుప
ర్వతపుందొంతులు పువ్వుబంతులొకొ మార్వం గొప్పగా నంచు దే
వత లీక్షింతురు వాయుజుండు గిరులన్ వారాశిఁ గట్టింపఁగన్. 177

వ. వెండియు నఖండగండోపలప్రకాండంబు లొంటి నంటి గెంటి నప్పుడుపాడము
చప్పుడు గొప్పయుఱుములచొప్పున గుప్పుగుప్పునం బడుపిడుగులవడిం బెడగడరు
రవళిం దవులనవులనవులగుహాకుమారశయాళుబిలేశయచయంబులు భయంపడి వెడలి
తడంబడు నెడలఁ గడలుకొను మినుకుమినుకుమనుగనగనిమణులఘృణుల పెంపుశంప
లసొం పలరింప లలితఝరీపరంపర జలసంపాతసంపద నింప నిలింపపతివారువంబుల
తీరుల మెండుకొనుబలుకొండలతండంబులు తండోపతండంబులుగాఁ దెచ్చుచు
నలున కిచ్చుచు నిదె తెచ్చెద నని వ్రాక్రుచ్చుచుఁ దరువులబరువునఁ బొరలక పరు
వునఁ బఱతెంచుకపులమెచ్చుచు నెదురు వచ్చుచుఁ గౌఁగిటఁ గ్రుచ్చుచు దిట్ట
తనంబునం బట్టి బలుగట్టు లట్టిట్టు వట్టి బిట్టెడలించుపట్టున బెట్టులికి చిత్తంబున
నొత్తినతత్తఱంబున నెత్తంబులపట్టున నెట్టినతమిం దమతమపతులతో నొత్తంబు
లాడువేడుకలు వీడి కొడెవయసువేల్పునిబ్బెంపుగబ్బిగుబ్బెత లుబ్బుసెడి యబ్బురఠ
పడి నిబ్బరపువెఱనొగిలినవగల దిగులునం దగులు నూరుపుసెగలు వెఱపు గులం

కుకందొగలు చిఱుచెమ్మటలు గ్రమ్మిననెమ్మోములు చెదరినముఱువెలిసామఱలుగుబ్బలు కొనమైతావులు కులు కెదలిన మోవులు గడగడవడఁకుతొడలు కదుదడఁబడియెడు నడలు చెక్కులం బడుసరులు జాఱినపయ్యెదలు దాఱిన పేరెదలు కొలఁదిగడచిన సద్దులు కొదదీఱనిసుద్దులును గలిగి యయ్యెడ నడుగు లిడఁగూడక భయగాఢ వ్రీడలై ప్రౌఢాంగనలు క్రీడల గాఢాలింగనంబునం బొరసినసరసనుఖరసలహరి రహిం గని యహిసురఖచరవరు లహితహాలాహలకోలాహలుం డగుతనుఁ గని కొనియాడినం గనికరంబునం బయలుపడ కుండుదురె పొందని కొండదిగునంత వడి యూరక వసియించుచు వియచ్చరు లిచ్చమచ్చికదీవన లాలించుచు వారి నుపలాలించుచు గొప్పకొండ లుప్పరం బొరయ మీటుచు మీటి మీఁదికిం దాఁటుచు దాఁటి వాటీనికరంబులో మాటుచు వింటి నంటిన తెఱగంటిదొరలకుం జాటుచు నుదగ్రభుజార్గళనిరర్గళబలోదగ్ర పలాశనప్రాణానిలగ్రసనవ్యసన శ్వసనోల్లసనజాగ్రల్లామాగ్రలోమగ్రంథిత వసుంధరాధరవారంబులు బహువారంబులకు భారంబులుగా దూరంబు లరుగ నెఱుఁగనికపులయెదుర నిడి నడుచుఁ దరులు గిరులు గలదెసలు గనుచు నెట్టిగట్టు నైన సునాయాసంబునఁ గొనుచు బలు త్రిప్పట నెప్పటిచొప్పు దప్పి దప్పి గ్రమ్మి పడినయడవిద్రిమ్మరుల రమ్మని నిజభుజ శిరః కర కక్ష వక్షస్కంధాద్యవయవసంధుల సంధించిన ధరాధరవితానంబులఁ గల కోనలకానలఫలంబులుఁ జల్లనిదోనలజలంబులు నిరూపించి యక్కడి కెక్కించుకొన నక్కపికోటు లక్కడక్కడఁ గ్రిక్కిఱిసినతరువుల కెక్కి మిక్కిలియగు తేనియలఁ జొక్కి ఫలంబులు మెక్కి బడలికలుదక్కి పెక్కుభంగులం దనమక్కువఁ బేరొక్కని కడలిచక్కి నొక్కండునుంజిక్కక కొండలు డిగ్గనుఱికి యూరకచనక చన శంకించిన వలసినగిరుల లంకించికొనుండని తాఁ దెచ్చినవి యొసంగుచు నాకసం బగలించుధాక నెసంగుచు బహుమహీభృన్నివహంబులు మస్తంబున దొంతులిడి హస్తంబునం బట్టకయే విద్దెంబు చూపుకోపున భూపతుల మెప్పించుచు మునిదేవవిహారయోగ్యవనపర్వతాదులఁ దప్పించుచుఁ దక్కినవి భారవహుల కొప్పించుచుఁ బుడమినలుగడలు చలింప దెప్పరంబుగఁ గుప్పించుచుఁ గప్పుఁజిగి యొప్పు గప్పి కొనుమలలశృంగంబులు హాటకకుధరకూటంబులు శ్వేతగిరిశిఖరంబులు దెచ్చుతఱి నవ్వేలుంగులు మువ్వేలుంగుల కనుంగగు టెఱింగించుతెఱం గవధరించుచు వివిధ వినోదంబులఁ జరించుచు బహుగోత్రోద్ధరణనిపుణుండై మహారాజుతేజంబున భ్రాజితాగమశాఖాకరుండై ద్విజేంద్రుచందంబున రామాలింగితాంగుండై భుజంగురంగున నమందసంచరణాంచితుండై కుక్షింభరితెఱంగున దీర్ఘతరశృంగసంగతుండై

భాగ్యవంతువంతున హరిబలసమన్వితుండై యాఖండలుమెండున నదీనపథావలోకి యై యభిమానిప్రానిక సమవిషమవృత్తప్రస్తరోద్ధరణచణుండై సుకవిహావణికిఁ గామప్రచారానుసారియై సోముగోమున నక్కపిచక్రవర్తి యెక్కడఁ జూచినం దానయై కపిబలంబునకు బలంబుం బ్రాపునుం జూపుచు సకలసుకృతహేతు వగు సేతువు నలునిచేతంగట్టించె నట్టియెడ. 178

శా. అక్షద్వేషణుఁ డీవిధంబునఁ ద్రిలోకాశ్చర్యధుర్యక్రియా
దక్షుం డయ్యు హరిత్వముందనకు సార్థంబయ్యె నా రామచం
ద్రక్షోణీంద్రు నిమేనఁ బూని సురగోత్రస్వామిపై వాసరా
ధ్యక్షుండుండుట గానుసింపఁ జనియెన్ దైత్యేంద్రు బల్ వీటిపై. 179

శా. ఆమీఁదన్ నిజవంశజుల్ ధృతి ధన ప్రాప్తేచ్ఛ నీక్షింప సం
గ్రామక్ష్మాతలదుర్గ కుగ్రతరగర్జం గోయుధూమ్రాక్షర
క్షోమేషంబునడంచి తద్రుధిర మచ్చోఁ గాల్వలై పాఱఁగా
రామోర్వీవరశేవధిం గనియె శౌర్యశ్రీ నతం డుబ్బుచున్. 180

ఉ. శోణితపంకిలక్షితి కుసుంభరసార్ద్రవితర్దిగా నిజా
క్షీణమహోగ్నిసాక్షి బుధశేఖరు లుత్సవ మొంద నభ్రకం
ఘాణముఖప్రకంపకు నకంపను నాతఁడు మిత్తితోడఁ గ
ల్యాణ మొనర్చె వానిబలప్రాణములుంకువయై ప్రవర్తిలన్. 181

చ. సిదప రఘూద్వహాస్త్రముల ఛేదిలినిల్చుటకప్పరేతరా
ట్సదనము విస్మృతిం దెలియఁ జయ్యనఁ బొమ్మని వజ్రికంఠు బి
ట్టదలిచి రొమ్ము ముష్టిహతి నట్టెపగిల్చిన వజ్రిదంతికో
మ్మదటున నుండి నేలఁబడె నాసరణిన్ ధృతిలక్ష్మి వెల్వడన్. 182

మ. రణరంగావళు రాముతమ్ము రజతగ్రావప్రకంపక్రియో
ల్బణదోశ్శక్తిఁ దెమల్పఁజాలమిఁ బ్రతాపశ్రీరహిన్ దానవా
గ్రణివక్త్రమ్ముల రక్తధార వెడలంగాఁ గ్రుమ్మి కొంపోయె నా
ఫణిరాజాంశజుస్వామిచెంతకు మరుద్బాలత్వమున్ జెందియున్. 183

మ. దనుజాధీశ్వరువీక్షణాళులకుఁ జెందన్ దుశ్శకంబైనకాం
చనసూనచ్ఛవి మించుచంచలత గాంచంబోనిక్రొమ్మించుపైఁ
గనిపించెన్ ఘనమంచు నెంచఁగను సంగ్రామంబునన్ రామచం
ద్రునిఁ దాల్చెన్ విమతార్తిఁ దెల్పుప్రతిభానుశ్రీ నతండొప్పఁగన్. 184

మ. వివిధప్రాణినికాయకంఠకుహరావిర్భూతరక్తారుణ
చ్ఛవిలీలం బెనుమంట లద్రిచరహృత్సంప్రాప్తధైర్యాటవిన్
దవులన్ దైత్యవరానుజాతకరముక్తంబై రమాకాంతుపైఁ
గవియన్ శూలము మట్టువెట్టె నగదంకారత్వమం దేర్పడన్. 185

మ. నలనీలాదిబలీముఖాస్యబిసనూనంబుల్ శరోదారధా
రల దాఱన్ ఘనలీలగాఢతమ మూరం జేయ గ్రీష్మార్కుని
స్తులతేజస్స్థితి మించి కాలుకడ కచ్చోఁబంపె దేవాంతకున్
విలసద్దేవముదశ్రువర్షములప్రావృడ్వేళ రాఁ గ్రమ్మఱన్. 186

మ. దశకంఠాపయశంబు గన్పడుగతిన్ దైత్యాంగనాత్మవ్య
థావశతాలోకనకజ్జలంబు లమరీవక్షోజకస్తూరికా
విశదచ్ఛాయ నెసంగ ఘట్టితరథోద్వేలార్భటుల్ బెట్టుగాఁ
ద్రిశిరుం జంపె జముండు తల్పుగడియల్ దియ్యం దదాకర్ణనన్. 187

చ. ఖచరతఁ జెందియుం దశముఖప్రియసూతి యసీతిమై పలా
శిచరుల నాశుగాశనులఁ జిక్కులఁ బెట్టి మదాత్మజార్థమై
యిచట వసించి రిట్టియడ రిందఱ కడ్డము చెందుటర్హమం
చచట వసించె నాఁ దనువులందు పరాగము గ్రమ్మ వ్రాలినన్. 188

ఉ. బంధువు లీగతిం బడినపాటుగనుంగొని ప్రేమనవ్విప
ద్బాంధవుఁ డచ్ఛభల్లపతిపంపున నప్పుడె హృజ్జనంబునన్
సింధువు లెల్లఁ దాఁటి గిరిఁజేరి ధృతిన్ సరిఁబోలవచ్చుగ
ర్వాంధత మాన్చి తెచ్చి కృపనందులమందుల లేపె నందఱన్. 189

మ. బవరం బుత్సవ మస్త్రముల్ తృణము లాపన్నాసురక్షాతిలో
లవిహారంబు స్వభావ మంబుధులు కాల్వల్ దుర్ధరోదగ్రశై
లవరోత్పాటనపాటవంబు లవలీలల్ మానసోద్యన్మరు
జ్జవసంచారమ లంతియానము గణించన్ శక్యమే మారుతిన్. 190

చ. నగచరసాలజాలము కనత్పరిఘాయుధహస్తవృత్తి ను
గ్గుగ సమరాటవిం దగునికుంభమదేభము నొంచి పంచవ
క్త్రగరిమ చూపియుం బిదప దైత్యచమూకదళీవనంబులోఁ
దగిలినవేళ యూథపవిధంబు యథార్థము చేసె నెంతయున్. 191

చ. ఘనగతి నిల్చి పోరుదశకంఠకుమారుఁడు క్రింద క్రిందఁ బా
యనిభుజగాంశ మొంద నతఁ డంబర మందఁగఁ జేసె నెంతవాఁ

డని సుర లెంచ నూర్ధ్వముగ నప్పుడుఁ డేయుశరాళి హుంకృతిన్
జన జయ మిచ్చె రామనృపచంద్రునితమ్మునిఁ బూని పోరునన్. 192

ఉ. సూనునిపా టెఱింగి సురసూదనశేఖరుఁ డల్కశక్తి రా
మానుజు మూర్ఛ ముంచ నృపుఁడార్తిఁ గనుంగొని వానరాళికిన్
బ్రాణములిచ్చిన ట్లతిరయంబునఁ దమ్మునిప్రాణ మిచ్చినా
ప్రాణము నిల్పవే ఘనకృపావని! పావని! యంచుఁ బల్కినన్. 193

సీ. శివునిచేఁ దలకుఁ బాసియు మానిపోనిపద్మోద్భవుం డిఁక నాయుం వొల్లఁడేని
యస్తమించియు నట్టె యడఁగనిరవి పునస్సంచార మెనయఁ గాంక్షించఁడేని
బడబాగ్నిచేఁ గ్రోలఁబడియు నింకనివార్ధి గాంభీర్యము వహింపఁ గడఁగఁదేని
ధనువయ్యు వంకచెందనికుందనపుగట్టు భూభారము భరింపఁ బూనదేని
తే. మనసుమిత్రాత్మజుఁడు మూర్ఛ మునిఁగి మరల, లేవకుండెడు నింతేల సేవకునకుఁ
గలబలోద్వృత్తి మీ రెఱుంగరె యటంచుఁ, బతికి నతి చేసి ద్రోణాద్రి కతఁడుగదలె.

క. దేహద్యుతు లెల్లెడలఁ ద, మోహృతి ఘటియింప వేల్పుమూఁకలు పరమో
త్సాహము గన విపినాచల, వాహిన్యంబుధులు గనుచు వడిఁ జనువేళన్. 195

మ. అమరుల్ దైవవనప్రసూన సురభివ్యాసంగభృంగాంగనా
వళి నెత్తావులఁ బిల్వఁబక్వఫలదీవ్యత్కాంతి బాలార్కుతోఁ
దులదూఁగన్ శుకశారికాదివిహగస్తోమధ్వనిన్ బైలు మా
ర్వలుకన్ గృత్రిమతాపసాశ్రమము తత్ప్రాంతంబునం దోఁచినన్. 196

క. మున్నడతు నెన్నఁడున్ గన, నిన్నడుతెరువున వనం బిదెక్కడితెరువో
యిన్నేల సటలు? లేఁడే, యిన్నేల జటీందుఁ డడిగి. యేఁగెద ననుచున్. 197

ఉ. అల్లన డిగ్గి యగ్గిరిచరాగ్రణిమొగ్గల నగ్గలించుబల్
మల్లెలవల్లులం బెరయుమావులతావులతావు లెల్లెడన్
జల్లుచుఁ జల్లగాడ్పొలయుచక్కి వసించి సమాధినిష్ఠమై
నుల్లము నిల్పికొన్నమునియుంబలె నున్నయొకండు గన్పడన్. 198

ఉ. నిక్కముమానిగా వగచి నెక్కొనుదాహము దక్క మంచినీ
రిక్కడఁ గల్గదే? యన వహించినకైతవనిష్ఠ దెచ్చుకో
ల్మక్కువఁ బెక్కువాక్కుల విలంబము చేసి పొసంగకున్నచో
నక్కుటిలుం డొకానొకజలాశయ మక్కడిచక్కిఁ జూపినన్. 199

మకరీశాపవిమోచనము.

మ. అమరీరత్నము శాపయుక్తి మకరిత్వావాప్తిఁ జెందం దదం
గములక్ష్మామిని పూని యెందుకడ కేఁగన్ లేక తత్పూర్వవే
షముఁ బ్రాపించఁ దలంచి వచ్చినదొ! నాఁ జక్రాంగచక్రాళిసే
కుముదాబ్జాదులఁ బొంకమై తగుకొలంకుం గాంచి తోయస్పృహన్. 200

మ. పదశోణాంబుజదీప్తిహీరమణిసోపానాళిఁ బ్రాఁగెంపుసం
పదనింపన్ నునునాఁచుఁబాసి చనఁ బైఁపైఁ ద్రోచి నాడీప్రభే
దదశన్ లోనమృతంబు గాంచుయతిచందం బొప్ప నెత్తావిఁ జొ
క్కి దృగబ్జంబులు తత్సరోబ్జములమాడ్కిం బూన సిరానఁగన్. 201

ఉ. ఆనినదంబు మోక్షవివశాత్ముఁడు దక్షిణకర్ణదీర్ఘఘుం
టానినదంబురీతి విని నానెగు లింక హరింపవే దయా
ధీన యటంచు జక్కువలదీనరవంబునఁ దెల్పి మ్రొక్కఁగా
బూనెనొ! నాఁగ నక్రి కపిపుంగవుపాదము పట్టెఁ బట్టినన్. 202

శా. ఏభాగ్యంబు ద్విజత్వ మొంది పరహింసేచ్ఛాచరత్సత్వలీ
లాభివ్యాప్తి వహించు టంచు గడద్రోయం బోలు నాదంతరే
ఖాభంగం బొనరించి తద్రహితభాగం బొందవేలా? రస
జ్ఞాభిఖ్యం దగుసీకు నక్కరణి జిహ్వానాడియున్ ద్రెంచినన్. 203

చ. అడఁగఁగ మ్రింగఁబూన నసహ్యదవకీల లతాగృహంబులో
నడరెడులీలఁ దజ్జఠర మట్టె సొరన్ దన కెల్లఁ దక్కఁబో
యెడుకడి గాదు నా కనఁగ నెమ్ములు ప్రేవులతం దగల్ప బె
గ్గడిలి భరింపరానివెత గ్రమ్మినతోన విషంబు ద్రావినన్. 204

ఉ. తొట్టినసీటి కడ్డముగ ద్రొబ్బినప్రేవులముద్దమట్టి చేఁ
బెట్టినపొట్టివేలుపుగఁ బెన్గడుపన్ ఖురళిన్ క్షుధాఖ్యకున్
బట్టగుజెట్టిగొట్టి మయిఁ బాటిలునెత్తురుచెమ్మమట్టితో
నట్టె కడిందిజెట్టివలె నాతఁడు వేల్వడ నక్రి యంతలోన్. 205

సీ. సరిప్రొద్దుకడ నెట్లు మెఱుఁగెక్కెఁ బరిపూర్ణచంద్రబింబముతోడ సారసములు
ఘన మెందుఁ గన మెట్లుగనుపట్టె శిఖిపింఛకలనతో మీఱుక్రొక్కారు మెఱుఁగు?
పండువెన్నెల గాయుపట్ల నెట్లు స్రవింప కందమై చందురా లతిశయించె?
నరుణకాంతివిలాస మలవొందు నెలవందు నడఁగ కెట్లు రహించె నుడుగణంబు?

డని సుర లెంచ నూర్ధ్వముగ నప్పురుఁ డేయుశరాళి హుంకృతిన్
జన జయ మిచ్చె రామనృపచంద్రుని తమ్మునిఁ బూని పోరునన్. 192

ఉ. సూనుని పాటెఱింగి సురసూదనశేఖరుఁ డల్కఁ శక్తి రా
మానుజు మూర్ఛ ముంచ నృపుఁ డార్తిఁ గనుంగొని వానరాళికిన్
బ్రాణములిచ్చిన ట్లతిరయంబునఁ దమ్ముని ప్రాణ మిచ్చినా
ప్రాణము నిల్పవే ఘనకృపావని! పావని! యంచుఁ బల్కినన్. 193

సీ. శివునిచేఁ దలఁకుఁ బాసియు మానిపోని పద్మోద్భవుం డిఁక నాయు వొల్లడేని
యస్తమించియు నట్టె యడఁగని రవి పునస్సంచార మెనయఁ గాంక్షించఁడేని
బడబాగ్నిచేఁ గ్రోలఁబడియు నింకని వార్ధి గాంభీర్యము వహింపఁ గడఁగఁడేని
ధనువయ్యు వంక చెందని కుందనపుగట్టు భూభారము భరింపఁ బూనఁడేని
తే. మనసుమిత్రాత్మజుఁడు మూర్ఛ మునిఁగి మరల, లేవకుండెడు నింతేల సేవకునకుఁ
గలబలోద్వృత్తి మీ రెఱుంగరె యటంచుఁ, బతికి నతి చేసి ద్రోణాద్రి కతఁడుగదలె.

క. దేహద్యుతు లెల్లెడలఁ ద, మోహృతి ఘటియింప వేల్పుమూఁకలు పరమో
త్సాహము గన వి[illegible]నాచల, వాహిన్యంబుధులు గనుచు వడిఁ జనువేళన్. 195

మ. అమరుల్ దైవవనప్రసూనసురభివ్యాసంగభృంగాంగనా
వళి నెత్తావులఁ బిల్వఁ బక్వఫలదీవ్యత్కాంతి బాలార్కుతోఁ
దులదూఁగన్ శుకశారికాదివిహగస్తోమధ్వనిన్ బైలు మా
ర్వలుకన్ గృత్రిమతాపసాశ్రమము తత్ప్రాంతంబునం దోఁచినన్. 196

క. మున్నడతు నెన్నఁడున్ గన, నిన్నడు తెరువున వనం బిదెక్కడి తెరువో
యిన్నేల సటలు? లేఁడే, యిన్నేల జటీందుఁ డడిగి. యేఁగెద ననుచున్. 197

ఉ. అల్లన డిగ్గి యగ్గిరిచరాగ్రణి మొగ్గల నగ్గలించుబల్
మల్లెలవల్లులం బెరయుమావులతావులతావు లెల్లెడన్
జల్లుచుఁ జల్లగాడ్పొలయుచక్కి వసించి సమాధినిష్ఠమై
నుల్లము నిల్పికొన్నమునియుంబలె నున్నయొకండు గన్పడన్. 198

ఉ. నిక్కముమానిగా వగచి నెక్కొనుదాహము దక్క మంచినీ
రెక్కడఁ గల్గదే? యన వహించిన కైతవనిష్ఠ దెచ్చుకో
ల్మక్కువఁ బెక్కువాక్కుల విలంబము చేసి పొసంగ కున్న చో
నక్కుటిలుం డొకానొకజలాశయ మక్కడిచక్కిఁ జూపినన్. 199

మకరీశాపవిమోచనము.

మ. అమరీరత్నము శాపయుక్తి మకరిత్వావాప్తిఁ జెందం దదం
గములక్కామిని పూని యొండుకడ కేఁగన్ లేక తత్పూర్వవే
షముఁ బ్రాపించఁ దలంచి వచ్చినదొ! నాఁ జక్రాంగచక్రాళిసె
కుముదాబ్జాదులఁ బొంకమై తగుకొలంకుం గాంచి తోయస్పృహన్. 200

మ. పదశోణాంబుజదీప్తిహీరమణి సోపానాళిఁ బ్రాఁగెంపుసం
పదనింపన్ నునునాఁచుఁబాసి చనఁ బైఁపై ద్రోచి నాఁడీప్రభే
దదశన్ లోనమృతంబు గాంచుయతిచందం బొప్ప నెత్తావిఁ జొ
క్కి దృగబ్జంబులు తత్సరోబ్జములమాడ్కిం బూన సీరానఁగన్. 201

ఉ. ఆనినదంబు మోక్షవివశాత్ముఁడు దక్షిణకర్ణదీర్ఘఘుం
టానినదంబురీతి విని నానెగు లింక హరింపవే దయా
ధీన యటంచు జక్కవలదీనరవంబునఁ దెల్పి మ్రొక్కఁగా
బూనెనొ! నాఁగ నక్రి కపిపుంగవుపాదము పట్టెఁ బట్టినన్. 202

శా. ఏభాగ్యంబు ద్విజత్వ మొంది పరహింసేచ్ఛాచరత్సత్వలీ
లాభివ్యాప్తి వహించు టంచు గడద్రోయం బోలునాదంతరే
ఖాభంగం బొనరించి తద్రహితభాగం బొందవేలా? రస
జ్ఞాభిఖ్యం దగుసీకు నన్ కరణి జిహ్వానాడియున్ ద్రెంచినన్. 203

చ. అడఁగఁగ మ్రింగఁబూన నసహ్యై దవకీల లతాగృహంబులోఁ
నడరెడులీలఁ దజ్జఠర మట్టె సొరన్ దన కెల్లఁ బక్కఁబో
యెడుకడి గాదు నా కనఁగ నెమ్ములు ప్రేవులతం డగల్ప బె
గ్గడిలి భరింపరానివెత గ్రమ్మినతోన విషంబు ద్రావినన్. 204

ఉ. తొట్టినసీటి కడ్డముగ ద్రొబ్బినప్రేవులముద్దమట్టి చేఁ
బెట్టినపొట్టివేలుపుగఁ బెన్గడుపన్ ఖురళిన్ క్షుధాఖ్యరున్
బట్టగుజెట్టిగొట్టి మయిఁ బాటిలునెత్తురుచెమ్మట్టితో
నట్టె కడిందిజెట్టివలె నాతఁడు వేల్వడ నక్రి యంతలోన్. 205

సీ. సరిప్రొద్దుకడ నెట్లు మెఱుఁగెక్కెఁ బరిపూర్ణచంద్రబింబముతోడ సారసములు
ఘన మెందుఁ గన మెట్లుగనుపట్టె శిఖిపింఛకలనతో మీఱుక్రొక్కారు మెఱుఁగు?
పండువెన్నెల గాయుపట్ల నెట్లు స్రవింప కందమై చందురా లతిశయించె?
నరుణకాంతివిలాస మలవొందు నెలవందు నడఁగ కెట్లు రహించె నుడుగణంబు?

తే. లని మహాద్భుతగతి మించ నర్హమైన, మొగము కన్నులు కొప్పు మై నగవు చెక్కు-
లడుగులు నఖంబు లఖిలమోహనత నినుప, నమ్మకరి యప్పు డొకముద్దుగుమ్మ యయ్యె.

చ. అమితదినంబు లాసరసియందె వసించుటఁ జేసి తద్విలా
సములె ఘటిల్లెనో యనఁగ జక్కవచన్నులు కల్వకన్నులున్
భ్రమరశిరోరుహంబులు తరంగవళుల్ బిసబాహు లొప్పఁగాఁ
గొమిరె చెలంగె రాహుముఖగోళము వాసినచంద్రరేఖ నాన్. 207

సీ. అరజాఱుపయ్యెంటచెరఁగు వెన్కకుఁ దీసి బిగియ ముంగటిమీఁద బెరయఁ జెక్కి-
కరకంకణశ్రేణి కదియ ముత్తెపుఁగుట్టుఱవిక కైముంజేతికవల ద్రొబ్బి
యలిక మంటెడుముంగురులకెంపుబుగడలు చెవిచాయకడకొనఁ దవుల దువ్వి
మొదటిరూపముగన్నమురివంపు చెలువంపుగరువతనంబు మౌగ్ధ్యమున మాటి
తే. యడుగులట మెట్టకెందమ్ము లడరఁ జేయ, నొయ్యనొయ్యన వచ్చి యయ్యపాద
ములు నిరీక్షోత్పలములఁ బూజలు ఘటించి, కరములు మొగిడ్చి వినయోక్తిఁ గలికి పలికె.

మ. జయ సంసారమహాంధకారతరణీ! సౌవర్ణభూభృద్ఘృణీ!
జయ నానాగమతత్త్వభవ్యసరణీ! సద్భక్తచింతామణీ!
జయ దుష్టాసురజీవమారుతఫణీ! చంచత్ప్రతాపారణీ!
జయ సాధూత్తమచిత్తవారణసృణీ! శాఖామృగగ్రామణీ! 200

కందగర్భితశార్దూలవిక్రీడితము.——
నీ కే మ్రొక్కెదఁ బ్రోవు మున్నతకృపానిర్మాణదివ్యత్కటా
క్షా! కాకుత్స్థకులాగ్రగణ్యకరుణాకల్పా! యనల్పవ్రతా!
పాకారిప్రముఖస్తుతప్రతిభ! దుర్భావాఘశిక్షైకద
క్షా! శోకాప్తరుచిప్రకార! గుణనిస్తారా! సమీరాత్మజా! 210

ఉ. ఎవ్వఁడు వార్ధితోడఁ దరియించె భవాంబుధి రామముద్రతో
నెవ్వఁడు యోగముద్ర ధరియించె నిశాచరరాట్పురంబుతో
నెవ్వడు కొంచెపుంబురి దహించి రహించె యశోవిభూతిచే
నవ్విబుధాగ్రగణ్యు నిను నార్తశరణ్యు భజింతు పావనీ! 211

చ. జడగతికొగ్గి పంకమున సగ్గి దరాతిశయస్థితిన్ బ్రియం
పడి వడిసళ్లఁ బెల్లడరి భంగము వాయక యింతకాల మేఁ
బడినయవస్థ నీకరుణఁ బాసి నిమేషములో నిజాకృతిం
బడసితి నీవిచిత్రమహిమం బిఁక నే మని నే నుతించెదన్. 212

మ. అమృతోత్పాదికి సీరు చూపునటు లయ్యా! నీకు నే నొక్క కా
ర్యము సూచించెదఁ గాలనేమి కుహనాధ్యానస్థుఁడై దుష్టస
త్త్వముతోఁ దానును బోనియీసరసిఁ జెందం జేసి మి మ్మిట్టిక
ష్టమలిం గెల్చి ప్రయాణమందుఁ దన నష్టద్వేషణుం డిట్లనున్. 213

క. కరివైరిమధ్య! నీవు మ,కరివైఖరి మొదటఁ బొలిచి క్రమ్మఱ బింబా
ధర వై గనిపించుట క,చ్చెరువయ్యెడు నొడువు మనినఁ జెలియిట్లనియెన్. 214

ధాన్యమాలి తనశాపవృత్తాంతమును హనుమంతునకుఁ జెప్పుట.

మ. కరుణాసాగర! నాయుదంత మరయంగా నింత రంభోర్వశీ
హరిణీముఖ్యసురాంగనల్ చెలులుగా యజ్వల్ మహాఘోరసం
గరముక్తాంగులు మేటికాముకులుగా గానాదివిద్యాసము
త్కరసంచాలిని ధాన్యమాలిని యనంగా మించుదివ్యాంగనన్. 215

క. కైలాసంబునఁ గంతే,కాలుం డొకనాఁడు ప్రమథగణములతోఁ జే
రోలగ మున్నెడ నే నా, మేళముతో నేఁగి మ్రొక్కి మృడునియనుజ్ఞన్. 216

సీ. కామసింహము గెల్వఁగల బిరుదనఁగ సింగపుతలాటపుసిలికాసె యొసఁగ
నడలభ్యసింపఁ జేరెడునంచకవఁబోలి యిరువంక ధవళచామరము లొలయ
నలికరేఖకుఁ బోల కళుకుక్రొన్నెలలీల నెలవంకబావిలీ చలనమంద
నంగముల్ లోకమోహనము లంచు గణించుగరిమ శబ్దకళాసికలు చెలంగ

తే. హాయలు క్రమ్ముసిరములయొఱపులిరుపు
లాగు మైసరిబెళుకుపల్లటియుఁ గులుక
జక్కణి నటించి నను మెచ్చి శంభుఁ డిచ్చె
మానితవిమాన మొక్కటి వానరేంద్ర! 217

ఆ. ఆవిమాన మెక్కి లీవి మానక మేని
తావులన్నిదిశల నావరింప
సుచితగతుల మెలఁగు చొక్కనాఁ డీజలా
శయమునందుఁ గేళి సలుపువేళ. 218

క. కెందునయనములు మ్రొగిచి ప్ర,చండతపోనిష్ఠ నుండుశాండిల్యమునీం
ద్రుండు జలరవము దనచెవి, నిండినఁ గను దెఱచి చూచి నివ్వెఱ దవులన్. 219

సీ. చరణముల్ గన రక్తి సంధిల్లెఁ బ్రపదంబు లింతగాంచినఁ గ్రియ లెల్ల ముణిఁగె
జంఘు లన్వేషింప శరధినిమ్నత మానె మిహి తొడల్ చూడ లో మెత్తవడియెఁ

బిఱుఁదు గన్గొన్న నిబ్బరపుటబ్బుర మబ్బెఁ గొను చూచినఁ దాల్మిలేనిదయ్యె
నాభి వీక్షింప డెందపుఁదమ్మి సుడివడె నారరసిన హరిధ్యాన ముడిఁగె
తే. వలిచనుంగవ దృష్టింప బలిసె మేలు
మొగము దర్శింపఁ గళ రేఁగె సొగసుకప్పుఁ
గొప్పుఁ దిలకింప బలుతమి గప్పుకొనియె
జటిలచక్రేశ్వరునకు నాశ్చర్యముగను. 220
ఉ. చూచినచూపు ద్రిప్పుకొనుచో ప్పుతఁ దప్పదు గానకున్నచో
నా చిగురాకుబాకుతురకాయన కో యని యార్చి జాజినే
జాచెయిఁ బూచి వైచె మునిచంద్రునిచిత్తము ప్రయ్య నంతలోఁ
రాచిలుకల్ రొదల్ గులుకురాయిడితెమ్మెరదొమ్మి గ్రమ్మినన్. 221
తే. జపతపంబులు చాలించి శాంతి డించి
తమకమున లేచి యడుగులు తడఁబడంగ
వడి నిగుడ మేను పులకింప వచ్చినిలిచి
పలికెఁ బలుకుల నునుఁదొట్రుపాటు గదుర. 222
మ. అడుగుల్ కెంజిగిఁ బంకజంబుల ధర కియ్యన్ మేను బైలెల్లఁ బు
త్తడిసేయన్ నునుచూపు లెల్లెడల నిద్రాకల్వపూమేలుక
ట్లడరింపన్ నడయాడుమించువలె నొయ్యారంపుఁ బ్రాయపుం
బడుచా! మించఁ జరించఁ గాంచి భరియింపం జాల మన్నింపవే! 223
ఉ. నీముఖపూర్ణచంద్రకళ నిండిన మోహతమంబు గ్రమ్మె నీ
మైమెఱుఁ గావరింప నియమంపుమయూరము చిక్కె నీవళీ
స్తోమతరంగముల్ వెలయఁ దోరపుఁ గాఁక జనించె నీదృగ
బ్జామితలీలచే ధృతిమదాళి చలించె నిదేమె? కోమలీ! 224
చ. ఎలనగ వంకురింప మొగ మెత్తి కనుంగొనరాదొ మేనఁ గ్రొం
బులక లెసంగఁ బై నొరఁగి పొంకపుఁ జన్నొన లుచ్చిపాఱఁ గౌఁ
గిలి దయసేయరాదొ విడికెంపులకెంపు నడంపుమోవి తే
నెల వడ దేర్పరాదొ దమి నిల్పఁగరాదొ వధూటి! నాయెడన్. 225
క. ఇప్పు డొకమాట చెప్పవె, తప్పక యోయొప్పులాఁడి తప్పనొమువులన్
నొప్పించెదొ నీమది రతి, కొప్పించెదొ నన్ను మరున కొప్పించెదవో. 226
క. అని తనఘనవర్తనమున, కనుచిత మగుపలుకు పలుకునమ్మునిమూర్ధ
న్యుని గనుఁగొని వినయము నయ, మెసయ నిజంబావహిల్ల నే నిటులంటిన్. 227

తే. అమ్మ నేఁ జెల్ల మునినాథ మిమ్ము వంటి
పెద్దలకు నింతవలవంత పెరిమ యగునె?
యల్పసుఖ మింతె యింత లేదనక యింత
పాలుమాలినఁ దప మెల్లఁ దూలిపోదె? 228

శా. అంతర్నాదసుఖంబుకంటె ఘనమే? యయ్యో! రటత్కంకణా
క్రాంతక్వాణధురీణనూపురమణీకాంచీరవప్రస్ఫుర
త్కాంతాకంతురణోజ్జ్వలన్మణిత మాకర్ణింప నేలయ్య? వి
భ్రాంతిం జెందెద రింతమాత్రకె మునీంద్రా! యన్న నాతం డనున్. 229

సీ. సుదతి! నీనెమ్మోము చూచినంతనె కల్గె ద్విజరాజదర్శనోద్వేలఫలము
కలికి! నీచిఱునవ్వు గనినయంత ఘటిల్లెఁ జంద్రికావిభవవీక్షాఫలంబు
వనిత! నీమోవి గాంచినయంత జేకూరె నరుణబింబాలోకనాతిఫలము
చెలువ! నీకంఠ మీక్షించినంతఁ బొసంగెఁ బరమశంఖనిరీక్షఁ బ్రబలుఫలము
తే. అతివ! నీయూరు దర్శించినంత దొరకె నీలవర్ణవిలోకనిర్నిద్రఫలము
తరుణి! మఱియింతకంటెను దపము చేసి, యేను బ్రాపింపఁగలఫలం బేమి చెపుమ? 230

క. వాతెఱ ఫలంబు చెక్కులు, నాతిరో! లవలీదళములు నాభి సరములో
జాతములు గిరులు సైతగ, నేతెఱఁగునఁ దపసి వవలు నిన్నియుఁ గనియున్. 231

ఉ. అట్టిటు మాటలాడి విరహాంబుధి ముంచక నన్ను నీదుచ
న్గట్టులఁ జేర్చుకొమ్మనుచు గ్రక్కునఁ బైఁబడి రా జటేంద్ర! హా!
ముట్టకు మే రజస్వలను మూఁడుదినంబులదాఁకఁ దాళుకొ
మ్మెట్టులనైన మీఁద ఘటియించెద నీపదసేవ నావుడున్. 232

క. మొగ మింతై వగవింతై, తగవు దలఁచి నిలిచి యెటులు దమినిలుపుదునే?
మగువా! మూఁడుదినంబులు, దగవా? ఖగవాహసుతునిఘాటికిఁ ద్రోయన్. 233

చ. అలరుకటారిమన్నెదొరయాయుధశాల సమీర మల్లసం
కులఖురళీస్థలంబు మదకోకిలషట్పదరాజకీరమం
డలి బెడిదంపుమ్రోఁతలకొటారు వనం బెటులోంటి నిల్వఁగాఁ
గలఁ డొకబ్రాహ్మణుం డనక కామిని! యేమని పాసిపోయెదే? 234

ఉ. నీరహిఁ బల్కుచిల్కలకు నీనుడుఁగోప్పన నొప్పతేటికిన్
నీరుచిరాంగవాసనల నెక్కొనుగాలికిఁ గొంతయోర్చెద
న్వేరెవరాకుగాక తరుణీ దివసత్రయి సన్నఁ ద నమ్మై
మేర దలంచి రాఁ దగుసుమీ యని యమ్ముని యెట్టకేలకున్. 235

తే. ఒప్పుకొని వల్లె యనుచు జెప్పి యొకవిధమున, నవలి కేఁగిన నతని మోహంపుఁగోర్కి
కియ్యకొని వచ్చుదాననై యేను గంధ, మాదనాద్రికిఁ జనియున్న మానియచట. 236

మ. మరుదుగ్రాస్త్రభయార్తిఁ గుంజము సొరన్ మత్తాళి మల్లాలిదు
స్తరహల్లోహలశబ్దమం దదర సంతాపించి చూతంబు డా
య రటత్కోకిలపఙ్క్తు లాడ వెత సేయన్ నిల్వశంకించి వెం
బడివిత్తై నలువంకలన్ మునిస్మరాపస్మారలోలాత్ముఁడై. 237

మ. అవలన్ షట్పదఝంకృతుల్ దొరయునో యన్ భీతి నంతర్నద
శ్రవణం బొల్లఁడు వెన్నెలల్ వెలయు నన్ శంకన్ స్వనాసాగ్రదృ
ష్టి విరాజిల్లఁడు చంద్రుపై రెసఁగు నన్ చింతాస్థితిన్ రాజయో
గవిధం బూనఁడు గాడ్పుఁ బట్టఁడు మదాకారంబె చింతించుచున్. 238

ఉ. చందనగంధవాహశిశుసంచలదంచితచూతపల్లవా
ప్తిం దగుకోకిలంబు రొద బిట్టడరన్ దనుఁ బిల్చెనో యటం
చందుల కేఁగి చూచి మరుఁ డండి వెసన్ జళిపించువాలురీ
తిం దిలకించి హా గుణవతీ! యిఁక నెప్పుడు పిల్తువే యనున్. 239

ఉ. కొప్పొకచేతఁ బట్టి తళుకున్ నునుఁజెక్కిలి నొక్కి తేనియల్
చిప్పిలుమోవి పంటఁ బగిలించుక సీత్కృతి నింపఁ గెంపులం
గప్పి కవుంగిలించుకొనుగాఢత మున్నుగ నీవి వీడగా
ముప్పిరిగొన్న మోహమున ముద్దియఁ గూడి సుఖించు టెన్నఁడో. 240

క. అని పలికినదే పలుకుచుఁ, జనినయెడకె చనుచుఁ గనినచక్కియె గనుచున్
దినములు పుచ్చెటువలెఁ జను, ననువనటన్ మాని దలఁక నమ్మొదటినిశన్. 241

చంద్రోదయవర్ణనము.

సీ. నిశ చకోరద్విజనికరంబునకు నిడ్డ కెంపుటక్షతలపొన్నిన్నె యనఁగ
సమయబాలుఁడు వైవ నమరు క్రొంబచ్చెనఁ గడుహెచ్చుగొడుగుబొంగర మనంగ
గగనవాణీవధూకంఠభాగంబునఁ బొలుపుమీఱిన తాలిబొట్టనంగ
హరశిరోరుహసంగ యగుగంగలో నొప్పుకమనీయనవ్యకోకనద మనఁగ
తే. జంద్రుఁ డుదయించ వెన్నెలల్ జగతిమించ, నప్పు డప్పర్వతంబుపై నలరుతావి
బుగులుకొనునొక్కపచ్చరాజగతి నుండి, తాయిగా నేను గానంబు సేయువేళ. 242

ఉ. అచ్చటి కేఁగుదెంచినదశాననుఁ డంతయు నాలకించి యే
యచ్చరమచ్చెకంటియొ గదా! యని మెచ్చి మదగ్రభూమికిన్

నచ్చి జగత్త్రయిన్ గెలిచి వచ్చిననన్ విరివిల్తుఁ డమ్ములన్
గ్రుచ్చి జయించె నింకఁ గయికొ మ్మని నెట్టనఁ జెట్ట వట్టినన్. 243

తే. దీనమానస నై పరాధీన నగుట,యున్ను రజస్వల ననియు నాతనికిఁ దెలుప
వేశ్య కెక్కుడిపరతంత్రవృత్తి? యదియుఁ,గాక పుష్పిణి వగుటసౌఖ్యంబె యనుచు.

చ. బలిమి భుజామృణాళములు పట్టి పయంట దెమల్చి గబ్బిగు
బ్బ లలమి మోవికెంజిగురు పల్మొన లంటఁగ నజ్జునజ్జుగాఁ
బలుమఱు నొక్కి పేరురముపై మృదులాంగముఁ జేర్చి మోహ మ
గ్గలమయి యునికి నింగితము గాంచక మించి రమించి నొంచినన్. 245

తే. అంతలోపల నతికాయుఁ డనుకుమారుఁ
డుదయ మొందిన సుతుఁ గాంచు ముదముఁ జెంది
యతఁడు సనియెఁ ద్రిరాత్రంబు లైనఁ దాన
మేను గావించి మునిఁ జేర నేఁగుదేర. 246

ఉ. వాఁడినమేను నజ్జయినవాతెఱయున్ గడువిన్నఁబాటుతోఁ
గూడిననెమ్మొగమ్ము పడకున్నడ లంతకు మున్న తెల్పనా
జాడ యెఱింగి నెమ్మదిపొసంగక రాగము కన్నులందుఁ దో
డ్తోడ నెసంగ నజ్జటిలధూర్జటి పల్కె రదాళి గీఁటుచున్. 147

ఉ. ఏను వరించియున్నతమి యించుక గాంచక కొంచ కెంచ కె
వ్వానికి జవ్వనం బొసఁగి వచ్చితివే? మటుమాయలాఁడి! యే
హీనుఁడు నన్నుఁ గైకొనక యింత యకృత్యముచేసె నయ్యయో!
యేనియమంబు వేశ్యకన కేటికిఁ జేసితిఁ? గాంతు నీయెడన్. 248

ఉ. చిత్తము వంచుటో హరి భజించుటొ బంధము లూడ్చ ధైర్యపుం
గత్తి ధరించుటో నియతి గైకొని మించుటొ యాత్మఁ గాంచుటో
చిత్తజరోగముల్ పెనుచు నీ కసుమాలపుఁదోలుబొమ్మతో
హత్తుట లేమి? పొమ్మన కహమ్ములు మూఁడు వితాక్రమించితిన్. 249

తే. ఒకనితో మాటలాడి వేఱొకనిఁ గూడి
యొకనిమనసున నెంచి యొండొకని నొంచి
యెవ్వనికి మర్మమీనిమీ కెల్ల మొదలఁ
బుట్టఁగాఁ బుట్టినవిగావె యిట్టివగలు. 25

ఉ. కాయము చూత మన్న నతికష్టము నెమ్మది యన్న వక్రభా
వాయతనంబు మోహగుణ మున్నను జంచలచంచలాలతా

ప్రాయము గ్రామ్యధర్మసుఖ మన్నను స్వల్ప మనేకదోషనిం
దాయుత మింతె కాక కలదా? సుఖమింతులయం దొకింతయున్. 251

శా. శీలక్ష్మాధరవజ్రధారలు దయాసింధూజ్జ్వలద్బాడబ
జ్వాలల్ లోభమృషాభిమానమదహింసాఽన్యభూముల్ వృథా
కాలక్షేపవిధాదికారణలు జాగ్రత్కీర్తిబాలానిల
వ్యాళస్త్రీలు వివేకపాకసుకృతవ్యాపారసారంగశా
ర్దూలల్ కొమ్మలు వీరినమ్మకుమరె సాధుశ్రేష్ఠు లెప్పట్టునన్. 252

ఉ. కామిని! నిన్ను సాధనముగాఁ గొని కాముకకోటి గెల్చిన
క్కాముని లెక్కపుం దెఱఁగుఁ గాంచి విచారము డించి నక్రి వై
యామెయిఁ బాసి యుండు మిల నేయ వరించిననిన్ను బల్మిమైఁ
గాఁసిశరార్తిఁ గైకొనినకష్టుఁడు కామినివంకనే చెడున్. 253

ఉ. తప్పదు పొమ్మటన్నఁ బరితాపము శాపముఁ గ్రమ్మఁ గన్నులన్
జిప్పిలుశోకబాష్పములచే జడదారికిఁ బాద్య మిచ్చి యీ
తప్పు ఘటిల్లె నక్కుటిలదైత్యబలాకృతినంక నింక నా
యొప్పటిరూప మెప్పుడు వహింపఁగలానొ వచింపరే యనన్. 254

ఉ. ఆమునిరాజు క్రమ్మఱ దయార్ద్రమతిన్ నను జూచి "సిద్ధసా
ధ్యామరయక్షకిన్నరముఖార్తిమోషహృతిక్రియామహో
ధాముఁడు వాయునందనుఁడు దాశరథిప్రియుఁ డిందు వచ్చి నీ
బాము హరించి పోవు"నని పల్కి చనెన్ వినవే గుణాంబుధీ! 255

ఉ. ఒక్కొకచోఁ గదా మకరికోజ్జ్వలనల్ వహియింతు రెక్కడన్
జక్కరబొమ్మలా గతి పొసంగక తాపసశాపసంగతిన్
గ్రక్కునఁ గోమలాంగ మఱి కర్కశదేహము గల్గె నంతలో
నెక్కడఁ బోయెనో గుణము లే నెఱుఁగన్ మకరిత్వ మొందితిన్. 256

శా. శాండిల్యుండు గణించినట్లు తెలిసెన్ స్వామీ! భవద్విక్రమా
ఖండప్రాభవ మాఁడుదానఁ బొగడంగా నేర నేఁ బోయెదం
దండం బాశ్రితరక్షణప్రవణ! మీదాసిం దయాదృష్టిఁ జూ
డుండీ యంచు విమాన మెక్కొని వీడ్కొన్నం గపిస్వామియున్. 257

మ. తనలోఁ జేరి త్రిలోకభీకరమహాదర్పంబునం బేర్చిన
క్రిని జక్కాడినఁ దత్సరసకమలభృంగీనాగసంపత్తి గీ

వన గావించి ప్రఫుల్లకైరవరజోవ్యాసక్తహేవాకమో
హనమందానిలయుక్తి గందవాఁడిమై కర్పింప మోదించుచున్. 258

తే. కపటమునివేషమున నున్న కాలనేమి, నపుడె వైవస్వతునివీటి కతిథిఁ జేసి
కహకహార్భటినభ్రమార్గమున నెగసి, యతిజవంబున ద్రోణపర్వతముఁ జేరి. 259

మ. రతనంపుంజిగినించుకూటములు మీఱం జండవేదండవి
శ్రుతగంధర్వసమృద్ధి వర్ధిలఁ దృణజ్యోతిర్లతాదీపికా
తతి నల్వంకలఁ దోఁప సాను లిరవొందన్ గహ్వరన్ బొప్పఁగా
క్షితిభృత్సంజ్ఞ నిజంబు సేయుశిఖరన్ గీర్తించె సౌమ్యస్థితిన్. 260

ఉ. ఓనగచక్రవర్తి! సుగుణోర్జితకీర్తి! జగద్ధితంబు రా
మానుజప్రాణరక్షకుఁ దృదౌషధముల్ గనిపింపు మన్న స
న్నాన మెఱుంగ కగ్గిరి ప్రమత్తతఁ జెందెఁ గభీరగహ్వరం
బూనెడుగట్టువాయువులు మృదూక్తిస్వభావము బూని నేర్తురే. 261

వ. ఇత్తెఱంగున మొఱవుచ్చనం బని సరకుగొనని కఱకుమలం జూఱుకుచుఱుకునం
గనుంగొని. 162

చ. అడరి ధరాధురంధరుల నందఱఁ దాల్చుమహాఫణీంద్రుఁడే
పుడమి సుమిత్రపట్టి యయి పుట్టి సురద్విషదగ్రగణ్యుచేఁ
బడి యటు లున్నవాఁ డతఁడు ప్రాణము లొందఁగ మందు లిమ్ముటం
జడిగిన మేల్ వలంచికొనవైతి కృతఘ్నత భూధరాధమా! 263

సీ. పలుధాతురాగదంభమున నెవ్వఁడుఁ గిన్క చేబలె మోమెఱ్ఱ చేసికొనుట
పలుకూటములఁ గూడి పరవంశదహనసంపత్తి నొక్కొక్కచోటఁ బ్రబ్బికొనుట
బహుగనుల్ గొనియుఁ దుర్భరతచే ద్విరసనప్రాప్తి నెత్తములసొం పందుకొనుట
పాదంబు సాను లెప్పటికిఁ జెందిన శృంగిమిషమున మిన్నంది మెండుకొనుట

తే. నీకు నైజంబు లివి యెల్ల నేఁ డడంతు, చూడు నన్నని పవమానసూనుఁ డడరి
చండదోర్దండలీల నక్కొండఁ దండడండ, దండధరుఁ జెందుచండీశుదండి నిండి. 264

స్రగ్ధర.—
పంచాస్యధ్వానశంకన్ బ్రమదకరిఘటల్ పర్వ లెత్తం దటోర్వీం
జంచద్విద్యాధరస్త్రీజనముపతులు మెచ్చన్ హఠాశ్లేషముల్ గ
ల్పించన్ దన్ బ్రోచువారిన్ వెదరి కుధరమే! పిల్చెనో నా గుహల్ ఘో
షించన్ గర్జించి తమ్మిం జెనయుకరిగతిన్ శ్రీహనూమంతుఁ డంతన్. 265

చ. పదహతిఁ జుట్లపాదములు భగ్నము లై చన మందరంబుచు
ట్టొదవినసర్పరాజు తెఱఁ గొప్పఁగ వాలము గట్టిచుట్టుఁ జు
ట్టి దిటవువాపుటన్ గిరి కడిందివెతం గనుబాష్పవైఖరిన్
బొదలి ఝరంబు లెల్లెడలఁ బోవఁ బెకల్చి వహించి పోవఁగన్. 266

శా. గంధర్వుల్ పదుమూఁడుకోటులు మహోగ్రక్రోధరక్తాస్యు లై
సింధూదగ్రగభీరఘోషముల నాక్షేపించి యిక్కొండ గ
ర్వాంధత్వమ్మునఁ గొంచు నెం దరిగెదం చగ్గంధవాహాత్మజుం
గంధేభంబు నెదుర్చుదోమగమి జోకన్ వీఁకమైఁ దాఁకినన్. 267

మ. పదివేలర్కులరూపుఁ జూపెడుప్రతాపస్ఫూర్తి వర్తిల్లఁ ద
న్మదజంబాల మడంచుఘోరకరచండవ్యాప్తి శస్త్రాదిగా
ఢవశోద్ఘాతతమిస్రముల్ విరియఁ గ్రీడన్ వాల మల్లార్చి పె
ల్లదరం గొంతులఁ జుట్టి మింటి కెగవేయన్ వారు భీతాత్ము లై. 268

చ. తునిసినకాలుచేతులును దొరపునెత్తుటఁ దోఁగుమేనులున్
ఘనపదతాడనంబుల వకావక లైన యురంబులూని యో
వనచరనాథ! నిన్ దొడర వచ్చిననేరము గాచి కొండఁ గై
కొని చను మింక దీనులము కోపము నిల్పకు మంచు మ్రొక్కినన్. 269

ఉ. ఆదరదృష్టి వారిఁ గని యక్కపిరాజు భుజాగ్రపీఠపైఁ
బాదుగ నిల్పికొన్నగిరి భాసురసానుతటీచిరత్నర
త్నోదితకాంతు లంధతిమిరోద్ధతి మాన్చి పదంబు సూప రా
నాదట మాల్యవంతుఁడు దశాననుపంపున శౌర్యవంతుఁ డై. 270

క. మేటినిశాటులు దశశతకోటులు గొలువంగఁ బరశుకుంతక్షురికా
ఝాటము మీటుగ నక్కపి, యాటునఁ గని ఘాటి కెదిరి శూరతఁ బలికెన్. 271

శా. ఓరీ వానర! సత్వరంబు గల దం చూహించితో యిట్లుప
ల్మారున్ మందులగట్టుఁ దెచ్చె దిఁక నేలా పేర్మి నాముందరన్
బోరా దీశ్వరకేశవాదులకు సంభోరా! సీశైలమున్
బాఱన్ వైచినఁ బోవనిచ్చెదను నిన్ బ్రాణంబుతో నావుడున్. 272

శా. ఆరామక్షితినాథుబంటు నిడుతోఁ గల్లార్చి యేమంటివో
రీ రాత్రించర! గట్టుమా ఱపుడు వార్ధిం దావకీయాంగమే
పాఱన్ వైచెద బంటు నై నిలువు నీపాలింటికాలుండ నే
నేరా యంచుఁ బ్రదీప్తపావకశిఖల్ నేత్రంబులం జూపినన్. 273

ఉ. బింకపుమాటలాడి వెఱపించి వనాటుఁడు పాఱఁజూచె రం
డింక నిశాటులార! చననియ్యక పట్టుఁడు గట్టుఁ డంచు ని
శ్శంకత మాల్యవంతుఁ డనఁ జక్రశరాసనముఖ్యసాధనా
లంకృతహస్తులై కపిలలాముని దాఁకి సురారు లీసునన్. 274

శా. దేహచ్ఛాయలఁ జీఁకటుల్ బలియ నుద్రేకించి శస్త్రాస్త్రసం
దోహంబుల్ నిబిడంబుగాఁ గురిసి రోధోభేదిధిక్కారగ
ర్జాహుంకారము లంకురింపఁ గన లెచ్చన్ దీర్ఘవాలంబుచే
నాహేతిప్రముఖాయుధచ్ఛటలు మాయం జేసి యష్మేటియున్. 275

సీ. విమతభుజాభుజంగమగర్వశమ మార్చుతఱిఁ బతంగపరప్రతాప మంది
యహితోత్తమాంగశృంగాదికముల గెల్చువేళ ధృతాశనిలీలఁ జెలఁగి
పరసైకనాళీకబహుళహేతు లడంచునెడ ఘనప్రబలత్వ మెఱుకపఱిచి
విద్విషత్పురసముద్వేలలీలలు మాన్చుచోట నుగ్రసమగ్రధాటి నాటి

తే. మూఁక నెల్లను నిశ్శేషముగ వధించి, దండి చూపినమాల్యవంతుండు గినిసి
కార్ముకమునారి సారించి ఖరశరములు, ఘనము నిర్ఘాతతతి నీనుకరణిఁ గురియ. 276

ఉ. అన్నియు వాలహస్తచటులానిలశక్తి శరాఖ్య నిక్క మొం
ద న్నడుమన్ దళించియు రణంబునఁ దార్క్ష్యుఁడు పాఁపతున్కఁ దాఁ
దన్నెడుచెన్నునన్ దనువుఁ దన్నిన మందులగట్టు గొన్న వి
ద్వన్నుతు గిట్టి బెట్టుగదవైప నురస్స్థలి దాఁకి నుగ్గుగాన్. 247

శా. చేశూలంబు దళించి వైచిన హుతాశజ్వాలికాభీలమై
రాశూరాగ్రణికేలఁ దట్టి దిగజాఱన్ ఖడ్గ మంకించి యా
కాశం బంటినమంట నొంటిమదిరాకాసిన్ సునాసీరము
ఖ్యాశాధీశులు మెచ్చఁ బార్ష్ణిహతి డయ్యంజేసెఁ గయ్యంబునన్. 278

శా. ఆలో మూర్ఛిలి తేఱి వైరిపయిరా నక్షారి తత్కంఠమున్
వాలాగ్రంబునఁ జుట్టి వార్ధిఁ బడవైవం గూలి దుష్కీర్తిజం
బాలంబుం బలెఁ బంక మంగ మెనయన్ భంగంబునం దూలి పా
తాళద్వారముఁ బట్టి యట్టె సనియెన్ దర్శించు దివ్యుల్ నగన్. 279

శా. జేజేరాజులు పూలవానలు ప్రవర్షింపన్ మహోత్కర్షహ
ర్షాజేయుండయి యేగుదెంచి నిజదోషాగ్రాచలాధిక్యకా
ఘూజాతౌషధయుక్తి లక్ష్మణునసుస్ఫూర్తుల్ గనంజేసె శ
య్యాజేయుం దనుజప్రదాయి యని ఢాయం బిల్చి నెయ్యంబునన్. 280

మ. రవివంశం బను పైరు మత్సహజమూర్ఛాకుత్సితావగ్రహా
స్తి వికాసం బఱివోవ నీవు ఘనరీతిన్ క్షితిఁ బోకార్పఁ బూ
ర్వవిధిన్ వృద్ధివహించె నింకఁ బ్రతికారం బేది? నాచిత్తమే
భవదాయత్త మటంచుఁ గౌఁగిటను సంభావించి దీవించినన్. 281

ఉ. అద్రిచరాధినాథుల ముదశ్రుజలంబులతో సుధాశిక
ల్పద్రుమపుష్పవర్షము లపారములై కురియన్ నిశాచరా
చ్ఛిద్రభుజాప్రతాపశిఖి శీతతఁ జెందఁ దదీయకీర్తిదీ
వ్యద్రుచిహంస మేఁగె దివియం దనురీశిఖినృత్యముం దగెన్. 282

సీ. పడియున్న సౌమిత్రి ప్రాణంబు క్రమ్మఱఁ బూన్ప మందులు దేరఁబూనుమైత్రి
పుత్రుని వార్ధిద్వీపభూము లన్నియుఁ జూటి క్షణములో గిరిఁ జేరఁ జనెమనోజవము
చని మందులౌనఁ గూర్పు మని వేఁడినను గొండ యూకున్నఁ బెకలించి యెత్తుకడిమి
యెత్తి తద్రక్షకు లెంపఁబడ్డను సొచ్చి దురము చేసిన వారిఁ దునుముతెగువ
తే. తునిమి తెరువున నేవిఘ్నములు దొరయక, వచ్చి బ్రతికించి యచ్చటివారిలోన
నొక్కరుం డయి గమకింప కున్న మహిమ, హనుమయెడఁ గాక యితరులయందు గలదే?

మ. సమరాభీలుఁ దశంపు శైలము యథాస్థానంబునం దుంచఁగాఁ
గమియింపం దశకంఠుఁ డంపఁ బటుసంగ్రామస్పృహన్ స్థూలజం
ఘముఖోదంష్ట్రమహోదరాద్యసురసంఘాతంబు మారొడ్డన్నచో
నమితాహంకృతి నవ్వి రాత్రిచరులారా! నిల్వుఁడం చుద్ధతిన్. 284

చ. శిరములు ద్రెంచి కంఠములు చించి కరంబులు ద్రుంచి శస్త్రముల్
శరములు నొంచి మించి నిమిషంబున సేన నడంచి యమ్మహో
దరముఖసైనికాగ్రణుల దక్షిణదిక్పతిఁ జూడఁ బంచి త
ద్గిరి నలచోట డించి చనుదెంచి రఘూద్వహుఁ గాంచి రంజిలన్. 285

సీ. వానరావళికెల్ల వజ్రంపుఁగోటయై వలనొందె నెవ్వానివాలవల్లి
పరగు నెవ్వని పెంపు పాతాళలంకేశముషిత రాఘవబంధమోక్ష మగుచు
నెల్లవేల్పులకీర్తు లీక్షింప నెవ్వానిసామర్థ్యమున శతాంశంబుఁ బోల
దెవ్వానికనుదోయి కిసుమంతి మశక మై కనిపించుఁ గఱకురక్కసికులంబు
తే. లట్టిజగజెట్టి గాడుపుపట్టి గట్టి
దిట్టతన మిట్టి దని మాటఁ బట్టుకొలఁద
సెట్టివారికి బెట్టు నే నెట్టు లనఁగ
నెట్టుకొనుకేడ్క విని శ్రోత యిట్టు లనియె. 286

క. పాతాళలంకరాక్షసు, చేతం బట్టువడి రెట్లు శ్రీరఘువర్యుల్
వాతూలసూతి యిరువుర, నేతెఱఁగునఁ దెచ్చెఁ దెలుపవే యని యడుగన్. 287

మ. శరసంధారణ! ధారణాప్రియమనస్సద్వాస! సద్వాసవా
సిరమాహృద్యశ! హృద్యశర్వనుతశ్రీసార! శ్రీసారసే
శ్వరతావాహన! గాహనప్రముఖతీవ్రత్యాగ! వ్రత్యాగమో
త్కరబృందారక! దారకత్వకృతయోఘన్యాయ ఘన్యాయనా! 288

క. సారంగహరణ మునిజన, సారంగఘనాంగ! జనకజాహృన్నలిసే
సారంగ! దశముఖాసుర, సారంగవిభంగ కావ్యశౌర్యమృగేంద్రా! 289

కవిరాజవిరాజితము.—

ప్రణుతసనందన! బంధురనందన పాలకనందన నేత్రభిదా
చణ! శరపన్నగ! సాధువిపన్నగశక్ర! ప్రపన్నగణప్రమనా!
గణితవికస్వర! కంధ్యధికస్వర! కంటకకస్వరధీశమనో
వ్రణపరిహార! కరప్రవిహారకరాజితహార! కళాచతురా!

గద్య. ఇది శ్రీమదంజనాతనయపయూరసలసత్కటాక్షవీక్షామహత్వసంప్రాప్తకవిత్వవిద్యా
వధానసగుణనిర్గుణ ధ్యానవాసనా నిధానమానసబిసపుష్ప పుష్పగిర్యప్పనార్య
కుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయతిమ్మన నామధేయప్రణీతంబైన సమీర
కుమారవిజయం బనుమహాప్రబంధంబునందు గుణవర్ణనంబును రామసుగ్రీవసంధానం
బును సముద్రలంఘనంబును సీతాసందర్శనంబును రావణసంభాషణంబును రఘువీర
దర్శనంబును రామచంద్రునకు విభీషణుం గానుపించుటయును సేతుబంధనంబును
ధూమ్రాక్షాదిరాక్షసశిక్షయును మకరశాపమోక్షణంబును లక్ష్మణప్రాణదానంబును
నన్నది తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

శ్రీధర! రుచిదూరితధా
రాధర! ధరణీసుతావిరాజ్సుధాధా
రాధర! పరమాదరధా
రాధర! ధైర్యాభిరామ! రఘుకులరామా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ
డగువసిష్ఠుం డనియె గౌతమాత్మజునకు
విను శతానంద! యక్కపివీరుఁ డవల
సంఘటించినకార్య మాశ్చర్యముగను. 2

ఉ. రావణుఁ డాంజనేయునిపరాక్రమముల్ రఘురాముఘోరబా
ణావళియుం దలంచి భయ మంది నిజాన్వయనాశ మెంచి చిం
తావిలుఁ డై జయం బిన కుపాయము గన్గొని నాగలోకలం
కావిభుమాయదారిఁ జెలికానిఁ దలంచిన వాఁడు వచ్చినన్. 3

క. తత్కాలోచితవార్తల, సత్కార మొనర్చి రాముజనపతి దన కా
పత్కారి యగుట రాత్రిచ,రోత్కర మీల్గుటయు నొడివి యుడుకుచుఁ బలికెన్.

క. నాపయిని వానరబలం, బేపొందఁగ నిన్నువంటిహితశీలుఁడు మా
యోపాయజ్ఞుఁడు గలిగియుఁ, జూపెట్టుక యుండుటకునె సువ్రత యనుడున్. 5

క. లంకేశుతో రసాతల,లంకేశుఁ డెంతపని చలంబున నరులన్
గొంకక గొని చని నాపురి,కంకాళికి బలి యొనర్తుఁ గనుఁగొను మనుచున్. 6

ఉ. అప్పుడె వచ్చి యచ్చెదు గహంక్రియతోఁ దనపూనిక పత్నికిన్
జెప్పిన నప్పయోజముఖి జిహ్వ దడంబడఁ బ్రాణనాథ యీ
చొప్పున గొప్ప రాఁదగునె? చొప్పడునే పెఱవారిమాటలం
గప్పిననేర్పునం జని జగత్పతి రామునిమాయఁ గప్పఁగాన్, 7

శా. సాధింపం దరమే రఘూత్తముని దత్సన్మంత్రియై భృత్యుఁడై
మేధాశాలి జగత్త్రయైకనుతగాంభీర్యుండు ఖండేందుభృ
ద్వేధోముఖ్యబుధేంద్రదత్తవరవర్తిష్ణుప్రభావుండు సం
బోధాంభోధిమహాబ్జమిత్త్రుఁడు మరుత్పుత్రుండు వర్ధిల్లఁగన్. 8

క. ఆతఁడు వానరమాత్రుఁడె, యాతతశత్రుకులజైత్రుఁ డఘటనఘటనా
స్వాతంత్ర్యశుభచరిత్రుఁడు, సీతరమా? యతనిఁ దొడరి నిలువఁగఁ బోరన్. 9

సీ. కపటంపుజడదారిగతిఁ బూని యతనిచేఁ గడతేఱఁడే? నిన్న కాలనేమి
ప్రతిఘటింపఁగ నున్న బలుతోఁక వడి నొచ్చి సురుఁగఁడే మాల్యవత్సురవిరోధి
కామరూపము లూని గమకించి రణకేళి స్థూలజంఘాదులు దూలిపోరె?
చేకొండ విడు మంచుఁ జిత్రసేనాదికుల్ బవరంబులోఁ బడ్డపాటు వినమె?
తే. అక్షధూమ్రాక్షదేవాంతకాదిదుష్ట,దైత్యవిధ్వంసనోద్ధురోద్ధతి యెఱుఁగవె?
కనియు వినియును జిచ్చొడిఁ గట్ట నేల? చుట్టములకీడు పైఁ బూని కిట్ట నేల? 10

శా. ఆధూమ్రాక్షవిరోధి బాల్యమున బాలార్కుండు జంభాసుహృ
త్సౌధాగ్రస్థ హైమకుంభనిభ మించన్ బింబబుద్ధిన్ నభో
వీథిం బోయి దినేంద్రునిం బొదువఁగా వీక్షించి రాహుగ్రహం
బాధిం జెంది పయోజసంభవున కయ్యాశ్చర్యముం దెల్పినన్. 11

మ. విని రోషించి కషాయితాక్షుఁడయి భావిబ్రహ్మపై బ్రహ్మయున్
దనదివ్యాస్త్రముఁ బాపఁగా నదియు నుద్యత్కోటిమార్తాండలం
ఘనజంఘాలయుగాంతదీర్ఘతరనిర్ఘాతచ్ఛటాభీలని
స్వనభిద్యద్ద్రుహిణాండభాండఘటనాసన్నస్వతంత్రేశమై. 12

చ. కఱకఱ మండుచుం బొదువఁ గన్గొని మారుతసూతి వాలమున్
బిఱబిఱ ద్రిప్పి కొట్టుటయు బెండయి తచ్ఛరమున్ బెళాలునన్
విఱిగిన జంభవైరిముఖదివ్యులు బొలుర కిట్టిబెట్టిదం
బిరువుగ నెన్చుటం గలుగునే? యని కోయనియార్చి యుగ్రతన్. 13

క. బవరంబున కరుదెంచినఁ, జవిరెం దంభోళికర్కశం బగుతోఁకన్
దివిజులు బెగడఁగ నంజన, జవమునఁ బఱతెంచి పలికె శక్రాదులతోన్. 14

క. చిన్నశిశువు పసిపాపఁడు, కన్నులు దెఱవండు చక్కఁగా బవరము ము
న్నెన్నఁడెఱుఁగం డనిచన, కిన్నిసువుం బొదువఁ జేతు లెట్లాడెనొకో? 15

ఆ. పాలపాపఁడగుట బాలభానునిఁ జూచి, పండటంచు వచ్చి పట్టికొనినఁ
బట్టి బట్టి యుగ్గు పెట్టి పోరార్పక, నిట్టు లట్టు సేయ నేల? యనిన, 16

మ. పరమేష్ఠిప్రముఖామరేశు లనిలోఁ బద్మాక్షి! నీపుత్రుతోఁ
దరమే? పోరొనరింప మాదృశులకున్ ధాత్రాశుగస్తంభనో
ద్ధురదోస్స్తంభవిజృంభణోగ్రుఁడు సమర్థుం డౌట నీమేటికిన్
బరుఁడై మీఱెనువీరుఁ డెవ్వఁ డని సంభావించి రాసాటికిన్. 17

ఉ. మాటలు వేయు నేల? హనుమంతు మహాబలవంతు నిన్నిరా
ఘాటపటుప్రతాపశిఖి గ్రమ్మిన నీవెనమాయ లాయె నం
బాటి వహించునే? యసుఱక పై నుఱుకం జను కోటిధాటి? యు
ప్పాటి క్షపాటకోటికి నపాయము గాయముగా ఘటిల్లదే? 18

క. చిత్రేశ! నాప్రియోక్తులు, చిత్తములో హత్తికొనుము శ్రీమారుతిపై
బత్తి గనుము బహుసుఖసం,పత్తి మనుము నీ వహించుఁ బహుకౌతుక చెలువన్. 19

క. అలదోషాచరుఁ డను ని,శ్చలదోర్బలశాలిఁ దొడరఁ జనిన నెటులు గాఁ
గలదో యని వెఱవవల దో, జలదోపమవేణి! నామశౌర్య మెఱుఁగవే? 20

క. అని పలికె నంత నిక్కడఁ, దనమగనికి సరమ యవ్విధము చారులచే
వినిపింప విని విభీషణుఁ, డనిలజుకడ కేఁగుదెంచి యప్పు డిట్లనియెన్. 21

ఉ. టక్కరు లుక్కువుల్ బలుతుటారులు క్రూరులు వేషధారులున్
రక్కసు లౌట నెక్కరణి రాయిడి సేయఁ దలంచివత్తురో
యిక్కపికోటికిన్ నృపుల కీవుగదా! బహిరంగజీవ మిం
కొక్కటి పేర్మిఁ బ్రోవఁదగు నింపఱ నే డని విన్నవించినన్. 22

సీ. ఆత్మీయచలనలీలాధూతకంజాతగర్భాండభాండోర్ధ్వకర్పరంబు
నిజకర్బురప్రభానిర్భేదితక్ష్మాధ్రశాసనోదగ్రబాణాసనంబు
ప్రత్యర్థిరాక్షసప్రాణాపహృతిక్రియాభీలకాలవ్యాళఖేలనంబు
పర్వతోత్పాటనోద్భటపాటవకఠోరతాటోపవిజితవజ్రాయుధంబు.

తే. నై వెలుంగెడు లాంగూల మట్టె పెంచి, క్రింద మీఁదట నెల్ల నేకీభవించి
చుట్టు సేనకుఁ గోటగాఁ బెట్టి యొక్క, పట్టునను నెట్టుకొని గాడ్పుపట్టి యుండె.

తే. వజ్రపంజరమున నున్నవానికంటె, నిర్భయస్థితిఁ గోటి నిదురఁ జెంది
శ్రాంతిఁ బొందిరి రామలక్ష్మణులు నపుడు, ప్రహరి దిరుగుచు రావణభ్రాత యుండె.

వ. అయ్యవసరంబున. 25

ఉ. గాటఁపుగావిబొట్టు మొలఁ గన్నుపుఁగత్తియు నిలివట్టిలో
ఘూఁటినసొక్కుబూదిముడి మాయలమందుకరాట మొంది దో

పాటుఁడు దొంగయంగున రయంబున వచ్చి కపీంద్రు వాలపుం
గోటతెరం గెలుంగుటకుఁ గూర్చినవేఁగులవారిఁ బంపినన్. 26

ఆ. నేల ద్రవ్వి ద్రవ్వి నిలిచె సూచిముఖుం, డెగిరి యెగిరి ఘటకుఁ డెత్తువడియె
వెనుక ముందు గాఁగ విసికిచేసినవారి, వలనఁ గోటతెఱఁగు వాఁడెఱింగి. 27

పంచచామరము.

విభీషణాకృతిన్ వనాటవీరుఁ జేసి మైత్రిపూ
ర్వభాష లాడి చొచ్చి పోయి రాము లక్ష్మణున్ నిజ
ప్రభావలీలఁ గాంచునాత్మపట్టణంబుఁ జేరఁ బో
యి భద్రకాళిచెంత నుంచి యుంట వేడ్క నున్నచోన్. 28

సీ. అంత విభీషణుఁ డవ్విధం బెఱిఁగింపఁ బాతాళలంకేశుపట్టణంబు
మార్గంబు గని పోయి మత్స్యవల్లభనాముఁ దనకుమారు రణంబుతఱిఁ దరించి
నగరాంతికమున నున్నఁదదంతరంబున దుర్దండి యనుదానితోడువలన
దనుజమర్త్య మెఱింగి ద్వారపాలురఁ జంపి పురిఁ జొచ్చి పలుసేనఁ బొలియఁజేసి.
తే. తస్కరుని పుత్రమిత్రపౌత్రంబు గాఁగఁ, బక్షణంబునఁ దునిమి దుర్దండిసుతున
కప్పద మొసంగి యక్కడను తన్నభినుతింప, రాసువులఁ దెచ్చె గ్రమ్మఱి నాథునుండు.

క. ఇట్టియసహాయశౌర్యం, బిట్టినిగూఢప్రయత్నహితచాతుర్యం
బిట్టిఘనధైర్య మంజన, పట్టికె కా కెందుఁ గలదె? పరికింపంగన్. 30

క. కపు లలరి రుర్విసాలో,కపులఁ గని జగము లుత్సుకత్వ మెనసెఁడో
రపుమహిమ హనుమ నిర్జర, రిపుపాంచ్చరుని సంహరించుటవలనన్. 31

ఉ. అప్పుఁడు దన్నుఁగూర్చి యిటు లాపదఁ జెందినఁ బత్తికంఠుఁడుం
ప్రాప్తవిచారుఁ డై మఱి యుపాయము గానక సంగరక్రియో
ద్ధ్రప్తమనోగతిన్ రఘుపతిన్ దొడరన్ జనుదేర విక్రమా
వాప్తిని ఖడ్గరోముసిని వాయుకుమారుఁడు దాఁకె వీఁకతోన్. 32

క. నిస్తులనిజముష్టిహతి స,మస్తము స్తుతియింప దనుజమస్తముఁ గెడపన్
భూస్తటిఁ బడె వాస్తోష్పతి, హస్తాసిధ్వస్తపర్వతాకృతి వాఁడున్. 33

మ. అనిలోఁ బత్తిముఖాసురప్రహృతి సేయం జాలియున్ వాయునం
దనుఁ డిచ్చం దశకంఠకంఠదళనోద్దండైకదోర్దండమం
డనకోదండవిముక్తచండతరకాండప్రాప్తకీర్తిప్రతా
పనిరూఢోన్నతి రామభద్రున కదభ్రస్ఫూర్తివర్తిల్లఁగన్. 34

క. పావనిముందర మశకము, రావణుఁ డన నెంత పట్టి రాచఁగలేఁడే?
దేవునికీర్తి జగత్త్రయి, తావుకొనఁగ నూరకుండుటయ కాక యనిన్. 35

మ. కనకక్ష్మాధరదేహదీప్తి దనరాకన్ మున్నుగాఁ దెల్ప ఘో
రనిశాటీకరిణీగణంబు హరిగర్జం దారఁ గారానివా
సనిరుద్ధామరకామినుల్ ప్రమదబాష్పస్ఫూర్తి శోకాగ్నిఁ బా
య నిలాకన్యక డాయ వచ్చి వినతుల్గై పల్కె సౌమ్యోక్తులన్. 36

క. చిత్రచరిత్రుఁడు సేపతి, శత్రునిరుధిరమునఁ గాఁక సడలించెఁ జుమీ!
ధాత్రికి నేఁ దెలుపుట జన,యిత్రీ! నిజ మయ్యె నని కపీంద్రుఁడు దెల్పెన్. 37

ఉ. నొచ్చిన నౌషధక్రియల నూల్కొనఁ జేయుట శత్రు వాసముం
జొచ్చుట హెచ్చుటల్ సహజశూరతఁ జచ్చినగంధమాదనున్
దెచ్చుటగాదె! వింత జగతీస్థలి నా విని గౌతమాత్మజుం
డచ్చెరు వొంది తెల్పఁదగు నాకథ యన్నవసిష్ఠుఁ డిట్లనున్. 38

మత్తకోకిల.—
రావణాసురవీరుఁ బోరను రాముఁ డీగతిఁ జంపినన్
దేవతల్ చనుదెంచి స్వామి నుతించి కూలినవానరేం
ద్రావళిన్ బ్రతికించి పోవ ననంతరంబున జానకీ
దేవితోఁ బతి పుష్పకస్థితిఁ దేజరిల్లుచు వేడుకన్. 39

చ. ఘనముఖులైనవానరశిఖామణులన్ దనపుష్పకంబుపైఁ
గనుఁగొని గంధమాదనునిఁ గానక యెక్కడఁబోయె నావుడున్
బెనఁగొనుభక్తి నప్పుడు విభీషణుఁ డాతఁడు కుంభకర్ణుతో
బెనసిన మైనలంతపడి మున్నిలఁ గడతేఱె నావుడున్. 40

ఉ. వేదనఁ దత్తఱిల్లి రఘువీరుఁడు పల్కె మదీయకార్యలీ
లాదృతిఁ దోడు వచ్చి యకటా! తెగటాఱెనె గంధమాదనుం
డీదురవస్థఁ బాపఁ ఘనుఁ డెవ్వఁడొకో? యన జాంబవంతుఁడే
లా? దురపిల్లఁ బావని గలాఁడు భవద్వ్యథ మాన్ప నన్నచోన్. 41

ఉ. భూపతి సంతసించి ప్రియపూర్వముగా హనుమంతుఁ జూచి మా
యాపద లెల్లఁ బాప మహిమాంబుధి నీవె కదయ్య! శత్రుచే
రూపఱిపోయె నాతఁ డొకరుండు సమస్తకపీంద్రకోటిలో
నాపనిఁ బూని వచ్చి తెగినం దగునయ్యె? యుపేక్ష సేయఁగన్. 42

ఉ. ఎక్కడ నున్నఁ దేఁగల వహీనబలాఢ్యుఁడ వౌట నిక్కడం
జిక్కిన కార్యముల్ దడవుసేయక సేయు మటంచు నక్కనన్
గ్రక్కున మక్కువం బొదివి క్రమ్మర మూర్ధముఁ జక్కి మూర్కొనన్
జొక్కపుబత్తి నిక్కి నృపసోమున కాయన మ్రొక్కి యిట్లనున్. 43

హనుమంతుఁడు బ్రహ్మలోకమునుండి గంధమాదనుం దెచ్చుట.

ఉ. హెచ్చన నేల? శ్రీరఘుకులేశ్వర! యిప్పుడె మృత్యుగర్భమున్
వ్రచ్చెద దండపాణిభటవర్గముతోఁ బడఁబెట్టి యావలన్
జొచ్చెద నందుఁ జూడఁగలచోటులఁ జూచి నిమేషమాత్రలోఁ
దెచ్చెద గంధమాదనుని దేవర! చూడు మటంచు నుద్ధతిన్. 44

సీ. పెళ పెళ పెళ నార్చుభీకరార్భటులచే దిక్పాలిగుండియల్ దిగ్గుమనఁగ
బిర బిర బిరఁ ద్రిప్పుపృథువాలవిస్ఫూర్తిఁ దూలంబులై గిరుల్ తోన నెగయఁ
గహ గహ గహ నవ్వుకఠినాట్టహాసంబు సురలఁ గాంతాశ్లేషసుఖులఁ జేయ
బిస బిస బిసఁ బోవుపెనువీఁక నిలలేక పైమేఘములు పటాపంచలుగను
తే. నుప్పరమునకు గుప్పించి యుబ్బి గబ్బి
నిబ్బరంబున సంయమనీపురంబు
ద్వారమునఁ జేర్చి యార్చినఁ దత్తఱిల్లి
జముఁడు పఱతెంచి పూజించి సంభ్రమమున. 45

క. సద్భావ మెసఁగ నిట్లను, మద్భవనమునందు గంధమాదనకపి లేఁ
డద్భుతవిక్రమ! సరసిరుహోద్భవు దెస నిప్పు డాతఁ డున్నాఁ డనినన్. 46

ఉ. మంచి దటంచు మ్రొక్కి పవమానకుమారుఁడు భూర్భువర్మహో
దంచితపుణ్యలోకములు దాఁటి క్రమంబున సత్యలోకముం
గాంచి తదీయవైభవము కన్నులపండువు సేయఁ బోయి య
క్కాంచనగర్భుఁ డున్నమణికాంచనకూటము సొచ్చి యచ్చటన్. 47

సీ. ద్వాదశార్కకిరీటతటనీలరుచు లంఘ్రిపద్మంబులకు మధుపములు గాఁగ
నమరఫాలన్యస్తహస్తాంజలులు వాకిటికిఁ బద్మకోశమాలికలు గాఁగ
నటనలీలాప్సరఃకుటిలాలకాలోకనంబులు నీరాజనంబు గాఁగ
వర్ణనాయితయతీశ్వరభాష లాత్మచారిత్రవన్యలకుఁ గీరికలు గాఁగఁ
తే. దనసుతుండు వీణె వినిపించువిధమున
కెద మయూరంబుగాఁ గూర్మియిగురులొత్త

నాసరస్వతిఁ గూడి పద్మాసనమునఁ
గమలగర్భుండు పేరోలగమున నున్న. 48

తే. అచ్చటిజనంబు దనమేనిపచ్చనిబిగి, కచ్చెరువుఁ జెంద నలువకు వచ్చి మ్రొక్క
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి నీవచ్చుటేమి, మచ్చిక వచింపు పవనకుమార! యనిన. 49

ఉ. అక్కపిచంద్రుఁ డిట్లను మహాత్మ! సమస్తము నీ వెఱుంగవే?
యిక్కడ గంధమాదనకపీశ్వరుఁ డుండు టెఱింగి వచ్చితిన్
గ్రక్కునఁ బంపు మక్కపిశిఖామణిఁ జూడక పోవకున్నవాఁ
డక్కడ రాముఁ డన్న విని యాతని నిచ్చి విధాత యిట్లనున్. 50

ఆ. ఇతఁడు రామకార్యహితబుద్ధి ఘటకర్ణు, మేన నలఁగి తొంటిమేను మాని
యజరుఁ డమరుఁ డయ్యె నవని కంపఁగఁ జెల్ల, నైన నీవు రాఁగ నంపవలసె. 51

క. తను వుడిగినజనుఁ గ్రమ్మఱఁ, గొని తెచ్చెద ననుచుఁ బూనుకొని రా వశమే?
వినుత ప్రభావతేజో, ఘని వగు నీ యందె చెల్లెఁ గాక మహాత్మా! 52

మ. అని సార్థంబుగ బ్రహ్మ సన్నుతులు సేయన్నప్పుడే గంధమా
దనునిం గౌఁగిటఁ జేర్చి తోడుకొని రాఁ దత్తజ్జగద్వర్తుల్
దన తేజోబలధైర్యశౌర్యమహిమల్ వాక్రుచ్చి వర్ణింపఁగాఁ
జను దెంచెన్ రఘురాముచెంత కఖిలాశ్చర్యప్రభావోన్నతిన్. 53

సీ. వచ్చితె మాతోడి చెచ్చెలితన మీవు మఱచితో యని చెంతఁ దిరుగువారు
నీవు లేకుండిన నెందఱు లేనట్టు లుండె మా కని చేతు లూఁచువారు
ఎచట నేతెంచె నీ కిటువంటి దేహంబు మరలనం చంగంబు లరయువారు
నా పేరు చెల్పుమా నాఁడు నే నే మంటి నని తొంటిచందంబు లడుగువారు

తే. ఎచటనుంటివి? మముఁ బాసి యిన్నిదినము, లెటుల నచ్చోటఁ గరుదెంచె నీమహాత్ముఁ
డనుచుఁ గపు లెల్ల గంధమాదనునిఁ జుట్టు, కొనిరి మృతజీవిఁ గ్రమ్మఱఁ గనుటఁ జేసి.

క. అనిలజ! నీవె విధాతవు, వినుమది గాకున్న మృతుని వెనుకొని మరలం
గొని తేవచ్చునె? యితరుల, కని కోవిభు లెంచ స్వామి కనిలజుఁ డంతన్. 55

తే. వినయమున మ్రొక్కి గంధమాదనవనాటు, చంద్రుఁ బొడ గానిపింప నాశ్చర్య మంది
మెచ్చి కౌఁగిటఁ గ్రుచ్చి భూమిపతి యపల, సేతుతటమున శివుఁ బ్రతిష్ఠించె ననిన.

ఉ. గౌతమసూతి పల్కె ననఘా! మును రాముఁడు శంభులింగము
న్సేతువుభూమి నేమిటికి నిల్పె నొకో! పవమాననందనుం
డాతఱి నేమియైన విహితాద్భుతకర్మము లాచరించెనో!
చేతన కింపు గుల్కఁగ వచింపు మనంగ వసిష్ఠుఁ డిట్లనున్. 57

ఉ. ఎక్కడ సద్భక్తక్రియ వహింపఁడు? రామకథాంబురాశిలో
నక్కపిచక్రవర్తి సకలాత్ముఁడు రాము శివప్రతిష్ఠ పెం
పెక్కుటకై ఘటించె విను మిక్కట యక్కరణిన్ రఘూద్వహుం
డిక్కడ గంధమాదననగేంద్రము వెంటను వచ్చు నంతకున్. 58

తే. దశరథాత్మజుఁ డంత దండకావ,నాంతరంబున నున్నమహర్షివరులు
వచ్చి పూజించి శుభసూక్తివైభవంబు, భాసిలఁగ నిట్టు లభినుతి చేసి రపుడు. 59

సీ. రవివంశసంజాత! పవనాపనోపేత! ఘనశాతశరఘాతదనుజజాత!
చలితరోషాశాప! దళితశంకరచాప! త్రిశిరస్తాంతర్దీప! శ్రుతికలాప!
భార్గవాహంకారభయదబాహాసార! సంప్రాప్తకాంతార! జయవిహార!
యినతనూభవపక్ష! యింద్రనందనశిక్ష! సింధుబంధనదక్ష! జితవిపక్ష!

తే. పాలితవిభీషణైశ్వర్య! పరమధైర్య!, రక్షితాగోత్య! సేవకారంభసాధ్య!
శరణు వొందినమము నేఁడు కరుణఁ గాంచు, రవిసహస్రమహస్సాంద్ర! రామచంద్ర.

క. అని కుంభసంభవాదులు, వినుతించిన సంతసించి విభుఁ డతిభక్తిన్
మునులకుఁ బ్రాంజలి యై వం,దన మొనరిచి ప్రావృడంబుదధ్వని ననియెన్. 61

సీ. అఖిలజీవులకు సంప్రాప్యుఁడ నైననే నతివిశుద్ధాత్ముండ గాన కేమి
యరుదు మద్దృష్టిగోచర మైనజాతు వెప్పటికిని కైవల్యభాజన మగు
నైన సుస్వాంతవిజ్ఞానసంతుష్టుల శిష్టుల సర్వభూతేష్టకముల
నిరహంక్రియుల శాంతినిధుల జితేంద్రియు లగువారి నెఱిఁగి సాష్టాంగ మొరఁగి

తే. సేవ గావింతు బ్రహ్మణ్యదేవుఁ డనఁగ, నేను వేఁడెద: పౌలస్త్యుఁ డైన దైత్య
పతి వధింపంగ నైనదుష్కృతి దొలంగ, నిష్కృతి వచింపుఁ డిపుడు మౌనివరులార!

రాముఁడు బ్రహ్మహత్యానిష్కృతికై శివప్రతిష్ఠ సేయుట.

మ. అనినన్ మౌనులు సంతసించి పరమాత్మా! నిను దోషంబు గ
ల్గునె? లోకంబు ననుగ్రహించుటకు నాలోచించి తట్టైన శం
భుని నిచ్చోటఁ బ్రతిష్ఠ సేయు దురితంబుల్ వాయు లింగప్రతి
ష్ఠ నుతింపన్ బరమేష్ఠి నేరఁ డన నస్మాదృశుల్ నేర్తురే? 63

తే. కాశికాలింగదర్శనాగతఫలమున, కరయ శతకోటిగుణితమహాఫలంబు
గలుగు జనులకు నీపేర గంధమాద,నమున నేపారు శివదర్శనంబు సేయ. 64

క. డం బడరఁగఁ బవనసు జ,వం బడచు జవంబునన్ భవం బడఁప సదా
లంబ విలంబము సేయక, సాంబుఁ బ్రతిష్ఠింపు మని మహర్షులు వల్కన్. 65

ఉ. సంతోషతరంగితాంతరంగంబుతో హరిత్తురంగకులతరంగిణీగమణకురంగలాంఛనుం

డు లింగప్రతిష్ఠాపనంబున కభంగురమాంగల్యముహూర్తంబు ప్రసంగించి మునిపుం
గవులవలన ముహూర్తద్వయమాత్రంబుగా నెఱింగి కుఱంగటం జెలఁగుసమీర
కుమారుం గనుంగొని. 66

క. కలధౌతధరాధరమునఁ, గలిగినలింగంబు నాల్గుగడియలలోఁ దే
వలయు నట పోయి తెమ్మీ! వలయుదువే యెట్టిపనుల కనిలకుమారా. 67

మ. అనినన్ సామి! హసాదటం చతఁడు బాహాస్ఫాలి యై గంధమా
దన మిట్టట్టయి యూఁగఁగా నెగిరె గంధర్వాప్సరస్సిద్ధసా
ధ్యనిశాటోరగకిన్నరప్రముఖు లాహా యీవిజృంభంబుతో
నను కైలాసమె తెచ్చునో యని జవౌన్నత్యంబు వర్ణింపఁగాన్. 68

తే. ఎగిరి కైలాసగిరిఁ జేరి తెగువ మీఱి, యల్లసామీరి శివలింగ మందు వెదకి
వెదకి కానక కానకవిభుఁ దనర్చు, నచట కానక వెఱఁగంది యందు నిలిచి. 69

మ. చరణాంగుష్ఠముచేత నూఁతగొని పక్షద్వంద్వముల్ విచ్చి భా
స్కరు దృష్టించుచు నూర్ధ్వబాహుఁ డయి నిశ్వాసంబు బంధించి బం
ధురవిశ్వాసముతోఁ దపంబు సలుపన్ దోడ్తోన ప్రత్యక్ష మై
హరుఁ డిష్టార్థము వేఁడు మన్న వినతుం డై పల్కె సద్భక్తితోన్. 70

కందద్వయగర్భితసరసిజవృత్తము.—

వినా నిన్నున్ ధ్యానమహీనాదృతి గాని కనుఁగొన నెద నహాహ మహా
మానిశానుల్ భానుసమానుల్ మది నిడ నెఱుఁగక మనికితపడఁగా.
నీనామంబే లోనిడినే నంతటిమిఁ గొలువఁగ నెవరువఁ దనరన్
సానందోక్తుల్ మానక యానంచని మనుపఁగఁ దగు దనదృశనయనా! 71

కందద్వయగర్భితభాస్కరవిలసితవృత్తము.—

తాపము గెడపఁగ నోపనమాపున్ దాపసమనసుల సొబగగురూపున్
పాపపుదనుజుల మాపినయేపున్ బంకజవదనకు హితవగుతూపున్
గోపురవిలసన మాఁపినమూపున్ ఘోరహాలహాలము మెసవినయేపున్
గోపతిగమనము చూపినకోపున్ గూడితనరునినుఁ గొలిచెద నభవా! 72

స్రగ్విణీభుజంగప్రయాతగర్భితవృత్తము.—

శ్రీకపర్దీ! మునిశ్రేయ! కామాపహారీ! కృపావార్థి; నీరేజహృన్నేకరా
ఢ్యా! కపాలస్ఫురద్ధస్త! గందేభదారీ! కపోలోజ్జ్వలశ్రీ! జగజ్జీవనా! 73

తే. వేళ తప్పక రమ్మని విభుఁడు పల్కె, నిష్టమొనఁగూర్పవే యన్న నీశుఁ డలరి
ధృతని కప్పుడు లింగద్వయం బొసంగి, తక్షణంబునఁ జూడ నంతర్థిఁ జెందె. 74

ఉత్సాహ.—

అంత నిందు మానిచంద్రు లాంజనేయుఁ డేమొ య
త్యంతతామసంబు చేసె నయ్యె వేళ నిర్మల
స్వాంత సీత చేసినట్టి సైకతంపులింగ మీ
నింతలోఁ బ్రతిష్ఠ సేయు మేలవేళ పోవఁగాన్. 75

సీ. అనిన మంచిది యంచు నజ్జానకీనేత సీతతో మంగళస్నాత యగుచు
జ్యేష్ఠమాసంబున సితపక్షమున దశమిని జంద్రసుతవారమునను హస్త
తారను గరకరణారూఢి మగువ్యతీపాతయోగంబున భాస్కరుండు
వృషభంబునను గన్య నిందుఁ డుండెడుమహాపుణ్యాదశాయోగమునను గంధ
తే. మాదనాచలమున సేతుమధ్యమునను, జేసె లింగప్రతిష్ఠ ప్రసిద్ధి గాఁగ
నఖిలలోకప్రతిష్ఠాకట్టివేళ, నభవులింగప్రతిష్ఠ యర్థంబకాదె. 76

సీ. ఆవాహన మొసఁగి యర్ఘ్యపాద్యము లిచ్చి భక్తితోఁ బూరుషసూక్తనమక
చమకాదివేదమంత్రములతోఁ బంచామృతస్నాన మొనరించి పవనసంద
నానీతగంగాదికానేకతటినీజలంబుల నభిషేచనంబు చేసి
వసనవిభూషాదు లొసఁగి శైవసహస్రనామంబులను బూజనంబు సలిపి
తే. ధూపదీపంబు లైనఁ దోడ్తోడ షడ్రసాన్న నైవేద్య మర్పించి యంత వీటి
కార్పణంబు ప్రదక్షిణమాచరించి, సన్నుతిఘటించె శ్రీరామచంద్రుఁ డపుడు. 77

నాగబంధము.—

చ. జయ జయ సామగేయ! హర! సారసగర్భశిరోహరా! పురం
జయవిమలాభిధేయ! మృగసంగతహస్త! మఖాతిభంగదా!
భయదహనాగణేయ! భవభావనగర్వభిదా! యమోహ! య
వ్యయమతిదా! శివా! యసురవారకపుణ్యద! రామలింగమా! 78

కందగర్భితమణిగణనికరము.—

తొగదొరజగిబిగి దొరసినసిగయున్, సెగగను కనుఁగొనఁ బెనకినపగయున్
మగువ సగము గలమయినిగనిగయున్, నెగడిననిను మది నిలిపెద నభవా! 79

అనులోమవిలోమకందము.—

ధీర హిమభామహీ రథీ, తారరనా మదహరాహదమవారరతా
మారవరవీరపరమా, సారసదాయజ దగాధజయదాసరసా, 80

పంచచామరము.—

ధరాధరాధిరాజభూసుధాధరాధరాధరా!
ధరాధరాతిదూరసారదాచ్ఛకీర్తిసుందరా!
పురందరావరాగదారణాపురందరా!
సురాసురస్థిరాసురార్చ్యశుద్ధమూర్తిభాసురా! 81

తే. అని నుతించినఁ బ్రత్యక్షమై శివుండు
మీరు నిల్పినలింగ మీ మీఁద సకల
పూజ్యమును దోషహరమును బుణ్యఫలవి
ధాయి యగు నిక్క మని యేఁగెఁ దత్క్షణంబ. 82

తే. శ్రీరఘుస్వామి గంగాభిషేకమునకుఁ
దానిశుద్ధోదకములకై తత్సమీప
ధరణిఁ దనవింటికోపునఁ ద్రవ్వి నూయి
సేయ నది కోటితీర్థప్రసిద్ధిఁ గాంచె. 83

ఆ. వినినయంత సుకృతవిభవరీతు లమర్చుఁ
గనినయంతఁ బ్రకృతికడకుఁ జార్చు
శుభము లొసఁగనేర్చు నభిమతం బొనఁగూర్చు
కోటిసరము కలుషకోటిహరము. 84

తరల. —

సురమునీంద్రులు సిద్ధసాధ్యులు శోభనక్రియ నక్షి
వరునిలింగము పూనిసన్నిరి వానరుల్ పరమానురా
గరసవారిధి నోలలాడిరి కంజగర్భగిరీశ్వరుల్
పరమభక్తి నుతించి రన్నను బల్కె శ్రోత వసిష్ఠుతోన్. 85

క. కాలము దప్పక రమ్మని, లాలించి మరుత్సుతుని నిలాపతి పనుపన్
గైలాసంబునకుం జని, యాలస్యము చేసెఁ దెలుపుఁ దతనికత యనన్. 86

చ. మునిపతి గౌతమాత్మజుని మోము గనుంగొని పల్కె నిగతిన్
దినకరవంశుఁ డీశ్వరుఁ బ్రతిష్ఠ యొనర్చినమీఁద వాయునం
దనుఁడు నమందబుద్ధి శివదత్త మహత్తరలింగయుగ్మముం
గొని ఘనవేగియై గిరులు ఘూర్ణిల వచ్చుచుఁ ద్రోవలోపలన్. 87

ఉ. ఉగ్రమయూఖవంశుఁడు ముహూర్తము దప్పక లింగమూర్తిఁ బ్ర
త్యగ్రవిపతి నిల్పెఁడుగదా! జగదాదరణీయకీర్తి మ

జ్ఞాగ్రదుదారబుద్ధిఁ గనఁజాలక యింతటిలోన నన్యలిం
గగ్రహణంబు సేయునె విచారము చెల్ల దటంచు ముంగలన్. 88

సీ. జడ వట్టి కురియునిర్ఝరులపూవులసోనతావిఁ జెందెడుమిళిందములమ్రోఁత
బెళుకుఁజూపులుమించుకళుకు మించ నటించుతెఱగంటిచెలులయందియలమ్రోఁత
జయ రాజశేఖర! జయ ధరాత్మభవేశ! యంచు వేల్పులు సన్నుతించుమ్రోఁత
తంత్రులు సారించి తపసి వీణియమీటఁ బరగుగీతీపరంపరలమ్రోఁత
తే. మద్దెలలమ్రోఁత ఋషిపాఠ్యమాన వేద
మంత్రములమ్రోఁత లోకక్రొత్తై మట్టుమీఱి
తనకు శ్రీరామలింగసంస్థాపనోత్స
వంబు సూచింప నొకయింతడంబు మాని. 89

చ. ధరణికి డిగ్గి రామవసుధాపతికిన్ నతిచేసి జానకీ
తరుణికి మ్రొక్కి లక్ష్మణుపదంబుల కానతుఁడై సమస్తవా
నరుల యథోచితస్థితి మనఃప్రమదాంబుధి ముంచి సైకత
స్థిరశివలింగపూజనము సేయురఘూద్వహుఁ గాంచి ఖిన్నుఁడై. 90

క. కంపింపఁ బెదవితో నెద, కెంపుంగగివన్ను కన్నుఁగ్రేవల నీటం
జొంపలు దడియఁగ శోకప,రంపర నప్పవనసుతుఁడు రాముని బల్కెన్. 91

క. కనవలవదు ననుఁబోలిన, తనుజాతుని నెప్పఁటికిని దల్లి! నిజం బో
జననాథ! వృథాస్థూలము, తనువుండిన నేమి లేక తలఁగిన నేమీ? 92

ఉ. అందఱముండఁగన్ ననుఁ బ్రియంబునఁ బిల్చి "సమీరపుత్ర! నీ
కెందు నసాధ్యముల్ గలుగ విప్పుడె తప్పక వెండికొండ నెం
చం దగులింగముం గొని వెసం జనుదె"మ్మని తెచ్చునంతలో
దందడిచేసి వాసి సికతామయలింగము నిల్పఁ జెల్లునే? 93

క. నే నెంత నాదుబల మనఁ,గా నెంత యనంతశక్తికలితుఁడ వగునీ
కే నా? యుద్యోగంబులు, పూని ఘటింపం దయాప్రపూరితహృదయా! 94

క. పరితాపానలకీలల, భరియించి వసించుకంటెఁ బ్రాణంబులు వే
గిర మేఁ బెడఁబాసి మఱి నీ,చరణంబులు గనుట మిగులసౌఖ్యం బనుచున్. 95

భుజంగప్రయాతము.—

వగం బుట్టుబాష్పాంబువర్షంబుతోడన్
తెగం బిట్టు చింతించుతీవ్రంబు గూడన్

సెగం బెట్టునిట్టూర్పుచే మోము వాడఁగ
దగం దొట్టునజ్జెట్టి దర్శించి క్రీడన్. 96

క. కరుణ జిగి చూపుమాపులు, చిఱునగవు ప్రసన్నముఖము చిన్నివలుకులున్
మరులుకొనఁజేయఁ సోయగ, మరుదుగ నను రామదేవుఁ డనిలజుతోడన్. 97

ఉ. ఇంతవిచార మయ్యెఁగద! యెనుచు నీ వనుభేదయుక్తి నీ
స్వాంతమునందు పుట్టుట నన్యుఁడు నే నను చింత యెంతప
ర్యంతము జంతుసంతతిహృదంతమునందు వసించు నంతప
ర్యంతము జన్మమృత్యువుల కంతము లేదు సమీరనందనా! 98

ఉ. ఊరక శోకమందెద వయో! వినయోన్నత! సన్నుతుల్ తిర
స్కారము లాత్మరీతిఁ గన సర్వము దేహగతంబు లెవ్వియుం
జేరక చిత్స్వరూప గతిఁ జెల్వగునీకు శరీరమం దహం
కారము దూర మైన నధికారము గల్గెడుఁ దత్త్వసిద్ధికిన్. 99

క. నిత్యానిత్యవివేకము, ప్రత్యేకము దేహ మనెడుభావము నంత
స్స్థిత్యచలత్వము గల్గిన, సత్యాశయుఁ డొందు ముక్తిసంపద ననఘా! 100

చ. జననము నొందుజంతువులు సుజననం బయి యున్నజంతువుల్
తనువులు వీడు జంతువు లుదారగుణాకర! లెక్కలేవు సం
జననము నొందునప్పుడయి చచ్చుట తప్పదు చచ్చినప్పుడే
జననము దప్ప దేటికి విచారము? నిత్యమె దేహ మేరికిన్? 101

చ. కలిగినయట్లె యున్నవి జగంబులు స్త్రీధనజాతసౌఖ్యముల్
తలఁగనియట్లె యున్నవి సతం బయి దేహము కాలసంగతిన్
నలఁగనియట్లె యున్నది జనంబుమనంబున కింత మాయ వె
గ్గల మని యుగ్గడింపఁ గలకారుణికుండు గురుండు గల్గమిన్. 102

చ. చనియెడువేళ భోజనము సల్పెడువేళ శయించువేళ లే
చినయెడఁ గామినీరతి వసించినవేళఁ గృతాంతుఁ డీజగ
జ్జనముల వెంబడిన్ విడువఁజాలక ద్రిమ్మరుచున్కి నిచ్చలోఁ
గనుఁగొనలేక లోకు లధికస్పృహ మాన రదేమొ! మేనిపై. 103

క. ఈదేహమునకు నీకును, లేదనుబంధ మన దేహలీలావిభవా
పాదిత మగునొకవస్తువు, నీది యగునె? యేల భ్రమ? మనీషివరేణ్యా! 104

తే. కర్మవశమున సుఖము దుఃఖము జనించు, నదియె బీజంబు వివిధదేహాంకురముల
కగుసంగతి హెచ్చుగుం దగుటఁ దొలుత, దేహి దేహవిభేదంబు దెలియవలయు.

క. పరవస్తువు నావస్తువ, నరి మిత్త్రం డనెడువికృతి యంతయు నంతః
కరణవశంబునఁగా యని, పరికించితివేని భేదభావము వాయున్. 106

క. ఏనును నాయది యనునభి,మానంబునఁగాదె జననమరణము లగుటల్!
మానసమున దేహాద్యభి,మానము లేకున్నచోఁ బ్రమాదము గలదే? 107

క. తను వభిమానించినయది, మన మగుటన్ బుద్ధివలన మఱి దోఁచిన వె
ల్లను మిథ్యగా నెఱింగిన, ననఘా! దేహాభిమాన మంత నడంగున్. 108

క. ఒడ లన్య మస్థిరం బని, జడమతి తెలిసికొని దీన సౌఖ్యము దుఃఖం
బెడ చేసి శత్త్రువుం బలెఁ, విడువుమికం దదభిమానవిభవము వత్సా! 109

తే. నిజము చెప్పెద విను నీకు నిఖిలజగము, ప్రకృతివశమునఁ గలిగినభాతిఁ దోఁచుఁ
గలిగినది కాదు జ్ఞానియె కాని దాని, కల్పితం బని యితరుండు గానలేఁడు. 110

సీ. ప్రత్యక్షమైనప్రపంచ మేలాగున సత్యంబు గా దని సంశయించి
కలిగినవిశ్వంబె కాదన్నఁ గనరాసియాత్మ నిశ్చయ మెట్టులని తలంచి
కర్మాతిశయమునఁ గాదె? బ్రహ్మాదులు ఘనులౌట లని కర్మగతి నుతించి
పరమాత్మకును జీవభావంబునకు భేద మై యుండు నైక్య మెట్లని చలించి

తే. విపులవిపరీతసంశయావేశు లగుచు, నజ్ఞులై స్త్రీధనాసక్తి నన్య మెఱుఁగఁ
జాలక కుయుక్తి గురుభక్తి నలుపలేక, ములు సంసారమునఁ జిక్కి చెడుదు రనఘ!

క. అంతఃకరణవశంబున, జంతువులకుఁ జావుపుట్టు సంగతమైన
ట్లెంతయును దోఁచుఁ జూచిన, భ్రాంతియకా కందు లేవు భవమరణంబుల్. 112

తే. పవననందన! సకలప్రపంచమునకు, నశ్వరత్వంబు సిద్ధంబు శాశ్వతంబు
బ్రహ్మ మిందున సందియపడఁగ నేల? మనన మొనరించి తెలియుమీ మానసమున. 113

ఆ. పంచభూతములకుఁ బంచేంద్రియములకు, విషయములకుఁ జిత్తవృత్తులకును
దెలియఁబడక తానె తెలివియై యున్నంటిఁ, దెలియుచున్న తెలివిఁ దెలిసికొనుము.

క. జ్ఞాతృజ్ఞానజ్ఞేయము, లేతాదృశబుద్ధి నిడక నేకాకృతి నీ
చైతన్యంబునఁ గనఁబడు, చైతన్యమె చూడ కలుగు సౌఖ్యము లెల్లన్. 115

తే. తనువు కడఁ ద్రోసి మది నొంపుతలఁపుఁ బాసి
కన్నుఁగవచూపు చంద్రభాస్కరులమండ
లాగ్రముల నుంచి లింగత్రయప్రముక్త
సచ్చిదానందరూపంబు సరగఁ గనుము. 116

ఉ. తత్త్వము లైదు వాటిలఁగదాఁ దను వయ్యెఁ దదీయమోహసం
గత్వమునం గదా భవము గల్గె నటంచు వివేకి నై రజ

స్వత్వప్ర మోగుణేతరవిశాలమతిం దిలకించి చూడు మా
తత్త్వమసీతివాక్యభరితస్ఫురితార్థము వాయునందనా! 117

క. ప్రీతిని హృదయాకాశము, భూతాకాశంబుఁ గలయ బొందించినచో
నాతఱి గతలక్ష్యం బగు, చైతన్యాకాశ మొదవు సౌజన్యనిధీ! 118

క. పొడవుగఁ బెరుఁగుట లెల్లను, బడుటకొఱకె కూడు టెల్లఁ బాయుటకొఱకే
పుడమిం బొడముట లెల్లను,గడపట లయమందుకొఱకెగా! కపిముఖ్యా! 119

తే. కాన నీలోన దేహాభిమాన ముడిగి, యద్వయజ్ఞాననిష్ఠ నహర్నిశంబు
నాత్మ చింతయె ఘటియింపు మందువలన, మొనయ నేరవు భవరోగములు కపీంద్ర!

క. మత్కృతము త్వత్కృతం బగుఁ,ద్వత్కృత మగు మత్కృతంబు ద్వైతమువలదో
సత్కృతి లింగస్థాపన, సత్కృతి నీవాచరించుసత్కృతిగాదే? 121

ఉ. లగ్నము చారు వోటు జటిలప్రవరుల్ వివరింప భూసుతో
ద్విగ్నమృగాక్షి చేసి యొదవించినసైకతలింగమున్ ప్రియా
మగ్నత నిల్పి పూజన లమర్చితి మిచ్చట నింతమాత్రకై
భగ్నతఁ జెంద నేల కపిపుంగవ! నాపలు కాదరింపుమా. 122

ఉ. ధీరవరేణ్య! నీ విపుడు దెచ్చినలింగము నేఁడె నిల్పు నీ
పేర జగంబులన్ వెలయఁ బెంపుగ నెల్లజనంబు లింక నీ
పేరిటిలింగమున్ మొదటఁ బేర్కొని పూజ లొనర్చి యంత
నాపేరిటిలింగముం గని యభీష్టగతిన్ భజియింతు రెప్పుడున్. 123

ఉ. ఈవును బ్రహ్మరాక్షసుల నొందఱనేని వధించి తాఁటిలోఁ
గావున నీదు పేరఁ గుతుకంబున శంభుఁ బ్రతిష్ఠ చేసినన్
బోవు నఘంబు లెల్ల దయఁ బూని మహేశుఁ డొసంగినట్టినీ
దేవుని వామదేవుని ధృతిం దిలకించినవారె యుత్తముల్. 124

వ. అని మఱియు నిట్లనియె. 125

మ. సికతాలింగము దీసి లింగముఁ బ్రతిష్ఠింపం బలం బేని దు
ష్శకమా కార్య మదెట్టు లన్నఁ దిలకించన్ సప్తపాతాళభూ
మికలం బాదుకొనెన్ మహేశుఁ డిఁకఁ బెర్మిన్ దియ్యనే శౌర్యతా
శీకశక్యం బటు గాక నీసినఁ బ్రతిష్ఠింతున్ భవల్లింగమున్. 126

చ. అనవుడు నెమ్మొగంబుఁ దెలియం జిఱునవ్వున గంధవాహనం
దనుఁడు రఘూద్వహాంఘ్రులకు దండము వెట్టియు దెంత కార్యమో

దినకరతేజ! దేవప్రతిష్ఠ గదా యని కొంకినాఁడఁ గా
కనిమిషశైలమైన ద్రుహిణాండము దాఁటఁగ మీటఁ నేరనే? 127

సీ. అని విజృంభించెఁ బావని నా శతానందుఁ డావసిష్ఠునిఁ జూచి యచ్చెరుపడి
పరతత్త్వమార్గంబు పతి దెల్ప వినియును దత్ప్రతిష్ఠితశివోత్పాటనంబు
పరుల కసాధ్యమం చెఱిఁగియు స్వామిభృత్యన్యాయసరణి దా నధికుఁ డయ్యుఁ
దన కసాధ్యం బైన దాశరథీశ్వరోత్పాటనోద్ధతి కేల పాలుపడియె?

ఆ. నెఱుఁగ కిట్టిచెద్దు మొనసెనో యెఱిఁగియుఁ, జేయవలసి చేసెనో యథార్థ
వచనరచనఁ దెలుపవలయు నావుడు లెస్స, యడిగి తని వసిష్ఠుఁ డతని కనియె.

సీ. శ్రీరామలింగంబు సికతామయంబుగాఁ జింతించులోకులభ్రాంతిఁ బాపఁ
బడరి సాంబద్రోహ మొదవించి ఘనుఁ డైన నెఱి దూలుననుమాట నిర్వహింప
నతలాదిలోకముల్ వ్యాపించె శివుఁ డన్న రామువాక్యము నిదర్శనము సేయ
నణురేణు వైన రామావనీశుఁడు నిల్ప నొరుల కసాధ్యమౌ నెఱుకపఱుపఁ

ఆ. దలఁచి రామనాథదైవతోత్పాటనో, ద్ధతి వహించెఁ గాక ధర్మవేది
పరమపుణ్యుఁ డతఁడు ప్రత్యక్షపరమేశుఁ, డజ్ఞుఁ డే చెలంగ నవల వినుము. 129

వ. ఇవ్విధంబున దశకంధరపరిపంథివచస్సంధిబుద్ధి ననుసరింపక గంధవాహనందనుండు పుండరీకంబునకు శుండాదండంబు నిగిడించుమదవేదండప్రకాండంబుమొందున నాఖండలాదిదివిషన్మండలఖండనసముద్దండదండధరాఖండప్రతాపప్రచండదైతేయ మండలేశ్వరమదాంధకారమార్తాండ కరప్రకాండభీకరతరకరప్రకాండంబుసారించి నిజాటోపవిలోకనజాయమానభయవేపమానగౌరీమానవతీ హాఃకృతిశ్లథపృథా లింగం బగు రామనాథలింగంబు ననాయాసంబునం బెకల్చి యగలున్న దిగులువడక కలకల నగుచుఁ గిలకిలార్భటి సముద్ఘటించి మోఁకరించి వాలం బెగవట్టి కరద్వయం బునం బట్టి దిట్టతనంబున నిట్టట్టుగా నూఁగియుఁ జట్టుకన్న గట్టియై నెట్టుకొన్నయట్టి లింగంబు నెడ నుట్టిపడుకట్టల్క సహంకారంబున హుంకరించుచుఁ దటతట కటక టంబు లదరఁ జటులతరలోచనంబులఁ జిటచిట నిప్పుకలు చెదర గిటగిట పండ్లు గీటుచు బటపట బ్రహ్మాండభాండంబు వగుల నట్టహాసంబు చేసి యిట్టియీశ్వరాపరాధం బున నేమి పుట్టునో యని పుడమిపట్టి బిట్టడల నింతయహంకృతి దగునే యని లక్ష్మణుండు నొగుల సిబలవంతున కింత యసాధ్యం బగుట వింత యని రమాకాం తుండు చలింప రామప్రయుక్తతృణంబు ద్రుహిణాస్త్రం బగు నెఱింగియుఁ దత్ప్రతిష్ఠితలింగంబు భంగంబు నొందింపఁ దలంచుట వివేకంబు గా దని విభీ షణుం డాడ నాడాడ నంగద కుముద నల నీల పనస జాంబవదాదివనచరసాఘ్య

కులు దమకుఁ దోఁచిన తెఱంగునఁ బలుభంగులం బలుక రఘుకులాధ్యక్షునికటాక్షం
బున జగత్ప్రాణసూనుని ప్రాణంబులకు హాని లేకుండెడు మని మహర్షు లాశీర్వ
దింప నభోభాగంబున బారులు దీఱి నగవిదారిప్రముఖబర్హిర్ముఖ గరుడ గంధర్వ
కిన్నర కింపురుష యక్ష రాక్షస సిద్ధ సాధ్యాదివియచ్చరులు మచ్చికంటులతో నిచ్చ
నచ్చెరుపడి చూడ సప్తమారుతంబులు నిజానుకూలంబుగా వాలంబునకు బలంబు
గూర్ప సాటి యేర్పఱుపరానియున్నిద్ర రౌద్రంబునఁ బ్రళయకాలరుద్రుని కకాల
రుద్రుండై దిక్కూలముద్రుజసముల్లోలకల్లోలంబు లై సప్తసాగరంబులు గలంగ
నభంగభయభంగురంబు లై సప్తద్వీపజనంబు లఁపలంగ సప్తాశ్వప్రముఖగ్రహ
నివహంబులు త్రోవలు దొలంగ సప్తకులపర్వతంబులతో ధరాతల మ్మూఁత
లూఁగ మహాభూతంబు లాత్రాశింప దిక్కరులు ఘీంకరింప భూమిభరంబు భరింప
లేక వ్యాకులపడు కాకోదరలోకనాయకునిఁ బట్టి నట్టిట్టుగుంజరకమఠపరివృఢానాను
టకై ముట్టె బిగఁబట్టి యాదిమకిటిపట్టభద్రుండు గట్టిగాఁ బీఁటపెట్ట నెట్టియుత్పా
తంబు పుట్టె నని పట్టుపుట్టంపుఁబట్టంపువేల్పుపట్టికి బెట్టిదపుఁజింత దొట్టికొనఁ
బాశాంకుశ త్రిశూల డమరు ఫక్కా టంక ఖట్వాంగాదిసాధనంబులు గైకొని
తత్తఱించు కుమారప్రముఖప్రమథులు వారణాననని వారణోక్తులు సైరించి కాచి
యుండ నానతాంగంబున సమంబాలుగఁ గరచరణంబు లిలాతలంబునం బెట్టి సింధు
బంధనసముయసముత్పాటితమంధరధరాధరబంధురరేఖాధురంధరవసుంధరాధరజాలం
బగు వాలంబున లింగపూల మామూలంబుగాఁ జుట్టి పట్టి చలపట్టి కరువలిపట్టి
యప్పట్టించుకయుఁ దప్పించి యుప్పరంబునం బెట్టెదనని చట్టుపలుగనుపట్టి మిట్టి
పడుగట్టు జేసిగుట్టు మట్టుపెట్టుగట్టి తనంతన బిట్టాగసి ఁంగంబు వీఁక తనతోఁక
వెంటఁ నంటిరాక నిరాకరించుటం జేసి యాకసంబున నేకరింపలేక సకలలోకపాలక
హాహాకారంబులతో నవరంధ్రంబుల బుడబుడ నెత్తురులు వడియ వడి యడఁగి
యక్కడికి రెండుగడియలయెడ నోడ లెఱుఁగక పరవశుండై పుడమిం బడియె
నప్పుడు. 130

క. పవమానతనూజన్ముని, నవరంధ్రములందుఁ దొరఁగునవరక్తము చే
నవలోకసురవధూహృత్కువలయవలయ మన రక్తకుండము వెలసెన్. 131

సీ. గమనవేగంబున ఘనజటాబంధంబు గళితమై యంసభాగమున గునియఁ
గేలఁ గుచ్చెలకొంగు గీలించి దగ మించ నసురుసురై సీత యరుగ దేర
భుజముల వెడజాఱుభుజపత్త్రవల్కలాంచలము చేఁ బూని లక్ష్మణుండు నడవఁ
గైదండ యొసఁగుటకై దండసాఁచినశయ్యముతోడనె విభీషణుండు రాఁగ

తే. నేరిపైఁ జింత లేక హాహారవంబు, తోడఁ గన్నీటిమున్నీటఁ ద్రోవ దడియఁ
దడయ కప్పుడు దశరథాత్మజుఁడు వచ్చెఁ, బవనతనయుండు మూర్ఛిల్లి పడినయెడకు.

ఉ. అప్పుడు ధూళిధూసరితుఁడై కనుదమ్ములు మోడ్చి మక్షికల్
గప్పఁగొనంగ నెత్తురులు గ్రక్కెడునక్కపిముఖ్యుఁ జేరి మా
యప్ప! యిదేమిరా? యని ధరాత్మజ కన్నుల బాష్పపూరముల్
చిప్పిలఁ గేలుదమ్మిఁ దుడిచెన్ దనుసక్తధరాపరాగమున్. 133

తే. అచట వసియించి తొడమీఁద ననిలసుతుని, శిరము గీలించి నెత్తుటిచేతఁ దడిసి
పుల్లసిలుమోము గనుఁగొని తల్లడించి, ప్రేమ సీతాధిపతి విలపింపఁదొడఁగె. 134

ఉ. దాయలశూల ముద్గర గదా పరశు క్షురికాదిహేతులం
గాయము గీయముం గననికాయ మపాయముఁ జెంది కందనే
మోయి? మదీయసూక్తి వినవోయి! యిదేటికి మాటలాడ వా
హా! యసహాయశూరవిజయైకవిహార! సమీరనందనా! 135

క. మాతయుఁ దాతయు మీరని చేతులు మొగిడించి సేవ సేయుదువుగదా!
నాతండ్రి! మున్ను నాకును, సీతకు నిపు డేల? భక్తి సేయవు చెపుమా! 136

ఆ. కన్నతల్లిఁ దండ్రి నున్నసోదరులను, జిన్ననాఁటనుండి చెలిమినిండి
మన్నవారి నెల్ల మఱచియుంటిఁగదోయి, గాఢపట్టి నీవు కలుగఁబట్టి. 137

ఉ. క్షోణికుమారికామణి నశోకవనిం గని సంతసించి ప
త్త్రాణము నిర్వహించి వనపాలకులన్ విదళించి రావణా
రిణచమూవరేణ్యుల హరించి చరించుట లెంచ కక్కటా!
స్థాణువుచంద మొంది వివశత్వముఁ జెందుదురయ్య? పావనీ! 138

ఉ. హాటకగర్భబాణము నిశాటకుమారుఁడు నాటనేయఁ బో
రాటము వాయఁ బట్టువడి యట్టిటు మిట్టిపడంగ రావణున్
నోటికి వచ్చి నట్టని యనూనభుజాగతి నేటు వేటుకున్
బాటిల నేటికిన్ వివశభావము దైవమ! యేమి సేయుదున్? 139

క. నేమంబున నీవున్నను మామూర్ఛ లడంచి ప్రాణి మరలింతు వయో
నే మెందఱ మున్నను నిను, నేమంబున మూర్ఛ దెలుపనేరము తండ్రీ! 140

తే. అకట! కనుసన్న చేసినయంతమాత్ర, నాత్రమున నేఁగి సంజీవనౌషధంబుఁ
దెచ్చి యిచ్చిననినువంటిధీరమణికి, జీవ మెడఁబాయనాయె సంజీవరాయ! 141

ఆ. జగతి యేల నేల సౌమిత్రి యేల సీ, తాలతాంగి యేల తక్కియున్న
వార లేల నిన్నువంటిగుణాఢ్యుండు, లేకయున్న నాకు నోకుమార! 142

క. అని పలురీతుల మారుత,తనుజుని వచనాంబుజంబు దర్శించుచు రా
మనృపాలకచూడామణి, కనుఁగవ పెన్నీట నతనికాయము దడిపెన్. 143

ఆ. అంత మూర్ఛదేఱి యక్షరక్షోవైరి, చింత జాఱి రాజసింహుఁ జేరి
కొంత తన్ను దూఱికొని బత్తిఁ దగుదారి, వింతసూక్తి మీఱి వినుతిఁజేసె. 144

నిరోష్ఠ్యదండకము.—

శ్రీరాజితాకార! సాకారసాకేతరాచారసాకేత రాజన్యసన్యస్తనానాక్రియా! ధన్య
సంకీర్తనా సక్తనక్తంచరాదైన్యజన్యాచలాగణ్య! ధైర్యాశ్రయాఽవాస! నిశ్శ్రేయ
సాధార! సాధారణాన్యత్రయీకేళికాశాలినాళీకరాట్సంతతిక్షీరనీరాకరాధీశ రా
కానిశాకాంతశాస్త్రైకరాద్ధాంతగాధేయ యాగాంతరాయక్రియా కారణాదిత్య
రాజారినిర్ధారణా! చారణశ్రీహృతాంచజ్జటాధారినారీశిలాకార! శ్రీకంఠకాండా
సనాహీంద్రనాగాంతకా కాంతకాంతాంతరంగాధరాకన్యకారీణ కల్యాణకల్యా
ణకల్యాణ! కల్యాణధాత్రీధరస్థైర్య! రక్షశ్ఛటాహస్తిహర్యక్ష! క్షత్రక్షయాక్షయ్య
శక్తిస్థిరజ్యాజిరేశానసంఘర్షణాశాలితా శ్రాంత సత్కీర్తిసంఛన్నదిగ్దేశకర్ణాంత
దృగ్దీర్ఘతానందితానందనాత్యచ్ఛసీరేజతేజఃకళానిర్జితానంగరత్నాంగదా! రంగదా
కాశగంగాతరంగచ్ఛటాసంగజంఘాలనిర్హ్రాదఖేదా! నతాసైక్యకదృశ్యద్దశస్యంద
నాజ్ఞాదృతారణ్య! తారాకళత్రానన శ్రీచకాసత్కళత్రాశ్రితాశ్లేషణానంద! నానా
జటీశాగ్రణీడాగ్రదర్శాలసచ్చిత్త! సత్యాశయాయత్తపారంగ! దైతేయశిక్షాకళా
దక్ష! సత్షాంత! సాక్షాచ్చిదాకాశసంకాశహేతీ! కిరాతీకృతానేకసత్కార!
సత్కారరక్షైరాదృతాదిత్యసంజాత! శాతాస్త్రసంధాత! లేఖాధిరాణ్ణందనాకంధి
సంత్రాససన్నాహనిన్నాదితేయారి! యేరీతి నీరీతి నీరేజజాతాదిధీరాగ్రణీజాలికిం
జింత సేయంగఁ జిచ్ఛక్తి రంజిల్లెడిన్ జెల్లరే హల్లకాస్త్రారిదారిన్ గ్రసింపన్
హృషీకేశతాసక్తి రక్షింపఁగం జాసనాఖ్యం జగజ్జాతసృష్టిన్ ఘటింపన్ నటింపన్
ద్రిలోకాధినాథాకృతిన్ జెంది నీశక్తి నిత్యస్థితిం గాంచఁగారాని హేలాగతిన్
రాజలీలన్ రజగకేళి లాలింపఁగా నెంతయాసక్తి యయ్యారె యయ్యాసతీసంగతిన్
రాగలీలాదృతిన్ గన్నచందాన నందంద క్రీడింపడెందానసీక్రీడ ధ్యానించి యజ్ఞా
ళిరాజన్యతాజ్ఞాతృచాంచల్యసంగాంతరంగస్థితిన్ జిక్కితర్కించిహీనక్రియంగాంచి
కించిజ్జ్ఞధీలీల నీహేల శ్రీలాకుటీసక్తిగానిర్జరాధ్యక్షరక్షావనారక్తిగానెంచి యిష్టార్థ
సిద్ధిం గనం జాలె నజ్ఞానరింఛోళినీహాళికంజాతజాతాండకాండక్రియాశాలిగాఁ
గాంచి నీచిత్కళాకారరేఖాగతిన్ జ్ఞానదృష్టిన్నిరీక్షించి చిత్తేంద్రియాదిక్రియా

సాక్షిచైతన్యరేఖన్ నిరాఘాటతన్ జేసి రాజిల్లె శ్రీజానకీకాంత నీచెంతనత్యంత
కాంతాకృతిన్ నిల్పి కల్గింపఁగాఁ గంటి నేతాదృగంగాఖ్యలీశాతదన్యస్థితిన్ గన్న
నీచేతనే ఖ్యాతి రాజిల్లెడిన్ జండరాత్రించరచ్ఛేదనక్రీడఁ గ్రీడింపఁ దండ్రీ!
జగత్కారణక్రీడ లిచ్ఛాగతిం జెంది యాద్యంతహీనాకృతిన్ గన్నజేజే గలాఁడే
యిలాకన్యకాచిత్తకాసారసంచార! చంచద్దయాదృష్టి దృష్టించి నాజాంతిచేష్టాని
కృష్టేహ దృష్టింప కిష్టాదృతిం జేర్చి రక్షింపఁగా నీకె కా కేరికిం జేరికే? హరి
కల్యాణసంధాయకా! దైత్యహృత్సాయకా! జానకీనాయకా! 145

మ. అని వినుతించి రామవసుధాధిపుచెంత వసించి మూర్ఛిలం
గను గనుదోయిబాష్పములె కౌతుకబాష్పము లైనమాతకున్
జనకకుమారికామణికిఁ జాఁగిలి మ్రొక్కి కరద్వయంబు చ
క్క నుదుటఁ జేర్చి యిట్లనియె గౌరవచారువచోవిజృంభణన్. 146

మత్తేభకందగర్భితసీసము.—
విగతకామాత్ములు విశ్వమాతవుగదా కల్యాణియంచెన్నఁగాఁ దనర్చి
విహితతత్త్వస్థితి విద్యవై త్రిగుణతాహేలాకృతిం జెంది యీక్రమమున
సతతసౌశీల్యవిశాలతల్ వెలయఁగా వర్ణించి ధన్యుల్ సదా ముదమున
నిశితబుద్ధ్యున్నతి నిన్నె కొల్తురుగదా సీతా జగత్కారిణీ! తిరముగ

ఆ. ననుచు వివిధగతుల ననిలతనయుఁడు పొగడిన వినుచు దగుకరుణ ననెను
జనకనృపతితిలకతనయ ఘనతరల, సదమృతరససుఖదవిదితగతిని. 147

మ. సకలసజ్జ్ఞానకళాకలాపుఁ డినవంశస్వామి లోకావనో
త్సుకుఁడై శాశ్వతభక్తియుక్తి శివు నీచోటన్ బ్రతిష్ఠించినన్
సికతామాత్రునిగాఁ దలంపఁదగునే నేఁడాదిగా నిట్టిగా
యకముల్ సేయకుమన్న! స్వామిహితకార్యాసన్నతం బుత్త్రకా! 148

తే. తప్పు చేసితిఁ బతి కని తల్లడిలకు, నీమనశ్శుద్ధి యెఱుఁగు శ్రీరామవిభుఁడు
పాపఁ డాటల కెనసినపనులు చూడఁ, దండ్రికానందములు గాక తప్పు లగునె?

క. స్వామి నిజమర్మ మంతయు, నీమీఁదియనుగ్రహమున నీ కెఱిఁగించెన్
ప్రేమమున దాఁచ కిప్పుడె, నామర్మము దెల్పెదను సనాతనఫణితిన్. 150

క. రామస్వామిపరాత్పరుఁ, డేమూలప్రకృతిఁ గార్యహేతుత్వములన్
మే మిరువుర మై చెలఁగుదు, మామీఁదటియొకరహస్య మధిపుఁడె యెఱుఁగున్.

శా. తత్సాన్నిధ్యవిశేష మేఁ గని మహత్తత్త్వాదితత్త్వైకసం
పత్సామగ్రి వహించి తద్విషయరూపవ్యాపకం బైనయే

తత్సర్వంబు సృజింతుఁ బెంతు నడఁతున్ ద్రైగుణ్యవిస్ఫూర్తిచే
వత్సా! మన్మహిమంబె సుమ్ము మతిదృగ్వ్యాపారదృశ్యాకృతుల్. 152

మ. త్రిపుటీశూన్యనకీజగజ్జననశక్తిస్ఫూర్తి వర్తిల్లఁగాఁ
గపిలోకేశ్వర! సత్వసంకలితసంకల్పాకృతిన్ మించి భే
దపుభావంబు వహించి యుండియు నభేదవ్యాప్తి వర్తింతు నీ
యపురూపంపురహస్య మీ వెఱిఁగి నిత్యానందముం బొందుమా. 153

తే. తావకీనాంగకీలాలధార జాఱి, పఱలుకుండంబు నీపేర వన్నె మీఱి
ఘోరదురితాపహారప్రకార మగుచు, నిది మొదలుగాఁ బ్రసిద్ధి వహింపఁగలదు. 154

సీ. పొడగన్న నడ రెన్నఁ డిడకున్నఁ గడచన్న యెడ మన్ననల నిల్పు నీతటాక
మరుదెంచు బియదెంచునరుముంచు తెరనొంచి పెరిగించు గురుఁ జేర్చు నీతటాక
మనువారఁ బనుఁ జేర నెన రూరఁ గనివార నినపారరుచి సేయు నీతటాక
మును మానమున మాన కనుతానమున పాన నెనలేని సిరులీను నీతటాక

తే. యిది జగజ్జనజీవనం బిది సుసైక, జీవనం బిది లోకైక పావనంబు
ఇది తపోధనపరితోష మిది విశేష, మీసరంబు సరంబులమీసరంబు. 155

తే. జనులయెమ్ములు నీసరోజలము లందు, నెంతకాలంబు వసియించు నంతకాల
మంతకాలయ మొందక చింతమాలి, దివ్యగతి నుందు రమరసదృక్షు లగుచు. 156

తే. హేళిలీల తమగపాళి హాళి మాలి, వ్రాలులీల సదాలోకలోలలోక
జాలభవహాలహాలహారి! శూలపాణి, త్వత్సరోమణి మునుఁగ దుర్దశ లడంగు. 157

సీ. భవజటాజూటసంభవ యైన గౌతమీనదిలోనఁ దాన మొనర్చుసుకృతి
కశ్వమేధసహస్రశాశ్వతఫల మబ్బు నబ్బర ముబ్బింప నంతకంటె
శతగుణాధికపుణ్యసంపద నింపుగంగాపతంగకుమారికాతరంగ
సంగతి గలసరస్వతిలో మునింగిన నానదీస్నానోపమానఫలము

తే. చేరుఁదావకకుండాభిషేకమహిమ, నహిమమహేశ్వరునంతవాఁడైన దీని
నెఱిఁగియిదమిత్థ మని నుతియింపఁగలఁడె, నిజము చెప్పెద విను మింక నిష్కళంక!

క. హనుమత్కుండంబున నే, జనుఁడేని తిలోదకము లొసఁగు ముదమున నా
తనిపితరులు ఘృతకుల్యం, దనరుదు రని సపతియై జనకసుత పలుకన్. 159

క. సీతారాములపలుకుల, చేతఁ గలఁక దేఱి యచట శివలింగము సం
ప్రీతిమెయి నిలిపె మారుతి, భూతలజను లెల్ల మొదటఁ బూజ లొసంగన్. 160

వ. ఇత్తెఱంగున లోకోత్తరుం డైన మరుత్తనయుండు సీతామత్తకాశినీచిత్తేశచిత్తహార
లింగంబునకు నుత్తరంబున నిజాయత్తలింగంబు నభంగనిష్ఠం బ్రతిష్ఠించెనట

న్నతనిలాంగూలవేష్టనంబున రామలింగంబు వళిత్రయకలితాంగం బై యిప్పటికి జగజ్జనదర్శనంబులకు నిదర్శనం బయ్యె నని రామలింగప్రతిష్ఠాపనకథనంబు దురధిగమజనురంబుధినిర్మథనం బని వసిష్ఠమునిపురుహూతుండు గౌతమసూతి కిట్లనియె.

ఉ. వాయుజుపై భరాత్మజకు స్వామికిఁ గల్గిన ప్రేమ తత్కృపా
శ్రీ యిరవొందుటల్ తెలియఁజెప్పినయాకథ విన్నమేటి గ
ర్ఘాఘూరుపేతుఁడై బహుఘనాన్వితుఁడై వెలువొంది యంతటన్
శ్రేయముఁ జెందు నా విని వసిష్ఠతపస్వికి శ్రోత యిట్లనున్. 162

ఉ. హృత్పరితాప మార్చి కృప నిగతి మారుతిఁ బ్రోచి రామభూ
భృత్పరమేశుఁ డెందు వసియించె? విశేషము లెవ్వి? శ్రీహరుం
మత్పరసత్కథామృతము మాటికిఁ గ్రోలెదఁ దెల్పవే యనన్
దత్పరతం దపావిధకథావిదుఁ డమ్మునివర్యుఁ డిట్లనున్. 163

ఉ. రాజకులైకభూషణుఁడు రాముఁడు పుష్పక మెక్కి జానకీ
రాజముఖీసమేతుఁడయి రమ్యమతిన్ నిజరాజధానికిన్
దేజ మెలర్పఁ బోవుచును దివ్యులపువ్వులసోనతో భర
ద్వాజులయాశ్రమం బెనసి వాయుకుమారునిఁ జూచి యిట్లనున్. 164

చ. పరహృదయజ్ఞతాగరిమఁ బ్రాభవచోరచనాచమత్క్రియన్
సరసుఁడ వౌట మాభరతుసన్నిధి కేఁగి మదాగమంబు మ
చ్చరితముఁ జెప్పి రమ్మనుచు స్వామి ప్రియంబునఁ బంపె మారుతిం
దిరువడికంటె నాప్తుఁ డవనీపతి కెవ్వఁడు భక్తిశాలులన్. 165

ఉ. పంచిన మంచి పంచఁగి పావని మానవరీతి నాతనిం
గాంచి పదంచితార్చనలు గైకొని రామకథామృతంబు వ
ర్షించె హరించె శోకశిఖిజీవన మిచ్చి తటంచు నెంచి హ
ర్షించె ఘనప్రభావులకుఁ జిత్రమె యుల్లము చల్లసేయుటల్. 166

తే. హనుమ రాక వహిల్లనయాక్షణంబ
దరహసనచంద్రికలు గాయఁ దమము వాయఁ
దఱచుగా హర్షబాష్పామృతంబు గురియఁ
బటుకళానిధి వెలువొందె భరతుఁ డపుడు. 167

మ. ఘనసేనావళి మేనఁ బూనికొని శోకద్వీపమర్దక్షణం
బునఁ బ్రాపించినసత్వరంబు దనరం బోనిచ్చి రామాభిషే

కనిమిత్తం బయి యుత్తరాంబునిధి రంగన్నీరపూరంబు కాం
చనకుంభంబునఁ దెచ్చు టేమిటికి నాశ్చర్యంబుగా నెన్నఁగన్. 168

ఉ. మారుతిఁ గూర్చి స్వామి బహుమానము మిక్కిలి చేసి యున్న చో
నారఘురాముననాతి మహామణిహారము పూని దీనమం
దార! కుమార! రమ్మనుచుఁ దానె యురంబున వైచి చూచె న
య్యారె! ధరాకుమారి కనిలాత్మజుపైఁగలకూర్మి యెట్టిదో! 169

ఉత్సాహ.—
ధారుణీకుమారికాప్రదత్తరత్నహార ము
ఖ్షారి వక్షమందుఁ బూని యభ్రశుభ్రవాఃకణో
దారతారకానవీవృతస్ఫురత్సురాచలా
కారుఁ డై చెలంగె నన్న గోత్రమాత్మజుం డనున్. 170

ఉ. అప్పుడు రామచంద్రుఁడు శతాననరాక్షసశిక్షఁ బూనుటల్
దెప్పర మైనమారుతికడిండిబలంబునఁ బూనె నంటిరే
యప్పని యెట్లు పూనెఁ బవనాత్మజుఁ డంత సవిస్తరంబుగాఁ
జెప్పఁగదే యనన్ ముని వచించు సమంచితవాక్యమక్రియన్. 171

ఉ. ఆహవభూమి రామవినుతాత్మశరోదితశోణితోద్భవో
త్సాహబృహచ్ఛతాననశతంబు హతంబుగ నేల మట్టుచున్
వాహన మైద్విషజ్జయ మవారణ నిచ్చిన మెచ్చి మచ్చికన్
శ్రీహనుమంతుఁ గన్గొనెఁ జుసీత జగత్త్రయమాతఁ గొల్చెదన్. 172

చ. క్షితిసుత మున్ను రాఘవునిచే హనుమత్కపి యేకపాదరు
ద్రతయుఁ బదంశ మూని యవతారముఁ జెందుట లాలకించె నం
చతని రఘూద్వహుండు గొనియాడిన దెల్లను దేటగాఁ వచిం
చితిఁ గద యంతమీఁదటివిశేష మశేషము విన్ము తెల్పెదన్. 173

శా. కాకుత్స్థాగ్రణి యట్టు లాత్మకథ వర్ణింపఁ భూపుత్రి య
త్యాకాంక్షన్ వినఁగాఁ బ్రపత్తి మెయి సాష్టాంగంబు సేవించినన్
మీ కారుణ్యమునం జెలంగుభటునిన్ మీ రింత వర్ణింతురే?
యోకారుణ్యచరిత్ర! శత్రుహృతి కుద్యోగింపరే నావుడున్. 174

సీ. పురరక్ష కనురూపబుద్ధిసంపన్ను మహామాత్యు నియమింప నవధరించి
యుఱ్ఱైన ప్రజ నేఱుపఱచి తోతెందని సేనాధిపతులకు సెల వొసంగి

కౌసల్యమొదలుగాఁ గలతల్లులకు మ్రొక్కి వారిచ్చుదీవనల్ వరుస నంది
తమయత్తలకు మ్రొక్కి తాను రాఁ బయన మాక్షితిసుత రాక కంగీకరించి
తే. మణిమకుటమూని హైమవర్మంబు దొడిగి
హారకేయూరకరకంకణాదివిరుద
భూషణాలంకృతాంగుఁ డై భూమివిభుఁడు
వేగమున యుద్ధసన్నద్ధవేషుఁ డయ్యె. 175
సీ. తనవామహస్తంబు దక్షిణమృదుపాణి వహియించి సీత పార్శ్వమున నడవ
నాబద్ధతూణీరుఁ డై వెన్క సౌమిత్రి శరచాపములఁ బూని యరుగుదేరఁ
దొడి ఫూసి కట్టి యప్పుడు వచ్చుప్రజఁ జూపి భరతశత్రుఘ్ను లెచ్చరిక సేయ
నుభయభాగంబుల నొడ్డోలగంబుగా సబలు లర్కజవిభీషణులు గొలువ
తే. గజరథతురంగమపదాతికలితమనుజ, వనుజవనచరసైనికోత్కరముతోడ
హనుమ వలపలిమూఁపుపై హస్త మూని, యినకులస్వామి నగరోపవనముఁ జేరె. 176
తే. భరతభానుజపౌలస్త్యపతులఁ జూచి, మనబలము లెల్ల వచ్చెనే యనిన స్వామి
యన్నియును గూడె ననివారు విన్నవింప, హనుమకడఁ జూడనతఁడుసాష్టాంగ మెరఁగి.
క. చుక్కలు మొలఫూసలుగా, దిక్కుల కవకాశమిడనిదివ్యాంగముతో
నెక్కడఁ జూచినఁ దా నై, యక్కపిశేఖరుఁ డజాండ మంతయు నిండెన్. 178
సీ. ఒక్కజంగకుఁ జాల వుల్లోలకల్లోలసంప్లుతాంబరసప్తసాగరంబు
లొక్కచక్కికిఁ జాల వుగ్రభానుహిమాంశుమండలోద్యద్గ్రహమండలంబు
లొక్కఘుట్టన కోర్వ దుర్వరాఖర్వభూర్వహవరాహివరాహరాజముఖ్యు
లొక్కయుద్ధతి కాన దూర్ధ్వలోకానీకగర్భితబ్రహ్మాండకర్పరంబు
తే. శక్రవిద్వేషివిభవంబు నాక్రమింప, విక్రమించుత్రివిక్రమోపక్రమమున
నధికుఁ డమ్మేటి కమలగర్భాండపేటి, నిండి నిజమూర్తి విస్ఫూర్తి నిలిచె నపుడు.
సీ. మయి గదల్పఁడు గాక పయిచూర్ణమై రాలుక్షణములో నూర్ధ్వలోకంబులెల్లఁ
జక్క నిక్కఁడుగాక ప్రక్కలై పడిపోవు గడి దక్కి యట మీఁదికర్పరంబు
పదము మెట్టఁడుగాక భగ్నమ నడుగంటుఁ బై మోపుతోఁ గచ్ఛపప్రభుండు
బిగువు చూపఁడుగాక పెటిలి బీఁటలువాఱుఁ జక్రవాళముతో దిశావలయము
తే. అఖిలదుస్సహరాక్షసాధ్యక్షశిక్ష, కెనయుతను వావహించుట యింతె కాక
యట్టినిగ్రహమున నాగ్రహముఁ బూని, నిగ్రహించిన లోకముల్ నిలుఁ గావె?
తే. మారుతి సమస్తలోకోపకారి గనుక, నొక్కదిక్కున ఘనమూర్తి నొందియున్న
నవని యెక్కడఁ గ్రుంగునో యతిభరమున, ననుచుఁ గకుభంతముల నెల్లనావరించె.

మ. తననిర్ఘాతకఠోరవాలము బృహత్కాయంబు రక్తాననం
బును బద్ధాంజలియున్ రఘూద్వహపదాంభోజాతవిన్యస్తస
ద్వినయాలోకము దుర్నిరీక్ష్యతనుకాంతిస్ఫూర్తి పర్తిల్లఁగా
హనుమద్వానరవీరుఁ జక్కఁ గనలే రవ్వేళ బ్రహ్మాదులున్. 182

సీ. ఆపద్ధారకం బనుమనూత్తమముచే సద్భక్తుఁడై విభీషణుఁడు పొగడె
మంత్రిగాఁ దలఁచుమర్త్యుఁడనన్ క్షమియింపుమని హస్తములు మోడ్చె నర్కసుతుఁడు
మాత్రివిక్రమమూర్తి మారటమూర్తియే యౌరా యని ఋక్షేశుఁ డభినుతించె
నింతవాఁడై గర్వ మింతయుఁ గనఁ డంచుఁ గానుత్థ్వపతి శిరఃకంప మూనె
తే. ధరణిసుత కన్నుఁగవ మోడ్చె భరతుఁ డెంచె
నలరె సౌమిత్రి శత్రుఘ్నుఁ డరుదు నెందెఁ
గొదవవారల నేమి చెప్పుదు కపీంద్రుఁ
జక్కఁ గను విచ్చి చూడ నశక్తులైరి. 183

సీ. ఆవేళ హనుమంతుఁ డాకాశ మంటినతనదీర్ఘదేహంబు ధరకు వంచి
పతి కెక్క నజ్జుగా నతి సేయునటు లున్నఁ దన్మహాకంధరాంతరమునందు
ధరణిజ నెక్కించి తానును మున్నెక్క మెట్టి రాఁ దలఁకుతోఁ బుట్టువులను
నరసైనికుల వనేచరసైనికుల నిశాచరసైనికులఁ జూచి శంక యేల?
తే. హనుమ నారోహణము సేయుఁ డనిన వారు, నేల యీనినచందాననిండియున్న
తమతమబలంబుతోఁ గూడి తరుచరేంద్రు, వీఁపుపై నెక్కి వినుతి గావించి రపుడు.
సీ. ఎవ్వానిబలుసేన లెత్తిరాఁగలవన్నఁ బల్లటిల్లుదు రిలాభారవహులు
లెక్కసేయఁగరాని దిక్కున నేరాజుమూఁక పేరుగణించు లోకవితతి
యేరాజువాహిను లెదురొడ్డి లవణాబ్ధి బెట్టిదం బడఁగించి కట్టగట్టె
నేరాజుబలకోటి నీక్షించి జేజేలు చుక్కలెన్నికయైన సులభమండ్రు
తే. సాగరము వెల్లివిరిసినచంద మొంద, నేమహారాజుబళ మట్టిరాముసేన
యఖిలమును గూడి వీఁపుపై నధివసించె, ననిన సామీరిమహిమ యేమనఁగవచ్చు?
క. హనుమచ్ఛరమాంగాగ్రం, బున సీతాయుక్తి రామభూవరుఁ డలరెన్
గనకధరాధరశిఖరం, బున నిలిచినమెఱుఁగుతోడిమొగులు తెఱఁగునన్. 186

ఉ. సందడి సెంది వందురక సందుల గొందులఁ జిక్కి తొక్కుడుల్
సెందక వెక్కసం బడరి చిందఱవందఱ గాక మూఁక లా
నందము నొందుచున్న రఘునాథునియాజ్ఞ శిరంబునన్ మరు
న్నందనుఁ డావహించి గగనంబున కుద్ధతి నుద్గమించినన్. 187

తే. వనచరేంద్రు నిలాంగూలవల్లియనెడు, కాఁడతుదఁ గూడి లోనఁ జుక్కలబెడంగు
దొరసి మెఱసినయూర్ధ్వకర్పరము వొలిచెఁ, బుడమిఱేనికి ముత్యాలగొడుగులీల.

శా. ద్యావాభూమిపరిపూర్ణభృత్యచరమాంగాగ్రస్థలాధ్యాసి యై
భూవర్యాగ్రణి మింటిత్రోవఁ జనుచున్ బుణ్యాశ్రమోర్వీరుహ
గ్రావారణ్యసరిత్సరోవరనదగ్రామావళుల్ చూపి సీ
తావామాక్షికిఁ దెల్పె నిట్లనుచుఁ దత్తద్వర్ణనోదీర్ణతన్. 191

చ. అరిహరణార్థియై చన నిజాయతవార్ధిహరీఘుమంఘుమ
స్వరమున గెల్పుదీవన లొసంగుచుఁ దుంపరముత్తియంబు లు
త్తరళతరంగహస్తములఁ దాల్చి జయార్థము సేస వెట్టెడిన్
గరువలిపట్టికిం గగనగంగ గనుంగొను మంగనామణీ! 192

ఉ. గిబ్బవయాళికానిజడకెంజిగి యంటెనొ వేల్పుసిబ్బెపుం
గుబ్బెత లుబ్బియాడుతఱి గుబ్బిల జొబ్బిలుకుంకుమప్రభల్
ప్రబ్బెనొ మంచుగుబ్బలిఁ దొఱఁగుట జేగురు రేఁగెనో యనన్
గబ్బివహించె నెఱ్ఱనయి గంగ మరుత్సుతుకాంతి పర్వినన్. 193

మ. సరసభ్రాజదనంతపాదకటకున్ సంఛాదితాశాంబరున్
సురసంసేవ్యు శిరస్సముజ్జ్వలసురస్రోతస్వినీచంద్రు బం
ధురశుభ్రచ్ఛవిమూర్తిఁ బల్లవధనుర్దుస్సాధ్యయోగీంద్రు భా
సురసారంగసముత్కరున్ హిమగిరీశుం జూడు మబ్జాననా! 294

లయగ్రాహి.
రంగుగల పచ్చలమెఱుంగుఁ గని పచ్చికబెడం గనుచు వచ్చినకురంగములగుంపుల్
చెంగటనె భగ్గునఁ బతంగమణు లంటినమిడుంగుఱులు గెంటితమయంగములఁ బాఱున్
చంగునను దాఁటి యుఱుకం గెలన నవ్వెడిసురాంగనలనవ్వులఁ గరంగునెలరాలం
గాంగలహరింబలెఁ దొరంగుచఱులం గెలయుబంగరపుగట్టదె కుఱంగట లతాంగీ!

తే. కాంజరేయాంగరుచివల్లికలు కడాని, గట్టు ముంచినఁ గని తెఱగంటిచెలులు
మింటఁ జనుదెంచె రెండవమేరు వనుచు,నుఱక భయవిస్మయము లొందియున్నవారు.

సీ. డిండీరఖండప్రకాండధావళ్య మాననము వెల్వెలఁ జేసికొనుట గాఁగఁ
దోడ్తోఁ బొడమునీటిటితుంపరల్ నెఱిమేనఁ దవులుస్వేదాంబుబిందువులు గాఁగ
వినువాఁక మొనదాఁక నెనయ నుబ్బుట పత్నిఁగూడియోజింప నేఁగుటలు గాఁగ
సర్వదిక్కూలంకషధ్వాన మిది మానుఁ డని బిట్టు మొఱపెట్టుకొనుట గాఁగఁ

తే. దివిరి మును దక్షిణాబ్ధి బంధించినటుల, వచ్చెనో తన్నుఁ గట్టింప వాయుజుఁ డని
తెలివు మది గ్రమ్మి ముత్యంపువిరులఁ బూజ,లొసఁగుచున్నట్టులున్న దీయుత్తరాబ్ధి.
తే. సహజగుంభితశబ్దముల్ శ్రావ్యములుగ, సహజగాంభీర్యమాధుర్యసహిత మగుచుఁ
గవుల నోరూరఁజేయుసత్కావ్యరీతి, యిక్షురసవార్ధి చెలువొందె నింతి కనుము.
ఉ. ఊరక మ్రోయుచుం దెసల కుద్ధతిఁ దుంగతరంగహస్తముల్
బారలు చాఁపుచున్ నురుఁగుఁ బైపయిఁ జూపుచుఁ దుంపరల్ పడం
బాఱుచు బొంగుచున్ బయలు ప్రాఁకుచు గట్టులు దాఁకుచున్ సురా
సీరధి మించెఁ జూడు తరుణీ! జడభావము మాన దెయ్యెడన్. 299
మ. జలకాంతాకబరీభరోజ్జ్వలమిళచ్ఛైవాలనీలప్రభా
దలయోత్తుంగతరంగసంఘవిచలద్వైమానికానీకమై
జలభద్రేభవిహారముద్రితసమంచచ్చంద్రికావర్తమై
చెలువొందెన్ ఘృతవారిరాశి యెదుటన్ సీతాసితాబ్జేక్షణా 200
శా. ఆకర్ణాంతవిశాలలోచనశతాస్యాదిత్యవిద్విడ్భుజా
వ్యాక్షస్తామితపాలనాన్వితము మాయాపట్టణం బున్నత
ప్రాకారోపరిశృంగలగ్నరవిచక్రక్షేమసాక్షాత్కృతే
చ్ఛాకల్పారుణదోఃప్రయాస మదిగో శాకాంతరీపంబునన్. 201
ఉ. దానవలోకనాథునిప్రతాపశిఖల్ వడిఁ గ్రమ్మి నిల్చిన
ట్టీనగరంబుచుట్టుఁ దగుహేమపుఁగోట త్రినేత్రుఁ డైనచో
మానిని చక్కఁ జూడ నసమర్థుఁ డనన్ బెఱవారు శక్తులే?
వీనిఁ దృణీకరించి కపివీరుఁడు మారుతి వచ్చెఁగా కిటన్. 202
మ. అతిలోకం బగుదైత్యవానరనరేంద్రానీకమున్ వీఁపుపై
భృతిగావించి నభోగతిం ద్రిజగదాఖీలప్రయాణోద్ధతిన్
జతురంభోధులు దాఁటి శత్రుపురిఁ జేర్చ న్నేర్చు నెవ్వాఁడు? మా
రుతపుత్రుం డవలీల నింతపని కారోహించెగా కియ్యెడన్. 203
ఉ. నాలుగువారిరాసులు క్షణంబున దీవులతోఁ దరింపఁగాఁ
జాలినయప్రమేయజవశాలికి మున్ లవణాబ్ధి దాఁటుటల్
చాలప్రయత్నమే? భువనజాలము లన్నియు నొక్కజంగకుం
జాలునె? కామరూపత పొసంగిననిక్కపిచక్రవర్తికిన్. 204
మ. మన లంకాపురిమీఁదఁ బోవుతఱిఁ నిమ్మూర్తిన్ విజృంభించి ని
ల్చినఁ దద్రావణకుంభకర్ణు లెదురే చింతింప మత్కీర్తిభూ

జను లెంచఁగ లవణాబ్ధిబంధనముఖోత్సాహైకసాహాయ్యుఁ డై
తనరెన్ నా కితఁ డాప్తుఁ డై తగ నసాధ్యం బెద్ది లోకంబులన్. 205

క. ఈకడ వింతలు మనము వి, లోకింప జవైకగతిని లోభము వారసెం
గాక మనోజవగమనముఁ, గైకొన నిద్దివి నిమిషగతి కున్నదియే?! 206

ఉ. బాలమరుచ్చలత్కిసలపాణి చలింపఁ బికాళిరాజికీ
రాళిమృదూక్తిఁ బావని నిజావనిఁ బాదము లూఁదఁ బిల్చుఁ ద
త్కేళివనాంతలక్ష్మిఁ దిలకించితె? చంచలనేత్ర! యచ్చటం
బాళిము డించి రక్కసులఁ బంపుద మర్కజువీడు మాడఁగన్. 207

మ. అని రామక్షితిపాలమౌళి సుమనోహారిత్వరంభాదిసం
జన హై సంశ్రితదేవవల్లభరమాసంభావితం బైననం
దనముం బోనిద్విషత్పురోపవనమున్ దర్శించి వాతాత్మజుం
గని సేనాతతి నీడ డించు మని పల్కన్ భూమికిం డిగ్గుచోన్. 208

ఉ. అబ్బురమయ్యె నద్దిర యజాండము నిండినదండిమేనితో
గొబ్బున వచ్చుచున్న దొకకోఁతి యటం చురుదండపాణు లై
ప్రబ్బినకిన్కఁ బూనువనపాలురు మ్రగ్గగడిగ్గ నేలకున్
డెబ్బదిరెండువెల్వలును డిగ్గెను డిగ్గిరి సైనికాగ్రణుల్. 209

క. ఆరామనృపతి పతితో, నారామ మలంకరించి యర్కజముఖులం
జేరి సురారిమహాపురి,పై రణమున కరుగుఁ డను దుఁ బనిచె ననుటయున్. 210

క. విని గౌతమసుతుఁ డిటువలెఁ, బనిచినపతియాజ్ఞ ఘ్రాని భానుజముఖ్యుల్
చని సురవైరులతో నని, మొనసినపని దెలుపుఁ డనుచు ముని నడుగుటయున్.

ఆశ్వాసాంతము.

చ. అసురహరా! హరాజమహితాత్మ! హితాత్మవిచార! చారణా
ప్రసరదయా! దయారసనిరంజన! రంజనభావ! భావనా
భ్యసనపరా! పరాశరముఖాదర! ఖాదరధీర! ధీరతా
హసితధరా! ధరావనసమాహిత! మాహితబోధ! బోధకా! 212

క. శరణాగతభరణాభ్యా, శరణాహతదూషణాదిశాత్రవ! కరుణా
శరణా! పరిహృతశరధీ!, శరణాకరణాదిదూరసంవిద్ధరణా!. 213

స్రగ్విణి.—
అబ్జపత్రేక్షణా! యార్తసంరక్షణా! యబ్జరేఖాననా! యాశ్రయత్కాననా!
యబ్జకీర్త్యాదరా! యార్యవర్యాదరా! యబ్జసింధూర్మిదా! యచ్ఛబుద్ధ్యాస్పదా!.

గద్య. ఇది శ్రీమదంజనాతనయదయారసలసత్కటాక్షవీక్షామహత్వసంప్రాప్తకవిత్వ విద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనానిధానమాన సబిసపుష్పపుష్పగిర్యప్పనార్య కుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయతిమ్మననామధేయ ప్రణీతంబైన సమీర కుమారవిజయం బనుమహాప్రబంధంబునందు మైరావణవధయును సత్యలోకగతుండైన గంధమాదను మరలఁ దెచ్చుటయు లింగప్రతిష్ఠాపనకథయును దత్త్వోపదేశంబు సేయుటయు హనుమత్తీర్థమాహాత్మ్యవర్ణనంబును హనుమద్విశ్వరూపంబును మానసాపురప్రయాణంబును దత్పురోపవనప్రవేశంబునునన్నది చతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

పంచమాశ్వాసము.

క్షోణీప్రియకన్యా
వీక్షణలీలామిళిందబృందసరోజా
పేక్షాసఖలక్షణముఖ!
దాక్షాయణ్యుక్తనామ! దశరథరామా!. 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠు, డగువసిష్ఠుఁ డనియె గౌతమాత్మజునకు
విను శతానంద! శ్రీరామవిభునియాజ్ఞఁ గపులొనర్చినరణము సాంగంబు గాఁగ. 2

ఉ. మర్కటసైనికేంద్రుల సమగ్రబలాఢ్యులఁ బేరుపేరునం
జేర్కొని యర్కజాంగదవిభీషణముఖ్యుల నన్యసైన్యసం
పర్కముగా శతాస్యపురిపైఁ బురికొల్పి పరాగపాళిచే
నర్కునిఁ గప్పుచుం గిలకిలార్భటి దిక్కులు ప్రక్కలించుచున్. 3

చ. తరుధరణీధరాస్త్రములు దాల్చి సముద్ధతి భూమిఁ గోట ద
గ్గఱి నలువంకలం గలయఁ గడ్తలు పూడిచి కోటఁ గూల్చి గో
పురములు నేల వ్రాల్చి తలుపుల్ బడ ద్రుల్చి యదల్చి పౌరు ల
చ్చెరుపడఁ బెచ్చురేఁగి కపిసేన విభీషణసేన హెచ్చినన్. 4

ఉ. ఎక్కడిక్రోఁతిగుంపు లివి యొక్కడిరక్కసిమూఁక లిప్పురం
బక్కట! లోకభీకరశతాననపాలిత మౌ టెఱుంగవో
చిక్కె నిఁ కెందుఁ బోవు నని సింహసినాదము మేదురంబుగా
నొక్కటఁ గాలకేయు లన నొప్పెడుశత్రుపురరక్షణక్షముల్. 5

సీ. ఖరకుఠారత్సరుక్షురికాశుగసృగాదిబహుసాధనోదగ్రపాణు లగుచు
హాయతరక్షుమదేభహర్యక్షముఖసమితిప్రౌఢైకవాహనారూఢు లగుచు

స్వచ్ఛవజ్రచ్ఛటోచ్ఛ్రియకంకటచ్ఛవిప్రచ్ఛాదితవ్యోమభాగు లగుచు
భీమాట్టహాససంభేదితాశాకుంజరస్వాంతకర్ణాంతరాళు లగుచుఁ
తే. కనుఁగొనలఁ బ్రస్ఫురస్ఫులింగములు చెదరఁ
జండగుణఘోషణముల బ్రహ్మాండ మగల
గర్జితాపత్త్రకోద్వృత్తిఁ గాలకేయు
లడరి కపిదైత్యనరులపై నడచి రపుడు. 6

క. కాలవ్యాళకరాళ, క్ష్వేళజ్వాలోగ్ర తన్నిశితకరవాలా
కీలప్రభ లొరసిన రవి, యాలో నద్దంపుబిల్ల యనఁ గనిపించెన్. 7

చ. పొడుపొడు పట్టుపట్టు మఱె పోయెదు: బోయెదుఁ బోవనీకు మ
న్నొడువుల బెట్టిదం బొదవ నుఃఖులసంఖ్యలు గుంపులై పడిన్
బుడమి చరింప నిర్జరరిపుల్ కపిసేనలఁ దాఁకి లగ్గలై
కడు గనకుండ బల్లెములఁ గ్రుమ్ముచు రెమ్ముచుఁ బాఱఁజిమ్ముచున్. 8

లయగ్రాహి—
తిట్టుదురుపాదములమట్టుదురుశూలములఁగుట్టుదురుమీఁదికెగఁ,గొట్టుదురుజాఱన్
నెట్టుదురు పాశముల గట్టుదురు పెన్గదలఁగొట్టుదురు నేలఁ బడఁబెట్టుదురుమీఁదన్
జెట్టులును గట్టులును జట్టులును హస్తములఁ బట్టి వెస వైచి కపులిట్టు నటు పోరన్
జుట్టుకొని యట్టెబలుదిట్టతన ముట్టిపడ నట్టియెడ బిట్టదరి రట్టడి యొనర్పన్. 9

శా. బద్ధస్పర్ధఁగడంగుదైత్యులమహాబాహాబలాటోపసం
రుద్ధాటీపటిమం దిటంబు వహియింపం జాల కుద్భ్రాంతులై
యుద్ధక్షోణిఁ జలించువానరుల నోహో నిల్వుఁడీ యంచు స
న్నద్ధుం డైనవిభీషణుండు కపిసేనన్ నిల్పి సక్రోధుఁ డై. 10

మ. అలఘుగ్రావమహోగ్రకాయుల సురౌఘాజేయులం గాలకే
యుల నీక్షించి స్వసైనికోత్తముల కత్యుద్వృత్తి జే వీచినన్
గలహారంభవిజృంభణోద్ధతి పొసంగన్ వానరుల్ వారితో
దళముల్ గూడిరి తారసిల్లి రట శస్త్రాశస్త్రి నద్దైత్యులన్. 11

శా. ఉల్లోలధ్వజవిస్ఫుటత్పటపటాత్కృత్యగ్రార్భటుల్ దైవహృ
ద్భల్లోద్యత్పటహచ్ఛటాధణధణంధాణంధణల్ శత్రుహా
హాల్లోలస్వనముల్ విభీషణబలాధ్యక్షక్షపాటాగ్రణీ
కిల్లిల్లి ధ్వను లెల్లెడం జెలఁగె నేకీభావ మై యయ్యెడన్. 12

శా. సాహంకారనిరంకుశాహవముఖాహంపూర్వికాలాపమై
బాహాబాహికచాకచిం జల మెలర్పం గాలకేయాసుర
వ్యూహంబుం బొదివెం గపివ్రజము బాహాస్ఫూర్తిమైఁ బోరహో
రాహోరిన్ నిజఘోషనిర్దళితతద్రక్షోవధూగర్భమై. 13

చ. అగచరు లెత్తివైచువిపులాచలశృంగములన్ గణింగునన్
దగిలి మిణుంగుఱుల్ పొగలు దార్కొనురక్కసిమిక్కుటంపుటు
క్కుగదలు మింటితో నొరసికొన్న మహోల్కశంకఁ బాఱువె
ల్లగజము నొల్లఁ డింద్రుఁ డకలంకవిమాన మలంకరించుచున్. 14

క. కరనఖరచరణవాల, స్ఫురణలఁ గపు లసురవరులఁ బొదివిరి వారున్
శరపరశుకుంతతోమర, కరవాలోద్ధతులఁ గపుల గదిమిరి పోరన్. 15

క. ఘూనినతరుగిరు లలుఁగుల, చే నొగి చూర్ణములు సేయ సింహధ్వనితో
వానరవీరులు దనుజుల, పై నుఱుకుటె కాని చేటుపాటెంచ రటన్. 16

క. చూచి తము నడవి ద్రిమ్మరి, రాచఱికము వైచుటాలు రక్కసిగుంపుల్
డాచేతదట్టివైచిన, ఖేచరులకు మిగులపాడవుకే చనవలసెన్. 17

తే. ఉదుటుఁదనమున హరి యొక్కఁ డెదుటివాని
మదమదావళ మరుదేర నెదిరితొండ
మూఁది పట్టి చివుక్కున మీఁది కెగసి
కుంభములు వ్రచ్చె నఖముఖోజ్జృంభణమున. 18

సీ. క్రూరాంఘ్రిహతుల దేవారిశతాంగముల్ వారిశతాంగముల్ వ్రక్కలించి
యలవుమైఁ బూర్వదేవాజిసంచారంబు వాజిసంచారంబువై పడంచి
వడి మీఱి దానవవారణస్ఫురణంబు వారణస్ఫురణంబు తీరు మాన్చి
బలుకినుకఁ శత్రుసంపత్తిప్రాబల్యంబు పత్తిప్రాబల్యంబు పరిహరించి
తే. ఘోరవానరవీరుల భూరిశక్తి
దాఁటి నిల లేక ముందరి బారు విఱుగఁ
గాలకేయాదిదనుజు లాగ్రహము మిగులఁ
గపులపై సేనఁ బురికొల్పి కడఁగుటయును. 19

ఉ. శంక యొకింత లేక కపిసైనికు లుద్ధురసింహనాద మ
భ్రంకష మై చెలంగ జలరాశిపదాహతిజాతధూళిచే
నింక భుజాభుజిం దొడరి రే మని చెప్పుదు నట్టిపోరునన్
బింక మెలర్ప మార్కొనె విభీషణుసేనలు కాలకేయులన్. 20

క. ఈరీతి సైనికద్వయ, మారూఢమిథోజయార్థమై రెండు నెలల్
హోరాహోరిఁ గడంగి య, హోరాత్రము లవి ఘటించు చుండెను చోటన్. 21

ఉ. ఆనగరాధినాథుఁడు శతాననుఁ డంతకు మున్న శంకరున్
ధ్యాన మొనర్చుచుండి కలహాన్వితసైనికదుర్భరార్భటుల్
వీనుల సోఁకినన్ మది చలింపఁగ నత్తఱి ద్వారపాలకుల్
గానఁబడం బురంబు వెలి గ్రమ్మెను సద్దది యేమి? నావుడున్. 22

ఉ. మ్రొక్కి భయంబు మీఱఁ గరముల్ ముకుళించి పరాకు రా జొకం
డెక్కడివాఁడొ యొక్కకపి నెక్కి నరాసురవానరాళితో
నిక్కడ డిగ్గి రెండు నెల లేఁగెఁ గపుల్ మనకాలకేయులుం
దక్కక పోరసాగి రది తద్ధ్వని స్వామి! యటంచుఁ బల్కినన్. 23

క. ఆహా! నాపురిపై కొక, బాహుజుఁ డరుదెంచి కోఁతిబలములతోడన్
బాహాబలమున రణస,న్నాహము వహియించె ననిన నగరే లోకుల్. 24

క. ఆజి బిడౌజుఁడు మొదలగు, జేజే లలవుడిగి నన్ను జేజే యనఁగా
నేజాడ వచ్చె నిచటికి, రాజు వనచరులఁ గూడి రణ మొనరింపన్. 25

సీ. గుటగుటార్భటుల మిక్కుటపుబెబ్బులి యున్నపొదలేడికొదమలు పొదివినటులు
అడఁగి యూరకయున్న హర్యక్షపతిగుహాంతర మేనుఁగులగుంపు దొరసినటులు
చుట్టఁబెట్టినభోగి పుట్టపట్టున దొట్టి చిఱుతతెమ్మెరలు ద్రిమ్మరినయటులు
కడిఁదిమార్జాల మాఁకటఁ బొంచి యున్నచోఁ జిట్టెల్కగమి తారసిల్లినటులు
తే. మది మది వసించి మత్తులై మచ్చరించి, నన్నుఁ బొదివినదనుజవానరనరాళి
పచ్చిపోల శూలశిఖికీల వెచ్చ చేసి, భూతకోటులఁ బరితృప్తిఁ బొందఁ జేతు. 26

మ. అని రోషించి కషాయితాక్షుఁ డయి రక్షోధ్యక్షుఁ డాత్ర్యక్షుచిం
తనతో నక్షసరంబు డించి సచివాప్తశ్రేణి మున్సైనవా
రిని సన్నద్ధులు గాఁగఁ బంచి రణభేరీభూరిధాణంధణ
ధ్వని బ్రహ్మాండము నించి యుద్ధకుతుకోద్యద్ధామితధ్వానుఁ డై. 27

సీ. ద్విశతపాణింధమోద్దీప్తాయుధప్రభల్ డాలమేలికచపేటంబు వ్రేయఁ
గరకంకణాంగదగ్రైవేయకాద్యంశువల్లికల్ బ్రహ్మాండ మల్లికొనఁగ
శతమస్తకస్థలాంచత్కిరీటాగ్రంబు లాఁగి నక్షత్రాళి వీఁగ నొత్తఁ
గపటగాఢతమిస్రఘటనాపటుస్ఫూర్తి నిష్ఠురాంగము వొంగి నింగి మ్రింగ
తే. సమరసంరంభసంభృతోత్సాహలీలఁ, గాలనిర్గంధనోత్కంఠకాలకంఠు
న్నోజ శతకంఠుఁ డుగ్రశౌర్యోపకంఠుఁ, డగుచుఁ బురి నిర్గమించునయ్యవసరమున,

మాలిని.—

బిరుదపటహశంఖాభీలఢక్కాహుడుక్కా-
ద్యురుతరరవధూతాహూతసన్నద్ధవీరా
చరితకహకహాదిస్వాననిర్భేదితాశా
శరణకరణకర్ణస్థాన యై సేన మించెన్. 29

సీ. ఘోర మై మరియునంగారవృష్టికిఁ దోడు తురగవాలధినిప్పు లురులసాగె
నెడలేక పుడమి రాలెడుతారలకుఁ దోడు కరులకన్నులబాష్పకణము లూదవెఁ
దమయిచ్చ దివిఁ గబంధము లాడుటకుఁ దోడు ఘనపతాకలమీఁద గ్రద్ద లాడె
దళ మైనభూతబేతాళార్భటికిఁ దోడు మదభేరవారావ మెదురుకొనియె

తే. మొనయుమృత్యువునిశ్వాసమునకుఁ దోడు,పరగెఁ బ్రతికూలవాయువు బలముమీఁద
మొఱకుఁదనమున నవి యెల్ల సరకుగొనక, బెఱసురక్కసి యని సేయుకొఱకు రాఁగ.

ఉ. వానిధగద్ధగోద్ధృతసువర్ణకిరీటశిరశ్శతద్యుతుల్
వానివిభూషణోజ్జ్వలదవార్యకరద్విశతాయుధద్యుతుల్
వానిశరీరజృంభణము వానిమదోద్ధతిఁ జూచి జానకీ
జాని శిరఃప్రకంపన మెసంగ మహాద్భుత మంది యుండఁగన్. 31

ఉ. అంత సమీరసూతి నతుఁ డై కరముల్ మొగిడించి స్వామి! యా
ద్యంతవిదూరవిగ్రహుఁడ వవ్యయతత్త్వమ వయ్యు నెంతయున్
వింతగఁ జూడ నేమిటికి? వీఁ డెదురే భవదీయదృష్టికిన్?
జింత దొఱంగి శత్రుహృతి సేయుము నేఁ డని తెల్పి పొల్పుగన్. 32

సీ. శతకోటిమార్తాండచండలోచనములఁ గాలానలజ్వాల గీలుకొనఁగ
దుష్టరాక్షసవంశధూమకేతువుఁ బోలి కాలంబు వినువీథి జాలువాఱ
దంతసంఘట్టనోద్ధతవిస్ఫులింగముల్ నెఱసి దిక్కుల నెల్ల నిండుకొనఁగ
నుచ్ఛ్వాసపర్యాప్తహుంహుంక్రియార్భటు లెదిరిమూకలగుండె లదరఁజేయ

తే. నిడుదమై వచ్చి యదలించి పిడికిలించి, హనుమ కట్టల్కతో నిదె తిను మటంచు
నడుగుబెడిదంపుఁదాఁకులఁ బుడమి వడఁకఁ, బొడిచెపడిమించి శతకంఠు వెడఁదఱొమ్ము.

చ. పొడిచినపోటున న్నొగిలి భూమిని డ్రెళ్ళి ముహూర్తమాత్రముం
గడచిన లేచి కట్టెదుట గంధవహాత్మజుఁ గాంచి మాయురే!
కడుబలశాలి వౌదు త్రిజగద్భయదాంగుని నన్ను నొంచె నీ
పిడికిటిపోటు బెట్టిదము పేర్కొన శక్యమె? వానరోత్తమా! 34

శా. ఈలోకంబున నెల్లఁ ద్రిమ్మరి దేవేంద్రాదిదిక్పాలురం
భోళిం గెల్చితి నింతవాఁడ నయితిన్ శోధించితిన్ వీరులన్
నీలీలన్ నను నొంచువాని నెఱుఁగన్ నీముష్టి నేఁ గంటి మ
చ్ఛూలం బెట్టిదొ నీవు గన్గొనుమటంచుం జేర్చి పెల్లార్చుచున్. 35

మ. తనకంటెం బొడ వైనశూలము సమస్తద్వేషిహృచ్ఛూల మం
జనపుత్రుం గని యూఁచి వైచిన మహాసంవర్తకావర్తక
స్తనితోద్వర్తనవిస్తృతాశనిశిఖిజ్వాలాకరాళ ప్రభన్
జనుదేరన్ దృణలీలఁ బాపహతిఁ ద్రుంచం దైత్యుఁ డత్యుద్ధతిన్. 36

ఆ. మేలు మేలు నిన్ను మెచ్చితిఁ గొను మంచు, ద్విశతబాహుభరితదీర్ఘముసల
పరశుభిండివాలకరవాలముఖసాధ, నములు వైవ హనుమ నడుమఁ ద్రుంచె. 37

శా. ఆవేళన్ రఘునేత మారుతిశరీరాటోపమున్ దద్భుజా
ప్రావీణ్యంబును గాంచి సంతసిలి యాపైనుండి క్రిందైన ర
క్షోవీరుం గనుగొంచు లక్ష్మణుని చేఁ గోదండముం దాల్చి త
జ్జ్యావల్లీధ్వను లెల్లెడన్ నిగుడఁ జేయన్ దాయ యుగ్రాకృతిన్. 38

మ. కుటిలభ్రూకుటులున్ బ్రకోపవశదృక్కోణస్ఫులింగస్ఫుట
స్ఫుటలుం గ్రూరరథచ్ఛటాగిటగిటస్వానస్ఫుటాస్యజ్వల
చ్చటులజ్వాలలు నట్టహాసములు మించం జండబాహాశతో
ద్భటకోదండవిముక్తకాండములు నింపన్ రాముఁ డత్యుద్ధతిన్. 39

క. దోర్జవమున నలినిజఘను, రూర్జితవిశిఖములఁ దునిమి యురవడి చూపన్
గర్జించుచుఁ దర్జించుచు, భర్జించుచు నసురవరుఁడు బవరము చేసెన్. 40

శా. శంకాతంకము లేక యప్పుడు రణోత్సాహంబు వాటించి య
ప్పంకేజాప్తజుఁడున్ విభీషణుఁడు పైపై శైలశస్త్రాదు లి
ర్వంకం గప్పినఁ ద్రుంచి పాదహతిఁ బాఱం జిమ్మినన్ దిమ్మునన్
లంకాద్వీపములోనఁ గూలి రిరువు ర్లజ్జాకులస్వాంతు లై. 41

ఉ. ఆలములోన నున్నమరుదాత్మజుఁ డాకడనుండి యాకడన్
వ్రాలినవారిఁ జూచి దనవాలము చాఁచి చతుగపయోధులన్
వేలమ కట్ట గట్టి యొదవించెను దత్పునరాగమార్థి యై
వాలధిసేతుమార్గమున వచ్చిరి వా రతనిన్ నుతించుచున్. 42

సీ. సర్పివార్ధివిశాలశైవాలభూమిశస్నీలపాళినిగన్నిగలఁ గలసి
హాలాంబుధితరంగడోలాంబుబాలికాతాటంకమణిధగద్ధగల నొరసి

యిక్షుసాగరగర్భరక్షితామృతదంతిదంతావళీతళత్తళల నొలసి
క్షారపారావారశకులపుచ్ఛోత్క్షిప్తమకరతోద్యచ్ఛకచ్ఛకల బెరసి
తే. సకలలోకాద్భుతక్రియాజనకశక్ర, చాపకర్బురవైభవోద్దీప మగుచు
ద్వీపవాసులు భయ మంద దీర్ఘలీల, వాలసేతువు చెలువొందె వనధులందు. 43
క. వదలఁడు సమరోదగ్రతఁ, గదలఁడు తా నున్నచోటు గగనాంతరమున్
దుదగన్న మేనితో నతఁ, డుదధులపై వాలసేతు వొదవించునెడన్. 44
క. రూపింపవసమె హృదయ, వ్యాపారము లీల వాలవల్లిక సకల
ద్వీపము లబ్ధులు క్షణమునఁ, బ్రాపించె నటన్నఁ దత్ప్రభావ మొరులకున్. 45
ఉ. అంత నభస్వదాత్మజదయాగతి నిట్లరుదెంచుటన్ రమా
కాంతవిభీషణుల్ రిపునిఁ గ్రమ్మఱఁ గ్రమ్మినదొమ్మిగాఁ గపుల్
చెంతలవృక్షముల్ గిరులు చేకొని శత్రునిమీఁద వైవ వాఁ
డింతలు నింత లై తునియ నేసె శితాస్త్రపరంపరాహతిన్. 46
ఉ. అందఱిశైలజాలము నిజాంగమునం దుము రై ధరం బడం
గొందఱఁ బాదఘట్టనలఁ గొందఱు బాహుమహోగ్రహేతులన్
గొందఱఁ బార్ష్ణిఘాతములఁ గొందఱు జానుల బెట్టిదంబుగన్
గొందఱు ముష్టిసంహతులఁ గూల్పఁ గపీంద్రులు కాందిశీకు లై. 47
సీ. సంగ్రామమున నిల్వఁజాలక పగవాని కంగదుం డై పాఱె నంగదుండు
పరిపంథినిశ్వాసపవమానహతిఁ జన్ననలనామ మిరవయ్యె నలున కప్పు
డరిఖడ్గహతిఁ దూలి యంతరిక్షమునందు నీలలీల వహించె నీలుఁ డంత
రిపుదేహదీప్తి పర్విన మింటఁ గళలేని ఋక్షరాజన నిల్చె ఋక్షరాజు
తే. రంభుఁ డలరాఁ గతజయారంభుఁ డగుచు, స్వేదుఁ డురుసాధ్వసోద్భవస్వేదుఁ డయ్యె
ముక్తుఁ డాజిక్రియోద్యోగముక్తుఁ డయ్యె, దంభుఁ డాక్రాంతడంభుఁ డై దాఁగియుండె.
ఉ. చెప్పెడిదేమి వానరులు చిక్కినవారలు తత్పదాహతిం
గుప్పలు కుప్ప లై పడిరి కూలె విభీషణుసేన భూమిపై
నప్పుడు కాలకేయబల మంతముఁ జెందె రఘూత్తమానుజుల్
ముప్పిరిగొన్నకోపమున ముప్వురుఁ దాఁకిరి రాక్షసేంద్రునిన్. 49
ఉ. తాఁకి భయంకరాంబకకదంబవిశాలకృశానుకీలలం
గాఁక యొనర్ప దర్పమునఁ గన్నుల నిప్పుక లుప్పతిల్లఁ బే
రాఁకలిగొన్న సింహము సటాగ్రము లూఁచినఁ దోఁచునాకృతిన్
వీఁక నెదిర్చె రాత్రిచరవీరవరేణ్యుఁడు వారి ముప్వురన్. 50

చ. కరభరితాశుగాసశతకప్రవిముక్తశరప్రకాండవి
స్ఫురణ దివంబు రాతిరియు భూరికృపాణమరీచిపాళి రా
తిరి పగ లై కనంబడ సుదీర్ణతఁ బోరెదుదైత్యనాథుతో
నరపతినందనుల్ రణమొనర్చిరి నాల్గునెలల్ క్రమంబునన్. 51

క. దొరకొని పోరఁగఁ బోరఁగ, నఱకువ తెఱకువయు లేనియసురదురములో
దొరసి తనుఁదామె బడలిక, పొరసినసోదరులఁ జూచి భూవిభుఁ డనియెన్. 52

చ. అమరవిరోధి మార్కొనియ హస్తము లస్తమితాస్త్రశస్త్రచం
క్రమణశయప్రశస్తిమెయిఁ గయ్యము సేయఁదరంబె? నాల్గుమా
సము లొకరీతిఁ బోరితిరి చాలుఁ గుమారకులార! మీపరి
శ్రమము దొఱంగి నిల్వుఁ డని రాముఁ డుదగ్రభుజాబలోగ్రతన్. 53

శా. ఆటోపంబున నాంజనేయచరమాంగాగ్రస్థితుం డై ధను
ర్జ్యాటంకారకఠోరరావ మఖిలాశాభిత్తికల్ హత్తి యు
త్పాటింపన్ శతకంఠుమేనఁ గులిశోద్యత్క్రూరబాణంబులన్
నాటింపం గని బిట్టు నవ్వి కినుకం దైత్యేశ్వరుం డిట్లనున్. 54

ఉ. రావణు గీవణున్ సమరరంగమునం గుదియించినట్లు నా
లావున కోహటింపక నిలం గలవే రఘురామ? వేత్త వై
యీ వడకోఁతి నెక్కుకొని యేటికి వచ్చితి వింతదూరకే మ
య్యో! విజయంబు నెంద గలఁ డోటు శతాస్యుఁ గడంగి రుద్రుఁడున్. 55

చ. ఎద నను వీరివారివలె నెంచితివేమొ శతాస్యుఁ డన్నచో
బెదరు సమస్తలోకములు భీతమృగేక్షణఁ గూడి సిగ్గు లే
కెదిరి [illegible] చేసెద విదీ యిది వీరగుణంబె బీరము
న్వదలక చూడు నాకడిమి నావిని రామనృపాలుఁ డిట్లనున్. 56

ఉ. బీరము గ[illegible] గనిఁకింపుము వీఱిఁడిమాట లాడినన్
వీరుఁ డటందురే సపుటపీఠిక సీయిరునూఱుబాహువుల్
నూఱుతలల్ దళించి పలలోలత జంబుకకంకగృధ్రముల్
పోరొనరింపఁ జూచి మఱి పోవుదు మన్న శతాస్యుఁ డీసునన్. 57

ఉ. ఘోరశరావళుల్ వఱపి కో యని యార్చిన రాముఁ డుగ్రుఁ డై
యూరక దివ్యబాణపటలోద్ధతి జర్జరితాంగుఁ జేసినన్
బోరనఁ గ్రమ్ముతద్రుధిరపూరకణావళు లెన్ని యన్నిటన్
ఘోరముగా శతాననులు దోఁచిరి కోటులసంఖ్య లయ్యెడన్. 58

మ. పెడబొబ్బల్ ఘనసింజినీధ్వనులు గంభీరాట్టహాసార్భటుల్
పిడుగుంజప్పుడు లప్పు డుప్పతిల నాఖీలక్రియాలీల నే
కడలం జూచినఁ దామ యైన వనరుద్గర్భాండమధ్యంబు గ
న్పడియెన్ భీకర మై శతాస్యమయ మై భావింప నప్పట్టునన్. 59

మ. తనపైఁ గ్రమ్మి శతాస్యకోటు లురుశస్త్రంబుల్ మహాస్త్రంబు లే
సిన శ్రీరాముఁడు ద్రుంచుఁ ద్రెంచు నడుచున్ ఛేంచున్ విదారించుఁ ద
త్తనువుల్ కంకటముల్ కిరీటములు కోదండంబు లొక్కుమ్మడిన్
దనకోదండకళాగురుత్వము సుధాంధశ్రేణి కీర్తింపఁగన్. 60

మ. వసుధానాథుఁడు వింటఁబూన్చి వెస శైవబ్రాహ్మ్యనారాయణా
ద్యసమాస్త్రంబులు వైవఁ గ్రమ్మఱఁ దదీయాస్త్రంబులం ద్రుంతు ర
య్యసురుల్ దచ్ఛరముల్ దళించు నృపుఁ డిట్లన్యోన్యశస్త్రాస్త్రపా
తసముద్భేదితదేహు లై ప్రసవితోద్యత్కింశుకశ్రీ తగన్. 61

సీ. హారకేయూరకోటీరకాంతులతోడ ధగధగద్ధగితనేత్రములతోడఁ
జటులదంష్ట్రాభీలశతవక్త్రములతోడ బ్రహ్మాండభేదనార్భటులతోడ
నక్షత్రలలితకుండలమండలులతోడ గగనరోధోద్ధురాంగములతోడ
బాతాళనిర్భేదిపదఘట్టనలతోడఁ జలపసిద్విశతహస్తములతోడ

తే. మఱియు మఱియును నెత్తురుల్ దొరఁగుకొలఁదిఁ
గొలఁది మీఱి శతాననకోటు లొదవ
నందఱకు నంద టై తోఁచు నవనివిభుఁడు
హనుమ యొక్కరుఁ డారహస్యం బెఱుంగు. 62

క. మనుకులమణి శతముఖవర్ధనమున కస్త్రములు వైవఁ దత్తతుల శతా
ననవర్ధన మగుటకుఁ దన,మనమునఁ గినుక గని హనుమ మహిమాధికుఁ డై. 63

మ. సకలాలోకనభీకరాకృతిశతాస్యవ్రాతదివ్యచ్ఛిరో
మకుటంబుల్ నిజపద్మరాగయుగమంజీరాగ్రరత్నప్రభా
నికురుంబంబున కంకురంబు లయికన్పింపన్ యుగాంతాంబుభృ
ద్వికటధ్వానము మీఱ వీరరస మావేశించి పెల్లార్చుచున్. 64

స్రగ్ధర.—
కట్టల్కం బిట్టు మట్టున్ ఘనచరణయుగీఘట్టనన్ బిట్టు తోఁకన్
గట్టున్ గొట్టున్ ధరిత్రిన్ గటతట మదరన్ గాటమౌ రక్తధారల్

పుట్టించుఁ బెట్టు మించుఁ బోదమిన నడుచుఁ భూరివజ్రాభముష్టిఁ
గిట్టించుఁ బట్టి త్రుంచుఁ గిటగిట రదముల్ గీటు ద్విట్కోటి మీటుఁ. 65

వ. వెండియు నతం డఖండప్రభాచండిలప్రళయమార్తాండమండలప్రదీప ప్రతాప
ప్రదీపితాటోపవ్యాపారంబున నేపు మీఱి కోపంబు రూపంబుఁ బ్రాపించినకోపున
నజాండంబు నిండి చండకరకులీనప్రకాండప్రచండభుజాదండమండితకోదండముక్త
కాండప్రకాండంబుల మెండున నాఖండలారి మేసికాటుకకొండనుండి జోటజోటఁ
దొరఁగుక్రొత్తనెత్తురు సెలయేటిపఱదల కరుదుపడక బిరుదు విడక సురరిపువివృత
కరాళవదనంబులు నిబిడనిశాతరదనంబులు వెడఁదచూపులు నిడుదరూపులు శతశిరం
బులు ద్విశతకరంబులు గలిగి హుంకరించుచు నహంకరించుచుఁ గేక వేయుచువీఁక
డాయుచుఁ బరుసంబు లాడుచు హరుసంబు గూడుచుఁ గత్తులజతనంబు జిత్తులయ
తనంబు నొక్కటియై మిక్కుటంపుఁగడిమి నెక్కువ తక్కువ నొందక పెక్కువ
డిందకయొక్కొక్కపరి పోదమురక్కసులు లెక్క కెక్కువయై పిక్కటిల్లిన నజ్జ
గజెట్టియట్టియెడ గట్టులగొట్టు దెగగొట్టుపట్టెంపువేల్పుపట్టెంబు గట్టి నిట్టట్టు నెట్టు
పదఘట్టనంబుల మట్టియాడుచప్పుడకాండతాండవక్రీడోద్దండతాప్రచండుం డగు
కొండపపండధరారి మెండు నిండింపుచుఁ గాలదండంబుదండియుఁ జక్రంబువిక్రమం
బును శూలంబు వేలంబును జరణతలఖరనఖరముఖరచిత్రప్రహారంబులం జూపుచుఁ
గరములు శిరములు నరములు నుఱుముచేసియుఁ బక్కలు డొక్కలు పిక్కలు
వ్రక్కలించియు నొడళులు తొడలు మెడలు నడలించియు నెమ్ములు ఱొమ్ములు
సొమ్ములు దుమ్ముచేసియుఁ జర్మంబులు వర్మంబులు మర్మంబులు నిర్మూలించియుఁ
బౌనఃపున్యంబుగాఁ బోదముకోలఁదిఁ బోదవడఁగఁ ద్రొక్కునెడ ఖంగునం దునుక
లై పడుమణిమకుటంబుల నికటంబునఁ బటిల్లునఁ బగిలినకరోటికోటులఁ గలసి వెళ
వెళ విఱిగి పొడిపొడి యగునమ్ములదుమ్ములఁ గ్రమ్మి మెదడునం గదడుకొని రుధి
రపూరంబు తోరంబుగాఁ బ్రవహింప ననేకశతముఖపరంపరలఁ బిపీలికలపోలిక
దోమలసామాన్యంబునఁ జెదలుపురువులవారువునఁ గాల మెట్టి నేల రాచియుఁ
బోద్రోచియు మహాదంబరాడంబరంబున నవధిం బొరయక నిరవలేపరూపంబున
ఘోషించుచు ఝంఝాసమీరంబుతీరున బలిమి దక్కక యెక్కడం జిక్కక
దిక్కులు ధూళిధూసరితంబులు గావించుచుఁ గాలాగ్నిలీల వేఁడిమి వీడక జగతి
వ్రక్కలించుచుఁ బ్రళయసముద్రంబు రౌద్రంబున మిన్ను ముట్టి శతముఖప్రపం
చంబుఁ గీలాలధార ముంచుచు నప్పంచముఖహనుమత్కపి పంచముఖుండు వియ
చ్చరుల కచ్చెరువగు శతముఖశతశతకంబులకు రౌద్రంబును దచ్చమూపతులకు.

భయానకంబును నిజసైనికులకు సంతసంబును స్వామికి భృత్యభావంబును సుగ్రీవాదులకు సౌహార్దంబును గనిపించుచుఁ బోరునం బెంపు మీఱినవెఱపు దీఱ నరవానరాసురబలంబులు కలకలంబులం బొదలినయుదుటుఁదనంబున శతముఖమూలబలసంఘాతం బసంఖ్యాతం బై యడరి యడవిచిచ్చు దొడర వచ్చు మిడుతలచెడుతలంపునం గవిసినగవుసెన దివిచి పరివాదిని మొరయించుచుఁ బోరుదిండిపాఱుండు తీరుమానంపుఁదానంబు లాని విచ్చలవిడి నిచ్చ మెచ్చుకొన నచ్చరవెలందిమందిమందిరంబుల సందడి గ్రందుకొన నందఱం గ్రిందుపడఁ గేలఁగొట్టియు గాల మెట్టియు నవలీల శవలీల లొందించె నట్టిక్రందునఁ దద్రణస్థలి నుద్రేకించి భద్రగజచర్మంబు లొలిచి విద్రూపంబుగాఁ బయిం గప్పికొని యప్పు డప్పుడమిం దెగి పడినబెడిదంపుటడిదంపుఁదునుక లందుకొని యక్కడక్కడ నొక్కొక్కకండ ఖండించి నోట నిడి గసగసనమలి చవి గొని సొక్కి పెక్కురీతులఁ బాతరలాడుభూతతతుల మతుల కతులప్రియంబు లొదవింప బెదపెదతల లొక్కొక్కపరిం దెచ్చి వ్రక్కలించి యెక్కుడుమెదడుముద్ద లొక్కొకకడ రాసి చేసి దక్కినపునుకులం గుటంబులం గదియించి కొఱవిపయ్యంబులు రవులుకొలుపుమంట లంటినక్రొత్తశవంబుల వడిసినతైలంబు పదిలంబుగా నిడి పులుసుకంపుగొననిపొలసురుచికొని యొండెడ నిండించి ఖండఖండంబు లగుగొంతుక్రొవ్వులు తుత్తునుక లైనమాంసమాంసలాస్థిశకలంబు లొకవంకం బొంకించి యంగుళంబు లొరయనిచేతులు పదతలంబులొకతలంబునందుఁ బొందించి నజ్జునజ్జుగుమజ్జ నుజ్జగింపక ప్రేవు లొకతావునఁ బ్రోవులు గావించి తండతండంబుగాఁ గండ మెండుకొనుగుండియ లొండుచోట నిండి నిండువేడుక నేమపండువు భుజియింప రం డని బ్రహ్మరక్షోమండలంబుఁ దో తెచ్చి బంతులు సాగించి యవి యన్నియు నిడి యెడనెడ వలసినపదార్థంబు లనుమయ్యా దయ సమగ్రంబు లడిగి పెట్టించుకొనుండని నొడివి కడునియమంబున భోజనంబులిడి శాకినులు వెనుకటిబంతి కాయిత్తమై చనుదెం డనిపంచినఁ గన్నులకుఁ గొరగించుక్రొన్నెత్తురుకాలువలగుబులుగుబుల్లునం దుమికి యొండొరులు చల్లులాడుచుఁ బాయుచుఁ ద్రోయుచుఁ బట్టుచుఁ దట్టుచుఁ బెక్కుంబ్రోదుల సీఁదులాడుశాకినులడాకకు వీఁక వీడక మూఁక గూడి స్థూలంబు లగుమస్తజాలంబులు. గ్రక్కునఁ ముక్కునం బొడిచికొని యొక్కటికొక్కటి తల కడచి బంతులు గొనిపాఱుబోరువలపొంతలవంతుల మింతుమనుమంతునన నంత నింత దూఱి కొంత దేఱి చెంతఁ జేరి బెగడు డిగి ముంగాళ్ల నిగిడి యమ్ములం గ్రమ్మిన యెమ్ము లొడలం గడలుకొనకుండునట్టి లెంతయుఁ గ్రుంగి బలిమికలిమిం గలగొంతుక్రొ వ్వంతయుం

జెకలిరాఁ గఱచుకొని పఱచునక్కలకుం దక్కనియ్యక పెక్కుగతులఁ బెనంగుచు
నాలుగైదుమీఁద బిస్సనన్ బ్రాలినం బెగడుకుడిచి కడచి చనువానియవటుతలంబు
లగలఁ దన్ని తద్దయు గద్దరితనంబున నోటిమాంసంబు లాఁడియుఁగద్దలయుద్దవిడిఁ
గైకొనక యొక్కదిక్కునఁ బెక్కుకూటువ గూడుకొని ఖరనఖరధారమర్మంబులు
ద్రెంచి భటకళేబరచర్మంబులు సించి నంజుడు దినునెడఁ గ్రువ్వన ఱివ్వనం దూఱు
గూబలకు జడిసి నలుగడలం బఱచువాయసంబులునుం గలిగి సగుణవృద్ధిపదం బై
వ్యాకరణంబుజోక, నవయవనిగ్రహస్థానం బై తర్కంబుకర్కశంబున, బహుచక్ర
సూచితగ్రహచారం బై జ్యోతిశ్శాస్త్రంబురీతిని, బరుషశూలగదావళిప్రభంజనం బై
వైద్యవిద్యపద్ధునం బెద్దయు భీతివిస్మయబీభత్సహేతు వయ్యె నట్టియెడ. 66

క. ఇక్కరణిఁ బెక్కురక్కసి, రిక్కదొరల హనుమ సంహరింప రఘువరుం
డెక్కటిపోరొనరింపఁగ, నక్కజపడె జగము వారియలవుకలిమికిన్. 67

మ. శరవర్షంబునఁ బెక్కుతూపులు జనించన్ మించి వీరత్వమున్
వెరవున్ లావుఁ బలంబు వీడక మరుద్విద్వేషి పోరాడఁగా
నరరే మేలని మెచ్చి భ్రాంతి గనిన ట్లాత్మీయకోదండమున్
శరధిద్వంద్వ మొసంగె దాశరథిపార్శ్వద్యోతకున్ సీతకున్. 68

ఉ. ఇచ్చినమచ్చికన్ వినయ మేర్పడఁ గైకొని వీరపత్నియా
టచ్చరణంబు సేయుతమి హెచ్చినసిగ్గున మోము వాంచె నా
ముచ్చట తా నెఱింగి చెలి మో మరవంచఁగ నేల రక్కసుం
జెచ్చెరఁ బోరఁ జీరు మని శ్రీరఘునాయకుఁ డానతిచ్చినన్. 69

మ. దరహాసాంకుర మాస్య సీమ దళుకొత్తన్ భర్తయగ్రస్థితిన్
సరసాలోకనలీల మ్రొక్కి శరముల్ చాపంబుఁ జేఁ బూని య
య్యరవిందాస్య గుణంబు దీఁటుచును బ్రత్యాలీఢపాదాబ్జ యై
నెఱబీరంబునఁ గాళరాత్రి వలెఁ గన్పించెన్ సురారాతికిన్. 70

ఆ. కినుక గడలుకొనినఁ గెంపుకన్గొనచాయ, మొదట నెఱ్ఱ నైన ముదితతూపు
లసురఱొమ్ము దూఱి యావలఁ జనునప్పు, డేకరీతిఁ దోఁచె లోకములకు. 71

చ. పిడికిట లస్తకం బెనయుపెంపు గుణంబున వాఁడిబాణముల్
దొడిగెడిసొంపు శత్రుపయిఁ దోరముగా నిగిడించుతెంపు వాఁ
డుడుగక యేయునస్త్రితతు లొక్కటఁ ద్రుంచుతలంపు నింపుగాఁ
బడఁతుక భండనద్రఢిమ భర్తకుఁ గన్నులపండువై తగెన్. 72

శా. కోపం బూని శతాస్యుఁ డాత్తశతదోఃకోదండచండాస్త్రధా
రాపారంపరి ముంప నేకధనురుగ్రవ్యాళదివ్యాశుగ
వ్యాపారంబున నన్నియుం దునిమి యుద్యచ్చాపవిద్యానవ
ద్యోపాధ్యాయి యనం దనర్చెను బ్రయోగోత్సర్జనోద్వేగతన్. 73

తే. సాహసోద్వృత్తిఁ గపి వరారోహ యైన, యవ్వరారోహపై దైత్యుఁ డప్పుడునించు
శరము లరిమీఁద నిగిడించు జనకతనయ, యస్త్రములు నిండి నీరంధ్రమయ్యె నభము.

సీ. కమలాక్షి తెలివాలుగన్ను లేగతిఁ జూపెఁ గాలానలజ్వాల నేలుడాలు
మగువ లేనగవారు మొగ మేకరణిఁ దెల్పెఁ బ్రళయకాలాభీలభానులీల
నబలశింజినిమ్రోత యది యెట్లు ప్రకటించెఁ గల్పాంతదీర్ఘనిర్ఘాతరవముఁ
గలకంఠియలఁతిహుంకార మెమ్మెయి దాఁటె నిలయఝంఝామరుద్విహరణంబు
తే. నతివమార్దవ మెటులు క్రౌర్యంబు నెఱపె
లలనసౌశీల్య మెటులు దౌర్లభ్యమయ్యె
బాలముగ్ధత యెటు లనిఁ బ్రౌఢి మెఱసె
నని వెఱఁగుఁజెందె రాముఁ డయ్యవసరమున. 75

క. తనఘనశరములు దునుముచుఁ, దనపై విశిఖములు గురియుదనుజేశ్వరునిన్
దన కతిదుస్తరుఁ డెటు లని, తనలోఁ జింతించి కాంత తదవసరమునన్. 76

సీ. ఏమంత్రరాజంబు నేమంబున స్మరింప వివిధసంసృత్యుపద్రవము లడఁగు
నేమంత్రము జపించి పామరత్వము డించి వాల్మీకి సత్కవీశ్వరతఁ జెందె
నేమంత్రమహిమచే నీశ్వరత్వము గాంచి హాలాహలాహారి యతిశయిల్లె
నేమంత్రమణి దావహించినవిభునందుఁ బ్రకటించెఁ దారకబ్రహ్మసంజ్ఞ
తే. యట్టి శ్రీరఘురామమాలాభిధాన
మంత్రము స్మరించి వింట నంబకము పూన్చి
సత్యనిధి రాముఁడేని నే సాధ్వి నేని
వీనిఁ దునిమెడు నిది యని విడుచుటయును. 77

క. అక్కడిఁదిశరము దిక్కులు, ప్రక్కలు గా మంట లంటె వనధులు గలఁగన్
రక్కసిఱేనిపయిం బడి, యొక్కటఁ దల లెల్ల దుల్చి యుర్విం గూల్చెన్. 78

సీ. బర్హిర్ముఖానందబాష్పవర్షముతోడ సంతానసూనవర్షంబు గురిసెఁ
దపసివీణానూనతానమానంబుతో గాంధర్వమానినీగాన మెసఁగె
సకలలోకశ్రేణి చల్లనియూర్పుతో నాలితెమ్మెరపాళి గీలుకొనియె
మునిమానసములఁ బాయనికలంకములతో జలధులఁ గలకలఁకలును దేఱె

తే. చెఱ లుడిగి వేల్పుదొరలు జేజే యటంచు
రామసీతాంజనేయులఁ బ్రణుతి చేసి
రఖిలవానరవీరులు హర్ష మొంది
రని శతాననదనుజేంద్రుఁ డడఁగినపుడు. 79

మ. తనచే నున్నధనుశ్శరంబులు సుమిత్రాసూతికిన్ భర్తపం
పున లే నవ్వాలయంగ నిచ్చి విజయంబున్ వీరశృంగారముల్
తనరూ పొందెనొ నాఁగఁ గ్రొంజెమరుచిద్దాచెక్కుటద్దంబులన్
మొనయం గారవమింపు సొంపు నెనయన్ మ్రొక్కెన్ రఘుస్వామికిన్. 80

క. మ్రొక్కినచక్కెరబొమ్మను, మక్కువ పెక్కువగ నంగ మన్నించి విభుం
డెక్కటిగా రామునఁ దన, చొక్కపుమణిహార మొసఁగఁ జూచి సతి యనున్. 81

శా. ఘోరాస్త్రాహత మైనశాత్రవుని మైక్రొన్నెత్తుటన్ బుట్టి పెన్
బారుల్ దీరుశతాస్యకోటిమశకప్రాయంబుగా స్వాంఘ్రిసం
చారస్ఫూర్తి నడంగఁ ద్రొక్కిన నభస్వత్సూతికే గాక నీ
హారం బన్యులు దాల్ప నర్హులె త్రిలోకాశ్చర్యచర్యాధికా! 82

మ. శతకోట్యర్బుదసంఖ్యలం బపహంతిం జక్కాడి యీయొక్కనిన్
హృతి గావించఁగలేక డించెనె జగం బెల్లన్ భవత్ప్రీతి నన్
స్తుతి గావింపఁ దలంచి గాక మనకున్ సూనుండు సద్బంధుఁడున్
హితుఁడున్ భృత్యుఁ డమాత్యుఁ డాప్తుఁ డిఁక లేఁ డేతాదృశుం డెయ్యెడన్. 83

క. మీకారుణ్యనిధానం, బీకరువలిపట్టియే బహిఃప్రాణము నా
కేకమతి మీకు నితఁడే, గాక తదన్యుండు కలఁడె కాకుత్స్థమణీ! 84

శా. ఆగం జేసె మహోపకారములు దౌత్యం బూని యన్యోన్యర
క్షాజీవాతువనం జెలంగె మతివాక్శరీరనానాక్రియల్
మీజాడన్ వెలయించె నుంచె మది మిమ్మే వాయుజుం డీఋణం
బేజన్మంబునఁ దీర్చుకోఁగలమొకో యింకన్ నృపాలాగ్రణీ! 85

క. భావింప జగములందు మ, హావీరుఁడ వీ వొకండ వస్త్రద్రఢిమన్
మీవెనుకఁ దావకీయకృ, పావని జగదేకవరుఁ డనిలజుఁ డధిపా! 86

క. ఒక్కనిఁ జంపితి మీదయ, నిక్కువముగ నే నితండు నేలనె రాచెన్
బెక్కండ్ర నెక్కడక్కడ, నిక్కలిగినజయవిధాన మితనిదిగాదే? 87

క. ఇచ్చటికి మనల నందఱఁ, దెచ్చినవాఁ డసురవరులఁ దెగఁజూచి జయం
బిచ్చినవాఁ డితఁ డుండఁగ, నిచ్చిరతరహార మెవరి కిచ్చెద రధిపా! 88

సీ. ఏరమ్యమతిసత్క్రథారత్నహారముల్ ఘనమతుల్ కంఠభాగములఁ దాల్తు
రేమహామహుదృష్టి కీరేడులోకంబులసదుకుండలదొంతులై కనఁబడు
నేవీరవరుదేహ మావహించినదీప్తి మిహిరాదులకు మిఱుమిట్లు గొలుపు
నేకపీంద్రునియునికి మాకీర్తివల్లికాజాలకంబున కాలవాల మయ్యెఁ
తే. గంఠ చరమాంగ ఫాలభాగముల మనుజ
దనుజ వానరసేనలఁ దాల్చె నెవ్వఁ
డట్టివిశ్వాధికునకు మాయనుఁగుఁబట్టి
కాంజనేయున కొసఁగుఁడు హార మసిన. 89

మ. ప్రియురా లాడినమాటలంబలె నిజప్రేమైకపాత్రున్ మరు
త్ప్రియపుత్రున్ బహుకార్యనిర్వహణతాభీరుప్రభావప్రతా
పయశశ్చిత్రచరిత్రు దివ్యకరుణాపారీణదివ్యత్సుధా
శ్రయదృష్టిందిలకించి యిట్టు లనియెన్ బ్రావృట్పయోదార్భటిన్. 90
క. నీ వెప్పుడు మాతాపితృ,భావమునను మమ్ముఁ గొలిచి ప్రబలితి గానన్
భావిబ్రహ్మపదశ్రీఁ, బ్రోవంగల మహిమ మింకఁ బొందెదు తండ్రీ! 91
శా. బ్రహ్మజ్ఞాననిధానమానసమునన్ భావింపఁగా నవ్యయ
బ్రహ్మత్వం బనుభూతమైన దయినన్ బాహ్యంబునన్ నిశ్చల
బ్రహ్మత్వంబు వహించి భావిసమయప్రాప్తప్రభావోన్నతిన్
బ్రహ్మాండోద్ధరణప్రసక్తి మనుమా భాషాధృతిం బుత్రకా! 92
సీ. ఈరత్నహారంబు నారాయణుఁడు దొల్లి సృష్టికిఁ బ్రభునిగాఁ జేయునపుడు
బ్రహ్మ కొసంగె నాబ్రహ్మ యుగ్రతపంబునకు మెచ్చి యిక్ష్వాకునకు నొసంగె
నారాజయోధ్యఁ బట్టాభిషేకమువేళ ధరియించెఁ గానఁ దద్వంశభవులు
తరతరంబులనుండి తాల్తు రన్యు లనర్హు లిది కంఠమునఁ బూన నిదియుఁ గాక
తే. కామరూపాన్వితము సార్వభౌమచిహ్న,మీవు ధరియింపు నీ కర్హ మిది ధరింప
మత్కుమారుఁడ వగుట విమ్మహితహార,ధారణంబునఁ గననయ్యె వీరవర్య! 93
క. అని పల్కి రాముఁ డాశ్రిత,జనసురసైచికి ధరాత్మజకు సంతోషం
బినుమడిగాఁ దనహారము, హనుమమెడన్ వైచె దివిజు లలరులు గురియన్. 94
క. ఆహారము భావిజితను,రాహారము హనుమమేన నలరె భవిష్య
ద్వ్యాహారమోహనాంగ్యప,గూహనపులకాంతురములకొమరు దెలుపుచున్. 95
ఉ. ఆరఘురాముఁ డిట్లు జనకాత్మజతోఁ బరమాప్తసింహికా
వైరి బహూకరించి సురవర్యులు ధాతృపురోగముల్ దనున్

జేరి నుతింప వారినుతిఁ జేకొని వారలఁ బంపి పోరిలోఁ
దాఁటినయాత్మసేనల సుధామయవీక్షలఁ దెల్పి గ్రక్కునన్. 96

మ. సకలానీకముతో ససోదరముగా ఛాయాపహారాపరాం
గకసీమాగ్ర మలంకరించి సతితోఁ గైలాసముం జేరి చం
ద్రకళోత్తంసుని ప్రార్థనన్ నిలిచి తద్భక్తిప్రహృష్టాత్ముఁడై
సకలవ్యాప్తి రహించురూపు గనిపించన్ విస్మయస్వాంతుఁడై. 97

ద్విపదగర్భితసీసము.—
తారకబ్రహ్మమంత్రవిహార! సుగుణహార! కృపానిధీ! యని రాజధరుఁడు
వ్యష్టిసమష్టిజీవసమగ్రరూప! యష్టమదాపహ! యని శాంభవియును
ఋగ్యజుస్సామాదివర్ణిత! నిన్నుఁ గంటి భాగ్యము దగె నని పవనాత్మజుండు
కించుల మము విలోకించి రక్షించు మంచును నమ్రులై యలసోదరులును
తే. చక్కనసురవరోత్తము లాక్రమతిని, బెక్కువినుతులు సల్పిన సొక్కి వాయు
సూనుని మొగంబు చూచు చమానుషంబు, మాన కతఁడు వహింపంగఁ దోన కదలి.

క. అనుజులు మనుజులు దనుజులు, తను జయపెట్టంగ భానుతనుజాదికపుల్
మొనసి కొలువఁగను బహువిధ, జనపదములు వననదములు సతికిఁ దెలుపుచున్. 99

మ. చని కాంచెన్ రఘువంశచంద్రుఁ డెదుటన్ సాకేతమున్ వజ్రమో
హనవప్రానిలభుక్ప్రభూన్నతఫణోద్యచ్ఛృంగసంఘాతమున్
వనజాతప్రియరాహుమోహకలనావష్టంభసౌధాగ్రకే
తననీలాంశుపటీపరీతము సమస్తప్రాభవస్ఫీతమున్. 100

తే. కాంచి శుభలగ్నమునఁ బ్రవేశించి నగరి, వాకిట సుమిత్రసోదరానీకముగను
జానకియుఁ దాను బవమానసూను డిగ్గి, విడుదులను దండనాథుల విడియఁ బంచి.

తే. హనుమ కైదండ గొని రాముఁ డవనికన్య, యెడమకడ రాసహోదరు లెనసి కొలువఁ
గతిపయజనంబుతో నిజాగమనము విని, సంతసముఁ జెందుతల్లులచెంత కరిగి. 102

ఉ. మ్రొక్కిన నక్కునం బొదివి మూర్ధము మూర్కొని హర్షబాష్పముల్
మిక్కిలిగాఁ గుమారకులమేనుల ముంపుచు వారు రామ! నీ
వెక్కరణిన్ శతాననుఁ జయించితి వన్నఁ ద్రిలోకకంటకుం
డక్కితిసాత్ముఁ డంచుఁ బవనాత్మజుఁ జూపి రఘూద్వహుం డనున్. 103

సీ. మట్టుమీఱినమహామహిమ మైఁ జదలెల్లఁ గప్పినలోకవిఖ్యాతుఁ డితఁడె
లెక్క కెక్కువ యైనపెక్కుసేనల మేన సంభరించినమహాసత్త్వుఁ డితఁడె

నిమిషములో సముద్రము లెల్లఁ గ్రమియించుసరిలేనిఘనవేగశాలి యితఁడె
శాకాంతరీపభూస్థలినుండి లంకకు వాల మర్చినజగద్వంద్యుఁ డితఁడె
ఆ. యప్రమేయధృతి శతాస్యకోటులఁ గాల, మెట్టినట్టి గట్టిదిట్ట యితఁడె
వేయిమాట లేల? వినుఁడు పోరున మాకు, విజయ మిచ్చినట్టివీరుఁ డితఁడె. 104
తే. తల్లులార! పురంధ్రీమతల్లులార!, యితనిసాహాయ్యమున నయ్యె నింతకార్య
మనినఁ గౌసల్య మొదలైనయతివ లతని, నానతశిరస్కుఁ గని కొనియాడిరపుడు.
క. అత్తలకు మ్రొక్కి జానకి, యుత్తమసతివని యథోచితోక్తులఁ బొగడన్
జిత్తమున నలరె రఘువరుఁ, డత్తఱిఁ జనె నగరి కనిలజాదులతోడన్. 106
తే. అరిగి యభ్యంతరగృహంబునం దొకయెడ, నిష్టగోష్ఠి వసించి యొకింతసేపు
నను విదేహనృపాలకన్యాలలామ, చెలియ జలకంబులాడ విచ్చేయుఁ డనిన. 107
తే. అడవిదిరుగుడువడుగురా జడుగుఁ బాయ, కరుగుదేరంగఁ జని రాముఁ డలరుతావి
గులుకుపన్నీట జలకమై కెలుఁగుమడుఁగు, లమరఁ గరియించి మాధ్యాహ్నికము లొనర్చి.
మ. తనచెంతన్ గృతకృత్యుఁ డైనహనుమం దర్శించి రావోయి పా
వని! యంచుం గర మూఁది తోడుకొని దివ్యద్యూభసురామ్నాయమం
త్రనినాదాన్విత మార్యసోదరహితా స్తభ్రాజితం బైనభో
జనశాలాంతరసీమ సొచ్చి రఘువంశస్వామి యప్పట్టునన్. 109
ఉ. ఉత్తమరత్నపీఠమున నుండి కుఱంగటఁ దళుక్కుగిన్నియల్
పుత్తడిమేలిపళ్లెరము ముందర నుంచిన నందుఁ జేరి రా
కత్తరి నోసరించుమరుదాత్మజహస్తముఁ బట్టి పట్టి! నా
పొత్తున నారగింతు వెటు పోవక రమ్మని పల్కి మక్కువన్. 110
చ. కుడియెడఁ గూరుచుండ నిడి కూరిమి నందఱఁ దాల్చి వచ్చుటన్
బడలెఁగదా! శరీర మనిపాణి స్పృశించుచు నొయ్యనొయ్యనం
గడిమి నుతించుచుం గరుణగన్పడ సారెకు మోము చూచుచున్
పడుగు ముదబ్ధిఁ దేల్చెఁ బతివత్సలతాగతి యేమి చెప్పుదున్. 111
చ. మొగి మొకయింత వంచి కయిమోడ్పునఁ గుండలకాంతి చెక్కులన్
ధగధగ లీన దేవునిపదద్వయి చూచుచు నేవికారమున్
దగులనిచిన్నిరూపున నతండు గనంబడె రాముచెంగటన్
ముగుదతనంబు సద్వినయమున్ భయమున్ బ్రియముం బెనంగొనన్. 112
సీ. అడుగుఁ గెందమ్మిచాయలు చందురాకట్టుజగతి ప్రాఁగెంపురాజగతి సేయఁ
బై తాణిసరిగంచుబలు మించుతెలినఖంబులకాంతులకు మేలుముసుఁగు వేయ

మొలనూలిచిఱుఘంటికలనాదు నవరత్నకరకంకణధ్వని గారవింప
నికరంపుకెంపుటందియలసందడి నొంది గిలుకుమట్టెలరవల్ గులకరింప
తే. నఖుతఁ దొడిగిన తెలిముత్తియంపుఁగూర్పుఁ, బనులజంటిఱవికమీఁదిపైఁటచెఱఁగు
వెనుకబిగియంగఁదిగిచి నీవికడఁ జెక్కి, బంతివడ్డింప జానకీకాంత వచ్చె. 113
తే. కొను చలియింపఁగా నెమ్మొగము సెమర్పఁ, జెదరి పాపటచేర్చుక్క చిందుద్రొక్కఁ
జెలు లొసఁగుహేమపాత్రలు చే ధరించి, రాముబంతిని వడ్డించె భూమికన్య. 114
మ. కలమాన్నంబులు పప్పు లప్పడములున్ గారెల్ వడల్ బూరెలున్
ఫలముల్ చక్కెర లుక్కెరల్ సిగరలుం బచ్చళ్లు సద్యోఘృతం
బులుఁ దేనెల్ పరమాన్నముల్ పలురసంబుల్ కూరలున్ మున్నుగాఁ
గలనానావిధభక్ష్యభోజ్యములు వేడ్కన్ సీత వడ్డించెన్. 115
మ. అనఘాచారులు బ్రాహ్మణుల్ మునుపుగా నాపోశనంబుల్ ధరిం
చిన సర్వత్రసుభోజ్యమస్తని రఘుశ్రేష్ఠుండు నాపోశనం
బును బ్రాణాహృతు లైన మారుతిమొగంబుం జూచి యాహారముం
గొను మాతండ్రి! క్షుధాగ్ని సెఱ నని వాక్రువ్వన్ భయం బొందుచున్. 116
క. ప్రాంజలి యై నృప! మీరలు, భుంజింపక మున్నుగాఁగ భుజియింపఁగ నా
ఋం జన దనవుడు రఘువరుఁ, డంజనిసుతు నాదరించి యాఁగా కనుచున్. 117
ఆ. మొదటఁ గొన్నికబళములు గొని యిఁక నైన, నారగింపు మనిన నాంజనేయుఁ
డధిప! మీర లుఱక యారగింపుచు నున్నఁ, గాని భుక్తిసేయఁ బూన ననిన. 118
క. ప్రతికబళమునకు శ్రీరఘుపతి, భుజియింపు మని పల్క భాగ్యంబిదిగో
కృతకబళుఁడ నయ్యెద నని, యతఁ డనఁ బరితుష్టి గాఁగ నశనం బైనన్. 119
క. భూజనపతి సంతుష్టిగ, భోజన మొనరించినంత ప్రొద్దును వినయ
వ్యాజమునఁ గడపి పిమ్మట, భోజనభాజనము వేగఁ బుచ్చుకొనుటయున్. 120
ఉ. పొత్తున నారగింపకయె భోజనభాజన మిట్టు లేల నీ
వెత్తుకపోయెదన్న జగదీశ్వర! దేవరభుక్తశేష మే
నిత్తఱి మత్కులప్రజల కెల్లను బెట్టి భుజించువాంఛమైఁ
బుత్తడిపళ్లెరంబు గొనిపోయెద నంచు నమస్కరించినన్. 121
తే. అలఁతినగవునఁ గడు మంచి దట్లుసేయు, మనిన నతఁ డేఁగఁ దమ్ముల నవనిసురులఁ
గాంచి కంటిరె హనుమంతుగాఢవినయ, సనయచాతుర్యములు నిదర్శనము గాఁగ.
సీ. భుక్తశేషము మనంబున నెంచి యధికారి నేనో కానో యని యడుగ వెఱచెఁ
బొత్తున నాతోడ భుజియింప రమ్మన్నఁ దగవు గా దనక యొద్దనె వసించె

నేఁ దుష్టి గనకము న్నెత్తుక సనరామిఁ దగుసేతి వహియించి తామసించెఁ
గపులలోఁ దానునొక్కఁడ స్వామిహితు లౌట నందఱ కిడుదునం చభిలషించె
తే. నిట్టినిరహంక్రియాస్ఫూర్తి యిట్టివినయ, మిట్టిభయభక్తు లెవ్వనికేనిఁ గలవె?
యనుచుఁ బొగడుచు నుత్తరాపోశనంబు, గొని కరంబులు వార్చెఁ బావనియు నంత.

తే. తళుకుబంగరుకుండలంబులు చలింప
హారములు జన్నిదంబులతో నసఁగి పెనఁగఁ
బాణియుగమునఁ బళ్లెంబుఁ బట్టి వడుగు
మొగము చెమరింపఁ బఱతెంచి యగిసె కెగసె. 124

చ. గునగున వచ్చి యట్లగిసెకొమ్మపయిన్ వసియించి చుట్టునుం
గని కపులార! దైవతశిఖామణి డించిన సుప్రసాద మేఁ
గొని చనుదెంచినాఁడ మిముఁ గూర్చి ప్రియం బగునేని మీరు దా
రన నిది స్వీకరించుటకు రాఁగదరో యిట కంచుఁ జాటినన్. 125

సీ. ప్రావృడ్బలాహకార్భటుల నాకర్ణించి దివి బలాకశ్రేణి గవియుకరణిఁ
బూర్ణచంద్రోదయంబు గనుంగొని చకోరనికరంబు నల్ దెసల్ నించినటులు
సరసవసంతావసరమున భసలముల్ కుసుమమంజరి మూఁగికొనువిధమునఁ
గపటనారాయణికరసుధాకలశంబు గని తారసిలుదివౌకసులవరుసఁ
బెఱవారిఁ జొరనీక పెఱదారి తమిమీఱి తేనెయీఁగలు బారుదీరుకరణి
తే. నఖిలవానరు లరుదెంచి యగిసెచుట్టు, నట్టు లెత్తుక మాకు మా కని యడుగుచు
నిడుదచేతులు చాఁపుచు నిక్కి నిక్కి, రంతఁ గావింప హనుమ తదంతరమున.

క. కపు లావరింప నొక్కొక్క, కపులాకము లెక్క నొక్కొకనికి నిడంగా
నపుడుం జాలమి నగి సా, కపరిమితంబుగను దుస్సి యఖిలజ్ఞుఁడు దయన్. 127

క. ఒడయనిమణిభాజనమునఁ, దుడిచి తుడిచి పైవ నొక్కఁడొకుకయుఁ బుడమిం
బడకుండఁ బట్టి లోఁగొని, యొడ లెత్తినఫలము నేఁటి కొదవె నని కపుల్. 128

చ. తళిగప్రసాద మందఱికి దక్కువ యెక్కువ లేక మార్చి మా
కలుషము లెల్ల మార్చి హితకార్య మొనర్చిననిన్ను దీనవ
త్సల! నుతియింప శక్తులమె? సర్వశరణ్యబుధాగ్రగణ్య యం
చెలమి దలిర్ప నెంచిరి కపీశ్వరు లందఱు వాయునందనున్. 129

క. మా కందఱకును బ్రాణము, లాకలన నొసంగి ప్రోచి తైహికసుఖమున్
లోకేశుశేష మొసఁగి ద,యాకలనం గలుగఁజేసి తాముష్మికమున్. 130

మ. భవపాశంబులు వాసెఁ జేశలదయాపాంగావలోకామృత
ప్లవకస్తాత్ముల మైత్రి మిందఱము శుంభద్భక్తిముక్తిప్రదా
నవిధానాత్మ కొలల్ దొలంగె నని యానందాశ్రువుల్ జాఱఁగాఁ
బ్లవగేంద్రుల్ నుతియించి రంచితహితాలాపావనిం బావనిన్. 131

ఉ. ద్వాదశినాఁడె మానివసుధారుహ మెక్కి ప్రసాద మియ్యఁగా
నాదటఁ జాలకున్న నగిసాకులొసంగుట నాఁటనుండియున్
గాదె జగత్ప్రసిద్ధిగ నగస్త్యలరుచ్ఛదపాళి ద్వాదశీ
ద్వాదశి మాన వార్యులు సదాగతిసూతి పరిగ్రహించుటన్. 132

ఉ. తారకమంత్రరాజము సదా పఠియించునగస్త్య పేరిటన్
మీఱిన దోట నయ్యెగిసె మేదినిఁ బూజ్యముగాఁ దలంచి నీ
తారమణాన్నభాజనము దాల్చి వసించుట గాక లేనిచో
వేఱొకచెట్టు లేదె? రఘువీరునిపళ్లెముఁ బూని నిల్వఁగన్. 133

సీ. రమణీయమణికుండలమరీచివల్లిక లంబరన్యగ్రోధ మావరింపఁ
దనుకాంతిహరిదంతదంతిదంతములకు నికరంపుబంగారునీరు వూయఁ
గటిఁ గట్టుకొనినబంగరుపట్టుపంచెపై ముప్పేట మిసిమిక్రొమ్ముంజి వెలయ
మాకు మా కనుచు నుద్రేకించుకపులందుఁ దనచూపు కరుణామృతంబు గురియ
తే. మునిమహీరుహశాఖాగ్రమున నొకింత, యొఱగి డాకేలఁ బళ్లెరం బూని రామ
చంద్రుని ప్రసాద మొసఁగుప్రసన్నమూర్తి, మారుతి ఘటించుఁగోరికల్ మాదృశులకు.

ఉ. అంబుజసంభవాదికసుధాశనదుర్లభరామభుక్తశే
షంబు లభింపఁజేసి కపిజాలికిఁ బుణ్యపదంబుఁ జూపి యు
ల్లం బలరించె వానరకులప్రభుఁ డాతఁడు తన్నుమాలియై
నం బరబంధురక్షణ మొనర్చుట పెద్దలశీలమే కదా. 135

క. మారుతిఁ బోలినవంశో, ద్ధారకుఁడు వసింపఁబట్టి దనరెఁ గపికులం
బేరీతి నైనసద్గుణ, పారంగతుఁ డున్నకులము ప్రబలకయున్నే. 136

క. ఏలికకుం బ్రియుఁడై కుల, పాలకులకుఁ బ్రియ మొనర్చి ప్రబలినహనుమ
ల్లీలలు విన్నకృతార్థుఁడు, శ్రీలం, బెనుపొందు నని వసిష్ఠుఁడు పల్కెన్. 137

క. విని గౌతమసూతి వసిష్ఠునికిం జేదోయి మొగిచి శుభమతి రఘురా
మన్నృపతిరాజ్యంబున దిన, దినముం బావని ఘటించు తెఱఁ గేది యనన్. 138

క. దినకరవంశపురోహితుఁ, డనియెన్ వినవయ్య మున్ను హనుమయ్య దినం
బును రామరాజ్యమున నడ, చినగలిపరిపాటిఁ దెలియఁ జెప్పెద నీకున్. 139

క. సామీరిరహితకార్యం, బే మున్నది? రామనృపతి కితనికి రామ
స్వామివినా పరకార్యం, బే మున్నది? యింత దెలుప నే శక్తుఁడనే? 140

మ. శతకంఠాసురునిం జయించి యిటులం జానకీసమేతుండుగాఁ
బతి సాకేతపురంబునం బ్రబలసంపత్కీర్తి వర్తించుచుం
గృతకృత్యుం డయి యొక్కనాఁడు కరుణాదృష్టిన్ నిజాంశీకపీ
పతులన్ మైత్రి విభీషణాదికుల సంభావించి తా నిట్లనున్. 141

మ. శ్రమముం జెందితి రన్నలార! బహుసంగ్రామంబులన్ మీసఖి
త్వమునం గార్యము లెల్లఁ జేసితి యథాస్థానంబులం బొందుఁ
డంచు మణిస్వర్ణవిభూషణాంబరము లచ్చో నిచ్చి వీడ్కొల్పినం
గములై వారలు నేఁగఁగా హనుమ యొక్కండుండెఁ దత్సన్నిధిన్. 142

క. మనుకులనృపమౌళి సహా,సనమజ్జనభోజనాదిశయనగమనుఁడై
హనుమం బాయఁడ హస్తము, లనితరసామ్రాజ్యపాలనాన్వితుఁ డయ్యెన్. 143

సీ. శ్యామసుతాచుంబనాసక్తవీచీరసాక్రాంతశోణాంతనేత్రములతోడ
సీతాదృఢాస్తనాశ్లిష్టకుంకుమపంకలక్షితవక్షస్స్థలంబుతోడ
జనకజానయనఖంజనరంజనాంజనాడంబరస్ఫుటలలాటంబుతోడ
స్వప్రియాధరపానసమయగల్లవ్యాప్తకరఁగసుక్తహరిద్రకాంతితోడఁ

తే. దావిపీడెంపునుఁగెంపుమోవితోడ
నుదయమునకంటె ముందుగా నిదుర లేచి
రాముఁ డలకేళికారామభూమి వెడలఁ
బాదుకలచప్పు డాలించి పావనియును. 144

మ. జననాథాగ్రణి కేళిమందిరముపజ్జం గెంపురాగోడవం
కనె పొంకంబగు కుందనంపుజిగిబల్కంబాగదారిన్ దన
ర్చినరేరాయలరాలతిన్నియపయిం జెల్వొందుటన్ లేచి గ్ర
క్కున సాష్టాంగ మొనర్చి నిల్చునతడుం గైదండ వాటింపఁగన్. 145

క. సరయూతరంగిణీపతి, సరణిం జని యచట స్నానసంధ్యాజపముల్
నెరవేర్చి భద్రకరిపైఁ, బరగుపతికి గొడుగుపట్టి పావని నడచున్. 146

క. వేదండము డిగినప్పుడు, కైదండ యొసంగు నోలగం బున్నయెడన్
పాదుకలచెంత దక్షిణ,పాదము కెంగేలఁ బూని భక్తివసించున్. 147

క. కొలువునఁ బ్రసంగవశమున, నిలరాయఁడు పలుకరించె నేనియుఁ దాఁ గన్
లలితయుక్తిచిత్రరచనా,కలనం దత్తత్ప్రసక్తిఁ గార్యము దెల్పున్. 148

తే. ధర్మతంత్రంబు సలుప మంత్రంబు దెలుప
నన్నిట సమర్థుఁ డయి స్వామియాత్మ దెలిసి
తదనురూపసుసేవావిధానరీతిఁ
బగటికొలువున వర్తించుఁ బవనసూతి. 149

తే. కొలువు చాలించి పీఠి డిగ్గుతఱి రాము
నకుఁ గడానిమెఱుంగుపాదుకలు దొడుగు
దక్షిణభుజంబుమీఁద హస్త మిడి నగరి
లోని కరిగెడుపతివెంటఁ దాను నరుగు. 150

మ. తనతో మజ్జనభోజనప్రముఖకృత్యంబుల్ నివర్తించి రా
మనరేంద్రాగ్రణి తన్నుఁ దోడుకొని ప్రేమం గేళికారామ మొం
దినచో జానకి వీడె మిచ్చు చన నెంతే తేటగా నానతి
చ్చినవేదాంతగతుల్ వినున్ శిరము కించిత్కంపనం బొందఁగన్. 151

క. మంతనమునఁ దా నడిగిన, దంతయు రఘునేత దెలుప నాలింపఁగఁ ద్ర
య్యంతపదార్థవ్యాఖ్యా,నాంతరమున రవియుఁ బశ్చిమాబ్ధి మునిఁగినన్. 152

క. సాయంసంధ్యాకృత్యము, లాయెడ రచియించి చెలువ మలవడఁ గొలువై
పాయనివైభవమున రఘు,నాయకుఁడు వసింపఁ బవననందనుఁ డంతన్. 153

సీ. తారచించినదాది శ్రీరామబిరుదైకగద్యముల్ వందిమాగధులు చదువఁ
దనశిక్ష చెంది గీతప్రబంధాదులు వీణెల వైణికుల్ వినికిసేయఁ
దనకు మున్ వినిపించఁబడిన కావ్యములందుఁ గలరసస్థితిమహాకవులు దెలుపఁ
దనసహాయతవహించినరామచరిత్రప్రసంగానుగతి సభాసదులు పొగడఁ

తే. గంబళాశ్వమతంగాదికథితనర్త,నాగమోక్తమతప్రౌఢి నధిగమించి
తా నొనర్చినభరతశాస్త్రక్రమమునఁ,జెలులు నటియింప హనుమఁడుగొలువుసేయు.

క. కూరిమిపుత్రులకును జోరఁ, గా రానితదీయకేళికాకనకగృహ
ద్వారప్రదేశమున నతుఁ, డై రేలు గ్రమించు వారియనుమతిపేర్మిన్. 155

చ. హరువుగ నొక్కరాగ మనుమా యనుమా యనుమాట వీనులం
బొరసిన స్వామి కింపయినపోలిక రాగము దా ననంగ రాల్
గరఁగి ఘుళంఘుళార్భటిఁ జెలంగిన నీదగురాగరక్తిమెఁ
గరఁగెడుసౌధలక్ష్మి యని కౌఁగిటఁ జేర్చు నృపాలుఁ డొక్కెడన్. 156

మ. సరిప్రొద్దప్పుడు నిద్ర లేచి రఘువంశస్వామి వైదేహి ని
ద్దుర నెందన్ శ్రమ మొందెఁ గూర్కె హనుమంతుం డిప్పు డప్పౌరవో

త్కరవార్తల్ వినివత్తు వేగ నని లోఁ గాంక్షించి తా నున్నక్రొ
వ్విరిపా నొప్పెయ్యన డిగ్గి గూఢకలనావేలా ప్రభావోన్నతిన్. 157

ఆ. సీలిదట్టి గట్టి కేలఁ బట్టెము వట్టి
పొసఁగ నసితపటము ముసుఁగు వైచి
తలుపు లొయ్యఁ దెఱచి తరలుచో మూయుచో
సద్దు సేయ కరుగుసన్న యెఱిఁగి. 158

ఉ. అంతిపురంబుఁ బాసి మనుజాధిపుఁ డావలఁ బోవఁ జూచి తా
నంతకుమున్న నిద్ర గనినట్లు సమస్త మెఱుంగుఁ గాన భూ
కాంతునిజాడ పట్టుకొని గాడ్పుకొమారుఁడుఁ బోవు వీటిలో
నింతట నంతటన్ నృపతిదృష్టికిఁ దోఁపక గూఢచాతురిన్. 159

క. ఒంటిఁ జనుపతికిఁ దో డని, వెంట నరుగఁ డధిపుఁ డెంతవీరుం డయినన్
ఒంటిఁ జన వెంట నంటుట, బంటుఱికపుఁబాటి గానఁ బవనజుఁ డరుగున్. 160

చ. పురిఁ బలువీథులం దిరిగి భూవరుఁ డింటికి మళ్లి వచ్చుచో
ప్పురసి సమీరణాత్మభవుఁ డంతకు మున్నర వచ్చి యేమి తా
నెఱుఁగనివానిచందమున నెప్పటితావునఁ బవ్వళించి ని
ద్దుర సనినట్టు లుండుఁ బతితోడన వచ్చి నిశాంత మొందఁగన్. 161

క. ఉదయమున మున్ను నొడివిన, చదురున వర్తించునీడచందమున నృపున్
వదలక యిది మరుదాత్మజు,సదమలదైనందినప్రచారం బనఘా! 162

క. జనకసుతాధిపదాసుని,దినచర్యలు విస్తరించి తెలిపెద మన్నన్
జను బహుకాలము లిటువలె, విను మాతఁడు పదునొకండువేలం డ్లలరెన్. 163

ఉ. ఆపవనాత్మజన్మునిమహత్త్వము వివ్వియె కావు రాఘవ
క్ష్మాపకులేశ్వరుండు హయసత్రసహస్రము లాచరింపఁగా
నాపనికై యొనర్చెను సహాయము లవ్విధ మెట్టు లన్న వా
చాపటిమన్ వచింతు నని సంయమి గౌతమసూతి కిట్లనున్. 164

క. రవికులచూడామణి జగ,దవనార్థము వాజిమేధయాగశతంబుల్
సవరింప నెంచి నేమము, సవరించి సమంచితోక్తి సామీరి కనున్. 165

క. భువనాధికగతిఁ గరమొ,ప్పవనాటతఁ గనియు శౌర్యబాహుళ్యము చూ
పవవాఁటికి నేఁటికి నలు,పవ నాసవనాశ్వరక్ష పవనాత్మభవా! 166

క. నీ కెదు రెవ్వరు నను మను, కాకుత్థ్సునియాజ్ఞ మస్తకస్థలి నిడి శో
కాకులు లై పగతురు చీఁ,కాకుపడన్ హయముపిఱుఁదఁ గపిపతి చనఁగన్. 167

మ. నిమిషోత్తీర్ణచతుస్సముద్రుఁడు సమున్నిద్రాంఘ్రిసంఘట్టన
స్తిమితానేకశతాననుండు హనుమద్దేవుండు రామాధ్వరా
శ్వము వెంటం బఱతెంచె శూరు లిలలో వర్తించినన్ బట్టుఁడన్
క్రమ మష్టాపదపట్టలేఖఁ గనియుం గర్వించి దేశాధిపుల్. 168

క. తమరు మహత్తమరుచిచేఁ, త మరుద్గతిచేత నమరుదాశరథిహయో
త్తమరుచిరాశ్వము గొన ధూ, తమరుత్పరిపంథి యగుసదాగతిసుతుఁడున్. 169

క. రోధించుం బిరిఁ దగ దని, బోధించున్ వినక తన్నుఁ బోదివిరయేనిన్
గ్రోధించున్ బలయుతముగ, వేధించున్ విపులనృపులవిపులభుజాప్తిన్. 170

క. దశదిశల నొరయునార్భటి, నశనిసదృశముష్టినిహతి నధిపులు మూర్ఛా
పశు లై కృశు లై పొలిసిరి, మశకీకృతరాక్షసునకు మానుసు లెదురే? 171

మ. అవనీజాధిపసప్తతంతుహయరక్షాసక్తిమై వాయుజుం
డవనీనాథులతోడఁ బోరుచుఁ దదీయారీణబాణాసతం
తువులం ద్రెంచుటె కాని తత్ప్రియపథూస్తోమస్ఫురత్కంఠతం
తువులం ద్రెంపఁడు భీతు లైనృపులె మున్నట్టం దనుం గొల్చుటన్. 172

చ. ఎదను సపత్ను లన్నను సహింపనిగంధవహాత్మజుండు త
న్నెదిరినరాజకోటి నలయించి పరాజయ మొందఁజేయఁ ద
న్మదవతుఁ ప్పలో జయరమన్ వహియింప సపత్ని యంచు నీ
ర్ష్యదొరసి వారున చేరినఁ బరాఙ్ముఖలీల వహింతు రంచునో. 173

మ. హనుమంతుం డట నశ్వపాలనరతుం డయ్యెన్ రె! యన్మేటి మా
ర్గాన మే మెంతటివార మంచు హరియుం గ్రోశద్వయిన్ రా భయం
బున దండంబులు పెట్టిపోదు రవనీభుక్కుంజరుల్ కొంద ఱా
యనలా వెంచక పట్టి యిత్తు రనిచాయన్ గొంచఉద్భ్రాంతు లై 174

క. తండము లై హయములు పే, దండంబులుఁ గొలువ హనుమఁ దార్కొని తమదో
ర్దండంబులగం డడఁగిన, దండంబులు పెట్టుదురు వెతం గొంద ఱనిన్. 175

మ. క్షితి యొక్కొక్కెడ నూతనక్షతజకాశ్మీరార్ద్ర యై మూర్ఛిత
క్షితిపాస్యాంబుజమాలికాకలిత యై కేతుచ్ఛటాచ్ఛాంబరా
వృత యై స్వర్ణకిరీటకాంతిమయహారిద్రాంగి యై మౌక్తిక
ద్యుతిరేఖాస్మిత యై చెలంగెఁ గపిబాహుశ్రీసఖిత్వంబునన్. 176

సీ. ప్రాగ్దేశభూపాలపాలికాబాలికా కేళికావనవాటిఁ గేలి సలిపి
దక్షిణక్షోణిభృద్ద్వారకవాటస్థలీగరుడోపలచ్ఛాయఁ గసిమసంగి

పశ్చిమాశాధీశభర్మసోపాననిర్నిద్రదీర్ఘికలలో నీరు ద్రావి
యుత్తరోర్వీశవరోత్తమప్రాసాదనవనీయవీథుల నటనచూపి
తే. యితరవిషయాధినాయకహృదయసరసి
జాతములతోఁ దగఁ జయాభ్యంతధాత్రి
ఖురపుటాహతిఁ బెకలించికొనుచుఁ దిరిగె
హయము హనుమత్సహాయత నభయ మగుచు. 177

క. ధర యంతయుఁ ద్రిమ్మరి హరి, హరి గొనిరా మఘ మొనర్చె నధిపతి యిటులే
విరచించెఁ బెక్కుక్రతువులు, తరణికులుం డసలజాని ప్రతాపమువలనన్. 178

ఉ. అక్కపిచంద్రుఁ డిట్లు నిమిషార్ధముఁ బాయక సేవ సేయఁగా
నొక్కదినంబునం దినకులోద్వహుఁ డాత్మనిభక్తియుక్తికిన్
మిక్కిలి మెచ్చి పల్కె నవనీయశాకర! సత్ప్రవృత్తికిం
జొక్కితి నీకు దక్కితిఁ ద్రిశుద్ధికి మాటలు వేయు నేటికిన్. 179

చ. ఒకగుణరీతి నైన వినయోన్నతినైన విరక్తినైన శౌ
ర్యకలననైన నామదికి రాగ మొనర్పఁగనేర రన్యులీ
వొకటనె కాదనేకగుణయోగసమగ్రత మెచ్చఁజేసినా
విఁక ముదమందినాఁడ నన నేటికి నీమది నేన యుండఁగన్. 180

ఉ. నాదయ నామనూత్తమము నాదగుభక్తియు నీస్వరూప మై
మేదిని నిల్చి లోకులకు మేలొనరింపఁ దలంచి సూర్యచం
ద్రాదులు నాయశంబు చతురాగమముల్ గలయంతకాల మ
త్యాదరలీల వర్తిలఁ జిరాయువు గల్గ వరం బొసంగితిన్. 181

చ. వనచరలీలఁ గింపురుషవర్షములోపల గంధమాదనం
బనునొకశైల మున్నది తదగ్రమునన్ రహి మించుమంచికాం
చనకదళీవనం బతివిశాలతలంబగుచు గామరూపకం
బును నయి యందుఁ గల్పతరుమూలమునన్ వసియింపు మింపునన్. 182

క. కింపురుషవర్షవాసులు, సంపద్విజ్ఞానమోక్షసౌఖ్యార్థము పూ
జింపం గలారు వారల, కింపైనవరంబు లొసఁగు మీ వధిపతివై. 183

క. ప్రతియుగవేళల మావలెఁ, బ్రతిమారూపములఁ బూజ వడసి జనుల కీ
ప్సితదాయి వయ్యెద వీనుడి, కతగా దని పలికి స్వామి కౌఁగిటఁజేర్పన్. 184

శా. సాష్టాంగం బొనరించి వాయుసుతుఁ డయ్యా! తావకాంఘ్రిద్వయీ
ద్రష్టృత్వం బెడఁబాసి యొందుకడఁ జేర న్నేర నస్మన్మనో

దృష్టిస్సీరు వసింప నాత్మదృఢభక్తిం జెంద నాలింపఁగా
నిష్టంబై నభవత్కథల్ వినఁగ నూహింతుం బ్రసాదింపవే. 185

క. మనమునఁ దలఁచుచుఁ బలుకుల, నిను స్మరియించుచును జెవుల నీదివ్యకథల్
వినుచున్నఁ గాక యూరక, మనవచ్చునె! యనిన నృపతి మారుతి కనియెన్.

శా. నీవాసించినపోల్కి నీమనములో నేఁ దోఁచెదన్ దైలథా
రావిచ్ఛిన్నసిరూఢి సీతలఁపు నాయం దుండు నీచెంత నా
నావిద్యాధరముఖ్యు లచ్చరలు వీణామౌనియుం దుంబురుం
డేవేళన్ వినిపింతు రాత్మకథ లీ వింపొందుమీ పొందుగన్. 187

మ. హనుమద్వానరవీర! యీకదళికోద్యానంబు వానాజను
ర్జనితానేకవివేకపాకసుకృతాచారంబులన్ మీరుస
జ్జనరింఛోళికిఁ గాక యన్యులకు నశ్రాంతంబు గన్పింపఁబో
దనఁగా నెంతటివారు శక్తులు ప్రవగీయాకార మీక్షింపఁగన్. 188

శా. ఈదేవ్వారును లేకయుండు మిఁక నీ వేజాడఁ గీర్తింతు వా
జాడన్ నే వసియింతు నన్ను నుడికిన్ సందేహ మేలా కపి
క్రీడాఢ్యాకమనస్త్రిసనేత్ర! యని సూక్తిం దెల్పి రా జప్పుడున్
వైడూర్యోజ్జ్వలహార మిచ్చి పనిచెన్ వాత్సల్యకల్యాత్ముఁడై. 189

ఉత్సాహ.—
గాంధవాహి రాముఁ డిట్లు గారవించి పంచినన్
గంధమాదనంబుఁ జేరెఁ గాన నీవిధంబు దో
షాంధనాగ్నికీల యం చహీనవాక్ప్రధాసుధా
సింధుబంధురార్భటిన్ వసిష్ఠమౌని క్రమ్మఱన్. 190

క. ఏతాదృక్చాతుర్యవి,నీతివివేకాతిగుప్తనియమైకగతుల్
వాతాత్మజునకె కాక కీ, క్ష్మాతలమున నేరి కైనఁ గలదె? యతీంద్రా! 191

క. తర మగునె? నాకు హనుమ,చ్చరితము నుతియింప రామచంద్రుఁడు మొదల
చ్చెరు వతనిచరిత మని మంత్రరహస్యము లదుగుఘటజునకు వివరించెన్. 192

క. ధీవర్య! యింక నొక్కపు,రావృత్తము కలదు వనచరప్రభుమహిమ
శ్రీ వెలయించెడునది విను,మా వివరించెదను నిరుపమానమృదూక్తిన్. 193

ఉ. ఉర్వి వడంకు నెవ్వనితనూద్ధతి కెవ్వఁడు కేలు సాఁచి సౌ
పర్వసరిత్సరోజములఁ బట్టి నఖంబుల గిల్లు నట్టిదో

ర్గర్వధురంధరుండు ఘటకర్ణుఁడు మున్ను సుతాభిలాషి యై
శర్వు గుఱించి మందిమతి శాంతి వహించి తపం బొనర్పఁగన్. 194

చ. మిసమిస లీనుమంచు తెలిమేనిపసల్ దెస లెల్లఁ దెల్లఁగా
బసవని నెక్కి తత్ప్రసవబాణనిరోధి ప్రసన్నుఁ డై వరం
బొసఁగెద వేఁడు మన్నఁ దనయోనయకాంక్ష వదింప నుగ్ర కా
ర్యసహితు లిర్వు రాత్మభవు లయ్యెద రంచు నదృశ్య మాటయున్. 195

చ. అభవువరంబునం గనె దశాననుతమ్ముఁ డదభ్రఘోషసం
క్షుభితదిగంతకుంభుల నకుంభనికుంభుల వారు తండ్రికం
టె భయదమూర్తు లై కడుఁ గడిందిమగంటిమి వృద్ధిఁ బొంది
రెల్లభువనజంతుకోటికిఁ దలంకును దోడన వృద్ధిఁ బొందఁగన్. 196

శా. ఆపుత్రుల్ వసియింపఁగాఁ దగినచో టర్థించి వార్థిం జయ
ద్వీపం బన్ పురి గట్టి యుగ్రసుతు నవ్వీటన్ బ్రభుం జేసి మా
యోపాయజ్ఞునిఁ గుంభుఁ జెంత నిడి సర్వోత్కృష్టబాహాబల
వ్యాపారంబునఁ గుంభకర్ణదివిజేంద్రారాతి వర్తిల్లఁగాన్. 197

క. ఇరువురు నురువున నొకనాఁ, డిరవు వెడలి కడలికడ రహిం గనువనిలోఁ
దిరుగుచు గురుసుత దొరసిన, మరులున దిట్టువడి బెట్టు మదకరు లగుచున్. 198

మ. తమయిచ్చం జరియింపఁగాఁ దొడఁగి రంతన్ రామభూమీశ్వరో
త్తముఁ డాకాలమునందె రావణు సపుత్రభ్రాతృపౌత్రాప్తమి
త్రముగాఁ ద్రుంచి విభీషణుం బ్రభుఁ జెందం జేసి వేంచేయ దై
త్యమదేభంబులు నప్పులస్త్యుపయఁ బూర్వాకారసంపన్ను లై. 199

మ. ఎదురుం దమ్ము నెఱుఁగ కెల్లసురలన్ హింసింపఁగా వారితో
నెదు రై సంగర మాచరింప వసగా కింద్రాదు లీదుష్టు లె
ట్టుదయం బందిరొ మున్నె పక్షిముఖముఖ్యుల్ మ్రగ్గి రం చాత్మలో
బెదరంగా నొకనాఁడు నారదుఁడు తత్ప్రీత్యర్థ మై వేడుకన్. 200

తే. అల నకుంభనికుంభులవిలయమునను, నరిగి వారచ్చునర్చల కలరి కుశల
మడిగి యొక్కింతప్రొద్దు లోకాభిరాము,ములు వచించి ప్రసంగంబు మొనయఁదిగిచి.

శా. రక్షోనాయకులార! మీరలు కటాకం బెత్తినంతన్ సహ
స్రాక్షశ్రీ పరు వెత్తు మీచటులగర్జాప్రోద్ధతిన్ దైవవ
ద్మాక్షీవీక్షలబాష్పముల్ గురియు బాహాశక్తి నాహా హిర
ణ్యాక్షాదిత్రిదశారులం గనమె? మీయట్లొప్పు రే? వారలున్. 202

మ. పరమాశ్చర్య మొకండు వింటిరె? శచీప్రాణేశ్వరుం డుగ్రసం
గరరంగంబుల మి మ్మెఱింగియునికిం గాయంబు భీతిజ్వర
స్ఫురణాక్రాంతముగాఁ బులోమకన్య బలితంపుం గాఁక యేలయ్యె? నా
సరగన్ నీవరుదేరమిం బొడముకంపాతాస్త్రతాపం బనన్. 203

శా. మి మ్మేవేళఁ దలంచుటన్ నిదుర లేమిన్ గుంది యస్వప్ననా
మమ్ముల్ గన్నసుధాశనాగ్రణులు భామాగాఢసంశ్లేషసౌ
ఖ్యమ్ముల్ చెందియు భీతి మేనులు వడంకన్ జెమ్మటల్ గ్రమ్మఁగా
నమ్మే కొమ్మలు వేడ మోహాగ్రణ మంద్రామాటలో మాటుచున్. 204

శా. మీసంగ్రామజయానకాస్ఫుటుల భూమిస్వర్గపాతాళముల్
గ్లాసిం జెందె యశఃప్రతాపముల మీలా గెవ్వరున్నా రనన్
మీసంబుల్ పడి గొల్పుచున్ నగుచు నేమీ మమ్ముఁ గయ్యంబులో
నోస్వామీ! యెదిరింపఁగాఁ గలుగఁడో కొ? యొక్కఁడున్ నావుడున్. 205

ఉ. రావణకుంభకర్ణుల మరంబునఁ ద్రుంచినరామునాజ్ఞ లం
కావిభుఁ డావిభీషణుఁడె కాని తదన్యుఁడు మిమ్ము మార్కొనన్
లావరి లేఁడు నావుడుఁ గలంగి పితృప్రహస్తాదిమృత్యుధావిరో
ధావిలచిత్తులై పగచి యప్పినతండ్రిఁ దలంచి క్రూరతన్. 206

శా. శుండాఘాతప్రతతిఁ బట్టుపుంపురులచే శుండాలకాండంబు లు
ద్దండాశ్వాంఘ్రిఖురాహతక్షితిరజోధ్వాంతం బశంపన్ దినేం
ద్రుం డాఖండలవైరిఖడ్గచికతసూర్తి నిష్కాంతిగా
దండెత్తెన్ దశకంధరానుజగృహవ్వం బొంగెన్ లంకపై. 207

ఉ. ఇట్టుల యెత్తివచ్చి పురి కించుకదవ్వుల సేన డించి తోఁ
బుట్టువ వయ్యు నగ్రజులఁ బోర వధింపఁగఁ జేసి పట్టముం
గట్టకయున్నవాఁ డిటు గష్టమతీ! నరుఁ గొల్చి యన్నదుల్
బెట్టుగ దిట్టి ర మ్మని విభీషణుచెంతకు దూత నంపినన్. 208

ఉ. వాఁడు విభీషణుం గదియ వచ్చి సకుంభసురారి యాడుమ
న్నాఁడని కొన్నిమాట లనినన్ విని యాతఁడు నిష్ఠురోక్తులన్
వేఁడిమి మాపినన్ మఱచి వేగమె చెప్పిన నెట్లు నిల్చునో
నేఁ డని లాకఁ జుట్టుకొని నెట్టగ లగ్గలు పట్టసాగినన్. 209

క. అప్పటి కొకగతి రిపుచేఁ, దప్పి సనఁగనీక శరగదాకుంతములన్
గుప్పి విభీషణుసేనలు, కుప్పలుగాఁ బరులఁ బోరఁ గూలుచువేళన్. 210

ఉ. రామునివంశకర్తనయి రాముఁడు నిల్పినయానిశాచర
గ్రామణి వీడు శత్రువులు గాడ్పఱపం దడ విందు నిల్చుటల్
ప్రేమము పెంపు గా దనెడురీతి దివాకరుఁ డస్తమింప సం
గ్రామము మాని యప్పటికిఁ గంటకులున్ శిబిరంబు చేరినన్. 211

శా. తద్వేళోత్థతమిస్రముం దొరసి చింతాధ్వాంత మంతంతకున్
హృద్వ్యథం గలయన్ విభీషణుఁడు వీ రెవ్వారిచే బాహుసంప
ద్వైకల్యముఁ జెంద రాజి నిఁక రామస్వామియే దిక్కటం
చుద్వేగంబున నేఁగె వాయుజున కన్యోపాధి సూచింపఁగన్. 212

చ. చని కౌబేరదిశాంతరంబున దశాస్యభ్రాత శ్రీగంధమా
దన మన్ పర్వతరాజముం గని తదూర్ధ్వస్థానలోకైకమో
హనరంభావనమధ్యవీథి శశికాంతాశ్మస్ఫురద్వేది దిం
చనినిష్ఠన్ వసియించియున్న హనుమచ్ఛాఖామృగగ్రామణిన్. 213

క. సందర్శించి నిటాలము,నం దంజలి సేర్చి ప్రోవవయ్యా! కరుణా
కందళితహృదయ యని పలు,కం దనకను దెఱచి చూచి కరువలిసుతుఁడున్. 214

క. రావోయి విభీషణ! నేఁ, డీవనమున కరుగుదేర నేమి నిమిత్తం
బావహిలెఁ? దెలుపు మనవుడుఁ, బావనికి విభీషణుండు పలికెం దెలియన్. 215

ఉ. నీకరుణాకటాక్షమున నేకద నేను నిశాచరోత్తమ
శ్రీకొడయుండ నైతి రఘుశేఖరకింకర! యిన్ని నాళ్లు నే
నేకమతిన్ సుఖోన్నతి వహించితి నిప్పుడు దాయ లిర్వుర
స్తోకభుజుల్ మదీయపురిఁ జుట్టుక వర్తిలఁ దెల్ప వచ్చితిన్. 216

శా. వారెవ్వారని యంటివేని భువనవ్రాతాధికప్రాభవ
స్ఫారాహంకరణైకశీలురు మహాశౌర్యుల్ మదీయాగ్రజుం
డై రాణించినకుంభకర్ణసుతులయ్యా! దుర్జయుల్ నిల్వఁగా
లే రావీరులఁ బోర మార్కొని ధృతిన్ లేఖర్షభేశాదులున్. 217

శా. ఆదిన్ నన్ గపటాత్ముఁ డంచు రఘువంశాధీశుతో నర్కపు
త్రాదుల్ తెల్పినఁ గాదు సాధు వని దైన్యంబాప్చి నీవేకద
య్యా! దిక్కైతివి? నాఁడు నేఁ డరుల మాయం జేసి రక్షింపఁగా
నీదే భారము వాయుపుత్ర! యని విన్వింపం గపిస్వామియున్. 218

శా. నీకేలా పరితాప మాశ్రితజనానీకామరానోకహం
బా కాకుత్స్థకులాగ్రగణ్యుఁ డజితుం డై క్షోణి రక్షింపఁగా
నాకష్టుల్ నిల నేర్తురే? రణములో వ్యర్థోక్తు లిం కేల ర
మ్మా కార్యం బెఱిఁగింత మా నృపున కం చొంతే జవం బొప్పఁగన్. 219

శా. సాకేతంబున కేఁగి రాముఁ గని సాష్టాంగంబు సేవించి సీ
తాకాంతుం డిది యేమి? వాయుసుత! యీ దైత్యేంద్రుఁడున్ నీవు నేఁ
డే కార్యంబున కీనిశాసమయమం దేతెంచినా రింతయున్
నాకుం దెల్పుఁడు నాఁ గపీంద్రుఁడు వచోనైపుణ్య మేపొందఁగన్. 220

మ. విను సాధుప్రియ! కుంభకర్ణసుతు లుద్వేలప్రతాపుల్ సకుం
భనికుంభాఖ్యులు తండ్రికంటె నధికుల్ పాకారిముఖ్యామరే
శనికాయంబుల గెల్చి తండ్రుల ననిం జంపించినాఁ డంచు నీ
యనపై మార్పడి లంకపై విడిసినా రయ్యా! సమీకస్పృహన్. 221

శా. ఆబాధం బడలేక మీ కెఱుకసేయన్ వచ్చినాఁ డియ్యెడన్
మీ బం టన్న రఘూద్వహుండు హనుమన్ వీక్షించి యిన్నాళ్లు న
ద్దూబల్ గన్పడ కేడ నుండి? రన నద్దుర్మార్గు లిన్నాళ్లు తే
జోబాహుళ్యము మానియున్కి వినుఁ డంచున్ వాయుజుం డిట్లనున్. 222

మ. త్రిజగద్ద్రోహి దశాస్యసోదరుఁడు మధ్యేవార్ధి పుత్రార్థ మై
విజయద్వీపము పేరి ప్రోలొకటి గావింపం దదావాసమం
దజహత్ప్రీతి వసించి యొక్కదినమం దాఁడాడఁ గ్రీడించుబు
ద్ధి జనింపం బురి వాసి వార్ధిదరి నేతేరన్ నిజాగ్రస్థలిన్. 223

శా. చూచె న్దానవనందనద్వితయ మచ్చోఁ గేసరాశోక పూ
గీ చాంపేయ కురంటకామలక కంకేళీ వటాశ్వత్థ రం
భా చూతాదులఁ బ్రోది గాంచువనసీమం గ్రీడ గావించుశు
క్రాచార్యాత్మజ దేవయాన నవఫుల్లాంభోజపత్రేక్షణన్. 224

శా. ఆలోకించి ప్రసూనబాణవిశిఖవ్యాధూతచేతస్కు లై
యాలోలేక్షణఁ జేరి యోపడుచ! నీయందంబు డెందంబులన్
మే లన్వారిధి ముంచె నీకుఁ బ్రతియా మిథ్యావలగ్నన్ నిజం
త్రైలోకంబునఁ గాన మేలు దగ మాయిద్దఱిం దొక్కనిన్. 225

క. నీచన్నులు నీకన్నులు, నీచొక్కపుఁదొడలు నడలు నీచెలువంబున్
జూచినఁ దమి నిలుపఁగ లే, మోచెలి! దయఁ జూడు మనిన యుగ్మలి కినుకన్

శా. ఓరీ రాక్షసులార! శుక్రసుత యం చూహింపకే సోదరిం
గోరంగాఁ దగునే? మదాంధు లయి యీఘోరంపుఁబాపంబునన్
మీ రిర్వుర్ మదవారణంబు లయి భూమిం ద్రిమ్మరుం డం చనన్
వారల్ మ్రొక్కి భయార్తిఁ దిట్టుకడ యెన్నండంచుఁ బ్రార్థించినన్. 227

శా. ఓశక్రాహితులార! మీఁదటఁ బులస్త్యుం డన్ మునిశ్రేష్ఠు చే
మీశాపంబులు వాయుఁ బొం డనినఁ గుంభిత్వంబుఁ బ్రాపించి నా
నాశైలాటవులందుఁ ద్రిమ్మరుచు నానాఁ డాజికిన్ రాక నేఁ
డాశాపంబు దలంగఁ దండ్రిపగ వాయన్ వచ్చినా రం చనన్. 228

మ. విని సీతావిభుఁ డవ్విభీషణునితో వీ రేమి యోయీ శతా
స్యునికంటెన్ బలవంతులే యతఁడు వాయుప్రోద్భవోత్సాహశ
క్తి నిలం గూలఁడె? యెంత కార్య మిది యీధీరుండు సాహాయ్యమై
చనుదేరం జను మెల్లి వత్తు మని పంచెన్ మంచిదం చేఁగినన్. 229

మ. మనువంశాగ్రణి యాంజనేయ! యిటు రమ్మా యీనిమేషంబునన్
బని దీర్పన్ ఘనుఁ డెవ్వఁ డీవెకద! పొమ్మా పూర్వశైలాగ్రసీ
మ నినుం డానకమున్న సేనలను దెమ్మా యన్న [illegible]యావిభే
దమఁ డాలీలనె భానుజాదికపిసంతానంబుఁ దోతెచ్చినన్. 230

శా. ఆమోదించి రఘూద్వహుం డఖిలదేశాధీశులున్ వానర
స్తోమంబుం దనుఁ గాంచి వారతులతేజోధుర్యులై వెంట రా
సౌమిత్రిం బురి నుంచి యాభరతుఁడున్ శత్రుఘ్నుఁడున్ గొల్వ లం
కామార్గంబున నేఁగి వారినిధివంకం బాళెముం డించిరన్. 231

శా. ఆవృత్తాంతము వేగువా రెఱుకసేయన్ గుంభకర్ణాత్మజుల్
లావుం జేవయుఁ గల్గువీరుల రణోల్లాసాప్తిమైఁ బంప వా
తావాయుప్రియనందనాదికపిబాహాశక్తి వైవస్వతున్
సేవింపం జనఁ గోపగించి తమ రే సేనాసమేతంబుగాన్. 232

మ. అని సేయం జనుదేర వానరనరేంద్రానీకముల్ వారి ఢీ
కొని పోరాడఁగ మృత్యుదేవి కిరవై ఘోరాజి మీరన్ బడుం

భనికుంభుల్ రఘువీరు డాయఁ గని తద్భ్రాతల్ రణోద్వృత్తి చూ
పినఁ గోపించి సకుంభదానవుఁడు గప్పెన్ వారి బాణావళిన్. 233

శా. ఆబాణంబులు రాఘవానుజులు బాహాహంకృతిం ద్రుంచినన్
శాబాసిందున డెంద మెంతయును మెచ్చన్ దోర్బలస్ఫూర్తి న
న్నే బంటుం గెరలింపఁగా వెఱచుమీ రేపాటివా రీజయ
శ్రీబాలామణిపట్లఁ గ్లీబత విసర్జింపంగ నేఁ డంచనన్. 234

క. శత్రునిఁ గని నగుచు భరత,శత్రుఘ్నులు చిఱుతపిడుగు చాలదె? యోరీ!
గోత్రము దెమల్ప నిలు నీ, గోత్రముతో నిన్ను నేలఁ గూలుతు మన్నన్. 235

ఉ. దానవుఁ డాగ్రహించి తమతండ్రికి మున్ జముఁ డియ్య నయ్యెడం
దానది ఫ్రాని యున్కి యమదండము గైకొని బెట్టు గొట్ట ఝుం
ఝూనిలశక్తిఁ గూలెడుమహాధరణీజములో యనంగ రా
మానుజు లుర్విపైఁ బడిరి యామరశోకదృగంబుధారతోన్. 236

ఉ. తమ్ములపాటు చూచి వసుధాపతి నెమ్మది రోషశోకముల్
గ్రమ్మ నిశాటనందనులఁ గట్టెదురం గని తిట్టి వాయుబా
ణమ్మున వారిధిన్ బడి సనన్ వడి నేసి సహోదరద్వయిన్
గ్రమ్మఱఁ జేరి ప్రాకృతునికై వడిఁ బైఁబడి దైన్య మందఁగన్. 237

శా. ఆసంతాపము చూచి మంత్రు లిటు లేలా? నీకు శోకింప స్వా
మీ! సామీరి సమస్తకార్యఘటనామేయప్రభావాఢ్యుఁ డై
నీసాన్నిధ్యమునందె గల్గి మును సౌమిత్రిం బ్రబోధింపఁడే
దా సంజీవని దెచ్చి పంపుఁ డిపుడుం దాదృక్క్రియావ్యాప్తికిన్. 238

శా. అన్నన్ ఖిన్నత మాని రాఘవుఁడు రావన్నా మరుత్పుత్ర! యీ
వన్నా! తమ్ముల ప్రాణముల్ సరగ లేవన్నా మహాఖ్యాతిఁ బో
వన్నా యాపద కైనచుట్టమవు నీవన్నా విమర్శింపలే
వన్నా నీకు నసాధ్యముల్ వినుతిగో వన్నా బుధశ్రేణిలోన్. 239

క. ఆకాలంబుననుండియుఁ, గాకుత్స్థులఁ బ్రోవ వ్రతము గైకొంటిగదా
యోకారుణికాగ్రేసర!, యీకడ వింతగ నుతింప నేమిటి? కనినన్. 240

శా. కేలుందోయి విశాలఫాలపదవిం గీలించి లీలాశివుం
డేలా జాలి? భవత్సహోదరులమే నెట్లొందెనో మిత్తి దాఁ

గాలుం డేగతిఁ బంపెనో విధి సమీకక్షోణి దండించుమం
చీలా గప్పన వెట్టినన్ దమకు ది క్కేదో విమర్శించెదన్. 241

శా. సీతమ్ముల్ సమరంబులోఁ బడుటయే నిక్కంబు గావించినన్
సీతానాయక! విశ్వ మంతయును హానిం బొంద కె ట్లుండెడున్
నాతోడన్ గలహించి దేవవిభుఁ డైనన్ నిల్చునే పోయి వి
ఖ్యాతం బౌనమృతంబు దెచ్చెద నటంచాస్వామికిన్ మ్రొక్కుచున్. 242

మ. విలసత్స్నిగ్ధసువర్ణకుంభములఁ దద్విశ్రాంత కాంతాముఖం
బుల నైకార్కశశాంకశంక లిడు నేప్రోలేపురం బాహవ
స్థలముక్తాంగులకున్ హవాన్వితులకున్ దావై ప్రవర్తిల్లు నే
స్థలి మందాకిని యట్టినాకమున కుద్యద్వేగి యై పోయినన్. 243

మ. అతఁ డల్లంతట రా నెఱింగి భయభక్త్యన్వితుఁ డై దేవతా
పతి చింతామణిపీఠి డిగ్గి యెదురై భాగ్యంబు చేకూరె నా
యతనంబుల్ ఫలియించె నాయతనమయ్యె పావనం బయ్యె నేఁ
డతివేగంబున నేఁగుదెంచుటకుఁ గార్యం బేమియో నావుడున్. 244

మ. అమృతాంధోవర! రాముతమ్ము లరిబాహాస్ఫూర్తి మూర్ఛిల్లి నా
రమృతప్రాప్తిని గాని కోలుకొన రిమ్మా సర్వలోకోపకా
రముగా నీ యమృతంబు నావుడు శచీప్రాణేశుఁడున్ భాగ్యమా
రొ మఱేమీ? యనుచున్ సుధాకలశ మియ్యం గొంచు నేతేరఁగన్. 245

శా. గంగాభంగతరంగరంగతలరంగత్పద్మసంక్రాంతచ
క్రాంగాధ్యక్షవళక్షపక్షవిధుతోద్యద్బిందుపారంపరీ
సాంగత్యాదితుషారసౌరభము మించం దండ్రి తోడ్తోడ నా
త్మాంగశ్రాంతి హరించుచుం గడిసి రా నాస్వామికిన్ మ్రొక్కినన్. 246

శా. ఆశ్లేషించి రఘూద్వహుం డనియె నన్నా! లక్ష్మణుం బ్రోచి ము
న్నశ్లీలంబు హరించి తట్లమృత మాహా! యింతలోఁ దెచ్చి పు
ణ్యశ్లోకంబు వహించితే యనుజులన్ నన్నుం బునర్జన్మభ
వ్యశ్లాఘాఢ్యులఁ జేసి యిప్పుడె భవిష్యత్కీర్తిఁ బ్రాపింపఁగన్. 247

ఉ. మానసవేగి వౌట క్షణమాత్రన స్వర్గముఁ జేరు టద్భుతం
బౌ ననరాదు సర్వభువనాధికకీర్తికి దేవతార్చ్యలం
బూనుట దొడ్డుగా దమృతమూర్తికి నీ కమృతాప్తి హెచ్చుగా
దే నుతియింప వింతగుణ మెయ్యది నీయెడ నంచు నెంచఁగన్. 248

మ. పవమానుండు భవత్ప్రతాప మిది నీబంటుం బ్రకీర్తింపఁగే
ల? వెసం దమ్ముల మేలుఁగొల్పుఁ దనుసాలాపంబు లాలించి య
య్యవనీశుం డమృతంబు సోదరులసర్వాంగంబుల న్నించి యీ
యవశత్వంబు హరింపవే యిఁక జగత్ప్రాణా! యనం జెచ్చెరన్. 249

మ. శ్వసనుం డట్టుల సేయఁగా భరతుఁడున్ శత్రుఘ్నుఁడున్ లేవ సం
తస మొప్పం బిగియారుకౌఁగిట జగత్ప్రాణాత్మజున్ దమ్ములన్
వసుధేశుం డలరించి పోరవివశత్వప్రాప్తి నిద్రించువా
రి సుధన్ లేపి సుధాఘటం బనిలుచే వృత్రారి కంపెం గృపన్. 250

మ. రణసంరంభవిజృంభణోద్ధతి దలిర్పన్ గుంభకర్ణాత్మజా
గ్రణి తోఁబుట్టువు సేనలుం గొలువ రా రాముండు పోరాడఁగాఁ
దృణసంజాతునిచేతఁ జావ మునిచేఁ దిట్టొంది రంచున్ విభీ
షణుఁ డాడం గుశుఁ డట్టివాఁడె యగుటన్ సాధించె నవ్వీరులన్. 251

తే. అల జయద్వీపమును లంకయట్టు లేలు
మని విభీషణునకె యిచ్చి యవని నేల
యింతయును నీవకా నిర్వహించి తనుచు
హనుమఁ బొగడుచు సాకేతమునకుఁ జనిరి. 22

క. ఈయితిహాసముఁ జదువుచు, వ్రాయుచు నాలించుచున్నవారి కొసఁగు దీ
ర్ఘాయువు నారోగ్యంబును, శ్రేయము హనుమత్ప్రియుండు శ్రీరాముఁ డనన్.

ఆశ్వాసాంతము.

మ. చతురాజ్ఞాపనయజ్ఞగోపన! నయజ్ఞశ్రావ్యవిజ్ఞాపనా!
యతిబోధావనవాద్యభావనవవాద్యవ్యాద్యసద్భావనా!
గతబాధాదరసాకభేదర! రసాకన్యానురోధాదర
క్రతుమత్సత్తమసారచిత్తమమసారశ్రీనివాసత్తమా! 254

క. నవఘనవిగ్రహ! కృతదా,నవఘనవిగ్రహ! సమగ్రసాకుభవమహా
కవనార్హచరిత! నతలో,కవనాధికమధువిలాస! కరుణోల్లాసా! 255

పృథ్వి.—
సుధీజనసుధీరసస్ఫురితదివ్యహంసాకృతీ!
సుధాశివసుధాధరస్ఫుటమహోరిరంసాకృతీ!
విధాతృవివిధార్థభృద్విమలిరూపవద్భారతీ!
విధూజ్జ్వలవిధూనశావృతముఖాబ్జశోభారతీ! 256

గద్య. ఇది శ్రీమదంజనాతనయదయారసలసత్కటాక్షవీక్షామహత్వసంప్రాప్తకవిత్వవిద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనానిధానమానసబిసపుష్పపుష్పగిర్యప్పనార్యకుమారసమాశ్రితబుధాచార గురుజనవిధేయ తిమ్మననామధేయప్రణీతంబైన సమీరకుమారవిజయంబను మహాప్రబంధంబునందుఁ గపికాలకేయాది యుద్ధంబును, వాలసేతువర్ణనంబును, సుగ్రీవవిభీషణపునరాగమనంబును, భరతాదివీరులయుద్ధపరిశ్రమంబును, పంచముఖావతారంబును, శతముఖసహస్రకోటిమర్దనంబును, జానకీసంగరోపక్రమంబును, శతాననవధయును, బ్రహ్మాదివరప్రసాదంబును, కైలాసయాత్రయు, విశ్వరూపప్రదర్శనంబును, అయోధ్యాపురప్రవేశంబును, రామభుక్తశేషస్వీకరణంబును, రామదినచర్యయు, అశ్వమేధాశ్వానుసరణంబును, రామవరప్రసాదంబును, కింపురుషవరాధిపత్యంబును, సకుంభనికుంభోపాఖ్యానంబును, హనుమంతుండమృతంబుదెచ్చి భరతశత్రుఘ్నులం బ్రతికించుటయు నన్నది పంచమాశ్వాసము.

శ్రీరస్తు.

షష్ఠాశ్వాసము.

శ్రీరఘుకులచంద్ర! మరు
ద్వైరివధూవరహారప్రతాపవిధూతాం
భోరుహాసఖశిఖిచంద్రా!
సారయశశ్చంద్ర! రామచంద్రనరేంద్రా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ, డగ వసిష్ఠమునిశ్రేష్ఠుఁ డాత్మనిష్ఠుఁ
డనిలపుత్త్రువిచిత్రమోహనచరిత్ర, లమృతరసపూర మూర నిట్లానతియ్య. 2

భుజంగప్రయాతము.—
శతానందుఁ డాలించి సద్భక్తిఁ బల్కెన్
వ్రతిశ్రేష్ఠ! మున్మీరె వాక్రుచ్చినారే
గతిన్ మంత్రజాలం బగస్త్యుండు వేఁడెన్
హితప్రార్థి శ్రీరాముఁ డే మాన తిచ్చెన్? 3

మానిని.—
అప్పటిమంత్రరహస్యములో మరుదాత్మజువైభవ మమ్మునికిం
జెప్పిన దేమి విశేష మశేషము చెప్పుఁ డటన్న వసిష్ఠుఁడు మే
లిప్పుడు నీవిన నెంచిన దెవ్వఁడు నెవ్వని కెన్నఁడు నెన్నఁడు నా
చొప్పునఁ దెల్పెద సూక్ష్మతరోక్తుల సొంపుగ నీ కనుచుం బలికెన్. 4

లయగ్రాహి.—
వారిజహితాన్వయవిహారి శతకంధరసురారి జయమొంది పురిఁ జేరి ఘనలక్ష్మిన్
మీఱి యొకనాఁడు కనఁగోరి ఘటసూతిచనుదేర వివిధార్చన లుదారవినయం బిం
పార నొనరించి తన చేరువ మణీమయమహారజతపీఠ మిడి మీరు సుఖులై యు
న్నారుగద! బాధకులు లేరుగద! యన్నరఘువీరునకు నిట్టులనియాఋషివచించెన్,

శా. సాధుద్రోహవిధానదోహదభుజాశాఖాపలాశిచ్ఛటన్
సాధింపన్ జనియించి రాజ వయి విశ్వం బీవు రక్షించుటన్
సాధుల్ సాధులు గాక యెంతయు సముత్సాహస్థితి వర్తిల్లఁగా
బాధల్ మా కొనరింప నెవ్వ రని సంభావింతు సీతాపతీ! 6

క. ప్రతివిశిఖసంజనితశో,ణితబిందుపరంపరావినిర్మితవితతా
యుతశతనిజావతారుని, శతకంఠునిఁ ద్రుంచు టెంత సంస్తుతి చేతున్. 7

క. వెఱ వేఁకి మాసె వేలుపు,దొరలకుఁ దెఱఁగంటిచెలులతుందుడుకులతోఁ
జెఱ లుడిగెఁ దపసిమూఁకల, మొఱ లడఁగెన్ మీకటాక్షమున నని పొగడన్. 8

మ. కలశీసంభవుఁ జూచి రాముఁ డను లోకద్రోహియౌ నూఱుమో
ములరేద్రిమ్మరి గ్రుమ్మినన్ జగము లామోదించు టాశ్చర్యమే
కలిగెన్ మాకిటువంటికీర్తిరమ యక్షద్వేషి తోడై తగన్
బలవంతుం డగుబంటుగల్గుదొరకున్ బ్రఖ్యాతి రాకుండునే? 9

క. శ్రీహనుమన్నామస్మృతి, యాహవమున విజయ మొసఁగు ననఁగా నతఁడే
సాహాయ్యమై వహింపఁగ, నాహవమున విజయ మొందు టరుదె? మునీంద్రా! 10

క. ఇన్నేల? యితఁడె రణమున, మున్నెన్నఁ జయ మిచ్చెఁ బంచముఖముల హనూ
మన్నామస్మరణము గై, కొన్నకుమారుండు తారకుని గెల్వండే. 11

క. హనుమత్కవచము మాలా, మనురాజప్రముఖనిఖిలమంత్రములు జపిం
చినవాఁడె లోకవిజయము, గనఁగా శతకంఠుఁ డెంత గలఁ డతని కనన్. 12

క. ఆమాటలు విని విస్మయ, మామోదము భయము వినయ మైక్యంబుగ లో
పాముద్రాపతి రాముని, మోము గనుంగొని కరాబ్జములు మోడ్చి యనున్. 13

ఉ. ఈమతిమత్స్వరూప మది యెట్టిది? షణ్ముఖుఁ డెన్నఁ డీకపి
గ్రామణి సంస్మరించి రిపుగర్వ మడంచెఁ? బ్రభావ మెద్ది? మా
లామనుముఖ్యమంత్రజపలక్షణ మెయ్యది? యందునన్ ఫలం బే
మి? యుపాస్తి యెద్ది? వచియింపఁగదే! యని రాముఁ డిట్లనున్. 14

రాముఁ డగస్త్యునకు హనుమన్మంత్రమాహాత్మ్యముం దెల్పుట.

చ. మునివర! నీవు సత్పురుషముఖ్యులలోన సుబుద్ధి వౌటఁ మా
హనుమరహస్యముల్ వినుటం కాత్మఁ దలంచితి గావునన్ ముదం
బెనసె స్వరూపమంత్రవిధు లెల్ల గణించెద సూక్ష్మపద్ధతిన్
విను మిటువంటి వెల్ల విన వేఱొక రర్హులె? నీవు దక్కఁగన్. 15

ఆ. పంచముఖుఁడు త్రిపురభంజనుఁ డార్యాభి
మతుఁడు ఫాలనయనుఁ డతనువైరి
శంకరుం డితండు నింక భేదం బేమి
హరునియందు నక్షహరునియందు. 16

క. జవరాలి కపుడు సగమై, కవ వాయక యుండి యుండి కడు వేసఁటి ని
త్యవిరక్తి నిలుప వచ్చిన, శివుఁడుసుమీ! యితఁడు వేఱు సేయకు మనఘా! 17

క. ఏకాంతభక్తుఁ డితఁడే, గా కన్యుఁడు లేఁడు నా కొకఁడు సత్యము నే
నాకార మొందుటకు నీ, లోకోత్తరుభక్తి రంజిలుటయె ఫల మగున్. 18

మ. తను వంతఃకరణంబు నాత్మయును దత్తత్కర్మముల్ నావశం
బని స్వాతంత్ర్యము మాని మద్భజన సేయం బూనె భారంబు వీ
డినఁ జుల్కందన మొందు భారవహులుమాడ్కిన్ నేను నామేను నా
దనియాత్మాకృతి నేన కాఁ దలఁతు బాహ్యాభ్యంతరవ్యాప్తులన్. 19

మ. హరి యై వైష్ణవపూజ్యుఁ డయ్యెఁ బరమేశాంశస్థుఁడై శైవభ
వ్యరతిం గాంచె భవిష్యదబ్జభవుఁడై హైరణ్యగర్భార్చనా
విరళత్వంబు సహించె జ్ఞానఖనియై వేదాంతవిద్యోన్నతిన్
బరఁగెన్ దా నొకఁ డయ్యుఁ బెక్కగతులం బాటించి కుంభోద్భవా! 20

తే. అన్నిఁట సమర్థుఁ డనవద్యుఁ డన్నియెడల
నంచఱకు నాత్మహితుఁ డితఁ డఖిలనుతుఁడు
ఇష్టవస్తువు నాకంటె నెఱుఁగఁ డితఁ
డితనికంటెను నాకు లేఁ డిష్టతముఁడు. 21

శా. భాషేశాదులు మేము ధారుణి జనింపం దాము సేతెంచి శు
శ్రూషల్ సేయఁ దలంచి ఋషికరా స్రాపంబులం బుట్టి రి
ట్టీషద్భేదము లేక యట్టిగమిలో నీవాయుజుం డగ్రియుం
డై షడ్భావవిదూరుఁ డై పరమభక్త్యన్వితుఁ డై వర్తిలున్. 22

తే. మూఁడుమూర్తుల కిరవైన వేఁడివేల్పు,పుట్టినప్పుడె పట్టెడిదిట్టతనము
గలిగి త్రైగుణ్యదూరుఁ డై తెలియరాని, జ్ఞానరీతి ననిర్వాచ్యుఁ డైనవాఁడు. 23

శా. నన్నాలించు ననున్ గణించుఁ దలఁచున్ నామూర్తి నన్ జేరఁ్కరున్
నన్నర్చించు నచుం గనుంగొను మదిన్ నాయందె మోదించు నా
యన్నన్ నన్నును దల్లిదండ్రు లని పెంపానించు సర్వాత్మనా
నన్నే కాని భజింపఁ డన్యు నితఁ డన్నా! యెన్న సామాన్యుఁ డే? 24

తే. మత్పరాయణుఁ డగుహనుమత్స్వరూప, మిట్టి దని యన్యమెంచక యెవ్వఁడేని
యతనిదృఢభక్తి భజియించునట్టివాని, కతనివంటిమహత్త్వంబు లగు నిజంబు. 25
సీ. అవి యెవ్వి యన నజేయత్వ మమర్త్యత్వ మిష్టకామప్రదాతృత్వ మమిత
వాక్పటుత్వము కవిత్వప్రదాతృత్వంబు కామరూపత్వంబు కాలసూక్ష్మ
గతివిధానత్వంబు కాలకాలజ్ఞదాతృత్వంబు మోక్షదాతృత్వ మఖిల
కాలకర్మగుణాతిగత్వ సర్వజ్ఞత్వతత్త్వసౌఖ్యప్రదాతృత్వములను
తే. నిగ్రహానుగ్రహత్వంబు నిర్మలత్వ, మవ్యయత్వంబు మొదలైనయధికమహిమ
ములు స్వతస్సిద్ధములు మంచుమలకుమార, జఠరగోళంబునను వసించకయమున్న. 26
ఆ. నీవు నిట్టిసూక్ష్మభావంబు భావించి, హనుమఁ గొలువు మనిన మునివరుండు
పంచముఖుఁ డటంచుఁ బలికితి రవ్విధం, బేమి? స్వామి! యనిన రాముఁ డనియె.
క. పంచముఖవీరహనుమ, త్పంచద్దివ్యస్వరూపసంపద గిరిజా
చంచలనయనకు శివుఁడు వ, చించినపరిపాటిఁ దెలియఁ జెప్పెద నీకున్. 28
శా. ఆకైలాసనగాగ్రసీమ నొకనాఁ డార్యామహాదేవి తా
నేకాంతంబున నున్నశంభుఁ గని స్వామీ! లోకరక్షేచ్ఛల
క్ష్మీకాంతుం డవతారముల్ వొరయుభంగిన్ మీరు నీరూపమే
గా కన్యాకృతి దాల్చినం దెలుపుఁ డాకర్ణింతు నే నావుడున్. 29
శా. హాసాంకూరము మోముఁ గ్రమ్మఁ బతి ప్రోయాలిన్ విలోకించి దు
ర్వాసోముఖ్యులు మామకాంశజులు గారా? వార లధ్యాత్మవి
ద్యాసంపత్తినె కాని నావలె మహత్త్వం బొందలే రంటినే
నేసంపూర్ణశుభాకృతిం దనరు టంతీ! విన్ము వాక్రుచ్చెదన్. 30
ఉ. జ్ఞాన విరక్తి భక్తి నయ సాత్త్విక సాహస శాంతి దాంతి వి
ద్యా నిపుణత్వ సత్త్వ జవ ధర్మ దయా గుణ ధైర్య నిశ్చల
ధ్యాన తపః ప్రభావగతు లన్నియుఁ దాల్చి పటుత్వ మొంది పం
చాననయుక్తి శ్రీహనుమదాఖ్య వహించితి నేనె పార్వతీ! 31
తే. ఏగుణంబునఁ జూచిన నితనికంటెఁ
దక్కొరుఁడు లేఁడు ఘనుఁ డనఁ దనరినాఁడఁ
బంచముఖములు నిశ్చలబ్రహ్మచర్య
మమర లోకోపకారార్థమై మృగాక్షి! 32
క. ఈపదునాలుగుజగముల, లోపలిజను లట్టినను విలోకించిక దా
యేపట్ల సకలకర్మ, వ్యాపార మెఱింగికొనఁగవలయు లతాంగీ! 33

క. ఈరూపం బారూపము, నారూపము లగుట వే ఱనఁగరా దైనన్
ఈరూపు నిన్నుఁ బాయని, దారూపము సంగరహిత మగుట ఘన మగున్. 34

మ. అలరుం గీశ నృసింహ పక్షి కిటి వాహాస్యంబులం దూర్పు గు
బ్బలిపై నుబ్బెడిసూర్యకోటిరుచితో బాహాదశాగ్రంబులన్
హల పాశాంకుశ శూల ముద్గర కపాలానేక హోద్యద్గదా
చల ఖట్వాంగము లూని హైమపటి మించన్ వానరుం డెప్పుడున్. 35

తే. షడ్దశాక్షరమంత్రప్రసన్నమూర్తి, నావహించినపంచముఖాంజనేయు
మంత్రముజపించి భక్తిసంపత్తి బుధులు, ధ్యాన మొనరించుక్రమము చెవులకింపు.

సీ. ప్రాగ్దిశాసౌమ్యమై బాలార్కరమ్యమై కామితార్థము లిచ్చుఁగపిముఖంబు
దక్షిణాశ్రీలమై దంష్ట్రాకరాళమై శ్రీకరం బగు నారసింహముఖము
పశ్చిమోద్దండమై పటువజ్రతుండమై గరళాపహృతి మించు గరుడముఖము
నుత్తరోదారమై యురురుక్ప్రహారమై కృష్ణదీప్తి ఘటించుఁ గిటిముఖంబు

తే. ఊర్ధ్వ మొరసి సురారుల నుక్కడంచు
హయముఖముగూడఁ జొవంచయాననములు
పరగుఁ బదియైదుకన్నులు బాహుదశక
కనకచేలంబు లూహింతు రనఘమతులు. 37

క. ఈయన పదిబుజములఁ దగు, నాయుధములు పదియుఁ దలఁచునతఁ డొందు జగ
ద్ధేయప్రభావ మఖిల, శ్రేయము లరిభయదబలవిశేషము లతివా! 38

తే. అయిదుముఖములు మీఱనాయాయివేల్పు, లొసఁగుఫలములుదానియ్యనోపుఁగానఁ
దనస్వరూపమునందే నిదానమయ్యె, సర్వదేవాత్మకత్వంబు చంద్రవదన! 39

మ. తను నానాభరణాభిశోభితమహోదారాంగు రక్తానులే
పను రక్తాంబరు రక్తమాల్యధరు శుంభద్రక్తవర్ణున్ మనం
బునఁ జింతించిన నిచ్చుఁ బంచముఖుఁ డాపూర్ణేప్సితార్థంబు లా
యన మంత్రంబుఁ ద్రిసంధ్య లెంచిన వశం బౌ మూఁడులోకంబులున్. 40

క. ఈమంత్రశిరోమణిగా,దే మున్ను కుమారకునకు దేవజ్యేష్ఠుం
డామూలాగ్రము దెలిపిన, నామహిమ వహించి విజయ మాతఁడు గాంచెన్. 41

చ. విను మది యెట్టు లన్న మును విశ్వభయంకరమూర్తి తారకుం
డనుపాలదిండిమన్నెదొర యాజి సుధాంధుల నేలఁ గూల్చి యు
క్కునఁ దన కీడుగాన కనిఁ గోరి యెదిర్చినఁ బెక్కుగాలముల్
మనకొమరుండుఁ బోరి విసుమానముతో వసపోకయున్నెడన్. 42

తే. వేల్పు లబ్బారి నలువకు విన్నవింపఁ, జిలువఖాణంబుపులుఁగుతేజీవజీరుఁ
జేరి వెఱఁగందుదురె చెండి పోర నిట్టు, లనుచు నల్లనఁ బలుకుఁ బ్రోయాలిమగఁడు.

శా. ఏకాంతంబునఁ బల్కె శత్రుఁ డధికుం డీ వెంతయున్ శ్రాంతియున్
గైకొన్నా వటు గాన నాత్మబలరేఖన్ గెల్వ లేవిం కిటన్
లోకాతీతుఁ ద్రిలోకవందితుఁ గృపాళుం బంచవక్త్రాన్వితున్
శ్రీకంఠాత్మకు నాంజనేయు మదిలోఁ జింతింపుమా షణ్ముఖా! 44

క. అని పంచముఖహనుమ, న్మను వుపదేశించి చనఁ గుమారుఁడు దానన్
దనశ్రమము దీఱ నొకపరి, మనమున స్మరియించి శక్తి మార్తుని వైవన్. 45

క. తారకుఁ డంగారకనిభ, తారకుఁ డురుమస్తచలితతారకుఁడు బలో
దారకుఁ డపహృతదైవత, దారకుఁ డపు డుప్పుకడలిఁ దాఱునఁ బడియెన్. 46

క. పంచముఖమంత్రయంత్రము, మించున్ భవపంచకము సమిజ్జయచంచ
త్కాంచుక మపహృతపాతక, పంచక మవితాఖిలప్రపంచక మగుచున్. 47

క. అనిన విని షోడశాక్షర, మనురాజము గాక యెన్నిమంత్రములు గలా
వనిలజుఁ డాయామనువుల, ననుపొందెడురూపు లెట్టి వనిన శివుఁ డనున్. 48

క. భావిబ్రహ్మవరంబులు, గావే వర్ణంబు లతఁడె కాఁడే తత్త
ద్దైవము తన్మంత్రంబులు, గావే శ్రుతు లెన్ని దెలుపఁగా నాతరమే? 49

ఆ. విన విను ముపాస్తి నఖిలార్థములు శీఘ్ర, మిచ్చుమంత్రమణుల నేర్పరించి
తత్తదర్హరూపధారియౌ స్వామిని, ధ్యానవిధి గణింతుఁ దలిరుఁబోణి! 50

సీ. తప్తకాంచనధగద్ధగితదివ్యశరీరు నానావిధప్రసూనమయహారు
బాలార్కకోటిప్రభాభాసితముఖాబ్జు నుపవీతధవళకాంత్యపగతాబ్జు
ఫాలలోచనకుండలాలంకృతకపోలుఁ గటిబద్ధకౌపీనకనకచేలు
సురవిద్విషద్భయంకరటంకగిరిహస్తు దైవత్రయాత్మకత్వప్రశస్తు
తే. మేరుగిరిధైర్యు గురుశౌర్యుధీరవర్యు, రమ్యగుణవాసు సువిలాసు రామదాసు
సారమనువంతు హనుమంతు సత్యవంతు, మతిఁ దలంతు గణింతు నమస్కరింతు. 51

పంచచామరము.—

జపాప్రసూనకాంతిమంతు శాంతిమంతుఁ ద్ర్యక్షరీ
జపాత్మకస్వరూపశాలి శాపకేళికోన్మన
స్తపస్విదుస్తరప్రచారుఁ దత్తదంగసంగకాం
త్యపారభూషణాభిరాము సాంజనేయుఁ గొల్చెదన్. 52

శా. లంకాదాహవిధావధానుఁ గరుణాలక్ష్మీహరిద్రప్రభా
శంకాసంగపిశంగనేత్రు విలసచ్చారిత్రు లోకస్తుతా
లంకారాంచితు హీరవర్ణు నమృతాలాపున్ శుభాష్టాక్షరీ
పంకేజాళిమహామహానూజ్జ్వలముఖున్ భావింతు భావంబునన్. 53

ఉ. ద్వాదశవర్ణమంత్రమణిదామవిభావిభవాభిరాముఁ గుం
తాదిరణోగ్రసాధనమహాభుజభీము నవోదయస్ఫుర
ద్ద్వాదశభానుబింబనిభధాము సుధామధురోక్తిధాము నా
నాదురితాపహప్రవణనాము వలీముఖసోముఁ గొల్చెదన్. 54

పంచచామరము.—

త్రయోదశాక్షరీవిరాజితస్వరూపు జానకీ
భయాపహప్రతాపుఁ బద్మబంధుపుత్రబంధురా
శయాను గాంచితానులాపుఁ జంద్రహీరతారకా
పయఃకళాకలాపు భావిభారతీపుఁ గొల్చెదన్. 55

మ. భయసంసారవిదూరుఁ జిత్రరుచిసంపచ్ఛాలిఁ బాశాంకుశా
భయటంకోగ్రచతుర్భుజున్ మకరికాప్రాణాపహారక్రియా
లయు దేవాసుర సేవితాంఘ్రియుగు మాలామంత్రదీవ్యన్మణీ
మయసింహాసన మధ్యభాసితు జగత్స్వామ్యున్ హరిం గొల్చెదన్. 56

క. అని యివ్విధమున ధ్యానం,బున కనుగుణఫణితి హనుమఁ బొగడినయేసిన్
జనుఁ డఖిలాఘచ్యుతుఁ డై, తనతలఁచినచింతితములు తడయక చెందున్. 57

తే. అష్టమి చతుర్దశి విశేష మర్కమూల
మున వసించి హనూమంతుఁ బూజసేయు
నతివ! ముఖ్యంబు ద్వాదశి యంతకంటె
నర్కవారంబు హనుమత్ప్రియం బొనర్చు. 58

చ. వనితరో యర్కమూలమున వాయుజురూప యొనర్చి రక్తచం
దనకుసుమాదులం దొలుతఁ దత్పదపూజఘటించి జ్ఞానవం
తుని ద్విజునిన్ సపర్యఁ బరితుష్టునిఁ జేసి భుజింపఁబెట్టి యి
ట్లనయము సర్వపర్వములను నాతఁడు చెందు సభీప్సితార్థముల్. 59

క. ఎక్కడి దనిలజపూజా,భాక్కర్మ తులకును శస్త్రపవనసఖమరు
ద్దిక్కాలభయము లిటు లిం, పెక్కనజనుఁ డతనిఁ బొగడు టెఱిఁగింతు నిఁకన్.

శా. సీతాశోకదవానలాపనయవర్షీయస్సుధాబంధువా
క్చాతుర్యాత్మకు రామపాదయుగళీసంసేవనాసక్తదృ
క్చేతగపద్ము దశాననాదిదనుజశ్రేణీమదోద్భేదని
ర్ఘాతప్రోద్ధతముష్టిఘాతు గిళితోగ్రద్యోతు నేఁ గొల్చెదన్. 61

సీ. ఫలమనీషాహృతప్రత్యగ్రమార్తాండ! యాపదంధతమిస్ర మాపవయ్య
పంచవక్త్రత్వసంభరితగారుడవక్త్ర! బహురుజాభుజగాళిఁ బాపవయ్య
బ్రహ్మాస్త్రకృతపాశబంధనిర్బంధన! భవబాధముల హరింపంగదయ్య
శాఖామృగవ్యాజసాక్షాన్మహేశ్వర! లసమానవిభవంబు లొసఁగవయ్య
తే. యమితబాహ్యాంతరారిసంహరణశూర!, నావిరోధుల నాశ మొనర్పవయ్య
సేవకమనోగణేయ! సంజీవరాయ!, మన్మనోదుఃఖనివహంబు మాన్పవయ్య. 62

మ. అని సంకల్పవికల్పదూరుఁ బరమాత్మాకారు ధూమ్రాక్షము
ఖ్యనిశాటాభ్రసమీరు మేరునగధైర్యాధారుఁ గీర్తించున
జ్జనుఁ డిష్టార్థసమృద్ధిఁ దత్కృపరహింపం బుత్రపౌత్రాభివృ
ద్ధినిరాతంకవిశుద్ధబుద్ధి నజహత్తేజోధికుం డై మనున్. 63

శా. హాహాకారముఖాంతనిర్యదనలోద్యజ్జ్వాలికాభీల మై
బాహాభావితశైల మై పటుతటిద్భాశోభినేత్రాంతవీ
క్షాహంకారకరాళ మై కహకహోదారార్భటిన్ దైవసం
దోహం బెంచ రహించు వీరహనుమద్రూపంబు రూపింపఁగన్. 64

క. జ్వాలాహనుమద్రూపము, కాలానలకీర్తికాప్రకాశము బహుభే
తాళవ్యాళభయాపహ,మాలోకింపఁగను దుస్సహం బెవ్వరికిన్. 65

శా. సాకేతాధిపదివ్యకోమలపదాబ్జన్యస్తహస్తాబ్జు నా
శీకప్రోద్భవముఖ్య దైవనుతికేళీలోలు వజ్రోపల
వ్యాకీర్ణాంచితహైమకుండలయుగున్ వాయూద్భవున్ భక్తితో
నేకీభావము చేసి భావమున నూహింపన్ శుభం బిం పగున్. 66

క. అని తెల్పె శివుఁడు పార్వతి, కనినం గలశజుఁడు రాఘవాధిప! మఱియున్
హనుమత్పరమంత్రంబులు, వినిపింపు మటన్న రామవిభుఁ డిట్లనియెన్. 67

క. అమరున్ షట్త్రింశద్వర్ణమయం బై యొక్కమంత్రరాజము తద్వ
ర్ణముల నిజాంగన్యాసము, సమకూర్చినజనుఁడు చెందు సకలేప్సితముల్. 68

క. ఇందున బ్రహ్మయు ఋషియును, ఛందము దైవంబు బీజశక్తులు కలో
క్తిం దెలిసి బుధుఁడు తత్పతి,యం దూనెడుధ్యాన మెట్టు లనిన వినుఁ డిఁకన్. 69

సీ. సుందరోన్నతపీఠిఁ బుట్టి వచ్చిన వాలవల్లితోఁ జిగిపాలవెల్లితోడఁ
బరిపూర్ణచంద్రబింబము విడంబముసేయు మోముతోఁ జిఱునవ్వుమోముతోడ
రత్నకుండలకాంతిరంగు లీనుకపోలపాళితో ముత్యాలతాళితోడ
మగరాలతెగరాలఁ దగుశుభ్రరదనాళిరూపుతో నునుఁబచ్చమూపుతోడ
తే. హైమయజ్ఞోపవీతపీతాంబరాళి, నాపరాంగవిలంబశిఖాంబుజాత
కీలితకరద్వయాకారలీలతోడఁ,దనరుగుణవంతు హనుమంతుఁ దలఁపవలయు. 70
క. భవభయదారిద్ర్యోప, ద్రవవిద్రావణనిరూఢదారుణముద్రల్
నవముద్రలు నవముద్రలు, సవరించినపుణ్యశాలి సర్వజ్ఞుఁ డగున్. 71
క. లోకారాధ్యము శుభదీ, ప్రాకారాస్పదము భవభయాపహ మగ్ని
ప్రాకారమనువు వజ్ర, ప్రాకారము సాధకునకు పరమమునీంద్రా! 72
క. హనుమద్గాయత్రీస్మృతి, ననఘా! నశియించు బ్రహ్మహత్యాదిమహా
ఘనికాయము జపియించిన, గనరాదె? యభీప్సితములు కైవల్యంబున్. 73
పంచచామరము.—

అనుష్టుభాఖ్యమంత్రరాజ మష్టభూతినాయకం
బనేకముద్విధాయకం బహాస్త్రశత్రుసాయకం
బు నై చెలంగు నేకవర్ణపున్ మనూత్తమంబెకా
యనేకవర్ణసిద్ధిఁ జేయు నాశ్రయించువారికిన్. 74
పంచచామరము.—

మహావిభూతు లియ్యనేర్చు మాయనేర్చుఁ శత్రుళా
మహాసుఖాబ్ధి నోలలార్చు మానసార్తిహవ్యభు
గ్వ్యహార్చు లార్చు నిట్టి దంచు మాకు నెంచ శక్యమే
మహావిభూతినామదివ్యమంత్రమాత్మవిస్మణీ! 75
క. చింతామణి దానాహ్వత,చింతామణి యనఁగ వేఱె చెప్పఁగ నేలా?
చింతించినంత సంతత, చింతితసంతానఫలవిశేషము లొసఁగున్. 76
ఉ. కంబునిభోపవీతలత కైరవబంధుసహస్రకాంతి హే
మాంబరమున్ భుజాయుగ ముదంచితకుండలముల్ పవిత్రనే
త్రంబులు జ్ఞానముద్ర యనుతమ్మియుఁ గల్గి యనుష్టుభాఖ్యమం
త్రంబునఁ దేజరిల్లుపరదైవము శ్రీహనుమంతుఁ డెప్పుడున్. 77
క. అష్టారిఁ గూర్చి నాలుగు,లక్ష లనుష్టుప్పు జపించులలితాత్ముఁడు స
ర్వక్షేమంకర మగుత,త్సాక్షాత్కృతిఁ గాంచి నిత్యసంపన్నుఁ డగున్. 78

తే. ప్రకటమధ్యాహ్నరవివర్ణు రత్నకుండ,లాకలితవర్ణు జ్ఞానముద్రాక్షవలయ
దీపితుఁ దలంచి విజ్ఞానదీపమంత్ర, మాఱులక్షలు జపియింప హనుమ మెచ్చు. 79

సీ. ఇచ్చు నెచ్చినకోర్కు లిచ్చు మెచ్చులచెట్టుచుట్టు సెట్టనిచందు చట్టుదిన్నె.
నున్నమిన్నలవన్నె గన్నసింగపుగద్దె నిరువంకఁ బెఱఁగంటిదొరలు గొలువ
వెలకొని పసిఁడిఱింగులరంగు గలవింతవగవ్రాఁతపని బైరవాసుపసిమి
కనుదోయి పున్నమకలువనెచ్చెలి హెచ్చునెమ్మోము వేల్పుమన్నినివింటి

తే. వంటినిడుఁదోఁక వెఱఁ బాపి వలయుఁతలఁపు
లొసఁగు టెఱిఁగించుకేల్దోయి పొసఁగువేల్పుఁ
దలఁచి మది నైదులక్షలు తలఁపుమిన్న
గొణఁగికొన్న ఫలించు లోఁ గోర్కు లెల్ల. 80

క. మును నొడివినయష్టాక్షరి, యెనిమిదిలక్షలు జపింప నింపగుసద్భ
క్తిని బదిలక్షలు నొడివిన, మునినాథ! దశాక్షరంబు ముదమిచ్చు ననన్. 81

తే. కలశజుఁడు రామచంద్రునిఁ గని యనుష్టు,భాఖ్యమంత్రంబు జపియించినందువలన
నగుప్రయోజన మిదమిత్థ మని వచింపుఁ, డనిన నిట్లని రఘురాముఁ డానతిచ్చె.

సీ. షణ్మాసజపమున సత్కవిత్వము నేర్పు నొకయేట సుజ్ఞానయుక్తి నలరు
హాయనద్వయమున నపమృత్యువుఁ దరించు మూఁడేఁడులను గాలమును హసించుఁ
దనరు వర్షచతుష్కమునఁ జిరాయువుఁ జెంది యారోగ్యవంతుఁ డౌ నైదుసమల
భోగభాగ్యసమృద్ధిఁ బూను నాఱేఁడుల సప్తవర్షంబుల జరఁ గ్రమించు

తే. నెనిమిదిటఁ దొమ్మిదింట సర్వేప్సితంబు, లింద్రియజయంబు గనుఁ బదియేఁడులకును
సకలభువనవశంకరప్రకటమహిమ, మెనయు జాపకుఁ డిది సిద్ధ మనఘవర్య. 83

సీ. ఇరువదేఁడుల మింట నెగిరిపోవఁగనోపు మొనయు నెచ్చటికైన ముప్పదింట
నలువదివత్సరంబుల మనోవేగి యౌ నిఖిలాంగములఁ జొచ్చు నేఁబదింట
నఱువదిసమలఁ బాయక కామరూపి యౌ డీకొను గిరియైన డెబ్బదింట
నెనుబదివర్షంబులను సిద్ధుఁ డై మించు దొరయు భూతుల నెల్లఁ దొంబదింట.

తే. సిద్ధసంకల్పుఁ డై సదాశివునిలీల, హాయనశతంబులఁ గృతార్థుఁ డగుబుధుండు
అభిలషించిన నపవర్గమైనఁ గలుగు, నమ్మహామంత్రమహిమ మే మని గణింతు. 84

ఆ. వేయిసుద్దు లేల వినుము భూతప్రేత, శాకినిపిశాచసముదయములు
సంస్మరించినంత జరగుఁ గుష్ఠాదిక, దుష్టరోగములును దూలిపోవు. 85

క. సంకెలలఁ దగిలినాతఁడు, శంకింపక యొక్కదినము జపియించినచో
సంకల్పించినపోలిక, సంకెల లవి తమకుఁ దామె సడలు మునీంద్రా! 86

క. మతి భుజబలంబు కీర్తియు, ధృతి నిర్భయ మజడభావరీతి యరోగ
స్థితివాక్పటుత్వ మనిలజు,స్మృతిఁ గల్గఁగ మంత్రజపము సేయఁగ లేదే? 87

క. తెలియరు గాక మనుష్యులు, దలఁపఁగ మాహనుమకంటె దైవతము న్మం
త్రలలామంబునకంటెను, బలమంత్రము గలదె? యేల బహుభేదంబుల్? 88

శా. కల్పక్ష్మాజముఁ జేరి కాయఁ దనకుం గాంక్షించిన ట్లల్పసం
కల్పంబుల్ వహియింప కాత్మసుఖమే కాంక్షించి శశ్వద్దయా
కల్పున్ శంకరకల్పు భక్తపటలీకల్పున్ గుణాకల్పు హృ
త్తల్పస్థాయిగఁ జేసి తన్మనువు నిత్యంబున్ జపింపందగున్. 89

మ. అనిశంబున్ జపియింపఁడేని యొకనాఁడైనన్ దినద్వంద్వ మై
నను ఘస్రత్రయమైన నొక్కనెల యైనన్ వత్సరంబైన నో
పినచందంబునఁ గాలదేశగుణసంభేదంబు లీక్షించి త
న్మనురాజంబు జపించినం గలుగు సంపన్మోక్షముల్ కుంభజా! 90

క. హనుమన్మనుచింతామణి, మొనయక జనుఁ డెన్నిమంత్రములు గొణఁగినఁ గ
ల్గునె? స్వానుభూతిలీలా,జనితానందైక మోక్షసంపద జగతిన్. 91

క. జపఫలము దనిలజుఁడఁట, జపమంత్ర మనుష్టుభాఖ్యసన్మనువఁట త
జ్జపిత కిహాముత్రానం,దపరంపర గలుగదో యనఁగనేమిటికిన్? 92

మ. పరదైవం బగునాంజనేయుని సదా భావించి రంభావనాం
తరవాసిన్ హనుమన్ దయాజలనిధిం దాసోహ మంచున్ నరుం
డురుభక్తిన్ స్మరియించెనేని యిహమం దుత్సాహి యానేకదా
జరగున్ నిత్యపదంబుఁ గూర్చి పిదపన్ సత్యంబు ముమ్మాటికిన్. 93

క. నా విని ఘటజుఁడు హనుమ,ద్దేవార్చన సేయువిధము దెలుపంగదవే
యోవిశ్వైకహితోక్తిసు,ధావైభవ! యనిన రామధరణీశుఁ డనున్. 94

తే. అనఘ! బ్రాహ్మీముహూర్తంబునందె లేచి
గురువులకు మ్రొక్కి యనుమతి గొని బుధుండు
ప్రాఙ్ముఖంబున నైన నుదఙ్ముఖంబు
గా నయిన నాత్మగృహసీమలోన నిలిచి. 95

క. ఎనిమిదియావరణములను, హనుమచ్చక్రము లిఖించి యందు హనూమం
తుని నావహించి ప్రణవ,ధ్వనితో వివిధోపచారతత్పరమతి యై. 96

సీ. గురుపరగురువులఁ బరమేష్ఠి గురువుతో మొదటియావరణాగ్రమున భజించి
గజరాజముఖ చండికా భారతీ క్షేత్రపాలుర రెండవపరిధిఁ గొల్చి

యర్కజ జాంబవ దంగ దర్శభ నల నీలుల మూఁడవ నేల నెంచి
యష్టదిక్పాలుర నవలినాల్గవభూమికాంతరంబునఁ బూజ లాచరించి
తే. యష్టశక్తుల కైదవయుండ మ్రొక్కి, నారదాదుల కాఱవదారి నెరఁగి
చక్రవారణముఖ్యుల సర్వదివిజ,సమితి మిగిలినరెండుసాలములఁ బొగడి. 97

మ. పలుభక్ష్యంబులు పాయసాన్నములు రంభాముఖ్యనానాఫలం
బులు క్షీరంబులు లడ్డుకంబులు మహాపుండ్రేక్షుఖండంబులున్
తళిగల్ నీటె నివేద మిచ్చి మఱి మీఁదన్ బాద్యనీరాజనం
బులు పుష్పాంజలియున్ బ్రదక్షిణము లింపుల్ మీఱఁ గావించుచున్. 98

క. అమితప్రణామములు మీ,ఱ మహాత్మ! మదూర్జితాపరాధశతసహ
స్రములఁ దలంపక కరుణను, క్షమియింపం దగునటంచు సంప్రార్థనతోన్. 99

సీ. ఓంనమో వాయుదేవోద్భవాయ భవాయ లంకారయే వార్ధిలంఘనాయ
సీతార్తిహారిణే శ్రీరామదూతాయ సిద్ధాయ కపిలోకశేఖరాయ
దశకంఠదోర్దర్పదళనోద్ధతాయాక్షధూమ్రాక్షహరణైకదోర్బలాయ
సుభగాత్మనే బృహత్సుశ్రవసే విజితేంద్రియాయ కపీశ్వరేశ్వరాయ
తే. పరమకవయే నమోస్తు మాం పాహి పాహి
యని నుతించి స్వకీయహృదబ్జవీథి
హనుమ నెలకొల్పువాఁడె కృతార్థుఁ డనుచు
మఱియు శ్రీరామచంద్రుఁ డమ్మౌని కనియె. 100

మ. తమకాంక్షల్ ఘటియింప నింపగు సమిద్గవ్యాజ్యలాజాపయః
ప్రముఖద్రవ్యము లర్హమైనగణనం బాటించి విధ్యుక్తకుం
డములన్ వేల్చి కృతార్థులౌదురెకదా నట్టింట సామీరిరూ
పముఁ జిత్రించి భజించి చెందుదురు సౌభాగ్యంబు లారోగ్యోత్తముల్. 101

తే. సర్వలక్షణసౌభాగ్యసంగతముగ, హనుమవిగ్రహ మొనరించి మనుజుఁ డెవ్వఁ
డేని తనయింట నర్చించెనేని వాని, కరుదె సంకల్పసిద్ధియా యనఘచరిత! 102

ఉ. ఇంతయు నీకుఁ గాఁగ వచియించితి నన్య లనర్హు లౌట నే
కాంతముగా వచింపు మధికారులు గల్గిన నంచు బ్రహ్మసి
ద్ధాంతరహస్య మంతయుఁ గృపాన్వితుఁడై పరిపాటి రామభూ
కాంతుఁడు దెల్పఁగా విని యగస్త్యుఁడు కేల్గవ మోడ్పుతో ననున్. 103

ఆ. మీయనుగ్రహమున వాయుసూతిస్వరూప, మంత్రజపవిధానమహిమ లెల్ల
వింటి నతనికరుణఁ గంటిఁ గృతార్థుఁడ, నైతి నని యథేచ్ఛ నరిగె నంత. 104

చ. మనుకులరాజమౌళి హనుమన్మహిమంబు జగద్ధితార్థ మ
మ్మునికి గణించుటల్ వినినపుణ్యుఁడు శాశ్వతభోగభాగ్యముల్
గను ననుచున్ వసిష్ఠుఁ డను గౌతమసూతి మునీంద్ర! తత్కథల్
విన విన నింపుపుట్టె మఱి వింతలుగల్గినఁ జెప్పవే యనన్. 105

ఉ. అన్నయశాలి పల్కె వినవయ్య! మునీశ్వర! వాయునందనుం
డెన్నివిచిత్రలీలలు వహించినవాఁడో యుగాంతరంబులం
దన్నియు నెన్న నాతరమె? యార్యముఖంబుల నేను విన్నదిం
గన్నది తోఁచియున్నయది గౌరవలీల నుపన్యసించితిన్. 106

శ్రీకృష్ణుఁడు హనుమంతునిచే గరుడగర్వభంగము చేయించుట.

సీ. ఏపక్షిపక్షవిక్షేపానిలోద్వృత్తిఁ గులపర్వతంబులు గునిసియాడు
నేపుల్గుపై వచ్చి యింద్రాయుధము రోమమాత్రదానమునకుఁ బాత్ర మయ్యె
నేవిహంగమునామ మించు కెంచినఁ జిల్వరాచవారలబిటారంబు లాఱు
నేఖగేంద్రునిడాక కెదిరింపఁగాలేక నాకలోకము గతాలోక మయ్యె
తే. నట్టివిశ్వంభరాశ్వమై యలరుతార్క్ష్యు, వాలరోమాగ్రమున నేల వ్రాలఁ జేసెఁ
దుంబురుని నారదుని గెల్చెఁ దొడరి గాన,కలన నటువంటిహనుమ శక్యంబె పొగడ?

క. జవసత్త్వగానవిద్యా, ప్రవణుం డగుహనుమఁ బొగడ బహుముఖములు గ
ల్గి వెలయు శేషాదులకర, మవునె? యన వసిష్ఠునకు శతానందుఁ డనున్. 108

ఉ. ఏమని యంటి రిప్పుడు మునీశ్వర! మిక్కిలివింత యయ్యెడున్
రామునిదూత యేయుగమునన్ గరుడోద్ధతి మాన్చెఁ? బాటచే
నేమినిమిత్త మామునుల నిద్దఱ గెల్చె? వివాద మేల? తా
నాముకొనెన్? గణింప నగునన్న వసిష్ఠమునీంద్రుఁ డిట్లనున్. 109

ఉ. శ్రీరమణీమణీశయకుశేశయలీల శుభైకరేఖలన్
దీరగు ద్వారకాపుర ముదీర్ణహిరణ్మయగోపురాగ్రత
స్తారమృగేంద్రదర్శన ముధాగతసాధ్వస ధావదభ్రగం
గారుచిరాంబుపానకుతుకత్వరితోపగతేంద్రదంతి యై. 110

మ. శతమన్యూపలసౌధమేఘతతికిన్ శ్యామామణుల్ చంచలా
లత లై కన్పడువీథికానదులకున్ లాలాస్యరంగత్తురం
గతతుల్ ఫేనమిళత్తరంగములజోకన్ దెల్పు కేళీనగ
వ్రతికిన్ శోణమణిప్రభల్ జడలతేపన్ శివి గుల్కుంబురిన్. 111

ఉ. ఆపురి ద్వాపరాంతమున నంబుజనాభుఁడు భూమిభారముం
బాపుటకై జనించి పరిపాలన సేయుచు శత్రురాజిశి
క్షాపరతంత్రుఁడై సుజనసంతతిచింతితముల్ ఘటింపఁగా
నోపి యమానుషైకమహిమోజ్జ్వలసంపద నొప్పు నెప్పుడున్. 112

సీ. చెలువొందు నొకవేళ శ్రీరుక్మిణీకుచప్రసవమంజరులపై భ్రమరలీల
శయనించు నొకప్రొద్దు సత్యభామాభుజాశ్లేషపంజరములోఁ జిల్కపోల్కి
సరిమించు నొకమాటు జాంబవత్యధరపల్లవరక్తి మదకోకిలంబు తేప
మెలపొందు నొకరేయి మిత్రవిందానందకరవయస్సరసిలోఁ గలువకరణిఁ
తే. జెలఁగు భద్రాచపలమబ్బుబలె సుదంత, మణిశిరగర్జితములఁ గేకిమతిఁ గళింప
కన్యమొగమున లక్షణాకాంచిమృగమ,దేంద్రమణిరేఖ నొప్పొకయెడల శౌరి.

చ. చికిలికడానిక్రొమ్మెఱుఁగుచెక్కులి నొక్కిన నొక్కసీలకై
శిక నిలువెల్లఁ బెంజెమటచిత్తడి హత్తఁగఁ గన్నుమోడ్చి చే
ష్టకుఁ బ్రతిలేక లోఁ బరవశస్థితి నూరకయున్న నెంతసా
త్త్వికమని భావగర్భితగతిన్ హరి ముంచుఁ ద్రపాపయోనిధిన్. 114

మ. వివిధోద్యానలతాకుడుంగముల గోవిందుండు మాధ్వీకబిం
దువులం దోఁగిన మాధవీలతికపొందుం జెందుపూగుత్తులన్
లవలీపత్త్రములన్ గణించి యొకతెన్ లజ్జాన్వితం జేయుచున్
గవయన్ మైఁజనుదోయిఁ జెక్కుఁగవ వాఁకల్ గన్నస్వేదస్మృతిన్. 115

మ. ప్రసవాకల్పితతల్పసీమ నొకతేఁ బ్రాయంపుఁబూఁబోఁడి నిం
పెసఁగన్ గూడి సుఖించి వేఱొకతె పేరే తప్పి వాక్రుచ్చి చి
ల్కసమాఖ్యం బ్రకటింప నల్కసన వాల్కందోయి బెళ్కన్ హసిం
ప సరోజేక్షణుఁ డెంచెఁ బూర్వభవసౌభాగ్యంబు భావంబునన్. 116

మ. ఒకమంథాచల మాత్మరూపమున నుద్యోగించి పైఁ దాల్పనో
పక కూర్మాకృతిఁగన్నవెన్నుఁ డొకచోఁ బైకొన్నఁ బ్రాయంపుబా
లిక బల్సిబ్బెపుగుబ్బగుబ్బలులు కేళిన్ ఱొమ్మునన్ గ్రమ్మి పా
యక యున్నన్ సహియించుటం గనుట నైక్యంబంచు నెంచన్ దగున్. 117

ఉ. కావిమెఱుంగుమోవి నునుఁగాటుకరేక ప్రియాంఘ్రిలాక్షకుం
దావగుపేరురంబు గల తన్ గని వేఱొకయింతి కిన్కమో
మావలఁ జేయఁ జూపు నలు పన్నను నవ్వినదాన నైల్యముం
బోవ నురోమణిప్రభలఁ బొందును శౌరి ద్వితీయశంకరున్. 118

క. ఈలీల నీలవర్ణుఁడు, స్త్రీలం దమి నేలుకొని విశేషించియు స
త్యాలోలేక్షణ నెంతయుఁ, బాలించుం జను వొసంగి పరమప్రీతిన్. 119

సీ. పట్టంపుఁజేలులలోపల నెల్లఁ దను మెచ్చి చన విచ్చి తమి హెచ్చి మనుచుననుచు
నొకపువ్వు భీష్మకన్యక కిచ్చె నని తాను గినుకఁ బూనిన వేఁడుకొనియె ననుచుఁ
దనతోడ గరుడవాహనము నారోహించి దేవతాపూజ లందించె ననుచుఁ
బాకశాసను గెల్చి పారిజాతము దెచ్చి తనకేళివనములో నునిచె ననుచు
తే. సకలసౌభాగ్యసౌందర్యసౌకుమార్య, లక్షణంబులఁ దానె శ్రీలక్ష్మినను చు
నన్యకాంతల సరకుసేయక మదించె, నంతకంతకుఁ బొంగి సత్యాలతాంగి. 120

ఆ. ఈగిమ్రాను దెచ్చి యిచ్చి మచ్చిక సేయఁ, బంకజాక్షి యిటు లహంకరించె
నింగలంపుమంట నింధనంబులు వైచి, నెయ్యి వోయ మఱియు నిగుడుకరణి. 121

వ. తత్కాలంబున. 122

చ. నరకుని ద్రుంచి దైవతవనద్రుమముం బెకలించి ద్వారకా
పురి కరుదెంచి పక్షికులభూషణుఁ గాంచి ప్రయాణశత్రుసం
హరణముఖప్రయోజనములందు భరించుట కీవు గల్గ దు
ష్కరపుఁబనుల్ ఫలించె నని శౌరి ఖగేంద్రుని గారవించినన్. 123

సీ. జవసత్త్వములయందు సకలలోకములలోఁ దనయంతవాఁడు లేఁ డనెడుమాట
వైష్ణవాగ్రణులలో వైనతేయుఁడె గాక ఘనుఁ డెవ్వఁ డని పెద్ద లనెడుమాట
యేకార్యమునకు నీవేకదా! సాహాయ్య మని జనార్దనుఁ డప్డు దన్నమాట
విశ్వంభరుం డైనవిష్ణుని భరియించు నెంతవాఁ డని భక్తు లెంచుమాట
తే. దనమనంబున గోచరించిన నొకించు, కేనియు వివేక మెంచక దానవారి
కెపుడు దనకంటెఁ బరమాప్తుఁ డెవ్వఁ డనెడు, గర్వము జనించె నావేళ గరుడునికిని.

క. వినతానందన సత్యావనితాదుర్మదము లెఱిఁగి వనజాక్షుఁడు త
జ్జనితాహంకృతు లడఁచుట, కొనరిక గలయొకయుపాయ మూహించు నెడన్. 125

సీ. కైలాసశిఖరిఁ బేరోలగంబై పార్వతీదేవితోఁ గూడి దివిజు లెన్నఁ
బరమేశుఁ డున్నఁ దుంబురునారదులువచ్చి కొలువుమ్రొక్కు లొనర్చి గూరుచున్న
తఱిఁదుంబురుఁడు మున్ను తాను గానము చేసి రక్తి గన్పింప నారదుఁడు వెనుక
వినికిచేసిన మెచ్చి విశ్వేశుఁ డిప్పుడు పాట నీటయ్యె నన్మాట పలుకు
తే. నంతఁ దుంబురుండు నాదుగానములోన, నితనిగానములోపల నెద్ది రక్తి
యనిన నీరక్తి నలువ సత్యమునఁగఁ దేర్చు, సత్యమున కేఁగుఁడన్నఁ బ్రసాద మనుచు.

చ. ఇరువురు త్రోవలోఁ జనుచు నెవ్వఁడు నావలెఁ బాటపాడ నే
ర్పరి? యని సారె నారదుఁడు పల్కె నిఁకేటికిఁ బాలు నీరు నే
ర్పఱుచుహంసమాయి వెక్కుదారి పల్కెడు నూరక దమ్ముటంచుఁ దుం
బురుఁ డన నిట్టు లొండొరులు పోరుచుఁ జెచ్చెర ధాతపాలికిన్. 127

చ. చని భాషాధిపుఁ గాంచి మ్రొక్కి యని రోస్వామీ! మహేశానుకో
ల్వున సంగీతము చేసి గానమున మాలో రక్తి యెవ్వారి ద
న్నను గౌరీపతి బ్రహ్మ దీర్చు జమఁ డన్నన్ గీతనిర్ణేత వీ
వని యేతెంచితి యేర్పరింపఁగదవే యన్నన్ వచోనాథుఁడున్. 128

మ. వరసంగీతకళానిరూఢి సములై వర్తిల్లియున్ దుర్మద
స్ఫురణం బోరెదు వీరిక్రొవ్వడఁతు నంచున్ బుద్ధి నూహించి నా
తరమే? తీర్పఁగ మీపరస్పరవివాదం బార్పఁగా ద్వారకా
పురవాసుం డగు హైమవాసుఁ డెఱుఁగున్ బొండన్న లో నుబ్బుచున్. 129

చ. నలువకు మ్రొక్కి తుంబురుఁడు నారదుఁడుం దమతారతమ్యముల్
దెలియుటకై ధరాస్థలి కుదీర్ణరయంబున డిగ్గి పర్వతం
బులు పుర ఘోష పక్కణ తపోవనభూములు చూచుచుం గుశ
స్థలి మణిసౌధశృంగగతతారక ద్వారకఁ గాంచి వేడుకన్. 130

చ. శరనిధిఁ బుట్టువండి బహుసంపద సొంపయి లోకమోహన
స్ఫురణ వహించి మేలుగని సొంపరి పోవని నీటుమీటుగా
హరి కనురక్తిగుల్కఁ గలయప్పురలక్ష్మి నుతించుచున్ వియ
చ్చరమును లందుఁ బోయి హరి సత్యగృహంబున నప్పు డుండుటన్. 131

ఉ. అంతయుఁ దా మెఱింగి చని యంతిపురంబునఁ గొన్నికొన్ని క
క్ష్యాంతరముల్ క్రమించి మఱియావలఁ బోవఁగరామి స్వామి యే
కాంతమువేళఁ గాన నొకకంచుకిఁ బిల్చి మదాగమంబు శ్రీ
కాంతున కింత దెల్పు మన గ్రక్కున వాఁడును బోవ నయ్యెడన్. 132

సీ. చెలి యూనుమడుపు లిచ్చినఁ గైకొనక పంటఁ గొఱికి యిమ్మని వేఁడుకొను బెడంగు
నంగన యటు లియ్య నందుచో మోవిచుఱుక్కన మొనపంట నొక్కుదుడుకు
కినిసి యాదులకు జంకెనతోడ విరిఁబోఁడి మోముమలంచిన మ్రొక్కుహాయులు
నందున నొకకొంత యలుకదీఱిన ముద్దుగుమ్మ చెక్కిలి ముద్దుగొను విలాస
తే. మమర సకినలపట్టెమంచమునఁ దలిరు
పాన్పుపై సత్యతో నున్న పద్మనాభు

తోడ నీవలికడ నుండి తుంబురుఁడును
నారదుఁడు స్వామి! వచ్చియున్నా రనుటయు. 133

సీ. అనుడి చెవిఁ బడ నంత బంగరు చేలచెఱఁగులు నేలపై జీరిపోఁడఁ
దటుకున లేచి పుక్కిటికప్పురపువీడె ముమిసి యత్తటి నున్నయూఁడిగంపు
నెలఁతచే గిండిపన్నీట గండూషించి యడుగుఁగెందమ్ములఁ దొడిగియున్న
మినుకుపావలు విడ్చి కనుసన్న సత్య కెంగేలఁ దమ్మిపసిండిగిండి పూని
తే. వెంట నేతేర దేవర్షి విభుని కెదురు
గాఁ జని నమస్కరించి యర్ఘ్యంబు పాద్య
మొసఁగి తగురీతిఁ దుంబురు నుపచరించి
తోడుకొని తెచ్చి బంగారు మేడమీఁద. 134

ఉ. వారిజరాగపీఠములు వారిరుహాక్షులు మున్నె యుంచినన్
వారలఁ గూరుచుండ నిడి వారియనుజ్ఞ సువర్ణపీఠిపై
శౌరి వసించి నాయెడకుఁ జయ్యన మీరిపు డేఁగుదేరఁగాఁ
గారణ మేమి? తెల్పఁదగు గాయకరత్నములార! నావుడున్. 135

శా. వీణాపాణి వచించెఁ గృష్ణ! వినుమద్విఖ్యాతగీతోన్నతిన్
స్థాణుం బల్లవితాత్తుఁ జేయ నతఁ డెంచన్ మేము మాపాటలన్
రాణింపం గల దెద్ది? యన్న విధి దీర్ప న్నేర్చు నాఁ బోవ నా
వాణీదేవుఁడు మిమ్ముఁ జూపెఁ దగ మావాదంబు దీర్పం దగున్. 136

క. ఆకృతి నేకం బైనను, గాకము పిక మనుచు స్వరముగతి దెలియుఁగదా!
యేకడ మాధవసన్నిధి, మా కేల వివాద మనిన మాధవుఁ డాత్మన్. 137

చ. మొకరితనంబుతో వెనుకముందర రెఱుంగక తామె గాక వి
ద్యకుఁ బ్రభు లైనలీల దురహంకృతిఁ బోరెడువీరితోడ స
త్యకు ఖగరాజుకుం గలమదం బడఁగింపఁగ వేళ యయ్యె నే
నొకటికిఁ జూడఁ దోడుపడె నొండొకనేఁత విధాతచాతురిన్. 138

ఆ. గానలీల వీరి ఘనశౌర్యజవములఁ, బక్షిరాజు భక్తిపటిమ సత్య
నడఁప సుగుణవంతు హనుమంతుఁ బిలిపింతు, నని తలంచి వారి కనియె శౌరి. 139

శా. మీసంగీతకళావిలాసములలో మే లెంచ గానాదినా
నాసారస్వరహస్యవేది సకలామ్నాయాంతవిద్యాఖ్యభా
మాసర్వంకష శేముషీనిధి హనూమద్బ్రహ్మ యట్లౌట నేఁ
డాసర్వజ్ఞునిఁ బిల్వఁ బంతు నని నాగారాతిఁ జింతించినన్. 140

సీ. తెలిదీవికడనుండి దిగ్గన నెగయుచోఁ బసిఁడిపేరిసుము నల్దెసల మసలఁ
దళుకుబంగరువుఱెక్కలగాలివడి దూలి లెక్క కెక్కువగాఁగఁ జుక్కలురుల
నుదధులు మెయి వీఁకఁ జెదరిపో బలిసద్మమందహిఫణు లిట్టు నట్టు సురుఁగ
బలుమేని కెంజాయ నలినభాండకటాహ మట నిండి రవితేజ మపహరింపఁ
తే. జిలువమేపరి తలఁపులోపలనె వచ్చి
వినతుఁ డై యిచ్చఁగలగచ్చుతనము హెచ్చ
నేమికార్యంబు ఘటియింతు నెఱుక సేయుఁ
డనిన లేనవ్వుతో శౌరి యతని కనియె. 141

మ. ఘనతేజోబలయుక్తి నీసములు వక్కాణింపలేరే కదా
విను మీ రిర్వురు గీతనిర్ణయము గావింపంగ నన్ గోరి వ
చ్చినవా రిప్పుని గంధమాదనగిరిన్ జెన్నొందుసామీరిచే
త నగుం గావునఁ దోడి తె మ్మిచటి కుద్యద్వేగి వై నావుడున్. 142

ఆ. చెఱకువిల్తుతండ్రి చెప్పినమాటలు, మొఱకుఁదనముకల్మి సరకుగొనక
కఱకుకడిమి నతని బెరుకుగా నెంచుచు, నెఱుక మాలి గరుడుఁ డిట్టు లనియె. 143

శా. నాసత్త్వోన్నతి నాజవద్రఢిమయున్ నాభక్తిసంపత్తియున్
గాసిం జెందఁగఁ జేసి క్రోఁతిఁ బిల వేగం బేఁగు మన్నావ నా
యాసంబేల ఘటించి తిట్టిపని నా కర్హంబె నానాఁటికా
హా! సన్మానము లెస్స చేసితివి బాగాయెన్ యశోదాత్మజా! 144

శా. హీనాధిక్యము లెంచి పంచితివొ! న న్నేమాడ్కిఁ బొమ్మంటి వా
హీనాత్ముం గపిమాత్రుఁ బిల్చుటకుఁ బోసి యొక్కవేగంబునం
దైనన్ నాకు సమానుఁడే? పలుకు లేలా? నీవె యిట్లాడఁగా
నేనా కా దనువాఁడ నం చడలుపక్షీంద్రున్ నిరీక్షించుచున్. 145

క. ప్రాధాస్మదీయమాయా, వ్యాధాత్ముఁడు గాన కానఁ డూహాపోహల్
మూఢాత్ముఁ డని తలంచుచు, గాఢాలింగనము చేసి కమలాక్షుఁ డనున్. 146

శా. పక్షిశ్రేష్ఠ! విచార మేమిటికి? మాభక్తుండ వై యుండియున్
సాక్షాదీశుఁడు వైష్ణవాగ్రణి భవిష్యద్బ్రహ్మ సామాన్యుఁడే
యక్షద్వేషి? తదుజ్జ్వలత్కదళికోద్యానంబు దుర్లక్ష్య మా
త్ర్యక్షబ్రహ్మలకంటె నున్నతుఁడ వీ వౌ టెంచి యి ట్లాడితిన్. 147

క. లావరి వని బలురయమునఁ, బోవఁగలా వనియు నిన్నుఁ బొమ్మన్న నయో!
నావచనము జవదాఁటుదు, రే? విహగకులేంద్ర! యనుహరికి గరుడుఁ డనన్. 148

ఆ. ఉత్తమంపుఁగెంపు నిత్తడిఁ జెక్కిన, రతనమునకు నిందరానిలీలఁ
దారతమ్య మెఱిఁగి దాసు నేలనిచేని, కింతె కాని వాని కేటిహాని? 149

ఉ. తావకభాషితంబు జవదాఁటుదునే యిదె గంధమాదన
గ్రావముఁ జేరి వానరుని రమ్మనిపిల్చెద రాకయున్న నా
లా వెఱుఁగండె యంచు నిటలంబున నంజలి సేర్చి మ్రొక్కి ప
క్షావహహాటకాద్రి యొకదా! యన నాయన సత్వరోద్ధతిన్. 150

శా. వ్యోమాధ్వంబున నేఁగసాగె నురుపక్షోద్వేగఝుంఝామరు
త్సామర్థ్యంబున గట్టుగుంపు వదర యోషాయుక్తి వైమానిక
స్తోమంబుల్ చెదరన్ దిశాళి బెదరన్ ద్యోగంగపాంసుచ్ఛటా
సామగ్రిం గదురం దురంతజవచంచత్సాహసాహంక్రియన్. 151

వ. చని చని తనయగ్రభాగంబున నుగ్రకరాదిగ్రహనివహోపరిమార్గపరిగ్రహణో దగ్రజాగ్రన్నిజశిఖరముఖరచితగంగాతరంగిణీ రంగద్గాంగేయకమలముఖాస్వాదనంబును నిజాంధిత్యకాస్థితాదిత్యకాంతశాంతకాంతాతిశీతలగీతలహరీసల్లలితవల్లకీవాదనంబును ఘనఖనిస్థలీఘనీభవద్ధగద్ధగితబహిర్గతమణిగైరికధాతురాగవిచిత్రప్రభాస చిత్రాంబరలక్ష్మీసమాచ్ఛాదనంబును విలోకమాత్రప్రవర్తితానేకజనుస్సంపాతకల్మష పరంపరావిభేదనంబును నగుగంధమాదనంబు గనుంగొని తద్ధరాధరమధ్యంబున మలయ పవనచలితలలితసువర్ణపర్ణంబులు మెఱపులయొఱపు నెఱప నసమకుసుమగుళుచ్ఛ గళజ్ఝరీభూతమరందబిందువులసోన వానవోలికన్ భూనభోంతరాళంబుల సరాళంబు లెనయఁ దదీయవాసనలపై నాసచేసి డాసినమిళిందరవంబు లుఱుములగరిమ పెరిమ గన నప్పటప్పటి కుప్పతిల్లుకప్పురంపుటురవడివడగంటిచాలు నేలుకొన నంబరంబొరసి దట్టంపుసీడలగబ్బిం బ్రబ్బునబ్బురంపునబ్బులయబ్బునం బొదలుకదళంబులయిరువంకలఁ గ్రేంకారంబు లొనర్చుచుఁ బురులు విచ్చుచు విచ్చలవిడిఁ బేరెంబులు వాఱుమయూరంబులబారు చేరువయీఱంబులదారిం దారసిలు తెఱగంటి యొప్పులకుప్పల జిగిగొప్పకొప్పులయొప్పు తమచొప్పున మెప్పు గనంగఁ బెనంగొను ననుంగుఁదనంబునం గదియ నుదరిపడి కరకంకణంబులు గల్లనఁ జప్పటలు చఱచి వెఱచి పఱచి గొల్లున నవ్వుజవ్వనుల నువ్వంపునవ్వువెన్నెలఁ గరంగి జాలువాఱు నెలరాలనీరు పటికపుబానల ముంచి తమప్రోదిసేయుఁగొజ్జెంగపాదుల నుజ్జగించు జడ దారిపడఁతులనడలబెడం గభ్యసించుటకం చలసంచరించునంచలచలద్గరుదంచలవ్యాజ నంబులు శ్రమం బపనయింపఁ దపంబు లొనరించుతపోనిధులకధిష్ఠాననిదానంబు లై యభీష్టప్రదానంబుల నిరవుకొని పరిపరివిధంబుల మున్నువిన్నకిన్నరుల చిన్నప్రా

యంపుఁగన్నియల పాటలదీటల రార రాగంబు లొనర్చుకోయిలయేలనాఁగలబా
గలవడుమరుత్కుమారుపారావారలంఘనాదిబిరుదప్రచారంబులు గావించుకీరకా
శారికావారంబులపొల్పు దెల్పుకల్పతరుశాఖల ప్రేలుచెలు లన లతకూనలు చిఱుత
తెమ్మెరల మరలుటలనెపంబున నటింప మెచ్చి వసంతుం డొసంగుబిరుదుపావడలతే
వ తావుకొనఁ దావులకుఁ దావలం బై యీవలావల నావహిలుపూవుఁదేనియ నాని
పుప్పొడిదుమ్ములఁ గ్రమ్మినపచేళిమఫలప్రచయప్రచురరుచివిలసద్రసవాహినులమోహ
నీయం బై యసమయంబున నైనం దలంచినఁ దత్తదుచితసుఖంబు లొసంగం గల
ప్రభావంబునం బొసంగి సంగీతరతావాసం బయ్యును సంగీతరతావాసం బై పరిగత
సుమనోరజం బయ్యును పరిగతసుమనోరజం బై బహుతరద్విజసంతానశోభితం
బయ్యును బహుతరద్విజసంతానశోభితంబై నిత్యముక్తాస్పదం బయ్యును నిత్యముక్తా
స్పదం బై మాధవాశ్రయంబు గావున సరసపద్మాకరం బై భాస్వత్ప్రభావభాసురంబు
గావునఁ దమోనివారకం బై దుర్నిరీక్ష్యంబై నకన రంభావనంబు పొడఁగని. 152

శా. ఛాయావర్ధనవైఖరిం గళితభాస్వద్బింబదీవ్యత్ఫల
శ్రీయుక్తిన్ సురసాదృతిస్ఫురితకీర్తిం గేసరప్రీతిసం
ధాయిత్వాప్తి నిజేశుఁ బోలినవనిం దాఁ జొచ్చి యింద్రాయుధ
చ్ఛాయన్ లోపల వాలసాలము రహించం గాంచి చిత్తంబునన్. 153

సీ. శ్రీగంధమాదనాభోగకర్బురమణి శ్రీ లెల్ల నొకదారిఁ జేరినొక్కొ
యారామలక్ష్మి శృంగారార్థము నహించుకాంచనాంచితరత్నకాంచి యొక్కొ
సిద్ధయోగీశ్వరుల్ సిద్ధౌషధము లొక్కకడ నించి యుంచినకణజ మొక్కొ
కడుఁబెద్దకాలంబు పుడమిఁ దాల్చినశ్రాంతి యడఁగిపోఁ గూర్కుశేషాహియొక్కొ

తే. గాక తను నెవ్వరికిఁ గానరాకయుండ
గాడ్పుకొమరుండు గట్టిగాఁ గట్టినట్టి
వజ్రసాలంబొకో యని వైనతేయుఁ
డంతికంబున కరుదెంచి యట్టె కాంచి. 154

ఉ. పోల సెఱింగి హా తెలిసెఁబో యొకసాలముపోలికన్ వృథా
స్థూలము వాలముం బెనఁచి చుట్టును జుట్టుకయున్నఁ బక్షవ
చ్ఛైలవిఖండనప్రవణశస్త్రభయాపహమద్గరుచ్ఛటా
ఖీలమరుత్పరంపరలు ఛేదిలఁజేయక రిత్తవోవునే? 155

ఆ. చుట్టు నట్టుకొట్టి యిట్టట్టు పడఁబెట్టి, గట్టిచట్టుపలను బుట్టుగాడ్పు
బిట్టు మట్టుపెట్టి యట్టెపైఁ దొట్టగ, నిట్టిక్రోఁతినలఁపకేల? కలఁగు. 156

చ. తుదమొద లేమియుం గనక తుచ్ఛపుఁబుచ్ఛపుఁగోటలీల నా
కెదురుగ నొడ్డి తా నడుమ నెంతయు రాజసవృత్తి నున్నవాఁ
డెదురును ద న్నెఱుంగఁ డతిహీనుఁ డనంగను శౌరి తద్దయున్
జదురులు చెప్పె జొప్పడునె జాతికొలందియె కాక బుద్ధియున్. 157

చ. మహి వడు గొక్కరుండె శతమర్కటతుల్యుఁడు నాఁగఁ గ్రోఁతియై
యహహా! వటుండు సైన మఱి యంతటికంటెను జేష్ట లెచ్చవే?
తహతహఁ జెంద నేమిటికిఁ? దా నెదురానొకొ మద్గురున్నరా
న్నిహతికిఁ జూత మంచు ఖగనేత భయంకరహుంక్రియార్భటిన్. 158

క. ప్రళయాబ్ధినడుమ సైకత, మొలసినగతి విలయకాలహుతవహు నార్పన్
సులభమతి నొరయుశలభము, బలెఁ గపివాలంబు విహగపతి కదిసి వెసన్. 159

సీ. పటపటార్భటి దిశాపటలి దీటుకొనంగఁ గఱకుటెక్కలగాడ్పు గడలుకొల్పి
కహకహధ్వనిఁ ద్రిలోకములు నాకంపింపఁ జండతుండంబున సారె వొడిచి
చిటచిటార్భటి నేత్రశిఖి నిప్పు లొప్పారఁ బదనఖాంకురహతుల్ పరిఘటించి
కలకలధ్వని సుధాంధులగుండె లదరంగ మింటి కుద్గతి దాఁటి మీద దుమికి

తే. పట్టు దప్పింప నిట్టట్టు చుట్టు దిరిగి, వీగి సన నొక్కదెస వేఁగుగాఁగ దూఱి
యంగము సెమర్ప నాదిమధ్యాంతరహిత, వాలసాలంబుఁ దెమలింపఁ జాలకపుడు.

సీ. మత్పక్షవిక్షేప మారుతాహతి వకావక లగు నాచక్రవాళ మైన
మచ్చంచునిహతి దుమార మౌ జరఠకూర్మాధినాథునిచరమాంగ మైన
మత్పాదనఖరముఖోత్పాదనమునకు ధూళి యౌ శక్రదంభోళి యైన
మద్దివ్యమూర్తిశుంభద్ఘర్షణంబున గులగుల లౌ నాదిఘోణి యైనఁ

తే. బగుల దగలదు నొగులదు బలుపు చెడదు, వానరునితోఁక కిట్టిమర్యాదమహిమ
యెట్లు ఘటియిల్లెనని యెంచి యీసు పెంచి, తోఁక కెగఁబాఱియవతలదుముకదలఁచి.

ఉ. అండజమండలేశ్వరుఁ డుదగ్రహిరణ్మయపక్షదీధితుల్
చండమరీచిరోచులకుఁ జా టొనరింపఁ బ్రచండమారుతో
ద్దండజవంబుతో నెగసి దారున నేఁగఁగసాగెఁ బద్మగ
ర్భాండము దాఁటి చన్నప్లవగాధిపువాలపుఁగోట వెంబడిన్. 162

మ. గణుతింపన్ వసపోనభానునికడన్ ఖద్యోతమున్ సింధురా
గ్రణిచెంతన్ మశకంబు పూర్ణశశియోరం జుక్కయుం బోలి తే
త్పణివిధ్వంసి కపీంద్రువాలతికాప్రాకారమధ్యంబునం
దణుమాత్రంబుగ గానుపించె సురలత్యాశ్చర్యముం బొందఁగన్. 163

చ. పొడవుగఁ బోయి పోయి ఖగపుంగవుఁ డంగము చెమ్మరింపఁగా
వడి చెడి గుండె తల్లడిల వక్త్రము వెల్వెలఁ బోవఁ బాదముల్
తడఁబడ నీఁకలం జడిమ దార్కొని మారుతివాలసాలముం
గడ గనలేక కాఁకఁ బడి గర్వము దక్కియుఁ దక్క కక్కడన్. 164

ఉ. దంటతనంబె కాని యుచితజ్ఞత లేదు వనాటుఁ డౌట నా
వంటిమహామహుండు దనవాలముఁ బ్రాఁకఁగ నూరకున్నవాఁ
డొంటిమి యేల? ముందరఁ బ్రియోక్తులఁ బిల్చెదఁ బల్కఁడేని నా
బంటుతనంబు జూపఁగ నెపం బగుఁ గా కని నిశ్చితాత్ముఁ డై. 165

ఉ. బెట్టుగ నోకపీంద్ర! నినుఁ బిల్చుకరమ్మనె శౌరి ద్వారకా
పట్టణవాసు డచ్యుతుఁడు పద్మదళాక్షుఁడు గృష్ణుఁ డింపు లోఁ
బట్టఁగ వేగ రమ్మనుచుఁ బల్మఱుఁ బిల్చిన రామభక్తిసం
ఘట్టితబుద్ధి యాటఁ గపి కర్ణపదంబునఁ బెట్టకున్నెడన్. 166

మ. అవురా! క్రోఁతికి నింత వచ్చె నిదిగాదా వింత! బ్రహ్మాదిదై
వవరుల్ సైతము భీతి నెవ్వనినుడిన్ వర్తించుచుం గొల్తు ర
ట్టివిభుం డంపెను రమ్మటన్న విని రాఁడే మారు మాటాడఁడే
చెవుడా యిట్టివివేకహీను నిఁక నే శిక్షింతు నం చుద్ధతిన్. 167

చ. పదనఖరాజిఁ బై నదిమిపట్టి శతారము మీఱుముక్కునం
బొదివి కపీంద్రువాలలత బోరన వెన్కకుఁ బెల్లగిల్ల నీ
డ్చెద నని కంట సిప్పుకలు చిప్పిల నిట్టటు చుట్టు నూఁగఁగా
నది మదిలో నెఱింగి దరహాసముతోఁ గపిసార్వభౌముఁడున్. 168

సీ. అలవోకవోలె వాలాగ్ర మొకించుక విదలించినంత నవ్విహగవిభుఁడు
మొదటఁ బట్టినపట్టు వదలి తన్మారుతోద్రేకంబునను సేకరింపలేక
మురముర జెక్కలు మొరయ నుద్భ్రాంతుఁ డై గిరగిర చక్రంబుక్రియఁ దిరుగుచు
వెఱ బెండువడి యొడ లెఱుఁగక దిగచెమ్మటలు గాలువలువాఱ బలిమి జాఱఁ.
తే. బృథివి చలియింప దశదిశల్ బెగడు కుదువ,జగము లచ్చెరుపడ మేరునగము పెకలి
వచ్చెనో! యని ద్వారకావాసు లగలఁ గొలువులో వచ్చి గుప్పునఁ గూలఁబడియె.

క. పడి వడి యడంగి నెత్తురు, బుడబుడఁ గ్రక్కుకొని యొడలిపోఁడిమి చెడి సొం
పెడలి బలుజెక్క లగలం, బడలిక మూర్ఛిల్లి విన్నఁబాటున నున్నన్. 170

ఉ. అన్నలినాక్షుఁ డాతఁడు నిజాగ్రతలంబున వీతచేష్టుఁ డై
యున్నవిధంబు లో నెఱిఁగియున్ మఱియేమి యెఱుంగనట్ల యి

ట్లెన్నఁడు విన్నఁబాటు గనఁ డెవ్వరిచే నిపు డేమి వచ్చె నీ
పన్నగవైరికిం జుదరిపాటునఁ బీరము డిగ్గి గ్రుక్కునన్. 171

ఉ. బంగరుచేల జాఱ నిరుప్రక్కల రుక్మిణి సత్య యేఁగుదే
రంగ విహంగపుంగవుకుఱంగటికిం జని కూరుచుండి య
య్యంగమునం దొఱంగురుధిరాశ్రుకణశ్రమవార్ఝరంబు లె
ల్లం గడిగించి యెత్తి తొడలం గదియించి దయాసమగ్రతన్. 172

సీ. మేనిక్రొందడి డింద మిహిమసందనపుఁజేలచెఱఁగునఁ దుడిచి మైఁ బొరలిపడిన
యురవడి నిటు నటు నెరయు పేరెఱకలఁ గలచిక్కు లెడలించి కలయ దువ్వి
తల కెత్తుగాఁ గేలుదామర యిడి కర్ణములఁ బాఱఁ గపురంపుఁబలుకు లూఁది
విరిఁబోఁడికెంగేలిమరువంపుసురఁటినెత్తావితెమ్మెరసోఁకుఠీవి నొసఁగి

తే. తత్తదవయవవేదనల్ తలఁగ నల్ల
నల్లఁ బడవుచు నిజకటాక్షామృతమున
నుసురు నెసకొల్పఁ బిమ్మట యుడిగి పులుఁగు
కన్నుఁగవ విచ్చి నలుదెసల్ గలయఁ జూచి. 173

మ. తొడపైఁ దన్నిడి శ్రాంతి వాపెడుముకుందుం గాంచి లజ్జించి దం
దడి నెందం బల వాంచియున్నపులుఁగుం దర్శించి యిం దీగతిం
బడ నేలా? నినువంటివాని కిటులం బాటిల్లెనే! మారుతిం
దొడరంబోవుగదా! వనాటుఁ డని సీదుర్బుద్ధి ప్రేరేఁపఁగన్. 174

ఉ. హెచ్చినభక్తి రాము భజియించుచుఁ బల్కకయున్న గర్వి గా
నెంచి యశక్తిదుర్జనత లేమి ఘటించితొ? రామకింకరుం
డించుక కోపగించిన సహింతువె? యాతఁడు దక్క నిన్నుఁ గా
రించఁగ నన్యుఁ డేఁడి? వివరింపుము మాటికిఁ గొంక నేటికిన్? 175

మ. హనుమంతుం డనుపేరు కర్ణముల డాయన్ బ్రహ్మరుద్రాదు లా
త్మనె కీర్తింతురు నాఁగ నన్యులకుఁ గ్రోధం బూనఁగావచ్చునే?
వినయోక్తుల్ ప్రకటింతువేమొ యని యవ్వీరాగ్రణిం బిల్వఁబో
మ్మని నిన్నంపితిఁ గాక యిట్లయిన నాహా నిన్నుఁ బొమ్మందునే? 176

ఉ. నా విని వైనతేయుఁడు ప్రణామము చేసి యెలుంగు రాల బా
ష్పావృతనేత్రుఁ డై పలికె నచ్యుత! నా కిఁక నేటికొంకు సం
జీవనదేవువాలలతచే నుడివోయె మదీయశౌర్యలీ
లావిభవంబు యుష్మదనులాపము గైకొనకున్కి నావుడున్. 177

ఉ. నవ్వి ముకుందుఁ డోయి ఖగనాయక! యెంతటివాని కొక్కడం
ద వ్వగు బుద్ధి యేల పరితాపము నే నని చివ్వ కీవు కాల్
ద్రవ్వకచువ్వె! జానకియు రాముఁడు రమ్మనిరంచు నొక్క మా
టవ్వటుఁ బిల్వ మిక్కిలిరయంబున వచ్చుచ టన్న భీతుఁ డై. 178

చ. ఒకపరిపోవఁ దోఁకతుద నూడ విదిర్చిన నింతవచ్చెగా
యిఁక నొకమాటు వోయి పిల సెక్కడ దోఁకనె చుట్టికొట్టునో
తికమక కోర్వఁజాల వడి దీరె గతుల్ గడతేఱ రావుసే
యకు మిఁకఁ గృష్ణ! నే వెఱతునయ్య సమీరజుఁదారిఁ జేరఁగన్. 179

చ. అన విని శౌరిచిత్తమున హాస్యరసంబును వత్సలత్వముం
బెనఁగొనఁ బల్కె నేమిటికి భీతిలెదోయి ఖగేంద్ర! రాముపం
పునఁ జనుదెంచినా ననిన మున్నటిలీల వహింపఁ డీవు పొ
మ్మనుచుఁ గవుంగలించిన జొహారిడి యాయన పోయి చెచ్చెరన్. 180

ఉ. వానరచక్రవర్తిబలువాలముచెంగట నిల్చి యోవిధీ
శానముఖాదితేయనుత! సద్గుణరత్నవిధేయ! యాంజనే
యా! నిను సీతయున్ రఘుకులాగ్రణి రమ్మని రిప్డు ద్వారకా
స్థాననివాసు లై యనువచస్స్థితి యించుక వీనులం బడన్. 181

మ. అతిశీఘ్రంబున లేచి కన్గొలఁకులన్ హర్షాశ్రువుల్ జాఱ నా
నతుఁ డై కేల్గవమోడ్పు నెన్నుదుటఁ జెందన్ మిక్కిలిం గొంచెమై
యతనిం గాంచి మహాత్మ! నీవలన నేఁడాలించితిన్ భక్తసం
తతచింతాఘభిదాసమర్థములు సీతారామనామార్థముల్. 182

మ. జపముల్ మేల్ కనె నాతపంబు లలరెన్ సంకల్ప మీడేఱె నన్
విపులాకన్యయు స్వామి పిల్వ మనఁగా నీ విందు రా నైన నీ
కపరాధం బొనరించితిం దెలియలే కజ్ఞాని మన్నింపు మీ
కృప నన్నన్ ఖగరాజు నమ్రుఁ డయి పల్కెన్ భక్తిసామీరితోన్. 183

మ. త్రిజగత్సేవ్యుఁ డవప్రతర్క్యమహిమోద్దీప్తుండ వశ్రాంతరా
మజపధ్యానసుధాధురీణమతి వామ్నాయార్థనిర్ణేత వీ
వజహాద్ధైర్యుఁ డ విట్లు పల్కఁదగునే యయ్యా మదీయాపరా
ధజనుష్కోటిఁ దలంప కేఁదగదవే త్వద్దాసుఁడన్ నావుడున్. 184

శా. పక్షిశ్రేష్ఠుని నిండుకౌఁగిటను సంభావించి వెన్వెంట ధూ
మ్రాక్షధ్వంసనుఁ డేఁగుదేర వినయవ్యాసక్తిఁ దోఁకొంచుఁ బు

ణ్యక్షేత్రక్షితిభృత్తటాకతటినీనానాశ్రమశ్రేణికా
వీక్షానందముఁ జెంది ద్వారకపురోవీథిన్ బ్రదీపించినన్. 185

శా. సందర్శించితె ద్వారకాపురి ధరాజామాత సీమాతతో
నిందున్నాఁ డని పుల్గుఱేఁ డనఁ బ్లవంగేంద్రుండు కేల్మోడ్చి మ్రొ
క్కం దోడ్తో దరియంగఁ జొచ్చి హరిరంగన్మందిరాళిందమున్
జెందం దా నట పోయి శౌరిఁ గని వచ్చెన్ స్వామి దాసుం డనన్. 186

శా. శ్రీరామాపతి సత్యభామ కను నీరేజాక్షి! సామీరి నీ
తారాముల్ పిలిపించినా రనిన సత్యం బంచు వచ్చెం దదా
కారంబుల్ వహియింపకున్న నగునే కాఁబట్టి నేఁ జెందెదన్
శ్రీరామత్వము నీవు సీత వగుమా శీఘ్రంబుగా నావుడున్. 187

శా. వ్రీడారూఢి మొగంబు వాంచి మిగులన్ రీఢాత్మ యై మారుమా
టాడం జాలక రూపభాగ్యజనితాహంకారముల్ దాఱుటన్
గోడం జిత్రములీల నున్న నగుచున్ గోవిందుఁ డుద్యజ్జగ
త్క్రీడాప్రౌఢచరిత్ర భీష్మకసుతం గ్రేఁగంట నీక్షించినన్. 188

సీ. నెలవంగడపురాచకలువరాజన్నంపుఁ బుడమి నాఁగేటికొమ్మునను బోడమి
వలిగట్టుదొరఁబుట్టుచెలువచుట్టమువింటికోపు మోపడపుటుంకువను నొదిఁగి
యడుగుసోఁకున ఱాతినలరుఁ బాయపునాతి గానొనర్చిన ఱేనిఁ గలసిమెలసి
కవయేనుతలలరక్కసిమిక్కుటపుటుక్కడఁ జెక్కు ఘానిక్కి వడి గడించి

తే. తనరు నేకాంత యాకాంత తానె యగుచు
నట్టె యాకస్మికంబుగా నుట్టిపడిన
యట్టు కొలువున నున్నవా రచ్చెరుపడఁ
జెలువ సాక్షాత్కరించిన శ్రీహరియును. 189

సీ. తనునీలసౌధాగ్రతలమిళద్రత్నకుంభంబు నా మణికిరీటంబు వెలుఁగ
మాళికల్పకసూనపాళి మరందేచ్ఛ దొరయుతేం ట్లనఁగ ముంగురులు వఱల
లలితగల్లచ్ఛద్మలవలీదళోత్ఫుల్లకుసుమవైఖరి మందహాస మెసఁగఁ
గంధరాశ్రీగంధగంధలోలవినీలభుజగంబు లన దీర్ఘభుజము లమరఁ

తే. దత్తదవయవసముచితోదాత్తరత్న, భూషణోద్వృత్తిమునుపటిపొలుపు దెలుప
దాను శ్రీరాముఁ డై యంకతలమునందుఁ, గాంత నుంచి గరుత్మన్ముఖంబు గనిన.

ఆ. స్వామిచిత్త మెఱిఁగి సామీరియున్నక, స్యాంతరమున కరిగి యనఘ! రమ్ము
సమయ మయ్యె రామసంసేవ కన విని, నధికభక్తియుక్తి నరుగుదెంచి. 191

సీ. కులుకుమోవులదారి మొలకనవ్వులపేరి జిలుఁగువన్నెలగూరి చెలఁగువారిఁ
గొలుచుపుణ్యులకోరికల సెల్ల నవ్వారి నొసఁగుకూరిమి మీఱి పొసఁగువారి
మెఱసిపోనిమిటారి మెఱుఁగు చేరువవారి దము దెల్పుకళ లూరి తనరువారి
దనమనోగతి జారి చనక మించినభూరితరలీల నటఁ జేరఁదగినవారి

తే. జానకీరాఘవులఁ గాంచి సంభ్రమించి
యాత్మ నద్య కృతార్థోస్మి యని తలంచి
యనిలతనయుఁడు సాష్టాంగ మాచరించి
యంజలిఘటించి యిటు లని యభినుతించె. 192

రగడ.—

శ్రీధరిత్రికూర్మిపుత్రి క్షేమదాత్రి శరణుశరణు
సాధులోక బోధనైకజాగరూక శరణుశరణు
కమలనేత్ర కలుషజైత్ర ఘనచరిత్ర శరణుశరణు
సుమతిదీప శమిదురాప శ్రుతికలాప శరణుశరణు
కిసలపాణి భసలవేణి కీరవాణి శరణుశరణు
అసమధైర్య ప్రసవకార్య హరిచర్య శరణుశరణు
కరటియాన సుఖవిధాన గతినిదాన దానశరణు
సరసవేష పరమతోష సద్విశేష భాష శరణు
కరసరోజసురసమాజగతపయోజపూజ శరణు
తరణితేజ నతహరాజ త్యాగరాజరాజశరణు
శతకఖండ సమయచండచటులకాండకాండ శరణు
వితతధామ క్షితిపసోమ విమలరామ రామ శరణు
జనని నన్నుఁ గనిననిన్ను సకలసన్నుతాత్మఁ గంటి
ఘననతార్తి హననకీర్తి గలయుమూర్తిఁ జూడఁగంటి
సగుణపాళి నెగడుహాళి సలుపుకేళి వెలయు దీవ
జగము లెన్నఁదగి ప్రసన్నజనుల నున్నస్వామి వీవ
యెలమి హెచ్చి కలిమినిచ్చి హెచ్చుమచ్చికంటివీవ
జలధిలోన సకల మీనఁ జాలుమీనమూర్తి వీవ
కోరి యెంచువారి మంచుకూర్మి మించుబోటి వీవ
వారిప్రాపుఁ జేరి వీఁపువంక మోపుగొంటి వీవ
జడిమ మాని నుడవరానిసరణిఁ బూని వెలుఁగు దీవ

కడిమి జేరఁ బడమి కోరఁ గడిమి మీఱ నోఁపు దీవ
మదిని దృష్టి నొదవు సృష్టిమలయుయష్టి నొందు దీవ
కదిమి పుత్త్రుఁ బొదువు శత్త్రు గళితగాత్త్రుఁ జేసి తీవ
మిన్ను గాలి మన్ను కీలి మించు హేలఁ గాంచి తీవ
చిన్ని మాయ పన్ని దాయసిరులు వాయ మించి తీవ
వికృతి లేక ప్రకృతి నైకవిధులఁ జోక కెక్కు తీవ
సకలరాజనికరభూజశమన తేజ మెనసి తీవ
పురములందు దొరయు చిందుఁ బొందు చందు తోడ వీవ
శరధి గట్టి యరిని గొట్టి జయము జట్టిగొంటి వీవ
బలువినోద మొలయు వేదభరితనాదమూర్తి వీవ
బలుఁ డనంగ ఖలుల భంగపఱప నంగ మొంది తీవ
తలఁపులోన మెలఁపుతోన తగినదాన వౌదు వీవ
యెలమి గొల్లచెలులచల్ల యెల్లఁ గొల్ల లాడి తీవ
కడమ గాక జడిమ లేక గలవివేక మెనయ దీవ
వెడఁగుబుద్ధి నొడివిసుద్ది విడఁగఁ గొద్ది మీఱి తీవ
కలిగియుండి కలుగకుండి కలిమి నిండి యుందు వీవ
ఖలులు దాఱఁ గలికి పేర ఘనత మీఱఁ గలుగు దీవ
యలసభావ మొలయు త్రోవ లడఁచి ప్రోవవమ్మ నన్నుఁ
దెలివి గ్రాలఁ బలుకు లేల తెలియఁజాల నయ్య నిన్ను. 193

క. అని యాతఁడు కొనియాడినఁ, బునరుపగతరామమూర్తి బొసఁగినహరి పా
వని బిగికౌఁగిటఁ జేరుచు, కొని కనుఁగొనఁ గరుణ గడలుకొన నిటు లనియెన్. 194

శ్రీకృష్ణుఁడు హనుమచేఁ దుంబురు నారదుల గర్వ మడగించుట.

ఉ. ఓయనిలాత్మజన్మ మమునుల్ల ములోపల నెల్లవేళలం
బాయక చింతసేయుచుఁ దపంబు నెపంబున నున్న నిన్ను నేఁ
డీయతిచంద్రగాయకుల యిద్దఱిపాటల మేలు దెల్పఁగా
నాయెద నెంచి పక్షికులనాథునిఁ బంచితిఁ దోడితేరఁగన్. 195

క. ఆలాగున వచ్చితిగద, యాలస్యం బేల యింక నన్యోన్యవివా
దాలాప ముడిపి పాటల, మే లిది యని తెలుపు మన సమీరసుతుండున్. 196

శా. హా స్తద్వంద్వము మోడ్చి మానుడికి మారాడంగ నే నోడుదుర్
శస్త్రప్రాభవసర్వలోకపతి వై సర్వజ్ఞతాస్ఫూర్తిఁ బ్రా

శక్త్యం బొందినమీ రెఱుంగరె యిదే సంకల్పమో యేల నై
కస్తోకోక్తులు నాయెఱింగినటులే గానంబు మే లెంచెదన్. 197

మ. జవసూత్రంబులవాఁడు త్రిప్పఁగతులం జంత్రంపుబొమ్మల్ నటిం
చువిధం బింతియ కాక జంతువుల కెచ్చో మిమ్ముఁదక్కన్ స్వతం
త్రవిధుల్ గల్గునె యంచు మ్రొక్కి పతిసన్నం బాదపీఠంబుచెం
త వినీతిన్ వసియించి తుంబురుని వీణామాని నీక్షించుచున్. 198

ఉ. గాయకచంద్రులార త్రిజగన్నుతతావకహృద్యగానవి
ద్యాయతతారతమ్యగతులారయ శక్యమె యైన జానకీ
నాయకుదివ్యపాదనలినద్వయసన్నిధిఁ దేఱునిద్దఱున్
ఠాయిగ నొక్కరాగ మనుఁడా పరివాదిని నన్న వారలున్. 199

సీ. గవుసెనల్ సడలించి కవవీణె లూని తంత్రులు దీటి మఱి బీరడలు బిగించి
యనురాగమున రాగమున కనుసారికగాఁ శ్రుతు లొనఁగూర్చికరివె నివిరి
జాఱువాటుగ నొక్కసారి మీటి యొకింతజాఱినసారెలు చక్కనొత్తి
సరససప్తస్వరసందర్భవిస్ఫూర్తి మీఱఁగా గమకంబు వేఱుపడఁగ
తే. సారె మొరయించి తగునలంకారసరణిఁ, గొన్నిగీతప్రబంధముల్ గులుకఁ దేసె
లొలుకఁ బలికించి ఠాయంబు లొదవఁదాన, మానములు రాగముల రక్తిగానుపింప.

మ. స్వరసందర్భ మయారె! మేల్ శ్రుతులు! మజ్జారయ్య ఠాయంబు! బా
పురె! యాలాపము స్థాయి యౌర! గమకంబుల్ మమ్మ! గీతంబు ల
ద్దిర! ముక్తాయము చాఁగురే! యని మరుద్దేవాత్మజన్ముండు తుం
బురుదేవర్షుల మెచ్చె గానరస మింపున్ సొంపు గావింపఁగన్. 201

ఉ. ఈరహి వారి మెచ్చి బళిరే! యిటువంటిసుగీతచాతురిన్
దేరిచి పల్క నాతరమె దేవుఁ డెఱింగెడు మీదుముందరన్
నేరుతునంట గా దయిన నేనును నేర్చినకొన్నిగీతముల్
శ్రీరఘునేతకున్ వినికిసేతు వినందగు మీరు నావుడున్. 202

ఉ. అందుల కొక్కయింతదరహాసముతోఁ దమపాటముందరన్
గందళ మొందునే? యితరగానము లంచుఁ దలంచి మంచిదే
యిందఱరక్తిఁ గుల్కఁ డని యిద్దఱువీణ లొసంగవచ్చుచో
నొందు నతిప్రియోక్తి వినయోన్నతి ధూర్తత గానిపింపఁగన్. 203

క. దేవర్షి చేతివల్లకిఁ, దా వినయమునం గ్రహించి తంత్రులు మొరయన్
జీవాళిఁ గూర్చి రక్తిగఁ, బావని పలికింపసాగెఁ బరమప్రౌఢిన్. 204

క. క్రమ మొంద నాభజావళి, గమకము గా శుద్ధసాళగములును సంకీ
ర్ణము లొగి పుంఖింపఁగ మం, ద్రము మధ్యము తార మత్యుదారత మీఱన్. 205

క. ఘనవిధము రక్తివిధమును, దనరఁ గ్రియాసావధానతానంబులచేఁ
గనిపింప నింపుసరళియు, మునుకొన హరికొన్ని గీతములు పలికింపన్. 206

సీ. మధువిలాసస్ఫూర్తి నధిగమించుటఁ జేసి పరగించె మోటులఁ బల్లవములు
ఘనసుధాకరరక్తిఁ గాంచి మించుటఁ జేసి నిగిడించె నెలరాల నిర్ఝరములు
అతనుసౌభాగ్యసంగతిఁ బొసంగుటఁ జేసి మొనయించె సకలమోహననిరూఢి
మిత్రలాలిత్యవైచిత్రి హత్తుటఁ జేసి యలరించె జనహృదయాంబుజములు
తే. సారజీమూతయుతసుభద్రారవాప్తి, కలిమిఁ జేసి నివాసబర్హాలకుఁ బ్రమద
మావహించె నయారె! యత్యారహృద్య, మాద్యదనవద్యవల్లకీవాద్యమహిమ. 207

తే. శ్రుతుల బెరయుట స్వరములచొప్పు విడక, ఘనవిధముగాన షడ్జతఁ గలసిమెలసి
సాలశుద్ధతఁ గనుట దోసములఁ బాసి, వానరస్వామి గాన మనూనమయ్యె. 208

సీ. బహువిధాలంకారపర్యాప్తి చిత్తముల్ గరఁగించుటను వారకాంతఁ బోలి
పటుతరాలాపసంబంధప్రబంధనిర్వహణవైఖరిఁ గవివాణిఁ బోలి
మహితాంగరాగసంపత్తి గ్రామస్ఫూర్తి బహుళమై నృపునివైభవముఁ బోలి
వరతారకాంతరస్ఫురితనాదప్రౌఢిఁ దగి మహాయోగికృత్యంబుఁ బోలి
తే. వెండియుం భుజంగమోహనోద్వేలరక్తిఁ, జాలమాధుర్యగతి మించి రాలు వెలయ
పారవశ్యైకహేతువై పవనసూను, మానితానూనవల్లకీగాన మమరె. 209

సీ. కనుదోయి మోడ్చి నిక్కముగఁ జొక్కనిబోటి నిలు వెల్లఁ గరఁగకుండినవధూటి
ప్రమదాశ్రు లొందనిప్రమదాశిరోమణి చెయ్వులు దక్కి రంజిలనిరమణి
ముది పల్లవింప సొమ్మసిలనిలతకూన యొడ లెఱుంగక భ్రాంతిపడనిచాన
చెలి యని కొమ్మపైఁ జేతు లూఁదనికొమ్మ మునిముద్రఁ దాల్పనిముద్దుగుమ్మ
తే. యాసభాస్థలి లేదయ్యె ననుచు వింత, గా నుడువ నింత యేల యాకాశగాంగ
జలవిహారపరామరీజనములోన, నైన నారీతిఁ గరఁగనియదియు లేదు. 210

మ. బలురాలం గరఁగింప నోపినమహాభావ్యబ్జభూవల్లకీ
కలనాదంబున కెంత దొడ్డు? దలఁపం గైకొన్నచోఁ గందుక్రొం
దలిరుంబాఁకులజోక డిందుపడుకాంతాస్వాంతపంకేరుహ
మ్ములరక్తిం గరఁగించి కన్గొలఁకులన్ మోదాశ్రువుల్ నించుటల్. 211

సీ. కారుకమ్మి బలాహకము లాకసము నిండెఁ గొంచెంబుగా వాన కురియుచుండె
నీలకంఠంబులు నృత్యసంపద హత్తెఁ బాతాళమున ఫణుల్ పడగ లెత్తెఁ

గొలువువారలరత్నములసొమ్ములు గరంగె శశిమణిస్తంభాంబుఝరు లెసంగె
వైమానికులపారవశ్యవైభవ మెచ్చె హరిరాగలహరు లాహరుని మెచ్చె
తే. జటిలగంధర్వమదశిఖిజ్వాల డించె, జీవదంతంపుబొమ్మలు జీవ మొందె
నాఘనరసౌఘరంజక మేఘరంజి, మంజులానూనబహుతానమానములను. 212

సీ. మేటి యై మజ్జారె! మీటుమీటు వహించె నింపయ్యె నయ్యారె! కంపితంబు
నానంద మొందించె నాందోళితం బౌర! బళిబళి! మూర్ఛన బాగుమీటె
శ్రుతులగతుల్ మమ్మ! శ్రుతులకు హితవయ్యె మేలు! డాలు విరాళి గీలుకొలిపెఁ
జల్లనై యోహోరె! యుల్లసిత మొసంగె స్ఫురితవిస్ఫూర్తి బాపురె! స్ఫురించె.
తే. నని నిజస్వామిభామతో నభినుతింప, ననిలసుతుఁడు త్రిలోకమోహనముగాఁగ
మేఘరంజి యొనర్చి యమేయతాన,లహరిఁ జెంగటిగండోపలంబు గరఁచె. 213

క. చండింపక తాళంబు లి, టిం దని కొని కరఁగురాతియెడ నిడి ప్రార్థిఙ్
గుండుక్రియం గావించిన, గండోపల మెప్పటట్ల కఠినం బయ్యెఙ్. 214

క. ఇటువలె నఘటనఘటనా, పటుఁడు వటుఁడు రాగగరం బంధించి మరు
జ్జటిచేతికి వల్లకి యె, ప్పటిపటిమ నొసంగి యిటులు పలికెఁ బ్రియోక్తిన్. 215

క. ఈగుండు కరఁగి పోవఙ్, రాగం బనితాళములు గొనంగలవారే
పో గానవిద్య నధికులు, నాఁగ విజృంభించి యపుడు నారదమునియున్. 216

క. ఘనవిధము పంజరంబును, బెనఁగొనఁ బలికింప మఱియు బిగియంగఁ దొడం
గెను రాయి చదువఁ బెట్టిన, మనుపటిమతి వోయె నను టమోఘము గాఁగఙ్.

క. తన కాస్తియైనతానము, లని యని వస గాక కాఁక నతివిహ్వలుఁ డై
ముని యున్నఁ దుంబురుండును, దనచే నైనటులు చూచి తహతహ గదురన్. 218

ఉ. వల్లకి నేల నుంచి తల వాంచి యహంక్రియ డించి సిగ్గుమై
నుల్లము తల్లడిల్ల వెత నూరక చెయ్వులు దక్కియున్న చోఁ
జెల్లరె గానవిద్యలఁ బ్రసిద్ధులు రాగ కరఁగింపలేకపోఁ
జెల్లునె? యిట్టులైన నిఁకఁ జెప్పెడి దేగతి తారతమ్యముల్. 219

క. జగతి బయకారిపద్దున, నెగడెడిమీ కింతచింత నిజతాళంబుల్
దిగవిడిచిపోవు టుచితం, బగునే యని యాంజనేయుఁ డాడిన వారున్. 220

శా. చేతు ల్మోడ్చి వచించి రో త్రిజగతీ శ్రేయోవిధానక్రియా
చాతుర్యాత్మక! యెంతయైనఁ గల దెంచఙ్ మామదోద్వృత్తి యే
లా తద్విస్మృతు లుగ్గడింప నగుఁ బాటాయెంగదా యింకిటఙ్
మాతాళంబులు మాకు నెప్పటివలెఙ్ మన్నింపవే సత్కృపన్. 221

క. ఎంతటివారము మే మీ, చెంతనుగానంబు సేయ శ్రీరామమహా
హంత వహించినదుర్మతు, లింతేనియు నెదురుఁ దమ్ము నెఱుఁగంగలరే? 222

శా. గ్రావంబుల్ గరగింపనోపిన భవత్కల్యాణసంగీతవి
ద్యావిస్ఫూర్తికిఁ దీటుగాఁ దెలియలే కజ్ఞస్థితిన్ గ్రమ్మఱన్
మావీణల్ మొరయింపఁబోయితి మహో మాచెయ్దిముల్ మాకుమా
కే విభ్రాంతి ఘటించెఁ బ్రోవఁగదవే హీనాత్ములన్ మమ్మికన్. 223

ఉ. ఈపదునాల్గులోకముల నెల్లఁ జరింపఁగలేదొ గానవి
ద్యాపరతంత్రులం గదిసి తద్విధముల్ వినలేదొ యిట్లు రా
రూపులు నీరు సేయఁగలరూఢి యెఱుంగము గాక వింతయే?
యీపని శబ్దసంజననహేతుమయాత్మకు నీకుఁ బావనీ. 224

సీ. భానుతేజుఁడ వని ప్రస్తుతించెద మన్నఁ బుట్టినప్పుడె భానుఁబట్టినావు
వనధిగంభీరుఁడ వనినుతించెద మన్నఁ గడలిమైవడిలోఁతు గాంచినావు
వజ్రకాయుఁడ వని వర్ణించెద మటన్న హనుతటోద్ధతి వజ్రమడఁచినావు
శైలధీరుం డని సన్నుతించెద మన్న వాలాగ్రమున గిరుల్ వ్రాల్చినావు

తే. ఒకగుణంబున నొకవిద్య నొక్కసరణి, నీకు సరి యెంచవచ్చునే లోకమునను
సాటిమీరితి వన్నిటమేటి వౌదు, మహితరుచిచంద్ర శ్రీహనూమత్కపీంద్ర. 225

చ. కృపణుల సాపరాధుల విహీనమనస్కుల మమ్ముఁ బ్రోవవే
కృప నని పెక్కువాక్కులను గీర్తన చేసిన గారవించి య
య్యుపలము మేఘరంజి మఱియుం గరఁగించి తదీయతాళముల్
నిపుణతఁ బుచ్చి యిచ్చి కపినేత వచించె సమంచితోక్తులన్. 226

శా. గానప్రౌఢిని మీర లిర్వురు సమఖ్యాతిం బ్రవర్తిల్లియున్
హీనాధిక్యము లెంచి వచ్చిన విభుం డీలాగు గావించినాఁ
డే నంచుం గణుతింపనేల చనుఁడా యింకన్ మిథోవాదముల్
పూనంబో కితరేతరప్రియగుణాపూర్ణాత్ములై నావుడున్. 227

మ. తమలోఁ దా రరుదంది మారుతిప్రసాదం బొంది నీసాటి గా
నము గా మూఁడుజగంబులం దని యమందస్ఫూర్తిఁ దత్కీర్తి గా
నము గావించుచు స్వామి వీడుకొని సన్నన్ వాయుపుత్రుండు భూ
రమణీజం బతి సెంచి తత్కృపకుఁ బాత్రం బైనచిత్తంబుతోన్. 228

క. పని గలయప్పుడు దలఁచినఁ, జనుదె మ్మని స్వామి పనుప స్వామి ప్రసాదం
బని గంధమాదనాద్రికిఁ, జని నిశ్చలభక్తి తపముసలుపుచు నుండెన్. 229

క. శ్రీకృష్ణుఁడు సతితోడ ని,జాకృతి ధరియించి సత్యహామిక గరుడో
ద్రేకము గాయకగర్వము, లీకరణిం బాయ నాత్మ నింపు వహించెన్. 230

క. ఈకథ విన్నకృతార్థుల, కాకల్పాయుతచిరాయురారోగ్యంబుల్
చేకుఱు ఫల్గునసఖుని ద, యాకలితకటాక్షవీక్షణాతిశయమునన్. 231

ఆశ్వాసాంతము

మ. శరణార్థ్యాదరణా! రణార్థిహరణా! షడ్వర్గహృత్కారణా!
పరిభూతప్రకృతీకృతిప్రియకృతీ! పద్మాస్త్రరమ్యాకృతీ!
ధరణీజానుభవా! భవాతివిభవా! త్రయ్యంతసత్ప్రాభవా!
పరమార్థగ్రథనా! ధనార్తినిధనా! బ్రహ్మైక్యసంబోధనా!. 232

క. నారదనుత! రుచినారద, శారదఘనకీర్తితులితశారదలీలా!
కారణకార్యనికారణ! వారణముఖజనకహృదయవారణరూఢా!. 233

తోటకవృత్తము:—
సరసాదరసాగర! సాంద్రముదా
హరణాచరణా! చరణానతికృ
ద్వరదా! ద్విరదాసురదారిధను
ర్ధరతావిరతావరతాంతహరా!. 234

గద్యము. ఇది శ్రీమదంజనాతనయదయాసలసత్కటాక్షవీక్షామహత్వ సంప్రాప్తకవిత్వ విద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనానిధానమానసబిసపుష్పపుష్పగిర్యప్పనార్య కుమారసమాశ్రితబుధాచార గురుజనవిధేయతిమ్మననామధేయ ప్రణీతం బైనసమీర కుమారవిజయం బనుమహాప్రబంధంబునందుఁ గుంభసంభవాగమనంబును, హనుమన్మాహాత్మ్యవర్ణనంబును, పంచముఖాంజనేయస్వరూపకథనంబును, తారకాసురమథనంబును, మాలామంత్రాదిసకలమంత్రజపయంత్రాచరణమానసపూజావిశేషంబులును, ద్వారకానగరవర్ణనంబును, అంగజగురుశృంగారభంగీప్రసంగంబును, తుంబురునారదాగమనంబును, వాయుజువాలవిక్షేపంబున గరుఁడుండు వాసుదేవునిసన్నిధిం గూలుటయు, హరి యతని నూఱడించి మరలఁ బనుచుటయు, హనుమ యరుదెంచుటయు, సీతారాములస్తోత్రంబును, సత్యగర్వనిర్వాపణంబును, హనుమంతుండు తుంబురునారదులతాళంబు లపహరించి తనగానమహిమంబున రాయి గరఁగించి యందు వైచుటయు, అందునఁ దద్గర్వపరిహారంబుచేసి మరల వారి తాళంబు లొసంగుటయు నన్నదిషష్ఠాశ్వాసము.

శ్రీ ర స్తు.

స ప్త మా శ్వా స ము.

మహితకరణదక్షా!
స్వామితచరితామృతాయతాస్యహృదక్షా!
భామావైరాగ్యదశా
వైముఖ్యపదక్ష! రామవసుధాధ్యక్షా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ
డగువసిష్ఠుఁడు దనచెవులందుఁ జింద
వెలయుహనుమత్కథాసుధావృష్టిఁ దుష్టి
యెసఁగ కుశిక శతానందుఁ డిట్టు లనియె. 2

మత్తకోకిల.
ఓవసిష్ఠతపోగరిష్ఠ! మహోవరిష్ఠుఁడు వాయుజుం
డేవిధంబున సవ్యసాచికి నిష్టుఁ డయ్యెనొ తత్కథా
కావహుం డని యిందు మింకయు నాలకించెదఁ దెల్పవే
నా విజృంభితవాగ్విలాసమునన్ వసిష్ఠుఁడు ని ట్లనున్. 3

క. దుర్జనదోర్జవఖర్జా, భర్జనతార్జితయశోబ్ధి ప్రభవించుట న
య్యర్జునుఁడును భేదితయమ, ళార్జునుఁడును మున్నొకానొకప్పుడు వేడ్కన్. 4

సీ. ద్వారకాసౌధకాంతానిరంతరనిరీక్షావాప్తి ననఁగ నైల్యము రహింప
జలబాలికాసముజ్జ్వలదరస్మితచంద్రికలు నాఁగ డిండీరకాంతి నిండ
శైవాలజీమూతజాతసౌదామినీలతలు నాఁగఁ బ్రవాళతతులు పొదల
వరుణాగ్రశరదంతికరదండకల్లోలకంచుకిధ్వని నాఁగఁ గ్రందు సెందఁ

తే. దమరు చనుదేర నంతకంతకు నిజాంత, రంగమునఁ బొంగెడు ననంగఁ బొంగెసంగఁ
జెలఁగుక్షారపయోరాశిఁ జేరి తీర, వాలుకారామసీమలో వార లపుడు. 5

క. డెందంబు లలరఁ బలికెడి, యందంబులు గులుకుచిలుక లందెడునవమా
కందములం గుందములం, గందములం గడలుకొనెడుకడలఁ దిరుగుచున్. 6

శా. ఆకృష్ణుండు కిరీటిఁ జూచి యిదె నిమ్నాపర్తివీక్షిభ్రమ
ద్వ్యాకీర్ణాంబుదమందరాద్రిమథనత్వావాప్తి సీకేభశుం
డాహుర్మ్యాడజశంఖశైవలములన్ నానాంగకభ్రాంతిరా
నీకంధిం బునరప్సరోజనన మూహింపం దగుం జంచలన్. 7

ఉ. గట్టులఁజేనిపట్టి బలఘుస్మరుచేఁ బడనీక మున్ను చే
పట్టినతప్పు నీ వతనిపట్టివి గావు మటంచు దండమున్
బెట్టెడుకేలు నాఁ దరఁగ మించె గభీరత దానఁ బాయుటన్
దొట్టినదుర్యశం బనఁగఁ దోఁచెఁ గుచుంగొనుశైవలచ్ఛటల్. 8

ఉ. ఉప్పర మంటి పాఱుచటులోర్మితురంగమపఙ్క్తి నెక్కి పై
నొప్పెడువాలుగల్ కరసమున్నతఖడ్గనిరూఢిఁ దెల్ప మైఁ
గప్పెడుబుద్బుదచ్ఛటలు ఘర్మకణంబులచందము చూపఁగా
నెప్పుడుఁ గ్రీడఁ బాయరు రహిన్ జలమానుషబాలకాగ్రణుల్. 9

మ. దరులన్ బాలమరుత్పరంపరలచేతన్ రాలుమవ్వంపుఁ గ్రొ
వ్విరు లుత్తుంగతరంగహస్తవశతన్ వే వోయి సింధుప్రభో
త్కరకాంతిం దొరయం బొసంగెఁ బ్రియకాంతారత్నధమ్మిల్లమున్
వరుణుం డిట్టు లలంకరించె నన దివ్యన్మౌక్తికశ్రీలతోన్. 10

మ. ఒకశాఖామృగభర్త దాఁటె నొకరా జుగ్రాస్త్రధారాగ్రనూ
త్నికమాత్రాంగకుఁ జేసె నొక్కముని మ్రింగెం దుస్తరత్వంబు దు
ష్కకభావంబు దురావహాఖ్య యిఁక నెంచన్ మించునే యంచు మా
టికి లోఁ దాపమునం గలంగెడును గంటే వారిధిన్ నావుడున్. 11

క. కేశవుఁ గని యనియె గుడా,కేశుఁడు కోదండవిద్యఁ గేవలుఁ డయ్యున్
దాశరథి శరము లుండఁగ, దాశరథి నదేల శైలతతిఁ గట్టించెన్? 12

క. క్షోణీనాయకుఁ డిట్టి ప్ర,వీణత సీతావియోగవేదనఁ గనఁడో
తూణంబులలో నక్షయ,బాణంబులు లేవొ తెలియఁబలుకు మనంగన్. 13

క. ఆశౌరి నవ్వి పలికె ద,యాశరధికి దాశరథికి నమ్ములు లేకన్
ధీశాలి కాక కాదు శు,భాశయ! కల దొకరహస్య మది యెటు లన్నన్. 14

స్రగ్ధర.—
ధీరుల్ వీరాదివీరుల్ దివిజకుధరసందేహదేహాగ్రదీర్ఘా
కారుల్ కల్పాంతవేళాకలితజలదసంఘాతసంఘాతజాత

స్ఫారుల్ నిర్ఘాతపాతస్వనపరిహసనస్వాననిర్భేదితాశుల్
శ్రీరామస్వామి చెంతన్ జెలఁగుదు రధికశ్రీనివేశుల్ కపీశుల్. 15

శా. ఆవీరుల్ పదఘట్టనల్ సలుప నిట్టట్టై పటాపంచలై
పోవుం గావున నంపకట్ట లిడ కంభోరాశిఁ గట్టించె న
ద్దేవుం డందఱటుండ నీయొకమరుద్దేవాత్మజుం డుగ్ర వే
గావష్టంభత డాసినన్ నిలుచునే యాయమ్ములుం గిమ్ములున్. 16

క. ఆతనికి నక్కఱపు లంపఱు, శతాంశమునఁ బోలలేరు శతముఖహననో
ద్ధతి నందఱు మై నిడుకొని, చతురబ్ధుల కవలఁ గాదె క్షణమునఁ జేర్చెన్. 17

చ. అన విని యాంజనేయుఁ డిటు బలాధికుఁ డేని శరాళి సేతుబం
ధన మొనరింతు నాతనిపదప్రహతుల్ ప్రకటింపఁ బాపుఁ డీ
రని నరుఁ డాడ లేనగ వాననసీమ రహించ మందిదే
యని హరి లోపలం దలఁచినంతఁ గపీంద్రుఁడు చెంత నిల్చినన్. 18

శ్రీకృష్ణుఁ డర్జునునిసేతుబంధనమును హనుమచే భంగపరపించుట.

ఉ. వెన్నుఁడు గారవించి కపివీర! నరుండు శరాళి సేతువుం
బన్నెడు నీపదాహతులఁ బాయునొ పాయదొ యన్న సంశయం
బున్నది సమ్మతింపు మని యోయి ధనంజయ! కట్టు మన్న గ
ర్వోన్నతి నంపకట్లఁ బయోనిధిసేతు వతండు గట్టఁగన్. 19

మ. అమరాధీశకుమారగాండీవధనుర్జ్యావల్లికామోఘశ
బ్దము లొక్కుమ్మడిఁ గ్రమ్మ శబ్దరహితత్వం బొందె వారాశి వ్య
ర్థముగా శబ్దవిజృంభ మొందు జడు లుద్యన్మార్గణాధారతన్
గొమరౌ సద్గుణశబ్దయుక్తి కెనరై ఘోషింపఁగా నేర్తురే? 20

మ. తనపై నీనరుఁ డేయునస్త్రములు చెంచన్ వచ్చునే వీని మా
ర్గాని యాత్మీయశరంబులం జెయుచు నన్ గోద్ధంబునన్ వార్ధి వ
చ్చెనొ నా గట్టిసుమంత దాఁటి యలవాసెన్ గ్రమ్మఱన్ బెక్కు వా
హినులన్ సత్త్వసమృద్ధిఁ జంచలుల కెందేనిన్ జయం బిచ్చునే? 21

మ. పురుహూతప్రియసూతుఁ డేయుశరముల్ పుంఖానుపుంఖంబులై
పరిమాణేతరరీతి సేతుగతిఁ బైపై నాటినన్ వాహినీ
శ్వరుపై జొత్తిలు నెత్తురో యనఁదగెన్ వ్యాళస్ఫుటారత్నభా
స్వరకాంతుల్ జలశేవలాకరసమంచద్రక్తపద్మద్యుతుల్. 22

శా. నాఁ డిక్ష్వాకుకులేశ్వరుం డిడినబాణజ్వాలలం దాఱి యం
న్నాఁడన్ నేఁడు శితాస్త్రముల్ పఱపు టన్యాయంబు సైరింపు మే
వేడన్ వచ్చెద నంచుఁ జేతు లెదుటన్ వే యెత్తి వారించుచు
న్నాఁడో వార్ధి యనం గరళ్లు చవలంగన్ మ్రోసెఁ దోరంబుగన్. 23

శా. క్రూరాస్త్రంబుల నైంద్రి భర్తకు వృథాక్షోభంబు గావించినన్
దోరంపున్ వెత గంగ వార్ధి పయిఁ దోఁ[illegible]నించుబాష్పంబులో
నా రోదోభయదారవప్రదరసంతానాహుతిన్ స్వర్ణదిం
జేరం బోయినబుద్బుదాళి మరలం జెందుం బయోరాశిపై. 24

మ. బహుదివ్యాస్త్రపరంపరం బలుపుగాఁ బైపై సముల్లోలదూ
ర్మిహతిం గ్రుంగకయుండు నట్లలవుకల్మిం గట్టి గాండీవిపా
ణిహరం గన్గొని పంపుఁ డింక హనుమన్ మీ రన్న నాడాడ దు
స్సహబాణాళి బలించినావె యనుచున్ సామీరిఁ గన్గొనెనన్. 25

సీ. కరులు దెబ్బునఁ గూల ధరణి గొబ్బున వ్రాలఁ జక్షుశ్శ్రవోభర్త సంచలించె
హరులపగ్గము లూడ నంత బెగ్గిలి చూడ సప్తాశ్వుఁ డెప్పటిసరణి దప్పె
నుడువుమంత్రము మాని వెడఁగుతంత్రముఁ బూని పరమేష్ఠిచిత్తంబు బంభ్రమించెఁ
గలఁక లప్పుడు మించి యలలచప్పుడు డించి పారావరము లెల్లఁ బంకమయ్యెఁ

తే. బుండరీకాక్షునాజ్ఞ నప్పాండుతనయుఁ, గాండీవవిముక్తకాండప్రకాండసేతు
విశసనోద్యుక్తిఁ గేసరిశిశువానరుఁ, కహకహార్భటి లోకముల్ గ్రమ్మినపుడు. 26

ఉ. అప్పవనాత్మజన్ముఁ డిటు లార్చి జవోద్ధతి నంపకట్టపై
నప్పుడు గుప్పునం దుమికినంతనె దారున విచ్చి నుగ్గులై
గప్పె శరప్రకాండశతఖండము లంబుధి నెల్ల ఫేనముల్
జొప్పడెఁ గట్టకట్టునరుఁ జూచి పయోధి హసించెనో యనన్. 27

మ. శరరీతిన్ శరముల్ చనం గుభగుభస్వానంబులం దోయ మం
బరమార్గంబున నుగ్రమై యెగసి తద్భాగంబునందుండి క్ర
మ్మఱ వార్ధిం బడు టొప్పె నండబహిరంభఃపూర మూర్ధ్వంబుగ
ర్పర మత్యారినదాప్తి బిట్టవియఁ బైపై జంటెనో నా వడిన్. 28

మ. శతకోట్యర్బుదమందరాద్రిమథనోజ్జాతారవం బంజనా
సుతసంఘర్షమునం జనింప నుదధుల్ క్షోభించె నేకాయుధో
గ్రతరంగాహతి నూర్ధ్వలోకములు నాకంపించెఁ బాతాళసం
గతనానావిధజంతుసంతతియు నాఁ గాంక్షల్ వాసెఁ బ్రాణాలపై. 29

క. ఈరీతిఁ దా నొనర్చిన, దారుణశరసేతు వడఁగఁ దద్దయు రోషం
బీరసము వీరరసముం, దారసముగఁ బాండురాజతనయుఁ డలవునన్. 30

ఆంజనేయార్జునులు పరస్పరము పన్నిదము సఱచుట.

ఉ. పావనిఁ జూచి యింక నొకపారి ఘటించెద నిల్వదేని గాం
డీవముతో శిఖిం బడుదు నిక్క మనన్ భవదీయసేతు విం
కేవడి దూఁకినన్ నిలిచెనేనియు నీచెలి నై ధ్వజంబునం
దే వసియింతుఁ బోర ననియెన్ హనుమంతుఁడు శౌరిచెంగటన్. 31

శా. స్రోతస్విన్యధినాథు మీఁద సురరాట్సూనుండు గాండీవసం
జాతాస్త్రంబులచేత సేతు వొనరించన్ గట్టితేయంచు న
వ్వాతూలాత్మజుఁ డుగ్రుఁడై కహకహాస్వానోద్ధతిన్ దీర్ఘని
ర్ఘాతస్ఫూర్తులు మీఱ మేరుగిరిజోకన్ వీఁక గుప్పించినన్. 32

క. నరుఁ డొనరించిన శపథము, నేఱవేర్పఁ దలంచి రుక్మిణీపతి మును మం
దరము ధరించినరూపున, శరసేతువు క్రింద నుండె జాఱఁగనీకన్. 33

ఉ. బోరన దూఁకినన్ జెదరిపోనిశరావళిఁ జూచి వాయుజుం
డీరస మొంద కింతయును గృష్ణుమహత్త్వ మటంచు నెంచి య
వ్వీరుఁ గవుంగిలించి సఖివృత్తి వహించితిఁ దెక్కె మెక్కెదన్
బోరున నంచు శౌరిఁ గని మ్రొక్కె యతం డటువోవఁ గృష్ణుఁడున్. 34

క. బొడబొడ నెత్తురు గ్రక్కన, గడు నివ్వెఱపడి యిదేమి కారణమొకదా!
నుడువఁగదే! యని యర్జునుఁ, డడిగిన దగ దొట్టికొనఁగ హరి యిట్లనియెన్. 35

సీ. గంధబంధురబాహుసింధురోగ్రకరాగ్ర సౌగంధకితసప్తసైంధవుండు
మసృణజంఘాలతా ప్రసృతమధ్యస్థలీసలిలోపమితచతుస్సాగరుండు
పరచంక్రమక్రియా ప్రాదేశపరిమితాయతపూర్వపశ్చిమక్షితిధరుండు
వితతవాలలతాభిగతమహామారుతప్రతిహతాంభోజసంభవశరుండు
ఆ. పరమపావనుండు పవమానతనయుండు, దుముక నీశరాళి దునిసెనేనిఁ
దప్పఁ గార్య మనుచుఁ దా మేటి బలెఁ గ్రింద, నుండి నాఁడ నగుట గుండె పగిలె. 36

తే. వీఁపు బ్రద్దలువాఱె మైయేపు దీఱెఁ, జూపు బెడఁగాఱె మున్నటికోపు దీఱెఁ
దూపుగమికట్ట క్రిందటి మోపుగన్న, మూఁపుపై వానరుం డంఘ్రి మోపుకొనిన. 37

క. అప్పటిచొప్పది యేమని, చెప్పదు గుప్పమన గుండె చెల్లాచెదరై
నొప్పివడి మూర్ఛ గప్పిన, నిప్పటి కొకయింత దెలిసి యిటు లున్నాఁడన్. 38

త. ఆతనిఘాతకు నీశర, సేతువు లేకున్న నెటులు చెదరక నిలుచున్
సీతోడికూర్మి నిటువలె, నైతి వనిన సవ్యసాచి యాశ్చర్యమునన్. 39

ఆ. హరికి మ్రొక్కి తెలియ నైతి హనూమంతుం, డింతవీరుం డగుం నిపు డెఱింగితి
నతనిం జూడంగంటి నస్మద్ధ్వజారూఢి, విజయ మొదవె ననుచు విజయుం డలరె. 40

ఉ. సారసగర్భనిర్మితము సర్వశుభావహ ముగ్రవానరా
కారము నగ్నిదత్తమగు గాండివిటెక్కముమీంద నెక్క య
క్కౌరవరాజుసైనికులకన్నులకున్ మిఱుమిట్లు గొల్పుచున్
మారుతి మున్ను దా ననినమాట నిజంబుగ నిచ్చె సౌఖ్యముల్. 41

సీ. బాహాస్ఫళించి యుప్పరముపై గొప్పరూపొప్పారం గనిపించు నొక్కమాటు
కహకహార్భటులు దిక్కుహరాంతరము లెక్క నుద్ధతుండై యార్చు నొక్కమాటు
చండిమన్నెఱికంబుగుండెదిగ్గు రనంగ హుంకార మొనరించు నొక్కమాటు
మిహిరరశ్మికి మాఱు మిఱుమిట్లు కవియించు నుగ్రకాంతి వహించు నొక్కమాటు
తే. ధార్తరాష్ట్రులు పాండునందనులు భూమి, మండలాపేక్ష భండనోద్దండు లగుచు
నొండొరు లఖండధృతిం బోరుచుండువేళ, గాండివిపతాక యెక్కి యక్కపివిభుండు.

ఉ. దుర్భరకాంతికిన్ బెదరి దోర్యుగళం బొగి నప్పళించు ఘో
రార్భటి గుండెలుం బగిలి యట్టిటు చూచుచు భీతులై సమీ
రార్భకునుగ్రహుంక్రియల నర్థము చచ్చినశత్రువీరులన్
స్వర్భువనాధినాథతనుజాతుం డడంచు రణాంగణంబునన్. 43

క. సామీరినామ మొకపరి, నేమమునం దలంచినంత నిర్భరరిపుసం
గ్రామవిజయంబు లొదవంగ, సామీరియె తోడుసేయ జయమునకు గొఱదే? 44

ఉ. గంధవహాత్మజన్ముం డని గాండివికిం జయవైభవోన్నతుల్
సంధిలం జేసెనే కద విలాసమతిన్ సతిం గోర్చి హైమసౌ
గంధికబంధురేచ్ఛం జనుగాడుపుంబట్టికి యక్షదైత్యని
ర్గంధనశౌర్యమిచ్చె నన గౌతమజుం డది తెల్పవే యనన్. 45

పంచచామరము.—

వసిష్ఠమౌని పల్కె వింటివా మునీంద్ర! తొల్లి పాం
డుసూను లీసుతో సుయోధనుండు పంప ద్రౌపదీ
రసాకటీసమేతులై యరణ్యసీమ నున్నవా
యుసూతి గంధమాదనాచలోపరిస్థలంబునన్. 46

భీముఁడు మానుమవాలము నెత్తలేక పరిభవపడుట.

మ. నవకంబౌ నునుమల్లెపూఁబొదలలోనన్ బాయుపన్నీటికా
లువపజ్జం దగుగుజ్జుమామిడులచాలుం గ్రమ్ముపున్నాగభూ
జవితానంబులలోఁ గళానిధిశిలాంచద్భూమి పాంచాలరా
జవరేణ్యప్రియనందనం గలసి స్వేచ్ఛం గ్రీడ గావింపఁగన్. 47

మ. వనలక్ష్మీసతి ద్రౌపదీప్రియసఖీత్వప్రాప్తిఁ గైదండ సాఁ
చినభంగిన్ దివిజాపగాజలరుహశ్రేణిన్ సుధాంధోవధూ
జనముల్ కోయఁగ నొండు జాఱెనొ యనన్ జంపట్గతిన్ గాడ్పు కాం
చనసౌగంధికపుష్ప మాత్మజవధూసంప్రీతికై వైచినన్. 48

శా. ఆసౌగంధికసూనవాసనలు లీలారామసంఫుల్లవ
ల్లీసూనోభయసంభ్రమద్భ్రమరపాళిం బిల్వ మున్నాడి య
త్యాసక్తిం బయిపై నటించె ద్రుపదక్ష్మాధీశకన్యానిరీ
క్షాసంఘాంచితచంచరీకము లసంఖ్యల్ మీఱి తోరంబుగన్. 49

క. ఆబిడ యిష్టం బెఱిఁగి మ,హాబలనందనుఁడు తాదృగంబురుహంబుల్
తేఁబూని శరశరాసగ,దాబంధురపాణియై ముదంబున నెదురన్. 50

సీ. ప్రాచీనసహకారములపొంత సురపొన్నపుప్పొడి గప్పినపొదలనడుమ-
బ్రవహించుసెలయేటిపజ్జఁ బాయనినారికేళంపుఁదరువుల క్రేవఁ జెందు
చందురాతిన్నెలసందులఁ దెఱగంటితెలిగంటు లెపుడు వర్తిల్లురచ్చ
పట్టునెత్తమ్ములపైఁ జని ముందరనందమౌకనకపుటనఁటితోఁట
తే. యొకటి గనుఁగొని కనుదోయి కుత్సవంబు
బలియఁ జేయుతదీయవైభవము మెచ్చి
చొచ్చి పోవుచుఁ బవమానసుతుఁడు శంఖ
కలితనినదంబు చదలఁ బిక్కటిలఁ జేయ. 51

క. ఆధ్వనిఁ జెవి నిడి ధూమ్రా,క్షధ్వంసనుఁ డుదరి యోగసంగతి నిద్రా
ప్రధ్వంసమైన నితఁడు శ,తాధ్వరతనయాగ్రజన్ముఁ డని యెఱిఁగి మదిన్. 52

ఆ. అతనిబలపరీక్ష యాచరించునపేక్ష, నతఁడు వచ్చుత్రోవ కడ్డముగను
నిడుదతోఁక సాఁచి పుడమిపైఁ బడి చెట్టు, లప్పు డీడ్చెఁ జప్పు డుప్పతిల్ల. 53

శా. సాలంబుల్ ధర డొల్ల వన్యమృగదృగ్జాలంబు భీతిల్ల ది
క్కూలంబుల్ దుఱఁగిల్ల నాదిమమహాకోలంబు ఘూర్ణిల్ల లాం
గూలాస్ఫాలన మాచరించుతఱిఁ దద్ఘోరారవం బభ్రగ
ర్జాలీలోద్ధతి వీనులం బడిన నాశ్చర్యప్రమగ్నాత్ముఁ డై. 54

మ. చని కౌంతేయుఁడు గాంచె హేమకదళీషండస్థలీమధ్యభా
గనిశాపాలశిలాశయాళు మరువక్షస్కంధుఁ గించిన్నమ
ద్ధనుఁ దామ్రోష్ఠుఁ బిశంగనేత్రుఁ జపలత్వాసక్తు నాజానుబా
హు నితాంతస్థిరత్వదేహు గతమోహున్ యోగనిద్రారతున్. 55

క. కని తన్నిద్రాభంగం, బొనరింపఁదలంచి రవళి యొనరించిన మె
త్తన మేల్కని హనుమంతుం, డనిలజు దెస గాంచి యపు డనాదృతిఁ బలికెన్.

భుజంగప్రయాతము.—

జరారోగతప్తాంగు సంప్రాప్తనిద్రా
భరాక్రాంతితాపాంగు భ్రాతృత్వనిత్యా
దరస్ఫూర్తి వోనాడి ధర్మంబొ శ్రాంతి
స్ఫురచ్చిత్తు నన్నిట్లు బోధింప నీకున్? 57

శా. తిర్యగ్జాతులు ధర్మముల్ దెలియ వింతే కాక నీవంటి స
త్కార్యాకార్యవివేకవంతు లిటులుం గావింతురే? యిత్తఱిం
గార్యా! కాదన లేదు భూతదయ లేదా బుద్ధి నీకన్న దు
శ్చర్యల్ మాన్పశవృద్ధజంతులమనస్సంక్షోభ మొందింపవే? 58

చ. నరుల కగోచరం బగువనం బిది యేరికిఁ జేరఁగూడ దె
వ్వరి తనయుండవో? నీ విటకు వచ్చిన దేమిటి? మీఁదఁ బోవ ఖే
చరగతి లేనివారల కసాధ్యము పోవు సమీపమంబు లీ
తరుఫలముల్ భుజింపు మవదాఁటకు నాపలు కన్న భీముఁడున్. 59

క. క్షత్రియుఁడ బాండురాజ,క్షేత్రంబున వాయువరవిశేష మొదవుటన్
గాత్రముఁ జెందితి బుధనుతి, పాత్రుఁడ నే భీముఁ డనఁగఁ బ్రబలినవాఁడన్. 60

తే. ఏనొక ప్రయోజనముఁ గూర్చి యేఁగుచున్న,వాఁడఁ దెరు విమ్ము నీవిది నాఁడు నాఁడు
కడలి లంఘించుహనుమకై వడిని వడిని, బోసఁగ గిరితోఁడ నిను దాఁటి పోదు ననిన.

క. భీమునిఁ గని యక్షాసుర,భీముఁ డనియె నేమిటికిఁ గపిప్రభుఁడు సరి
త్కాముకుని దాఁటెఁ దెలిసిన, నామూలాగ్రముగఁ దెల్పు మన నతఁ డనియెన్.

మ. అమరప్రార్థితుఁడై ముకుందుఁ డినవంశాంభోధి శ్రీరామరూ
పమునం బుట్టి గరూత్తిఁ గానఁ జరియింపన్ వచ్చినన్ సీతఁ బ
ఙ్క్తిముఖుం డెత్తుకసన్న నామెఁ బరిశోధింపం బ్రభుం డంపఁ దా
గ్రమియించెన్ లవణాబ్ధి హాయుజుఁ డనంగా విందు నే నెందులన్. 63

క. నే హనుమంతుని యంతటి, బాహుబలాటోపసత్ప్రభావాఢ్యుఁడ నా
సాహసము సూచెదే యన, నాహనుమ నిగూఢమందహాసాననుఁడై. 64

శా. అన్నా! నేముదివాఁడ లేవ వడిలే దెందెందొ నీ వేఁగఁగా
సన్నాహంబున వచ్చినాఁడవుగదా! జాగేల నీకేల నీ
సన్నంబైన మదీయపుచ్ఛ మొకపార్శ్వంబందుఁ బొందించి పో
మ్మన్నన్ దన్మహిమం బెఱుంగ కుదితాహంకారపంకాత్ముఁడై. 65

క. ఆమన్యమకౌంతేయుఁడు, మే మదమున నతనితోఁక మెచ్చక మిగులన్
సామాన్యముగా నెంచుచు, వామకరంబునఁ గదల్చి వసపోకున్నన్. 66

సీ. శరశరాసనములు సడలించి పుట్టంబు గట్టిగాఁ బిరిచుట్టుచుట్టుకొనుచు
డానొక గద యుంచి డాకతోఁ గేలతోఁక నిమ్ముగాఁ జేవోయి నెత్తెద నని
బలిమిమై నిటు నటు పట్టి పల్మఱు నూఁగి తనబాహుసత్వ మంతయును మెఱసి
మోఁకరిల్లఁగఁబడి మొగము వెల్వెల్లనై తల వాంచి దిగు లూని తల్లడపడి
తే. ఘర్మసలిలార్ద్రదేహుఁడై కాపురుషుఁడుఁ,బోలె. దొట్రుటివడి గుంది జాలిఁ బొంది
భూరివిశ్రాంతిఁ గొంతసేపునకుఁ దెలిసి, మరలఁ గను విచ్చి యమ్మహామహునిఁ జూచి.

క. అడుగులపైఁ బడి కేల్గవ, వెడఁదనిటాలమునఁ జేర్చి వినయం బెనయన్
గడగడ వణఁకుచు నాలుక, తడఁబడ భయభక్తియుక్తిఁ దగినప్రియోక్తిన్. 68

క. నీమాహాత్మ్య మెఱుంగక, యేమేమొ వెడంగుమాట లేనంటిఁ జుమీ!
సామాన్యుఁడ గుణహీనుఁడ, స్వామీ! నామీఁద దయ వన్నింపఁగదే! 69

క. ఈశీశత వహించిన, లోకేశుఁడవో యమర్త్యలోకేశుఁడవో
యాకాశకేశుఁడవొ లే, కాకేశవుఁడవొ వచింపు మని వేఁడుటయున్. 70

మ. హనుమద్దేవుఁడు నవ్వుచుం బలికె నన్నా! నేఁ జుమీ! వాయునం
దనుఁడన్ రామకథాసుధాంబునిధి యెన్నాళ్లందు నన్నాళ్లు నా
తను వింపొంద వరంబు లిచ్చిరలసీతారాము లట్లాట నిం
దనిశంబున్ వసియింతు నన్న భయభక్త్యామోదముల్ మీఱఁగన్. 71

పంచచామరము.—

కృతప్రణాముఁడై యతండు కేలుదోయి మోడ్పుతో
స్తుతామితప్రతాప నిన్నుఁ జూడఁగంటి మత్పురా
కృతైకసత్క్రియల్ ఫలించెఁ గిల్బిషం బడంచితిన్
గృతార్థతానుభూతి నావహించితిన్ రహించితిన్. 72

క. ఐన నొకవిన్నపము గల, దానాఁ డంబుధిఁ గ్రమించునప్పటిరూపం
బేను గనుంగొన నెంచెదఁ, గానఁబడం జేయవయ్య కపివర! యనుడున్. 73

ఉ. గాడుపుఁబట్టి వాని కనుఁ గ్రమ్మఱ మున్నటిరూపు చూపఁగాఁ
గూడునె? కాలభేదములఁ గొంచెముఁ జెందినచోటఁ గాలమున్
జూడ ననేకమార్గములఁ జూపడు వానిఁ గ్రమింపఁ బద్మగ
ర్భోడుపమౌళివిష్ణులకు నోయికుమార! దురంత మెంతయున్. 74

క. కా దైనఁ జూడ వీ దగు, వీడగునెడఁ గాడుపసును విభవోన్నతుఁడే
కీడొందుఁ గీడునెందిన,వాఁడే మేలందుఁ గాలవశమునఁ గాదే. 75

సీ. ప్రత్యూషసమయసంప్రాప్తపద్మవిభూతిఁ గంటిమె? రజనీముఖంబులందుఁ
బ్రావృడంభోధరప్రబలనిర్ఘోషంబు వినఁబడునే? శరద్వేళలందుఁ
బౌర్ణమాసీనిశాపూర్ణచంద్రజ్యోత్స్న వహిఁ జెందునే యమావాస్యనాఁడు
సరసమాధవలసత్సకలసాలసమృద్ధి జరగునే శిశిరావసరములందు

తే. బాల్యకౌమారయౌవనప్రముఖవికృతు
లీయొడలు చెందు నెందుఁ బర్యాయమునను
గాలవశమున వృద్ధత గన్నవెనుక
మునుపటిస్వరూప మేరీతి మొనయవచ్చు. 76

క. ఒకదినములోనె చూడఁగ, నొకతఱిఁ గనఁబడు ప్రకార మొకతఱిఁ గనిపిం
పకపోగా నొకయుగగతి, యొకయుగమునఁ జూపవచ్చునోటు కుమారా! 77

క. యుగములు నాలుగువగల, య్యుగముల కనురూపరూప మొందు సకలభూ
తగణం బన విని యతఁడ, య్యుగలక్షణ మడుగఁ గపికులోద్వహుఁ డనియెన్.

హనుమంతుఁడు భీమునకు యుగధర్మములం దెల్పుట.

సీ. ఉభయలోకములఁ బెంపొలయించు వెలిగిత్త నాల్గుపాదంబుల నడుచు నెందుఁ
దనవిభుత్వము యథార్థము చేసె నన వెల్లనై కటివన్నె వేల్పులరు నెందుఁ
దొలుకబ్బ మొకటఁ గోర్కులొసంగ సత్క్రియలొనరించి ప్రజ సేమ మొందు నెందు
మదము గర్వము దక్క మత్సర ముడుటు నిర్వైఱకీడు చల మీసు పొరయ దెందు

తే. నట్టిది కృతంబు త్రేత మూఁడంఘ్రులందు
ధర్మ మందుల జనులు సత్యవ్రతాఢ్యు
లమితయజ్ఞతపోదానసమితి నొదవు
సుగతి హరి రక్తవర్ణుఁ డయ్యుగమునందు. 79

క. ద్వాపరమునఁ జరణద్వయి, చూపడువృషవృషభ మచట శ్రుతి వెలయుఁ జతూ
రూపముల సత్యశమదమ, లోకము కామార్థముఖములుం బ్రజ కొదవున్. 80

క. నల్లనివాఁడై లోకుల, నెల్లను రక్షించువిష్ణుఁ డీయుగములలోఁ
గల్లరియుగంబు కలియుగ, మెల్లెడ ననృతాభిసారహింసలె వెలయున్. 81

సీ. అన్యధనంబు గంగామృతప్రాయంబు పరవధూసంగంబు ప్రాణపదము
కపటప్రచారంబు కరతలామలకంబు నిందాపరత్వంబు నిత్యకృత్య
మాచార్యవిద్వేష మాత్మస్వభావంబు బ్రాహ్మణాపహృతిపాపంబు తృణము
హాలారసాస్వాదలీల లీలాజాల ముగ్రహింసాసక్తి యునికిపట్టు
సత్యేతరోద్యుక్తి సంతతాభ్యాసంబు పరమనాస్తిక్యంబు పట్టుఁగొమ్మ

తే. గాఁ జరింతురు జనులు దుష్కర్ము లగుచు
ధర్మనిర్మూలనము లైనదుర్మతముల
నెమ్మిఁగని కొమ్మలను నమ్మి తమ్మెఱుఁగరు
కలియుగముజాడ యేమని పలుకువాఁడ. 82

సీ. మాకుఁ జెప్పెడిబుద్ధి మీ కేల లే దని శిష్యులు గురుల దూషింతు రనియు
మగఁ డేమి? మనసు కింపగువాఁడె మగఁ డని యింతులు స్వేచ్ఛ వర్తింతురనియుఁ
గృతకర్మఫల మెవ్వఁ డెఱుఁగుఁబొమ్మని ద్విజుల్ విహితకృత్యంబులువిడుతురనియు
జదివితిరే వేదశాస్త్రంబు లని బుధశ్రేణి శూద్రులు పరీక్షింతు రనియు

తే. నధికవర్ణులు నీచు లై యడఁగ నీచు, లధికవర్ణాఢ్యు లై మింతు రనియు మఱియు
వైపరీత్యంబుగా బుధుల్ పాపకర్మ, కారణంబుగఁ జెప్పిరి కలియుగంబు. 83

క. పీతాంబరుఁ డయ్యుగమునఁ, బీతద్యుతి నలరు నెంత పెద్దలు కాలా
తీతులు గారనఁగా నిఁక, నాకరమే యనఁగఁ బాండునందనుఁ డనియెన్. 84

సీ. కాల మిట్టిది యంటగాక నీకడ్డమే? కాలంబు కాలాతిగస్వభావ!
యిదియు నొక్కవిలాసమే? కాక వృద్ధత్వ మున్నదే నీకు షడూర్మిరహిత!
భ్రమియింపఁగల వేదబముగాక శాఖామృగంబవే నీవు సాక్షాన్మహేశ!
కావలసిన నీకు గానిది యేమి యున్నది యఘటనఘటనాధురీణ!

తే. యేల వంచన గావించె దే భటుండ, నింతె నీరూప మొకయింత గాంతుఁ గాని
పింతుగా కని ప్రార్థించుభీముఁ జూచి, మందహాసితాస్యుఁడై హనూతమత్ప్రభుండు.

హనుమ భీమునకు విశ్వరూపంబు చూపుట.

చ. ఇదె కనిపింతుఁ జూడు మని యించుకసేపటిలో బెడంగుగాఁ
జదల్లును దిక్కులుం బొదివి సర్వజగజ్జనదుర్నిరీక్ష్య మై

పొదలెడుమేను చూపి ఘనపుచ్ఛము చుక్కలచక్కి నిక్కఁగా
నెదుటఁ జెలంగ నింత కని యెంతయు మేను వడంక భీతుఁడై. 86

క. అక్కపిచంద్రునిసన్నిధి, దృక్కమలద్వయి మొగిడ్చి దిట వుడిగి శిరో
దిక్కలితప్రాంజలి యై, యెక్కువగద్గదిక భీముఁ డిట్లని పొగడెన్. 87

రగడ. జయ జయ త్రిజగజ్జనశుభపాలన! భయవర్జిత! పాలితబంధురశీలన
యాంజనేయ పరమార్థవిధాయక సంజయశోధన మతిశుభదాయక
తరణిశతద్యుతి దాసవశంకర! కరుణింపుము శాఖామృగశంకర!
యల్లత్రివిక్రమునాకృతినాఁటికిఁ గల్ల నిజంబై కనఁబడె నేటికిఁ
గనుఁగవఁ దప్పక గనియెద నన్నను దను విది మనమునఁ దలఁచెద నన్నను
మిక్కిలి జగ మిఱుమి ట్లొదవించెను బెక్కు దెఱంగులఁ బెరిమ వహించెను
గోటిరవిశ్రీకోమలపద్మము నీటు వహించెను నీముఖపద్మము
కొదుక కింతసిగురులాంగూలము విదలించినఁ బడు విష్టపజాలము
లక్షాంతక! నీయాకృతినీడను నీక్షింపఁగ నే నెంతటివాఁడను
జెదరఁగఁ గన్నులఁ జీఁకటి కవిసెను గదలనినామదిఁ గలధృతి యుడిసెను
ఇంచుకయును మది నీయవరోధము గాంచక వేఁడితిఁ గల దపరాధము
ఇది పరమాద్భుత మిఁకఁ జాలింపుము కదుమక ననుఁ గింకరుఁ బాలింపుము
అభయ మభయ మోయాశ్రితరక్షణ! యభిమతఘటనాయత్తవిచక్షణ! 88

క. అని వేఁడిన మునుపటిరూపున నిలిచి కపీశ్వరుఁడు రిపులు గన నీరూ
పునకంటె నేనుమణుఁగులు, ఘనతర మురుగాత్ర మనినఁ గౌంతేయుఁ డనున్. 89

సీ. మొలపూసలో పాదముల గజ్జెలో చుక్క లెఱిఁగింపు నీకు లోకేశవినుత!
విరిబంతులో సన్నవిడిరాలో నీ కిలాధరములు వివరింపు పరమధైర్య!
పల్వలోపమమొ గోష్పదమొ తెల్పుము సముద్రము నీకుఁ గారుణ్యరససముద్ర!
మక్షికలో లేక మశకంబులో నీకు దనుజులు వచియింపు దైత్యహరణ!

తే. యౌర! నీయంతవాఁడు తోడయి నడవఁగ
రావణు జయించు టేదొడ్డు రాఘవునకు
నని యథార్థంబుగాఁ బల్కి వినుతి సేయు
భీము నీక్షించి కపిసార్వభౌముఁ డనియె. 90

ఉ. న న్నొకవింత చేసి పవనప్రియనందన! వింతగా నుతుల్
పన్నగ నేల? నీవును దలంప మదీయసహోదరుండ వొ

టెన్ని నిమేషము న్నిలుప నిచ్చ జనించె నిసర్గమైత్రి నీ
కెన్నఁడ నొక్కబుద్ధి వినుమెప్పటి కిప్పని దప్ప కొప్పఁగన్. 91

క. నీవుచను కార్య మెఱిఁగితి, భావంబున నెలమి నింతబహుసాహసకృ
త్యావహలీలలు దొడఁగెదు, దైవతములమీఁదికినుక తగునే నీకున్. 92

క. బలియుని బలహీనునిఁగా, బలహీనుని బలియుఁగా విపన్నుల సుఖవం
తులఁగా సుఖుల విపచ్చలి,తులఁగా ఘటియింప నోపుదురు దైవతముల్. 93

ఆ. ధ్యాన దాన హోమ తంత్ర మంత్ర తపో వి,ధాన బలివితాన తర్పణముల
భక్తిసాధ్యు లైనబర్హిర్ముఖులు శక్తి,సాధ్యు లనుచు నెటులు చనెద విటులు. 94

క. ఆర్యులసమ్మతి గాకే, కార్యముఁ బూనంగరాదు కాదని గర్వా
దార్యమునఁ బూనెనేఁ ద,త్కార్యము కాదెకద తాను గడునార్తుఁ డగున్. 95

క. తనకంటె నధికగుణవం,తుని మతిమంతుని మనోహితుని గని యోజిం
ప నగును గాలము దేశము, గనుఁగొని మఱి మీఁద వలయుఁ గార్యముఁ బూనన్.

క. కాలము దేశ మెఱుంగక, బాలిశుఁడై యాత్మబలము ప్రాధాన్యముగా
నాలోకించిన నాపద, పాలుపడున్ వాఁడెపో ద్విపాత్పశువు ధరన్. 97

క. నీవతిధైర్యపరుండవు, గావున నీ వాచరింపఁగడఁగిన కార్యం
బేవిఘ్న మొంద దిన్నియు, భావింపఁగవలసి తెలియఁ బల్కితి నీతోన్. 98

ఉత్సాహ.—

వార్తలింక నేల? వైభవంబు దాను జెంది మి
మ్మార్తిఁ గుందఁజేసి జూదమాడి గెల్చినట్టి యా
ధార్తరాష్ట్ర సోదరాన్వితంబుగా భుజాబల
స్ఫూర్తి గెల్తు నన్నయన్నఁ జూచి భీముఁ డిట్లనున్. 99

ఆ. స్వామివారి కింత మామీఁదఁ గరుణాక,టాక్ష మెప్పు డుండెనపుడె శత్రు
లడఁగి రింతమాత్రకై మీరు గడఁగుప్ర,యత్న మేల యనిన హనుమ పలికె. 100

సీ. అలలఁ గేరెడుగీము కొలలఁ జీరెడునోము కళలు దేటెడు మోము గలుగువాఁడు
శ్రుతులు దెచ్చినయేపు యతులు మెచ్చినరూపు గతుల నిచ్చినమూపు గలుగువాఁడు
అరిని వైచినయాలు గిరిని మోచినకేలు కరిని గాచినమేలు గలుగువాఁడు
నలువఁ బెంచినయన్ను చెలువ నుంచినవెన్ను కలువ మించినకన్ను గలుగువాఁడు
తే. చొక్కపుకడాని టెక్కలజక్కివాఁడు, కంటి మనుభక్తపాళిపాలింటివాఁడు
కడలిఁ గలమిన్నబలువన్నె గన్నవాఁడు, సొసఁగు భూపాల! మీపాల నితరులేల?

క. నీపై వాత్సల్యంబున, నీపగిది వచించినాఁడ నీవు రణములో
నాపేరు దలఁపు నరునిధ్వ,జోపరి వసియించి నీబలోద్ధతిఁ జూతున్. 102

తే. కార్యసిద్ధి ఘటిల్లెడుఁ గదలు మింక, నిదియె చెంగల్వకొలనికై యేఁగు త్రోవ
యనుచు భీమునిఁ గౌఁగిట నాదరించి, యంతరితుఁడయ్యె నంతలో ననిలసుతుఁడు.

క. కౌంతేయుండును శ్రీహను,మంతునిపరిరంభణమున మహితబలశ్రీ
మంతుఁ డయి యక్షరాక్షస, సంతానము గెలిచి తెచ్చె సౌగంధికమున్. 104

తే. అని వచించి వసిష్ఠుఁ డిట్లనియె మఱియు
విను శతానంద! యిఁక నొక్కవింత గలదు
రామకింకరుకరుణమై భీమసేనుఁ
డింపు చెందినయది యది యెట్లు లనిన. 105

భీముఁడు పురుషమృగమును దోడ్తెచ్చుట.

ఉ. శిష్టనుతుండు పాండుసుతశేఖరుఁ డిష్టసుహృద్విసృష్టతో
త్కృష్టతరాఘునిష్కృతి వహింపఁదలంచి విశిష్టమానిని
ర్దిష్టవిధాశ్వమేధ మొనరింప బహుద్విజభోజనాత్యయో
చ్ఛిష్టసమష్టిసృష్టి గన శ్రీహరిఁ గన్గొని ధర్మజుం డనున్. 106

మ. సతతబ్రాహ్మణభోజనక్రియలఁ గృష్ణా! యాగశాలాంతర
క్షితిసమ్మర్దము గ్రమ్మి శుద్ధిఁ జెడఁబాసెన్ నిత్యసంశుద్ధిగాఁ
గ్రతువున్ సాంగముగా ఘటింపు త్రిజగత్కల్యాణసంధావిధో
న్నతచాతుర్యుఁడ వీవ కావె? యన శ్రీనారాయణస్వామియున్. 107

సీ. పురుషభావము మృగస్ఫురణ యేజంతువు నెమ్మేన నైక్యమై నివ్వటిల్లు
నేవన్యసత్త్వంబు నిచ్చఁ ద్రివారంబు పఠియింప దుస్స్వప్నభయములడఁగు
నేమృగోత్తమ మున్నయెడ నెంతయంటైనఁ బరమపవిత్రమై పరిఢవిల్లు
నసమానశౌర్యధైర్యప్రతాపనిరూఢి నేజీవ మధికమై తేజరిల్లు

తే. యక్షరాక్షససిద్ధవిద్యాధరాహి,పతులసుకృతసపర్య లేప్రాణిఁ గాంచు
నట్టిపురుషమృగాభిఖ్య నలరుమృగము, వెలయు నిష్పురుషగ్రావవిపినసీమ. 108

క. ఆపురుషమృగేంద్రముఁ దే,నోపును మనభీముఁ డని వృకోదరుఁ గని నీ
వీపని సేయఁగలావు ద,యాపరుఁ డగునాంజనేయునసుజుఁడ వగుటన్. 109

ఆ. అంజనేయుఁ డేయుపాయంబు వచియించె, నాక్రమమునఁ జని మహామృగంబుఁ
దెమ్ము పొమ్ము నా యుధిష్ఠిరాచ్యుతుల వీ,డ్కొని బకాసురాంతకుండు నేఁగి. 110

క. అతిభక్తి నాంజనేయుని, స్తుతిచేయఁ బ్రసన్నుఁ డైనచోఁ బురుషమృగే
ప్సితవార్త దెలిపి యది యే,గతి లోనగు ననుచు వేఁడఁగా నతఁ డనియెన్. 111

క. సుర లైనఁ జేర వెఱతురు, పురుషమృగాటవికి నిన్నుఁ బురుషోత్తము లం
పిరి గనుక శంక మానితి, స్థిర మైనయుపాయ మొకటి చెప్పెద నీకున్. 112

మ. తనవెంటన్ వెఱ పింత లేక యశనిధ్వానోద్ధతిన్ గర్జ చే
సినవానిన్ వెనువెంట నంటి కిరుకం జెండాడి గా కేఁగ ద
వ్వనసర్వం బది వెంబడిం బడ బలవ్యాపార మేపార నె
వ్వనికిం గూడదు వేగ నేఁగ నిలఁగా వారింపఁగా నొంపఁగాన్. 113

సీ. కానఁ బ్రాణభయంబు గావింపక మృగంబు నీవెంట వచ్చుట కెఱుకనేతు
నట కేఁగి గర్జింపు మది వెంట నంటిన బడలికలేకనంతదడవు నడవు
మఱికొంతచేరువ కరుదేర నే నిప్పు డిచ్చురోమంబు లేడింటిలోన
నొకటి ముందర వైవ నొదవులింగము గన్నఁ బూజ సేయకరాదు పురుషమృగము
తే. పూజసేయుచు నందున్న భూరిశక్తి, నెంతదవ్వైన నీ వేఁగు మింతలోన
జాడఁ బట్టుక యేతేర దోడుతోడ, నిటుల యెలయించి కొనిపొమ్ము హస్తిపురికి. 124

క. అని పలికి సప్తరోమము, లనిలజునకు హనుమ యొసఁగ నతివినయముతోఁ
గొని మ్రొక్కి యతని వీడ్కొని, చనసాగెన్ భీముఁ డుగ్రశైలాటవులన్. 115

వ. చని చని తనచెంగట నుత్తుంగవిస్ఫులింగచ్ఛటాశిఖాకీలాజాలసమారాధితదిగంబరా డంబర విజృంభిత దవానలదందహ్యమాన సమీపధరావిరాజితధరాధరసుందరకందర ప్రదేశప్రజాతవేణుసంభూత సంవేష్టితానర్గళగరళజ్వాలికామాలికా సమాకుల కాకోదరానీకానేకఫణాగణపతన్మణిస్ఫుటస్ఫుటారావభయావహంబును, మహానీల సంకాశశరీరసంరంభగంభీరకుంభీంద్రసంభృతమదాంభశ్శుంభత్కుంభస్థలవిలంఘన విదారణావసరనిజారవాకర్ణనసముదీర్ణవేగసమాగతశరభసంభూత సముత్సాహదోహ లసముజ్ఝితకుంభివిశ్వంభరావతీర్ణహర్యక్షపీడాక్షయ్యావక్షుభ్యరక్తోద్రప్రకాండంబును, నిజలతావాసపరిసరధరాంకురితఘాసగ్రసనవ్యసనాపేక్షాతిహరణహరిణనికరగళ గ్రహణజాగ్రద్దురాగ్రహసమగ్రశీఘ్రవ్యాఘ్రసముత్కరోత్కటఘుటఘుటధ్వని ధ్వంసితవిశారంగరంగత్సారంగపుంగవశ్రవణాంతరంగంబును, దుర్ధర్షతరామర్షవ శావేశిత సైరిభసంఘసంఘర్షణావసరోత్క్షిప్తమాంసమాంసలజిఘృక్షాగచ్ఛత్సమస్త కంకగృధ్రకాకాదివిహంగమపరస్పరసంగ్రామసంఘటిత నిర్ఘోషభీషణంబును, దివా కరకిరణపాళికాపిపీలికా ప్రవేశ దుర్లభనిరంతరదురంతధ్వాంతనిశాంత రసారుహ

లతాతానచ్ఛాయావితానంబును, త్రిభువనాక్రమవిక్రమక్రమప్రదక్షిణోపక్రమ సల్లలితవచనపల్లవోక్తివల్లభ ప్రభవభల్లూకభల్లజసముల్లాసోత్ఫుల్ల లీలావహామఘలిలిక్షా క్షీణసహస్రాక్షశతారధారాకఠోరతరనఖరశిఖాదార్యమాణపరివృతనిర్మోకవల్మీకముఖ వికీర్యమాణధగద్ధగన్మణిగణ స్ఫుటస్ఫుటాహిచ్ఛటాలాతశంకాపలాయమానభద్రదం తావళవిక్కారిహిక్కారశ్రవణమాత్రాతిగాత్రవేపథుకళత్రత్రాసనివర్తనోపేతకిరాత కరాఘాతధరాతలవిదారణదారుణజ్వాలావాకీర్ణనోద్గీర్ణరోమకషాయితాక్షమస్తకస్థల పతద్ధస్తవిహస్తావస్తోక్షణానవలోకితజనధావక తచికురజకుంజమూర్ధోద్ధూళనపరిగళ ద్భల్లాచ్ఛభల్లప్రతానేకస్తస్సమీపాఘోరంబును, సకలక్షోణిపాటచ్చరహాటకాక్ష రక్షక కులాధ్యక్ష శిక్షాదక్షాధ్వర క్రోడమూడారతోష్ణపరిపతత్ప్రహర్ష దివిజర్షభ వర్షితకుసుమవర్షసంసూచకవరవరాహకరాళదంష్ట్రాంకూరవిదార్యమాణవేణు నిర్ముక్త ముక్తాఫలోత్కరకుండలిరాజాండమనీషాఖండనోద్దండశిఖండిప్రకాండమండలక్రేం కారసంకులితంబును నగునొక్కకాఱడవిం గాంచి దఱియం జొచ్చియచ్చట.116

మ. ప్రళయాబ్దాశనిపాతశబ్ద మచటన్ బ్రత్యక్ష మానట్లు గ
ర్జిలఁ దద్ఘోష మొకింత వీనులఁ బడన్ శీఘ్రంబునన్ లేచి క
న్గొలుకుల్ నిప్పుల గుప్పతింపఁ ద్రిజగత్క్షోభంబుగా నార్చి నా
నెలవం దెవ్వఁడొ క్రందు సేసె నని నిర్ణిద్రప్రచారోద్ధతిన్. 117

క. నడతెంచి వడముడిని గని, చిడిముడిపడి నుర్వుఁ బరిహసించెద వోరే!
వాడ తెలియఁగక నాదృష్టిం, బడి తేఁబువోయె దని వెంటఁ బడి వడి రాఁగన్.118

క. హనుమత్కటాక్షవీక్షా,ఖని యగుటను దనుపవిష్టగతి మారుతియున్
దనజవముఁ గోల్డిఁ బరువునఁ, జనుదేరఁగ నదియుఁ బోదువ శ్రను మెప నొదవన్.

క. వెకలితనంబున నీఁక జనఁ, దికమక నొనుఁ గాన్య మయుచు దృఢపేశ్చయుఁ దై
బకవైరి మెకము మొకమున, నొకరోమము వైచి చనుటయును నంతటిలోన్. 120

సీ. వెలుఁగొందె నచ్చోట విశ్వజన్మక్రియాశ్లిష్టమాయాస్ఫూర్తి లింగమూర్తి
యమరె నాముందరఁ గమలకైరవముఖశ్రీకరంబు సరోరుహాకరంబు
చెలఁగె నయ్యెడ హైమశిఖరాగ్రచుంబితగోపురంబులు రత్నగోపురములు
కనుపట్టెనచ్చుట్టు ఘనసూనసంతానపరిమళంబులపేటు విరులతోఁట

తే. యాఁవ యొకరోమమె యొనర్చె నభవసృష్టి, వినుతి గాంచినహనుమకే వేల్పులీడు!
చూడుఁ డా యని జేజేలు జోడుగూడి, యాడికొన నాడ మగమెకంబభవుఁ గాంచి,

మ. అతిభక్తిం దొర మాని యోం హర హరా! యశ్రైన్నగమోక్తిన్ నమ
స్కృతి గావించి సరంబులో మునిఁగి మేల్ కెందామరల్ కల్వలున్
జతగాఁ జెంగటితోఁటలో వివిధపుష్పవ్రాతముం దెచ్చి వి
స్మృతనిష్ఠన్ శివపూజ చేసి పిదపన్ రెట్టించుక్రోధంబునన్. 122

క. నా నెలవు మాన్పి తెచ్చిన, హీనాత్ముఁ డెంతదూర మిటు కేఁగెడినో
నేనుం జూచెద నని చల, మూని కిలార్చుచును వెంట నరుదేరంగన్. 123

ఉ. చేరువ నైన నెప్పటివిశేషముఁ జూపుచు లోను గాకయే
మారుతి పోవఁబోవఁ బలుమాఱు న వెంబడి నంటి యంటి వే
సారినదై మృగంబు పురి చయ్యనఁ జొచ్చె నతండు తద్గృహ
ద్వారము దాఁటి పోవఁగఁ బసం బొడిచియుంబడె నందుపాటుగన్. 124

క. మృగ మిట్టులు దగ దొట్టిన, నగజట్టిం బట్టి తివియసాగిన నది యె
ల్లఁ గనుంగొని హరిఁ దోకొని, సుగుణాఢ్యుఁడు వచ్చి ధర్మసూనుఁడు పలికెన్.

క. పరుగెత్తి భయముతో న, మ్మా, శరణము సతతంబు దనకు శరణం బనుచున్
శిర మిటుగాఁ ద్రొక్కినసో, పరువిం గ అకటా యొనర్పఁదగునే? నీకున్. 126

ఉ. శిష్టమృగంబ వీవె యిటు సేసిన నే మనువార మన్న సం
తుష్టి వహించె నీసుకృతదోహళబుద్ధికి నామనంబు నీ
యిష్టము దెల్పు మన్నను మృగేశ్వర! నాకుఘ మైనయంతకున్
సృష్టి దొలంగ నీయొక వసింపఁగదే యన నుండె నయ్యెడన్. 127

ఉ. అంతజవంబు నంశధృతి యంతబలోన్నతి యంజనాసుతా
త్యంతకటాక్షవీక్ష నెకదా మనుదాత్మజుఁ డొందె భక్తి న
క్షాంతక! యాంజనేయ! యనినంత మహామృగభీతి మానఁగా
వింతయె యమ్మహామహుని వైస్తు కలన్ మృగభీతి మానుటల్. 128

క. సామీరియట్టియమృభశ, సామర్థ్యము లెవ్వరికిని జగముల లేవే
యామేటిరోమమునఁ గల, సామర్థ్యము గలదె? యమరసంఘంబులకున్. 129

క. మచ్చిక మును రాముఁడు వా, త్రచ్చినగతి నతఁడు కింపురుషవర్షమునా
నిచ్చలు వాచ్చుట విను మని, యచ్చతురుఁ డరుంధతీశుఁ డనియెన్ మరలన్.

సీ. గళితార్కదివ్యమంగళవిగ్రహమె కాని వేడుక వేఱొండు చూడబోవ
రక్షాపహారి ప్రదక్షిణంబుల గాని తివిరి యొండొకచోటఁ దిరుగఁబోరు
లంకాపురోద్భేదిసంకీర్తనలె కాని బాళిఁ దక్కినవానిఁ బాడఁబోరు
గంధవాహకుమారుకైంకర్యములె కాని చిక్కినకార్యముల్ సేయఁబోరు

తే. మిత్రహితపుత్రమిత్రసంస్తోత్రపాత్ర, చిత్రచారిత్రములె కాని శ్రోత్రయుగళి
మైత్రిఁ జొనుపరు పరకథాసూత్రములను, గింపురుషవర్షజనుల వర్ణింపఁదరమె. 131

శా. ఆరామాధిపదాసభాసురదయాప్రాంచత్కటాక్షామృతా
పారప్రాప్తిఁ దదీయనిర్మలకథాసంపూర్తి ధన్యాత్ములై
యారోగ్యంబులు భాగ్యముల్ గలిగి దీర్ఘాయుస్సమన్వితులై
దారల్ దారు సుఖింతు రెంతయు సిరిన్ దద్భోగభూమిన్ జనుల్. 132

క. ఆభోగభూమి సంతత, మాభోగసువర్ణకదళికారామమునన్
శోభితకల్పద్రుధరి, త్రిభర్మమయాసనోపరిన్ హనుమ దగున్. 133

సీ. సీతామనోనాథగీతంబు లొకవంక మొనసి గంధర్వులు వినికిసేయఁ
గౌసలేయగణేయగాథావిశేషంబు లొకచాయ మునివర్యు లుగ్గడింప
లక్ష్మణాగ్రజపరోల్లాసలాస్యవిలాసగతుల నచ్చర లొక్కకడ నటింప
దశరథోర్వీశనందనహృద్యగద్యపద్యము లొక్కచోఁ జారణాళి చదువ
తే. యక్ష కిన్నర సిద్ధ విద్యాధ రాహి
గరుడ భాస్వరతుషితాదిగణము లొక్క
చక్కి మిక్కిలి నయ మెక్కి మ్రొక్కి కొలువఁ
బెద్దకొలు వుండు హనుమత్కపిప్రభుండు. 134

మ. బలభిద్వహ్నియమాసురాధిపమరుత్పౌలస్త్యముఖ్యామరుల్
లలనాసంగతి నేఁగుదెంచి తను సంలక్షించి యొక్కొక్కవే
ళలఁ బూజింపఁగ భావిపద్మభవలీలల్ నేఁడె కల్పింపఁగాఁ
జెలఁగుం దుంబురునారదాదు లలరం జేయంగ వీణాదులన్. 135

సీ. అటు మొన్న శశిరేఖ ఘటియించినటులుండ వలెనుమీ యభినయం బనురంభ
చెలఁగి కర్పూరవాసిని నిన్న రక్తి చూపినత్రాణ వీణ గన్పించు హేమ
యూర్వశి మొన్నమా పూనినగతి వన్నె కెక్కుమీ జక్కిణి ద్రొక్కి తార
యల్లనాఁడు ఘృతాచి యనిన మెచ్చున మెచ్చుమరి పాటపాడుమీ మంజుఘోష
తే. యితరదైవతసభలలో నిచ్చ వచ్చి
నటులు మురిసినగతి గాదు హనుమ సకల
కళల నెఱజాణ యని యంద్రు చెలులఁ గూర్చి
నచ్చరలు వాయుసుతు గొల్వ వచ్చునపుడు. 136

మ. తళుకుంబంగరు చెక్కుజేరలకుఁ బత్త్రంబుల్ మెడం దోఁచుక్రొ
న్నెలకుం గందపునిండుపూఁత మఱుఁగొందెం జొక్కపున్మోవికెం

ఫులు మాటంగనుపాయ మేమి యిటులం బోవన్ భయం బయ్యెడిన్
బాలతీ! వాయుజుసేవ కంచు నొకవేల్పుంగొమ్మలోఁ జింతిలున్. 137

చ. పరమవిరక్తిశాలి మనపాటలరక్తి వహించె నక్షసం
హరుఁడు ప్రియంబు పూని మనయాటల నేత్రసుఖంబుఁ జెందె న
చ్చెరు వని యెంచనేల రఘుశేఖరువర్ణన లాట వేడుకం
బరగు నటంచు వచ్చి భయభక్తులఁ గొల్వ ఘటింతు రచ్చరల్. 138

మ. పదముల్ దొట్రిల రానిదివ్యుఁడు నుతింపం బూని యెంతేని గ
ద్గదికం దాల్పనివేల్పు మ్రొక్కుచు వడంకం బోనిగీర్వాణుఁడున్
గదియన్ వచ్చి విచేష్టఁ బొందనిదివౌకశ్శ్రేష్ఠుఁడున్ జూడఁగా
నొదవం డయ్యెడ భక్తి సాధ్వసమమాయోగప్రభావంబునన్. 139

ఉ. వారనిభక్తి నీభరతవర్షమునందుఁ ద్రివర్గకాంక్ష న
ఝారి భజించుపుణ్యులు హితార్థము లిక్కడఁ గాంచ రేని దు
ర్వారవిభూతిఁ గింపురుషవర్షమునం జనియించి తృప్తులై
చేరుదు రవ్యయాస్పదము సిద్ధము గౌతమవంశవర్ధనా 140

సీ. తుంబురునారదాదు లగుగాయకులకుఁ దాను బెట్టినభిక్ష గానవిద్య
తనవర్తనాగమంబున సహస్రాంశంబు నంద నేర్పరులు రంభాదిసతులు
తనమహామహిమాబ్ధిఁ గనలేమి నణుమాత్ర మెఱిఁగినవారు దేవేంద్రముఖులు
తనవాక్యములు వహించినజ్ఞానలేశంబువలన ముక్తులు మానివర్యు లెల్ల
తే. నని జగత్త్రయి పొగడ మీటగుదయాస,రస్వతీశు భవిష్యత్సరస్వతీశు
గగనమణికోటిసంకాశుఁ గపికులేశు, ననిశము భజించువారు కృతార్థు లనఘ; 141

క. ఈసామీరిచరిత్రం, బేసుజనుఁడు చదువుకొన్న హితమతి విన్నన్
వ్రాసిన మఱి వ్రాయించిన, నాసాత్త్వికుఁ డిహపరంబులందు సుఖి యగున్. 142

తే. అని సకలభూతజాతదయాగరిష్ఠుఁ, డగువసిష్ఠమునిశ్రేష్ఠుఁ డాత్మనిష్ఠుఁ
డానతిచ్చినహనుమన్మహత్త్వ మెల్ల, విని శతానందుఁ డానందమునఁ జెలంగె. 143

ఆశ్వాసాంతము.

మ. భవనాళీకశశాంక శాంకరధనుఃప్రస్ఫీతకద్రూవధూ
భవనాశాండజరాజరాజసమతప్రచ్ఛన్నధీమన్మనో
భవనాత్యుజ్జ్వలభావ భావజశతప్రత్యగ్రసౌందర్యవై
భవ నాసత్యసమాన మానవకులాబ్జాతాటవీభాస్కరా! 144

క. రజతామృతకర సితసీ,రజ తారా హీర కలశరత్నాకరవా
రజ తార్క్ష్య బలద్విషదవ, రజతాదృశచరణభవ ఝురస్ఫురితయశా. 145

ఉత్సాహ.—
దారుణప్రయోగబాణధారణానివారణా!
వారణాభియాతిశౌర్యవైభవాతికారణా!
కారణాత్మచిన్మనోలగత్తమోనికారణా!
కారణాతిదూరదైత్యగర్వహృన్మహారణా! 146

గద్యము.—
ఇది శ్రీమదంజనాతనయదయారసలసత్కటాక్షవీక్షామహత్త్వసంప్రాప్తకవిత్వవిద్యావధానసగుణనిర్గుణధ్యానవాసనానిధానమానసబిసపుష్పపుష్పగిర్యప్పనార్యకుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయ తిమ్మననామధేయప్రణీతం బయిన సమీరకుమారవిజయం బనుమహాప్రబంధంబునందు అర్జునశరసేతుభంగంబును, భీమునకు వరం బొసంగుటయు, బురుషమృగాగమనంబును, గింపురుషవర్ష వర్ణనంబును నన్నదిసర్వంబును సప్తమాశ్వాసము.

సమాప్తము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము —1929.

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి	...	1	4
అధ్యాత్మరామాయణము, పద్యము, క్రొత్తకూర్పు	...	1	8
అనంతునిఛందము, ఛందోదర్పణము	...	0	14
అనిరుద్ధచరిత్రము	...	0	8
అప్పకవీయము, విపులమైనవిమర్శతో చక్కగముద్రితము	...	2	8
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	4
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	2
ఆంధ్రభాగవతము, చక్కనిప్రతి	...	5	8
డిటో అత్యుత్తమప్రతి 2 సంపుటములు	...	7	8
ఆంధ్రభారతము, 7 సంపుటములప్రతి	...	14	0
డిటో 3 సంపుటములప్రతి	...	13	0
ఆది, సభాపర్వములు గలసంపుటము	...	2	0
ఆరణ్యపర్వము ,,	...	2	0
విరాటోద్యోగపర్వములు ,,	...	2	0
భీష్మద్రోణపర్వములు ,,	...	2	0
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు,,	...	2	0
శాంతిపర్వము ,,	...	2	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	2	0
ఆంధ్రభారతవిమర్శనము	...	0	8
ఆదిపర్వము, పెద్దచ్చు, చిన్నసైజు	...	1	8
ఆనందరంగరాట్ఛందము	...	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, కావ్యతీర్థ జనమంచి, శేషాద్రిశర్మ కృతము, 3 సంపుటములు	...	12	0
- డిటో 7 సంపుటములు	...	14	0
ఆంధ్రభాషాభూషణము	...	0	2
ఆంధ్రభాషార్ణవము	...	0	12
ఆంధ్రనామసంగ్రహము, శేషము, సాంబనిఘంటువు	...	0	12
డిటో కాలికోబైండు	...	1	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	0	8
ఉత్తరరామాయణము, మేలుప్రతి, చక్కనికూర్పు, కాలికోబైండు		2	0
ఉత్తరహరివంశము	...	1	8
కవికర్ణరసాయనము	...	1	8
కళాపూర్ణోదయము	...	2	4

	ప్రతి 1కి రూ.	అ॥
కాశీఖండము, క్రొత్తకూర్పు ...	1	8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) ...	0	4
డిటో గట్టుప్రభువుకృతము ...	0	6
కృష్ణరాయవిజయము ...	0	8
గజేంద్రమోక్షము, సటీక, కాలికోబైండు ...	0	8
గోపీనాథరామాయణము, 2 సంపుటములు ...	7	8
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము ...	1	4
డిటో రెండవభాగము, మేలుప్రతి ...	1	10
చెన్నబసవపురాణము ...	1	2
జైమినిభారతము ...	1	0
తెనుఁగుసమస్యలు ...	0	2
దశావతారచరిత్ర, నూతనముద్రితము ...	2	0
దసరాపద్యములు ...	0	1
నరసభూపాలీయము, అట్టబైండు ...	0	10
నలోపాఖ్యానము, సటీక ...	0	6
నలచరిత్ర, ద్విపద ...	0	14
నిర్వచనోత్తరరామాయణము ...	1	0
నిరంకుశోపాఖ్యానము ...	0	6
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము ...	0	4
నీలాసుందరీపరిణయము ...	0	4
నృసింహపురాణము ...	1	0
పంచతంత్రము, నారాయణకవిది ...	0	12
డిటో వేంకటనాథరాజకవికృతము ...	1	8
దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము ...	1	4
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	10
పారిజాతాపహరణము, చిన్నసైజు ...	0	8
బ్రహ్మోత్తరఖండము ...	1	0
భాస్కరరామాయణము ...	4	0
భోగినీదండకము ...	0	1
భోజరాజీయము, అనంతామాత్యకృతము ...	1	2
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రి గారివ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగముద్రితము ...	2	0
మార్కండేయపురాణము, మారనకృతము ...	1	12
మొల్లరామాయణము, చిన్నసైజు ...	0	10

	ప్రతి 1-కి రూ.	అ.
రత్నపరీక్ష, సాంధ్రతాత్పర్యము	0	3
రసికజనమనోభిరామము	0	12
రంగనాథరామాయణము, ద్విపద	3	8
రంగరాయచరిత్రము	0	8
రాఘవపాండవీయము, సటీక	2	4
రాజయోగసారము, ద్విపద	0	4
రాజశేఖరవిలాసము	0	8
రామరాజీయము, చక్కనిప్రతి	0	12
రామాభ్యుదయము	1	4
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	0	8
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి	0	8
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము	0	10
లంకావిజయము, (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు లక్ష్మణకవికృతము	1	4
వసుచరిత్ర, సటీక, అనేకనూతనాంశములుగల చక్కని క్రొత్తకూర్పు	4	0
వసుచరిత్రవిమర్శనము, శ్రీ చినసీతారామస్వామి శాస్త్రికృతము, అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు.	1	0
వసిష్ఠజనకసంవాదము	0	4
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము	1	8
విజయవిలాసము, చేమకూర వేంకటకవికృతము	0	8
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది	0	5
వీరభద్రవిజయము, బమ్మెర పోతరాజకృతము	0	12
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండవెంకమ్మది	1	0
వేమనపద్యములు, చక్కనికూర్పు	0	6
డిటో బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో	1	4
డిటో 2700 పద్యములు, కాలికోబైండు	1	12
వేమనపద్యములు, 2700 పద్యములు, తాత్పర్యసహితము, ఇందు గ్రంథవిమర్శ, కవిజీవితము మొదలగునవి చేర్పఁబడినవి. చక్కని క్రొత్తకూర్పు	3	8
వైశ్యపురాణము	1	4
శతకంఠరామాయణము, క్రొత్తకూర్పు	0	10
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	0	12
శశిరేఖాపరిణయము, అప్పప్పకవికృతము	0	16
శివలీలావిలాసము, కూచిమంచి తిమ్మకవిప్రణీతము	0	2
శృంగారనైషధము, శ్రీనాథకవిది, క్రొత్తకూర్పు	1	0

		ప్రతి 1-కి రూ.	అ.
శృంగారశాకుంతలము, పినవీరభద్రకవిది	...	0	12
సహస్రకంఠరామాయణము	...	0	12
సప్తమస్కంధము, సాధారణప్రతి, (భాగవతము)	...	0	6
సారంగధరచరిత్రము, చేమకూర వేంకటకవికృతము	...	0	8
సానందోపాఖ్యానము, శ్రీ శివరామకవివిరచితము	...	1	0
సీతారామాంజనేయసంవాదము, సటీక, అనేక నూతనాంశములు చేర్చి చిన్నసైజునముద్రించినారము. టీక, వివరణము మిక్కిలి విపులము. ఈవఱకుప్రకటితమైన ప్రతులకన్న బాగుగనున్నది, సాధారణప్రతి	...	2	0
డిటో మేలుకాకితములు. గిల్టుపేరు, కాలికోబైండు	...	3	8
సులక్షణసారము, సటీక	...	0	8
హరవిలాసము, శ్రీనాథకవి	...	0	12
హరివంశము, క్రొత్తకూర్పు	...	3	0
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	...	0	12
భక్తిరసశతకసంపుటము, మొదటి సంపుటము	...	2	0
,, రెండవ సంపుటము	...	2	0
నీతిశతకసంపుటము	...	2	0
ఆంధ్రనాయకశతకము	...	0	4
ఉద్దండరాయశతకము	...	0	2
ఒంటిమిట్టరఘువీరశతకము	...	0	2
కలువాయిశతకము, సటీక	...	0	4
కాళహస్తిశతకము	...	0	2
కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది	...	0	2
,, శ్రీనాగపూడి కుప్పుస్వామయ్యగారిది	...	0	4
కామేశ్వరీశతకము	...	0	2
కుమారీశతకము, సటీక	...	0	3
కుక్కుటేశ్వరశతకము	...	0	3
కృష్ణశతకము	...	0	2
గోట్టుముక్కలరాజగోపాలశతకము	...	0	2
చంద్రశేఖరశతకము	...	0	2
చాణక్యశతకము	...	0	2
చిత్తబోధశతకము, సటీక	...	0	3
చెన్నమల్లుసీసములు	...	0	2
జగన్నాయకశతకము	...	0	2
జానకీవరశతకము	...	0	2

		ప్రతి 1-కి రూ.	అ.
జ్ఞానప్రసూనాంబికాశతకము	...	0	2
దాశరథిశతకము, సటీక	...	0	4
దేవకీనందనశతకము	...	0	2
నారాయణశతకము	...	0	2
నృసింహశతకము	...	0	3
పార్థసారథిశతకము, పానకాలరాయవిరచితము	...	0	3
ప్రసన్నరాఘవశతకము	...	0	3
భక్తచింతామణిశతకము	...	0	2
భద్రాద్రిరామశతకము	...	0	2
భాస్కరశతకము, సటీక	...	0	2
మహిజామనోహరశతకము	...	0	4
మహిషాసురమర్దనశతకము	...	0	2
మాతృశతకము	...	0	1
మాధవశతకము	...	0	2
మానసబోధశతకము, సటీక	...	0	3
మారుతిశతకము	...	0	2
ముకుందశతకము	...	0	2
రఘువీరశతకము	...	0	2
రఘుతిలకశతకము	...	0	2
రమానాయకశతకము	...	0	2
రంగేశశతకము	...	0	4
రమాధీశ్వరశతకము	...	0	2
రాజగోపాలశతకము	...	0	4
రాజశేఖరశతకము	...	0	2
రామశతకము, జయంతి కామేశంపంతులు	...	0	2
రామలింగేశశతకము	..	0	3
రామతారకశతకము	...	0	4
రామప్రభుశతకము	...	0	2
రామరాఘవశతకము	...	0	2
రామరామశతకము	...	0	2
రుక్మిణీపతిశతకము	...	0	2
శేషాల రాజలింగశతకము	...	0	2

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండు సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

ఆంధ్రగ్రంథములు

వచనగ్రంథములు.

ప్రతి 1-కి	రూ.	అ.
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, ఒకేసంపుటం	9	0
,, మూడుసంపుటములు	10	8
ఆంధ్రవచనభారతము—		
,, ఆదిసభాపర్వములు	3	0
,, ఆరణ్యపర్వము	3	0
,, విరాటోద్యోగపర్వము	3	0
,, భీష్మద్రోణపర్వములు	4	8
,, కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	3	0
,, శాంతిపర్వము	4	8
,, ఆనుశాసనికము మొదలు స్వర్గారోహణపర్వము వరకుగల సంపుటము	4	8
ఆంధ్రవచనవాల్మీకిరామాయణము, 2 సంపుటములు (అచ్చు)		
ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము	1	12
ఆంధ్రకవిత్వచరిత్ర, బసవరాజు అప్పారావుగారిది	1	12
శ్రీగురుజాడ శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	4	0
అరేబియన్‌నైట్సుకథలు	1	4
న్యాయవిచారము, ప్రహసనం	0	4
తులసీదాసురామాయణము	8	0
తిలకుగారిసెక్యూరిటీకేసు, ఉపన్యాసములు	0	14
ద్వాదశోపనిషత్తులు, వచనం	3	8
భారతరమణీమణులు, 1 భా॥	0	12
డిటో రెండవభాగము	0	10
యజుర్వేదకథాసంగ్రహము	0	8
శ్రీమహాభక్తవిజయము, నూతనముద్రితము	6	0
నీతిచంద్రిక, చిన్నయసూరి	0	8
పంచతంత్రము, వచనము, సులభశైలి	0	8
నవనాథభక్తులచరిత్ర	2	0
నీతిరత్నాకరము	0	8
సంగ్రహరామాయణము	0	12
సంగ్రహభారతము	1	4
సంగ్రహభాగవతము	1	4
ప్రాచీనదేశచరిత్రలు	1	12
పతివ్రతలచరిత్రలు	2	0
దక్కనుపూర్వకథలు	2	0
భోజునికథలు	0	8
హితోపదేశము, సులభశైలి	0	12
భోజకాళిదాసకథలు, 1 భా॥	0	12
,, 2 భా॥	0	12
తెనాలిరామలింగనికథలు, జీవితము	0	6
సంస్కృతనాటకకథలు	1	8
దశకుమారచరిత్రము	1	8
మదనకామరాజుకథలు, చక్కనికూర్పు	0	14

	ప్రతి 1-కి రూ.	అ.
రాజశేఖరుడు, గోపాలుడు	0	8
విక్రమార్కునికథలు	0	8
చార్ దర్వీషుకథలు	0	8
తాతాచార్యులకథలు	0	6
వైద్యులకథలు	0	4
బేతాళునికథలు	0	8
వీరాంగనలు	0	12
పరమానందశిష్యులకథలు	0	3
నలుగురుమంత్రులకథలు	0	4
అయిదుగురుదొంగలకథలు	0	6
రేచుక్కపగటిచుక్కకథ	0	3
సత్యసేనవిజయము	0	4
ఋషులచరిత్ర	0	8
పురాణగాథలు I	0	12
,, II	0	12
బాజీరాయని చరిత్ర	0	14
రఘువంశకథ	0	8
విక్రమార్కచరిత్ర	1	0
వివేకానందవిజయము	2	0
పరిహాస్యవినోదకథలు	0	12
ఈసబునీతికథలు, 1-వ భా॥	0	6
డిటో 2-వ భా॥	0	8
పంజాబుఅల్లరి	0	8
శుకసప్తతికథలు	0	6
మర్యాదరామన్నకథలు	0	3
మైరావణచరిత్ర	0	1
షేక్స్పియర్ నాటకకథలు	1	8
అనంతసాగరము, బుక్కరాయసముద్రచరిత్ర	0	12
ప్రహ్లాదచరిత్ర, ప్రతిమలతో	0	6
శకుంతల ,,	0	6

		ప్రతి 1-కి. రూ.	
నల	,,	0	
సావిత్రి	,,	0	
హరిశ్చంద్ర	,,	0	

◄ నవలలు. ►

సీతారామము		1	
ఐవన్హో,	నవల	0	
మదాలస	,,	(అచ్చు	
సుజనరంజని	,,	0	8
విజ్జలదేవి	,,	1	8
ఉన్మాదిని,	నవల	0	4
రాధారాణి	,,	0	[illegible]
అస్తమయము	,,	1	
దుర్గేశనందని	,,	0	12
కపాలకుండల	,,	0	[illegible]
లక్షణ	,,	0	
టిప్పుసుల్తాన్	,,	1	
లీల	,,	0	[illegible]
రాజర్షి	,,	1	[illegible]
తారాబాయి	,,	0	[illegible]
దిలారామ	,,	1	4
కోవలన్ కన్నకి		0	12
మనోహరి	,,	0	14
వీరబాల	,,	0	8
ఆనందమఠ	,,	0	12
లాలాబాయి	,,	0	8
ఆంధ్రరాష్ట్రము	,,	1	8
రోషినార	,,	0	[illegible]
బాలాదిత్య	,,	2	
దేశభక్తుడు		1	
శంభుతో నొకనాటిసహవాసం		0	
చంద్రగుప్తుడు, నవల		2	